# *AADHUNIKA TELUGU KATHA - MANOVISHLESHANA*

***Researcher***

***VIJAY KUMAR. B***

***Regd. No. 06HTPH09***

***Supervisor***

***Prof. SARAT JYOTSNA RANI***

***A Dissertation submitted in partial fulfillment of the requirements for the award of the degree of DOCTOR OF PHILOSOPHY IN TELUGU***

***DEPARTMENT OF TELUGU***

***SCHOOL OF HUMANITIES***

***UNIVERSITY OF HYDERABAD***

***JUNE 2011***

# ఆధునిక తెలుగు కథ - మనోవిశ్లేషణ


పరిశోధకుడు

విజయ్ కుమార్. బి

***Regd. No 06HTPH09***

పర్యవేక్షణ

ఆచార్య శరత్ జోత్స్నా రాణి


తెలుగులో పి హెచ్. డి పట్టం కొరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం హైదరాబాద్


తెలుగు శాఖ

మానవీయ విభాగం

హైదరాబాద్ విశ్వవిద్యాలయం


***JUNE 2011***

*Department of Telugu*
*School of Humanities*
*University of Hyderabad*
*Hyderabad - 500046.*

*Date :*

**CERTIFICATE**

*This is to certify that I, **VIJAY KUMAR.B**, have carried out this research work embodied in the present thesis for the full period prescribed under Ph.D. Ordinances of the University of Hyderabad. My topic of the Ph.D. Programme is " **AADHUNIKA TELUGU KATHA - MANOVISHLESHANA** "*

*I declare to the best of my knowledge that no part of the dissertation was earlier submitted for the award of any research degree of any University / Institution.*

*Signature of the*
*Candidate*
*Regd.No.06HTPH09*

*Signature of the*
*Supervisor*

*Signature*
*Head of the Department*

*Signature*
*Dean,*
*School of Humanities*

# *DECLARATION*

*I* ***VIJAY KUMAR. B,*** *Here By Declare that this Dissertation entitled* ***'AADHUNIKA TELUGU KATHA - MANOVISHLESHANA'*** *Submitted by me under the guidance and supervision of Prof.* ***SARAT JYOTSA RANI*** *is a bonafied research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.*

Date : Name : VIJAY KUMAR. B

Signature of the candidate

ఓం సమర్థ సద్గురు సాయి నాథయ నమ :

# కృతజ్ఞతలు

నా పరిశోధనకంతటికి పర్యవేక్షణ బాధ్యత వహించి, నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి, వెనుకబాటు తనాన్ని విడనాడి, ఉన్నత ఆశయాల కోసం నిరంతరం పరిశ్రమించాలని, సమాజంలో మనకంటూ ఒక విశిష్ట స్థానం ఉండాలని, జీవిత సత్యాలను చెప్పే మాతృమూర్తి సమానురాలైన మా గురువు భాగ్యనగరంలో అమ్మ, ప్రముఖ రచయిత్రి, కవయిత్రి ఆచార్య శరత్ జ్యోత్స్నా రాణి గారికి పాదాభివందనాలు..

అలాగే పితృ సమానులు, మాన్యులు ఎప్పుడు ఇంటికి వెళ్ళినా నోరారా విజయ్ బాగున్నావా? అని మా బాగోగుల గురించి అడిగే సార్ వి.వి. రమణ గారికి నమస్కరిస్తూ...

తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య నడుపల్లి శ్రీ రామ రాజు గారికి, ఆచార్య బేతవోలు రామ బ్రహ్మం గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, డా. అరుణ కుమారి గారికి, డా. రాములు గారికి, డా. పమ్మి పవన్ గారికి, డా. దార్ల వెంకటేశ్వర గారికి, డా. విజయలక్ష్మీ గారికి, డా. భుంజంగ రెడ్డి గారికి, డా. విజయకుమారి గారికి నమస్కారలు తెలియజేస్తూ... మరియు కార్యాలయ సిబ్బంది భవాని,కిషన్ లకు

నా పరిశోధనకంతటికి ఏంతో ఓర్పుతో సందేహాలను నివృత్తి చేస్తూ..ఎప్పటికప్పుడు నన్ను ఆశీర్వదిస్తూ.. చిరునవ్వుతో సమాధానలు యిచ్చే గురుతుల్యులు, కేంద్ర సాహిత్య అకాడమి గ్రహీత డా. అంపశయ్య నవీన్ గారికి వినమ్రంగా నా యొక్క హృదయ పూర్వక నమస్కారాలను తెలియజేస్తు న్నాను

నా కోసం రక్తాన్ని ధారపోసి, నిరంతరం శ్రమిస్తూ.. నా బిడ్డ ఉన్నత స్థాయికి ఎదగలని అకాంక్షించే నాకు జన్మనిచ్చిన తల్లీదండ్రుల పాదపద్మములకు నమస్కరిస్తు న్నాను బావ, చెల్లేలు అయిన శ్రీరామ్, జ్యోతిలకు, నా ముద్దుల కోడలు త్రిషికకు ఆశీస్సులు. నా అభివృద్ధిని కాంక్షించే

అమ్మమ్మ, తాతయ్యలకు నమస్కారాలు. హైదరాబాద్ కు వెళ్ళుతున్నావా బేతా జాగ్రత్త! అని చెప్పే నాయనమ్మకు..ఉన్నత స్థాయికి ఎదగాలన్నా అని కోరుకునే నా తమ్ముడు అనిల్ కి...ఆశీర్వదిస్తూ..

కష్టల కడలిలో నేనుంటే... నేనున్నాను అని అభయహస్తమిచ్చే నా బాల్య మిత్రుడు యమ్. రవీందర్ కి, నీ కష్టాల్లో పాలుపంచుకుంటామని చెప్పే బాబాయిలు హతీరాం, వీరన్న. అన్నగారు రంగన్న గౌడ్ కి మస్కరిస్తూ.. మంచి చెడులను పంచుకునే మామయ్యలు శంకర్ మధ్య ప్రదేశ్, రమేష్ గ్రూప్ 1 ఆఫిసర్, నా పరిశోధనాంశాలను చర్చించి సలహాలిచ్చే మా మిత్రులు మాణిక్య రావు, మాధవ రావు, సుబ్బరావు, ప్రజాపతి, ప్రభాకర్, గౌరీశ్వర రావు లకు నమస్కరిస్తూ.. దళిత జాతి రత్నం యునివర్శిటి యుద్ధనౌక డాక్టరల్ ఫెల్లో ఉల్లి ధన్ రాజ్ అన్న గారికి.... గిరిజన ముద్దు బిడ్డ, అందరి సమస్యలను తన సమస్య భావించి సకాలంలో స్పందించే షాకలర్ శ్రీధర్ నాయక్. బి. గారికి, రాంబాబు, భాను నాయక్, చందులకు కృతజ్ఞతలు .. నా మిత్రురాళ్ళు నాగమణి, రమా దేవి, అంజలి లకు ...

R.G.U IIIT Basar,Nuzivid, Idupulapaya లలో నా తోటి అధ్యాపక బృందానికి... డా. గోపాల కృష్ణ, బాలకృష్ణ, నరేష్ కుమార్, సూరి బాబు, శ్రీనివాస్, విజయభాను, ప్రభావతి దేవి, డా. హరిబాబు, రాజశేఖర్ గార్లకు నమస్కారాలు. ఇంత అందంగా డి. టి. పి చేసిన నా శిశ్యులు మహేందర్, శ్రావణ్, రఘు, సందీప్, నాగరాజు లకు.. ల్యాబ్ ట్యాబ్ పనిచేయకపోతే సత్వరం స్పందించే మా అల్లుడు కిషన్, ఉపేందర్ లకు.. అన్నా! అని నోరారా పిలిచే బాబురావుకు, మావయ్య అని పిలిచే శ్యామ్ బాబు, రవి కిరణ్ లకు, తమ్ముడు అని పిలిచే D.P.O దేవెందర్ గారికి...

నాకు ఆర్థికంగా ఆదుకొని నా పరిశోధన కొనసాగడానికి సహకరించిన రాజీవ్ గాంధి ఫెల్లో షిప్ యు.జి.సి వారికి ధన్యవాదాలు ...

నేను పరిశోధన చేయటానికి అవకాశాలు కల్పించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారికి ధన్యవాదాలు..

మీ

పరిశోధకుడు

# ముందుమాట

ఏ స్కానింగ్ కు అందనిది మనస్సు. గాలికన్నా వేగంగా పెరిగెత్తేది సముద్రంకన్నా లోతైనది, ఆకాశంలా అంతు తెలియనిది మనస్సు. ఇది ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో ఎందుకలా ప్రవర్తిసుందో కూడా తెలియని పరిస్థితి. దీని స్వభావం, ఆకారం ఇది అని చెప్పడానికి అవకాశం లేనిది. దీన్ని గురించి ఆలోచించటం ఎప్పట్నించి మొదలైందో చెప్పలేం. కానీ ఈ మనస్సు గురించి ఎవరెవరు ఏమేం చెప్పారో తెలిపే ప్రయత్నం జరిగింది.

ఆధునిక విజ్ఞాన శాస్త్ర పరిశోధన ఒక వైపు జరుగుతుండగా మరో వైపు అంతర్ముఖంగా మనో వైజ్ఞానిక దిశలో కూడా పరిశోధనలు జరగడం వలన మనషి బాహ్య, అంతస్సీమలలో జరిగే సంఘర్షణ నుంచి బయట పడటానికి వివిధ పద్ధతుల్లో ప్రయత్నం చేయటం జరిగింది. ఇది దేశ కాల పరిస్థితులను బట్టి పరిశోధన శాస్త్రీయ, ఆధ్యాత్మిక మార్గంలో విస్తరించింది అలా విస్తరిస్తున్న మనస్తత్వ శాస్త్రానికి ఉపశాఖయే మనో విశ్లేషణ.

మనోవిశ్లేషణ దృక్పథం అనేది ఫ్రాయిడ్ తోనే అవతరించలేదు. ఇది షేక్స్పియర్ నాటకాలలో, గ్రీకు విషాదగాథల్లో కొన్ని పాత్రల్లో నిగూఢంగా ఉంది అయితే ఫ్రాయిడ్, ఆడ్లర్, యాంగ్ లాంటి మనస్తత్వ పరిశోధకులు ఆ దృక్పథాన్ని విశ్లేషించి చూపారు దాని మూలాలను, అది పొందే రూపాలను, ఆ రూపాల ఫలితంగా శాస్త్రీయంగా, సహేతుకంగా వివరించారు, విమర్శించారు. అంతేకాకుండా వాటికి తగ్గ లక్ష్యాలను నిరూపించారు.

మనస్సు అనేది తనలో దాగుని తనకే అర్థం కాకుండా తికమక పెట్టేది. దాని స్థితిగతులను గురించి శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తుంటే ఆ వివరాలను, ఫలితాలను తెలుసుకున్న వ్యక్తి ఆశ్చర్యానుభుతికి గురైనాడు. మామూలు మనష్యులను ఉత్సహానికి లోను చేస్తున్న ఈ శాస్త్రం రచయితలను ఆశ్చర్యపరుచుటలో వింతేమీ లేదు. అప్పటి వరకు బాహ్యా ప్రపంచాన్ని గురించి రచనలు చేస్తున్న

రచయితలకు అంతరంగ ప్రపంచానికి ప్రాధాన్యతనిచ్చే రచనలు సాహిత్యంలో ప్రవేసించి సాహిత్య సంపదను విస్తరింప చేశాయి.

మనకు తెలియకుండానే మనలో ఎన్నో విషయాలున్నాయి. అవి మనో విశ్లేషణ ద్వారా కాక మరో విధంగా బయటికి రావని ఫ్రాయిడ్ రుజువు చేశాడు.

'మనిషి' ని అర్థం చేసుకోవాలనే పట్టుదల పెరిగింది. దాంతో మనో విశ్లేషణ పరమైన విధానాలు అమల్లోకి వచ్చాయి. వ్యక్తిగత విషయాలకు సంబంధించిన ఇతివృత్తాలు సాహిత్య ప్రక్రియలు మనోవిశ్లేషణకు పరిశోధన విషయాలు అయ్యాయి. ఏదిఏమైనప్పటికి పాశ్చాత్య సాహిత్య ప్రభావం, విమర్శలచేత ప్రభావితమైన సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన కథలలో మనోవిశ్లేషణ గల ప్రాముఖ్యాన్ని గురించి చెప్పాలనే ఈ ప్రయత్నం.

**ఆధునిక తెలుగు కథ - మనో విశ్లేషణ** ఈ సిద్ధాంత గ్రంథములో అయిదు అధ్యాయాలను విభజించి ఈ పరిశోధనను కొనసాగించడం జరిగింది.

మొదటి అధ్యాయంలో **మనోవిశ్లేషణ సిద్ధాంతం - పరిచయం.** ఏ సాహిత్య ప్రక్రియనైన మనో విశ్లేషణ దృక్పథంతో చూసినపుడు మనో విశ్లేషణ సిద్ధాంత పరిచయం అవసరం. ఒక వస్తువు మార్కెటులో లభిస్తుందంటే దాని యొక్క ముడి పదార్థం తెలుసుకోవాలి. అదే విధంగా సృజనాత్మక సాహిత్యంపై విశ్లేషణ జరగాలంటే ముందుగా మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాల పైన అవగాహన అవసరం. మనో విశ్లేషణాత్మక సాహిత్యంలో కథను విశ్లేషించాలంటే మనస్తత్వశాస్త్రంలోని మనోవిశ్లేషణ చరిత్ర, పుట్టుపూర్వోత్తారాలను మరియు వివిధ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. అందుకని ఈ అధ్యాయంలో మనోవిశ్లేషణ సిద్ధాంతం గురించి దాని పూర్వ చరిత్రను గురించి సవివరంగా పేర్కొనడం జరిగింది.

మనం చెప్పుకునే మనస్తత్త్వశాస్త్రానికి మూల విరాట్టులు ప్రతిపాదించిన అంశాలను స్థూలంగా వివరించడం జరిగింది. 19 వ శతాబ్దంలో సాహితీ ప్రపంచానికి నూతన కోణాన్ని అందించిన వారు

ఫ్రాయిడ్. ఇతని రాకతో వైద్య, సాంకేతిక, కళల, సాహిత్య రంగాలలో ఒక మైలు రాయి అని చెప్పవచ్చు. ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనస్తత్త్వ పరమైన అంశాల వలన మనిషి తానేమిటో? తన స్థానం సమాజంలో ఏమిటి? తనకు తానుగా తెలుసుకోవాలన్న ధృక్పథం ఏర్పడింది.

ఫ్రాయిడ్ చెప్పిన అంశాలు చేతన, అచేతన, ఉపచేతన గురించి విపులంగా చర్చించడం జరిగింది. అంతే కాకుండా తాను చెప్పిన చేతన, అచేతన, ఉపచేతనతో సంతృప్తి చెందక Id, Ego, Super Ego లను ప్రవేశపెట్టాడు. వీటిని గురించి నిర్వచించడం జరిగింది. వీటితో పాటు ఫ్రాయిడ్ ప్రపంచానికి ఆశ్చర్యకరమైన అంశాలను తెల్పారు. అందులో లైంగిక సిద్ధాంతం, స్థాలిత్య సిద్ధాంతం, కాస్ట్రేషన్ కాంప్లెక్స్ (అంగ విచ్ఛేదన భ్రాంతి), ఈడిపస్ కాంప్లెక్స్, ఇలెక్ట్రా కాంప్లెక్స్ మొదలైన వాటి గురించి ఉదాహరణ పూర్వకంగా తెలియజేయడం జరిగింది.

మనిషి తనకు తానుగా ప్రేమించే మనస్తత్వం కల్గి ఉంటాడని ఫ్రాయిడ్ పేర్కొన్నారు. వీరినే స్వానురాగులు (Narcissism) అంటారు.

ఫ్రాయిడ్ తన జీవితంలో సాధించిన విజయం. కలల పై పరిశోధన చేసి 'కలలు అర్థవిచరణ' అనే అంశాన్ని ప్రపంచానికి అందించాడు. దీనికి సంబంధించిన వివరాలను పొందుపరచడం జరిగింది. మరియు కలల ప్రతీకల గురించిన వివరాలను కూడా పొందుపరచడం జరిగింది.

మనస్తత్త్వ శాస్త్రంలో మరి కొన్ని సిద్ధాంతాలు కదం తొక్కడం ప్రారంభించాయి. ఈ సిద్ధాంతాలకు ఆద్యులు కొన్నాళ్ళు ఫ్రాయిడ్ కు అనుచరులుగానో, సహచరులుగానో వున్నవారే. వారిలో ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ ప్రముఖుడు. మనస్తత్త్వశాస్త్ర చరిత్రలో ఆడ్లర్ సిద్ధాంతాలకు కూడా ముఖ్యమైన స్థానం ఉంది. ఇతని సింద్ధాంతాలను గూర్చి వివరాలు ఇవ్వడం జరిగింది. ఇతను ప్రతిపాదించిన అనేక సిద్ధాంతాంశాలలో ఇన్ఫిరియారిటి, సుపీరియారిటి కాంప్లెక్స్ లు చాలా ముఖ్యమైనవి. ఈ రెండు పదాలు ఉపయోగించని, వినని విద్యావంతుడు లేడంటే అతిశయోక్తి కాదు. ఈ పదాలకు ఇంత విస్తృతార్థాన్ని కల్పించి, ప్రచారం పొందటానికి కారణం ఇతడే. మరియు ఆడ్లర్ కూడా కలల గూర్చి అభిప్రాయాన్ని వివరించటం జరిగింది.

మనోవిశ్లేషణ సిద్ధాంతానికి సంబంధించిన మరోక ముఖ్య మనస్తత్త్వ శాస్త్రవేత్త కార్ల్ గుస్టావ్ యూంగ్. ఫ్రాయిడ్ తో పని చేసిన వారిలో అత్యంత ప్రముఖుడు, మేధావి యూంగ్. మనో విశ్లేషణ భావనలకు కొత్త అర్థాలను కల్పించాడు. అయితే ఈ నూతన అర్థాలను ఫ్రాయిడ్ ఒప్పుకోలేదు. పర్యవసానంగా ఇతడు ఫ్రాయిడ్ నుంచి విడిపోవలసి వచ్చింది. ఈ వేర్పాటు ఫ్రాయిడ్ కు మానసికంగా ఎంతో బాధ అనిపించింది. యూంగ్, ఫ్రాయిడ్ విశ్లేషించిన సిద్ధాంతంలోని లోపాలను గ్రహించడం మొదలెట్టాడు. 1912 లో యూంగ్ అచేతన మనోవిజ్ఞానం (The psychology of unconscious) అనే గ్రంథాన్ని రాశాడు. ఇతను ప్రతిపాదించిన సిద్ధాంతాలలో ముఖ్యమైనది 'సామూహిక అచేతనం.' దీని గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది.

పై విధంగా మానసిక శాస్త్రజ్ఞుల సిద్ధాంతాలను పరిచయం చేయడం జరిగింది.

రెండవ అధ్యాయం **సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం.** ఇరవయ్యో శతాబ్దంలో సృజనాత్మక సాహిత్యం కొత్త పుంతలు తొక్కింది. వీటిలో మనస్తత్త్వ శాస్త్రానికి సంబంధించిన అంశాల ఆవిర్భావం ఒకటి. అయితే ఇది కేవలం యిటీవలి కాలంలో సంభవించిన మార్పేనని, అంతకు ముందు వెలువడిన సాహిత్య ప్రక్రియలకు మనిషి మనస్తత్త్వంతోసంబంధం లేదని కాదు.

అంతేకాకుండా మనస్తత్త్వశాస్త్రంలో వున్న సిద్ధాంతాలు ఇటివల కాలంలోనే వెలుగులోకి వచ్చాయి. కాబట్టి పూర్వకాలపు రచయితలు మనిషి అంతరంగాన్ని యింతగా అవగాహన చేసుకునేందుకు కూడా అవకాశం లేదని కూడా అనుకోకూడదు. మనస్తత్త్వశాస్త్ర సిద్ధాంతాలు ఎలా వున్నప్పటికి వాటిని ఎవరు రూపొందించినప్పటికి మానవ ప్రవర్తనను ఎవరు మార్చలేరు. ఆ ప్రవర్తనలోని వైచిత్రి రచయితలకు అన్ని వేళల ఆకర్షిస్తూ నే ఉంటుంది. దీనికీ సిద్ధాంతాలకు సంబంధం లేదని చెప్పవచ్చు.

ఇంతకు ముందు రచయితలు మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాలు ఇవి అని తెలియకపోయిన రేఖా మాత్రంగా వాటి ప్రభావం కన్పిస్తు ంది

ఈ అధ్యాయంలో ప్రపంచ సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం గురించి తెలుపుతూ, దాని స్థానాన్ని శాస్త్రీయ దృష్టిలో వివరించడం జరిగింది. అంతేకాకుండా తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ పై ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ లు ప్రతిపాదించిన సిద్ధాంతాల ప్రభావం ఎంత వరకు ఉందో తీసుకొని చెప్పడం జరిగింది. తెలుగు సాహిత్య ప్రక్రియలో ఒకటైన నవలలో మానసిక విశ్లేషణ కన్పిస్తుంది ఆ తర్వాత కథా సాహిత్యంలో ఉంది. అందుచేత కొన్ని నవలల్ని తీసుకుని మనోవిశ్లేషణ విధానాన్ని విశ్లేషించడం జరిగింది.

మూడవ అధ్యాయం **తెలుగు కథలలో మనోవిశ్లేషణ ఆవిర్భావం.** ఈ భూమ్మీద మానవుడి సృష్టి జరిగినప్పటి నుండి కథలు చెప్పుకోవడం ప్రారంభమై ఉంటుంది. కొంత మంది వ్యక్తులు ఒక చోటికి చేరి ఏయేవో కబుర్లూ, ముచ్చట్లూ చెప్పుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఏదో ఒక ఆసక్తికరమైన సంఘటనను గూర్చి ఎవరో ఒకరు చెపుతుంటే మిగతావాళ్లు వింటుంటారు. నిజంగా జరిగిన ఒక సంఘటనను గూర్చి చెపుతున్నపుడు ఆ చెప్పేవారు ఆ సంఘటనకు తన కల్పనను కూడా కొంత జోడిస్తారు అలా ఒక నిజమైన సంఘటనకు కొంత కల్పనను జోడించడం వలననే కథలు ఆవిర్భవించాయని అర్థమవుతుంది. అంతే కాకుండా నాగరిక సమాజం అభివృద్ధి చెందిన కాలంలో కూడా ఆదిమ మానవులు కథలు చెప్పుకునే ఉంటారు. ఆ తర్వాత కథ ప్రాచీన కథగా పరిణమించిందని, ఆ పరిణామ దశ ఆధునిక కథగా పరిణమించిందని చెప్పవచ్చు. ప్రాచీన కథకు, ఆధునిక కథకు మధ్య లక్షణాల భేధం అనేది కన్పిస్తుంది

ముద్రణా యంత్రం ఉపయోగం 19 వ శతాబ్ధం ప్రారంభం నుండే బాగా విస్తరించిందని చెప్పవచ్చు. పత్రికల సంఖ్య కూడా బాగా పెరిగింది. పారిశ్రామికీకరణ కారణంగా ప్రజలు పల్లెటూరి నుండి పట్టణాలకు చేరుకోవడం జరుగుతుంది. సంవత్సరాల కొద్దీ కొనసాగే ధారవాహిక నవలలు మాత్రమే కాకుండా ఒకే సంచికలో పూర్తయ్యే కథల్ని కూడా పత్రికలు ప్రచురించాల్సిన అవసరం ఏర్పడింది. కథా ప్రచారానికి ఈ పరిణామం చాలా దోహదం చేసిందని గుర్తుంచుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ అధ్యాయంలో తెలుగు కథ పరిచయం చెప్పడం జరిగింది. ఆ తర్వాత తెలుగు కథ వికాసం ఎలా చెందిందో తెలిపి రచయితలు చేసిన కృషిని కూడా పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా ఆధునిక కథల్లో మనోవిశ్లేషణ ఆవిర్భావం ఏ విధంగా జరిగిందో, దానికి రచయితలు ఎంత వరకు దోహదపడ్డారో కూలంకషంగా చర్చించడం జరిగింది.

నాల్గవ అధ్యాయం **తెలుగు మనస్తత్త్వ కథల్లో - ఇతివృత్తం పాత్ర చిత్రణాంశాలు** ప్రస్తుత విషయాన్ని అనుసరించి పాత్రల అంతరంగ చిత్రణ కథలలో మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాలు పరిశోధనలకు అనుగుణంగా, విభిన్నంగా లేదా ఏ విధంగా రూపుదిద్దుకున్నది పరిశీలనాంశం. మనస్తత్త్వ శాస్త్ర పరిశోధనలను అనుసరించి కథలను పరిశీలించవలసినపుడు తెలుగులో 1940 తరువాతనే వెలువడినట్లుగా స్పష్టమవుతుంది. అనగా శాస్త్రీయ దృక్పథం గల కథలు తెలుగులో గత 60 సంవత్సరాలుగా వెలువడుతున్నాయని చెప్పవలసి ఉంటుంది. అయితే, అంతకుముందున్న కథలు బాహ్య జీవితానికి సంబంధించిన ఇతివృత్త ప్రధానమైనవో, సంఘటన చిత్రణ ప్రధానమైనవో లేదా సంఘ సంస్కరణకు సంబంధించినవో కన్పిస్తా యి

అంతేకాకుండా, ఇక్కడ మరొక విషయం గమనించవలసి ఉంటుంది. ఏ రచయిత లేదా రచయిత్రి ఒక సాంకేతిక లేదా వైజ్ఞానిక సిద్ధాంతాన్ని ముందుంచుకుని దాని ఆధారంగా కథనుగానీ, నవలను గానీ లేదా సాహిత్య ప్రక్రియలను రాయరు. ఆయా శాస్త్రీయ అంశాల మీద రచయితకు అవగాహన, పరిశీలన దృష్టి ఉంటే ఆ రచనలో ఇవి అంతర్లీనంగా చోటు చేసుకుంటాయి. కథా సన్నివేశ కల్పన, పాత్ర చిత్రణలలో రచయిత ప్రతిభాపాటవాలను గురించి ఆయా శాస్త్రీయ సిద్ధాంతాలు దోహదపడుతుంటాయి. ఇందుకు ఉదాహరణగా ఒకే రచయిత రాసిన అనేక కథలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది.

అందుచేత తెలుగు సాహిత్యంలో అనేక మంది రచయితలు ప్రధానంగా నవల సాహిత్యంలో మానసిక ప్రపంచాన్ని ఆవిష్కరించారు. ఆ రచయితలే కథ సాహిత్యంలో కూడా మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాల ధోరణులను అనుసరించి కథలు రాశారు.

ఈ అధ్యాయంలో తెలుగు కథా రచయితలు రాసిన మనోవిశ్లేషణ కథల ఇతివృత్తాలను వివరించడం జరిగింది. ఆ తర్వాత మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతాలను తీసుకొని కథలకు ఆపాదించి, ఆ కథల్లో పాత్రల ప్రవర్తనను గూర్చి చెప్పడం జరిగింది. పాత్రలు -అచేతన, పాత్రలు - లైంగిక సంబంధాలు, పాత్రలు - ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్, పాత్రలు - కాస్ట్రేషన్ కాంప్లెక్స్, పాత్రలు - కలలు, పాత్రలు - కలల ప్రతీకల గూర్చి స్పష్టంగా విశ్లేషించడం జరిగింది. నా పరిశోధన అంశానికి లోబడి (Apply in stories) కథల ఇతివృత్తాలతో పాటు పాత్ర చిత్రణను శాస్త్రీయ నిరూపణ చేయటం జరిగింది

అయిదవ అధ్యాయం **తెలుగు కథల్లో చైతన్య స్రవంతి**. ఈ అధ్యాయంలో చైతన్య స్రవంతి ఒక ప్రత్యేక అధ్యాయంగా తీసుకొని పరిశీలించడం జరిగింది. ఇది మనస్తత్వ శాస్త్రంలో ఒక విధానంగా వచ్చిందని చెప్పవచ్చు. తెలుగు కథా సాహిత్యంలో మనస్తత్వ చిత్రణ గురించి ప్రస్తావించేటపుడు తెలుగు కథలో కన్పించే విధానం, పద్ధతి చైతన్య స్రవంతి గురించి కూడా ప్రస్తావించుకోవాలి తెలుగు సాహిత్యంలో ఆధునికతలో భాగంగా వచ్చిన అంశాలలో చైతన్యస్రవంతి ఒకటి. stream of consciousness అనే పదానికి సమానార్థంగా తెలుగులో చైతన్యస్రవంతి అనే పదం ప్రయుక్తం అవుతుంది

నిజానికి చైతన్య స్రవంతి అనేది కథన పద్ధతుల్లో ఒకటిగా శిల్ప విభాగంలోనే చేరుతుంది. అంతేకాక చైతన్య స్రవంతిని శిల్పానికి సంబంధించిన అంశంగా మాత్రమే గ్రహించడం సమంజసం కాదు. చైతన్య స్రవంతి అటూ శిల్పంగా మాత్రమే కాక సాహిత్యంలో ఒక కొత్త వస్తువును కూడా అందించినదని గుర్తించాలి అదేమంటే మనస్సులో చెలరేగే సంఘర్షణ, అంతర్మథనం అంతకు ముందు సాహిత్య వస్తువే అని తెలుస్తుంది

ఈ అధ్యాయంలో ప్రధాన భాగాలుగా చైతన్య స్రవంతి నిర్వచనాలు లక్షణాలు, సాహిత్యంలో దాని పుట్టుపుర్వోత్తరాలు చైతన్య స్రవంతి ప్రయోజనాలు కథలో చైతన్య స్రవంతి అనే విధంగా పరిశీలించడం జరిగింది.

**ముగింపు** : పై అధ్యాయాలలోనూ పరిశీలించిన అంశాలను సూత్ర ప్రాయంగా పేర్కొనడం జరిగింది. ఇంకా ఈ మార్గంలో జరగవలసిన అంశాలను సూచించి ఈ సిద్ధాంత గ్రంథాన్ని ముగించడం జరిగింది.

# విషయ సూచిక


| | |
|---|---|
| ***కృతజ్ఞతలు*** | **i - ii** |
| ***ముందుమాట*** | **iii - ix** |
| ***1. మనోవిశ్లేషణ సిద్ధాంతం - పరిచయం*** | **1 - 56** |
| 1.1. మనో విజ్ఞాన పరిచయం | 1 - 5 |
| 1.2. మనస్తత్వ శాస్త్ర చరిత్ర | 6 - 14 |
| 1.3. మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాలు | **14 - 28** |
| 1.3.1. మనసు పరిచయం | 15-16 |
| 1.3.2. చేతన (Consciousness) | 16 - 17 |
| 1.3.3. అచేతన (Un Consciousness) | 17 - 19 |
| 1.3.4. ప్రాక్ చేతన (Pre Consciousness) | 19 - 20 |
| 1.3.5. ఉపచేతన (Sub Consciousness) | 20 - 20 |
| 1.4. ఇడ్, ఇగో, సూపర్ ఇగో ల నిర్వచనాలు | **20 - 27** |
| 1.4.1. ఇడ్ (Id) | 21 - 21 |
| 1.4.1. ఇగో (Ego) | 21 - 25 |
| 1.4.1. సూపర్ ఇగో (Super Ego) | 26 - 27 |
| 1.5. లిబిడో | 27 - 28 |
| 1.6. మనస్తత్త్వం- పాశ్చాత్య విద్వాంసుల కృషి | **28 - 56** |

1.6.1. *మనస్తత్త్వం- ఫ్రాయిడ్ సిద్ధాంతాలు* **28 - 38**

1.6.1.1. లైంగిక సిద్ధాంతాలు 29 - 34

1.6.1.2. ఈడిపస్ కాంప్లెక్స్ 34 - 35

1.6.1.3. ఇలక్ట్రా కాంప్లెక్స్ 35 - 36

1.6.1.4. స్ఖాలిత్య సిద్ధాంతం 37 - 38

1.6.1.5. సహజాతాలు 38 - 38

1.6.1.6. కలలు (Dreams) **39 - 46**

1.6.1.6.1. కలల చరిత్ర 39 - 42

1.6.1.6.2. స్వప్న పరిచయం 42 - 45

1.6.1.6.3. కలల ప్రతీకలు 45 - 46

1.6.2. *మనస్తత్త్వం- ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ సిద్ధాంతాలు* **46 - 53**

1.6.3. *మనస్తత్త్వం- కార్ల్ గుస్టావ్ యూంగ్ సిద్ధాంతాలు* **53 - 56**

***2. సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం*** **57 - 76**

2.1. ప్రపంచ సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం 57 - 67

2.2 తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ **67 - 76**

2.2.1. ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావం 67 - 73

2.2.2. ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ సిద్ధాంతాల ప్రభావం 73-76

| | |
|---|---|
| ***3. తెలుగు కథల్లో మనోవిశ్లేషణ ఆవిర్భావం*** | **77 - 95** |
| 3.1. తెలుగు కథ పరిచయం | 77 - 83 |
| 3.2. తెలుగు కథ వికాసం | 84 - 90 |
| 3.3. ఆధునిక తెలుగు కథలో మనోవిశ్లేషణ ఆవిర్భావం | 90 - 95 |
| ***4. తెలుగు కథల్లో మనస్తత్వ – ఇతివృత్తం పాత్ర చిత్రణాంశాలు*** | **96 - 209** |
| 4.1. ఇతివృత్తం పరిచయం | 96 - 97 |
| 4.2. మనోవిశ్లేషణ కథలు - ఇతివృత్తం | 97 - 152 |
| 4.3. మనోవిశ్లేషణ కథలలో - పాత్ర చిత్రణ | 152 - 157 |
| 4.3.1. పాత్ర చిత్రణ పరిచయం | 152 - 153 |
| 4.3.1.1. నమూన పాత్రలు లేదా (Types characters) | 153 - 154 |
| 4.3.1.2. సంక్లిష్ట పాత్రలు (Round characters) | 154 - 156 |
| 4.3.1.3. ప్రతీకగల పాత్రలు | 156 - 157 |
| 4.4. మనోవిశ్లేషణ కథల్లో పాత్రల వైచిత్రి | **157 - 209** |
| 4.4.1. పాత్రలు - అచేతన | 157 - 182 |
| 4.4.2. పాత్రలు - లైంగికసంబంధాలు | 182 - 188 |
| 4.4.3. పాత్రలు - అంగవిచ్ఛేదన భ్రాంతి (castration complex) | 188 - 190 |
| 4.4.4. పాత్రలు - ఈడిపస్ కాంప్లేక్స్ | 190 - 194 |

4.4.5. పాత్రలు - ఆత్మన్యూనత భావం (Inferiority complex) 194 - 201

4.4.6. పాత్రలు – కలలు 201 - 208

4.4.7. పాత్రలు - ప్రతీకలు 208 - 209

***5. తెలుగు కథల్లో చైతన్య స్రవంతి*** **210 - 265**

5.1. చైతన్య స్రవంతి - పరిచయం 210 - 214

5.2. చైతన్య స్రవంతి – లక్షణాలు 215 - 219

5.3. చైతన్య స్రవంతి - పాశ్చాత్య విద్వాంసుల కృషి 219 - 222

5.4. చైతన్య స్రవంతి - ప్రయోజనాలు 222 - 222

5.5. తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి 223 - 229

5.1. చైతన్య స్రవంతి – కథలు 230 - 259

***ముగింపు*** **260 - 263**

***ఉపకరించిన గ్రంథాలు*** **264 - 269**

# 1. మనోవిశ్లేషణ సిద్ధాంతం - పరిచయం

**1.1. మనోవిజ్ఞాన పరిచయం :** మనస్తత్వ శాస్త్రం అనేది తత్వ శాస్త్రంలో ఒక భాగంగా చెప్పవచ్చు. మనస్సు తత్వాన్ని తెలిపే శాస్త్రాన్ని మనస్తత్వశాస్త్రం అంటారు. మనోవిజ్ఞాన శాస్త్రం అనగా సాధరణంగా నిర్వచించినట్లలయితే మనషి యొక్క ప్రవర్తనను తెలిపే శాస్త్రాన్ని మనోవిజ్ఞాన శాస్త్రమని చెప్పవచ్చు. "మనోవిజ్ఞాన శాస్త్రమంటే మానవుల, జంతువుల ప్రవర్తనను తెలిపే శాస్త్రం." (మధుసూధన్ రెడ్డి, పుట 2) మానవుని ప్రవర్తననూ, మానసిక స్థితి గతులనూ, వాటి మూల కారణాలను వివరించి క్షుణ్ణంగా తెలిపే శాస్త్రాన్నే 'మనస్తత్వ శాస్త్ర విజ్ఞానం' అంటారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని సంపూర్ణంగా నిర్వచించలేము. అందరూ ఆమోదించే, అంగీకరించే నిర్వచనాన్ని వివరించడం సులువు కాదు. గ్రీకు తత్వవేత్తల మేధస్సులోంచి పుట్టిన భావాలు చాలా శాస్త్రాలకు ప్రాతిపదికగా పేర్కొనవచ్చు. అట్లాగే మనో విజ్ఞాన శాస్త్రం గురించి కూడా.

సైకాలజీ అనే ఆంగ్ల పదం సైకి (psyche), లోగోస్ ( logos ) ల నుండి ఏర్పడింది. ఇది రెండు గ్రీకు పదాల కలయిక. సైకి అనగా ఆత్మ ( Soul ) అని, లోగోస్ అనగా డిస్ కోర్ (Discourse), అంటే తెలుగులో అధ్యయనమని అర్ధం. ఈ పదాల ప్రకారం సైకాలజీ అంటే ఆత్మను గురించిన శాస్త్రమని (Psychology is the science of soul) చెప్పుకోవచ్చు. సైకి అనే పదం ఒకనొక పాత్ర నుండే పుట్టిందని చేప్పవచ్చు. ఆ పాత్ర గ్రీకు రోమన్ పురణాల్లోని ఉద్భవించిందని పేర్కొనవచ్చు. సైకాలజీ స్పృశించే ప్రధాన సమస్యలన్నీ కూడా ఆ పురాణ గాథలోనే సూత్ర ప్రాయంగా తెలుస్తు ంది ఆ కథ ఏమిటో వివరంగా తెలుసుకోవడం అవసరంగా భావిస్తు న్నాను

ఆధునికాంధ్ర సాహిత్యంలో చైతన్య స్రవంతి అనే పుస్తకంలో ఈప్సికాలోకం అనే వ్యాసంలో రాంభట్ల కృష్ణమూర్తి ఈ కథను వివరించారు. ఇది గ్రీకు రోమన్ పురాణాల్లోని సైకి క్యూపిడ్ ల కథ. సైకి, క్యూపిడ్ ల కథ ద్వారా సైకి అనే పదం ఉద్భవించిందని చెప్పవచ్చు.

కొందరు సైకాలజీ అంటే మనసుని అధ్యయనంచేసే శాస్త్రం (Psychology is the science of mind). అని చెప్పారు. ఆత్మ అనే పదానికి బదులుగా కొందరు తత్వవేత్తలు మనసు అనే పదాన్ని వాడారు. మనసు కనబడదు. ఆత్మ అన్నది కనిపించదు.. కానీ మనసు చేసే చర్యలను కొంతమంది వివరించగల్గినారు.

అరిస్టాటిల్ అనే మేధావి మనస్తత్వ శాస్త్రాన్ని వివరించిన వ్యక్తి. చరిత్రకారులు, ఇతర తాత్త్వికులు ఇతనిని చింతనా చరిత్రలోని గొప్ప మేధావి (The greatest mind in the history of thought) అని కీర్తించారు అరిస్టాటిల్ అభిప్రాయం ప్రకారం మనసు, శరీర ప్రక్రియల అనుభవాల చర్యలను తెలుపుతుంది. మానసిక జీవితమంటే శరీరం, మనసుల పరస్పర చర్యగా పేర్కొంటూ శరీరం చేసే పనే మనసు (Mind is the function of the body) అని నిర్వచించాడు. అయితే ఈ నిర్వచనం అంత ఆమోదయోగ్యం కాదని భావించి కొందరు తాత్త్వికవేత్తలు వ్యక్తుల అనుభవాలకు ప్రాధాన్యమిచ్చి వాటిని గురించి ఆలోచన సాగింది. అనగా వ్యక్తి చేతనావస్తలో ఉన్నప్పుడు అనుభవాలను విశ్లేషించడం జరిగింది. అప్పుడు ఈ శాస్త్రానికి నూతన నిర్వచనమిచ్చారు. అదేమనగా చేతనానుభవాల్ని (conscious experiences) అధ్యయనం చేసే శాస్త్రంగా నిర్వచించారు (psychology is the study of conscious experiences).

అయితే ఈ పద్ధతిలో మొదటిసారిగా ప్రయోగాలు చేసిన వ్యక్తి జర్మన్ శాస్త్రజ్ఞుడు ఊంట్. ఇతను ప్రతిపాదించిన అంతపరీక్షణ పద్ధతి. ఈ పద్ధతిలో అనుభవాలు జరిగిన తర్వాత వాటిని విశ్లేషించడం. కాని ఊంట్ అభిప్రాయం ప్రకారం అనుభవాలు జరుగుతున్నపుడే వాటిని విశ్లేషించాలని పేర్కొన్నాడు. దీనికీ సమ్మతించ లేదు. తర్వాతి కాలంలో చేతనతోపాటు ఆ చేతనలోని విషయాలను అధ్యయనం చేయడం. అంతరంగంలో జరిగే, కలిగే ప్రేరణలను తెలుసుకున్నారు. ఈ దశలో ప్రవర్తనావాదం వెలుగులోకి వచ్చింది. ఈ వాదానికి కొత్త నిర్వచనాన్ని అందించాడు జె.బి.వాట్సన్. 'ప్రవర్తనను అధ్యయనం చేసే శాస్త్రమే మనో విజ్ఞాన శాస్త్రము (psychology is the study of behaviour)'. ఈ నిర్వచనాన్ని చాలామంది అంగీకరించారు. తర్వాత కొన్ని మార్పులు జరిగాయి.

పై విషయాలను పరిశీలించిన తర్వాత మనో విజ్ఞాన శాస్త్రానికి ముఖ్య నిర్వచనాలు కొన్ని కన్పిస్తా యి అవి ఏమిటో చూద్దాం.

1. ఆత్మను గురించి వివరించే శాస్త్రం.

2. మనసును గురించి చర్చించే శాస్త్రము.

3. చేతనానుభవాలను, అచేతనంలో జరిగే విషయాలను అధ్యయనం చేసే శాస్త్రం.

4. జీవుల ప్రవర్తనను అధ్యయనం చేసే శాస్త్రం.

5. మానసిక ప్రక్రియలను , ప్రవర్తనను అధ్యయనం చేసే శాస్త్రం.

మనో విజ్ఞాన శాస్త్రానికి పునాది తత్వశాస్త్రం. అయితే క్రమ క్రమంగా తనకంటూ ఒక స్థానాన్ని మనో విజ్ఞాన శాస్త్రం సంపాదించుకున్నది. వ్యక్తి తన గురించి, తన అనుభవాల గురించి, తన ప్రవర్తన గురించి, తెలుసుకోవాలన్న ఆలోచన మొదట ప్రారంభమైంది. ఈ ఆలోచన ఆది మానవులలో ఎన్నో సందేహాలు కలిగించింది. ఎన్నో ప్రశ్నలకు, సమాధానాలు చెప్పుకున్నారు. ఆ సమాధానాలు అనేక రకాలు. కొందరు మనిషిలో మనిషి ఉన్నాడన్నారు. అతనే ప్రవర్తనను శాసిస్తున్నాడన్నారు. మరికొందరు దైవపరమైన ఆలోచనలతో దైవమే మనిషి ప్రవర్తనను అదుపులో పెడుతున్నాడన్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క వాదాన్ని విన్పించారు. కాని వీటన్నింటిని పటాపంచలు చేసి ఫ్రాయిడ్ నూతన అధ్యయనానికి నాంది పలికాడు. మనషి ప్రవర్తనను గురించి వివరించేది, మనషి ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి దాని గురించిన విషయాలను తెలుసుకోవడానికి అవసరమైతే మనిషి ప్రవర్తనను మార్చడానికి ఈ శాస్త్రం దోహదంచేస్తు ంది

అంతేకాకుండా "వివిధ తరహాల వ్యక్తు లు తమ చుట్టూ వున్న పరిస్థితుల ప్రభావానికి ఎలా బదులు పలుకుతారో చెప్పే శాస్త్రాన్ని మనోవిజ్ఞాన శాస్త్రం అంటాము." ( శ్రీరామ మూర్తి కోడూరి 2001 పుట 14). మన చుట్టూ వున్న పరిసరాలకు అందరూ ఒకే విధంగా ప్రవర్తించలేరు ఒక్కొక్కరి ప్రవృత్తి ఒక్కొ విధంగా వుంటుంది అందుచేతనే ఒకే రకమైన పరిస్థితులు కొందరికి ఎదిరించి విజయ తీరాల వైపు నడిపిస్తే మరికొందరికి మతిస్థిమితం లేని వాళ్ళుగా తయారు చేస్తా యి

ఈ విధమైన పరిస్థితులకు మానవుడు ఏలా బదులు పలుకుతున్నాడో చెప్పడానికి మనోవిజ్ఞాన శాస్త్రంలో అనేక పద్ధతులు ఉన్నాయి. అందులో కొంతమంది మనస్తత్వ శాస్త్రవేత్తలు మనిషి బాహ్య ప్రపం చాన్ని పరిశీలిస్తే మరికొంతమంది అంతరంగా ప్రపంచంలో సంఘర్షణలను చెబుతారు. బాహ్య లోకంలోని వాస్తవాలను బలాలను మనిషి ఎలా గుర్తించలేక పోతున్నాడో కూడా వివరిస్తా రు మానవుడిని సంపూర్ణంగా అర్థం చేసుకోవాలంటే ఈ ప్రయత్నమంతా జరగాల్సిందే, జరుగుతుంది కూడా. మనస్తత్వ శాస్త్రంలో అనేక సిద్ధాంత పరమైన దృక్పథాలు వున్నాయి. వాటిలో ప్రవర్తన వాదం, నిర్మితివాదం, సమగ్రా కృతి మనోవిజ్ఞాన శాస్త్రం లేదా గెస్టాల్ట్ మనో విజ్ఞాన శాస్త్రం, ప్రకార్యక వాదం, మనోవిశ్లేషణ లు కన్పిస్తు న్నాయి ఇందులో మనోవిశ్లేషణ ముఖ్యమైనది.

**1. ప్రవర్తన వాదం (Behaviourism) :** మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం వాస్తవ ప్రతిస్పందనలను, వస్తు గతంగా అధ్యయనం చేయాలనే మనోవిజ్ఞాన శాస్త్ర సైద్ధాంతిక ధోరణి జంతువుల్లో, మనుషుల్లో మానసిక ఘటనలను వాస్తవికంగా లేదా సంభావ్యమైన ప్రవర్తనగా రూపొందే విధానాలుగా సమర్థవంతం గా అభివర్ణించ వచ్చునని ఈ వాదం చెబుతుంది. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు, పుట 138)

**2. నిర్మితి వాదం (Structuralism) :** మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం మనోవైజ్ఞానిక చింతనలో ప్రారంభ దశకు చెందిన సంప్రదాయం. అంత : పరీక్షణ లేదా ప్రయోగాత్మక పద్ధతి ద్వారా సర్వ మానసిక విషయాలను మానసిక మూలకాలలోకి వచ్చునని చెబుతుంది. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు, పుట 107)

**3. సమగ్రాకృతి మనోవిజ్ఞాన శాస్త్రం లేదా గెస్టాల్ట్ మనో విజ్ఞాన శాస్త్రం (Gestalt psychology) :** మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం ఇది జర్మన్ మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు రూపొందించిన దృక్పథం. ప్రవర్తనను మూల కాలలోకి విడగొట్టి అధ్యయనం కన్నా చేయడం ప్రవర్తన నమునా మొత్తా న్ని ఏకంగా అధ్యయనం చేయాలని చేప్పే సంప్రదాయం. అవయవి (whole), అవయవాల (parts) మొత్తం కంటె ఎక్కువ సమగ్రా కృతికి ప్రాముఖ్యం యివ్వాలన్నారు. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు, పుట 227).

**4. ప్రకార్యకవాదం (Functionalism) :** మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం నిర్మాణ వాదమూ, కార్య కరణ వాదమూ, గెస్టాల్ట్ వాదాలూ ఈ మూడింటి మధ్యే మార్గాన్ని దృక్పథం అనుకూలన కార్యానికి దోహదం చేసే అన్ని కార్యాలను ప్రవర్తన అనుభవాలతో సహా, అధ్యయనం చేయాలనే వాదం. (మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు, పుట 126).

పైన పేర్కొన్న వాదలు ముఖ్యమైనవి. వీటిలో 20 వ శతాబ్దంలో ప్రచారంలో వచ్చిన మనోవిశ్లేషణ సిద్ధాంతం అత్యంత ముఖ్యమైనది.

**5. మనోవిశ్లేషణ (Psycho analysis) :** మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం అచేతనావస్థలో ఉన్న మానసిక సంఘర్షణను విశ్లేషించి నయం చేసే ఒక చికిత్సా విధానం. " మనోవిశ్లేషణం (psychoanalysis) లో ముఖ్య పరికరం స్వేచ్ఛా సంసర్గం. ఈ స్వేచ్ఛా సంసర్గం పద్ధతిని ఫ్రాయిడ్ ఏ ఒక్క రోజులోనో రూపొందించినది కాదు. కాలం మీద పరిణితి చెందింది. అందుచేత దానికి తిధి

వారాలను నిర్ణించలేం. అది 1892 - 1895 ల మధ్య క్రమ పరిణామం చెందిందని చేబితే బాగుంటుంది. సమ్మోహనం, సూచన (suggestion), నిర్బంధం (pressing), ప్రశ్నించడం ల ద్వారా ఈ విధానాన్ని పుటం పెట్టి నిగ్గు తెల్చాడు. దీని నుంచే మనోవిశ్లేషణం జనించినది మనోవిశ్లేషణం అనే పదం మొట్ట మొదటిసారిగా 1896 మార్చి 30 వ తేదిన ఫ్రెంచి భాషలో వ్రాసిన వ్యాసంలో ఉదాహృతమైంది." (వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 2008 పుట 53-54).

ఫ్రాయిడ్ తన పరిశోధన జీవితంలో ఒక మైలు రాయి చీకటి ప్రపంచమైన అచేతనంలో తోంగి చూడడం చరిత్రలో ఎవరు సాహసించినట్లు మనకు కన్పించరు, ఎవరికి సాధ్యం కాలేదు కూడా. తర్వాతి అన్వేషణల్లన్ని కూడా దీని నుంచే పుట్టాయని చెప్పవచ్చు. అవి అన్నీ దీనికి సంబంధించినవే. ప్రపంచంలో జరిగిన ప్రతి సంఘటనకు కారణం అంటూ ఒకటి వుంది. అకారణంగా ఏది జరగదు. శూన్యం నుంచి ఏది పుట్టదు అని నమ్మి అలాగే ఆలోచనా సరళికి కూడా కారణం వుంది. కారణం తెలుసుకోవాలంటే సరళిను చెదరి పోనీయరాదు అని అనుకోని విశ్లేషణను ఆరంభించాడు.

ఫ్రాయిడ్ నూతన సిద్ధాంతంతో ప్రభావితం గాని జీవితరంగం లేదంటే అతిశయోక్తి ఎంతమాత్రమూ కాదేమో. సాంఘిక శాస్త్రం, సాంఘిక సంక్షేమం, రాజకీయాలు, చట్టం, కుటుంబం, విద్య, యువకుల అత్యాచారాలను సరిదిద్దడం, మానసికరుగ్మతలు, వైద్యం, కళలు, ప్రచారం, ప్రకటనలు, మతం, వినోదం, న్యాయం, నీతినిజాయితిలన్నీ కూడా శాస్త్రీయ తకు భుమికగా నిలపవచ్చునని సూచించారు ఫ్రాయిడ్. ఈ విశ్లేషణ శాస్త్ర పరంగా చూసిన, సాహిత్య పరంగా చూసిన మనోవిశ్లేషణ సిద్ధాంతం యొక్క ప్రాధ్యాన్యత అసమానమైనది.

ఒక వస్తు వు మార్కెటులో లభిస్తు ందంటే దాని యొక్క ముడి పదార్థం తెలుసుకోవాలి. అదే విధంగా సృజనాత్మక సాహిత్యంపై విశ్లేషణ జరగాలంటే ముందుగా మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాల పైన అవగాహన అవసరం. తెలుగు సాహిత్యంలో కథను విశ్లేషించాలంటే మనస్తత్వశాస్త్రంలోని మనోవిశ్లేషణ చరిత్ర, పుట్టుపూర్వోత్తా రాలను మరియు వివిధ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. చేతన, అచేతన, ల గురించి ప్రధానంగా ప్రస్తా వించుకోవాలి అయితే ఈ సిద్ధాంతం అచేతన గురించిన అధ్యయనం చేస్తు ంది కాబట్టి దీనిని depth psychology అంటారు.

**1.2. మనోవిశ్లేషణ చరిత్ర** : వియన్నాకు చెందిన సిగ్మాండ్ ఫ్రాయిడ్ అనే శాస్త్రవేత్త మనోవిశ్లేషణను మొట్ట మొదట ప్రపంచానికి పరిచయం చేశాడు. మనస్తత్వ శాస్త్రంలో ఒక ప్రధాన భాగంగా మనోవిశ్లేషణను పేర్కొంటాము.

19 వ శతాబ్దంలో ప్రపంచ వైద్యశాస్త్రాన్ని భ్రాంతిని, విస్మయాన్ని కల్గింప చేసింది ఈ మనోవిశ్లేషణ సిద్ధాంతం (Psychology). ఈ సిద్ధాంతం మానసిక వ్యాధులకు, బలహీనతలకు నివారించే వైద్య విధానం గాను కూడా శాస్త్రజ్ఞులు అంగీకరించారు. 19 వ శతాబ్ధం కంటే ముందు ప్రపంచంలో మానవుడు మానసిక వ్యాధులకు గురవ్వలేదా? ఫ్రాయిడ్ పరిశోధనల కంటే ముందు మనస్తత్వ పరిశీలన జరుగ లేదా? అనే సందేహాస్పదమైన అంశాలు తప్పనిసరిగా వస్తుంది నిజానికి ఫ్రాయిడ్ కంటే ముందే మనస్తత్వ శాస్త్రాన్ని గురించిన పరిశోధనలు అత్యంత ఆసక్తికరంగా జరుగుతున్నవి. వాస్తవానికి పదే పదే చూస్తే ఈ మన స్తత్వ శాస్త్రానికి ఎంతో ప్రాచీన చరిత్ర వుంది.

ప్రకృతి ఒడిలో పెరిగినటువంటి మనిషికి మనస్సు, దీనికి సంబంధించిన కదలికలు, భ్రాంతులు లేవని చెప్పలేం. చరిత్రలో పూర్వపరాలు పరిశీలిస్తే అనేక మానసిక వ్యాధులకు చిత్తవిభ్రమణం వంటి ఉన్మాది అవస్థల గురించిన అధ్యయనం క్రీ. పూ. 460 లోనే శాస్త్రజ్ఞులు, వైద్యులు శోధనలు చేసినట్టు ఆధారాలు కన్పిస్తున్నాయి హిప్పొక్రేటస్ (Hippo Crates) అను వైద్య శాస్త్రవేత్త మెదడులోని కండరాల నిర్మాణంలో గాని, పనిచేసే విధానంలో గాని సంభవించిన అసహాజ లక్షణాలే మానసిక వ్యాధులకు మూల కారణమని పే ర్కొన్నాడు. తర్వాత కొంత కాలం వరకు స్తబ్ధత ఏర్పడిందని చేప్పవచ్చు. తిరిగి క్రీ. శ 60 లో ఆరేటెస్ (Aretaeus), క్రీ. శ 160 లో గాలెన్ (Galen) అను శాస్త్రవేత్తలు మానసిక సమస్యలపై కొంత ఆసక్తి కనబర్చారు. ఆ తర్వాత మానవుడి జీవన విధాంలోను, మార్పులు చేర్పులు రావటం కన్పిస్తుంది కాల క్రమేణ మనిషికి, మనస్సుకు మధ్య సంబంధాలను పెట్టుకోకపోవడం చూడవచ్చు. మనిషి, మనస్సు కన్న సాంఘీక నియమాలకు, కట్టుబాట్లకు, మతానికి అధిక ప్రాధాన్యత యివ్వడం అనేది కన్పిస్తుంది

మధ్యయుగ కాలంలో మానసిక బలహీనతలకు, వ్యాధులకు బారినపడిన వారి పరిస్థితి దారుణం గాను, భరింపరానిదిగాను ఉండేది. మానసిక రుగ్మతలకు లోనైన వారు సాధారణ మానవుడిగా పరిగణిం పబడేవారు కాదు. వైద్య సేవలను అందుకునే వాళ్ళు కాదు. కారణం మానసిక వ్యాధి ఉందని తెలిస్తే అవ మానంగా భావించేవారు. వారికి మృత్యువే శరణంగా అనుకునేవారు. తర్వాత ఈ పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. క్రీ. శ 1792 లో ఫ్రాన్స్ కు చెందిన

ఫిలిప్ పీనల్ (Philip pinel) అనునతడు జ్వరం, తలనొప్పి, క్షయ వంటి శారీరక రోగుల వలనే మానసిక బలహీనత కూడా ఒక వ్యాధి అని తెలియజేయ డం కన్పిస్తు ంది

క్రమ క్రమంగా వైద్యులు, శాస్త్రజ్ఞులు ఈ మానసిక రుగ్మతలకు కారణాలు వెతకడం, పరిశోధనలు చేయడం ప్రారంభించారు. అప్పటి వరకు ప్రజలలో వున్న అపోహలు తొలగిపోయి మనస్తత్వ శాస్త్ర విజ్ఞా నం మీద దృష్టి సారించారు.

ఇదే సమయంలో మనస్తత్వశా స్త్రం పరిశోధనలో కొంత పురోగతి కనపడుతుంది. మానసిక వ్యాధులకు సంబంధించిన శాస్త్ర పరిశోధనల పై మరింత కృషి చేయడం, మానసిక వ్యాధిగ్రస్తు లైన వారి చరిత్రలను పరిశీలించి వారిలో ఏ రకమైన మార్పులు సంభవిస్తు న్నాయని పరిశీలించి మరికొన్ని వివరాలను ప్రకటించాడు ప్రొపెసర్ ఎమిల్. క్రెపిలిన్ (Emil Kraepelin). ఇతడు సుప్రసిద్ధ శాస్త్రవేత్త వుంట్ (Wundt) శిష్యుడు. ఇతని పరిశోధన ఇతర శాస్త్రజ్ఞులలో ఆసక్తిని రేపింది. క్రెపిలిన్ తో ఒక రకంగా కెస్ స్టడీ (case study) ప్రారంభమైందని చెప్పవచ్చు. నరాల బలహీనతలు, వాటి వలన వచ్చే మానసిక వ్యాధులు, నరాల బలహీనతల వలన ఏర్పడిన అవలక్షణాలకు సంబంధించిన పరిశోధన ప్రారంభమైంది

అంతే కాకుండా శారీరక సంబంధమైన నొప్పులు, బాధలు వేధిస్తు న్నాయని చెప్పే వాళ్ళకి భౌతికం గా ఏ బాధలు లేకపోవడం డా. బియర్డ్ అనే అమెరికా శాస్త్రజ్ఞుడు గమనించాడు. వైద్యుడిగా రోగినే పరిక్షించినపుడు వైద్య, విజ్ఞాన పరంగా రోగం అంతుపట్టక పోవడం, రోగి బాధపడుతున్నట్లు చెప్పడం బియర్డ్ ను పెద్ద చిక్కులో పడేసింది. వైద్య శాస్త్రానికి అందని కారణం ఏదో వుండి వుంటుందని అనుమానం వచ్చింది. రోగి మానసిక స్థితి గురించి తెలుసుకోవడం ప్రారంభమైంది "ఈ బాధలు, నొప్పులు అన్నీ నరాల బలహీనత వలన వారు ఊహించుకునే బాధలే అని కనుగొన్నాడు. దీన్ని ఉన్మాదం అని చెప్పడానికి విల్లేదు. రోగిలో ఉన్మాదమని చెప్పదగిన లక్షణాలేవి వుండవు అని డా. బియర్డ్ ఈ రకమైన మానసిక స్థితి ఉన్మాదం (Insanity)గా కాక, నరాల బలహీనత (Neuras thenia) గా గుర్తించాడు" (విద్వేశ్వరి. డి 1980 పుట 12) బియర్డ్ కృషి వలన రోగ నిర్ణయ జరిగిందని చెప్పవచ్చు. కాని రోగనివారణ కు చర్యలు మాత్రం కనుగొనలేక పోయారు.

క్రీ.శ 1880 లో ఎలక్ట్రిక్ షాక్ ద్వారా రోగాన్ని నిర్ణయింపవచ్చునని, హైడిల్ బర్గ్ (Heidelberg) యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ హెన్ రిచ్ ఎర్బ్ (Hein rich Erb) అనునతడు పేర్కొన్నాడు. ఈ విధానం మానసిక వైద్య నిపుణులలో అత్యంత సంచలనం రేపింది. అయితే దీని ప్రభావం కొద్దికాలమే ఉండడం చూడవచ్చు.

ఈ సమయంలో మానసిక శాస్త్ర విజ్ఞానానికి నూతన అధ్యాయనం ప్రారంభ మైంది. సిగ్మండ్ ఫ్రాయిడ్ ఈ శాస్త్రానికి ఆది గురువని చెప్పవచ్చు. ఈయన కొత్త ప్రయోగాలు చేస్తూ నూతన మార్గాలను అన్వేషిస్తు న్నాడు ఈ సమయంలో ఫ్రాన్స్ దేశస్థుడైన చార్ కోట్ (Char Cot) అను శాస్త్రవేత్త రోగి మనస్సును వశీకరణ చేసుకొని, కొంత వరకు వశీకరణ ప్రభావం వలన మానసిక వ్యాధులకు కారణాలు, నివారణ చర్యలు కనుగొనే ప్రయత్నాలు చేస్తు న్నట్లు ఫ్రాయిడ్ తెలుసుకున్నాడు. క్రీ.శ. 1885 లో ఫ్రాయిడ్ పారిస్ కు వెళ్ళి చార్ కోట్ ను అనుసరించి అతని ప్రయోగాలను, ఫలితాలను ఇతర భాషలలోకి అనువదిం చాడు.

ఇక్కడ ఫ్రాయిడ్ కి ఈ విధానంలో ఒక లోపం కన్పించింది. ఏ వ్యక్తి మనస్సుకు గానీ, చిత్త విభ్రమ ణం గల వానికి గానీ తన యిష్టాలతో పనిలేకుండా వశీకరణ చేయడం సాధ్యం కాదు. అందుచేత ప్రొఫెసర్ చార్ కోట్ ప్రయోగాలు ఫ్రాయిడ్ కు సంతృప్తిని కల్గించలేదు.

ఫ్రాయిడ్ చార్ కోట్ ను కలుసుకునే ముందు డా. బ్రుయర్ తో ఈ విషయం గురించి చర్చించటం జరుగుతుంది. వారి చర్చలో డా. బ్రుయర్ ఒక కొత్త, వింత విషయాన్ని వివరించాడు. అది ఒక యువతికి సంబంధించిన గాథా. కారణం లేని రోగాలకు కారణం ఉందని కనుగొనడంలో దోహదం చేసిన ఒక యువతి కథ లోకవిదితమే. ఆ యువతి చరిత్ర గురించి తెలుసుకుందాం.

మనోవిశ్లేషణ గురించి తెలుసుకోవాలన్న, చర్చించాలన్న, చదవాలన్న ప్రతి ఒక్కరికి ఆమె చరిత్ర తెలిసినదే. ఎందుకనగా మనోవిశ్లేషణ విధానానికి ఒక మలుపుగా అనుకోవచ్చు. ఆ యువతి అసలు పేరు బెర్తా పాపెన్ హిమ్. ఈమె వయస్సు 21 సంవత్సరాలు. అందమైన యువతి. ఈ యువతి పక్షవాతంతో బాధపడుతూ వుంటుంది. ఆ రోగిని పరిక్షించడానికి డా. బ్రూయర్ వేళ్ళి, ఆమె రోగానికి గల కారణాలను కనుకున్నే పనిలో నిమగ్నమై అనా ఓ అనిపేరు పెట్టి, ఆ రోగి యొక్క నేపథ్యాన్ని ఫ్రాయిడ్ తో పంచు కుంటూ ఇలా చెబుతాడు.

ఆమె తండ్రి చనిపోయే ముందు కొన్నాళ్ళు మంచం పట్టింది. అప్పుడు ఆమె నిద్రహారాలు మాని రేయింబవళ్ళు తండ్రికి సేవ చేసింది. అంటే ఆ తండ్రి పై అంతటి ప్రేమను కల్గి ఉందని చెప్పవచ్చు. తండ్రికి సేవ చేయడం వలనే రోగం వచ్చినదని తన తల్లి నమ్మింది. ఈ క్రమంలోనే అనా ఓ ఒక రోజు మూర్చ పోయింది, కంఠం కండరాలు పని చేయలేదు. తర్వాత ఎడతెగని దగ్గు ఒకరోజయితే ఆమె సరిగా చూడలే కపోయింది. ప్రతిదీ రెండుగా కనిపించేది. మరో రోజు తన మాతృభాష జర్మను మరిచిపోయి ఆంగ్లభాష మాట్లడడం మొదలేట్టింది వశీకరణ ప్రయోగించబడిన సమయంలో తనని మాట్లాడనీయమని డా. బ్రుయర్ ని కోరింది.

అప్పుడు ఆ యువతి తన దైనందిన జీవితంలో పైకి చెప్పటానికి అభ్యంతరకరమైన విషయాలను, సంఘటనలను చెప్పడం కన్పిస్తు ంది అన్నిటిలోకి ఒక విచిత్రమైన విషయం ఒకటి ఉంది. "ప్రతి సంజవేళ అర్థ చేతన ( Half conscious) స్థితిలోకి వెళ్లుతూ ఉండేది. అంటే ఆమెకు రెండు చేతనావస్థలు ఉండేవి. ఆ స్థితిలో ఆమె అటూ ఇటూ ఊగిపోయెది." (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008, పుట 40) ఇలా చెప్పుకుంటూ పోతున్నాడు బ్రూయర్. " మరో రోజు ఆమె వద్ద వెళ్ళి మంచం పక్కకు నిలబడ్డాడు. అయితే ఆమె జ్ఞాపకాలను నెమరువేసుకోలేక పోయింది. అప్పుడు బ్రూయర్ ఆమెను సమ్మోహన పరిచా డు. ఆ సమ్మోహన స్థితిలో జ్ఞాపకాలను గుర్తు తేచ్చుకోగల్గింది అప్పుడు ఆమె పూర్తిగా అచేతనలోకి వెళ్ళి ఇలా అంటుంది " మరో రోజు నాన్న మంచం ప్రక్కనే కూర్చొని ఉన్నాను. దూరాన హోటలు నుంచి వస్తు న్న మధుర నృత్య సంగీతాన్ని వింటున్నాను. నా వయసు వారంతా అక్కడ సరదాగా కేరింతలు కొడుతూ నృత్యం చేస్తు న్నారని చెట్టాపట్టాలు వేసుకు గంతులు వేస్తు న్నారని నా మనస్సులో ఒక ఆలోచన మెదిలింది. నేను కూడా వారి మధ్య ఉంటే ఎంత బాగుండేది అని అనిపించింది. మళ్ళీ వెంటనే నన్ను నేను తిట్టుకున్నాను. ఏమిటి ఇలాంటి దుర్మార్గపుటాలోచనలు పితృ సేవలో నిమగ్నమైన నాకు ఇటువంటి ఆలోచనలు రాదగునా? తండ్రియేడ నా విద్యుక్తధర్మం ఏమిటి? నా మనసులో ఉరకలు పరకలు తీసే ఈ ఆలోచనలు ఏమిటి ఓ భగవంతుడా? నన్ను ఈ పాపం నుంచి రక్షించు తండ్రియేడ నా విద్యుక్తధర్మాన్ని విస్మరించి స్వసుఖ లోలతలో మునిగిపోయే ప్రమాదాన్నుంచి రక్షించు. ఈ ఘర్షణతో నేను సతమతమయ్యే సమయంలోనే నాకు దగ్గు తెర ప్రారంభమైంది. (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008, పుట 42) "

కొన్ని కొన్ని సంఘటనలను ఎన్నోసార్లు పున:స్మరణ చేయవల్సివచ్చేది. డా. బ్రూయర్ చెప్పుకుంటూ పోతున్నాడు. అంతలో ఫ్రాయిడ్ అందుకొని మీరు కనిపెట్టింది ఏమిటో మీరు గుర్తించారా? లేదు ఏమిటి అన్నాడు బ్రూయర్.. హిస్టీరియాకు కారణం ఉందని చెప్పాడు ఫ్రాయిడ్ మానవులను ఎక్కువగా భయపెట్టేవి ప్రేమ, లైంగికతలకు సంబంధించిన భావాలని నాడీ రుగ్మతకు లైంగికత కు సంబంధం ఉన్నదని అనా ఓ విషయంలో లైంగిక కారకం ఉందని నిర్ధారించాడు. "తండ్రి మంచం వద్ద కూర్చొని ఉన్నప్పుడు నవ్వుతూ పేలుతూ నృత్యం చేస్తున్న యువతీ యువకుల ప్రేమికుల కలకలం విన్నది. తనూ వారితో కలిస్తే బాగుండుననుకున్నది. తనూ వారిలాగే ప్రేమలో పడితే బాగుండునను కున్నది. ఈ వాంఛ ఆమెను భయభ్రాంతను చేసింది. ఒకపక్క రోగిష్టి తండ్రి, ఆ తండ్రి యెడ తను నిర్వర్తించవలసిన విధులు. మరోపక్క ఆ ప్రలోభం ఈ రెండింటి మధ్య ఘర్షణ. ఈ సంగతి వింటే లోకం ఏమను కొంటుంది? అంతరంగంలో ఈ ఘర్షణ జరుగుతున్నప్పుడే ఆమెకు రోగ లక్షణాలు వచ్చాయి ఇందులో నాకు లైంగిక కారణం కన్పిస్తుంది (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008, పుట 51)"

ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగినాయి బ్రూయర్, ఫ్రాయిడ్ తో ఏకీభవించలేదు. కనీ అనా ఓ తో పాటు లూసి, ఇలిజబెత్, కేథరీనా, యమీవాన్ ల కథలను తీసుకొని చికిత్స చేసి నిరూపించాడు. దీనినే ఒక విధంగా సుప్త చేతన (un concious) లో దాగి వున్న విషయాలను చెప్పాడు. అంతే కాకుండా నిజ జీవితంలో అతి ప్రాముఖ్యమైన విషయాలను విస్మరించిన అనగా ఉపచేతన (sub concious) లో దాగి వున్న విషయాలను బహిర్గత పరచడం కన్పిస్తుంది. ఇది ఒక విధంగా డాక్టర్ కి పెద్ద పరీక్ష. అంతే కాకుండా ఎంతో కాలాన్ని వృథాయిపోతుంది. అయితే అన్ని విషయాలు నిస్సంకోచంగ చెప్పటం వలన రోగి మనస్సులో వున్న బరువు నరాల ఉద్రిక్తత కొంత తగ్గి ప్రశాంతత ఏర్పడుతుంది. అన్నాఓ (Annao) డా. బ్రుయర్ దగ్గరకు వచ్చి ఈ పద్ధతిలో ఎంతో ప్రయోజనాకరంగా ఉందని పేర్కొంది. దీనిని వాక్చికిత్స అనవచ్చు. ఫ్రాయిడ్ కు ఈ విషయంపై అత్యంతాసక్తిని కనబరిచి బ్రుయర్ తో కలిసి ప్రయోగాలు చేయ డం ప్రారంబించాడు. క్రీ.శ. 1893 సం. లో వీరిద్దరు కలిసి మొదటిసారిగా నరముల బలహీనత యొక్క మానసిక యంత్రాంగం (The Psychic mechanism of Hysterical phenomena) అను పేర వాక్చికిత్స విధానాన్ని ప్రకటించారు.

అటు తర్వాత 1895లో నరముల బలహీనతల పరిశీలన (Studies in Hysteria) అనే మరోక వ్యాసంలో వారి ప్రయోగ విధానాలను విపులంగా ప్రకటించారు. ఈ ప్రయోగాలు బ్రుయర్,

ఫ్రాయిడ్ లకు మంచి ఫలితాలను యిచ్చాయి. వారు ఈ పద్ధతిని 'మనో వేదనా విమోచనా విధానం' Cathartic method అనే పేరుతో వ్యవహరించారు. ఈ ప్రయోగంతో ఎన్నో కొత్త విషయాలను కనుగొన్నారు. ఇందులో ముఖ్యమైంది బలహీన, విభ్రమణాలు ఏర్పడ్డానికి కారణం, వ్యక్తిగత చరిత్ర, గతంలో జరిగిన సంఘటనలు, బాధాకరమైన విషయాలు మనస్సుపై ప్రభావం చూపి మనిషిని బాధించి రోగ పీడితుణ్ణి చేస్తుంది ఈ విధంగా వున్నప్పుడు రోగి తన బాధను పైకి చెప్పటం ద్వారా కొంత ఉద్రిక్తతనరాల ఒత్తిడి తగ్గి ఉపశమనం పొందగల్గుతాడు.

ఈ పద్ధతిలో చికిత్స పొందిన ఒక యువతి గాథ చూస్తే మరింత స్పష్టమౌతుంది. " ఒక యువతి తన చెయ్యి నొప్పిగా వుందని డాక్టర్ని చూపిస్తుంది జలుబు కూడా చేస్తుంది అందుకు ముందు గుర్తగా కండరాల నొప్పిరావటం సహజమేనని, బహుశః ఈ చేతి నొప్పి అటువంటిదై వుంటుదని డాక్టర్ మందిస్తాడు కాని అమెకు నొప్పి తగ్గదు. మళ్ళీ డాక్టర్ కీళ్ళ నొప్పి అని భావించి, కీళ్ళ నొప్పుల నివారణకు మందు వాడుతుంది. అయినా ఫలితముండదు. దీనితో మనో వేదనకు గురైంది. రకరకాల ఊహలు, ఆలోచనల వలన మనశ్శాంతి లోపిస్తుంది చివరికామె మనస్తత్వవైద్యుడి దగ్గరకు వెళ్ళుతుంది. అక్కడ అనేక విషయాలు బయట పడతాయి.

ఈ చేతి నొప్పికి ఒక గాథ ఉంది అది చేప్పమంటాడు. అప్పుడు ఆ యువతి కాలేజీ రోజుల్లో ఒక యువకుడితో పరిచయముందని, అతడు ఆమె పట్ల ఎంతో గౌరవాన్ని, అభిమానాన్ని చూపించే వాడనీ, కొద్ది రోజుల తర్వాత అది అభిమానం కాదని ప్రేమని నమ్మింది. బందువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు వీరి వివాహం గురించి మాట్లాడ టం జరిగింది. అంతలో కాలేజీ చదువులు పూర్తవుతాయి

ఆమె వివాహ ప్రస్తావన తేగానే అతడు అంగీకరిస్తాడు కానీ ఏలోటు రాని సౌఖ్యవంతమైన జీవితం గడపాలని , భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నానని కష్టపడి పనిచేసి, ప్రత్యేకమైన విలువలను, గౌరవాన్ని సంపాదించాలని తన కోరికను వ్యక్తపరుస్తాడు దానికి ఆమె అతడి కోరికను గౌరవించి, అతడి కోసం వేచి చూడాలని నిశ్చయించుకుంటుంది. సంవత్సరం సెలవులకు అతడు, ఆమె ఇంటికి రావటం కుటుంబ సభ్యులతో, బంధువులతో ఆనందంగా గడపడం జరుగుతుంది. వీరు తప్పక వివాహం చేసుకుంటారని అందరు భావిస్తారు కొంత కాలానికి అతడు తాననుకున్నది సాధించానని ఉత్తరం రాస్తాడు ఎప్పటిలా గానే సెలవులకు వస్తాడు వివాహ ప్రస్తావన తీస్తాడని ఆశతో ఎదురు చూస్తారు కానీ వివాహ ప్రస్తావన తీసుకోరాకుండా తిరిగి పయనమౌతాడు. దీనికి

స్నేహితులు, కుటుంబ సభ్యులందరు ఇక అతడిని మరిచి పోవడం మేలని చెప్తారు అప్పుడు ఆమె మనస్సు గాయపడుతుంది. అంతలో ఆమె తేరుకొని, వెళ్ళిపోతే వెళ్ళిపోనీ ఎంత మాత్రం కష్టం కాదనీ చెప్తుంది కానీ అంతరంగంలో ఈ భావనను తొలగింపచేసుకోవటం అంత సులువు కాదని తోచింది. ఆమెలో సంఘర్షణ ప్రారంభమైంది

అతడు ద్రోహి కాదు, దుర్మార్గుడు కాదు. అవకాశవాది కాదు. అతనితో తనకు సన్నిహిత పరిచయం వుంది. కాని ఇలా ఎందుకు జరిగింది. అతనికి తన మనస్సులోని భావాలు తెలియదా. ఇది లోపలి ఆలోచన. అతడు నా అభిమానాన్ని గాయపరిచాడు. నన్ను ఒక ఆట వస్తువుగా వాడుకున్నాడు. నా వాళ్ళలో నా గౌరవాన్ని భంగపరిచా డు. అవమాన పరిచాడు. నన్ను నా మనస్సుని గుర్తించలేని వాడు నాకు అవసరం లేదు. (Bill A.A. Basic principle of sycho Analysis page 8) ఇవి పై పై ఆలోచన. ఈ రెండు విభిన్న భావనలకు ముడి కుదర లేదు. అటుతర్వాత కొంత కాలానికి చెయ్యి నొప్పి ప్రారంభమైంది ఇంత వరకు చెప్పిన విషయాలన్ని వాక్చికిత్సలో బయటపడ్డాయి. అయితే ఈ కేసుకు ఒకే ఒక విషయం మూలాధారమైంది. అది ఒక సంఘటన కారణమై ఉంటుందని ఆమె కూడా భావించలేదు. ఆ సంఘటన సుప్తచేతనలో (un conscious ness) దాగి వుండిపోయింది.

అది ఏమనగా చివరిసారిగా ఆమె కల్సినప్పుడు అతడు తిరిగి వెళ్ళిపోయే ముందు రోజు సాయంత్రం ఇద్దరు కలసి షికారుకెళ్ళారు. ఆమె ఆ సమయంలో వివాహ ప్రస్తావన తీసుకొ స్తాడని భావించింది. కాని అతడు మామూలు విషయాలు మాట్లాడాడు. ఆమె నిరాశకు గురైంది. తిరిగి వస్తూ వెళ్ళిపోయే ముందు అతడు ఆమె చెయ్యినొక్కి విరుద్ధంగా వీడ్కోలు చెప్పటం చేశాడు. ఎదురు చూసిన దానికి విరుద్ధంగా భావాన్ని ప్రకటించడం అతడి స్పర్శ ఆమెకు అవాంఛనీయము, భరింపరానిది అయింది. తన మనస్సుని గాయపరిచిన ఆ క్షణాన్ని, ఆ స్పర్శను మర్చిపోవాలని ఆమె అనేక విధాలుగా ప్రయత్నించింది. మరచిపోయాననే అనుకుంది. కాని ఆ మానసిక సంఘర్షణ శారీరక బాధగా మారిందనే విషయం వాక్చికిత్స ద్వారా వైద్యుడు గుర్తించే వరకు ఆమె గ్రహించలేక పోయింది. అన్ని విషయాలు బహిర్గతం చేయడం ద్వారా ఆవేదన, ఒత్తిడి తగ్గి ప్రశాంతత ఏర్పడింది. చేతి నొప్పి కారణం తెలిసిన తరువాత ఆమెకు ఆ బాధ నుంచి ఉపశమనం దొరికింది.

ఈ రకమైన గత చరిత్రను పరిశీలన తర్వాత వ్యక్తి మనసులోని ఏ మూలో దాగివున్న సంఘటన లను బహిర్గతం చేయటం ద్వారా అణచబడిన ఉద్రిక్తతలను విరుద్ధ సంఘర్షణలను మానసిక వ్యాధి నుండి బయట పడతాయి. ఈ విధానం మనస్తత్వ శాస్త్ర చరిత్రలో ఒక కొత్త బాటకు తెరలేపింది. తదనంతర కాలంలో ఫ్రాయిడ్, బ్రుయర్ లు తమ పరిశోధనల ద్వారా మరికొన్ని విషయాలను వెలికి తీశారు. ప్రతి మనిషి మనసు కొన్ని పొరలతో నిండి వుంటుందని ఈ పొరలను చేతన (Conciousness), సుప్తచేతన (Un Conciousness), ప్రాక్తన చేతన (Fore Conciousness) అని పేర్కొన్నారు.

క్రమంగా ఫ్రాయిడ్ వశీకరణ ప్రక్రియ (సమ్మోహనం హిప్నోసిస్ (Hypnosis Programe) సమ్మోహనం అనగా సమ్మోహకుని సూచకు ఒక వ్యక్తి అత్యంత సూచన వస్యంగా ఉన్న స్థితి. చేతనావస్థలో కృత్రిమంగా కలుగు మార్పు". మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు పుట 231).ని విడనాడడానికి ప్రయత్నించాడు. వ్యక్తిగతంగా ఫ్రాయిడ్ కు వశీకరణపై నమ్మకం తగ్గసాగింది. దానికి కారణం వైద్యుడు రోగిని శాసించి మాట్లాడించడం ఫ్రాయిడ్ కు గిట్టని విషయం వశీకరణ అనేది అందరిపై అన్ని వేళలా వశీ కరణ ప్రయోగించడం సాధ్యం కాదు.

రోగి వశీకరణ ప్రయోగానికి సుముఖత వహించకుంటే ఆశించిన ఫలితం రాదు అని భావించి ఫ్రాయిడ్. కేవలం వాక్చికిత్స ద్వారా ప్రయోగాలను కొనసాగించాడు. అయితే వైద్యానికి ఓర్పు, రోగికి వైద్యుడి పై నమ్మకం, సాన్నిహిత్యం అలవర్చుకుంటేనే రోగి తన మనసులోని భావాలను విప్పి వైద్యుడి ముందుంచుతాడు. అప్పుడు వైద్యుడికి, రోగి చేతన, సుప్త చేతనల స్థితి గతులు తెలుస్తా యి దీనినే ఫ్రాయిడ్ ఫ్రీ అసోసియేషన్ మెథడ్ (Free Association Method) అన్నాడు. కొంత కాలం తర్వాత వశీకరణ పద్ధతి పాతదై చరిత్రలో నిలిచిపోయింది.

ఆ తర్వాత ఫ్రాయిడ్ మరోక గొప్పనైన పరిశోధన 'కలలు పరిశీలన – వివరణ' ( Inter Pretation of Dreams) ఈ మూడు విధానాలను కలిపి మానసిక విజ్ఞాన శాస్త్ర చరిత్రలో ఒక మైలురాయి. ఈ మూడింటి కలయికతో రోగ నిర్ధారణ, చికిత్స చేయు విధానాన్నే ఫ్రాయిడ్ 'మనోవిశ్లేషణ' (Psycho analysis) అని ప్రకటించాడు. రోగస్థితిని విశ్లేషించి తెలుసుకొని రోగ నివారణ చేసే ఈ పద్ధతి ఒక ప్రత్యేక భాగమై వైద్య విధానంలోను ఒక నూతన మార్గాన్ని ప్రపంచానికి చూపింది. క్రమంగా ఫ్రాయిడ్ చూపిన మార్గాన్ని అనేక మంది పరిశోధనలు చేసి మనో విశ్లేషణ విధానాన్ని శాఖోపశాఖలుగ విస్తరింపచేశారు.

సమాజంలో పరిపరి విధాల సామాజిక పరిస్థితులు కల్గిన వ్యక్తులను చూస్తాం వారిలో కొందరు తమకు ఎదురైన సమస్యలను ధైర్యంగా పరిష్కరించుకొని జీవితాన్ని సమర్థవంతంగా సాగిస్తారు మరికొంత మంది సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకోలేక పిరికివారుగా, అసమర్థులుగా జీవితాలను గడుపుతారు. ఇటువంటి వారే మానసిక వ్యాధికి కూడా లోనవుతారు. అందుకే సమాజంలోని వ్యక్తుల విభిన్న మనస్తత్వాలను, ప్రవర్తనలను వివేచించడం వాటికి గల మూల కారణాలను అన్వేషించ డం, కనుగొనడం మనస్తత్వ శాస్త్రజ్ఞుల ధ్యేయం. అంతే కాకుండా మనస్తత్వ శాస్త్రంలో జరిగిన పరిశోధనలు వ్యక్తుల బలహీనతలను కనిపెట్టి వాటిని రూపు మాపడానికి, మానసిక రుగ్మతలు నయం కావడానికి సృజ నాత్మక సాహిత్యం విస్తృతం చెందడానికి, సాహిత్య విమర్శకూ ఎంతగానో దోహదం చేసాయి.

ప్రాచీన కాలం నుండి సాహిత్యంలో పాత్రల మనస్తత్వాన్ని రచయితలు ప్రధానంగానో, అప్రధానం గానో చిత్రిస్తున్నారు ఇంకా ఈ ప్రయత్నం జరుగుతూనే ఉంది. సాహిత్యంలో పాత్రల మనస్తత్వాన్ని పాత్రలను సృష్టించిన రచయితల మనస్తత్వాలను ఆవిష్కరరించడానికి ప్రయత్నిస్తున్నారు

ఇంత వరకు చరిత్ర మనోవిశ్లేషణ క్రమ పరిణామం గూరించి తెలుసుకున్నాం. ఇప్పుడు మనస్తత్వశాస్త్ర సిద్ధాంతాల గుర్చి విపులంగా తెలుసుకుందాం.

**1.3 మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాలు :** ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతం మానసిక రుగ్మతలను నయం చేయడమే కాకుండా సాహిత్య ప్రక్రియలను కూడా కొత్త మలుపులు తిప్పింది. ప్రపంచ ఖ్యాతిని సంపాదిం చింది. ఈ మనోవిశ్లేషణ సిద్ధాంతంలోని ముఖ్యాంగాలు ఈ విధంగా ఉన్నాయి. మనో వెశ్లేషణ లేక సైకో ఎనాలసిస్ కు మూల స్తంభాలు నాలుగు.

" 1. అచేతన మానసిక స్థితి ఒకటి ఉందని గ్రహించడం.

2. అణచివేత, ప్రతిఘటన సిద్ధాంతాల ప్రాధాన్యతను గుర్తించడం

3. లైంగిక ప్రవృత్తి ప్రాముఖ్యతను అంగీకరించడం.

4. ఈడిపస్ కాంప్లెక్సును గుర్తించగలగడం (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 15) అంతేకాకుండా మనిషి ప్రవర్తనకు అచిత్తు id అహం (ego) అధ్యహం (super ego) అనే మూడు ప్రవృత్తులు కారణమవు తాయని వివరించడం. మనిషిలోని లైంగిక ప్రవృత్తికి గల ప్రాధాన్యతను తెలపడం. ఈడిపస్ కాంప్లెక్స్, ఇలెక్ట్రా కాంప్లెక్స్ వాటి ప్రవృత్తుల ప్రభావాలను విశదీకరించడం. మనోవిశ్లేషణ దృక్పథంతో కలలను విశ్లేషించడం. మనిషి అంతరంగంలో లేక మనిషి మనస్సులో మూడు అరలుంటాయని సిగ్మండ్ ఫ్రాయిడ్ చెప్పడం. ఇలా అనేక విషయాలను ఫ్రాయిడ్ ప్రయోగ పూర్వకంగా వివరించడం జరిగింది. ఇది సాహిత్య లోకానికి ఎంతగానో దోహదపడిందని చెప్పవచ్చు. అంతేకాకుండా తెలుగు సాహిత్యంపై ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావాన్ని తెలుసుకోవడానికి ముందు వారి సిద్ధాంతాలను క్షుణ్ణంగా, అర్థవంతంగా తెలుసు కోవడం అవసరంగా భావించవచ్చు.

మనిషి మనస్సులో చేతన (consciousness) అచేత లేదా సుప్తచేతన (un consciousness), ప్రాక్ చేతన (pre-consciousness) అనే మూడు పొరలుంటాయని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు. చేతన గురించి తెలుసుకునే ముందు మనసు అంటే ఏమిటో తెలుసుకోవడం సబబుగా వుంటుందని చెప్పవచ్చు.

**1.3.1. మనసు - పరిచయం :**

మనిషి ప్రవర్తన అతడు నేర్చుకున్న అనుభవసారాన్ని బట్టి ఉంటుంది. చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం తాను చెప్పే సమాధాన విధానమే మనిషి ప్రవర్తన అని కొంత మంది భావన. ఈ మనిషి ప్రవర్తన అనేది మనిషి మనసుపై ఆధారపడి వుంటుంది. ఈ మనసు అనేది ప్రతి మనిషిలో రెండు రకాలుగా ఉంటుంది. అవి బయటి మనసు, లోపలి మనసు. వీటిని బాహ్య, అంతర మనసు అని కూడా అంటారు. ఈ రెండింటి ఆధీనంలో మనిషి మానసిక శక్తి ఉంటుంది. కాకపోతే లోపలి మనసు మానసిక శక్తిలో తొంభై శాతం శక్తిని తన అదుపులో ఉంచుకుంటుంది. మిగిలిన పది శాతం బయటి మనసు గుప్పిట్లో ఉంటుంది. మనసు, శరీరం విడివిడిగా చెప్పుకున్నా నిజానికి అవి ఒకదానితో మరొకటి అవినావభావ సంబంధాన్ని కల్గి వుంటాయి.

మానసిక వ్యవస్థకు కేంద్రమైన మెదడు శరీరంలోని ప్రతి వ్యవస్థ మీద పెత్తనం చెలాయిస్తుంది మనసు గొప్పదనం ఏమనగా కొన్ని సందర్భాలలో శారీరక ధర్మాలను మానసిక ప్రక్రియలు అధిగమించ గలదు. మనిషి మెలకువగా ఉన్నప్పుడు ఏ పని చేస్తున్నా ఏదో ఒకటి ఆలోచిస్తూనే ఉంటాడు. నిద్రించేటప్పుడు కూడా మన మనసులో ఆలోచనల దొంతర్లు దొర్లుతూనే ఉంటాయి. ఆలోచనలు, ఉద్వేగాలు, మనోరూపాలు, సంవేదనలు వంటి తరంగాలతో అనునిత్యం మనసు నిండి ఉంటుంది. ఆలోచనలు రెండు విధాలుగా ఉంటాయని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు.

1. ప్రాథమిక ఆలోచనా ప్రక్రియ

2. ఉన్నత ఆలోచన ప్రక్రియ అని పేరు పెట్టాడు.

ఈ రెండు ఆలోచనలు కలిసే ప్రతి మనిషిలోను ఉంటాయి. వీటి సంయుక్త చర్యల ఫలితమే మనిషి లో సృజనాత్మకత. మనిషికి ఊహాత్మక ఆలోచనలే గాని వాస్తవాలను ఆలోచించలేని పరిస్థితి వస్తే మానసిక వ్యాధికి గురౌతున్నాడని భావించవచ్చు. నిరంతరం వాస్తవ ఆలోచనలు కల్గిన వారిలో జీవిత మాధుర్యం, ఎత్తుగడలు రూపొందించే చతురత, సృజనాత్మకత కొరవడతాయి.

**1.3.2 చేతన : ( consciousness )** అనగా మనకు తెలిసే మన మానసిక స్థితి. ప్రతిక్షణం మనిషిని ఆలోచింప జేసి, సామాజిక కట్టుబాట్లకనుగుణంగా విషయ నిర్ణయం చేసి ముందుకు నడిపిస్తుంది ఉదయం లేచింది ప్రారంభం రాత్రి నిద్రపోయే వరకు మనం అనేక మందిని కలవటం జరుగుతుంది. అనేక పనులు చేస్తూంటాం. ఎన్నో దృశ్యాలు చూస్తుంటాం. అవన్నీ ఆ క్షణానికే పరిమితం అవుతాయి. మరీ ముఖ్యమైనదైతేనే కానీ గుర్తుపెట్టుకోము

ఉదాహరణకు మనం రోడ్డుమీద నడుస్తూ ఉంటాము. దార్లో ఒక బస్సు కనబడుతుంది. అది ఎర్ర బస్సు, అందులో ప్రజలు ఒక చోటు నుండి మరోక చోటుకి ప్రయాణం చేస్తుంటారు అని తెలుసు. కాస్తా ముందుకు వెళ్ళే సరికి ఒక కారు చూస్తాము మామూలు వ్యక్తులు కొనుక్కోలేనిది ధనవంతులకు ప్రతీక అనో లేదా కారు గురించి మనకున్న అభిప్రాయం చెబుతాం. ఆ సమయంలో బస్సు గురించి పూర్తిగా మరిచిపోతాం. ఈలోగా అందమైన జంట కనపడతారు. దాంతో బస్సు, కారు కూడా మరిచిపోయి, వారిని చూసి ఆనందిస్తూంటాం ఇంతలో మనకిష్టమయిన బాల్య మిత్రుడు ఎదురయ్యాడనుకుందాం, వారితో మాటల్లో పడతాం. ఆ

సమయంలో అంతకు ముందు చూసిన వన్నీ మర్చిపోతాం. మర్చిపోయినవన్నీ 'గతానుభవాలు' అయిపోతాయి. అలా గతించిన అనుభవాల్లో అవసరమైనవి మాత్రం ప్రాక్ చేతన స్థితిలోకి లేదా అచేతన చోటు చేసుకుని భద్రంగా ఉంటాయి. చేతన స్థితిలో, మన దృష్టి ఏ వస్తు వు మీద పడితే అది చూడటం, దృష్టి మరలినప్పుడు అది మర్చిపోవటం జరుగు తుందన్నమాట. దానికి సంబంధించిన వివరాలు దానిమీద లగ్నం చేసిన సమయంలో మాత్రమే గుర్తు ంటా యనేది దీని సారాంశం.

### 1.3.3 అచేతన లేదా సుప్తచేతన: (Unconsciousness)

మనకు తెలియకుండా మన అంతరంగంలో దాగివున్న ప్రపంచం. ప్రతి వ్యక్తి అంతరంగంలో ఎక్కువ భాగాన్ని ఆక్రమించేది ఈ సుప్త చేతనే. సుప్త చేతనలో ఏముందో తెలుసుకోవడానికి మనకొచ్చే కలలు ఉపయోగపడతాయి. అచేతనలో అసభ్యమైన ఆలోచనలు మరిచి పోవాలని కోరుకునే సంఘటనలు, ఇష్టంలేని విషయాలు, అనుభవాలు, కోరికలు, స్మృతులు, భయాలు అణచివేయబడతాయి. అచేతనలో అణచివేయబడ్డ సంఘటలకు సంబంధించిన సంభాషణ గానీ, మాటగానీ, వ్యక్తిగానీ వస్తు వుగానీ స్ఫురణ కు వచ్చినా, కన్పించినా, గడచిపోయినా సంఘటనకు సంబంధించినా, సంఘటనకు సంబంధించిన అనుభవం, ఆవేదన అచేతనలో నుండె ఉప్పొంగుతుంది. వ్యక్తిని విచలితుణ్ణి చేస్తు ంది అచేతన స్థితిలో ప్రతి వ్యక్తి నిగూఢమైన అభిప్రాయాలను పదిల పరుచుకుంటూంటాడు. అవి అనాగరికంగానూ, అభ్యంతర కరం గానూ ఉండటం వలన వాటిని బయటకు వెల్లడి చేయడు. ( అచేతనస్థితి అంటే అపస్మారక స్థితి కాదు) అగాథమైన ఈ అచేతన స్థితిలో నిషిద్ధవాంఛలు, ఇతరులకు ఇబ్బంది కలిగించే కోర్కెలు, జుగుప్సా కరమైన అలవాట్లు ఉండవచ్చు.

వాస్తవానికి ఇవి ఒకప్పుడు చేతన స్థితిలో ఆవిర్భవించినవే. కానీ సంఘానికి భయపడి, అవి అచేతనంలోకి పోతాయి. కేవలం అభ్యంతరకరమైన వాంఛలు, అలవాట్లే కాకుండా మన శరీరంలో జరిగే అనేక పనులు అచేతనస్థితి ఆదేశానుసారమే జరుగుతుంటాయి. ఉదాహరణకు అనుక్షణం మన శరీరంలో జరిగే ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, రక్తప్రసరణ గుండె కొట్టుకోవడం, ఊపిరి తీసుకొవడం వంటి ప్రక్రియలు మనకు తెలియకుండానే జరుగుతుంటాయి. అయితే అచేతనంలో ఈ ప్రక్రియల

గురించి అనుమానం కానీ, భయంకానీ, అకారణంగా వచ్చిందంటే మాత్రం అక్కడి నుంచి మొదలవుతుంది. మానసిక అనారోగ్యం. అది శరీరంపై కూడా పనిచేస్తుంది

అంతేకాకుండా మనం మరచిపోయిన, అణచివేసిన విషయాలు, వాంఛాలు, అచేతనానికి చేరి అక్కడే ఉండిపోతాయి. ఒకసారి అచేతనానికి చేరినవి సాధారణ పరిస్థితుల లో బయటికి రావు. ఒక విశ్లేషణం ద్వారా లేదా స్వప్నాల ముసుగు రూపాలలో బహిర్గమవుతాయి. అంటే మనకు తెలియకుండా మన అంతరంగంలో దాగి ఉన్న ప్రపంచం. ప్రతివ్యక్తి అంతరంగంలో ఎక్కువ భాగాన్ని ఆక్రమించేది ఈ సుప్తచేతనే సుప్తచేతనలో ఏముందో తెలుసుకోవడానికి మనకొచ్చె కలలు ఉపయోగపడ్తాయి కలల్ని విశ్లేసించడం ద్వారా మనం మన సుప్తచేతనలో ఏం జరుగుతున్నదో తెలుసుకోవచ్చు.

మనిషి ఇష్టంలేని లేక సభ్యసమాజం ఆమోదించని, అంగీకరించని అనేక ప్రవృత్తులను మనిషి అణచేసుకుంటాడు. ఇలా అణచివేసుకున్న కోరికలు, జ్ఞాపకాలు, ఇష్టాలు మొదలైనవన్నీ సుప్తచేతనలోని త్రోసివేయబడ్డాయి. అణచివేయబడ్డాయి. ఇలా అణచివేయబడిన శక్తులన్ని కలల రూపంలో ఉపచేతనలో ప్రవేశిస్తాయి కలల్ని విశ్లేషించడం ద్వారా మనం సుప్తచేతనలో అణచి వేయబడిన శక్తులను గూర్చి తెలుసుకోవచ్చు.

మన సుప్తచేతనలో ఏం జరుగుతున్నదో తెలుసుకోవడానికి ఫ్రాయిడ్ చూపించిన మరో మార్గం ఒక వ్యక్తి యొక్క మానసిక విశ్లేషణ (Psycho-Analysis) ఏదైనా మానసిక రుగ్మతతో బాధపడ్తున్న వ్యక్తిని మానసిక విశ్లేషకుడి దగ్గరకు తీసుకొచ్చినప్పుడు ఆ మానసిక రోగిని ఒక సోఫా మీద పడుకోబెడ్తారు తన బుర్రలోకి ఏ ఆలోచనొస్తే ఆ ఆలోచనను ఎలాంటి దాపరికం లేకుండా పక్కనే ఉన్న మానసిక విశ్లేషకుడికి చెప్పమంటారు. ఇట్లా రెండు, మూడు గంటలసేపు అతన్ని స్వేచ్ఛగా మాట్లాడిస్తారు అతనికొచ్చే కలల్ని కూడా చెప్పమంటాడు. అతడిలా రెండు, మూడు గంటలసేపు మాట్లాడాక అతని మాటల్లో దొర్లిన కొన్ని ముఖ్యమైన మాటల్ని విశ్లేషించడం ద్వారా మానసిక విశ్లేషకుడు అతని సుప్త చేతనలో ఏఏ శక్తులు దాగి ఉన్నాయో తెలుసుకొని అతని రుగ్మతను నయం చెయ్యడానికి ప్రయత్నిస్తాడు ఈ పద్ధతిని 'ఫ్రీ అసోషియేషన్' లేక 'ముక్తానుషంగం' అంటారు. ఈ ఫ్రీ అసోషియేషన్ అనే మానసిక విశ్లేషణలోని పద్ధతి వల్లనే సాహిత్యంలోకి ముఖ్యంగా నవలల్లోకి చైతన్య స్రవంతి అనే పద్ధతి ప్రవేశించింది.

### 1.3.4. ప్రాక్ చేతన : (Pre – consciousness)

చేతనకు, అచేతనకు మధ్యనుండే మరొక స్థితిని ప్రాక్ చేతన (pre - consciousness) అని అంటారు. వ్యక్తి గ్రహించిన అనుభవం, జ్ఞానం మొదలైనవి ఇందులో చోటుచేసుకొంటాయి. సమయం, సందర్భం వచ్చినప్పుడు వ్యక్తి తన ప్రయత్నంతో, జ్ఞాపక శక్తి ద్వారా ప్రాక్ చేతనలోని విషయాలను స్ఫురణకు తెచ్చుకుంటాడు. చేతన స్థితిలో మనం చూసిన, అనుభవించిన కొన్ని సంఘటనలను నిక్షిప్తం చేసుకునే ఈ స్థితి, హిప్నాటిజంలో అతి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది ఈ స్థితిలో ఉన్న జ్ఞాపకాలు ప్రతి వ్యక్తికీ ఎంతో అవసరం. మనల్ని ఎవరైనా, మీ చిన్నతనంలోని స్నేహితుల పేర్లు చెప్పమన్నారనుకోండి. మన ఖచ్చితంగా వెంటనే చెప్పలేము. ఒకసారి ఆలోచించి, అవసరమైతే కళ్ళు మూసుకుని, గతాన్ని గుర్తు చేసుకుని చె ప్తాం అంటే ప్రాక్ చేతన స్థితిలో దాచి ఉంచినది గుర్తుచేసుకోవడమన్నమాట అలాగే నిన్న మన ఇంటికి ఎవరెవరు వచ్చారో చెప్పమని అడిగారనుకోండి. మనం వెంటనే చెప్పలేము, ఆలోచించాలి. అంటే ఈ ప్రాక్ చేతన స్థితి అనేది ఒక సినిమా రీలు లాంటిదన్నమాట. మన మనసు ఒక తెర లాంటిది. పాత విషయం ఏదయినా గుర్తుచేసుకోవాలంటే సినిమా రీలును వెనుకకు తిప్పి మన మనసు తెరపై ప్రదర్శించి చూసుకుంటే ఆ విషయం గురించి వెంటనే చెప్పగలుగుతాం.

ఈ స్థితిలో మనకు ఊహ వచ్చినప్పటి నుంచి జరిగిన అన్ని ముఖ్య సంఘటనలు భద్రపరచబడి ఉంటాయి. ఏవి కావాలనుకుంటే వాటిని సినిమా వేసుకుని చూసినట్లుగా అనుభవించవచ్చు. కొంతమంది మామూలుగా అందరితో మాట్లాడుతూ, చేతన స్థితిలో ఉన్నట్లుగానే ఉంటూ, ప్రాక్ చేతన స్థితిలోని సంఘటనలను జ్ఞాప్తికి తెచ్చుకుంటూ ఉంటారు. అటువంటి వారు మాట్లాడే మాటలకు పొంతన ఉండదు. వారిని పగటి కలలు కంటున్నారని మిగతా వారు అనడం కూడా మనం వింటూ ఉంటాం. ఈ ప్రాక్ చేతన స్థితి అనేది చేతన స్థితికి, అచేతన స్థితికి మధ్యలో వారధి లాంటిదని ప్రముఖ మనోశాస్త్రజ్ఞులు చెప్పడం కన్పిస్తుంది అచేతన స్థితిలో దాగివున్న అభ్యంతరకరమైన, అసభ్యమైన ఆలోచనలను చేతన స్థితిలోకి ప్రవేశించకుండా ప్రాక్ చేతనం సెన్సారు చేస్తూ ఉంటుందని మనోశాస్త్రజ్ఞులు అంటారు.

ఉదాహరణకు మనం ఎక్కువగా అభిమానించే, ప్రేమించే వ్యక్తి ఎదురైనపుడు, వారిపై మనకు సామాజికంగా అభ్యంతరకరమైన అలోచనలు కలుగవచ్చు. కానీ మనం అది వెంటనే పైకి చెప్పలేం, చెప్పలేరు. మన చేత అలా చెప్పకుండా చేసే శక్తే ప్రాక్ చేతనం. అలాగే మనకు ఒక వ్యక్తి పట్ల,

అతని మతం, లేదా కులం పట్ల సదాభిప్రాయం లేకపోవచ్చు. అంత మాత్రాన అతను కనబడినపుడు మన అభిప్రాయాన్ని వ్యక్తపరచలేం. వాటిని అణచుకుని మామూలుగా నవ్వుతూ మాట్లాడతాం. ఆ పనిని ప్రాక్ చేతనం సెన్సారు చేస్తుంది అంతేకాకుండా మనం మరచిపోయిన కొన్ని విషయాలు అచేతనాన్ని చేరక ప్రాక్ చేతనంలోనే ఉండిపోతాయి. వీటిని మనం కొంచెం ఆలోచించిన మీదట గుర్తుకొస్తాయి ఇంతవరకు వివరించిన మూడు స్థితులైన చేతనస్థితి, ప్రాక్ చేతన స్థితి, అచేతన స్థితిలో మొదటి స్థితిని మినహాయిస్తే మిగతా రెండు స్థితులను కలిపి సబ్ కాన్షస్ మైండ్ గా వ్యవహరిస్తారు అంటే ప్రాక్ చేతన స్థితిలోని ఆలోచనలు, అచేతన స్థితి లోని ఆలోచనలు సబ్ కాన్షస్ మైండ్ వర్గంలోనికి వస్తాయి ఈ సబ్ కాన్షస్ మైండ్ నీ, ఉపచేతనం అనీ అంత: చేతనం అనీ అంటూంటారు.

**1.3.5 ఉపచేతన ( Sub conciousness ) :-** 'తాత్కాలికంగా గోచరం కాని చేతనావస్థ.' (మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు, 2008 పుట 47). ప్రాక్ చేతన స్థితి, అచేతన స్థితి ఈ రెండు స్థితులను కలిపి ఉపచేతన లేదా అంత : చేతన అని వ్యవరిస్తారు శాస్త్రజ్ఞులు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ రెండు స్థితులలోని ఆలోచనలు కలపి ఉప చేతన అంటారు. అనగా మనకు తెలిసి తెలియనట్టుండే స్థితిని ఉప చేతన అంటారు. మనం నిద్రపోతున్నప్పుడు మనకు కల లోస్తాయి ఈ కలలు మన ఉపచేతన స్థితిని తెలియజేస్తాయి

**1.4.0. ఇడ్, ఇగో, సుపర్ ఇగో – నిర్వచనం :**

ఫ్రాయిడ్ చేతన, అచేతన, ఉపచేతనలతో సంతృప్తి చెందక మరొక మూడు ప్రవృత్తులను లోతుగా పరిశీలించి ప్రవేశపెట్టాడు. ఫ్రాయిడ్ ప్రకారం మూర్తి మత్వ నిర్మాణంలో మూడు అంశాలున్నాయని చెప్పవచ్చు. అహం లో కొత భాగం చేతనం. మరి కొంత భాగం అచేతనం ఉంటాయి. చేతన భాగం పరిసరాలతో సంబంధాన్ని కల్గి ఉంటుంది. అచేతన భాగానికి అటుంటి సంబంధం లేదు. అనగా ఈ అచేతన భాగాన్నే ఇడ్ అని చెప్పాడు ఫ్రాయిడ్.

మానవ జాతిని చరిత్రను పరిశీలిస్తే ఒక దశలో మానవునికి జంతువుకి మధ్య భేదం ఉన్నట్టు కన్పించదు. ఆ దశలోని మానవుని మనస్సు అంతా ఇడ్ మయం. అందుకని అతనిలో పశు ప్రవృత్తి ప్రాక్తన ప్రచోదనలు తప్ప మరేవాటికి చోటులేదు. ఆలోచనలకు తావులేదు. కాని విటన్నింటి నుండి మనవుడిని కాపాడడానికి నిరంతరం ఇడ్ తో సంఘర్షిస్తూనే వుంటుంది అహం. ఎందుకంటే

అహంకు మాత్రమే బాహ్య ప్రపంచంతో సంబంధం ఉంటుం ది. ఈ విషయాల గురించి సోదహరణంగా తెలుసుకుందాం.

**1.4.1. Id (అచిత్తు) :** ఆంగ్లంలో (it)అది కి లాటిన్ పదం ఇడ్ మనోవిశ్లేషణం. మానసిక యంత్రాంగంలో వ్యవస్థికృత భాగాలను ఫ్రాయిడ్ ఉపయోగించిన పదం. మనోవిశ్లేషణ సిద్ధాంతంలో అచేతనానికి సంబంధించిన మొదటి పక్షం. ఇది సహజాత సేంద్రియ తృష్ణలో నిర్మితం. జీవిత సత్యాలతో గాని ఫలితాల తోగాని నిమిత్తం లేకుండానే అపరిమిత సుఖాన్వేషణ, అవ్యవహిత తృప్తిని కోరడం దీని ముఖ్య లక్షణం. ఇది సుఖామనే సుత్రానికి మత్రమే లోబడి సహజాత వాంఛలను తృప్తి పరుస్తు ంది బాహ్య ప్రపంచంతో సంపర్కం ఉన్న దీని భాగం ఈగోగా మారుతుంది (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 40). ' ఇడ్ ' పదాన్ని మొదట ఉపయోగించిన వాడు నీచె - జార్జి గ్రొడెక్ అనే మనో విశ్లేషకుడు ఈ పదాన్ని మొదట మనో విశ్లేషణంలో ఉపయోగించాడు. (వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 1995 పుట 51)

ఆ తర్వాత ఈ పదానికి విస్తృతార్థాన్ని కల్పించాడు సిగ్మండ్ ఫ్రాయిడ్. దీనిని కోరికల పుట్టగా చెప్పవచ్చు. తన కోరికలను యధాతథంగా తీర్చుకోవాలనుకుంటుంది. సమాజం గురించి కాని, బాహ్య ప్రపంచం గురించి ఏ మాత్రం తెలియనట్టుగా వ్యవహరిస్తు ంది ఈ రకమైన ధోరణితో వ్యక్తికీ, వ్యక్తి నివసిస్తు న్న ప్రపంచానికి కూడా చాలా హానికరం. ఇడ్ కోరికలను నగ్నంగా తీర్చుకోవాలనుకుంటుంది. ఈ విధంగా ఇడ్ సమాజంతో పని లేకుండా తనకు కావాల్సింది పొందాలనే కాంక్ష బలీయంగా ఉంటుంది.

అయితే ఇడ్ మనిషికి, సమాజానికి మధ్య అంతర్యుద్ధం జరగవచ్చు. అందుకే ఇడ్ ను అదుపులో వుంచడానికి ఇగో ప్రయత్నిస్తు ంది ఇటు సూపర్ ఇగో చెప్పే విషయాలను వినయంగా వింటూ అమలు చేస్తు ంది అనగా ఇగో, ఇటు ఇడ్ కు అటు సూపర్ ఇగో కు మధ్య వ్యక్తిత్వం వహిస్తూ తృప్తి పరుస్తూ ఉంటుంది. ఒకవేళ అధ్యహాన్ని తృప్తి పరచకపోతే వ్యక్తి అగాధంలో కూరుకుపోతాడు .

**1.4.2. ego (అహం) :-** " అవసరాలు వాస్తవికతల మధ్య మధ్యవర్తిత్వం నెరపే మూర్తిమత్వ గర్భ కుహరం. మనో విశ్లేషణ సిద్ధాంతంలో మూర్తి మత్వపు హేతుబద్ధ పక్షాన్ని సూచించే పదం. వాస్తవికతకు అనుగుణంగా ఉండడానికి గాను ఇడ్ ప్రచోదనాలను క్రమబద్ధం చేస్తు ంది

సామాజికామోదాన్ని ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేస్తుంది అవ్యవ స్థికృతమైన ఇడ్ కంటే భిన్నంగా నిర్మాణాత్మక, స్థలాకృతిక దృష్టితో చూసినట్లయితే అహం అనేది వ్యవస్థికృత మానసిక యంత్రాంగం. భాహ్యా ప్రపంచ ప్రభావ కారణంగా పరివర్తితమైన ఇడ్ లోని భాగమే అహం. అహం వివేచనను, లోకజ్ఞానాన్ని ప్రతిబింబిస్తుంది ఇది ఇడ్ ను రౌతుల నడిపిస్తుంది (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 27)''

ఇది బాహ్యా ప్రపంచంలో జరిగే కార్యకలాపాలకు లోనై అంతర ప్రపంచాన్ని అదుపు చేస్తుంది అంతేకాక బాహ్యా, అంతర ప్రపంచంలోని ఉద్దీపనలతో జరిగే వ్యవహారాలను జ్ఞాపకాలుగా ఇది దాచుకుంటుంది. ఈ జ్ఞాపకాలు, కోరికలు, పెరిగి బాహ్యా ప్రపంచం నుంచి మనిషిపై ప్రభావం చూపే అనేక శక్తులను ఆత్మ గోపనం (Self- Preservation) గా చేసుకొంటుంది.

ఇడ్ నుంచి సహజాతాల (Instincts) "(అభ్యసనం అవసరం లేకుండా పుట్టుకతోనే సంభవించే ప్రవర్తన ఉదాహరణకు పక్షులు గుడు కట్టుకోవడం.)" (మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 233) తృప్తి కోసం జరిగే దాడి నుంచి ఆత్మ రక్షణ (Self Protect) గావించుకుంటుంది. ఇడ్ నుంచి వచ్చే సహజాత వాంఛలను (లైంగిక వాంఛ) అన్ని సమయాల తీర్చడం సాధ్యం కాదు. అనేక పరిమితి, పరిధులకు, కట్టుబాట్లకు, లోబడి తీర్చవల్సి ఉంటుంది. కోరిన, తగిన లైంగిక వస్తువు లభించాలి. సమాజ నియమ నిబంధనలు, ఆచార వ్యవహారాలు విధానాలను అనుసరించాలి. ఒకానొక సమయంలో వీలుకాకపోవచ్చు. అటువంటి పరిస్థితులలో లైంగిక సహజాత శక్తిని దారి మళ్ళించక తప్పదు.

ఈ విధంగా అహం, ఇడ్ శక్తిని సమాజం అనుమతించిన మార్గాల్లో మళ్ళించడాన్ని ఉదాత్తీకరణం (Sublimation) అంటారు. కొన్ని సార్లు ఇది సాధ్యం కాదు. అలాంటి సమయంలో దానిని అణచివేయడం చేయాలి. ఈ ప్రక్రియ సరిగ్గా జరగకపోతే అనగా ఇడ్, ఇగో పై చేయి సాధిస్తే మనిషి పశువుగా మారతాడు. కొంత వివర్ణాత్మకంగా చూద్దాం.

మనకు తెలిసి ఇడ్ మనసులో ఉంటుంది. అహం అనేది పూర్తిగా మనషికి తెలిసే స్థితిలో ఉండదు. కొంత తెలిసినా మరికొంత అజ్ఞాతంగా ఉంటుంది. మనషికి గల ఇడ్, సూపర్ ఇగో కు మధ్య వారధిగా సర్దుబాటు చేసే సరళిలో అహం పని చేస్తుంది అహం గురించి పూర్తి అవగహన అయ్యేందుకు ఒక సంఘటనను తీసుకోని విశ్లేషిద్దాం.

ఆఫీసు నుండి ఇంటికి బయలు దేరుతున్న ఒక వ్యక్తికి రోడ్డు మీద మిఠాయి దుకాణం కనిపించింది. వెంటనే ఆ వ్యక్తికి మిఠాయి తినాలనే కోరిక కల్గుతుంది. అనగా ఇక్కడ ఇడ్ ప్రభావం చూపుతుందన్న మాట.

కోరిక కల్గడం మంచిదే కాని ఆ కోరిక ఎలా తీరాలి? అప్పటికప్పుడు మిఠాయి తినాలనే కొరికను సూపర్ ఇగో అడ్డం పడుతుంది. కారణం జేబులో డబ్బులున్నాయో లేయో చూసుకోమంటుంది. ఆ వ్యక్తి మనసులో సూపర్ ఇగో హెచ్చరికలు చేస్తు ంది ఇలా ఇడ్, సూపర్ ఇగో ల మధ్య ఇగో నలిగి పోతుంటుంది. ఈ రెంటి మధ్య వారధిగా తయరవుతుంది. అంటే వీటి మధ్య రాజీ కుదర్చడానికి ప్రయత్నిస్తు ందన్నమాట ఆవ్యక్తి ఇంటికి చేరుకోగానే తన భార్యతో తనకు మిఠాయి తినాలని ఉందని చెబుతాడు. అతనిలో ఇడ్ ఈ పని చేయిస్తు ంది తన భార్య మిఠాయి ఇంట్లో చేసి పెట్టడమో లేక మంచి తినుబండారాల దుకాణం నుంచి తెప్పించడమో చేస్తు ంది అనగా అహం మనసులోని అంతర్గతంగా ఉండే ఇడ్, ఇగో సూపర్ ఇగోలకు, బయట పరిస్థితులకు మధ్య సమన్వయ కర్తగా ఉండి పనిని సఫలం చేస్తు ంది

అహం కు రెండు లక్షణాలు ఉన్నాయి.

'1. సుఖసంతోషాల అన్వేషణం.

2. బాధ, దుఃఖాలకు దూరంగా ఉండటం.' ( వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 1995 పుట 50 )

అత్యుత్సాహం ప్రదర్శించడం ద్వారా రాబోయే బాధ, దుఃఖాలను అహం పసికడుతుంది. అంతేకాక అహం ఆత్మ రక్షణ విషయంలో ఎప్పుడు ఒత్తిడిని కల్గి ఉంటుంది. బాహ్య ప్రపంచం నుంచి వచ్చె ఒత్తిడి సమాజంలో వున్న ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లను గుర్తించకుండా ఇడ్ తన వాంఛలను తీర్చవల్సిందని ఒత్తిడి తెస్తు ంది ఈ ఒత్తిడులను అహం సమన్వయ పరుస్తూ వుంటే మనిషి ఆరోగ్యవంతుడుగా ఉంటాడు. అలా కాకుండా సమన్వయం లోపిస్తే మనిషి ఉన్మాదిగా మారుతాడు.

ఇడ్ ప్రచోదనలకు వ్యతిరేకంగా అహం అనేక రక్షణ కవచనాలను నిర్మిస్తు ంది ఈ రక్షణ కవచాలలో ముఖ్యమైనవి.

1. దమనము (repression)    2. యుక్తికరణము (Rationalisation)

3. ప్రక్షేపణము (Projection) 4. అతిదేశము (Introjection)

5. ప్రతీగమనము (Regression) 6. ఆత్మ నింద (Turning against one self )

7. పృథక్కృత్వము (Isolation) 8. ఆలోచన వియోగము (Thought Dissociation).

9. ప్రతి చర్య నిర్మితి (reaction Formation). 10. వాస్తవిక నిరాకరణము (Denial of reality) (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008 పుట 206).

ఇడ్ నుండి రక్షించడానికి నిరంతరం శ్ర కష్టపడుతూనే వుంటుంది అహం. అయితే ఈ రక్షణలో అత్యంత ప్రధానమైనది దమనం. దమనం అనగా అవాంఛనీయమైన ఇడ్ ప్రచోదనలను చేతనంలో రాకుండా చేస్తు ంది ఎటువంటి ప్రచోదనాలు అని చూసినట్లైతే సంవేదన, కోరిక, స్మృతి లేదా దానితో ముడి పడ్డ స్వైర కల్పనలు. ఇటువంటి వాటిని అహం మనో శక్తి కొంత ఆపుతుంది కాని ఒకానొక సమయంలో అహం శక్తి తగ్గినప్పుడు చేతనంలో చోరబడాతాయి అనే సాధరణ విషయంగా పరిగణించాలి.

అవాంఛనీయమైన ఒక ప్రచోదనను ఇడ్ ఏ విధంగానైన చేతనలో ప్రవేశించినప్పుడు అహం దానిని అడ్డు కట్ట వేసి స్వభావాన్ని మార్చివేసి ఆమోదయోగ్యమయ్యేటట్లు చేస్తు ంది దానిని **యుక్తీకరణం** అంటాం. అహం అసలు ప్రేరకం బయటకు రాకుండా కాపడుతుంది.

ఇకాపోతే **ప్రక్షేణము** తనలో ఉన్న అవాంఛనీయమైన ప్రచోదనను ఇతరులకు రుద్దడంతో అహం దానిని గుర్తించి రక్షిస్తు ంది

**అతిదేశము** అనేది ప్రక్షేపణకు పూర్తి భిన్నం. ఇక్కడ అహం మరొకరితో తాదాత్మ్యం చెంది కొంతవరకు కోరిక తీర్చుకోవచ్చు. ఇడ్ ప్రచోదనల నుండి తప్పించుకుంటుంది.

ఇకా **ప్రతీపగమనము** ఇడ్ ప్రచోదనలు కలగాపులంగా అహంపై ప్రభావం చూపినప్పుడు ఇడ్ ను ఎలా సంతృప్తి పరచాలో తెలియక దీనిని ఉపయోగిస్తు ంది

**ఆత్మనింద** ఇది తనకు తానుగా నింద వేసుకోవడం కన్పిస్తు ంది ఇది ప్రధానంగా పిల్లల్లో ఉంటుంది. తండ్రి, గురువుల, మీద వున్న కోపాన్ని తను స్వీకరించి నిందించుకుంటాడు.

**పృథకత్వము** ఇది గతంలో జరిగిన సంఘటనలు, స్వైరకల్పనలు, బాధకరమైన విషయాలు బయటికి రాకుండా అహం రక్షణ కవచంగా పని చేస్తు ంది

**ఆలోచన వియోజనము** ఇది హానికరమైన ఇడ్ ప్రచోదనలను తీసుకొచ్చే ఆలోచన నుంచి రక్షణ కోరినప్పుడు అహం ఒక ప్రత్యేకమైన ఆలోచన చేసి చేతనంలోకి రాకుండా నివారిస్తు ంది

**ప్రతి చర్యా నిర్మితి** ఇది సార్వజనీనమైనది. మనవుడిలో సంవేదనలు ఉంటాయి. అనగా ఒకే వ్యక్తిపైకి రెండు భిన్నమైన సంవేదనలను ప్రవరించడం.

**వాస్తవికత నిరాకరణము** ఇది పచ్చి నిజం బయటికి రాకుండ కాపాడుతుంది. దీనికి కారణం ఇది ఎక్కువగా వ్యాధి బారినపడి వున్న వారికి కాపాడే కవచంగా చేప్పవచ్చు.

ఏదిఏమైనప్పటికి అహం ఎప్పుడు ఇడ్ కు కళ్ళేం వేస్తూనే ఉంటుంది. ఇందులో అహం ప్రపంచంతో వ్యవహరించ వలసిన తీరు తేన్నుల గురించి ఆలోచనలుంటాయి. ఇడ్ లోని ప్రేరకాలు తమ ఇష్టాను సారంగా తృప్తిని పొందలనుకుంటుంది. రాజి పడడం, సర్దుకు పోవడం వాటికి తెలియదు. మరీ  నగ్నం గా తృప్తి పొందడానికి సంఘం అనుమతించదు. అందువలన అహం వాటిని తృప్తి పరిచే విషయాన్ని వాయిదా వేస్తు ంది సమయం కోసం నిరీక్షించమంటుంది. సంఘం అనుమతించిన మార్గాన్ని ఎన్నుకొని తృప్తి పొందమంటుంది. ఇతరులకోసం సర్దుబాటు అవసరం అంటుంది. జీవన మనుగడ కోసం పని చేయమంటుంది. జీవిత సత్యలలో రాజి పడమంటుంది. రాజి పడేట్టు చేస్తు ంది

అహం అనుమతించని విషయాలను ఇడ్ లో వున్న ప్రాక్తన శక్తిని కొన్ని ఉపయోగకరమైన మార్గలలో మళ్ళిస్తు ంది అహం. దీనినే **ఉదాత్తికరణం** (sublimation) “అనంగీకారమైన వాంఛాలు, దుర్వినియోగం కాకుండ సమాజపరంగా సద్వినియోగం చేయడం., ఉదాహరణకు వర్ణాంతర వివాహం సమాజ ఆచారాన్ని వ్యతిరేకిస్తు ంది అయితే ఆ విషయంపై రాసే రచనలకు, ప్రచురణలకు, చర్చలకు ప్రోత్సాహం లభిస్తాయి.” (మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 43) అంటారు. ఇది ఉన్మాదులు, నేరస్తు లలో ఈ మహాశక్తి ఉంటుంది ఈ మహాశక్తిని తమలో అలవర్చుకున్నవారు ఉదాత్తికరణం చెంది గొప్పవారవుతారు. ఆ ప్రాక్తన శక్తిని సరైన దిశలో మలుచుకోలేని వారు తన ప్రచోదనలను సమాజంపై వదిలి పెడతాడు. తన మీదనే వాటిని నడపేవాడు ఉన్మాది మారిపోతాడు.

### 1.4.3. Super ego (అధ్యహం) :

ఇది సమాజంలోకి వ్యక్తి నడవడికను, మంచి చెడులను, నీతి నియమాలకు సంబంధించిన ఆదేశాలివ్వడం చేస్తుంటుంది సూక్ష్మంగా చెప్పాలంటే పిల్లల యెడ తల్లిదండ్రులు నిర్వహించే పాత్రను కలిగి ఉంటుంది. ఇది చేసే ముఖ్యమైన పని సమాజం విధించిన ఆచార వ్యవహారాలు, కుట్టుబాట్ల అనుగుణంగా నడుచు కోమంటుంది. ఒక అదృష్ట వంతుడిగా నిలబెట్టాలనుకుంటుంది. సూపర్ ఈగో, ఇడ్ వాంఛలను త్యాగం చేసుకోమ్మని సూచిస్తుంది అచేతనంలోకి నెట్టి వేయ బడిన విషయాలను చేతనంలోకి రానీయకుండా ఇది కాపలాకాస్తుంది ఇందులో " సామాజిక నీతినియ మాలు, కట్టుబాట్లు ప్రాతినిధ్యం వహిస్తుంటాయి తనకు పూర్తి వ్యతిరేక ప్రవృత్తి గల ఇడ్ ను అదమా యించీ అణచివేసే పనిని ఇగో ద్వారా సూపర్ ఇగో చేయిస్తుంది" ( శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 16).

"ధర్మాధర్మాలు, మంచి చెడులు, నీతినియమాలు మొదలైన వాటిని కలిగిన అధ్యహం మనోవిశ్లేషణ సిద్ధాంతం ప్రకారం ఈగో, ఇడ్ ల కార్యాలను అదుపు చేసేది. శైశవంలో బిడ్డ నేర్చుకున్న మంచి చెడులకు సంబంధించిన భావాలను కాపాడే మూర్తిమత్వ భాగం. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 11) ".

దీనిని బట్టి చూస్తే సూపర్ ఇగో, ఇగోను ఆదేసిస్తే ఇగో, ఇడ్ ను అదుపు చేస్తుంది ఈ రకమైన ఆదేశాలను ప్రతి మానవుడి విషయంలో జరుగుతూనే ఉంటుంది. అయితే సాధారణ వ్యక్తుల విషయల్లో ఇడ్ పై ఇగో, సూపర్ ఇగోలు విజయం సాధిస్తూ మామూలు స్థాయిలో ఉంచటానికి ప్రయత్నిస్తా యి అదే మానసిక రుగ్మత గల వ్యక్తుల విషయంలో పూర్తి విరుద్ధంగా ఉండి ఇడ్ పై చేయి సాధిస్తే అప్పుడు ఆ వ్యక్తులు పశువులుగా మారడానికి ఆవకాశం వుంటుంది. అయితే ఇది అన్ని వేళల సాధ్యం కాదు.

ఇడ్, అహం ల మధ్య పోరాటం ప్రతి మనషిలో జరుగుతుంటుందని చెప్పవచ్చు. అయితే ఫ్రాయిడ్ ప్రకారం న్యాయ నిర్ణేతగా వ్యవహరించే మరోక భాగం, మరోక మనో ఆలయంలో ఉంటుంది. అది అహంలో ఒక భాగమని దీనినే సూపర్ ఈగో లేదా అధ్యహం లేదా ఉపరి బోధాత్మ అంటాడు. ఇది దాదాపు మన అంతరాత్మతో సరిపోతుంది. ఇది గురువుగా, తండ్రిగా న్యాయ నిర్ణేతగా వ్యవహరుస్తుంది ఇది ఇడ్, అహం లపై అంక్షలు విధిస్తుంది

బాహ్య ప్రపంచంలోనే కాకుండా మనిషి అంతరంగంలో కూడా మంచి చెడులకు మధ్య నిరంతర సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. నైతిక, అనైతిక ప్రసక్తి లేకుండా వ్యక్తి తన సుఖాన్ని, కోరికలను తీర్చుకోవడమే ముఖ్యమని భావించే స్థితి id. ఇందులో జంతు ప్రవృత్తి లేదా ఆదిమనాగరిక ప్రవృత్తి ఇందులో ఉంటుంది. ego, id లో నుండి వచ్చే అవినీతి అనాగరిక భావాలను అణచివేయమని ego ను ఆదేశిస్తుంది super ego ఆదేశాలను ego పాటించి id నుండి వచ్చే చెడు భావాలను అణచి వేస్తుంది మాములు మనష్యుల్లో id ను ego, super ego లు అణచి వేస్తాయి కానీ id లోని భావాలను ego అణచివేయకపోతే వ్యక్తులు పశువులుగాను, హంతకులుగాను, దుర్మార్గులుగాను, మూర్ఖులుగాను, దౌర్జన్య పరులుగా మారుతారు.

**1.5. Libido (లిబిడొ) కామేచ్ఛ** : అచేతనలో అసభ్య, అనాగరిక కోర్కెల, భావాల నిలయాన్నే libido (లిబిడో) అని అంటారు.

మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు ప్రకారం "1. ఇదొక లైగింక సహజాతం 2. ఫ్రాయిడ్ సిద్ధాంతంలో, మానవ ప్రవర్తనంతటికి మూలమైన సహజ సుఖాన్వేషక ఉత్సుకత. ఇది జీవన్మరణాలతో కూడుకున్న సహజాతం". (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 187).

" మానవుని అచేతనలో వుండే అతార్కికమైన కోరికల పుట్టకు ఫ్రాయిడ్ లిబిడో అని పేరు పెట్టాడు. యిందులో వుండే కోరికలు లైంగిక పరమైనవి. అందునా సంఘ నీతినియమాలకు, వావివరసలకు సంబంధం లేనివి. " (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 16).

ఫ్రాయిడ్ అభిమతం ప్రకారం మనషి ప్రవర్తనకు శక్తిని కూర్చేది, మూలకారణం లిబిడో అని చేప్పారు. " Libido is a term used in the theory of instincts for describing dynamic manifestation of sexuality". (Collected Papers of Sigmund freud vol. v. page No. 131)

ఆడ్లర్ అభిప్రాయం ప్రకారం అణచివేయబడిన శృంగార భావాలే మనిషిలో అంతరంగా సంక్షోభం తీసుకువచ్చేందుకు కొంతవరకు కారణభూతమవుతాయని పేర్కొన్నాడు. (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 22).

యుంగ్ అభిప్రాయం ప్రకారం లిబిడో ను సజీవశక్తిగా (Life force) వర్ణిస్తాడు మానవుడు చేసే విభిన్న కార్యకలపాలకు మూలమైన శక్తి లిబిడోలో వుంది. దీనిని ఫీజిక్సులో చెప్పే Energy తోపోల్చాడు.

ఒక విషయం ఒక వ్యక్తి యిదివరకు కన్నా, ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నాడంటే ఆ విషయం పైన లిబిడో కేంద్రీకృతమైనదని అర్థం. ఈ విధంగా వివరిస్తూ ఒక విషయం మనను ఆకర్షించినా, వికర్షించినా దానికి మూలకారణం లిబిడో యేనని అన్నాడు. (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 28).

పై నిర్వచనలను బట్టి కోరికల నిలయం, లైంగిక జీవితం యొక్క చాలక లేదా ప్రేరక శక్తి, ఒక వస్తువు మీద నిర్దేశిత పరిమాణాత్మక శక్తిగా లిబిడోను అర్థం చేసుకోవచ్చు. అనగా సభ్యసమాజం ఒప్పు కోని బహిర్గతంగా తీర్చుకోలేని లైంగిక పరమైన భావాల పరంపరయే, వాంఛయే లిబిడోగా పేర్కొన వచ్చు.

## 2. మనస్తత్వ సిద్ధాంతం - పాశ్చాత్య విద్వాంసుల కృషి :

ఫ్రాయిడ్ వివరించిన కొన్ని సిద్ధాంతాల గురించి తెలుసుకున్నాం. మరికొన్ని సిద్ధాంతాల గురించి తెలుసుకోవడం ఏంతో అవసరంగా భావిస్తున్నాను అంతేకాకుండా సాహిత్యంపై ఆడ్లర్, యూంగ్ యొక్క ప్రభావం కూడా కనిపిస్తుంది కావున వీరి సిద్ధాంతాలను కూడా తెలుసుకోవడం అవసరంగా చెప్పవచ్చు. వారి కృషి గురించి సవివరంగా తెలుసుకుందాం.

**2.1. మనస్తత్వం - ఫ్రాయిడ్ సిద్ధాంతాలు :** 19 వ శతాబ్దంలో మనస్తత్వ శాస్త్రవేత్తలు విశేషమైన పరిశోధన లు జరిపి వివిధ సిద్ధాంతాలను ప్రతిపాదించి, జీవితంలోని అనేక రంగాలను ప్రభావితం చేశారు.

మనస్తత్వ శాస్త్రజ్ఞులలో ప్రముఖుడు, మహామేధావి సిగ్మండ్ ఫ్రాయిడ్ (1856-1939). ఫ్రాయిడ్ వియన్నా దేశానికి చెందినవారు. దాదాపు గత 80 సంవత్సరాలుగా సాహిత్యాన్ని, సాహిత్య విమర్శను, కళను, విద్యను, చట్టాన్ని, మానసిక చికిత్సా విధానాన్ని ప్రభావితం చేసినంతగా మరెవ్వరు చేయలేదంటే అతిశయోక్తి కాదు. ఫ్రాయిడ్ 1890 నుండి 1930 వరకు మనస్తత్వ శాస్త్రంలో అనేక పరిశోధనలను, ప్రయోగాలను చేసి, సిద్ధాంతాలను ప్రతిపాదించి తిరిగి వాటిని పునర్వ్యవస్థీకరించుకుంటూ విస్తృతంగా పరిశోధనా వ్యాసాల ను, గ్రంథాలను ప్రచురించాడు. మనిషిలోని అచేతన మనస్సును, దానిలో స్థితిగతులను, సంఘర్షణలను గుర్తించడం మనిషి మనస్సులోని మరో మనస్సు ఉందని కనుగొనడం, మనోవిశ్లేషణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం ఫ్రాయిడ్ సాధించిన ఘనవిజయాలుగా చెప్పుకోవచ్చు.

ఇంతకు ముందు చేతన, అచేతన, సుప్తచేతన ప్రాక్ చేతనల గురించి నిర్వచన పూర్వకంగా, వీటితో పాటు మనస్సులోని మూడు పొరలైన ఇడ్, ఇగో, సూపర్ ఇగోల గురించి కూడా వివరించడం జరిగింది. ఇక ఫ్రాయిడ్ సిద్ధాంతమైన మనషి మానసిక వేదనకు ప్రధాన కారణం శైశవ లైంగికత గురించి మాట్లాడుకుందాం. అయితే ప్రపంచంలో వున్న సంప్రదాయిక వాదులు ఈ విషయంపై దుమ్మెత్తి పోశారు. కాని ఫ్రాయిడ్ చెప్పిన విషయాలను స్థూల దృష్టితో చూసి తనను విమర్శించిన వారే మేచ్చుకున్నారు. అటువంటి లైంగికత సిద్ధాంతం, స్ఖాలిత్య సిద్ధాంతాల గురించి తెలుసుకుందాం....

**2.1. 1 లైంగిక సిద్ధాంతాలు :** హెచ్. డబ్లియు. షా అభిప్రాయం ప్రకారం. 'శరీరానికి కంటే ఆత్మకే ఎక్కువ జబ్బులు.' శరీరానికి వచ్చే రోగాలను నయం చేయవచ్చు కాని ఆత్మకు వచ్చే జబ్బులను నయం చేయడమంటే మనస్సు లోతులను విశ్లేషణ చేయాలి. ఈ పనిని ఫ్రాయిడ్ తనకు తానుగా ఆత్మ విశ్లేషణ చేసుకున్నాడు. ఆ తర్వాత బాల్యంలోనే లైంగికత భావాలు ఏర్పడతాయని తన పరిశోధనలో తెల్పాడు.

అయితే అంతవరకు హిస్టీరియా రావడానికి కారణం వుందని బ్రూయర్ తో చర్చించిన తరవాత మరో ముందడుగేసి ఆ కారణం లైంగికత అని ఎంతో మందిని పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని నిర్థారించాడు. ఈ లైంగికత అనేది శైశవ దశ నుంచి ప్రారంభమవుతుందని చేపుతాడు. ఫ్రాయిడ్ సిద్ధాంతాలలో ప్రధానమైన విషయం శైశవ లైంగికత. ఇతని అభిప్రాయం ప్రకారం లైంగిక కామం అనేది అతి చిన్న వయస్సు నుంచి ప్రారంభమౌతాయని పేర్కోన్నాడు. శిశువు పుట్టినది మొదలు లైంగిక సహజతం అతనిలో ఉంటుందని అది వయోజన రూపం సంతరించు కొనేటప్పటికి ఎన్నో మార్పులకు లోనవుతుం దని, ఈ మార్పులు బహు సంకీర్ణమైనవని, దీనికి లైంగిక వస్తు వులు తలిదండ్రులని అది వివిధ దశలలో వికసిస్తు ందనీ చెప్పాడు. ఇది క్లుప్తంగా అతని శైశవ లైంగికత సిద్ధాంతం. మాములుగా మనం శైశవ కామాన్ని గురించి పెద్దగా పట్టించుకోమూ! దానికి రెండు కారణాలని ఫ్రాయిడ్ చెబుతాడు. అవి

1. " శైశవంలో అసలు లైంగికత సహజాతం ఉండదనీ, అది యౌవన ప్రాదుర్భావంతో ఎక్కడి నుంచో ఊడిపడుతుందనీ, స్త్రీ పురుషులు ఒకరి మీద ఒకరు ఆపుకోలేని ప్రేమలో, ఆకర్షణలో అది వ్యక్తం అవుతుందనీ భావించడం. ఈ భావనకు హెతుబద్ధమైన ఆధారమేది లేదు. లైగింక

సుత్రాలపై మనకు ఉన్న అజ్ఞతే దీనికి మూలం. శైశవ బాల్యాలను నిశితంగా పరిశీలిస్తే లైంగిక సహజాతం ముఖ్య సుత్రాలను గ్రహిస్తాం ఈ అపోహ తొలిగిపోతుంది.

2. శైశవ స్మృతి భ్రంశం రెండో కారణం. శైశవంలో బాల్యంలో ప్రతి ఒక్కరు అనేక అనుభూతులకు ప్రభావాలకు గురవుతూ ఉంటారు. అయితే పెరిగి పెద్దయిన తరవత ఇవేమీ గుర్తుండవు ఇట్లా గుర్తుండక పోవడాన్ని శైశవ స్మృతి భ్రంశం అంటారు (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008 పుట 130)".

ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఒకటుంది. శైశవంలో వారిపై పడిన ముద్రలు, అనుభూతులు వారికి గుర్తుండకపోయినా అవి వారి భావి మనో జీవితంపై ప్రభావాన్ని చూపుతాయి, నిర్దేశిస్తాయి తల్లి గర్భంలోంచి బయట పడ్డ వెంటనే శిశువులోని లిబిడోకు ఏ విధమైన స్థానం ఉండదు. కాని శిశువు తనను తాను ప్రేమించుకునే నారసిసమ్ దశలో ఉంటాడు. "శిశువు జన్మించిన తరవాత మొట్టమొదట తెలుసుకునేది తన శరీరాన్ని, తన సుఖాన్ని. నోటితో మొదట తాను ఆహారాన్ని తీసుకోవడం ద్వారా, వేలును చీకడం ద్వారా సుఖాన్ని పొందుతాడు. వేలు చీకడం సుఖాన్నిస్తుంది అప్పుడే గుండె కొట్టుకోవడం, రక్తప్రసరణం ఎక్కువ అవుతాయి. కాళ్ళు చేతులు కదల్చడం వల్ల, శరీరంలోని కొన్ని భాగాలను తాకడం వల్ల శిశువుకు సంతోషం కల్గుతుంది. శిశువు కాళ్ళు, చేతులు ఊపుతూ ఊయేలలో ఆడుకొటుంది. అప్పుడు ఆ చలనాలను మనం నిరోధిస్తే ఏడుస్తుంది ఈ సుఖాలన్ని శిశువుకు సహజం.

ఈ విధంగా శిశువు మొదట తన శరీరాన్ని మాత్రమే తెలుసుకొని తన శరీరం నుంచి పొందే స్థితిని స్వానురాగం (Narcissism) అన్నాడు ఫ్రాయిడ్. నారసిజమ్ ఈ పదం పుట్టడానికి చిన్న కథ కూడా వుంది. "నారసిసస్ గ్రీకు పురాణ నాయకుడు. అత్యంత సుందరుడు. అతని అందం సంగతి అతనికి తెలియదు. ఒక నాడు దప్పిక తీర్చుకోవడానికి ఒక కొలను చేరాడు. ఆ కొలనులోకి నీరు బహు తేటగా వుండి ప్రతిబింభాలను చూపిస్తున్నాయి నీరు త్రాగడానికి కొలనులోకి వంగాడు. అద్భుతం ఆ కొలనులో అతని అందమైన యువకుడు కన్పించాడు. ఆ యువకుని అందం అతనిని ఆకట్టుకుంది. చూపు మరల్చుకోలేక పోయాడు. మోహంలో పడి ఆవేశాన్ని కొలనులోని యువకుని కౌగలించుకోబోయి నీటిలో పడి మరణించాడు. అతడు మరణించిన చోట ఒక పూవు పుట్టుకొచ్చింది. ఆపూవు పేరు నారసిసస్ అంటారు. తమను తాము ప్రేమించుకునేవారిని స్వానురాగులు అంటారు." (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008 పుట 76,77 ).

ఫ్రాయిడ్ ప్రకారం ఇది శైశవ సహజం. మానవ జీవితంలో ఇది తొలి దశ . ఈ దశలో శిశువు తనకు తానే లైంగిక వస్తు వు అవుతాడు. ఈ దశ ఎక్కువ కాలం ఉండదు. కాని కొందరు పెరిగి పెద్దవారైన ప్పటికి ఈ దశను అధిగమించలే రు. అనగా వారి దృష్టంతా అన్ని వేళల వారి మీద లగ్న మవుతుందని వీరినే స్వానురాగులని కూడా పేర్కొన్నాడు. శిశువు అయిదారేళ్ళు వచ్చేసరికి బాహ్య ఉద్దేశ్యాల కోసం లిబిడో వెతుకుతుంది. "మానవునికి ఆకలి ఎటువంటిదో లైంగిక సహజాతం ద్వారా వ్యక్తీకరిస్తు యి. దీనిని శాస్త్రం లిబిడో అంటుంది. లిబిడో అంటే లైంగిక జీవితం యొక్క చాలక లేదా ప్రేరక శక్తి . ఒక వస్తు వు మీదికి నిర్దేశితమైన పరిమాణాత్మక శక్తి (వెంకటేశ్వర రెడ్డి అన్న పురెడ్డి 2008 పుట 130).దీని ఫలితంగానే తలిదండ్రుల్లో ఒకరిపై శిశువుకు ప్రేమ వ్యాపించి వుంటుందని చెప్పవచ్చు.

మామూలు వ్యక్తిలో లైంగిక సహజాతం సహజంగా అన్ని దశలను దాటుకుంటుపోతుంది. అతని లిబిడో మొదట తన వైపు, తరవాత తల్లి వైపు తరవాత సజాతి వైపు ( పురుషుడైతే పురుషుని వైపు స్త్రీ అయితే స్త్రీ వైపు) ఆ తరవాత విజాతి వైపు (పురుషుడైతే స్త్రీ వైపు, స్త్రీ అయితే పురుషుని వైపు) నిర్దేశిత మవుతుంది. ఆ తర్వత పరిపూర్ణత సాధించిన వ్యక్తిగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తా డు ఈ దశలో ఏ ఒక్క దశలోనైన అసాధారణమైన ఒడిదోడుగులకు , వ్యాకులతలకు అభద్రతలకు అనుభవంలోకి ఆ దశలో వ్యక్తి స్థిరిభూతుడవుతాడు అనగా ఆ దశకే అంటి పెట్టుకొపోతాడని ఫ్రాయిడ్ వాదం.

ఫ్రాయిడ్ ప్రకారం మానవుని శరీరం మొత్తం ఒక పెద్ద కామ కేంద్రం. అయితే శరీరంలో కొన్ని ప్రదేశాలు బహుసున్నితంగా ఉంటాయి. ఇవి ఉద్దీపనలకు వెంటనే ప్రతిస్పందిస్తా డు ఈ ప్రదేశాలలో ఉద్రేక ప్రక్రియల కేంద్రికృత మవుతాయి. ఈ కేంద్రాలను మర్దన చేయడం వలన, తాకడం వలన ఉద్రేకం తగ్గి సుఖం కల్గుతుంది. వీటినే కామ కేంద్రాలంటారు. నోరు, పాయు, జననాంగాలు శరీరమంతటిలోను ముఖ్యమైన కామకేంద్రాలు. శిశ్న దశారంభానికి ముందు మగపిల్లవాడు తల్లిని ప్రేమిస్తా డు తల్లిని కోరతాడు. అగమ్యాగమన (incent) వాంఛాలోలుడవుతాడు. తల్లిని పూర్తిగా తనకే కావాలంటాడు. తల్లి ప్రేమను పంచు కొనే తండ్రి ప్రత్యర్థి అవుతాడు. ఇక్కడే ఈడిపస్ భావ గ్రంధి ఏర్పడుతుంది. ఈడిపస్ భావ గ్రంధి అంతర్భాగంగా ఉన్న దశ చాలా క్లిష్టమైనది. దానికి కారణం సంఘంలో వున్న భావాలు ప్రవర్తన నమూ నాలు, ఆదర్శాలను ముఖ్యంగా మంచి చెడులకు సంబంధించిన భావాలను గ్రహిస్తా డు దీనితో ఈడిపస్ భావ గ్రంధి అంతర్ధానమవుతుంది.

ఈడిపస్ భావ గ్రంథి బలహీనం కావడానికి మరోక మూడు కారణాలు ఉన్నాయని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు.

1. ఈడిపస్ కు సాధ్యమైనట్లుగా కామ వాంఛను తల్లితో తీర్చుకోవడానికి పిల్లవానికి అసంభవం కావడం.

2. తల్లి నుంచి లభించేనిరాశా నిరాకరణలు.

3. వికాసమూ పెరిగి పెద్దవాడవుతూ మంచి చెడులను గ్రహించడం. (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008 పుట 143). పిల్లవాడు తల్లిని త్యాగం చేసిన తరవాత అతడు తల్లితో గాని తండ్రితో గాని తాదాత్మం చెందవచ్చు. మరి ఇద్దరిలో ఎవరితో తాదాత్మం చెందుతాడనేది అతని శరీర నిర్మాణంలోని స్త్రీ పురుష మూలకాల సాపేక్ష బలం పై ఆధారపడి ఉంటుంది. అందుకే ఫ్రాయిడ్ ప్రతి మానవుడిలో స్త్రీ అంశ పురుశ అంశ రెండు ఉంటాయని మనిషి ద్విలైంగికుడని (Bisexual) పేర్కొన్నాడు.

ఒకనిలో స్త్రీ అంశ ఎక్కువగా వుంటే ఈడిపస్ కాంప్లేక్స్ అంతర్ధనమై తల్లితో తాదాత్మం చెందుతాడని, కొందరిలో ఇద్దరితోను తాదాత్మం చెందుతాడు. కొందరు తండ్రితో తాదాత్మం చెందడం వల్ల తల్లిమీద తండ్రికి గల ప్రేమలో పాలుపంచుకుంటాడు. అదే సమయంలో అతనిలోని పురుష అంశ కొంతవరకు తృప్తి చెందుతుంది. పెరిగి పెద్దవాడైన తరవాత అతని స్త్రీ పురుష ప్రవర్తన ఏఏ మార్గనా పయనిస్తు ందో, అతడు తలిదండ్రులలో ఎవరితో ఏమేరకు ఐక్యం చెందాడు అనే దాని మీద ఆధారపడి వుంటుంది.

మనోవిశ్లేషణ పరంగా చెప్పాలంటే ఈడెపల్ సన్నివేశాన్ని అధిగమించడం ద్వారా అంతరాత్మ నిష్పన్నమౌతుంది. అనగా అహానికి ఒక ఆదర్శం ఏర్పడుతుంది. ఈడెపస్ కాంప్లేక్సుకు అంతరాత్మ వారసులై దాని స్థానంలో ఇది ప్రవేశిస్తు ంది మగ పిల్ల వానివలె, ఆడపిల్ల కూడా స్వానురాగం తరువాత తల్లినే ప్రేమిస్తు ంది పెరిగి పెద్దదవుతున్న కొద్ది తన తమ్ముళ్ళ చెల్లెళ్ళపై ప్రేమ కురుపిస్తు ందని తనపై ప్రేమ సన్నగిల్లుతుందని భావించి తల్లిని శపిస్తు ంది అందుకు తన తండ్రి మీద ప్రేమ పుడుతుంది. అది కూడా అసుయాతో కూడిన ప్రేమగా చెప్పవచ్చు.

మగపిల్ల వానివలే ఆడపిల్ల ద్విలైంగిక జీవి (Bisexual). ఆమెలోను స్త్రీ పురుష అంశలు రెండు ఉన్నాయి. పురుష అంశ ఎక్కువ ఉంటే తండ్రితో తాద్మాత్మ్యం చెంది మగరాయుడవుతుంది. స్త్రీ

అంశ ఎక్కువగా ఉంటే తల్లితో తాద్మాత్మ్యం చెందుతుంది. తలిదండ్రుల తోడి తాద్మాత్మీ్మ్యకరణ ఈ రెండు అంశల సాపేక్ష బలంపై అధారపడి ఉంటుంది. తాద్మాత్మీ్మ్యకరణ ప్రక్రియ, ఆమె పెద్దదైన తర్వాత, ఆమె రాగద్వేషాలను అంతరాత్మ ఆవిర్భావాన్ని దాని శీలాన్ని నిర్ణయిస్తుంది ఏది ఎమైనప్పటికి శిశువు అరంభంలో తన్నుతాను ప్రేమించుకుంటుటాడు. ఆతర్వాత తల్లిని అబ్బాయి ప్రేమిస్తాడు అమ్మాయి తండ్రిని ప్రేమిస్తుంది ఆ తర్వాత సజాయుతులను ఏకంగా ప్రేమిస్తారు ఆ తర్వాత లైంగిక సంవేదనలు పరిపక్వం చెందినప్పుడు యువకుడు ఒకే అమ్మాయిని, యువతి ఒకే యువకుని ప్రేమిస్తారు ఇట్లా పరిపూర్ణంగా చెందిన వ్యక్తి సంఘంలో వ్యక్తిగా తన పాత్ర నిర్వహిస్తాడు

ఫ్రాయిడ్ ప్రకారం చిన్న తనంలో లైంగిక పరమైన ఏర్పడే భావాలను వివరించిన తీరు కొన్ని సందర్భాలలో చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది చిన్నతనంలో ఈడిపస్ కారణంగా తండ్రి అంటే అబ్బాయి కి, తల్లి అంటే అమ్మాయికి ద్వేషం ఏర్పడుతుందని చెప్పడం కన్పిస్తుంది

"పురుషుల విషయంలో సెక్సువల్ జోన్ ఒక్కటే వుంది. కాని స్త్రీల విషయంలో రెండు ఉంటాయి. ఒకటి 'క్లిటారిస్' మరోకటి యోని. స్త్రీలకు బాల్యంలో సెక్సుకు సంబంధించిన సంతృప్తి 'క్లిటారిస్' వలన వస్తుంది ఆడపిల్లలు చిన్నతనంలో 'క్లిటారిస్' ముట్టుకుంటూ వుంటే తల్లి అడ్డుపడుతుంది. యిలా తమ ఆనందాన్ని అడ్డువస్తుందని వాళ్ళు తల్లి మీద కక్ష్య పెంచుకుంటారు. యిది యిట్లా వుండగా మరోక విషయం కూడా అందుకు కారణభూతం అవుతుంది. చిన్నతనంలో ఆడపిల్లలు తమ అన్నదమ్ములకు వున్న అవయవాన్ని చూసి తమకు కూడా అలాంటిది వుంటే బావుండును అనుకుంటారు. తమకు అలాంటి అవయవాన్ని యివ్వాలేదని తల్లిపై ద్వేషాన్ని పెంచుకుంటారు. అంతేకాదు తాము ఏదో తప్పు చేసినందుకు బహుశా తమ అవయవం ఖండించబడి అలా తయారైందని కూడా అనుకోని భ్రాంతితో కుంగిపోతారు. దీనినే ఫ్రాయిడ్ కేస్ట్రేషన్ కాంప్లేక్సు (Casration Complex) అని అన్నాడు." (శ్రీరామ మూర్తి కోడూరి 2001, పుట 20).

ఫ్రాయిడ్ లైంగిక ధ్యేయం గురించి కూడా చర్చించాడు. ఈ లైంగికత మనిషిలో ఒక్కొక్కప్పుడు పిడించడంలో సంతృప్తమవుతుంది బాధను కలిగించడం సుఖాన్నిస్తుంది ఇది విపర్యమైనప్పుడు ఇది వివిధ రూపాలలో వ్యక్తమవుతుంది భాధను కలిగించడం లేదా పొందడం ద్వారా అనుభూతిని లైంగిక తుష్టిని పిడన కామం (Algolagnia) అంటారు. లైంగిక వస్తువుకు బాధ కలిగించడం ద్వారా లేదా పీడించడం ద్వారా లైంగిక తుష్టిని కలిగిస్తుంది దీనిని పరపీడన కామం

(sadism) అంటారు. లైంగిక వస్తువుచే బాధింపబడడం ద్వారా సుఖాన్ని పొందుతాడు దీనిని స్వపీడన కామం (Mosochism) అనగా ఇది లైంగిక విపర్యం. ఇందులో జంటలో ఒకరు రెండవ వారితో బాధింపబడడం ద్వారా కామతృప్తిని పొదుతారు. తనకు తాను బాధను కలిగించు కొన్నపుడు ఆ బాధలో ఆనందాన్ని పొదుతారు. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు2008 పుట 251).

పరపీడన కామం (sadism) ఎక్కువ మందిలో కనిపిస్తుంది వీరిలో లైంగికత దౌర్జన్యం సమన్వి తమై వుంటుంది. లైంగికత వస్తువును అణచివేయవలననే వాంఛ లైంగికతలో అంతర్గతంగా ఉంటుంది. లైంగికత నుంచి వచ్చే పీడనాన్ని ప్రేమ ద్వారా జయించాలి. కాని వీరు పీడించడం ద్వారా అణచ ప్రయత్నిస్తారు అలాంటప్పుడు పరపీడన కామాన్ని లైంగిక సహజాతంలోని దౌర్జన్య అంశం అనవచ్చు. ఇది ఎక్కువైనప్పుడు లైగిక విపర్యమౌతుంది. స్వపీడన కామం అంటే లైగింగిక వస్తువుల యెడ లైంగిక సహజాతం ప్రదర్శించే నిష్క్రియాత్మక దృక్పథం. పరపీడన కామానికి ప్రతి రూపమే స్వపీడన కామం.

దీని అతికృత రూపం లైంగిక వస్తువు చేతులలో నలిగి మానసికంగా లేదా శారీరక బాధను అనుభవించడలో తృప్తి పొందుతుంది. ఇందులో వ్యక్తి పరపీడన కామాన్ని తనపైకి తానే ఎక్కుపెట్టుకొని లైంగిక వస్తువు స్థానాన్ని ఆక్రమిస్తాడు

### 2.1. 2 ఈడిపస్ కాంప్లెక్స్ :

ఫ్రాయిడ్ ప్రకారం ఆడపిల్లకు తోలి ప్రియుడు తండ్రి, మగపిల్లాడికి తోలి ప్రేయసి తల్లి, తల్లికి తండ్రికి మధ్య వున్న సంబంధాన్ని తెలుసుకోగానే అబ్బాయికి తండ్రిమీద కోపం వస్తుంది శత్రువులా కన్పిస్తాడు అతనిని హత్య చెద్దామనే భావన కూడా కల్గుతుంది. ఈ విపరీతమైన భావననే ఈదిపస్ కాంప్లేక్సు అని అన్నాడు. దీని గురించి విపులంగా చర్చించుకుందాం. “ ఫ్రాయిడ్ మూర్తిమత్వ సిద్ధాంతం ప్రతిపాదించిన ఒక సిండ్రోమ్. ఇందులో మగబిడ్డ అనురాగ ప్రతిస్పందనను తల్లివైపు చూపుతాడని ఫ్రాయిడ్ చెబుతాడు. (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 40).” ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సిద్ధాంతాల్లో ‘ఈడిపస్ కాంప్లెక్స్’ ముఖ్యమైంది సాహిత్యంలో దీని ప్రభావం చాలా ఎక్కువగా కన్పిస్తుంది ఫ్రాయిడ్ అభిప్రాయం ప్రకారం లైంగిక ప్రవృత్తి కల్గిన భావాలు చిన్న నాటి నుండే ప్రారంభమవుతాయని పేర్కొన్నాడు.

చిన్నతనం నుండి అబ్బాయిలు తల్లులపైన ప్రేమ, అనురాగాన్ని పొంది వుంటారు. ఈ అనురాగం తీవ్రంగా మారితే 'ఈడిపస్ కాంప్లెక్స్' అని చెప్పవచ్చు. ఈ భావం పిల్లవాడు ఎదుగుతున్న కొద్ది స్థిరంగా నిలిచిపోతే 'mother fixation' ఏర్పడుతుందని మనస్తత్వ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ తరహా fixation వలన మనిషి జీవితంలో ఉన్నత దశను చేరుకోగలిగినా అంతర్గతంగా మాత్రం తీవ్రమైన మానసిక సంఘర్షణకు గురవుతాడు. అందుచేత మనిషి మానసిక సంఘర్షణ నుంచి బయటపడటానికి మనస్తత్వ విశ్లేషణతో మనిషిలోని సంఘర్షణ అణచివేయడానికి ఆస్కారం ఉంటుంది.

ఫ్రాయిడ్ మనస్సు సోఫోక్లీజ్ వ్రాసిన ఈడిపస్ రెక్స్ అనే గ్రీకు నాటకంపై మళ్ళింది. ఇందులో నాయకుడు తనకు తెలియకుండానే తండ్రిని చంపి, తల్లిని పెళ్ళాడి, ఆమెతో పిల్లల్ని కంటాడు. ఈ సంగతి అతనికి తరవాత తెలుస్తుంది ఇది అందులోని ఇతివృత్తం ఇదే వృత్తాంతం అనేక పౌరణిక సాహిత్యాలలో కన్పిస్తుంది దీనికి కారణం బహుశా మనషి మొదటి ద్వేష ప్రచోదనను తండ్రి మీదకు, మొదటి ప్రేమ ప్రచోదనను తల్లి మీద మరల్చడమేమో. గ్రీకు గాథలలో కెల్ల అత్యంత విషాద భరితమైంది ఈడిపస్ గాథ.

ఇందులో విధి వైచిత్రి పాప పుణ్యాల ప్రసక్తి, దేవతల గురువులు, మతచార్యుల ఆధిక్యత ముఖ్యంగా నీతిబోధ (పాపం తెలియక చేసినా, శిక్ష తప్పదనే నీతి ) ప్రధానంగా కల్గిన కథను విన్నారు, చూశారు, చదివారు. ఈ గాథను ఒక సృజనాత్మక కళగా, సాహిత్య ప్రక్రియాగా, కథా సంవిధానం, పాత్ర పోషణలో గొప్పతనాన్ని ప్రశంశించారు. కాని ఈ కథలో ఫ్రాయిడ్ కు స్పృశించిన, ఆకర్షంచిన విశేషాలు ఇవేవికావు. తల్లీ కొడుకుల మధ్య శారీరక సంబంధం అనే విషయం విశ్లేషణకు మూలమైంది. పసితనంలో లైంగిత ఏర్పడుతుందనేది ఇతని సిద్ధాంతం.

**2.1.3 ఇలక్ట్రా కాంప్లెక్స్ (Electra complex ) :** అబ్బాయిలకు తల్లిపైన ఉండే (కోరిక) అనురాగ భావం ఈడిపస్ కాంప్లెక్స్, అయితే అమ్మాయిలకు తండ్రిపైన ఉండే అనురాగభావాన్ని ఎలక్ట్రా కాంప్లెక్స్ అంటారు. "మగపిల్లలో ఇడిపస్ కాంప్లేక్సుకు ఆడపిల్లలో ప్రతిరూపం ఈ ఎలక్ట్రా కాంప్లేక్సు". (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 49). ఇందులో ఆడబిడ్డ అనురాగ ప్రతిస్పందనను తండ్రి వైపు మళ్ళుతుందని ఫ్రాయిడ్ చెబుతాడు. దీనినే 'opposite gender affection' గా పరిగణించవచ్చు.

ఉదాహరణకు యువతి తండ్రిని కామించనుకుందాం. ఆ విషయం పైకి ఎలా చెప్పగలదు? చెప్పిన సమాజం ఊరుకోగలదా! అందువలన ఆ ఆలోచనను అచేతనంలో అణచిపెట్టి ఉంచుకుంటుంది. ఈ కోర్కెను మనో విజ్ఞానశాస్త్రంలో ఎలక్ట్రా కాంప్లెక్సు అంటారు. దీనికి సంబంధించిన ఒక కథ కూడా వుంది.

ఇలెక్ట్రా అగమెమ్నాన్ కూతురు. కొడుకు ఒరిస్టిజ్. అగమెమ్నాన్ ఆర్గస్ రాజు. ఇతడు గ్రీకు పురాణ నాయకుడు. ఇతని భార్య క్లైట్ మ్నెస్ట్రా.

ఈ కథలో ఇలక్ట్రా తండ్రిని, తల్లి తన ప్రియుడైన తయాస్టిజ్ ప్రభువు కుమారుడైన ఎగస్తనీజ్ అనే రాజుతో ఆక్రమ సంబంధం పెట్టుకుంటుంది. అగమెమ్నాన్ యుద్ధం నుంచి తిరిగి రాగానే అతనికి ఈ విషయం తెలుస్తు ంది ఇది బయటికి పొక్కితే పరువుపోతుందని భాయించిన భార్య, ఎగస్తనీజ్ తో కలసి భర్తను హత్య చేయించింది. ఆ తర్వాత ఎగస్తనీజ్ ను తన రాజ్యానికి రాజును చేస్తు ంది

ఈ విషయం గూర్చి ఇలెక్ట్రా తెలుసుకోని తన తమ్ముడైన ఒరిస్టిజ్ తల్లిని చంపాలనుకుంది. దుర్మార్గురాలైన తల్లి విలాసాల కోసం అనేక తప్పిదాలు చేసింది. అటువంటి తల్లిని ఏమి చేయాలి? తండ్రికి జరిగిన అన్యాయానికి పగ తీర్చుకోవాలి. లేకపోతే నేను తన కూతురునే కాదు? అని పగ... పగ.. ప్రతీకారం అంటూ రగిలిపోయింది. ఇదే ఆమె కోర్కె. ఈ ఒకే ఒక్క కోరిక ఆమెను ఎంతో కాలం నుంచి అవహించి ఉంది. సమయం కోసం ఎదురుచుస్తు ంది ఆమె తన తమ్ముడైన ఒరిస్టిజ్ ని ఉసిగొల్పింది. ఎగస్తనీస్ ను అతడు హతమార్చడు.

కాని ఆమె పగ అంతటితో చల్లారలేదు. దీనికి కారణ భూతమైన తల్లిని చంపాలి. తండ్రిని ఎంతగా ప్రేమించిందో తల్లిని అంతగా ద్వేషించింది. తల్లిని చంపడానికి ఒరిస్టిజ్ కు మనసోప్పలేదు. కారణం తనను స్తన్యమిచ్చిన తల్లిని చంపడమా? అతనికి ఏటు పాలుపోలేదు. అప్పుడు ఎలెక్ట్రా, నీ తండ్రిని నా తండ్రిని చంపిన ఆమెను చంపడానికి ఎందుకు వెనకాడతావు? అని అతనిని ఉత్తేజ పరిచింది. దానితో అతడు తల్లిని హతమార్చాడు. (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008, పుట 81, 82).

కారణాలు ఏవైన తండ్రిని ప్రేమించడం, తల్లిని అడ్డుతోలగించడం ఎలెక్ట్రా ప్రధాన లక్ష్యం. ఇటువంటి స్థితికి ఫ్రాయిడ్ ఇలెక్ట్రా స్థితి అని పేరు పెట్టాడు.

**2.1.4 స్ఖాలిత్య సిద్ధాంతం** : ఫ్రాయిడ్ సిద్ధాంతంలో ఇడ్ పైన జరిగే అణచివేత ధోరణి చాలా ప్రాముఖ్యతను వహిస్తుంది సామాన్య మానవులలో కూడా మతిమరుపు. మాటలు తడబడటం సరిగా వినకపోవడం వంటివి జరుగుతుంటాయి దానికి కారణం అచేతనలో వున్న భావాలు చేతనలో తొంగిచూడడమని దాని వల్ల మాటలు ఎలా తడబడతాయో ఉదాహరణ పూర్వకంగా వివరిస్తాడు ఫ్రాయిడ్. దైనందిన జీవితంలో మనం అనేక పొరపాట్లు చేస్తుంటాము ఒకటి చెప్పబోయి మరొకటి చెబుతాం అప్పుడప్పు నోరుజారుతుంటాం.

అంతేకాకుండా ఒక పదాన్ని ఉచ్ఛరించబోయి మరోక పదాన్ని పలకడం, ఒకరు చెప్పిన మాటలు వింటూనే మీరు అలా చెప్పారా నాకు ఇలా వినిపించింది. అని ఒక్కొక్క సారి బాగా తెలిసిన పేర్లు జ్ఞాపకం రావు. వస్తువులను ఎక్కడో పేట్టి మర్చిపోతుంటాం. ఆ తరవాత వాటి ఆచూకి దోరుకుతుంది. ఆ పేర్లు గుర్తుకు వస్తాయి ఇలాంటి వన్ని కూడా నిత్య జీవితంలో మనం అంతగా పట్టించుకోని దోషాలు. వీటిని అప్రధానాలుగా మనం గుర్తిస్తాము నిజంగా ఈ దోషాలకు కారణం ఏమైన ఉందా ? లేదా యాదృచ్ఛికంగా జరిగాయా ? అని ప్రశ్నిస్తే వీటన్నిటికి కారాణాలున్నాయని అంటాడు ఫ్రాయిడ్.

మనస్సు సరిగా లేనప్పుడు మనం ఏన్నో కారణాలను చెబుతుంటాం. శరీరం సహకరించక పోవడం, అలసిపోవడం, జబ్బుచేయడం, రక్తప్రసరణం సరిగా లేకపోవడం. ఒక పని చేస్తూ వేరోక దాని గురించి ఆలోచించడం ఇలాంటి శారీరక కారణాలు చెబుతాం. అయితే కొంత వరకు మనస్సు దగ్గర లేనప్పుడు పోరపాట్లు దోర్లడం సహజమే. అయితే కేవలం మనస్సు దగ్గర లేకపోవడం ద్వారా తప్పులు దోర్లుతాయని చెప్పలేం. మనస్సు ఎక్కడో వుండి తప్పులు దొర్లని సందర్భాలు చూస్తుంటాము అనాలోచితంగా మనకు అలవాటైన పనులను తప్పులు లేకుండా నిర్వర్తిస్తుంటాం ఏదో ఆలోచించుకుంటూ, నడుస్తూనే మనం రోజూ వెళ్ళే కళాశాల దగ్గర మనకు తెలియకుండానే ఆగి పోతాం.

ఫ్రాయిడ్ ఈ స్ఖాలిత్యాలను ఎంతో కాలం నుంచి దాగి వున్నభావాలే అనగా అచేతనలో వున్న భావాలే కారణాలుగా పేర్కోంటూ ఉదాహరణను వివరిస్తాడు "ఒకసారి పార్లమెంటు సమావేశంలో అధ్యక్షుడు ఈ విధమైన వాక్యంతో సభను ప్రారంభిస్తూ.. మహాశయులారా ఇంతటితో ఈ సభను ముగిస్తున్నాను ప్రారంభిస్తున్నాను అనబోయి ముగుస్తున్నాను అన్నాడు". (వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 2008, పుట 121). తనలో తాను అనుకోవడానికి కొంత కథా ఉంది.

"అంతకుముందు జరిగిన పార్లమెంటు సమావేశాల్లో తీవ్రమైన వాదోపవాదాలు, అభిప్రాయ భేదాలు తప్పించి, తీసుకున్న నిర్ణయాలు సాధించిన విషయాలు ఏమి లేకపోవడం చేత ఆ ప్రెసిడేంటు నిరాశతో ఈ సమావేశం ప్రారంభమైన ముగిసినా ఒక్కటే. తేడా ఏమి లేదు చివరకు తేలేది ఏమి వుండదు." (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 17)

అచేతనలో వున్న భావాలే చేతనలోకి రావడం ద్వారా మాటలు తడబడడం అనేది జరుగుతుందని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు. మరపుకు సంబంధించిన విషయాన్ని కూడా ఫ్రాయిడ్ ప్రస్తాయించాడు. కొన్ని కొన్ని సార్లు మనం మనష్యుల పేర్లు మరచిపోతుంటాం. కొన్ని సందర్భంలో మనం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయలేకపోతాం. అంతేకాకుండా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పకపోవడం, డాక్టరు చెప్పిన మందులను సమయానికి వేసుకోకపోవడం ఇలాంటివన్నిటికి కారణం మనకు వాటిపై ఉన్న అయిష్టతే అంటాడు ఫ్రాయిడ్.

### 2. 1. 5. సహజాతాలు :

అభ్యసనం అవసరం లేకుండానే జన్మతః వచ్చిన ప్రవర్తనా సామర్థ్యాన్ని సహజాతం అని చేప్పవచ్చు. అయితే ఫ్రాయిడ్ ప్రకారం సహజాతాన్ని శక్తిగా పేర్కొన్నాడు. శక్తి అనేది భౌతిక శక్తి కాక వ్యక్తి మనసుకి సంబంధించిన శక్తి కావడం వలన శాస్త్రజ్ఞులు సరిగా నిర్వచించలేక పోయారు. ఫ్రాయిడ్ దీనిని లిబిడో అనే భావన ద్వారా తెలిపి ఇది లైంగిక వాంఛలకు వలయం అని అభిప్రాయపడ్డాడు. ఫ్రాయిడ్ రచనలలోని శక్తిని సహజాతల ద్వారా వివరించాడు. అవి రెండు రకాలుగా విభజించాడు.

1. జీవన సహజాతాలు

2. మరణ సహజాతాలు.

జీవన సహజాతాల ద్వారా మనషి సుఖాలను, అనందాలను, అనుభవిస్తూ నిర్మాణాత్మక పనులను చేపడతాడు. మరణ సహజాతాలు మనషిని మృత్యులోనికి తీసుకుపోతాయి. సమస్త దురవాట్లు ఈ కోవాలోకి వస్తాయి ఈ రెండు సహజాతాలు నేరవేరాలంటే ప్రేరణ అనేది బలీయంగా ప్రభావం చూపుతుంది. ప్రేరణ లేకుండా ఏది జరగదంటాడు ఫ్రాయిడ్. ఏది ఏమైనప్పటికి మనషిని మంచి మార్గంలో గానీ చెడు మార్గంలో కానీ నడిపించేది శక్తియే నని ఫ్రాయిడ్ అభిమతంగా చెప్పవచ్చు.

**2.1.6 కలలు :** ఈ విశ్వం మీద మొట్ట మొద టిసారిగా ఆదిమ మానవుడు ప్రకృతితో సహవాసం చేస్తూ జీవనం గడిపాడని సామాజిక శాస్త్రజ్ఞులు చెబుతారు. అటువంటి మానవుడు కాలక్రమేణ అతడు ప్రకృతి ఒడినుండి బయటపడి నాగరికత వైపు అడగులు వేశాడు. అక్కడి నుండి మొదలైనది అతడికి కష్టాలు. అయితే ఆదిమ మానవుడు ప్రకృతి నుండి వేరవ్వడానికి గల కారణం. అతని శరీరాకృతి, దృష్టి, నవ్వడం, ఎడ్వడం, ఎగరడం, కోపగించుకోవడం యిలా పలు రాకాలుగా తన శక్తి సామర్థ్యల గురించి తెలుసుకు న్నాడు. అంతేకాకుండా మనషికి మరోక శక్తి కూడా వుందని అదియే కలలు కనే శక్తి అని తెలుసు కుంటాడు. దానికి గురించిన విషయాలు విపులంగా తెలుసుకుందాం. ఈ కలల గురించే తెలుసుకునే ముందు దాని చరిత్రను తెలుసుకోవడం మంచిదని భావిస్తా ను

**2.1.6.1 కలలు చరిత్ర :** ప్రాచీన మానవుడు జాగ్రద్దవస్థలో చూసిన వాటి కంటే కలలో చూసిన వాటినే ఎక్కువగా నమ్మాడు. దైనందిన వ్యవహారలలో దిశ నిర్దేశం కోసం కలలపై ఆధారపడేవాడు. ఒకడు తన భూమిని మరోకరికి ధారదత్తం చేస్తు న్నట్లు కలగంటే అతడు తన ఆస్తిని దత్తం చేసేవాడు. ఈ నాటికి కూడా మనం కలకు ప్రాముఖ్యం ఇస్తూ నే ఉన్నాం. కలలు వాస్తవాలయినా, కాకపోయిన వాటి ప్రభావా లు మాత్రం వాస్తవ జీవితం మీద ఉంటుంది. అత్యంత ప్రాచీన కాలం నుంచి కలలను సంకేతాలుగా, సందేశాలుగా భావించేవారు. ఈ సంకేతాలు దేవుళ్ళ నుంచి, దెయ్యాల నుంచి, ప్రేతాత్మల నుంచి వచ్చా యని మనషి నమ్మాడు.

చరిత్ర కందిన నాగరికతలలో కెల్ల అత్యంత ప్రాచీనమైన బాబిలోనియా నాగరికతకు సంబంధించిన మట్టి ఫలకాలను బట్టి స్వప్న గ్రంథాలున్నట్లు తెలుస్తు ంది " ఇవి దాదాపు క్రీ. పూ 5000 ఏళ్ళనాటివి. వీటి ప్రకారం చనిపోయినవారు ప్రేతాత్మలు, దెయ్యాలుగా మారి స్వప్నానికి కారణం అయ్యారని తెలుస్తు ంది వీరి స్వప్న దేవత పేరు మము. స్వప్నాల వలన దుష్ప్రభావాలు తోలగించడానికి, వారు ఈ దేవతను పూజలు, అర్చనలు చేసేవారు. అంతేకాకుండా స్వప్నానికి ప్రతీకలు ఒక గోడపై మూత్ర విసర్జన చేస్తే అది ఆ వీధినంత నింపినట్లు కలగంటే అతనికి బహు సంతతి కలుగుతుందని నీరు తాగుతే దీర్ఘాయుష్కుడౌ తాడని అర్థాలు చెప్పేవారు." (వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి 1995, పుట 12). అనగా కలలకు ప్రతీకలు చెప్పడం ఆనాటి నుండే ఉందని చెప్పవచ్చు.

వీరి తర్వతా ఈజిప్టు వాసులకు దేవుడే హేతువు. స్వప్నాలను వీరు దేవుని నుంచి వచ్చిన సందేశాలుగా భావించేవారు. దేవుడు వీరికి కలల ద్వారా రానున్న అరిష్టాలను సూచిస్తా రు వారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడు. " వీరి దేవత సెరపిస్. ఈమె పెరిట అనేక దేవాలయాలున్నాయి. ఇందులో నివసించేవారు దివ్య సంకేతాలకు, ఆశరీరవాణికి, కలలకు అర్థం చెప్పేవారు." (వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి 1995, పుట 13).

బాబిలోనియన్లకు, ఈజిప్టియన్లకు, స్వప్న మూలం బహిర్గతంగా ఎక్కడో వుంటే అనగా దేవుడో, దయ్యాలు అయితే... చైనియులకు అది మానవుని అంతరంగంలో ఉంది. కలలకు మూలం కలలు కనే వాడి (స్వాపి) ఆత్మ. " చైనియుల మతంలో ఆత్మలు రెండు రకాలుగా ఉన్నాయి. మొదటిది భౌతిక ఆత్మ. రెండవది ఆధ్యాత్మిక ఆత్మ. రెండవ రకం ఆత్మ తాత్కాలికంగా నిద్రలో శరీరాన్ని వదలిపెట్టి ఇతర ప్రేతాత్మలతో శాఖాచంక్రమణం చేసి యథేచ్ఛగా తిరిగి వస్తు ంది అందుకే నిద్రిస్తు న్న వారిని వీరు లేపరు. వీరు ఇతర భౌతిక ఉద్దీపనలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తు ంది" (వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి 1995, పుట 13). దీనిని బట్టి చూస్తే వీరి భావానలు ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్ర భావనలకు దగ్గరగా వున్నాయి.

అటు తర్వాత చూసినట్లైతే మన భారతీయుల స్వప్న స్థితిని ఇలా భావించారు. అన్ని జీవులు ప్రాణాన్ని కల్గి ఉంటాయి. ప్రాణం లేనివి నిర్జీవాలు. అటువంటి ప్రాణం లేని స్వప్నం నిర్జీవమా? కాదా? ఇలా బతుకు, చావు ధర్మాలు లేని కల ఒక అనిర్వచనీయ అనుభూతి అని అథర్వణ వేదం చెబుతుంది. అంతేకాకుండా " స్వప్న మూలాన్ని పరిశీలించిన అథర్వణ వేదం దానిని దేవతా గర్భ, అమృత గర్భ, దేవగర్భ, దేవపత్ని గర్భగా పరిగణించినది. " (వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి 1995, పుట 13). మనషికి 14 ఇంద్రియాలు ఉన్నాయి. ఒక్కొక్క ఇంద్రియానికి ఒక్కొక్క అధిష్టాన దేవత ఉంటుంది. అనగా మనస్సు ను దేవత ప్రభావితం వలన కలలు కనడం దానిని దేవతా గర్భ అయింది.

మనస్సును ఆవహించు మిక్కిలి ప్రబలమైన వాత పిత్త కఫదోషాలతో నిండినప్పటినప్పుడు క్రూ రమైన కాలమున చెడ్డ కలలు రావడం కన్పిస్తు ందని చరకుడు పేర్కొంటాడు. ఆయుర్వేద వైద్య నిపుణుడైన చరకుడు తన గ్రంథమైన 'చరక సంహిత'లో కలలను 7 విధాలని వివరించాడు. దృష్టం (తాను జాగ్రద్దశలో చూచినది), శృతం (విన్నదానిని), అనుభూతం (అనుభవించిన దానిని), పార్థితం

(కోరిన దానిని), కల్పితం (మనస్సుచే భావించిన దానిని), భావికం (రాగం శుభాశుభాలను), దోషజం (ప్రకుపిత వాతాదిదోషములచే కల్గినది) అని చెప్పాడు.

గ్రీకులు కలలలోని ఆకారాలను తమను చూడటానికి వచ్చిన భగవంతునిగా లేదా దయ్యాలుగా పరిగణించేవారు. అయితే కాలక్రమేణ వీరిలో మార్పు వచ్చింది. ఆత్మ శరీరాన్ని వదిలి బయట సంచారం చేసి వస్తుందని భావించారు. అటు తర్వాత కలలను రప్పించుకునే విధానాన్ని విస్తృత పరిచారు. వీరు కలను రప్పించే విధానాన్ని పొదుగుడు అని అంటారు. అనగా కోరికను కల్గి ఉండడం. అలా కోరికను కల్గి ఉండి ప్రశాంత వాతవరణాన్ని కల్పించుకోని పదే పదే అదే అంశాన్ని మననం చేయడం దాని పైనే మనస్సు లగ్నం చేస్తూ నిద్రలోకి జారుకుంటే అప్పుడు ఆ విషయంపై కల వస్తుందని నమ్మారు. ఆతర్వాత గ్రీకు వైద్యానికి పితామహుడైన 'హిపోక్రటీజ్' కలలో కన్పించే విషయాలను ఖగోళశాస్త్రంను, శారీర స్థితి తో సంబంధాన్ని ముడి పెట్టినాడు. చివరికి వాదో పవాదల మధ్య కలలు దైవ ప్రేరితాలు అన్న సిద్ధాంతా న్ని ఒప్పుకోకతప్పలేదు.

ఆ తరవాత ప్లేటో కలలో ఉద్వేగానికి ప్రాముఖ్యతనిచ్చాడు. మనషి నిద్రలో ఉన్నప్పుడు అతనిలో అంతర్గతమైన అడవి మృగం బయటికి వచ్చి కోర్కెలు తీర్చుకుంటుంది. ఇది చేయరాని నేరమంటూ వుండదు. ఇతని సిద్ధాంతం కొన్ని కొన్ని అంశాలలో ఫ్రాయిడ్ ని ముందుగానే ఉహించిందని చెప్పవచ్చు. ఆరిస్టాటిల్ శాస్త్రవేత్త కలలను చరుకుడు చేప్పిన రీతినా శారీరకారోగ్య స్థితిని సూచిస్తా యనే విషయాన్ని అంగికరిస్తా డు మెలుకువతో ఉన్నపుడు పని చేసినన్ని ఉద్దీపనలు అంత తీవ్రంగా నిద్రలో పని చేయవు. అందుకని కల అంతర్గత ఉద్దీపనల పైన దేహ సంబంధమైన ఒడిదోడుకుల పైన కేంద్రికృతమవుతుందంటా డు. అటు తర్వాత ప్రపంచంలో అధిక జనాభాను ప్రభావితం చేసిన యూదు, క్రైస్తవ ఇస్లామ్ మతాలు కలలపై వివరించాయి.

ఆ తర్వాత అంధ, మధ్య యుగాలలో కలలను పిశాచ ప్రభావాలుగా వివరించారు. హేతువాద యుగంలో కలల కారణాలను సంబంధించి కలలకు మూలం శరీరంతోనే ప్రతిష్టించారు. 17 వ శతాబ్దంలో కలలకు మూలం అంతరంగావయవాల తాపం అని చెప్పడంలో, కలల ఉత్పత్తిలో శరీరం పాత్ర ఏమిటో తెలుస్తు ంది తరవాత రెండు దశాబ్దలలోను కలలకు మూలాన్ని శరీరం అని దీనితో పాటు శారీరక భాగాలు కలలలో ప్రతీకాత్మకంగా గోచరిస్తా యని చెప్పారు.

పైన చిప్పిన విషయాలను పరిశీలించినట్లైతే నిద్రలో ఆత్మ, మానవ దేహాన్ని వదలి పెట్టి, దేవతలతోనో, దయ్యాలతోను సంచారం చేసి వారు పంపే కబుర్లు తెల్పుతుందని ఇదే స్వప్నమని ప్రపంచమంత నమ్మింది. తరవాత ఫ్రాయిడ్ రంగ ప్రవేశంతో స్వప్న చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైనది

**2.1.6.2 స్వప్నం పరిచయం** : 'దుష్టులు నిజంగా చేసే దానిని మంచివారు కలలతోనే సరిపెట్టుకుంటారు' అని ప్లేటో పే ర్కొన్నారు. ఆధునిక యుగంలో కలకు సంబంధించిన దృక్పథం మారినా స్వప్న నిర్వచ నం మాత్రం గందరగోళంగా వుందని చెప్పవచ్చు. ఆక్స్ ఫర్డ్ నిఘంటువు ప్రకారం నిద్రలో వ్యక్తి దర్శించే బొమ్మల వరుసలే లేదా సంఘటనల శ్రేణులే స్వప్నం. నిద్రించే మనస్సు బాహ్య లేదా అంతర్గతమైన ఉద్దీ పనలకు చేసే ప్రతిస్పందన స్వప్నం అంటాడు ఫ్రాయిడ్. దీనిని ఇతడు ఇలా వివరిస్తా డు" కలగన్న రాత్రికి ముందు రోజు పగటి సంఘటనలు, మనస్సు మీద పనిచేస్తూ నైనా ఉండాలి లేదా రెండూ జరిగి అవి మిళితమై ఉండాలి. అచేతన వాంఛ, పగటి సంఘంటనను చిలకకొయ్యగా గ్రహించి మారువేషంలో బహిర్గ తమవుతుంది. ఈ మారు వేషమే స్వప్నం. అంతేకాకుండా కాల్విన్ హాల్ అనే అమెరికా మనో విజ్ఞాన శాస్త్రవేత్త మతంలో స్వప్నం నిద్రలో అనుభవించే దృశ్య సంబంధమైన ప్రతిమల అనుక్రమణిక." (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 1995, పుట 23).

మెలుకువగా వున్నప్పుడు మనం చేసే ఆలోచనలకు స్వప్నానికి తేడా ఉంది. అయితే మనస్సు మాత్రం మేల్కొని ఉన్నా, నిద్రపోయినా రాత్రింబవళ్ళు పని చేస్తూ నే ఉంటుంది. నిద్రలో చేతన మనస్సు పని చేయదు కనుక భాష ఉపయోగంలో ఉండదు. అందుకే స్వప్న ఆలోచన వాచక రహితంగా ఉంటుంది. అందుకే స్వప్నం బొమ్మలతో ఆలోచిస్తు ంది ఆలోచనలు ప్రతీకలుగా మారతాయి. అశ్చర్యకర మైన విషయం ఏమనగా ఎవరికి వారు తమ తమ ప్రతీకలను బొమ్మలుగా సృష్టించుకుంటారు. ఒక వ్యక్తి నిద్రలో చూసిన కలలకు అసలు అర్థం ఉందా? అనే విషయం గురించి మొదటి నుండి అనేక మంది మేధావులు, పండితులు, శాస్త్రజ్ఞులు, రచయితలు తమ అభిప్రాయాలను వివిధ రకాలుగా వెల్లడిస్తూ వచ్చారు.

పురాణ కాలం నుంచి కలల గురించి రకరకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. స్వప్న ఫలితాలు ఆ రోజుల్లో మనిషిని మరీ భయపెట్టే పద్ధతిలో కానీ, లేదా అదృష్టం కలిసి వస్తు ందని సోమరిపోతుగా చేసేవి గానో ఉండేవి. ఈ మూఢనమ్మకాలు దాదాపు 19 శతాబ్దం చివరి వరకు

ఉండేది. 20 శతాబ్దం ప్రారంభం లో మనో విజ్ఞాన శాస్త్రజ్ఞుడు ఫ్రాయిడ్ కలల గురించి ఒక గ్రంథం విడుదలచేసి, అందులో కలల గురించి కూలంకషంగా చర్చించాడు. ఫ్రాయిడ్ రచించిన ‘ interpretation of dreams’ అనే గ్రంథంలోని సిద్ధాం తాలు ప్రపంచ ఖ్యాతిని పొందాయి. కలలకు సంబంధించిన సిద్ధాంతాలు, అర్థాలు, వివరణలు ఈ పుస్తకం లో వివరించడం కన్పిస్తు ంది ఫ్రాయిడ్ కలలపై పరిశోధన చేసి సిద్ధాంతంగా రూపొందించక ముందు నుంచే వివిధ జాతుల్లో, వివిధ సంస్కృతుల్లో ఆనాది నుండి కలలకు అర్థాలను చెప్పడం ఉంది. కలలు భవిష్యత్తు ను సూచించే శుభ, అశుభ శకునాలనీ కొన్ని జాతులు విశ్వసిస్తే, మరికొన్ని జాతుల్లో కలలు, భూత, ప్రేత, పిశాచాల భాష అని భావించారు. ఇవి మూఢనమ్మకాలు (superstitions) గా భావించవచ్చు. ఫ్రాయిడ్ ప్రకారం కలలను ‘వాంఛా పురణాలు’ (wish fulfilment) అని పేర్కొన్నాడు. అంతే కాకుండా ఫ్రాయిడ్ మరొక్క ఆసక్తికరమైన విషయాన్ని వెలిబుచ్చారు. అదేమంటే 1985 నాటికే ఫ్రాయిడ్ కలలకు, కోర్కెలకు అవినాభావ సంబంధముందని పరిశోధనా పూర్వకంగా తెలిపాడు. దాదాపు స్వప్నాలన్ని కూడా కలకన్న రాత్రికి, ముందు పగలు జరిగిన సంఘటనలు మన మీద వేసిన ముద్రల నుంచి పుడతాయని చెప్పారు.

వ్యక్తి అచేతన స్థితిలో అట్టడుగున అణచి ఉన్న కొన్ని వాంఛలు కలలద్వారా బయటకు వచ్చి అతనికి తృప్తిని కలిగిస్తా యని అన్నారు. కలలకు మూలం కోరికలే అంటారు ఫ్రాయిడ్. వ్యక్తి అచేతనలో అణచి వేసిన భావాలు, కోరికలు చేతనావస్థలోకి రావడానికి ప్రయత్నిస్తు ంటాయి అయితే అహం (ego) వీటన్నింటిని అణచిపెడుతుంది. అయితే మనిషి ఎప్పుడైతే నిద్రకు ఉపక్రమిస్తా డో అహం కూడా విశ్రాంతి తీసుకుంటుంది. అలా నిద్రిస్తు న్న సమయంలో అచేతనలోని కోరికలు కలల రూపంలో వ్యక్తమవుతాయి

దీనికి ఉదహరణగా ఫ్రాయిడ్ తన కూతురు ‘అనా’ కలను విశ్లేషించాడు. ఒకానొకరోజు ‘అనా’ స్ట్రాబెర్రీలు అమితంగా తినడం వలన అజీర్ణంతో బాధపడుతుంటే స్ట్రాబెర్రీలు ఇవ్వలేదు. కాని ‘అనా’ కు స్ట్రాబెర్రీలంటే చాలా ఇష్టం. స్ట్రాబెర్రీలపైనా కోరికతోనే ఆ అమ్మాయి నిద్రపోయింది. నిద్రలోనే స్ట్రాబెర్రీలను తిన్నట్టు కలకని 'అబ్బా ఎన్ని స్ట్రాబెర్రీ 'లో అని పలవరించింది. ‘తీరని కోర్కెలను కలలు తీరుస్తా యి అనే సిద్ధాంతానికి అనుగుణంగా అనేక ఉదాహరణలను ఫ్రాయిడ్ పేర్కొన్నాడు. కలలు తీరని కోరికల నుండే అనగా అచేతనావస్థ నుండి పుడతాయి. ఒక ఉదాహరణ పూర్వకంగా తెలుసుకుందాం.

ఒక రోజు ఒక రోగి ఫ్రాయిడ్ దగ్గర తత్తరపాటు వచ్చి నా సోదరుడు చనిపోయినట్లుగా కల వచ్చిందని ఆ కల పదే పదే వేధిస్తు ందని చెప్పాడు. సోదరుడంతే ఏంతో ఇష్టమని అతని కోసం ఏమన చేయగలనని అతను చనిపోవడం నాకిష్టం లేదని తెలుపుతాడు. దానికి సమాధానంగా ఫ్రాయిడ్ ఈ విధమైన వివరాలు అడుగుతాడు.

" ఈ రోజు మీ సోదరుడంటే ప్రేమ ఒలకబోస్తు న్నారు మీ ఇద్దరి మధ్య సంబంధాలు మొదటి నుంచి ఇలాగే ఉండేవా? ఏప్పుడూ ఏ విధమైన పొరపొచ్చేలు రాలేదా? ఆలోచించి చేప్పండి.

'నా తమ్ముడంటే నాకు ఏంతో ఇష్టం. ఎప్పుడూ అతనిని బాగానే చూసేవాడిని ఎప్పుడో మరి పసితనంలో మినహా యిస్తే అని చెప్పాడతను'

'ఆ ఒక్కసారి ఏమైంది. ?

'అప్పుడు మా అమ్మ ఎప్పుడు తననే ఎత్తు కునేది నన్ను అంతగా పట్టించుకునేది కాదు. వాడి మూలానే కదా నన్ను చూడటం లేదు. అనుకున్నాను.'

'అప్పుడు అతదు లేకుండా వుంటే బాగుండును తల్లి ఒడిలో దూరవచ్చు. అని ఆలోచించి వుంటావు కదా?'

'బహుశా అంతే కావచ్చు. అటువంటి కోర్కె నాలో కల్గిన మాట వాస్తవం అయితే అది ఏనాటి సంగతో మరి ఇప్పటి కలకు దానికి సంబంధం ఏమిటి? ఇప్పుడు అటువంటి ఆలోచననే సహించలేకపోతున్నాను. ఊహించడానికే భయంగా వుంది.'

" ఈ కోర్కె ఇప్పటికి మీలో వుంది." ఫ్రాయిడ్. " (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 2008, పుట 89).

ఇది సంభవమే ఉద్వేగ జీవితాలలో ఇటువంటి జరగడం సహజం. ఒకే వస్తువును ఏకకాలంలో ప్రేమించడం ద్వేషించడం. జరగడం పరిపాటి. మనకు అనేక అనుభూతులు ఉంటాయి. మానవూడు అర్థంకాని చీకటి ప్రపంచం అని ఒకసారి చేతనావస్థలో ప్రేమిస్తే అచేతనలో ద్వేషించవచ్చు అని చేప్పాడు.

సాధారణంగా సామాజిక నీతినియమాల ప్రభావం పిల్లలపై ఉండదు. కాబట్టి వారి కోర్కెలన్ని కలల్లో ప్రత్యక్షంగా కన్పిస్తా యి అందుచేతనే 'అనా' తన కలలో స్ట్రాబెర్రీలను తిన్నట్లు

కలగన్నది. కానీ పెద్దవారిలో మాత్రం కోరికలు కలల్లో ప్రతీకల (symbollism) రూపంలో కానీ, మారు రూపంలో కానీ వ్యక్తం అవుతుంటాయి. పెద్దవారి పైన సాంఘిక కట్టుబాట్ల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ కట్టుబాట్ల వల్ల సామాజిక నీతినియమాల వల్ల అచేతనలో చోటు చేసుకున్న అసభ్యమైన, అవినీతికరమైన కోరికలు యధాతథంగా బహిర్గతం కాకుండా సెన్సారు చేయబడి ప్రతీకల రూపంలో కలల్లో కన్పిస్తుంటాయి

### 2.1.6.3 కలల ప్రతీకలు :

కలలో కన్పించే సాధరణమైన, అందరి స్వప్నాలలోను కనిపించే ప్రతీకలను, వాటి అర్థాలను గురించి పరిశీలించుకుందాం. మనవ జీవిత అనుభావాలలో విలక్షణం ఉన్నప్పటికీ కొంత పోలిక లేక పోలేదు. ఈ పోలిక లేకపోతే ఒకరికొకరు ఇచ్చి పుచ్చు కొనడానికి ఏమీ ఉండదు. పోలిక ఉన్న కొన్ని అనుభవాలను ప్రతిబింబించే ప్రతీకలు గూడ సామ్యాన్ని గలిగి ఉంటాయి. ఈ ప్రతీకలకు అర్థం చెప్పేటప్పుడు కలలు కనే వాడి (స్వాపి) వృత్తి, వయస్సు, లింగం, పరిసరాల ప్రభావాలు, మనస్తత్వం మొదలైనవి దృష్టిలో ఉంచుకోవల్సి వుంటుంది. లైంగిక విషయాలకు సంబంధించిన కొన్ని ప్రతీకలు ఫ్రాయిడ్ సిద్ధాంతంలో వివరించబడ్డాయి. రహస్యపరమైన విషయాలకు ప్రతీకకు వున్న సంబంధం సామ్యం పై ఆధారపడి ఉంటుంది. ఒక వస్తువుతో గాని, సంఘటనతో గాని పోల్చదగిన ప్రతి వస్తువుకు ప్రతీక కలలో దర్శనం ఇస్తుందనుకోవడంలో అర్థం లేదు. ఏదిబడితే దానికి కలలను ప్రతీకలకు ఉపయోగించకుడదు. కొన్ని ప్రత్యేకమైన వ్యక్తపరచలేని కలల ఆలోచనలకు మాత్రమే ప్రతీకలను ఉపయోగిస్తారు ఒక్కోక్కసారి ప్రతీకయే పోలిక అవుతుంది. ప్రతీకలకు అర్థం ఉంది. కాని అది గుప్తంగా ఉంటుందని ఫ్రాయిడ్ అన్నాడు.

ఆకాశంలో ఎగరడం, పడడం, నిప్పు నీటికి సంబంధించిన సన్నివేశాలతో కూడిన కలలు సంస్కృతి, సంఘ నియమాలు అనుమతించని కోరికలను బహిర్గంతం చేస్తున్నాయని అర్థం చేసుకోవాలి. ఈ ప్రతీక సన్నివేశాలు మనస్సు యొక్క అచేతన భాగల నుంచి బహిర్గతమయ్యే ప్రచోదనలను, ప్రలోభలను, అణచివేయబడ్డ కోరికలను, అసభ్యవాంఛాలను ప్రతిబింబింప చేస్తాయి నిదురించే సమయంలో ప్రాథమిక సహజాతాలు (Primal instincts) బహిర్గతం కావాడానికి ప్రయత్నిస్తాయి అట్లా బహిర్గతం కావాలంటే వాటికి కలలు తప్ప మరోక సాధనం లేదు. మరోక

రాచ బాట లేదు. ఆకాశంలో ఎగరడం, పడడం వంటి ప్రతీకలున్న కలలలో మాత్రమే రహస్యంగా అవి దర్శనమిస్తా యి

ఫ్రాయిడ్ అనేక మంది రోగుల కలలను విశ్లేషించిన తరవాత, స్వప్నంలోని వస్తు వులకు దానిలో జరిగే కార్యకలపాలకు వెనుక అంతర్గతంగా ఉన్న భావాలను, సన్నివేశాలకు, వాంఛాలను అర్థం చేసుకోని, లైంగిక ప్రతీకలు సార్వజనీనం అనే నిర్ణయానికి వచ్చాడు. సార్వత్రికాలు కావని ఎవరైన ఉంటే జానపద గేయాలలో, కథలలో, పురాణేతిహాసాలలో, నిత్యం మనం వాడే వక్ర వ్యంగ్యోక్తు లలో, హాస్యో క్తు లలో ఉపయోగించిన ప్రతీకలను మనం పరిశీలించవచ్చు. కాడెత్తు కొచ్చాడు కొంటె పిల్లడు అనే జానపద గేయ భాగం అర్థం అందరికి తెలుసు. మన దైనందిన వ్యవహారంలో, జానపద గేయాలలో, సరసోక్తు లలో, పొడుపు కథలలో పదాలు ఈ విధంగా ఉపయోగించ బడుతున్నప్పుడు స్వప్నంలో అటువంటి ప్రతీకలు కనపడటంలో ఆశ్చర్యం ఏముంది.

పూర్వం పురుషాంగానికి గుర్రం ప్రతీక ఐతే ఇప్పుడు కారు, విమానం ప్రతీకలు అవుతున్నాయి. స్వప్నంలోని ప్రతీకల కంటే కూడా స్వప్నానికి సంబంధించి స్వాపి తెలియచేసే వ్యక్తి గత విషయాలే ముఖ్యం. ప్రధానంగా అతడు చెప్పే విషయాల మీద ఆధారపడే కలకు అర్థం చెప్పాలి. ప్రతీకలు సహాయకాలు మాత్రమే అనే విషయం గుర్తు ంచుకోవాలి. వీటికి కలల అర్థ వివరణలో రెండవ స్థానం మాత్రమే.

ఏదిఏమైనప్పటికి అవ్యక్త కలల విషయం ప్రతీకల రూపంలో కన్పిస్తు ంది

## 2.2 ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ సిద్ధాంతాలు :

మనస్తత్వ శాస్త్రంలో మరికొన్ని సిద్ధాంతాలు కదం తొక్కడం ప్రారంభించాయి. ఈ సిద్ధాంతాల కు ఆద్యులు కొన్నాళ్ళు ఫ్రాయిడ్ కు అనుచరులుగానో, సహచరులుగానో వున్న వారే. వారిలో ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ (1870 - 1937) ప్రముఖుడు. మనస్తత్వ శాస్త్ర చరిత్రలో ఆడ్లర్ సిద్ధాంతాలకు కూడా ముఖ్యమైన స్థానమున్నది. ఇతని మనోవిజ్ఞాన శాస్త్ర సంప్రదాయాన్ని వైయుక్తిక మనోవిజ్ఞాన శాస్త్ర (Individual psychology) మని అంటారు. 'ఇన్ ఫీరియారిటి కాంప్లెక్స్' 'సుపీరియారిటి కాంప్లెక్స్' రెండు పదాలు ఉపయోగించని, వినని విద్యవంతుడు లేడంటే అతిశయోక్తి కాదు. ఈ

పదాలకు ఇంత విసృతార్థాన్నిచ్చిన, కల్పించిన, ప్రచారం పొందడానికి కారణం ఇతడే. మనషిలో అతనికి తెలియ కుండానే స్థావరం ఏర్పరుచుకున్న మరికొన్ని విచిత్రమైన ప్రవృత్తులు ఆడ్లర్ పరిశోధనా ఫలితంగా బయటపడ్డాయి. మానసిక వ్యాధులకు సంబంధించిన మరికొంత అవగహన ఏర్పడేందుకు ఈయన సిద్ధాంతాలు ఉపకరిం చాయి.

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన 'ఈడపస్ కాంప్లెక్స్', కలల సిద్ధాంతం తో విభేదించిన వాడు ఫ్రాయిడ్ శిష్యుడైన డా. ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్. ఫ్రాయిడ్ వలననే వైద్య శాస్త్రాన్ని అభ్యసించి, మానసిక రోగులకు చికిత్స చేస్తు ండేవాడు

1902-1908 వరకు ఫ్రాయిడ్ తో కలసి అనేక పరిశోధనలను ప్రయోగాలను నిర్వహించాడు. కాని తర్వాత సిద్ధాంత రీత్యా ఫ్రాయిడ్ తో విడిపోయాడు. తర్వాత ఇతను ప్రతిపాదించిన సిద్ధాంతంలోని కొన్ని ముఖ్య భావనలు.

ఇతని సిద్ధాంతం ప్రకారం వ్యక్తు ల మధ్య మనస్తత్వాలలో వుండే తేడాలను ప్రధానంగా వివరించా డు. వ్యక్తికీ వ్యక్తికీ మధ్య ఈ విధమైన తేడాలు ఉండడానికి గల కారాణం బాల్య జీవితంలో, చిన్నతనం లో వాళ్ళు పుట్టి పెరిగిన వాతావరణం లోను తేడా ఉండడమే. దీన్ని వైయుక్తిక మనోవిజ్ఞాన శాస్త్రం (Individual Psychology) అని పేర్కొన్నాడు. అంతేకాకుండా మానవుని ప్రవర్తన అతడు ఆశించే ప్రయోజనాన్ని బట్టి ఉంటుందని ఆడ్లర్ అన్నాడు. వ్యక్తి తాను సాధించుకోవలెనన్న ప్రయోజనానికి తగినట్లుగా ప్రవర్తిస్తూ జీవితాన్నే మలుచుకుంటాడు. ఒక వ్యక్తి సమాజంలో కీర్తి ప్రతిష్టలను పొందాలను కుంటే తన లక్ష్యానికి అనుగుణంగా ప్రవర్తనను తీర్చి దిద్దుకుంటాడు ధనాన్నే సంపాదించుకోవాలంటే కష్టపడి జీవిస్తా డు

ఆడ్లర్ సిద్ధాంతం ప్రకారం ప్రతి వ్యక్తి ఆధిక్యత కోసం ప్రాకులాడుతాడు. మానసిక వ్యాధులు ఏర్పడడానికి యిదే ప్రధాన కారణమంటాడు. ఎప్పుడైతే ఆధిక్యత లభించదో అప్పుడు మనస్సు ఆత్మ న్యూనతకు లోనవుతుంది. న్యూనతను ఆధిక్యతగా మార్చుకోవడం కోసం మనషి అనేక మార్గాలను వెతుకుతాడు. అది విజయవంతం కాకపోతే అతనికి మిగిలేది మనసిక వ్యాధే. ఆడ్లర్ దృష్టిలో ఆధిక్యత అంటే నాయకత్వాన్ని పొందడం, ఉన్నత స్థానం పొందడం కాదు. అధిక్యం అంటే పరిపూర్ణత (completion) ఒక్కొక్క వ్యక్తిలో పరిపూర్ణత ఒక్కొక్క విధంగా ఉండవచ్చు. కాని ప్రతివ్యక్తి పరిపూర్ణత ను సాధించడానికే ప్రయత్నిస్తా డని ఆడ్లర్ అభిప్రాయం.

తరచూగా మనం చూస్తు వుంటాం వ్యక్తు లు తాము ఇతరుల కన్న తక్కువ వారమనే భావనను కల్గివుంటారు. ఆ భావనే ఆత్మన్యూనత భావానికి (Inferiority complex) దారి తీస్తు ంది " Complexes are psychological part split off from the personality groups of psychic content isolated from the consciousness, functioning arbitrarily and automatically leading thus a life of their own in the dark sphere of unconsciousness" (it's taken from the psychology of C.G Jung - Dr. jonalde Jacobi.)

వ్యక్తు ల జీవితాలపై దీని ప్రభావం అంత ఇంత కాదని ఇతని అభిప్రాయం. సహజంగా ప్రతి వ్యక్తి జీవితంలో అనేక రకాలైన సమస్యలు వెంటాడుతూనే వుంటాయి అంటూ వాటిని ఆడ్లర్ మూడు రకాలుగా విభజించాడని తెలుస్తు ంది "వృతికి సంబంధించినవి, సాంఘిక పరమైనవి, లైంగిక పరమైనవి. ఈ మూడు వ్యక్తు ల మనస్తత్వానికి సంబంధిన మూడు సమస్యలు. ఈ మూడు తరహాల సమస్యలకు వ్యక్తి ఎలా బదులు పలుకుతాడో తేలుసుకుంటే అతని జీవితానికి వున్న అర్థమేమిటో తెలుస్తు ంది ఈ సమస్యలకు అతడు పరిష్కారాన్ని సాధించుకోగలిగిన తీరును బట్టి వ్యక్తిలోని ఆత్మన్యూనత భావం (inferiority complex) ఇతరులకన్నా తక్కువ వాడనే భావం. ఆత్మ ఆధిక్యత భావం (superiority complex) యితరుల కన్నా అధికుడనే భావం. వీటి గురించి మనకు అవగతం అవుతుతుంది.

అయితే ఆడ్లర్ అభిప్రాయం ప్ర కారం ఇవి రెండూ పరస్పర విరుద్ధమైన భావాలు కాదు. ఒకదానిపై ఒకటి ఆధారపడి పరస్పర పూరకమైన భావాలు (complementary). ఈ రెండింటిలో ఒకదాని పుట్టుకకు మరొకటి ఎలా కారణ భూతమైందో ఆడ్లర్ వివరించి చెబుతాడు. ప్రతీ వ్యక్తి విషయంలోనూ ఈ రెండు తరహాల భావాల (complexes) సమ్మేళం ఉంటుంది. అయితే ఈ సమ్మేళం విపరీత స్థితిలో వున్నప్పుడు ఫలితం నిర్మాణాత్మకంగా కాక వినాశనాత్మకంగా వుంటుంది. మనసిక రుగ్మత ఏర్పడుతుంది." (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 23). ఫ్రాయిడ్ లాగనే ఆడ్లర్ కూడా బాల్య జీవితానికి అత్యంత ప్రధాన్యతని చ్చాడు. అయితే ఫ్రాయిడ్ ప్రతిపాదించిన శైశవ లైగింకతను అంగికరిచకుండా శైశవ దశలోనే ఆధిక్యత కోసమై ప్రాకులాట కన్పిస్తు ందని దీనికి కారణం ఆత్మన్యూనత భావాలు శైశవంలోనే బీజం పడడమే అని, పుట్టిన ప్రతి శిశువూ తన చుట్టూ వున్నవాళ్ళు తన కంటే బలవంతులని, పెద్దవాళ్ళని, వాళ్ళపై తాను ఆధార పడ్డనని తాము చెప్పినట్టే నడుచుకోవాలనే భావనతో ఒక విధమైన ఆత్మన్యూనత భావనకు గురవుతారని, ఆ బలహీనతే తన పాలిట శాపంగా భావించుకుంటాడు.

ఈ విధంగా విచిత్రమైన రీతిలో ఆత్మన్యూనత శైశవంలోనే ఆరంభమౌతుంది. దీని గమనించి తన ఆధిక్యత పోరును శైశవం నుండే కోనసాగిస్తా డు. తల్లిదండ్రులు ఏంత చేప్పిన వినకుండా పిల్లలు చేసే అల్లరే దానికి కారణం అంటాడు ఆడ్లర్.

ప్రతి వాడు తనలో ఏదో న్యూనత వుందని చేబుతున్నాం దానికి కారణం ఆడ్లర్ మరోక ముఖ్య విషయాన్ని కూడా చెబుతాడు. అసలు ఈ న్యూనత ఎందుకున్నట్లు "మనిషిలోని స్త్రీ అంశ కారణమంటా డు. ప్రతి మనషి ద్విలైంగికుడు అంటే ప్రతి ఒక్కరిలో స్త్రీ అంశ, పురుష అంశ రెండూ ఉంటాయి. స్త్రీ అంశ న్యూనతకు ఎందుకు ప్రతిబింభిస్తు ంది? లైంగిక విషయాలపై ప్రతి బిడ్డకి కుతుహలం ఉంటుంది. ప్రతి బిడ్డ లైంగిక రహస్యలను భేదించలనుకుంటారు. కాని లైంగికంగా తనకు సమర్ధత లేదనుకుంటాడు. తండ్రి మాత్రమే సమర్ధుడు. అతడు మాత్రమే శక్తి మంతుడు. అతడి మాట తల్లి వింటుంది. అందువల్ల తండ్రి శక్తికి తల్లి శక్తి హీనతకు ప్రతీకలుగా గోచరిస్తా డు బిడ్డ. దీనితో ప్రతి ఒక్కరు స్త్రీ అంశ నుండి పురుష అంశకు పయనం సాగిస్తా రు ఈ పురుష అంశను అతడు పురుష్యాధిక్యత అంటాడు." ( వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 1995, పుట 85). అలా న్యూనత నుండి ఆధిక్యత వైపు దూసుకుపోయే పద్ధతిని జీవిత పద్ధతి అని పేర్కొన్నాడు.

వ్యక్తి చిన్నతనం నుండే తనలోని ఆత్మ న్యూనతా భావాలను, ఆధిక్యతా భావాలుగా మార్చుకో వడానికి చేసే ప్రయత్నాలు ఒక్కొక్కరిలో ఒక్కొక్క విధంగా ఉంటాయి. ఈ ప్రయత్న విధానాన్నే ఆడ్లర్ 'జీవనశైలి' (style of life) అన్నాడు. ఒక్క మాటలలో చెప్పాలంటే మనిషిలో వున్న శక్తి సామార్థ్యాలను వ్యక్తి ఏ విధంగా వ్యక్తీకరించదల్చుకున్నాడో దానిని జీవన శైలి అనవచ్చు.

ఆడ్లర్ సిద్ధాంతాలలో ఈ జీవన శైలికి ప్రముఖ స్థానం వుంది. సహజంగా చూచినట్లైతే ఒక వ్యక్తి విద్యారంగంతో ఆధిక్యతను సాధించుకోవాలంటే, మరోక వ్యక్తి శారీరక బలంతో ఆధిక్యతను సాధించుకో వాలని అనుకుంటాడు. మేధావి జీవన శైలి ఒక విధంగా ఉంటే, బలవంతుని జీవన శైలి మరోక విధంగా ఉంటుంది.

వ్యక్తి జీవన శైలి బాల్యంలోనే నిర్ణీతమైపోతుంది. అందుకే వ్యక్తి జీవితంలో బాల్యానుభవాలు అతి ముఖ్యమైనవి. జీవనశైలి పైన తల్లిదండ్రుల పెంపకం, ఇంటి పరిస్థితులు, చిన్నతనంలో కుటుంబంలో అతనికి యివ్వబడిన స్థానం, ప్రాధాన్యం, అతని ఆదర్శ వ్యక్తు లు మొదలైనవన్నీ

ప్రభావాన్ని చూపెడతాయి. అతిగారాబంగా పెరిగిన పిల్లలు ఇంట్లో నియంతలుగా మారి పెద్దయ్యేం తర్వాత సమాజంలో కూడా నియంతలుగా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తా రు కానీ సాధ్యం కాదు. దాంతో వారిలో నిరాశా నిస్పృహలు అధికమై ఆత్మన్యూనతా భావానికి గురవుతారు. తల్లితండ్రుల చేత నిర్లక్ష్యం చేయబడిన వారు కూడా ఆత్మన్యూనతకు లోనవుతారు. అంగవైకల్యులైన వారిలో కూడా ఆత్మన్యూనత ఉంటుంది. వీరందరూ తమ ఆత్మన్యూనతను (inferiority complex) అధిగమించలేకపోతే మానసిక రుగ్మతకు లోనవుతారు.

సున్నితమైన మనస్సు కల్గిన వారు ప్రతి చిన్నవిషయానికి చిన్న బుచ్చుకోవడం, చిన్న సమస్య కూడా తీవ్రమైన మానసిక ఆందోళనకు దారితీస్తుంది " ఒక గారాల ఏకైక పుత్రిక ఒక విందుకు వెళ్ళి అక్కడ వారిని తాను ఆకర్షించలేక పోయననే భావంతో ఆత్మహత్య చేసుకుందనే ఉదాంతాన్ని డా. ఎ. ఎ బిల్ తాను రచించిన The only or a favourite child in adult life అనే వ్యాసంలో ఉటంకించాడు. ఆడ్లర్ అభిప్రాయం ప్రకారం తల్లి చేసే అతి గారబం వల్లనే ఈడిపస్ కాంప్లేక్స్ ఏర్పడుతుంది. అంతేకాకుండా తాను రచించిన అనే గ్రంథం what life should mean to you లో Mother Fixation వలన మనసిక రుగ్మతకు లోనవారిలో చాల మంది పిల్లలు తల్లుల గారబ బిడ్డలే అంటాడు. (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 24 ) ఆడ్లర్ సిద్ధాంతం ప్రకారం, వ్యక్తి జీవితంలో పరిపూర్ణతను సాధించాలంటే తానితరుల కంటే అధికుడననే ఆత్మాధిక్యతను కానీ, మిగతా వారికంటే తానే అల్పుడననే ఆత్మన్యూనతను కానీ కలిగి ఉండ కూడదు.

అతిగారాబంగా పేరిగిన పిల్లలు, తల్లిదండ్రుల చేత బాధింపడిన పిల్లలు, అంగ వైకల్యంతో పుట్టిన పిల్లల విషయంలో తమను తాము దురదృష్టులమని భావానికి లోనవుతూ. ప్రేమ, అభిమానం ఏమిటో తెలియక బాధ పడుతూ..తాము ఎందుకు పనికి రాము అని అనుకుంటూ....ఆత్మన్యూనత భావానికి మనషి చాలా ఆందోళనకు గురై పోతాడు. దీని ద్వారా ప్రపంచం పట్ల కోపాన్ని ప్రదర్శిస్తూ, అనూమానం, అసూయ, పోటితత్వానికి స్వికరించకపోవడం, పరాజాయాన్ని జీర్ణించుకోకపోవడం. ఈ వన్ని కూడా ఆత్మన్యూనత భావానికి లక్షణాలుగా పేర్కొన్నాడు.

అంతేకాకుండా ఆడ్లర్ తన what life should mean to you గ్రంథంలో యిలా అంటాడు. " ఒక సమస్యకు పరిష్కరించలేమనే అభిప్రాయం కలిగినప్పుడు వ్యక్తికి ఆత్మన్యూనతా భావం ఏర్పడుతుంది. ఈ నిర్వచనాన్ని బట్టి తీవ్రమైన కోపం రావడమనేది ఆత్మన్యూనత భావానికి మాత్రమే కాక, కన్నిళ్ళకు, క్షమార్పణకు వ్యక్తీకరణమని అర్థం చేసుకోవాలి. ఆత్మన్యూనత భావం

వల్లనే ఉద్రిక్తత ఏర్పడుతుంది. ఆత్మాధిక్యతా భ్రాంతికి దారితీస్తుంది అంతేకాని సమస్యల పరిష్కారానికి మాత్రం దారి చూపదు." (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 24, 25) ఇలాంటి వారు మాన్సిక వ్యాధికి గురై సమాజానికి, కుటుంబానికి ఆత్యంత ప్రమాదకారులు కూడా మారడానికి ఆవకాశం ఎక్కువ.

ఆడ్లర్ కలల గురించి కూడా అధ్యయనం చేయడం కన్పిస్తుంది ఈయన మతంలో కలలు అందరికి సమానంగా రావు. కొందరికి ఎక్కువగా రావచ్చు, తక్కువగాను రావచ్చు. ధైర్య వంతులు, సహసవంతులు తమ సమస్యలను చేతనావస్థలోనే నేరవేర్చుకుంటారు. వీరు తక్కువగా కలలు కంటారు. ఆత్మన్యూనత భావానికి గురైన వ్యక్తి తను అనుభవిస్తున్న ఆవేదనను మరచిపోవడానికి తనను తానుగా గోప్పవాడిగా భావించుకునంటూ పగటికలలు కంటూ వుంటాడు. వీటినే స్వైర కల్పనలు అంటారు. ఈ స్వైర కల్పనల వలన ఆత్మన్యూనత భావాన నుండి ఆధిక్యత భావాన అనే రంగు వేసుకుంటుంది. ఇలా కొందరు ఊహా లోకంలో, పగటి కలల్లో తేలిపోతూ మానసిక రోగులుగా మారిపోతారు. ఇటువంటి వ్యక్తులు కనే కలలు రెండు రకాలు.

" 1. కలల్లో బాధపడే కథానాయకుడు (Suffering Hero dreams )

2. కలల్లో విజయుడయ్యే కథానాయకుడు. (Conquring Hero derams)" (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 25) మొదటి రకం కలల్లో కథానాయకుడు తాను చాలా బాధలను కష్టాలను అనుభవిస్తున్నట్లు అందరూ తన పైన జాలి చూపుతున్నట్లు కలలు కంటాడు. అందరి సానుభూతితో తాను అధికుడనని భ్రమిస్తాడు రెండవ రకం కలల్లో కథానాయకుడు తన అమోఘమైన బల పరాక్రమాల చేత అందరి మెప్పు పొందాలని ఆధిక్యతను ప్రదర్శిస్తాడు ఇటువంటి కలలను కనడం అలవాటై పోయినప్పుడు, ఎక్కువైపోయినప్పుడు వ్యక్తి మానసిక వ్యాధికి లోనవుతాడు. కలలు వేటిని ప్రతిబింభిస్తాయి అనే ప్రశ్నకు ఆడ్లర్ ఈ సమాధానం చెబుతాడు.

" 1. కల స్వాపి జీవిత శైలిని ప్రతిబింభిస్తుంది

2. అది సమస్యా పరిష్కారాన్ని సూచిస్తుంది భవిష్యత్తుకు సంబంధించిన అతడు ఏమి ఊహించు కొంటున్నది, ఎలాంటి ఆలోచనలు చేస్తున్నది అది ప్రదర్శిస్తుంది

3. కొన్ని ఉపయోగకరమైన ఉద్వేగాల (Emotions) ను జనింపజేస్తుంది ఇలా కలలో జనించిన ఉద్వేగం నిద్ర మేల్కొన్న తర్వాత కూడా అతనిని ప్రభావితం చేయిస్తుంది ఈ ప్రభావంతో అతడు

వాస్తవ జీవితాన్ని తదనుగుణంగా మలుచుకొవచ్చు." (వెంకటేశ్వర రెడ్డి అన్నపురెడ్డి 1995, పుట 86).

న్యూనతభావాన్ని గుర్తించి దాన్ని ఆధిక్యతగా మలచుకున్నపుడే అతని జీవితం సుఖవంతమౌ తుంది. అంగవైకల్యం పొందిన వ్యక్తు లు వివిధ కలారంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు. మూగవారు చిత్రకారులు కావచ్చు, గుడ్డివారు సంగీత విద్వాంసులు కావచ్చు. చేతులు లేని వారు కాళ్ళతో పని చేసుకోవచ్చు. చెవిటి వాడైన బితోవెన్ సంగీత విద్వాంసుడు కావడానికీ, పొట్టివాడైన నెపోలియన్ సేనాధిపతి కావడానికీ, నత్తివాడైన డెమస్తనీస్ గొప్ప వక్త కావడానికీ గల కారణం వారు పట్టుదలతో కృషి చేసి తమ న్యూనతా భావాలను అధిగమించి ఆధిక్యతా భావాలను పొందడమే. అయితే కృషి పట్టుదల అందరిలో శక్తివంతంగా ఉండవు.

ఆత్మన్యూనత భావానికి గురైన వ్యక్తి దాన్ని అధిగమించడానికి తగిన పట్టుదల లేకపోవడం వల్ల పగటికలల్లో తెలిపోతూ మనస్సు చాంచల్యానికి గురవుతుంది. ఈ విషయాన్ని ఆడ్లర్ ఆత్మన్యూనత భావాలకు ప్రభావితం చేసే మూడు అంశాల గురించి చెప్పడం కన్పిస్తు ంది Degeneration, Neurosis, Genius ఈ మూడింటికి మధ్య గల తేడాను స్టాక్ హోమ్ కు చెందిన Pale bjerre వివరిస్తూ తాను రచించిన Differential psychology అను వ్యాసంలో యిలా అంటాడు. బలహీనుడని భావించుకున్న వ్యక్తి దానిని ఏవిధంగా compensate చేసుకొగలుగుతున్నాడన్న విషయంపై ఈ మూడింటికి మధ్యగల తేడా ఆధారపడి వుంటుంది. పగటి కలలో తేలిపోవడం మాత్రమే చేసే వ్యక్తిని Degeneration గా పేర్కొనవచ్చు. Genius విషయంలో compensation (పరిహారం). (ఇది ఒక రక్షణ యంత్రాంగం. ఇందులో వ్యక్తి బాగా కోరదగిన లక్షణాన్ని అతిగా పెద్దదిగా చేసి ప్రదర్శిస్తూ లోపాలను బలహీనతలను కప్పిపుచ్చుకుంటాడు. ఒక రంగంలో ఆత్మగౌరవం దెబ్బతింటే, ఈ నష్టాన్ని మరో రంగంలో ప్రయత్నాల ద్వారా పూరించుకుంటాడన్నది దీని అంతర్భావం. (మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 117) కోసం చేసే ప్రయత్నాలు సంపూర్ణమైన విజయాన్ని పొందుతాయి. న్యూరోటిక్ అయిన వ్యక్తి డిజనరేట్, జీనియస్ అనే రెండు వర్గాలకు మధ్యస్థంగా వుంటాడు. సర్వసాధారణంగా వ్యర్థ ప్రయత్నాలు చేసినవారు న్యూరోటిక్ గా మారాతారు. (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 26) యిటువంటి వారి ఆశలు నెరవేరనప్పుడు తాము ఆధిక్యత భావనను పొందలేక మానసిక వ్యాధికి గురవుతారు.

వ్యక్తి సమగ్ర వ్యక్తిత్వం (integrated personality) కలిగి వుండాలంటే తాను యితరుల కన్నగొప్ప వాడనే ఆధిక్యత భావానికి గాని, యితరుల కన్న తక్కువ అనే భావానికి గురై ఆత్మన్యూనత భ్రాంతికి లోనవకుడదనే విషయాన్ని ఆడ్లర్ సిద్ధాంతం చెబుతుంది. బహుశా ఈ విషయం వలనే ఆడ్లర్ ను సామ్యవాది అనవచ్చును.

**2.3 కార్ల్ గుస్తావ్ యూంగ్ :** మనోవిశ్లేషణ సిద్ధాంతానికి సంబంధించిన మరోక ముఖ్య మనస్తత్వ శాస్త్రవేత్త కార్ల్ గుస్టావ్ యూంగ్ (1875 - 1961). ఫ్రాయిడ్ తో పని చేసిన వారిలో అత్యంత ప్రముఖుడు, మేధావి యూంగ్. మనో విశ్లేషణ భావనలకు కొత్త అర్థాలను కల్పించాడు. అయితే ఈ నూతన అర్థాలను ఫ్రాయిడ్ ఒప్పుకోలేదు. పర్యవసానంగా ఇతడు ఫ్రాయిడ్ నుంచి విడిపోవలసి వచ్చింది. ఈ వేర్పాటు ఫ్రాయిడ్ కు మానసికంగా ఎంతో బాధ అనిపించింది. యూంగ్, ఫ్రాయిడ్ విశ్లేషించిన సిద్ధాంతంలోని లోపాలను గ్రహించడం మొదలెట్టాడు. 1912 లో యూంగ్ అచేతన మనోవిజ్ఞానం (The psychology of unconcious) అనే గ్రంథాన్ని రాశాడు.

" ఫ్రాయిడ్ సిద్ధాంతాలు నాడీ రుగ్మతలను పాక్షికంగా వివరించాయని, అందుకు తాను మూలరూప (Archetype) సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తు న్నానని చెప్పాడు. (మూల రూపం అనగా జాతి అచేతనంలోని విషయం) మానవ జాతి వికాస దశలోని ప్రతి దశ ప్రతి వ్యక్తిలోను ప్రతిబింబమవుతుంది. అనే ఫ్రాయిడ్ సిద్ధాంతాన్ని ఏకభవిస్తూ కొన్ని సార్వత్రిక ప్రాక్తన ప్రతిమలు, అంధకారంలో బంధితమైన అడవి మృగాలు లాగా ప్రతి మానవుని అచేతనంలో తిరుగాడుతూ వుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో చేతనంలోకి ప్రవేసించి ఉక్కిరి బిక్కిరి చేస్తా యి అని పేర్కొన్నాడు." (వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 2008, పుట 193) ఇలా కొంతకాలంగా మనస్తత్వశాస్త్రం పై పరిశోధనలు చేస్తూ తన సిద్ధాంతాలను ప్రచారం చేయడం ప్రారంభించాడు. యూంగ్ సిద్ధాంతానికి విశ్లేషణాత్మక మనోవిజ్ఞాన శాస్త్రం (Analytical psychology) అని అన్నాడు.

కలలకు అర్థం చెప్పటంలో యూంగ్, ఫ్రాయిడ్ కంటే భిన్న మార్గాన్ని అనుసరించాడు. ఈ మార్గానికి మూల కారణం అచేతనానికి ఇచ్చిన అర్థ భేదం. కలలు అచేతనానికి రాచ బాటే అనే విషయం ఇద్దరు ఒప్పుకుంటారు. కాని ఫ్రాయిడ్ ప్రకారం అచేతనం నిండా అణచబడినా అందులో శైశవ లైంగికతకి సంబంధించినది. అనగా ఫ్రాయిడ్ అచేతనానికి కేవలం వ్యక్తిగత విషయాలకే పరిమితం చేసాడు. " ఫ్రాయిడ్ అచేతనం, వ్యక్తితోనే ఆగిపోతే యూంగ్ అచేతనం జాతిని కూడా కలుపుకుంటుంది. అందుకని యూంగ్ అచేతనం విస్తృతమైంది దీన్ని యూంగ్ వైయుక్తిక అచేతనం

(personal unconscious) మరియు ఉమ్మడి అచేతనం (collective unconscious ) గా విభజిస్తా డు" (వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి 2008, పుట 195)

వైయుక్తిక అచేతనం అనగా వ్యక్తి జీవితం, అనుభవాలకు సంబంధించిన అచేతన భాగం. ఇది వట్టి పై పొర మాత్రమే. ఉమ్మడి అచేతనం అనగా అచేతనంలో మానవ జాతి అనుభవాలు నిక్షిప్తమై ఉంటాయి. ఇది లోపలి పొర, చాల లోతైనది. ప్రతి వ్యక్తిలోను ఈ ఉమ్మడి అచేతన భాగం ఉండ బట్టే, మన ప్రవర్తనా రీతులలో, ఆలోచనా రీతులలో సామ్యం, సార్వత్రికతలు ఉంటున్నాయి. ఉమ్మడి అచేతన ఒక వ్యక్తికి సంబంధించినది కాదు. ఇది జాతికి సంబంధించినది. ఒక తరం నుండి మరొక తరానికి వారసత్వంగా లభిస్తు న్న మత, జాతి పరమైన, సంప్రదాయల అనుగుణంగా ఉన్న భావాలన్ని ఇందులో వుంటాయి.

యూంగ్ కలలపై విస్తృతమైన పరిశోధన చేస్తా డు అయితే ఇదే సమయంలో ఫ్రాయిడ్ కలల సిద్ధాంతానికి కొంత అంగికరిస్తా డు కాని ఫ్రాయిడ్, ఆడ్లర్ కలలను విశ్లేషించిన తీరుకీ యూంగ్ వివరించిన తీరుకు చాలా తేడా కన్పిస్తు ంది తన కలలకు, ఫ్రాయిడ్ కలలకు మధ్య రీతిని వివరిస్తూ ఒక ఉదాహరణను చెబుతాడు. " అప్పుడే యునివర్శిటీ విద్యను ముగించినాడు. చదువు పూర్తైన తర్వాత, ఏ ఉద్యోగంలో చేరాలో తెలియక మానసిక సంఘర్షనకు లోనై మానసిక రుగ్మతను పొందినాడు. తను, తన తల్లి మేడ మెట్లు ఎక్కుతున్నట్లు, మేడ మీదకు వెళ్ళిన తర్వాత తన చెల్లెలు ప్రసవించడానికి సిద్ధంగా వున్నదని వారికి తెలిసినట్లు ఈ యువకుడు కలగన్నాడు. ఈ కలను ఫ్రాయిడ్ ప్రతీకల ప్రకారం చెప్పాలంటే.. మేడమెట్లు ఎక్కడమంటే మైథునవాంఛ. తల్లి ఆ యువకుడు ఉన్నారు కావున యిది ఈడిపస్ కాంప్లేక్స్ కు సంబంధించిన వ్యవహారం. ఈ విధంగా ఫ్రాయిడ్ ఈ కలను శృంగారం భావాల ప్రాతిపాదికగా విశ్లేషిస్తా డు కాని యూంగ్ శృంగార భావాల జోలికి పోకుండా యిదే కలను ఇలా విశ్లేషిస్తా డు మేడమెట్లు ఎక్కడం అనగా జీవితంలో అభివృద్ధిని సాధించడం. కలలో కనబడిన తల్లి యిన్నాళ్ళూ ఈ యువకుడికి ఆ తల్లి విషయంలో నిర్వర్తించలేకపోయిన బాధ్యతను తెలుపుతుందని, పుట్టబోతున్న బిడ్డ తన జీవితంలో రాబోతున్న పునర్జన్మను తెలియజేస్తు ందంటాడు" (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 30). ఈ విధంగా ఫ్రాయిడ్ గత జీవితంలోని సమస్యల ఆధారంగా విశ్లేషిస్తే యూంగ్ కలలు కన్న వ్యక్తి యొక్క ప్రస్తు తసమస్యను దృష్టిలో ఉంచుకొని విశ్లేషిస్తా డు

ఫ్రాయిడ్ సిద్ధాంతాలలో ఒకటైన ఈడిపస్ కాంప్లేక్స్ కు యూంగ్ కొంత వరకు

అంగికరించినా మానసిక వ్యాధి ఏర్పడడానికి, శైశవ లైంగికత భావానకూ మధ్య చెప్పుకొదగ్గ సంబంధం ఏమి లేదన్నాడు. పిల్లవాడికి తల్లి అంటే విపరీతమైన ప్రేమ వుండడానికి కారణం....తల్లి పిల్లవాడి కోరికలను తీర్చడం, అవసరాలను గుర్తించడం మాత్రమే అని యూంగ్ పేర్కొన్నాడు.

ఫ్రాయిడ్, ఆడ్లర్ ల సిద్ధాంతాల రెండింటిని తన సిద్ధాంతాలలో మెళవించడానికి యూంగ్ ప్రయత్నించాడు. " కలలు, న్యూరోసిస్ లైంగిక వాంఛా ప్రేరితాలు అంటాడు ఫ్రాయిడ్. ప్రాబల్య వాంఛ (Will to power) ప్రేరితమంటాడు ఆడ్లర్. రెండింటిని జోడించడమెట్లా? దీని మనో విజ్ఞాన లక్షణ (psycholo gycal type) సిద్ధాంతం ద్వారా వాటిని సమన్వయపరిచాడు. ఒక వ్యక్తి ఫ్రాయిడ్ పద్ధతిలో, మరొక వ్యక్తి ఆడ్లర్ రీతిలో ప్రేరితం కావచ్చు. ప్రాబల్య వాంఛాతో ప్రేరితమైన వ్యక్తి దృష్టి తన ఆత్మపై కేంద్రికృతం కాగా, కామవాంఛా ప్రేరితుడైన వాని దృష్టి లైంగికత మీద కేంద్రికృతమౌతుంది. దీన్ని సాధారిణీకరిస్తే మనకు రెండు రకాల మనష్యులు తెలతారు.

1. దృష్టిని అంతర్గత వస్తు వు(అంతరంగిక విషయాల ఆత్మ) మీద కేంద్రీకరించుకున్న వారు.

2. దృష్టిని బాహ్య వస్తు వు (లైంగిక వస్తు వు) అంటే భౌతిక పరిసరంపై కేంద్రీకరించుకొన్న వారు. వీరిని వరుసగా అంతర్ముఖ వర్తనులు (Introverts), బహిర్ముఖ వర్తనులు ( Extroverts ) అని యూంగ్ పేర్కొన్నాడు" (వెంకటేశ్వరరెడ్డి అన్నపు రెడ్డి 2008, పుట 194).

అంతర్ముఖుడు ( Introverts) దీనికి పూర్తి భిన్నం. వీరి దృష్టి స్వంత అంతరంగం మీద నిలిపి, ఎప్పుడు తనలో తాను ఎదో ఆలోచించుకుంటూ, పది మందితో కలవకుండా ఒంటరిగా వుండటాన్ని వీరు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ పగటి కలలు కంటుంటాడు. ఒక విషయంపై త్వరితగతిన నిర్ణయాన్ని వెల్లడించలేరు. ఈ కోవకు చేందిన వారిలో శాస్త్రవేత్తలు కవులు, తత్త్వవేత్తలుమొదలైనవారు వుంటారు.

బహిర్ముఖుల (Extroverts) విషయంలో ఫ్రాయిడ్ లిబిడో చేత ప్రభావితులై వుంటారు. వీరు యితరులతో కలివిడిగా కలసిపోతారు. సామాజిక కార్యకలపాలల్లో పాల్గొనడం, ప్రతి విషయాన్ని వాస్తవిక కోణం నుండి ఆలోచిస్తా రు పనికి యిచ్చినంత ప్రాధన్యతకు ఆలోచనకు యివ్వరు. బహిర్ముఖుల్లో మనకు నటులు, వ్యాపారస్థులు, రాజకీయనాయకులు మొదలైన వారు కన్పిస్తా రు వీరికి స్వంత నిర్ణయాలు అంటూ వుండవు. పది మంది నడచిన దారిలోని నడవాలని భావిస్తా రు

స్థూల దృష్టితో చూస్తే అంతర్ముఖుడు, బహిర్ముఖులు ఒకదానికొకటి సంబంధం లేని

విధంగా పైకి కన్పించిన, ఈ రెండు పరస్పర పూరక స్వభావాలు కల్గినవి అని పేర్కొన్నాడు యూంగ్. కారణం ఈ రెండు స్వభావాలు ప్రతి వ్యక్తిలో వుంటాయి. అయితే “ చేతన Extrovert ప్రవర్తనకు కలిగి వుంటే, అచేతన Introvert ప్రవర్తనకు కల్గి వుండడం. చేతన Introvert ప్రవర్తనకు చెందినదైతే, అచేతన Extrovert ప్రవర్తనకు చెందినదై వుంటుందని పేర్కొంటాడు యూంగ్. మనషి అంతరంలో Introvert, Extrovert ల మధ్య ఘర్షణ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుందని ...ఈ కారణాన చేతన మనషి జీవితంలో మొదటి భాగానికి, రెండవ భాగానికి మధ్య ఒక్కొక్కప్పుడు తేడా కనబడుతుంది. Extrovert గా వుండి కొన్నాళ్ళు నలుగురుతో కలసి మెలసి తిరిగే వ్యక్తి కొంతకాలం తర్వాత మారిపోవచ్చు. అదేవిధంగా Introvert గా వుండి సంఘంతో సంబంధం లేని వ్యక్తి , తన జీవితంలో రెండవ భాగంలో నలుగురి తో కలసి మెలసి తిరిగి Extrovert గా మారవచ్చు. మనషి జీవితపు మొదటి భాగంలో అణచబడిన కోరికలు. అభిరుచులు, ప్రవర్తన రెండవ భాగంలో బహిర్గతం కావచ్చు. మనషి మొదటి భాగానికి రెండవ భాగానికి పోలికే లేకపోవచ్చు అని Introvert, Extrovert మధ్య సంఘర్షణను చెప్పాడు యూంగ్. ” (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 31 ).

ఈ విధంగా ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ ల వంటి మనోవిశ్లేషకులు మనషి అంతరంగాన్ని లోతుగా పరిశీలించి, వ్యక్తి ప్రవర్తనను విశ్లేషించారు. మనషి అంతరంగాన్ని అర్థం చేసుకోని ప్రపంచానికి కొత్త వెలుగును చూపారు. వీరి సిద్ధాంతాల తర్వాత ఆధునిక మనస్తత్వ శాస్త్ర వేత్తలు కారెన్ హార్నీ, ఎరిక్ ఎరిక్ సన్, అడాల్ఫ్ మేయర్, కార్ల్ రోజర్స్ వంటి మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు వివిధ సిద్ధాంతాలను ప్రతిపాదించారు. కానీ తెలుగు సాహిత్యం పైన మాత్రం ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ ల ప్రభావమే కన్పిస్తు ంది

# 2. సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం

**2.1. ప్రపంచ సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం :** ఇరవయ్యో శతాబ్దంలో సృజనాత్మక సాహిత్యం కొత్త పుంతలు తొక్కింది. వీటిలో మనస్తత్త్వ శాస్త్రానికి సంబంధించిన అంశాల ఆవిర్భావం ఒకటి. అయితే ఇది కేవలం యిటీవలి కాలంలో సంభవించిన మార్పేనని, అంతకు ముందు వెలువడిన సాహిత్య ప్రక్రియలకు మనిషి మనస్తత్త్వంతోసంబంధం లేదని కాదు.

అంతేకాకుండా మనస్తత్త్వశాస్త్రంలో వున్న సిద్ధాంతాలు ఇటీవల కాలంలోనే వెలుగులోకి వచ్చాయి. కాబట్టి పూర్వకాలపు రచయితలు మనిషి అంతరంగాన్ని యింతగా అవగాహన చేసుకునేందుకు కూడా అవకాశం లేదని కూడా అనుకోకూడదు. మనస్తత్త్వశాస్త్రసిద్ధాంతాలు ఎలా వున్నప్పటికి వాటిని ఎవరు రూపొందించినప్పటికి మానవ ప్రవర్తనను ఎవరు మార్చలేరు. ఆ ప్రవర్తనలోనివైచిత్రి రచయితలకు అన్ని వేళల ఆకర్షిస్తూ నే ఉంటుంది. దీనికీ సిద్ధాంతాలకు సంబంధం లేదని చెప్పవచ్చు.

ఇంతకు ముందు రచయితలు మనస్తత్త్వశాస్త్ర సిద్ధాంతాలు ఇవి అని తెలియకపోయిన రే ఖా మాత్రంగా వాటి ప్రభావం కన్పిస్తు ంది అయితే ప్రపంచ సాహిత్యంలో నవల ప్రక్రియను తీసుకుంటే చార్ల్స్ డికెన్స్ రచించిన 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' నవల 1985 లోనే ప్రచురణ పొందింది. అప్పటికి ఫ్రాయిడ్ సిద్ధాంతాలు మనస్తత్త్వ శాస్త్రంలో ప్రవేశించలేదని చెప్పవచ్చు. ఈ నవలలో కొన్ని మనోవిశ్లేషణ సిద్ధాంత ధోరణులు కన్పిస్తా యి Edmund Bergler ' The writer and psychoanalysis. అనే గ్రంథంలో ఈ విషయం గురించి రాస్తూ ఈ నవలలోని లూసీ అనే అందాల రాశికి, తన తండ్రి డాక్టర్ మానెట్ కి మధ్యవున్న అపారమైన ప్రేమ (Libidinous attachment) కి చెందింది. తన తండ్రి ఫ్రెంచి విప్లవం సమయంలో జైలు పాలైతే లూసీ తన తండ్రిలాగే ఖైది అయిన డార్నే ను ప్రేమించి పెళ్ళి చేసుకోవడమూ పెళ్ళి జరిగిన రోజున మానెట్ తీవ్ర అస్వస్థతకు గురికావడమూ ఇవన్ని వాళ్ళ అచేతనలోని భావనలు అని చెప్పకనే చెబుతాయి. ( శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట : 33) అంతమాత్రమున చార్లెస్ డికేన్స్ ను మనస్తత్వ శాస్త్ర నవలా కారుడిగా చేప్పలేము.

అంతేకాకుండా రాబర్ట్ లూయీ స్టీవెన్సన్ రచించిన 'స్ట్రేంజ్ కేస్ ఆఫ్ డాక్టర్ జెకిల్ అండ్ మిష్టర్ హైడ్' (1886) గురించిన ప్రస్తావన కొంత వివరించుకోవాలి. ఈ నవలా రాసిన స్టీవెన్సన్ కు మనస్తత్వ విశ్లేషణ సిద్ధాంతాలతో రాయాలన్న ప్రయత్నమేమీలేదు. కాని మనస్తత్వ శాస్త్రవేత్తలు చెప్పే ద్వైదీభావ మూర్తిమత్వం గురించిన అంశాలు కన్పిస్తాయి మనిషిలో మంచి చెడుల మధ్య జరిగే సంఘర్షణ అద్భుతంగా విశ్లేషించడం జరిగింది. తదనంతరం దోస్తోయేవ్ స్కీ రచించిన 'క్రయిమ్ అండ్ పనిష్ మెంట్' గురించి కూడా కొంత చర్చించుకోవాలి.

ఈ నవల ఒక నేరగాడి అంతరంగాన్ని, వ్యక్తుల్లో వుండే ద్వైదీభావాన్ని మన కళ్ళకుకట్టినట్లుగా చూపుతుంది. రస్కోల్ నికోవ్ అనే యువకుడు ఒక వృద్ధురాలిని హత మార్చుతాడు. కారణం ఆ ముసల్ది ప్రజల దగ్గర అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారి. అలాంటి పాపాత్మురాలిని హత్య చేసి నిరుపయోగంగా వున్న డబ్బుతో చదువుకోవాలనుకుంటాడు. ఇలా ఒక ప్రణాళిక రచించుకుంటాడు. ఇలా ఆలోచించి తనకు తాను గొప్ప వ్యక్తిగా నిర్ధారించుకొని హత్య చేస్తాడు తనకు తానుగా పోలీసులకు లొంగిపోతాడు. జరిగిన దానికి కృంగి పోతాడు. అపరాధ భావానికి గురైతాడు. ఒక విధంగా చెప్పాలంటే నేరస్తుడి అంతరంగాన్ని ఇంత అద్భుతంగా చిత్రించడమనేది చాలా తక్కువ మంది రచయితలు చేశారని చెప్పవచ్చు.

ఇలా చూసుకుంటుపోతే 19 వ శతాబ్దిలోనే మనస్తత్వశాస్త్ర ప్రాధాన్యతను యిచ్చిన నవలలు కనబడతాయి. అయితే ఈ నవలలన్నీ సాంప్రదాయ ధోరణిలో నడిచినవిగా పేర్కొనవచ్చు. ఆధునిక మనస్తత్వవిశ్లేషణ సాహిత్య ప్రక్రియల్లో 20వ శతాబ్దంలో ప్రారంభమైంది జేమ్స్ జాయిస్, వర్జీనియా వుల్ఫ్, విలియం జేమ్స్ ..మొదలైనవారు నూతన తరహాలోని అంతరంగపు లోతులను యథాతథంగా చూపించారు.

'ఇంచు మించు అటు ఇటుగా December 1910 ప్రాంతంలో మానవ ప్రకృతి మారిపోయింది! అని అభిప్రాయపడ్డారు వర్జీనియా వూల్ఫ్'

December 1910 సం.రాన్ని ఎందుకు ఎన్నున్నాము? అంటే 'సుమారు అదే కాలంలో మానవ ప్రకృతి మారకున్నా మానవ ప్రకృతిని గూర్చిన కొన్ని అభిప్రాయాలు మారాయి' అంటాడు, వాల్టర్ అవెన్. 1910 సం.రాన్ని ఎన్నుకోవడానికి కారణమేమిటి? అంటే 1910 వ సం. వరకు సిగ్మండ్ ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాలు యూరప్ అంతటా బహుళ ప్రాచుర్యాన్ని

పొందాయి. మానవ ప్రకృతిని గురించి అప్పటి వరకు స్థిరపడిన కొన్ని అభిప్రాయాలు ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాలతో మారాయి. మానవుడి ప్రకృతి, మానవుని చుట్టూ ఉండే సమాజం చేత, పరిస్థితుల చేత, పరిసరాల చేత ప్రభావితం అవుతుందనీ ఆ సమాజం, ఆ పరిస్థితులు, ఆ పరిసరాలు మానవుణ్ణి పూర్తిగా మార్చివేస్తా యని 1910కి ముందు ప్రజల్లో ఉన్న ఒక నమ్మకం. దీనినే 'ఎమిలీ జోలా' అనే ఫ్రెంచ్ రచయిత నాచురలిజం (ప్రకృతి సిద్ధాంతం) పేరుతో తన అనేక నవలల ద్వారా ప్రచారం చేశాడు.

అలాగే ప్రపంచంలోని కుళ్ళుకంతటికీ సమాజమే కారణమని, ఆ సమాజాన్ని మార్చివేసి కొత్త సమాజాన్ని స్థాపిస్తే మానవుడు హాయిగా ఉంటాడనుకునే వాళ్ళు 'రొమాంటిస్టులు'. ప్రపంచంలోని చెడుకంతటికీ కారణం పెట్టుబడిదారీ వ్యవస్థ అనీ, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలద్రోసి సోషలిస్టు సమాజాన్ని స్థాపిస్తే మానవులందరూ హాయిగా, సంతోషంగా ఉంటారని మార్క్సిస్టులు ప్రచారం చేశారు. కాని 1910 ప్రాంతంలో సిగ్మండ్ ఫ్రాయిడ్ ఈ అభిప్రాయం తప్పని తన మనోవిశ్లేషణ సిద్ధాంతాల ద్వారా రుజువు చేశాడు. చెడు అనేది బాహ్య ప్రపంచంలో కంటే మనిషి యొక్క అంతరంగ ప్రపంచంలోనే ఉందనీ, మనిషిలో మనిషికి తెలియని మరో ప్రపంచం ఒకటుందనీ, దానినే 'అంతశ్చేతన' (Unconsciousness) అంటారనీ, ఆ అంతశ్చేతనలో ఎన్నో విపరీత శక్తులున్నాయనీ అవే మనిషి యొక్క బాహ్య ప్రవర్తనను నిర్ణయిస్తా యని ఫ్రాయిడ్ చెప్పాడు.

ఫ్రాయిడ్ మరో విషయం కూడా చెప్పాడు. మనుషులనే వాళ్ళు రచయితలకున్నంత పూర్తిగా మంచివాళ్ళు కానీ, పూర్తిగా చెడ్డవాళ్ళు గానీ కారనీ, వాళ్ళలో మంచి, చెడు రెండూ ఉంటాయన్నారు. ఫ్రాయిడ్ ఈ భావాల కారణంగా ప్రపంచంలోని చెడుకి కారణం సమాజమో, దేవుడో, పరిసరాలో కాదనీ, చెడుకి స్థానం మనిషి అంతరంగమేనని, మనిషి అంతరంగంలోని అనేక శక్తులను అర్థం చేసుకొని వాటిని బహిర్గతం చేసినపుడే మనిషిని సంస్కరించవచ్చునన్న అభిప్రాయం చాలా మంది మేధావుల్లో మరి ముఖ్యంగా రచయితల్లో కల్గింది.

మనిషిలో మనిషికి తెలియని ప్రపంచమొకటుందని రచయితలకు తెలుసు. తమ పాత్రలు అంతరంగంలో ఏముందో చెప్పడానికి రచయితలు పాత్రల స్వగతాల ద్వారా పాఠకులకు చెప్పడానికి ప్రయత్నించేవాళ్ళు. ఉదాహరణకు షేక్ స్పియర్ రచించిన నాటకాల్లో చాలా

సుదీర్ఘమైన స్వగతాలుంటాయి. (వీటినే సోలిలోక్వేస్ అన్నారు). ఈ స్వగతాల ద్వారా తమ పాత్రల అంతరంగాలలో ఏం జరుగుతున్నదో షేక్ స్పియర్ లాంటి రచయితలు చెప్పడానికి ప్రయత్నించారు. అందుకే ఫ్రాయిడ్ ప్రతి వ్యక్తిలో ఉండే అంతశ్చేతనను లేక సుప్తచేతనాన్ని గూర్చి నాకంటె ముందే షేక్ స్పియర్ లాంటి రచయితలకు తెలుసు అన్నాడు. అయితే మనిషిలో ఉండే సుప్త చేతనను గురించి శాస్త్రీయంగా పరిశోధన చేసి నిరూపించిన మొట్టమొదటి మానసిక శాస్త్రజ్ఞుడు సిగ్మండ్ ఫ్రాయిడేనని చెప్పాలి.

అచేతన లేక సుప్తచేతనను గురించి ఇది వరకే చెప్పాను. ఒక వ్యక్తికి బాధను కల్గించిన సంఘటల్ని, సభ్యసమాజం అంగీకరించని కోరికల్ని అణచివేయడం అలా అణచివేసుకున్న సంఘటనలు కోరికలు అచేతనలలోకి నెట్టి వేయడం జరుగుతుంటుంది. దీనినే అణచివేత లేక ప్రతిఘటన (Suppression) (అనంగీకారమైన భావాలను స్వచ్ఛందంగా, బలవంతంగా అణచుకొని, అహం భంగపడకుండా కాపాడే తంత్రం (మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు, 2008. పుట 7) అంటారు.

మానవుడిలో లైంగికత్వం అనేది పుట్టినప్పట్నించే ప్రారంభమౌతుందని, ఒక వ్యక్తి జీవితాన్ని నడిపించేది అతనిలోని లైంగికత్వమేనని (Infantile sexuality and sexuality) ఫ్రాయిడ్ సిద్ధాంతికరించాడు. ముఖ్యంగా పురుషుడికి అతని తల్లితో ఏర్పడే గాఢమైన అనుబంధాన్ని 'ఈడిపస్ కాంప్లెక్స్' అంటాడు ఫ్రాయిడ్. ఇదీ మరీ ఎక్కువగా ఉన్నపుడు ఆ వ్యక్తికి తల్లి పట్ల లైంగిక ఆకర్షణ కూడా ఉంటుందంటాడు ఫ్రాయిడ్. ఈడిపస్ కాంప్లెక్స్ అనేది అందరిలో ఉంటుంది. కాని కొద్దికాలం తర్వాత కొందరు దీంట్లోంచి బయటపడగల్గుతారు. కాని కొందరు బయటపడలేరు. బయటపడలేని వాళ్లు అచ్చం తల్లిలా ఉన్న స్త్రీతో తప్ప వేరే స్త్రీలతో లైంగిక సంబంధం పెట్టుకోలేకపోతారు. ఇవి ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతంలోని ముఖ్య భావనలు.

ఫ్రాయిడ్ 1900 సం.లోనే తన సిద్ధాంతాల్ని ప్రకటించినప్పటికీ అవి 1910 నుండే సాహిత్యంలోకి ప్రవేశించాయి. ఈ సిద్ధాంతాలలో రచయితలు 1910 తర్వాతనే ప్రభావితులయ్యారు. రచయితలు తాము సృష్టించే పాత్రల అంతరంగాల్ని శోధించటానికి ప్రయత్నించడం జరిగింది.

ఈడిపస్ కాంప్లెక్స్ అనే ఫ్రాయిడ్ సిద్ధాంతంతో ప్రభావితుడైన డి.హెచ్.లారెన్స్ 1920 లో 'సెక్స్ అండ్ లవర్స్' అనే నవలను రచించాడు. ఈ నవలలో తల్లికీ కొడుక్కు ఉండే సంబంధాన్ని

లారెన్స్ చాలా లోతుగ పరిశీలించాడు. తల్లి మిసెస్ మోరెల్, కొడుకు పాల్ మోరెల్ తండ్రి మిస్టర్ మోరెల్ -తండ్రి బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుడు పెద్దగా చదువుకోలేదు, మోటుగా ఉంటాడు. తల్లి చదువుకున్నది. టీచరుగా పని చేస్తు న్నది పాల్ కంటే పెద్దవాడైన జేమ్స్ చనిపోవడంతో తల్లి తన అశలన్నింటిని పాల్ మిదనే పెట్టుకుంటుంది. పాల్ కూడా తల్లిని గాఢంగా ప్రేమిస్తా డు అతనికి తల్లితో ఏర్పడిన ఈ గాఢానుబంధం కారణంగా అతడు వేరే స్త్రీలతో ముఖ్యంగా మిరియమ్ మరియు క్లారాలతో ఏర్పడిన సంబంధాన్ని కొనసాగించలేకపోతాడు. వాళ్లిద్దరూ ఆతన్ని వదిలేసి వెళ్లిపోతారు. తల్లి చనిపోయాకే పాల్ కు ఆమె నుండి విముక్తి లభిస్తుంది ఫ్రాయిడ్ సిద్ధాంతం ఈడిపస్ కాంప్లెక్స్ ను చిత్రించిన గొప్పనవలగా 'సెక్స్ అండ్ లవర్స్' ని విమర్శకులు గుర్తించారు

ఫ్రాయిడ్ మరో ముఖ్యమైన సిద్ధాంతం ఫ్రీ-అసోసియేషన్ ముక్తా నుషంగా అంటే విముక్తమైన చైతన్యం ఆధారంగా చైతన్య స్రవంతి అనే శిల్పరూపం సాహిత్యంలోకి ప్రవేశించింది. వర్జీనియా వూల్ఫ చైతన్య స్రవంతి శిల్పానికి ముందు నవలాకారులు వాడిన శిల్పాన్ని గూర్చి ఇలా అంటుంది.

' They have given us  a hense in the hope that

We may be able to reduce the human beings who live there'

'వాళ్లు మనకు ఇల్లిచ్చారు ఆ ఇంట్లో ఉన్నవాళ్ళ అంతరంగాలెలాంటివో మనల్నే తెల్సుకోమన్నారు'. ఇక్కడ వర్జీనియా వూల్ఫ చెప్పదలచుకున్న అంశమేమిటంటే పూర్వపు నవలాకారులు తమ పాత్రల బహ్యా రూపన్నే చూపించారు తప్ప వాళ్ల అంతరంగాల్ని చూపించలేదని. ఒక వ్యక్తి మస్తిష్కం అనుక్షణం పొందే అనేక స్పందనల్ని నవలాకారుడు చిత్రించాలంటుంది వర్జనీయ వుల్ఫ్. ఒక మనోవిశ్లే షకుడు తన దగ్గరకొచ్చిన రోగిని సోఫా మీద పడుకోబెట్టి అతని బుర్రలోకొచ్చిన ప్రతి ఆలోచనను, ప్రతి మాటను ఎలా రికార్డు చేస్తా డో నవలాకారుడు కూడ అలాగే చెయ్యాలంటుందామె. అప్పుడే ఒక నిజమైన వ్యక్తి యొక్క అంతరంగాన్ని చిత్రించినట్టు అవుతుందని ఆమె భావిస్తా రు ఆమె తన అభిప్రాయాన్ని ఎంత బలంగా వ్యక్తం చేసిందో చూడండి.

"Look within and life it seems is far from being like this. Examine for movement any ordinary mind on our ordinary day. The mind receiver a myriad undressing trivial, fantastic, evanescent or engraved with the sharpness of steel from all sides they came an incessant shaver of innumerable Atoms and as they fall as they shape item selves into the life of Monday. This day the accent falls differently from of old, the moment of importance came

not here but there, if a writer were a free man and not a slave, if he could write what he chose, not what he must, If he could base his work upon his owns feeling and not upon convention. There would be no plot, no comedy, no tragedy, no love, Interest or cal strophe is accepted style and perhaps not a single button sewn an as the bond street tailors would have it" (**modern fiction by Virginia Woolf, Taken from 20 th centaury literacy criticism page no: 88** ).

ఒక్కొక్క రోజు ... ఒక్కొక్క క్షణం పాత్రల మనో ప్రపం చంలో చెలరేగుతున్న సంఘర్షణను, స్పందనను, ఆలోచనలను, స్మృతులను మొదలైన వాటిని యథాతథంగా చిత్రించాలని వర్జీనియా వూల్ఫ్ భావించారు. అలా చిత్రించినప్పుడే మానవుడి యొక్క అంటే ఒక నిజస్వరూపాన్ని చిత్రించినట్టవుతుందని పాత్రల స్వరూపాన్ని చూపించడం రచయితల బాధ్యత అనీ, నవలలో కథకంటె పాత్రల లోపలి స్వరూపాలను చూపించడమే ముఖ్యమని వర్జీనియా వూల్ఫ్ భావించింది. ఇలా ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాల కారణంగానే చైతన్యస్రవంతి అనే శిల్పాన్ని పాశ్చాత్య రచయితలు స్వీకరించారు.

వర్జీనియా వూల్ఫ్ రచించిన 'మిసెస్ డాలోవి' అనే నవలను చైతన్య స్రవంతి శిల్పంలోనే రచించింది. ఈ నవలలో ఒకరోజు కొన్ని గంటల్లో మిసెస్ డాలోవి అనే ఆమె మస్తిష్కంలో ఒక ప్రవాహంలా చెలరేగిన ఆలోచనలు గతస్మృతులు, స్పందనలు చిత్రితమయ్యాయి. ఒక స్త్రీ హృదయాన్ని ఈ నవలలో వర్జీనియా వూల్ఫ్ అద్భుతంగా ఆవిష్కరించిందని చైతన్య స్రవంతి శిల్పానికి ఈ నవల ఒక గొప్ప ఉదాహరణ అని విమర్శకులు ప్రశంసించారు. ఈ నవల తర్వాత వర్జీనియా వూల్ఫ్ 'వేవ్స్', 'టుది లైట్ హౌస్' అనే మరో రెండు నవలల్నీ కూడా చైతన్యస్రవంతి శిల్పంలోనే రచించింది. ఈ శిల్పాన్ని అత్యంత ఉన్నత శిఖరాలకు తీసుకె ళ్లిన మరో రచయిత జేమ్స్ జాయిస్.

జాయిస్ రచించిన 'డబ్లి వర్స్' అనే కథా సంకలనంలోని కొన్ని కథల్లోనే ఈ శిల్పపు ఛాయలు కన్పిస్తా యి ఆ తర్వాత జాయిస్ 'పొట్రైట్ ఆఫ్ ఎన్ ఆర్టిస్టు యాజ్ ఎ యంగ్ మ్యాన్' అనే నవలలో ఈ శిల్పం యొక్క సరళ రూపం కన్పిస్తు ంది ఈ నవలలో స్టెఫెన్ డెడ్లస్ అనే పాత్రయొక్క బాల్యం, కౌమారదశలు చిత్రితమయ్యాయి. ఈ శిల్పం యొక్క అత్యంత సంక్లిష్ట రూపం జాయిస్ రచించిన 'యులీసిస్' అనే నవలలో కన్పిస్తు ంది ఈ నవలను జాయిస్ పొట్రైట్ కు తర్వాతి భాగంగా రచించాడు.

1904 వ సంవత్సరంలో ఒక రోజు ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ నగరంలో స్టెఫెన్ డెడ్లస్, లియోపాల్డ్ బ్లూమ్ మరియు మొలీ బ్లూమ్ అనే ముగ్గురి మనో ప్రపంచాల్ని జాయిస్ ఈ నవలలో ఆవిష్కరించాడు. చైతన్య స్రవంతి శిల్పంలోని అనేక పద్ధతుల్ని అంటే అంతరంగిక స్వగతాలు, చలన చిత్రాల్లో వాడే కటింగ్, ఫ్లాష్ బ్యాక్ మరియు పంక్చువేషన్స్ కు సంబంధించిన విధానాలు, వాక్సంబంధమైన విధానాలు మొదలైనవి జాయిస్ ఈ నవలలో వాడాడు. అంతేకాకుండా ఒక గైడ్ సహాయం తీసుకుంటే తప్ప యులీసిస్ నవల ఎంతటి మేధావులకైన అర్థం కాదు. స్టువర్ట్ గిల్బర్ట్ అనే ఆయన 'గైడ్ టు యులీసిస్' అనే గైడ్ యులీసిస్ నవల చదివే పాఠకుల కోసం రచించాడు. ఈ గైడును పక్కను పెట్టుకొని చదివితే తప్ప యులీసిస్ అర్థం కాదు.

యులీసిస్ తర్వాత జాయిస్ 'ఫెన్నిగస్ గన్స్ వేక్' అనే మరో అత్యంత సంక్లిష్టమైన నవలను రచించాడు. పన్నెండు భాష లొస్తే తప్ప ఈ 'ఫెన్నిగస్ గన్స్ వేక్' నవల అర్థం కాదుట!

జాయిస్ రాసిన నవలల్ని గూర్చి శ్రీ శ్రీ ఇలా అంటాడు. 1914 -18 మధ్య యావత్ ప్రపంచము ఒక మహా యుద్ధంలో నిమగ్నమై ఉంటే జేమ్స్ జాయిస్ ఒక మహా కావ్య రచనలో నిమగ్నమైనాడు. ఆ యుద్ధానికి ఫలితంగా రష్యాలో వచ్చిన సామ్యవాద విప్లవానికెంత ప్రాముఖ్యం ఉందో సాహి త్యంలో యులీసిస్ నవలకు అంతే ప్రాముఖ్యం ఉంది.

చైతన్య స్రవంతి శిల్పాన్ని గురించి David Deciches అన్న విమర్శకుడు ఇలా అంటాడు. "the Steam of consciousness method at its most subtle and most intense is able to achieve by depth what traditional method achieves by exlention. It provides a method of presenting character outside time and plase in the double sense that first. It separates presentation of consciousness from the chronological sequence of events and second it enables the quality of a given slate of wind to inner gate so completely by means of pursuing to their end the remote mental associations and suggestions that we donot need to wait for time to make the potential actual before we can see the whole" (నవీన్ అంపశయ్య 2001, పుట 10). వైశాల్యంతో సంప్రదాయిక నవల సాధించే విజయాన్ని లోతుతో చైతన్య స్రవంతి నవల విజయాన్ని సాధిస్తు ందని డెవిడ్ డైచెస్ అభిప్రాయపడ్డాడు. పాత్రల యొక్క అంతరాంతరాల్లో ఏం జరుగుతున్నదో శోధించడానికి చైతన్య స్రవంతి నవలకున్నంత వెసులు బాటు మరే ఇతర సాహిత్య ప్రక్రియక్కూడా లేదు.

అమెరికాలో చైతన్య స్రవంతి శిల్పంతో ప్రయోగాలు చేసిన వాళ్ళల్లో 'విలియమ్ ఫాక్నర్' ని ప్రత్యేకంగా చెప్పాలి. ఆయన రచించిన 'సౌండ్ అండ్ ఫ్యూరి' అనే నవలను చైతన్య స్రవంతి

శిల్పంలోనే రాశాడు. షేక్ స్పియర్ రచించిన నాటకం 'మ్యాక్ బెత్' లో ఒక చోట మ్యాక్ బెత్ ఇలా అంటాడు. 'Life is tale told by an idiot full of sound and fury, signifying nothing. (జీవితం ఒక పిచ్చివాడు చెప్పిన కథ ఆ కథలో ఆవేశం, ఆగ్రహం తప్ప ఏ అర్థమూ లేదు). ఈ స్వగతంలో ఉన్న సౌండ్ అండ్ ఫ్యూరి అనే పద బంధాన్ని ఫాక్నర్ తన నవలకు శీర్షికగా పెట్టాడు. అలాగే 'సౌండ్ అండ్ ఫ్యూరి' అనే నవలను ఒక పిచ్చివాడి చేత (ఇడియట్) చెప్పించాడు. ఒక పిచ్చివాడి చైతన్య స్రవంతినే ఫాక్నర్ ఈ నవలగా రూ పొందించాడు.

ఫ్రాన్స్ దేశానికి చెందిన ప్రౌస్ట్ అనే రచయిత కూడా చైతన్య స్రవంతి శిల్పంలో ప్రయోగాలు చేశాడు. జాయిస్ శిష్యుడైన సామ్యూల్ బెకెట్ అనే రచయిత కూడా ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాల ప్రభావానికి లోనైనవాడే. ఈయన రచించిన 'Malloy' అనే నవలమీద ఫ్రాయిడ్ ప్రభావం కన్పిస్తు ంది

ఈ నవల శిల్పాన్ని ఇంగ్లీష్ లో steam of consciousness అనే పేరు పెట్టిన వాడు అమెరికన్ రచయిత విలియం జేమ్స్. ఆయన 1890 లో రచించిన ప్రిన్స్ పుల్స్ అఫ్ సైకాలజీ అన్న పుస్తకంలో stream of thought అనే అధ్యాయం ఉంది. ఈ అధ్యాయంలో విలియం జేమ్స్ మొదటిసారి steam of consciousness అనే మాటను వాడాడు. విలియం జేమ్స్ తన గ్రంథంలో ఆలోచనలకు కొన్ని ప్రత్యేక లక్ష ణాల గురించి వివరించాడు. ఒకే వస్తు వును మనం రెండు సార్లో మూడు సార్లో చూడడం తటస్థిస్తే దానిని చూసినప్పుడు మనకు కల్గే ఆలోచనలు అన్ని సార్లూ ఒకే విధంగా ఉండవు. దీనికి కారణం యేమంటే మనం చూసే వస్తు వు ఒకటే అయినా ఆ వస్తు వును చూసేటప్పుడు మనలో వున్న మానసిక స్థితి మాత్రం అన్ని సార్లూ ఒకే విధంగా ఉండదు. చేతన అనేది ఒక నదీ ప్రవాహం లాంటిది. అది ఎప్పుడూ నిశ్చలంగా ఉండదు అన్నాడు విలియం జేమ్స్. ఇది చైతన్య స్రవంతి నవలకు ఒక ప్రాథమిక సూత్రం అయ్యింది.

ఇంత వరకు ప్రపంచ సాహిత్యంలో నవల ప్రక్రియ గురించి కొంత వరకు చర్చించాను. ఇప్పుడు ప్రపంచ సాహిత్యంలో కథా ప్రక్రియ గురించి తెలుసుకుందాం.

పాశ్చాత్య సాహిత్యంలో కథా సాహిత్యం 19 వ శతబ్దం తర్వాత మనస్తత్వ పరమైన కథలు కన్పిస్తు న్నాయని చెప్పవచ్చు. అంటే 19 వ శతబ్దం కంటే ముందు రచయితలు బాహ్య జీవితాన్ని

చిత్రించినంతగా అంతరంగ జీవితాన్ని తీసుకోలేదు. అలా అని ఆ రచనలో మనస్తత్వ పరమైన భావాలు లేవని కాదు రేఖ మాత్రంగా ఉందని పేర్కొనవచ్చు.

పాశ్చాత్య కథాసాహిత్యం 1832 లో అమెరికన్ రచయిత ఎడ్గర్ ఆలన్ పో ' మెట్ జన్ గర్ స్టయిన్ ' అనే కథను మొదటి కథగా చెబుతూ ఇదే సమయంలో రష్యన్ రచయిత నికోలాయ్ గోగోల్ ' ఓవర్ కోట్ ' అనే కథను రాశారు.. వీరు పాశ్చాత్య కథకు ఆద్యులను చెప్పవచ్చు. అయితే ఈ రెండు కథలు కూడా కాల్పనిక వాదాలతో వచ్చినాయి. ఆ తర్వాతా కథా సాహిత్యంలో మార్పులు చోటు చేసుకున్నాయి. 19 వ శతబ్దంలో గోగోల్ మనస్తత్వాన్ని గురించి కథలు రాశారు. వీరి మార్గంలోనే ఆలన్ పో భయానక కథలను, అపరాధ పరిశోధక కథలను రాశారు.

"ఆలన్ పో తర్వాత అమెరికాలో వరసగా గొప్ప కథా రచయితలు వచ్చారు.హెర్మన్ మెల్విల్, బ్రెట్ హార్ట్, సారా జెవెట్, ఓ హెన్రీ, జాక్ లండన్, స్టీవెన్ క్రేన్ దాదాపు నలభై ఏళ్ళ వ్యవధిలో ప్రచన ప్రారంభించి గొప్ప కథా సాహిత్యాన్ని సృష్టించారు." (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2000, పుట 93)

ఆ తర్వాత మనస్తత్వ కథలు రాసిన వారిలో న్యూజిలాండ్ కు చెందిన రచయిత్రి కేతరిన్ మాన్స్ పీల్డ్. ఈమె స్త్రీ సంవేదనను గూరించి, మానవ ప్రవర్తనలో అభివ్యక్తికి అందినట్టే అంది పోయే వెలుగునీడల్ని ఏంతో సౌకుమార్యాన్ని, ప్రతీభను ప్రదర్శించారు. ఆవిడ రాసిన కథలు 'ది గార్డన్ పార్టీ', 'మిస్ బ్రిల్', 'ఎట్ ద బే'. ఈ కథలలో 'ఎట్ ద బే' మనస్తత్వ పరమైన కథగా చెప్పవచ్చు.

అంతేకాకుండా ఇంగ్లండుకు చెందిన డి. హెచ్ లారెన్స్ గొప్ప కథా రచయితగా చెప్పవచ్చు. ఇతని నవలలో కూడా మనస్తత్వానికి సంబంధించినవిగా అంశాలు కన్పిస్తాయి కథా సాహిత్యంలో కూడా అంతే కృషిని చేశాడు. 'డాటర్ ఆఫ్ ది వికార్', 'ది మాన్ హు లౌడ్ ఐలెండ్స్', 'ఫాక్స్,' మొదలైన కథలను రాశారు.

దాదాపు ఈ కాలంలో 1910 - 1920 ఐర్లాండులో కథా సాహిత్యం గొప్ప ప్రమాణాలను అందుకుంది. ఈ దేశం నుంచి వచ్చిన గొప్ప రచయితల్లో జేమ్స్ జాయిస్ ఒకరు. వీరే కాకుండా ఒఫ్లెహర్టీ, ఓకానర్, ఒఫయోలైన్ లు కూడా ఉన్నారు. ప్రపంచ కథా సాహిత్యంలో అంతవరకూ

బాహ్య జగత్తు ను చూపించిన రచయితలూ, వీరి రాకతో అది పటపంచలైపోయింది అనగా అంతరంగ జగత్తు కు ప్రధాన్యత పెరిగింది.

"ఇతను అతి సాధరణంగా కన్పించే సంఘటనల్లో, మనషుల్లో, ఉన్న అసాధారణత్వాన్ని వెలుగులోకి తెచ్చాడు. అతడు 1914 లో ప్రచురించిన డబ్లినర్స్ అన్న కథా సంపుటం లోని 'ది డెడ్,' 'క్లే' 'అరబి' అన్న కథలు జాయిస్ హృదయ సౌకుమార్యాన్ని, భావ సౌకుమార్యాన్ని, శైలీ సౌకుమార్యాన్ని పుణికి పుచ్చుకున్నాయి. చాలా మంది విద్వాంసులు డబ్లినర్స్ ప్రచరణను ఒక ప్రధాన ఘట్టంగా పరిగణించారు. (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2000, పుట 99)

20 వ శతబ్దపు ప్రపంచ సాహిత్యాన్ని జేమ్స్ జాయిస్ ప్రభావితం చెసినట్టుగా మరే రచయిత చేయలేదంటే అతిశయోక్తి కాదు. ఆయన రాసిన నవల యులిసెస్ ను చదివితే మనకు అర్థమవుతుంది. ఒక నవలలో ఏన్ని ప్రయోగాలు చేయాలో అన్ని చేసి చూపారు. ఇక కథా విషయానికొస్తే డబ్లినర్స్ అనే పేరుతోపదిహేను కథలను ప్రచురించాడు. ఈ కథలన్నింటికి కేంద్రం డబ్లిన్ నగరం.

ఈయన రాసిన కథలో మానసిక సంఘర్షణ ఉంటుంది. అందులో 'ఎన్ కౌంటర్' అనే కథలో చిన్న పిల్లలకు సెక్స్ పట్ల కలిగే భయం, అపరాధ భావన, పాపభీతి, తెలివితక్కువతనం మొదలైనాంశాలతో కుడుకొని ఉంది.

ఈ కథ ఉత్తమ పురుషలో కొనసాగుతుంది. "ఈ కథలో ముగ్గురు కుర్రాళ్ళుంటారు. ఈ కథ చెబుతున్న జాక్, అతని ఇద్దరు మిత్రులు లియోడిల్లన్, మయెచానీ. ఒక సెలవు రోజు ఏదన్నా ఘనకార్యం చేద్దామని ఈ ముగ్గురూ సముద్ర తీరానికి వెళ్తా రు సముద్రం ఒడ్డున వాళ్ళకో వయస్సు మళ్ళిన వ్యక్తి కన్పిస్తా డు అతడు ఈ ముగ్గురు కుర్రాళ్ళతో 'మీరెవరెవరి పుస్తకాలు చదివారనీ', 'మీకు ప్రేయసి మణులున్నారా' అని అడుగుతాడు. అలా వీళ్ళతో మాటలు కలపిన ఆ వయస్సు మళ్ళినతడు వీళ్ళ దగ్గర్నించి వెళ్ళిపోతున్నపుడు వీళ్ళ ముగ్గుర్నీ షాక్ చేసే పనొకటి చేస్తా డు (హస్త ప్రయోగం చేసుకుంటాడు) దాంతో ఆ ముగ్గురు పిల్లలు భయపడి పోయి అతన్ని తప్పించుకొని పారిపోతారు."( నవీన్ అంపశయ్య, 2001 పుట 328)

ఇలా పాశ్చాత్య దేశాలలో రెండు ప్రపంచ యుద్ధాల మధ్యన (1918-1945) వెలువడిన నవలా, కథా సాహిత్యంలో మనోవిశ్లేషణ సూత్రాల ప్రభావం కన్పిస్తు ంది తెలుగు సాహిత్యంలో

మాత్రం 1945 తర్వాతనే ఈ సిద్ధాంతాల ప్రభావం తెలుగు కథల మీద తెలుగు నవల మీద కన్పిస్తు ంది

## 2.2 తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ :

తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం మొదటగా నవలా ప్రక్రియలో ప్రవేశించినదని చెప్పవచ్చు. ప్రపంచ సాహిత్యంపై మనస్త త్త్వ సిద్ధాంతాల ప్రభావంతో వి ద్యావంతులైన కొందరు నవ లా కారులు ఆ సిద్ధాంతాలను జాగ్రత్తగా పరిశీలించి కాలక్రమేణా, తెలుగులో కూడా చక్కటి మనోవైజ్ఞానిక పరమైన నవలలు, కథలు, నాటకాలు, కవిత్వం మొదలైన ప్రక్రియలు ఆవిర్భవించాయి.

### 2.2.1 ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావం :

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనోవిశ్లేషణ సిద్ధాంతాలు వైద్యశాస్త్రాన్నే కాకుండా ప్రపంచ సాహిత్యాన్ని కూడా ప్రభావితం చేసాయి. తెలుగు సాహిత్యంలో మొట్టమొదట పాత్రల బాహ్య ప్రవర్తనకు ఇచ్చినంత ప్రాధాన్యం అంతరంగ చిత్రణకు ఇవ్వలేదు. మనస్తత్త్వ విశ్లేషణ అప్రధానంగానే జరిగింది. మొదటి ప్రపంచ యుద్ధం (1914 -18) తర్వాతనే మనస్తత్త్వ విశ్లేషణ సాహిత్యంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించుకొంది. పాత్రల బాహ్య ప్రవర్తనతో పాటు అంతరంగ ప్రవర్తనాన్ని కూడా రచయితలు మనో విశ్లేషణ సిద్ధాంతాల అవగాహనతో చిత్రించడం ప్రారంభించారు. నీతికీ, అవినీతికీ, మంచికీ, చెడుకూ, సంప్రదాయానికీ, వ్యక్తిగత స్వేచ్ఛకు మధ్యన జరిగే అంతరంగ సంఘర్షణలో నలిగిపోయిన వ్యక్తి మనస్త త్త్వాన్ని విశ్లేషించడం ఈడిపస్ కాంప్లెక్స్ వల్ల వ్యక్తి అంతరంగంలో చెలరేగే సంఘర్షణలను,కోరికలే కలలుగా రూపొం దే విధానాన్ని చిత్రించారు.

ఇప్పుడు ఈ మనో విశ్లేషణ సిద్ధాంతాల ప్రభావంతో వెలువడిన కొన్ని తెలుగు నవలల్ని చూద్దాం. ఫ్రాయిడ్ మానసిక విశ్లేషణ ప్రభావంతో తెలుగులో వెలువడిన మొదటి నవల గోపిచంద్ రచించిన అసమర్థుని జీవయాత్ర ఈ నవల 1946 లో వెలువడింది. 1946 తర్వాతనే తెలుగులో ఆధునిక నవలలు వెలువడటం ప్రారంభమైందని విమర్శకుల అభిప్రాయం. ఫ్రాయిడ్ ప్రభావంతో నవీన్ అన్నట్టు "పాశ్చాత్య దేశాల్లో 1946 తర్వాత వెలువడిన ఆధునిక నవలాకారులను ప్రభావితుల్ని

చేసింది. అట్టివారిలో గోపిచంద్, బుచ్చిబాబు, రా.వి. శాస్త్రి ఆర్. యస్. సుదర్శనం మొదలైన వారిని పేర్కో నాలి. గోపిచంద్ రాసిన అసమర్థుని జీవయాత్ర, బుచ్చిబాబు రాసిన చివరకుమిగిలేది, రా.వి. శాస్త్రీ రాసిన  అల్పజీవి మొదలైన నవలలు తెలుగులో వచ్చిన నిజమైన ఆధునిక నవలలు. వీటినే మనోవైజ్ఞానిక నవలలని ఆర్.ఎస్ సుదర్శనం పేర్కొన్నారు" (నవీన్ అంపశయ్య 2001, పుట 12). గోపిచంద్ రచించిన అసమర్థుని జీవ యాత్ర లో ఆత్మన్యూనత భ్రాంతికి లోనైన సీతరామారావు అనే ఓ విచిత్ర వ్యక్తి మానసిక స్థితి చిత్రతమైంది

"అసమర్థుని జీవ యాత్ర నిజంగా ఒక హేతువాది దృక్పథం ఒక జీవితంలో కేవలం బౌద్ధిక దృక్పథంగానే ఉంటె కత్తెర బోనులా పరిణమించే పరిస్థితి రావటానికి వీల్లేదు. అనుభవంలో దాని లోటుపాట్లు గుర్తు కు వచ్చిన మరుక్షణంలో వ్యక్తి దా న్నే మార్చుకోవచ్చు. ఆలోచనపరుడు, జిజ్ఞాసువు సాధారణ పరిస్థితుల్లో అలాగే చేస్తా డు కాని ఆ దృక్పథం వ్యక్తి చేతనలోనే ఒక విష బీజంగా పరిణమించినట్లైతే ఎలా ప్రాణాంతకమౌతుందో నిరూపిస్తు యిది ఈ నవల" సుదర్శనం అంటాడు. (సుదర్శనం R.S. 1982, పుట 149)

సితారామారావు జీవితంలో అన్నివిధాలా ఓడిపోతాడు. "కారణం సీతారామరావు మనస్తత్త్వమే అతని మనో దృక్పథమే. ఇలా మనస్తత్త్వా న్ని ఒక్కదాన్నే ప్రధానం చేసి జీవితంలో ఎన్నివున్నా, సుఖానికీ, విజ యానికీ వ్యక్తి మనస్తత్త్వమే అన్నింటికంటే ముఖ్యమని ని రూపించిన మొదటి నవల అసమర్థుని జీవయాత్ర." ( సుదర్శనం R.S. 1982,పుట 151).

అసమర్థుని జీవయాత్ర గోపిచంద్ తెలుగులో ప్రవేశపెట్టిన కొత్త నవల - మనో విశ్లే షణం ప్రధానమైన నవల అంటారు R.S.సుదర్శనం.

ఈ నవల గురించి కోడూరి శ్రీరామమూర్తి అభిప్రాయం "ఏది ఏమైనా -ఒక అసమర్థుడి ఆత్మన్యూనతా భ్రాంతి నుంచి తాత్త్వికచింతనపు లోతుల నుండి అంతరంగ మథనాన్నె గావించిన ఈ నవల తెలుగు నవలా చరిత్రలో ఒక మైలురాయి. ఐశ్వర్యంలో నుండి దారి ద్ర్యానికి దిగజారి, జీవి తం ఇచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేసి అందుకు కారణాలను వెతికి చెప్పుకొని సంతోషించే అసమర్థులందరి అంతరంగాలకు ఒక గొప్ప దర్పణం. (శ్రీరామమూర్తి కోడూరి 2001, పుట 133).

సీతారామయ్య అంతరంగంలోని భావాలకు, కోరికలకు ప్రతిరూపం అతడు కనే కలలు. జమీందారి కుటుంబంలో పుట్టిన సీతారామయ్యకు జమీందారి లేకపోయినా, తనకు తాను కీర్తి ప్రతిష్టలు కలిగిన వానిగా, పురాణ పురుషునిగా, యోగీశ్వరునిగా భావించుకుంటాడు. జమీందారు కాబట్టి శ్రమించకుండానే, సంపాదించకుండానే పంచభక్ష్య పరమన్నాలు తన ముందుకు రావాలనీ, సకలోపచారాలతో వాటిని వడ్డించాలని కోరుకుంటాడు. తదనుగుణంగానే కలలను కంటుంటాడు.

అసమర్థుని జీవయాత్ర తర్వాత చెప్పకోదగిన మనోవైజ్ఞానిక నవల బుచ్చి బాబు రచించిన చివరకు మిగిలేది. ఈ నవల మొదట నవోదయ అన్న పత్రికలో 1946 లో సీరియల్ గా ప్రారంభమై పదహారు మాసాల తర్వాత పూర్తయింది 1952 లో పుస్తకంగా వెలువడింది. అప్పట్నించి యిప్పటి వరకు ఈ నవలను గూర్చిన చర్చ తెలుగు విమర్శనా రంగంలో జరుగుతూనే ఉంది.

R.S. సుదర్శనం ఈ నవలను గూర్చి “బుచ్చిబాబు రచన చివరకు మిగిలేది మనోవైజ్ఞానిక నవల. దీనికి ప్రాతిపదిక ప్రఖ్యాత శాస్త్రవేత్త ఫ్రాయిడ్ ముఖ్య సిద్ధాంతాల్లో ఒకటైన ఈడిపస్ భ్రాంతి (Oedipus complex).

నవలలో మనోవైజ్ఞానిక సిద్ధాంతం అంతర్గతంగా మాత్రమే ఉంటుంది. పాఠకులకు ఆ సిద్ధాంతం ఫలానా అని తెలియవలసిన అవసరం లేదు. విమర్శకుడు విశ్లేషించి గుర్తు పడితే తప్ప కనిపించని విధంగా ఉంటుంది. ( సుదర్శనం R.S. 1982, పుట 226).

దయానిధి గొప్ప మేధావి, పుస్తకాలు బాగా చదివేవాడు. సహజంగా గొప్ప భావకుడు. అనే క విషయాలను తనలో తను తర్కించుకుంటాడు. ఎక్కడ సౌందర్యం కనిపించినా అతని హృదయం పులకించిపోతుంది. అందంగా ఉన్న స్త్రీలంటే చాల ఇష్టం. కవితాత్మకంగా వాళ్ళ సౌందర్యాన్ని గూర్చి రకరకాలుగా ఎంతో ఉన్నతంగా ఊహించుకుంటాడే గాని ఏ స్త్రీతో కూడ శారీరకంగా కలవడానికి అతనిలోని ఏదో శక్తి అడ్డుమొస్తుంటుంది ఏమిటా శక్తి అంటే అతని అంతరంగంలో స్థిరపడిన ఈడిపస్ భ్రాంతి.

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన ఈడిపస్ కాంప్లెక్స్ ను కథాంశంగా స్వీకరించి బుచ్చిబాబు ‘చివరకు మిగిలేది’నవలను రచించాడు. ఈ నవలలోని కథానాయకుడు పుట్టగానే తల్లి గండాన పుట్టిన పిల్లవాడని చంపెయ్యమంటారు. తల్లి మాత్రం అతన్ని ప్రేమగా పెంచి పెద్ద చేస్తుంది హాస్టల్లో ఉండి చదువుకునే రోజుల్లో తండ్రి డబ్బు పంపకపోతే తల్లి తన గాజులు తాకట్టు పెట్టి డబ్బులు

పంపిస్తుంది తన అవసరాలన్నింటినీ తీర్చి పెంచి పెద్దచేసిన తల్లంటే దయానిధికి గౌరవాభిమానాలే కాకుండా విపరీతమైన ప్రేమ ఏర్పడుతుంది. కానీ తల్లి నైతిక ప్రవర్తనకు సమాజం, బంధువులు, తండ్రి విమర్శిస్తుంటారు ఆమెను నిందిస్తుంటారు తన తల్లిని నింధించిన వారందరినీ దయానిధి అసహ్యించుకొంటాడు. ద్వేషిస్తాడు తల్లి పోలికలను పుణికి పుచ్చుకున్న అమృతాన్ని అభిమానిస్తాడు తల్లిలాగే అపకీర్తి పాలైన కోమలిని ప్రేమిస్తాడు సమాజం తల్లినీ, తనను అపహేళన చేస్తున్నదని దయానిధి ఏకాంతజీవితాన్ని అభిలశిస్తూ, అంతర్ముఖుడౌతాడు. ఆత్మ న్యూనతకు లోనౌతాడు. ఈ అత్మ న్యూనత భావన నుండి బయటపడడానికి రోగులకు సేవ చేస్తూ, మానసిక రోగి అయిన శ్యామలకు చికిత్స చేస్తూ, ఆత్మన్యూనత నుండి విముక్తుడౌతాడు

అంతేకాకుండా దయానిధి తన జీవితంలో పోలికలున్న హామ్లెటు నాటకంపై విమర్శను రాస్తూ ఆత్మ పరిశీలన చేసుకుంటాడు. తనలోని అంతరంగ సంఘర్షణను విశ్లేషించుకుంటాడు. చివరకు తన బాహ్య మానసిక జీవితాలను సరిదిద్దుకోవాలనీ, కొత్త జీవితాన్ని ఆరంభించాలని నిర్ణయించుకొంటాడు.

చివరకు మిగిలేది నవలలో తల్లి పాత్ర చిత్రితం కాలేదు. కానీ నవలంతా ఆమె నీడ పరచుకొని ఉంటుంది. దయానిధికి తల్లంటే చాలా ప్రేమ. కానీ సమాజం దృష్టిలో అతని తల్లి పతితురాలైన స్త్రీ తల్లి మీదున్న విపరీత్యమైన అనురక్తి కారణంగా అతడు ఇతర స్త్రీలతో సహజంగా ఉండలేడు. కోమలంటే విపరీతమైన అనురక్తి ఉన్నట్టుగా కన్పిస్తాడు కానీ ఆమెతో లైంగిక సంబందం పెట్టుకోలేడు. ఓ రాత్రి తనను శారీరకంగా కలుసుకోవడానికి రమ్మని కోమలి ఆహ్వానిస్తుంది దయానిధి వెళ్ళడు. కోమలి నిద్రపోతుంటుంది. నిద్రపోతున్న ఆమెను లేపడం ఎందుకు అని ఆమె తెమ్మన్న డబ్బును ఆమె దిండు కింద పెట్టేసి దయానిధి వెళ్ళి పోతాడు. ఇక్కడ కోమలిని చూచినపుడు దయానిధి మానసిక స్థితిని రచయిత ఎలా వర్ణించాడో చూద్దాం.

"అతనికి భయమేసింది. సౌందర్యాన్ని ఎదుర్కొన్న మనిషి అతడు. గొప్ప సౌందర్యం అనుభవం కాదు. గొప్ప సౌందర్యం అంటే ఐపోవడం కాదు; ముందు కావటం కాదు; ఎల్లప్పుడూ 'అవుతూండటం' హద్దులు లేనిది అనుభవం. గొప్ప సౌందర్యానికి హద్దులు లేవు. రెండింటికీ శరీరం

హద్దు కాదు. కాకుడదేమో- శరీరం- మరోశక్తి విడిపోయిన, ఆ అనుభవానికి హద్దులు లేవు. లోకం అంతటా వ్యాపించి తనలో ఇముడ్చుకున్న శక్తి.

అతడు తేరుకున్నాడు. నవ్వొచ్చింది. శరీరంతో ఉన్న మనుషులందరూ పిచ్చివాళ్ళు అనిపించే సమయం అది. ఆ అనుభవం అతనికక్కర్లేదు. అనుభవానికి హద్దుల్లేవు, కవర్లో వున్న ఐదునోట్లూ దిండు కింద ఉంచి, మెల్లగా లేచి వీధిలోకెళ్ళి తలుపులు దగ్గరగా మూశాడు." (బుచ్చి బాబు. 2009, పుట 84).

దయానిధికి శరీరం....... ముఖ్యంగా స్త్రీ శరీరం అంటేనే ఇష్టంలేదు. శరీరంతో సంబధం లేని భావుకత్వం అంటేనే ఇష్టం. బుర్రతో ఆలోచిస్తూ బతకాలనుకుంటాడు. అందుక్కారణం అతనిలో ఉన్న తల్లి మీద స్థిరీకరించబడిన ప్రేమ (mother fixation).

దయానిధి ఇందిరను పెళ్ళి చేసుకుంటాడు. నిజానికి అతనికి పెళ్ళి చేసుకోవడం ఇష్టంలేదు. పెళ్ళిని ముణ్ణాళ్ళ ముచ్చటగా తీసుకుంటాడు. పెద్దవాళ్ళ బలవంతం మీద పెళ్ళి చేసుకుంటాడు. భార్య ఇందిరంటే అతనికెలాంటి ఆకర్షణ లేదు. ఆమె నుండి దూరంగా పారిపో వాలనుకుంటాడు. వాళ్ళ శోభనానికి ముహుర్తాన్ని నిర్ణయిస్తారు సరిగ్గా శోభనం రోజే దయానిధిని ఆరోజు జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన సభలో పాల్గొనటానికి రావాలని అతని స్నేహితులు ఆహ్వానిస్తారు ఈ రోజు నా శోభనం నేను రాలేను అని చెప్పొచ్చు. ఇంతకు ముందు అతడు ఆ రోజుల్లో అంటే 1935 లో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నటుగా ఇక్కడ చెప్పలేదు. స్నేహితులు రమ్మనగానే అతడు ఆ రోజు జరుగుతున్న సభలో పాల్గొనడానికి వెళ్తాడు. కేవలం ఇందిర నుండి దూరంగా పారిపోవడానికే అతడీ పని చేశాడు.

చివరకు నవలలోని స్త్రీ పాత్రలన్నీ దయానిధి తల్లి మీదకు ఏదో ఒక రాయిని విసరడానికి ప్రయత్నించిన వాళ్ళే. ఒక్క అమృతం మాత్రమే దయానిధి తల్లి మీద ఎలాంటి అపవాదం వెయ్యదు. ఈ కారణం చేతనే అమృతం దయానిధి కి చాలా దగ్గరౌతుంది. ఆమెలో అతడు తన తల్లిని చూసుకోగల్గుతాడు. ఈ కారణంచేతనే అతడు అమృతంతో శారీరకంగా ఏకం కాగల్గుతాడు. ఇలా అమృతం దయానిధిలో ఏర్పడిన లైంగిక జడత్వాన్ని పోగొట్టగల్గుతుంది.

చివరకు మిగిలేది నవల తర్వాత చెప్పదగిన మనోవైజ్ఞానిక నవల రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచించిన 'అల్పజీవి'.

అల్పజీవి నవల 1956 లో మొదలు 'భారతి' మాస పత్రికలో సీరియల్ గా వెలువడిన తర్వాత పుస్తకంగా ప్రకటించబడింది. ఈ నవలను రచించిన రా.వి. శాస్త్రీ ఈ నవల గురించి ఇలా అన్నారు.

"ఈ నవల్లోని రచనా విధానానికి ఆధారం కొంత మట్టుకు జేమ్స్ జాయిస్ గారి రచనలు, ఎక్కువ మేరకు శ్రీ శ్రీ రచనలోను, ఆ రచయితల ప్రతిభ ఈ రచయితకి లేదు. వారి ప్రభావం మాత్రం ఈ నవలల్లో కన్పిస్తు ంది ఇందులో సుబ్బయ్య పాత్రకి శ్రీ శ్రీ గారి కోనేటిరావు కొంతగా నమూనా, నిజజీవితంలో చాలా నమూనాలు.

మనసులోని చేతనకూ, అచేతనకూ మధ్యన సంఘర్షణ ఉంటుందని పాత్రను ప్రవేశపెట్టి ప్రాణం పోసిన మొదటి నవలా రచయిత విశ్వనాథ సత్యనారయణ గారు" అని ఆర్.ఎస్.సుదర్శనం పేర్కొన్నారు.

మనస్తత్త్వవిశ్లేషణ ప్రధానంగా రచన సాగకపోయినా, మనస్తత్త్వసిద్ధాంతాలపై అవగాహన ఉన్నట్లు 'ఏకవీర, తెఱచి రాజు, చెలియలికట్ట, బద్దెన్న సేనాని నవలలు రుజువు చేస్తా యి విశ్వనాథ రచనల్లో ప్రధానంగా వ్యక్తికీ సామాజిక వ్యవస్థకు మధ్య సంఘర్షణ ఉంటుంది. వ్యక్తిలోని సామాజిక ధర్మానికి విరుద్ధమైన భావాలు అచేతనలో అణగి ఉండే సామాజిక ధర్మాలకు చెందిన భావాలు చేతనలో చోటు చేసుకుంటాయి. వీటి మధ్య జరిగిన సంఘర్షణలో చేతనలోని సామాజిక సంప్రదాయ భావాలకే గెలుపు లభిస్తు ంది

చేతనాచేతన మధ్య చెలరేగే సంఘర్షణను అద్భుతంగా చిత్రించిన తొలి తెలుగు నవల ఏకవీర. ప్రేమికులైన ఏకవీర, వీరభూపతులను మీనాక్షి కుట్టాన్ సేతుపతులను విధి విడదీసి, వివాహ బంధంతో ఏకవీర సేతుపతులను, మీనాక్షి వీరభూపతులను కలిపింది. విధికి బలైన ఈ జంటలు తమ ప్రేమికులను మనస్సులో నుండి దూరం చేసుకోలేక, పెళ్ళి చేసుకున్న వారిని ప్రేమించలేక మానసిక సంఘర్షణకు గురౌతారు. వీరిలో ఏకవీర ఆత్మగతమైన ప్రేమను సాధించుకోలేక, సామాజిక ధర్మాలకు అనుగుణ జీవితాన్ని సరిదిద్దుకోలేక వేగై నదిలో ఐక్యమౌతుంది. మీనాక్షి సేతుపతులు మాత్రం సమాజ వ్యవస్థకు కట్టుబడి జీవనం సాగిస్తా రు

విశ్వనాథ సత్యనారాయణ చెలియలికట్టలో ఆచార సాంప్రదాయాలకు ప్రతి రూపంగా రూపొందించబడ్డ సీతారామరావు పాత్ర Super Ego కు ప్రతీకగా చెప్పవచ్చు. అతని తమ్ముడు

(సుఖాపేక్షకనే జీవిత ధ్యేయంగా బతికిన వాడు ఇతడు) Id కు నేను, నాది అనే భావాలతో జీవించిన రత్నావళి Ego కు ప్రతీకలు.

అంతేకాక విశ్వనాథ నవలల్లోనే కాకుండా శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఆత్మ బలి నవలలో, జి. వి. కృష్ణారావు 'కీలుబొమ్మలు', 'నవీన్' అంపశయ్య మొదలయిన నవలలో పాత్రల అంతరంగ మథన చిత్రణను రచయితలు సమర్థవంతంగా చిత్రించారు. అచేతనలో అణగి ఉన్న భావాలు, కోరికలే కలల్లో వ్యక్తమవుతాయనే ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రభావం గోపిచంద్ 'అసమర్థుని జీవయాత్ర' పై కన్పిస్తుంది. ఆర్. యస్ సుదర్శనం 'మళ్ళీ వసంతం' అనే నవలలో కథా నాయిక ఊర్మిళ అచేతనలలోని భావాలను, కోరికలను, సంఘర్షణలను కలల ద్వారా విశ్లేషించారు.

**2.2.2. ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ సిద్ధాంతాల ప్రభావం :** ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ ప్రతిపాదించిన, వివరించిన ఆత్మన్యూనతాది భావాలనూ, వాటి ప్రభావాలనూ తెలుగు రచయితలు తమ నవలల్లో, కథల్లో వ్యక్తం చేస్తారు విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'బద్దెన్న సేనాని' లో బద్దెన్నలో తాను పంచమ కులంలో పుట్టినందుకు ఆత్మన్యూనతాభావాన్ని ఏర్పరుచుకుంటాడు. అయితే ఆత్మ న్యూనతను తొలగించుకోవడానికి ఎంతో శ్రమించి వీరునిగా, పరాక్రమవంతునిగా రూపొందుతాడు. తన దేశాన్ని పర రాజుల పాలన నుండి విముక్తి కావించడానికి ఎన్నో త్యాగాలను కూడా చేస్తాడు

'అసమర్థుని జీవయాత్ర' నవలలో గోపిచంద్ చిత్రించిన సీతారామారావు మనస్తత్త్వం అపూర్ణమైంది. ఒక అసమర్థుడి అంతరంగాన్ని అతడిలోని ఆత్మన్యూనతాభావాన్ని ఇంత అద్భుతంగా చిత్రించిన రచయిత తెలుగులో మరొకరు లేరు అని కోడూరి శ్రీరామమూర్తి ప్రశంసించారు. జమీందారీ కుటుంబంలో పుట్టిన సీతారామారావు వంశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్ఠలను నిలబెట్టడానికి ఆస్తినంతా దానం చేసి దరిద్రుడవుతాడు. అతని బలహీనతను డబ్బు సంపాదించలేని అసమర్థతను హేళన చేసే వారెక్కువవుతారు. ఆత్మన్యూనతా భావమెక్కువవుతుంది. ఎక్కువగా ఊహాలోకంలో, పగటి కలల్లో, కలల్లో తేలియాడుతుంటాడు. పగటి కలల్లో అతడొక వీరుడు (conquering here dream ) వీటిల్లో అతనొక తపశ్శాలి. పార్వతీ పరమేశ్వరులను మెప్పించిన యోగీశ్వరుడు, అడవిలో బాటసారులను దోచుకునే వీరుడు, పరాక్రమవంతుడు.

సీతారామారావు కథలో సీతారామారావు తల్లిదండ్రులనుండి తెచ్చుకున్న భావాల మధ్య సంఘర్షణతో, ఆదర్శానికీ ఆచరణకూ మధ్య ఉండే సంఘర్షణతో, హేతువాదానికీ,

సహజత్వానికీ మధ్యన జరిగిన సంఘర్షణలతో నలిగిపోయి సమాజంతో తన జీవితాన్ని సమన్వయించుకోలేక, ఆత్మన్యూనతకు గురై సమాజాన్ని ద్వేషించి, తనకు తాను శత్రువని భావించాడు. ఉన్మాదంతో తనుతానే చంపుకున్నాడు.

రా. వి. శాస్త్రి 'అల్పజీవి' లోని సుబ్బయ్య ఆత్మన్యూనతతో బాధపడే పిరికివాడు. అతనిలోని ఆత్మన్యూనతకు కారణం చిన్నతనంలో సవతితల్లి ప్రవర్తన ఆమె అతణ్ణి ప్రతి రోజూ తిడుతుండేది, కొడుతుండేది. ఆమె కఠినత్వంతో అతనిలో పిరికితనం ప్రవేశిస్తుంది ఆడ్లర్ సిద్ధాంతం ప్రకారం బాల్యానుభవాలు, పిరికితనం తదనాంతరం జీవితంపై ప్రభావాన్ని చూపెట్టి అతణ్ణి ఆత్మన్యూనతకు గురి చేస్తాయి జీవితంలో ఎదురైన చిన్న సంఘటనలకు కూడా విపరీతంగా భయపడి పోతుంటాడు. సమస్యలను పరిష్కరించుకోలేని అసమర్థతో ఆత్మన్యూనతకు గురవుతుంటాడు. ఆత్మన్యూనతను అధిగమించలేక పగటి కలలను కంటుంటాడు. వాటిల్లో తనపైన తానే సానుభూతిని చూపెట్టుకుంటాడు. తనకు తానుగా ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, తన సహోద్యోగులు తన మంచి తనాన్ని తలచుకొని బాధపడ్డట్టు కలలు కంటాడు. ఈ కలలు ఆడ్లర్ పేర్కొన్న 'suffering hero dreams'.

ఈ నవలను గురించి అర్. ఎస్. సుదర్శనం. అల్పజీవి నవలపై ఆడ్లర్ ఆత్మన్యూనతా భ్రాంతి సిద్ధాంతం ప్రాతిపదిక గల రచన ఈ ఆత్మన్యూనతా భ్రాంతి బాల్య దశలోనే ఏర్పడుతుందని వయసు వచ్చిన తర్వాత అదే అసాధరణ ప్రవర్తనకు తీర్చిదిద్దటంలో పరిసరాల ప్రభావం ముఖ్యంగా బాల్యదశలో కుటుంబ వాతావరణ ప్రభావం చాలా బలీయమైనదని ఆడ్లర్ సిద్ధాంతీకరించాడు. (సుదర్శనం అర్. ఎస్ పుట 243).

అల్పజీవిలోని ప్రధాన పాత్ర సుబ్బయ్య. సుబ్బయ్యలో ఆత్మన్యూనతా భ్రాంతి (Inferiority complex) ఈ భ్రాంతి అతనికి అతని బాల్యంలోనే ఏర్పడింది. సుబ్బయ్య ఒక రోజు రాత్రి తండ్రితో వెళ్తోంటే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులొచ్చి తండ్రిని బాగా కొట్టి వెళ్ళిపోయారు. ఈ సంఘటన సుబ్బయ్య మనో ఫలకం మీద తీవ్రమైన ముద్రను వదిలి వెళ్ళింది. అప్పట్నించి అతనిలో ఆత్మన్యూనతా భ్రాంతి స్థిరపడింది. ఈ భ్రాంతికి లోనైన వారికి తమ మీద తమకు నమ్మకం ఉండదు. అనుక్షణం తమను తాము కించపరుచుకుంటారు. ఏ పనీ ధైర్యంగా చెయ్యలేరు. దాంతో సమాజం వాళ్ళ మీద అసమర్థులన్న ముద్ర వేస్తుంది మరో విషయం సుబ్బయ్యకు చిన్నతనంలోనే తల్లి చనిపోతుంది. ఇది కూడా సుబ్బయ్యలో ఆత్మ న్యూనతా భ్రాంతికి కారణమౌతుంది.

కోడూరి శ్రీ రామ మూర్తి ఈ నవల గురించి "ఏది ఏమైనా, ఈ నవలలో మొదటి నుండి చివరి వరకు ఒక అల్పజీవి అంతరంగం కనబడుతుంది. ఆ అంతరంగంలో చెలరేగే సంక్షోభాలకు అద్దం పట్టడానికి రచయిత చైతన్య స్రవంతి విధానాన్ని బాగా ఉపయోగించుకున్నాడు.

సుబ్బయ్య చైతన్య స్రవంతిలో కన్పించే స్వగతాల్లో సుబ్బయ్యకు చిన్నతనంలో తల్లి చనిపోవడం వలన కల్గిన Basic Anxiety, పెద్దతనంలో సంఘంలో పొందిన ఆత్మన్యూనత భావం, అచేతనలో అణచబడిన లైంగిక వాంఛలూ, ఇవన్ని కలగాపులంగా కనబడతాయి". (శ్రీ రామ మూర్తి కోడూరి 2001, పుట 139).

ఆత్మన్యూనతా భ్రాంతిని అనే సిద్ధాంతాన్ని ప్రవచించిన ఆడ్లర్ ఫ్రాయిడ్ శిష్యుడే. ఫ్రాయిడ్ మౌలిక సిద్ధాంతాలను కొన్నింటిని అంగీకరిస్తూనే కొన్నింటితో విభేదించాడు. ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ ఈ ముగ్గుర్నే మనోవిశ్లేషణ సిద్ధాంతాలకు మూల పురుషులని చెప్పొచ్చు.

అల్పజీవిలోని 'సుబ్బయ్య' పాత్ర లాంటి వాడే కొమ్మూరి వేణుగోపాలరావు రచించిన 'వ్యక్తిత్వం లేని మనిషి'. ఈ నవలలోని ప్రధాన పాత్ర మృత్యుంజయురావు, ఇతను అందహీనుడు, బలహీనుడు, పిరికివాడు. మృత్యుంజయరావు వికార స్వరూపం, బలహీన శరీరం అతనిలోని ఆత్మన్యూనతా భావం ఏర్పడటానికి కారణమయ్యాయి. చిన్ననాటి నుండి కుటుంబంలోని వారు, పాఠశాలలోని తోటి పిల్లలు మృత్యుంజయరావు వికృతరూపాన్ని అసహ్యించుకునేవారు. పెరిగి పెద్దయ్యింతర్వాత కూడా పెళ్ళి చేసుకుందామని పెళ్ళి చూపులకు వెళ్ళితే పెళ్ళి కూతురు 'ఈ కోతి మొహం వాడుతప్ప ఇంకెవ్వరు దొరకలేదా' అని అపహసిస్తుంది అతణ్ణి తిరస్కరిస్తుంది ఈ సంఘటనలతో మృత్యుంజయరావు కృంగిపోయి ఆత్మన్యూనతకు లొంగిపోయి పగటి కలల్లో, తానొక అందగాడిననీ, వీరుడననీ, కళాకారుడననీ, క్రికెట్ ఆటగాడినని ఊహించుకుంటాడు.

ఒకానొక సమయంలో తానే చక్రవర్తినని భావించుకుంటాడు. తాను చాలా గొప్పవాడని, అద్భుత శక్తులున్నాయని తను ఈల వేస్తే ఆడవాళ్ళు వెంటపడుతారని, తను పెద్ద టెన్నిస్ ఛాంపియన్ వింబుల్డన్ పోటీలో హేమాహేమీలను చితగొట్టేసి వరల్డ్ ఛాంపియన్ అయి కూర్చుంటాడని లేదా క్రికెట్ ప్లేయర్ గా ఇలా పరిపరి విధాలుగా ఊహాలోకాల్లో విహరిస్తుంటాడు అంతేకాకుండా తనో పెద్ద గాయకుడని, బిస్మిల్లా ఖాన్ కూడా చిత్తయి పోయి నిష్క్రమిస్తాడనీ

పగటి కలలు  కంటుంటాడు. ఈ పగటి కలల వెనుక ఆత్మన్యూనతను అధిగమిస్తూ ఆధిక్యత కోసం చేసే ప్రయత్నం కన్పిస్తు ంది కలల్లోనే మృత్యుంజయరావు న్యూనతా భావాలనధిగమించాడు. కానీ వాస్తవ జీవితంలో మాత్రం మానసిక రుగ్మతకు లోనై ఉన్మాదవస్థలోకి మారిపోయి చనిపోతాడు.

చిన్నతనంలోని ప్రేమరాహిత్యం, కుటుంబ సభ్యుల నిరాదారణే ఆత్మన్యూనతా భావాలకు మూల కారణాలవుతాయనే ఆడ్లర్ సిద్ధాంతానికి కొలిపాక రమామణి 'వెన్నెలలో పిల్లన గ్రోవి' నవల మంచి ఉదాహరణ. ఈ నవలలోని కథానాయిక సుందరిని చిన్నతంలోనే తల్లి, పుట్టింట్లో వదిలేసి వెళ్ళిపోతుంది. తాతగారింట్లో నిరాదరణకు గురై ఆప్యాయత, అనురాగాలకు దూరమై ఆత్మన్యూనతా భావాలను మనస్సులో పెంపొందించుకుంటుంది. వైవాహిక జీవితంలో కూడా అశాంతికి గురవుతుంది. భర్తను కూడా ఆవేదనకు గురి చేస్తు ంది ఈ విధంగా బాల్యజీవితంలోని అనుభవాలే ఆత్మన్యూనతకు కారణాలవుతాయనే ఆడ్లర్ సిద్ధాంతానికి ఋజువులుగా అనేక పాత్రలు తెలుగు సాహిత్యంలో కన్పిస్తా యి

ఇలా తెలుగు సాహిత్యంలో నవలల మీద ఫ్రాయిడ్ వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం స్పష్టంగా కన్పిస్తు ంది ఈ నవలల తర్వాత వెలువడిన నవీన్ అంపశయ్య, వడ్డెర చండీదాస్ హిమజ్వాల, వినుకొండ నాగరాజు ఊబిలో దున్న మొదలైన నవలల మీద ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాల ప్రభావం కన్పిస్తు ంది నవలల్లోనే కాకుండ కథలో కూడా ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావం కనిపిస్తు ంది ప్రస్తు త అంశం కథల్లో మనోవిశ్లేషణ కావున వీటి గురించి విపులంగా చర్చించడం అవసరమని భావిస్తు న్నాను

# 3. తెలుగు కథలలో మనోవిశ్లేషణ ఆవిర్భావం

**3.1. తెలుగు కథ పరిచయం** : సంసార విష వృక్షమునకు అమృత ఫలములు రెండు. ఒకటి సత్సాంగత్యం. మరొకటి సత్సాహిత్యం అని సూక్తి కన్పిస్తుంది సాహిత్యం లేని వ్యవస్థను ఊహించగలమా? అక్షరం పదమై, పదం పాటై , పద్యమై సహృదయులకు అలరిస్తూ ఉంటుంది. ప్రపంచ సహిత్యాన్ని గమనిస్తే అత్యుత్తమ సాహిత్య రూపం (చందోబద్ధ) కవిత్వమే. ఆ తర్వాత స్థానం మాత్రం కథకే దక్కుతుందని చెప్పవచ్చు. ‘సంస్కృతంలో కథ అనే ధాతువుకు చెప్పడం అనే అర్థం కనిపిస్తుంది దాని నుండి పుట్టిందే కథ శబ్దం’ (పోరంకి దక్షిణా మూర్తి, 2009. పుట : 59)

ఈ భూమ్మీద మానవుడి సృష్టి జరిగినప్పటి నుండి కథలు చెప్పుకోవడం ప్రారంభమై ఉంటుంది. కొంత మంది వ్యక్తులు ఒక చోటికి చేరి ఏయేవో కబుర్లూ, ముచ్చట్లూ చెప్పుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఏదో ఒక ఆసక్తికరమైన సంఘటనను గూర్చి ఎవరో ఒకరు చెపుతుంటే మిగతావాళ్లు వింటుంటారు. నిజంగా జరిగిన ఒక సంఘటనను గూర్చి చెపుతున్నపుడు ఆ చెప్పేవారు ఆ సంఘటనను తన కల్పనకు కూడా కొంత జోడిస్తారు అలా ఒక నిజమైన సంఘటనకు కొంత కల్పనను జోడించడం వలననే కథలు ఆవిర్భవించాయని అర్థమవుతుంది. అంతే కాకుండా నాగరిక సమాజం అభివృద్ధి చెందిన కాలంలో కూడా ఆదిమ మానవులు కథలు చెప్పుకునే ఉంటారు.

“ఆదిమ మానవులు వాన కురుస్తున్న రోజుల్లోనో, వెన్నెల రాత్రుల్లోనో, కథలు చెప్పుకొని కాలక్షేపం చేసి ఉండవచ్చు. ఆదిమ మానవులు కొండ గుహల్లో కనిపించే చిత్రకళ కన్నా కథలు చెప్పటం ప్రాచీన కళ కావచ్చు అంటారు.” వల్లంపాటి వెంకట సుబ్బయ్య (వెంకట సుబ్బయ్య వల్లంపాటి. 2008, పుట 1)

పాశ్చాత్య దేశాల్లో బొకేషియా కథలూ, అరేబియాన్ దేశాల్లో అరిబియాన్ రాత్రుల కథలూ, భారతదేశంలో పంచతంత్ర కథలూ, భట్టి విక్రమార్క కథలూ, మదన కామ రాజు కథలూ, శుక సప్తతి కథలూ, కాశీ మజిలీ కథలూ ఎంతో ప్రసిద్ధి పొందాయి. అయితే నేటి కథ ఈ ప్రాచీన కథలోంచే నేరుగా పుట్టిందని చెప్పటానికి వీల్లేదు. ప్రాచీన కథల్లో ఒక సంఘటన తర్వాత మరో

సంఘటనను చెప్పుకుంటూ పోవడమే తప్ప పాత్రల మనస్తత్త్వంగానీ, ఇలా జరగటానికి అవకాశముందా? లేదా? అన్న వాస్తవికతాంశం గురించి గానీ, పట్టింపు ఉండేది కాదు. ఈ ప్రాచీన కథలో కథ ముఖ్యంగానీ ఆ కథను చెప్పడంలో రచయిత చూపించే నైపుణ్యం ముఖ్యం కాదు.

అనగా ప్రాచీన కథల్లో శిల్పానికి ప్రాముఖ్యం ఉండేది కాదు. ప్రాచీన కథల్లో ఎంత అవాస్తవిక సంఘటన అయినా జరగవచ్చు. ఏదో ఒక నీతిని చెప్పడం ప్రాచీన కథల్లో ప్రధాన అంశంగా కన్పిస్తు ండేది ఈ కారణం చేతనే కథకు కాళ్ళు లేవు. - ముంతకు చెవులు లేవు. అనే సామెత పుట్టి ఉంటుందని ఇక్కడ ప్రస్తా వించుకోవచ్చు ఈ సామెతను గూర్చి పోరంకీ దక్షిణా మూర్తి 'కల్పిత కథల్లో వాస్తవికతకు ప్రత్యక్ష ప్రమాణాలకం తావు లేదు' అన్నదే ఈ సామెతకు అర్థం అంటారు. కథకు కాళ్ళు లేవు అనడంలో ఉద్దేశ్యం కథ నిజంగా జరిగిందని అనుకోవడానికి వీల్లేదని కానీ ఆధునిక కథను చదివినప్పుడు పాఠకుడు ఇలా జరగటానికి అవకాశం ఉందని గ్రహించాలి.

ఆధునిక కథల్లో పాత్రల మనస్తత్త్వం ముఖ్యం. ప్రాచీన కథలో తక్షణత్త్వం సమకాలీనత కాదు. కానీ ఆధునిక కథలో తక్షణత్త్వం మనస్తత్త్వం చాలా ముఖ్యం. తక్షణత్త్వం అంటే కథ ఇప్పుడు ఈ క్షణం జరుగుతున్నదన్న భావం పాఠకుడికి కలగాలి. అలాగే సమకాలీనత అంటే కథ ఈనాటి సమాజానికి దర్పణంగా ఉండాలి.

ప్రాచీన కథల్లో దేశ కాలాలు ముఖ్యం కాదు. కానీ ఆధునిక కథల్లో దేశ కాలాలు స్పష్టంగా ఉండాలి. కథ ఏ దేశంలో, ఏ ప్రాంతంలో జరుగుతుందో రచయిత చెప్పాలి. అంతే కాకుండా కథ ఎప్పుడు జరుగుతుంది అనేది స్పష్టం చేయాలి. కథను మనం చదువుతున్న కాలంలోనే జరుగుతుదన్నదా? లేక కొన్ని సంవత్సరాల క్రితం జరిగిం దా? అన్న విషయాన్ని కథా రచయిత స్పష్టం చెయ్యాలి.

వల్లపాటి వెంకట సుబ్బయ్య గారు అనట్టుగా ప్రాచీన కథల్లో సాధారణీకరణం చెయ్యడం వల్ల కథల్లో తక్షణత్త్వం సమకాలీనత ఉండవు. ఈ రెండు గుణాలు ఆధునిక కథకు ప్రాణం. ప్రాచీన కథా సాహిత్యం బృహత్కథ చాలా ప్రఖ్యాతమైనది. పోరంకి గారు భారతీయ కథాసాహిత్యానికే కాకుండా ప్రపంచ కథా సాహిత్యానికే తల మానిన అనతగ్గ మహాగ్రంథం బృహత్కథ. దీనిని

రచించారు గుణాఢ్యుడు. పూర్వం సంస్కృత కథాసాహిత్య గ్రంథాల్లో రెండు రకాలుగా స్పష్టంగా కనిపిస్తా యి

1. మనోరంజన ప్రధానమైనవి

2. నీతి ప్రధానమైనవి

కథా సరిత్సాగరం, భేతాళ పంచవంశతిక, సింహాసన ద్వాత్రింశిక వంటివి మనోరంజన ప్రధానమైనవి. శుక సప్తది కథలూ, పంచతంత్ర కథలూ నీతి ప్రధానమైనవి. మొత్తం మీద ప్రాచీన కథా సాహిత్యాన్ని పరిశిలిస్తే ప్రపంచ కథా సాహిత్యంలో భారతదేశానికి అగ్రస్థానమే ఉందని అర్థమవుతుంది.

తెలుగులో కథ ఎప్పుడు పుట్టింది అన్న విషయాన్ని కూలంకషంగా పరిశీలించిన పోరంకి దక్షిణా మూర్తి మొదట్లో కథలు "మౌకిక కథలు ఉండేవని, తర్వాత గేయ రూపంలో ఉండేవని, తర్వాత వచన రూపంలోకి మారాయని అంటారు". అయితే ఆధునిక తెలుగు కథకు బీజం భారత దేశంలోకి ఇంగ్లీషు వారి రాకతోనే మొదలయిందని పోరంకి దక్షిణా మూర్తి పేర్కొన్నారు. దేశంలో ఇంగ్లీషు వాళ్లు వచ్చి స్థిరపడ్డాక వాళ్ల పాఠశాలలు, కళాశాలలు, ముద్రణ శాలలు ఏర్పాటయ్యాయి. పాలక ఉద్యోగులు తెలుగు భాష నేర్చుకోవలసిన అవసరం ఏర్పడింది. అందువల్ల తెలుగులో సులభంగా అర్థమయ్యే వచన శైలిలో కథా గ్రంథాలు వెలువరించవలసిన అవసరం ఏర్పడింది.

మొదట్లో సంస్కృతంలోనూ, ఇతర భాషలోనూ, వెలువడిన కథలు అనువాదకథలే ఎక్కువగా వెలువడ్డాయి. తెలుగులో మొట్ట మొదటి ఆధునిక కథను రంచించిన వారు గురజాడ అప్పారావనే చెప్పాలి. కథ, కథానిక అనే రెండు మాటలు ఈ రోజుల్లో పర్యాయ పదాలూ గానే చెలామణి అవుతున్నాయి. కానీ కొందరు విమర్శకులు ఈ రెండింటి మధ్య కొంత వ్యత్యాసం ఉందంటున్నారు. పోరంకి దక్షిణా మూర్తి కథ, కథానికలను గురించి ఇలా పేర్కొంటారు. "ఒక నిర్ధిష్ట సాహిత్య ప్రక్రియగా రూపొందించిన ఆధునిక వచన రచన విశేషం కథానిక. మామూలు కథ కంటే ఇది సునిశితం, సూక్ష్మతరం. ప్రతి కథానికా కథే కానీ ప్రతి కథ కథానిక కాదు. కథ విషయ ప్రధానమైతే, కథానిక శిల్ప ప్రధానం. రచయిత ఏం చెప్పాడన్నది రెండింటికీ వర్తిస్తుంది కానీ ఎలా చెప్పాడన్నది కథానికకే వర్తిస్తుంది కథ ముడి వజ్రం. కథానిక సానబెట్టిన వజ్రం. దీని అందం దానికి లేదు. దీని పనితనం దాంట్లో లేదు".

ఈ విషయం మొట్టమొదలు గుర్తించిన వాడు గురజాడ వెంకట అప్పారావు (1862 - 1915) విజయనగరం రాచవారి కొలువులో ఉంటూనే జనం మీదే చూపు నిలిపి, జనం పైనే చెవి ఒగ్గి, జనంలోనే తనను చూసుకుంటున్న అప్పారావు ఆధునిక ఆంధ్రసాహితీ రంగంలో నవ శకోదయానికి నాంది పలికాడు. శిష్ట వ్యవహారిక లో మొట్టమొదటి నాటకం రాసిన ప్రతిష్ట ఆయనిది. ఆయనే తెలుగు కథానికకు ఆదిపురుషుడు కావడం అంతకన్న విశేషం. (దక్షిణామూర్తి పోరంకి, 2009. పుట 103).

తెలుగు భాషలో కథ సాహిత్యం ఎంతో పురాతనమైనదే అయినా ఆధునికార్థంలో కథానికకు ఎనిమిది, తొమ్మిది దశాబ్దాల వయస్సు. తెలుగు సమాజానికి కొత్త అలోచన నేర్పిన కథకుడు గురజాడ. అది దిద్దుబాటు తోనే అని స్పష్టం తెలుస్తు ంది గురజాడ అప్పారావు దిద్దుబాటు కథను 1910 లో రచించాడు. ఈ కథను ఆంధ్రభారతి ఫిబ్రవరి 1910 లో ప్రచురించింది. ఈ దిద్దుబాటు కథనే తెలుగులో వెలువడిన మొట్టమొదటి ఆధునిక కథగా విమర్శకులు గుర్తించారు

అయితే ఇటివలనే బండారు అచ్చమాంబ రచించిన ధన త్రయోదశి అన్న కథ గురజాడ రచించిన దిద్దుబాటు కథ కంటె ముందే 1902 లోనే వెలువడిందని, కాబట్టి తెలుగులో వెలువడిన మొట్టమొదటి ఆధునిక కథ ఈ ధనత్రయోదశే అన్న వాదన వినిపిస్తు యి. అయితే ధనత్రయోదశి కథ, దిద్దుబాటు కంటె ముందే వెలువడినప్పటికి దానికి ఆధునిక కథానికకు ఉండవలసిన లక్షణాలు లేవని కొందరు విమర్శకులు భావిస్తు నారు

దిద్దుబాటు మొట్టమొదటి కథానిక కావటానికి పోరంకి దక్షిణామూర్తిగారు మూడు కారణాలను చెప్పాడు. అవి :

1. శిల్పము
2. వస్తు వు
3. భాష.

కథా ప్రారంభం మొదలు ముగింపు వరకు కథను నడిపించటంలో రచయిత చూపే కళా నైపుణ్యమే శిల్పము. కథానికకు ఇదే ముఖ్యమైన గీటురాయి.

కథను ఎక్కడ ప్రారంభించాలి, ఎలా ముందుకు తీసుకెళ్ళాలి, ఏ ఏ పాత్రలను ఎక్కడెక్కడ ప్రవేశపెట్టాలి, వాటిని ఎలా మాట్లాడించాలి, కథను ఎలా మలుపు తిప్పాలి, ఎలా ఒక కొసమెరుపుతో ముగించాలి ? అన్న అంశాలు విషయంలో పరిపక్వతను సాధించటం ఆధునిక కథ ముఖ్యలక్షణము. దిద్దుబాటు కథలో ఈ లక్షణాలున్నాయి.

“వేశ్యా వ్యామోహంలో పడి ఇంటినీ, ఇల్లాలినీ విస్మరిస్తు న్న గోపాలరావును, చక్కదిద్దటానికి కమలిని నడిపిన ఈ కథ గురజాడ అప్పారావు ప్రతిమకు ప్రత్యక్ష సాక్ష్యము. ఇటువంటి పనితనం ఇంతకు ముందు కథల్లో లేదు. బండారు అచ్చమాంబ రాసిన ధన త్రయోదశి కథలో ఈ రకమైన లక్షణం అగుపించదని విమర్శకుల అభిప్రాయం కూడాను. దక్షిణామూర్తి పేర్కొన్న లక్షణాలను చూస్తే అర్థమౌతుంది.

ఇక రెండవ విషయం వస్తు వు సాధారణంగా భర్త చెడు దారి పట్టినప్పుడు భార్య నిస్సహాయతతో ఏడుస్తూ కూచోవడమో జరుగుతుంది. ఇందులో విశేషమేమి లేదు. అప్పారావు ప్రవేశపెట్టిన విశేషం ఏమిటంటే వేశ్యా వ్యామోహంలో పడిన భర్తను భార్య చాలా సురక్షితంగా మార్చుకోవటం ఈ కథలోని కమలిని భర్తకు కన్పించకుండానే అతనిని చక్కదిద్దుకుంటుంది.

ఇక మూడవది భాష. ఏ కాలంలో జీవించేవారు ఆ కాలానుగుణంగా ఆ కాలపు భాషలో ఆలోచించడం, రాయడం సహజం. కానీ చాలా కాలం వరకు సాహిత్యంలో జరగలేదని చెప్పవచ్చు. మాట్లాడటమనేది ఒక విధంగా ఉంటే రాయడం మరోక విధంగా ఉంది.

అయితే ఈ విధానానికి స్వస్తి పలికిన కవి గురజాడ. ఆయన ప్రజలు మాట్లాడే భాషలోనే రాయడం అనగా సాహిత్యాన్ని ప్రజల భాషలో సృష్టించటం ఇతనితో ఆరంభమైనదని చెప్పవచ్చు. తెలుగులో వ్యవహారిక భాషోధ్యమానికి గిడుగు రామ్మూర్తి పంతులు నాంది పలికితే, దానికి సాహిత్య రూపం ఇచ్చిన వారు గురజాడ. కన్యాశుల్కం తెలుగులో వెలుబడిన మొట్టమొదటి వ్యవహారిక భాషలో రాయబడిన నాటకం. అలాగే దిద్దుబాటు కథ కూడ వ్యవహారిక భాషలో రచించబడిన మొదటి కథానిక చాలా సులభ శైలిలో, నిత్యం మనం మాట్లాడుకునే భాషలో రాయడమనేది వ్యవహారిక భాష లక్షణం.

గురజాడ అప్పారావు గారు దిద్దుబాటు కథను మొదట గ్రాంధికంలో రాసి తర్వాత వ్యవహారిక భాషలోకి మార్చాడు. అచ్చమాంబ రాసిన ధన త్రయోదశి. కథలోని భాష గ్రాంధికం

చాలా కల్పితంగా ఉంటుంది. సహజత్వం పూర్తిగా కొరవడిందని చెప్పవచ్చు. ధన త్రయోదశి కథలోని ఈ వాక్యాలను చూస్తే కొంత అర్థమవుతుంది. "ధనత్రయోధశి నాటి సాయంత్రం యేడు గంటల వేళ నెటు చూచినను నానందోత్సవములతో బొంబాయి పట్టణము నిండియుండెను. నాడు దీపావళి దినమున నగునంత దిపోత్సవము లేకుండినను బ్రతి గృహమునందును ఆ గృహము యొక్క యాకారమును సౌందర్యమును నితరులకు చూపగల్గిన దీపమాలికలు వెలుగుచునే యుండెను..." (రామరావు కాళీపట్నం , పుట 5 )

ఇలా కథంతా గ్రాంధిక భాషలో చాలా కల్పితంగా సాగుతుంది. కథానికలో అవసరమైన వర్ణనలు ఉండకూడదు. కానీ ఈ కథలో అలాంటి వర్ణనలు చాలా ఉన్నాయి. ఈ కథలోని సంభాషణలు కూడా గ్రాంధికంలోనే రాయబడి అత్యంత కృతకంగా కన్పిస్తా యి అలాగే ఈ కథలో రచయిత ఏం చెప్పదలచుకున్నారో ఓ పట్టానా అర్థం కాదు. ఈ కారణాల చేత 1910 లో గురజాడ అప్పారావు రచించిన దిద్దుబాటు కథనే తెలుగులో వెలువడిన మొదటి ఆధునిక కథనం అని విమర్శకులు భావిస్తు న్నా రు

"ఇంతటి సమైక్య దృష్టి సమకాలిత భావన గురజాడ అప్పారావు, శిల్ప వస్తు భాషా శైలుల రీత్యా సమకాలికమైన పాశ్చాత్య కథానికను స్పృహలో ఉంచుకోని నిజంగా ఆణిముత్యాలే అనదగ్గ కథలు అందించాడు. ఆ తర్వాత తరాల కోసం రాచ బాటను తీర్చిదిద్దాడు. కార్యశేషం కడతేరకుండానే కథా శేషకుడయ్యాడు. ఆరోగ్యం అనుకూలించకపోయినా, అనేక రాచ కార్యాలతో తలమున కలవుతున్న ప్రాచ్య, ప్రాశ్చాత్యా భాషా సాహిత్యాల తోను, విమర్శ గ్రంధాలతోను నిరంతర సాహిత్యం యేర్పరుచుకొని స్వభాషా సాహిత్యాలు ఆధునికీకరణం మీదే చూపు నిలిపి కథా ప్రక్రియనొక కళా ఖండంగా తీర్చిదిద్దిన మహాశిల్పి గురజాడ అప్పారావు అని అంటారు పోరంకి దక్షిణామూర్తి, (దక్షిణామూర్తి పోరంకి, 2009. పుట 108).

ఇక్కడ మరొక్క విషయాన్ని కూడా చెప్పాలి, చర్చించాలి. నవలకు, కథకు మధ్య వ్యత్యాసాన్ని కూడా చర్చించాలి. కథను పొడిగిస్తే నవల అవుతుందని కొందరనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఎంతో మంది రచయితలు రాసిన కథలను చూస్తే, వారు వెలుబుచ్చిన అభిప్రాయాలను గమనిస్తే తెలుస్తు ంది

కథ, నవల - రెండు వచన ప్రక్రియలే. అయితే ప్రాచీన సాహిత్యంలో ఈ ప్రక్రియలే ప్రాచీన కథల్ని పద్యాల రూపంలో, పాటల రూపంలో చెప్పినప్పటికీ ఆధునిక కథ మాత్రం వచన ప్రక్రియ. అలాగే నవల కూడా వచన ప్రక్రియ. నవలలో కూడా కథ ఉంటుంది. కథతో పాటు ఇంకా అనేకనేక అంశాలు నవలలో ఉంటాయి. నవల పరిధి చాల విశాలమైనది, విస్తృతమైనది కూడా. ఎన్నో పాత్రలు, ఎన్నో సంఘటనలు నవలలో చిత్రించబడతాయి.

నవల కాల వ్యవధి కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. కానీ కథ ఒక పాత్రమీదనో, ఒక సంఘటన మీదనో, ఒక భావం మీదనో ఆధారపడి ఉంటుంది. కథకు, నవలకు మధ్య ఉండే వ్యత్యాసాన్నే తెలియజేస్తూ వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఇలా అంటారు. "నవల మసక చీకటి మైదానం మీద పెద్ద లైటు వేసి కనుచూపు ప్రసరించిన మేర చూపుతుంది. కథ చిన్న టార్చిలైటు వేసి జీవిత రేఖలోని ఒక బిందువును లేదా ఒక జీవిత శకలాన్ని చూపుతుంది."( వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట 2)

ముద్రణా యంత్రం ఉపయోగం 19 వ శతాబ్ధం ప్రారంభం నుండే బాగా విస్తరించిందని చెప్పవచ్చు. పత్రికల సంఖ్య కూడా బాగా పెరిగింది. పారిశ్రామికీకరణ కారణంగా ప్రజలు పల్లెటూరి నుండి పట్టణాలకు చేరుకోవడం జరుగుతుంది. సంవత్సరాల కొద్దీ కొనసాగే ధారవాహిక నవలలు మాత్రమే కాకుండా ఒకే సంచికలో పూర్తయ్యే కథల్ని కూడా పత్రికలు ప్రచురించాల్సిన అవసరం ఏర్పడింది. కథా ప్రచారానికి ఈ పరిణామం చాలా దోహదం చేసిందని గుర్తు ంచుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్యు.డి. లీవిస్ అన్న రచయిత్రి ఆధునిక కథ పుట్టుకను ప్రచారాన్ని గూర్చి ఇలా చెప్పింది. "కథకు ప్రధానమైన లక్షణమైన క్లుప్తత కేవలం రూపానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు అది 19 వ శతాబ్దపు జీవితానికీ, జీవిత దృక్పథానికి సాహిత్యరూపం జీవితంలోని ఒక ముక్కను తీసుకొని దానిని వ్యక్తిత్వం ఇవ్వాలన్న ఆకాంక్షలోంచి కథకు రూపం వచ్చింది. అందుకే కాబోలు వేలరీషా అన్న విమర్శకులు Short story is a vision rather than a feeling పేర్కొన్నారు. (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట 9 )

**3.2. ఆధునిక తెలుగు కథ వికాసం :**

ఆధునిక తెలుగు కథ గురజాడ 1910 లో రచించిన దిద్దుబాటు తో ప్రారంభమైనదని చెబుతూ ప్రఖ్యాత విమర్శకుడు కె.వి. రమణా రెడ్డి ఇలా అన్నారు. "గారడీ వాని మామిడి చెట్టులాగా గురజాడ అప్పారావు గారు చేతిలో తెలుగు కథ అప్పటికప్పుడు మొలచి, పూచి కాచింది. సాహిత్య విషయాలలో కూడా అద్భుతాలనేవి ఉండే ఇది అలాంటిదే. మధీర సుబ్బన్న దీక్షితులు, కాశీ మజిలీ కథలు, ఎర్రమిల్లి మల్లికార్జునుడి చార్ దర్వీషు కథలు, తాతాచార్యుల కథలు వగైరా వగైరా తెలుగు వాళ్లకు కాలక్షేపాన్ని, వినోదాన్ని కలిగించే రోజులలో గురజాడ అప్పా రావు కథా రచనలో పరిపూర్ణ మైన విప్లవమే కల్గించారు. చిన్న కథ గురజాడ అప్పారావు మానసపుత్రిక." (పోరంకి దక్షిణామూర్తి, 2009. పుట: 104) ఇదే విషయాన్ని గూర్చి వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఏమన్నారో తెలుసుకుందాం.

"తెలుగు కథకు బాల్యం లేదు. తప్పటడుగుల నడక లేదు. మొదటి తెలుగు కథ (దిద్దుబాటు) నన్నయభట్టు పద్యంలో సర్వాంగ సుందరంగా అవతరించింది. రెండవ అధ్యాయంలో మనం కథకు లక్షణాలుగా అనుకున్న క్లుప్తత అనుభూతి ఐక్యత, సంఘర్షణ, నిర్మాణ సౌష్టవం చక్కగా కుదిరిన కథ దిద్దుబాటు. అనవసర వర్ణనలు గానీ ఎంత మాత్రమూ లేని క్లుప్తత ఒక చదువుకున్న ఇల్లాలు వేశ్యాలోలత్వంలోకి జారిపోతున్న తన భర్తను దారిలోకి తెచ్చుకోవాలనుకున్న కథాంశం మీదనే దృష్టి నిలిపిన అనుభూతి ఐక్యత, భర్త మనసులో మంచి చెడ్డల మధ్య జరిగిన సంఘర్షణ, నాటకీయంగా ప్రారంభమై ఒకే సూత్రం మీద నడిచి, కోసమెరుపుతో అంతమయ్యే నిర్మాణ సౌష్టవమూ దిద్దుబాటు కథలో సహజంగా కుదిరాయి. (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట 104 - 105). గురజాడ తర్వాత ఆధునిక తెలుగు కథను ముందుకు తీసుకెళ్ళిన మహామహులెందరో వున్నారు. అలాంటి వాళ్ళలో ముందుగా చెప్పుకోవల్సిన కథకుడు శ్రీపాద సుబ్రహ్మణ్మశాస్త్రి

శ్రీ పాద సుబ్రహ్మణ్మ శాస్త్రి గారు వ్యక్తిగానే కాక రచయితగా కూడా గోప సహృదయులు. కథా రచయితలలో నేటికి మొదటగా గుర్తు చేసుకోవలసిన వారు. ఆయన రచనలన్ని కూడా తెలుగు వాసన గుబాళిస్తు ంది తెలుగు జీవితం వ్యవహారిక తెలుగు భాషలోని అంద చందాలు. అతి సుందరమైన సంవాద ధోరణి. ఇవి వీరి రచనలో ప్రత్యేకతలు. వల్లంపాటి వెంకట సుబ్బయ్య

చెప్పినట్టు శ్రీపాద విదేశీ ప్రభావాలు మచ్చుకైన కనిపించని "అచ్చమైన తెలుగు కథ రచయిత. అతని మీద ప్రభావం నెరపిన వారు వీరేశలింగం, గురజాడ. శ్రీపాద - వీరేశలింగం నుంచి వస్తువున్నా గురజాడ నుంచి ప్రక్రియను గ్రహించాడు." (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట 106).

ఆ రోజులలో విస్తృతంగా కథలు రాసిన వారిలో ప్రముఖులు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి కలకండ వ్యవహారిక భాషలో గ్రామీణ మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబీకుల జీవితాన్ని, వారి నమ్మకాలను, మూఢ నమ్మకాలను, దురభిప్రాయాలను, జ్ఞానం అనే ముసుగులో అజ్ఞానాన్ని వెలికితీసి సంస్కరణ దృష్టితో రాసిన కథలు చదవడం గొప్ప అనుభవం. శ్రీపాద కథలకు కథాస్థలం గోదావరి తీరం. పాత్రలు ప్రధానంగా మధ్యతరగతి శ్రోత్రీయ బ్రాహ్మణులు. కథా వస్తువులు వితంతు వివాహం, మూఢాచార నిరసన, సాంసారిక జీవితంలోని మాధుర్యం, స్త్రీ స్వాతంత్రియం, విలువల పతనం మొదలైనవి.

కథా శిల్పంలో శ్రీపాద చేసిన ప్రయోగాల్లో ప్రధనమైనవి నాటకీయ పద్ధతిలో కథను నడపడం. రచయిత ఎక్కడా జోక్యం చేసుకోకుండా పాత్రల మధ్య నడచే సంభాషణల ద్వారా కథను నడపడం శ్రీపాద ప్రత్యేకత. కథల్లో ఇంత నాటకీయ శిల్పాన్ని పోషించిన మరో తెలుగు రచయిత మనకెవరూ కనిపించరు. అలాగే వ్యవహారిక భాషో్య ద్యమాన్ని - గురజాడ తర్వాత సాహిత్యంలోకి విస్తృతంగా తీసుకెళ్ళిన రచయిత శ్రీపాద వారే.

ఆ తర్వాత తెలుగు కథా సాహిత్యంలో చింతాదీక్షితులు గారు వ్యక్తిగతంగా సంప్రదాయవాది అయినా, ఆయన దానిని గుడ్డిగా నమ్మలేదని చెప్పవచ్చు. తన కళ్ళముందు జరిగిన, జరుగుతున్న యథార్థ సంఘటనలను తీసుకొని కథ ఇతివృత్తాలుగా మలచినారని చెప్పవచ్చు. మధ్యతరగతి బ్రాహ్మణుల కుటుంబ జీవితానికి మాత్రమే సంబంధించిన ఇతివృత్తాలు పరిమితమై ఉన్న రోజులలో అట్టడుగు సమాజానికి చెందిన గిరిజన జీవిత నేపథ్యాన్ని తీసుకోని రాయడం తొలితరం కథకులు చింతాదీక్షితులు. మొట్ట మొదటి సారిగా గిరిజనుల్ని గూర్చి, సంచార జాతుల వారిని గూర్చి కథలు రాసిన రచయిత చింతాదీక్షితులు. ఆయన రాసిన సుగాలీ కుటుంబం, దాసరి పాట, చెంచురాణి, అన్న కథలో గిరిజనులే ప్రధాన పాత్రలు. వీటిలో సుగాలీ కుటుంబం (1921) తెలుగులో వెలువడిన మొట్టమొదటి కరువు కథ కూడా. మైదాన ప్రాంతంలో నివసిస్తూ అడవి మీద ఆధారపడి జీవించే ఒక కుటుంబం జీవితం ఈ కథలో చిత్రించబడింది.

ఇక ఆనాటి సాహిత్య లోకంలో మేరు నగ సదృశుడు విశ్వనాథ. అటు పద్యం, ఇటు గేయం, అటు పాట, ఇటు వచనం, ఇలా అలవోకగా మహాకావ్యాలు. చిన్న కావ్యాలు, నవలలు, నాటకాలు, పీఠికలు, కథలు రాశిగా పోసిన ఒక అక్షర సవ్యసాచి విశ్వనాథ. ఏ ప్రక్రియ ప్రవేపెశట్టిన ఔరా అనిపించే ప్రతిభాశాలి. ఆ యుగం కవి పండితులలో అక్షర పూజారులలో అపూర్వమనిపించే పలుకుబడి సంబంధించిన కీర్తి ప్రదాత. ఆ కాలంలో సాహిత్యం పై విశ్వనాథ ప్రభావం అంత ఇంత కాదు. అతనంటే పడని వారు కూడా తుడిచివేయలేనంత గాఢంగా పడిందని చెప్పవచ్చు. తెలుగు కథలోకి తాత్వికతను ప్రవేశపెట్టిన రచయిత విశ్వనాథ సత్యనారాయణ. అతని తొలినాళ్ళ కవిత్వంలో లాగే ఆయన రాసిన కథల్లో కూడా లాలిత్యమూ, మానవుని అస్తిత్వాన్ని గూర్చిన నిర్భయమైన ఆలోచనం కన్పిస్తా యి వాటితోపాటు అన్వేషణను నిష్ఫలం చేసే కర్మవాదం, ఘటన మీద విశ్వాసమూ కన్పిస్తా యి వీరు రాసిన చిన్న కథల సంపుటం. అందులో నీ ఋణం తీర్చుకున్న, తిరోదనం, జీవుడి కష్టం, ఏమి సంబంధం, మొదలైనవి విశ్వనాథ రాసిన ముఖ్యమైన కథలు.

విశ్వనాథ ప్రధానంగా కవిగానే చెప్పవచ్చు. ఎందువల్ల అంటే ఆయన చాలా తక్కువ కథలు రాశారు. తెలుగు కథ సాహిత్యంలో కొన్ని వందల కథలు రచించి గొప్ప సంచలనాన్ని సృష్టించిన గొప్ప కథాకుడు చలం. విశ్వనాథ చలం సమకాలికులే కానీ ఇద్దరి మార్గాలు పూర్తిగా భిన్నమైనవి.

ఆ తరవాత చెప్పుకోదగిన వారు చలం. చలం అనబడే గుడిపాటి వెంకట చలం. తెలుగు కథా రచయితలలో అసదృశుడు. యుగకర్త అనదగిన వాడు. తన నవలలతోనే కాక కథలతోనూ ఆంధ్ర సమాజంలో అలజడి సృష్టించిన కవి చలం. ఎక్కడా రాజీ గుణం లేదు. తగదా పడటమే యిష్టం. నిజజీవితంలో మౌనం ఉండిన రచనలో మాత్రం అక్షరమే ఆయుధం. అసలు తన పేరు చలం అనీ చెలం అనీ రాసుకోవడంలోనే ఉంది విప్లవ దృష్టి అంతా. ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు క్రీడింతురు.. ఎచ్చట స్త్రీలు పూజింపబడరో అచ్చట అన్ని పనులు ఫల శూన్యములగును. అని స్మృతులలో చెప్పబడినా మన సమాజంలో స్త్రీల గతి తరతరాలుగా అధోగతిగానే ఉంది. వారి శరీరాలే కాదు. ఆత్మలకు కూడా స్వేచ్ఛ లేకుండా కలకాలం అణచబడడం జరిగింది. అటువంటి దురావస్థను చలం రచనల ద్వారా ఎంతో మార్పు సమాజంలో వచ్చిందని ఒప్పుకోక తప్పదు.

విశ్వనాథది సనాతన హైందవ సిద్ధాంతమైతే, చలానిది పాశ్చాత్య భావాలతో ప్రభావితమైన ఆధునిక సిద్ధాంత హైందవ సమాజం స్త్రీల వ్యక్తిత్వాలను మెదగనీయకుండా అణచివేసిందని చలం

భావించాడు. స్త్రీల స్వేచ్ఛ కోసం, ముఖ్యంగా స్త్రీల లైంగిక స్వేచ్ఛ కోసం చలం తన కథల ద్వారా నిరంతర పోరాటం చేశాడు. అంతే కాకుండా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం, లైంగిక స్వాతంత్ర్యం ఉండాలని, ప్రేమించిన వ్యక్తితో లైంగికంగా కలిసే హక్కు స్త్రీకి ఉండాలని చలం భావించాడు. చలం రచించిన చాలా కథల్లో ఈ భావాలే వ్యక్తమవుతాయి ప్రేమ, స్వేచ్ఛ అనే అంశాలకు చలం చాలా ప్రధాన్యం ఇచ్చాడు. శిల్ప పరంగా చలం రచించిన కథల్ని పశీలిస్తే ఆయన చాలా కథల్ని ఉత్తమ పురుషలో చెప్పడం గమనిస్తాం అలాగే నల్గురు స్వేహితులు ఒక చోట చేరి తమ తమ అనుభవాలను ఫ్లాష్ బ్యాక్ లో చెప్పుకోవడమే ఒక కథగా రూపొందటం కూడా చూస్తాం స్త్రీల, పురుషుల శృంగార అనుభవాన్ని ఓ పువ్వు, ఓ తుమ్మెదలు లైంగికంగా కలుసుకోవడం ద్వారా చెప్పిన కథ ఓ పువ్వు పూసింది. అంతరార్థ కథనంగా సాగిన ఈ కథ కవితాత్మకంగా రూపొందింది. దోషగుణం, సుశీల, ఆమెత్యాగం, ఆమెపెదవులు, ఆరాత్రి మొదలైనవి చలం రచించిన కథలో కొన్ని మాత్రమే.

వల్లంపాటి వెంకట సుబ్బయ్య అభిప్రాయాన్ని పరిశీలిస్తే "వస్తు వులోనూ, శైలిలోనూ తెలుగు కథలో చలం తీసుకోవచ్చిన మార్పు విప్లవ సదృశ్యమైంది. రా.రా అన్నట్టు చలమే లేకపోతే తెలుగు కల్పన సాహిత్యం ఈనాడున్నట్టుగా ఉండేది కాదు. బహుశా కొడవటిగంటి కుటుంబరావు, గోపిచంద్, బుచ్చిబాబు, రంగనాయకమ్మ, ఓల్గా, సత్యవతి లాంటి వాళ్ళు రావడానికి మరెన్నో దశాబ్దాలు పట్టి ఉండేది". (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట: 110)

ఆధునిక తెలుగు కథను సుసంపన్నం చేసిన మరో గొప్ప కథకుడు కరుణకుమార తెలుగు రచయితల్లో కథను తప్ప మరో ప్రక్రియను స్పృశించని మొదటి రచయితగా కూడా కరుణ కుమారను చెప్పవచ్చు. "కరుణ కుమార కథలలో జీవిత విస్తృతి అంతకు ముందెన్నడూ లేనంతగా పెరిగింది. పల్లెలు, అగ్రహారాలు, మాల వాడలూ కరుణ కుమార కథల్లో కథ స్థలాలు శుద్ధశోత్రియ బ్రాహ్మణుల నుంచి, ఎరుకుల, యానాదులు, మాలలు, మాదిగలూ, ముస్లిములూ, క్రైస్తవులూ అతని పాత్రలు కుల, వర్గ సంబంధాల్లోని పీడన అతని ప్రధాన కథా వస్తు వు అంటారు. వల్లంపాటి వెంకట సుబ్బయ్య గారు". (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008, పుట : 112)

కరుణ కుమార అనే కలం పేరిట ఆయన చిరపరిచితం. వీరి అసలు పేరు కందుకూరి అనంతం. హోద గల ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ కోస్తా లోని ముఖ్యంగా పెన్నా పరీవాహక ప్రాంతంలోని క్రింది తరగతి బడుగు జీవుల నిస్సహాయ జీవితాలలోని వేదనను హృదయవిదారకంగా

జీవన పరిస్థితులను అత్యంత శక్తిమంతంగా కథలో చిత్రించిన మహా రచయిత. తన చుట్టూ ఉన్న జీవితాన్ని అత్యంత సానుభూతితో పరిశీలించి గొప్ప నిజాయితీతో చిత్తశుద్ధితో కథలుగా మలచిన మహా శిల్పి. సంఖ్యలో తక్కువే అయినా ప్రతి కథలో చీము నెత్తు రు తొణికిసలాడుతుంటాయి. ప్రతి కథ జీవవంతమైన పఠితలను అలజడి పాలు చేస్తు ంది గుండెను కరిగిస్తు ంది టార్చిలైటు, రిక్షావాలా, పశువుల కొఠం, కయ్యా-కాలువ మొదలైనవి కరుణ కుమార రాసిన కథలు. కరుణ కుమార తర్వాత చెప్పుకోవదగిన కథకుడు కొడవటిగంటి కుటుంబరావు.

మధ్య తరగతి జన జీవనాన్ని ముడి సరుకుగా తీసుకుని రకరకాల వస్తు వులతో రకరకాల పాత్రలను సృష్టిచింన గొప్ప కథకుడు కొడవటి గంటి కుటుంబరావు. ఈయన 300 లకు పైగా కథల్ని రచించాడు. ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, వివాహ సమస్యలు, రాజీపడలేని భార్యభర్తల సమస్యలు, వైయక్తిక సామాజిక సమస్యలు అనేక కోణాల నుండి ఈయన కథల్లో ప్రతి ఫలిస్తా యి

తెలుగు కథానికకి వస్తు సంచయనంలో ఈయన చూపినంత వైవిధ్యం మరొకరు చూపించలేదు. శాస్త్రీయమైన అవగాహన ఈయన ఎంపికకు వన్నె తెచ్చింది అంటారు. పొరంకి దక్షిణామూర్తి, కురిపి, అనుమానం, నువ్వులూ-తెలకపిండి, లేచిపోయిన మనిషి, పెళ్ళి చెయ్యకుండా చూడు, మొదలైనవి కొడవటి గంటి కుటుంబరావు రచించిన కథలో కొన్ని.

కథానిక శిల్పంలోనూ, వస్తు వులోనూ కొత్తదనాన్ని చూపించిన మరో గొప్ప రచయిత గోపిచంద్. గోపిచంద్ కూడా 300 లకు పైగా కథల్ని రచించాడు. ప్రారంభంలో చలంతో ప్రభావితుడైన గోపిచంద్ పతివ్రత అంతరంగం లాంటి కథల్ని రచించాడు. సిగ్మండ్ ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సూత్రాల ప్రభావం కూడా గోపిచంద్ మీద కన్పిస్తు ంది పతివ్రత అంతరంగం కథలో పైకి పతివ్రతగానే కనిపించే స్త్రీ అంతశ్చేతనలో జరిగి లైంగిక సంఘర్షణను ఈకథలో గోపిచంద్ చిత్రించాడు.

కొంత కాలం తర్వాత చలం ప్రభావం నుండి బయటపడిన గోపిచంద్ సామాజిక సమస్యల్ని చిత్రిస్తూ ధర్మ వడ్డీ, తండ్రులూ - కొడుకులు, మమకారం లాంటి కథలు రచించాడు. బడుగు జీవుల వ్యథల్ని కథానికగా మరో గొప్ప రచయిత చాసోగా పేరు గాంచిన చాగంటి సోమయాజులు. "మార్క్సిజాన్ని కథ సాహిత్యంలోకి ప్రవేశ పెట్టింది నేనే అని చాసో సగర్వంగా చెప్పుకున్నాడు.

కుంకుడాకు, ఎంపు, లేడి కరుణాకరం, బంగపాటు మొదలైనవి చా. సో రాసిన గొప్ప కథలు. సంఖ్యలో చాలా తక్కువ కథలే రాసినప్పటికీ రాసిన ప్రతి కథలోనూ గొప్ప వైశిష్ట్యాన్ని చూపించిన రచయిత చాసో.

శిల్పం మీది ప్రత్యేక శ్రద్ధతో పాత్ర చిత్రీకరణ ముఖ్యంగా పాత్రల అంతరంగిక చిత్రణ లక్ష్యంగా కథలు రాసిన రచయిత పాలగుమ్మి  పద్మ రాజు తెలుగు కథకు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టిన కథ రచయిత పాలగుమ్మి పద్మ రాజు రచించిన గాలివాన కథకు ద్వితీయ బహుమతి లభించింది. రావు గారి లాంటి ఆర్థికంగా ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తికీ బిచ్చం అడుక్కొని బతికే ఒక నిరుపేద స్త్రీకి మధ్య చాలా విచిత్రమైన పరిస్థితిలో గాలివాన బీభత్సాన్ని సృష్టించినప్పుడు ఏర్పడిన అనుబంధాన్ని గాలివాన కథలో పాలగుమ్మి పద్మ రాజు అద్భుతంగా చిత్రించాడు.

పాత్రల అంతరంగంలో చెలరేగే సంఘర్షణల్ని చిత్రిస్తూ గొప్ప కథలు రచించాడు బుచ్చిబాబు. ఆధునిక కథను కలకాలం నిలిచే కళాఖండంగా మలచిన గొప్ప కథకుడు బుచ్చిబాబు. సిగ్మండ్ ఫ్రాయిడ్ మనోవిశ్లేషణ సిద్ధాంతాలతో ప్రభావితుడైన బుచ్చిబాబు తన పాత్రల బాహ్య స్వరూపాల మీదనే కాకుండా వారి అంతరంగ జగత్తు మీద తన దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించాడు. తెలుగులో మనోవిశ్లేషణతో కూడుకున్న చాలా కథలు వెలువడటానికి మార్గ దర్శకుడు బుచ్చిబాబే అని చెప్పాలి. చైతన్యస్రవంతి శిల్పానికి మనోవిశ్లేషణకు చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. చైతన్యస్రవంతి పేరుతో ఆయన రచించిన కథలో గొప్ప ప్రయోగాత్మకత కన్పిస్తు ంది నిరంతరత్రయం, ఆశాప్రియ, మేడమెట్లు, అరకులోయలో కూలిన శిఖరం, నన్ను గురించి కథవ్రాయవు మొదలైన కథల్ని బుచ్చిబాబు రచించాడు.

సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాల్ని చిత్రిస్తూ రా. వి శాస్త్రి గొప్ప కథలు రచించాడు. విశాఖపట్నంలో న్యాయవాదిగా స్థిరపడిన రా.వి శాస్త్రి కథలో న్యాయ స్థానాలకొచ్చే ధీనుల, హీనుల బాధల, గాథలు మనకు దర్శనమిస్తా యి ఆయన రచించిన ఆరుసారో కథలు, ఆరు సారాకథలు చాలా ప్రసిద్ధి వహించాయి.

కథ శిల్పంలో రా.వి శాస్త్రి చేసిన ప్రయోగాలు పోయినన్ని పోకడలూ ఎవరు చేయలేదు. 1949 ప్రాంతంలో కథ రచనకు సీరియస్ గా ప్రారంభించినప్పటి నుంచి రా. వి శాస్త్రిలో కొత్తగా చెప్పాలన్న తపన ఉంది. మెరుపులాంటి చిన్నచిన్న వాక్యాల్ని రాయటం ఒక్కొక్క వాక్యాల్ని

ఒక్కొక్క పేరాగా రాయటం రా. వి శాస్త్రి ప్రారంభించిన పద్ధతే. జరీ అంచు తెల్ల చీర, విలువలు, మెరుపు మెరసింది మొదలైన కథలో ఈ శైలిని రా.వి శాస్త్రి కథనానికి కాకుండా పాత్రల అంతరంగ చిత్రణ కూడా చాలా చాకచక్యంగా ఉపయోగించాడు. మితంగా పాత్ర ఆత్మ విశ్లేషణకు చైతన్యస్రవంతి రూపంలో ప్రవేశపెట్టాడు అంటాడు వల్లంపాటి వెంకట సుబ్బయ్య.

సంఖ్యలో కొద్ది కథలే రాసినప్పటికీ తెలుగు కథా సాహిత్యం మీద గొప్ప ప్రభావాన్ని కల్గించినాడు కాళీపట్నం రామారావు. ఆయన రాసిన యజ్ఞం కథ మీద జరిగినంత చర్చ మరే ఇతర తెలుగు కథ మీద కూడా జరగలేదంటారు. రా.వి శాస్త్రి కథలో కథ స్థలం విశాఖపట్నం అయితే కాళీపట్నం రామారావు కథల్లో శ్రీకాకుళం ఉత్తరాంధ్ర ప్రాంత జీవితాన్ని తన కథల్లో గొప్పగా చిత్రించిన రచయిత. యజ్ఞం, చావు, శాంతి మొదలైన కథలు తెలుగు కథ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

వీరే కాకుండా మల్లాది రామకృష్ణ శాస్త్రి, జి.వి కృష్ణారావు, భాస్కర భట్ల కృష్ణారావు, బాలగంగాధర్ తిలక్, మునిపల్లె రాజు, ఆర్.యస్ సుదర్శనం, మధురాంతకం రాజారాం, బీనాదేవి, అబ్బూరి ఛాయదేవి, అంపశయ్య నవీన్, శ్రీపతి, కేయ విశ్వనాథ రెడ్డి, అల్లం శేషగిరి రావు, సింగమనేని నారాయణ, సత్యవతి, రంగనాయకమ్మ, ఓల్గా, అల్లంరాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి బి.యస్ రాములు, స్మైల్, పతాంజలి శాస్రి, చన్ర వేణు మొదలైన ఎందరో కవులు ఆధునిక తెలుగు కథను సుసంపన్నం చేశారు.

### 3.3. ఆధునిక తెలుగు కథలో మనోవిశ్లేషణాత్మక ఆవిర్భావం :

మనో విశ్లేషణ అనేది మనస్తత్వశాస్త్రంలో 20 వ శతాబ్దపు ప్రారంభంలో సిగ్మండ్ ఫ్రాయిడ్ చే ప్రసరించబడిన నూతన సిద్ధాంతం. ఈ సిద్ధాంతం ఆనాటి రచయితల్ని గాఢంగా ప్రభావితం చేసింది. మానవుడు మనస్సును లోతుగా అధ్యయనం చేయడానికి ఈ మనో విశ్లేషణ సరదాలు చాలా దోహదం చేశాయి. పాత్రత మనస్సు పొందే వివిధ గతుల్ని, అనుభూతుల్ని వివిధ సంవేదల్ని సాధ్యమైనంత వాస్తవికంగా చిత్రించటమే రచయితల - ముఖ్యంగా కథకుల, నవలాకారుల లక్ష్యం కాబట్టి రచయితలకు ఫ్రాయిడ్ ప్రవచించిన మనో విశ్లేషణ సూత్రాలు తీవ్రంగా ప్రభావితం చేశాయి.

మానవ ప్రకృతిని గూర్చి పూర్వం ఉన్న కొన్ని అభిప్రాయాల్ని తెలుకుంటే ఆ అభిప్రాయాల్ని మనోవిశ్లేషణ ఎలా మార్చివేసిందో మనకర్థమౌతుంది.

మానవ ప్రకృతి మానవుని చుట్టూ ఉండే పరిసరాల చేత, పుట్టి పెరిగిన పరిస్థితుల చేత ఆధారపడి నిర్ణయమౌతుందని మన పూర్వులు అనుకునేవారు. దీనినే ఎమిలిజోలా అనే ఫ్రెంచ్ రచయిత నాచురలిజమ్ (Naturalism) పేరుతో తన అనేక నవలల ద్వారా ప్రచారం చేశాడు. అలాగే ప్రపంచంలోని చెడుకంతటికీ సమాజంలో పాతుకుపోతున్న కొన్ని సంప్రదాయాలు మూఢ విశ్వాసాలు కారణమని, అలాంటి సమాజాన్ని సమూలంగా మార్చివేసి స్వచ్ఛమైన మానవ విలువలతో నిండిన కొత్త సమాజాన్ని, స్థాపిస్తే మానవుడు హాయిగా బతకగలడని ఉదారవాదులు (liberals), భావవాదులు (Romanticist) భావించేవాళ్ళు. ఇంకా చెడుకంతటికి కారణం సమాజమే. సమాజాన్ని మార్చివేస్తే సమస్యలన్ని పరిష్కారమవుతాయి అనుకునేవాళ్ళు. తరతరాలుగా రాజ్యమేలిన ఈ భావ జాలాన్నీ సిగ్మండ్ ఫ్రాయిడ్ మార్చి వేశాడు.

చెడు అనేది సమాజంలో కాదు మనిషి మనస్సులో ఉంది. ప్రతి మానవుడిలోనూ కొంత మంచి ఉంటుంది కొంత చెడు ఉంటుంది. నూటికి నూరు పాళ్ళు మంచి మనుషులు గానీ, చెడ్డ మనుషులు గానీ ఉండరు. మనిషి అనే వాడు మంచి, చెడుల కలయికే. మార్చాల్సింది మనిషిని - మనిషి మారితే సమాజం కూడా మారుతుంది అన్నది ఫ్రాయిడ్ సిద్ధాంతం. ఫ్రాయిడ్ సూచించిన, ప్రతిపాదించిన మనో విశ్లేషణ సిద్ధాంతాలతోపాటు, ఫ్రాయిడ్ శిష్యులైన ఆడ్లర్, యూంగ్ ల సిద్ధంతాలను కూడా మొదటి అధ్యాయంలో సమగ్రంగా వివరించాను.

ఈ అధ్యాయంలో తెలుగు కథలో మనోవిశ్లేషణ ఆవిర్భావం గురించి తెలుసుకుందాం.

తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ సూత్రాల ప్రభావం 1940 నుండి కన్పిస్తుంది అంతకు ముందు ఈ సూత్రాల ప్రభావం చలం లాంటి రచయిత మీద కొంత వరకు కన్పిస్తుంది చలం రాసిన చాలా కథల్లో స్త్రీ పురుషుల మీద సెక్స్ ప్రభావం ఎంత బలంగా ఉంటుందో చిత్రీకరించబడింది. సెక్స్ ను అణచుకోవడం వల్ల కల్గే దుష్ఫలితాల్ని కూడా చలం చిత్రీకరించాడు. ఇలా చలం రాసిన అనేక కథల మీద ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది సెక్స్ కోరికల్ని అణచివేయ్యకూడదని, ఒకరికొకరు ఇష్టపడ్డప్పుడు స్త్రీ పురుషులు స్వేచ్ఛగా సెక్స్ లో పాల్గొనవచ్చనన్న సందేశమే చలం కథలన్నింటిలోనూ ఉంటుంది.

'ఆ రాత్రి' అన్న కథలో ఒక పురుషుడు ప్రారంభంలో ఓ తల్లితోనూ, తర్వాత ఆమె కూతురుతోనూ సెక్స్ లో పాల్గొటాడు. స్త్రీలకు లైంగిక స్వేచ్ఛ లేకపోవడం వల్లనే ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమౌతున్నాయని కూడా చలం చెప్పాడు.

అయితే చలాన్ని మనోవిశ్లేషణాత్మక కథకుడయ్యాడని చెప్పలేం. కానీ ఆ మార్గాన్ని అనుసరించిన బుచ్చి బాబులాంటి, రచయితలకు మార్గదర్శకుడని చెప్పొచ్చు. అయితే తెలుగులో మొట్టమొదటి మనోవిశ్లేషణాత్మక కథను రచించింది శ్రీ శ్రీ యే అంటే ఆశ్చర్యం కల్గుతుంది. ఆధునిక, పాశ్చాత్య సాహిత్యంలో వెలువడిన ప్రతి ప్రయోగాత్మక రచనను తెలుగు వాళ్ళకి పరిచయం చెయ్యాలని శ్రీ శ్రీ తపించే వారని తెలుస్తుంది పాశ్చాత్య సాహిత్యకారులలో తనకు బాగా నచ్చిన రచయితల్లో జేమ్స్ జాయిస్ ఒకరు.

వై.రామకృష్ణారావు అన్నట్టుగా చైతన్య స్రవంతి రచనా శిల్పానికి పితామహుడైన జేమ్స్ జాయిస్ పై శ్రీ శ్రీ కి గొప్ప అభిమానం. ఆరుద్ర ఒక సంధర్భంలో తిక్కన్న, గురజాడ, జేమ్స్ జాయిస్ లు శ్రీ శ్రీ గురువులు అని పేర్కొన్నాడు. జాయిస్ సాహిత్యాన్ని చదివి ప్రభావితుడైన శ్రీ శ్రీ తెలుగు సాహిత్యానికి చైతన్య స్రవంతి శిల్పాన్ని పరిచయం చేశాడు". (రామకృష్ణారావు, వై. 1987 పుట : 148)

ఇలా 1946 లో శ్రీ శ్రీ కోనేటి దినం, కోనేటి రాత్రి, కోనేటి జన్మ అన్న కథలతో ఆధునిక కథలో మనోవిశ్లేషణాత్మక కథలు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు.

నిజానికి ఈ కథ మూడు శీర్షికల్లో ఉన్నప్పటికీ ఇది ఒకటే కథ. కోనేటి రావు అనే ఒక ఆఫీసులో పనిచేసే ఒక గుమస్తా. అతని యొక్క మనస్సంచాలాన్ని శ్రీ శ్రీ ఈ కథలో చైతన్య స్రవంతి అనే పునూత్న శిల్పంలో రాశారు. శ్రీ శ్రీ రాసిన కథలను చాలా స్థూలంగా చర్చించడం జరుగుతుంది. ఎందుకనగా నా పరిశోధన మనోవిశ్లేషణాత్మక కథలపైనే కావున నేను మరో అధ్యాయంలో చర్చిస్తాను

శ్రీ శ్రీ తర్వాత ఈ శిల్పంలో కథలను రాసిన రచయిత బుచ్చిబాబు. ఏ ఇతర తెలుగు కథకుడు కూడా స్పృశించని ఇతివృత్తాలను బుచ్చిబాబు స్వీకరించాడు. ఆయన కథలన్నిటిలోనూ పాత్రల అంతరంగాలను కేంద్రంగా ఉంటాయి. పాత్రల అధోలోకాలే - ఫ్రాయిడ్ భాషలో చెప్పాలంటే సుప్త చేతన, ఉపచేతన, చేతనల మధ్య జరిగే సంఘర్షణలే ఉంటాయి.

“కొందరు రచయితలు తన పాత్రల మనస్తత్వాలను పూర్తిగా పరామర్శించి, వితర్కించి, ప్రతీదీ బైట పెట్టడం ఒక ఫ్యాషన్ గా పరిగణిస్తున్నారు కానీ ఇది పొరపాటనుకుంటాను. ఎవరూ, ఎవరికీ పూర్తిగా అర్థమవరు. అర్థం అవకపోవడంలోనే ఒక వైచిత్రి ఉంది. ఈ వైచిత్రిని ప్రదర్శించాలన్న లక్ష్యాన్ని రచయిత వదులుకోకూడదు అంటాడు బుచ్చిబాబు ‘కథాకమామీషం’ అన్న వ్యాసంలో వివరించారు. (శార్వరి, 1992. పుట 21, 22 ) .

బుచ్చిబాబు రచించిన నిరంతర త్రయం, ఆశాప్రియ, నన్ను గురిచి కథ వ్రాయవూ?, మేడమెట్లు, అరకులోయలో కూలిన శిఖరం, ఎల్లోరాలో ఏకాంత సేవ, కాగితం ముక్కలు - గాజు పెంకులు, బీ, కలలో జారిన కన్నీరు, లాంటి కథలన్నీ మనో విశ్లేషణాత్మక కథలే. అంపశయ్య నవీన్ పేర్కోన్నారు. (కొండల రావు, వి. (ఎడిటర్) 2011. పుట 25)

బుచ్చిబాబు కథలన్నీ ఒక ఎత్తయితే ఆయన రచించిన మరో కథ చైతన్య స్రవంతి. ఇది ఒకటి ఒక ఎత్తవుతుంది ఎందుకంటే ఈ కథను ఆయన పూర్తిగా చైతన్య స్రవంతి శిల్పంలో రచించాడు. చైతన్య స్రవంతి శిల్పం అంటే ఏమిటో, అదెలా ఉంటుందో చూపించటానికే బుచ్చిబాబు ఈ కథను రచించాడు. శ్రీ శ్రీ తర్వాత చైతన్య స్రవంతి శిల్పాన్ని తెలుగు కథలో ప్రవేశ పెట్టిన వారు బుచ్చిబాబు.

చైతన్య స్రవంతి కథలో తాను ప్రవేశపెట్టిన శిల్పాన్ని గూర్చి వివరిస్తూ బుచ్చి బాబు చైతన్య స్రవంతి అంటే ఏమిటో ఇలా చెప్పాడు. “క్షనికమైన ఒక అనుభవాన్ని మొత్తం జీవితానుభంతో ముడెట్టి ఈ రెంటి తారతమ్యాలు విభజన లేకుండా ఉన్నది ఉన్నట్టుగా చూపించే యత్నమే చైతన్య స్రవంతి” ( బుచ్చి బాబు, 1972. పుట 213)

తెలుగులో చైతన్య స్రవంతి అన్న మాటను మొట్ట మొదటి సారి వాడుకలోకి తెచ్చింది శ్రీ శ్రీ యే అనుకుంటాను. 1941 లో చనిపోయిన జేమ్స్ జాయిస్ ను గురించి శ్రీ శ్రీ ఒక రేడియో ప్రసంగం చేశాడు. ఈ ప్రసంగం 1947 సెప్టెంబర్ - అక్టోబర్ లో ఆంధ్ర శిల్పి సంచికలో ప్రచురించబడింది. ఈ ప్రసంగంలోనే శ్రీ శ్రీ stream of consiouness అనే ఇంగ్లీషు మాటకు తెలుగులో చైతన్య స్రవంతి అని పేరు పెట్టాడు. (నవీన్ అంపశయ్య, 2001, పుట 60)

ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్తున్న ఓ యువకుడు బుర్రలో చెలరేగే ఆలోచనల పరంపరల్ని బుచ్చిబాబు ఈ కథలో చిత్రించాడు. అతనికొచ్చె జ్ఞాపకాల, ఆలోచనల ద్వారా అతనే అథోలోకంలో ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుందని బుచ్చిబాబే ( బుచ్చి బాబు, 1972. పుట 216) ఈ కథ చివర్లో రాసుకున్న వివరణలో తెలియజేశాడు.

బుచ్చిబాబు తర్వాత చైతన్య స్రవంతి శిల్పాన్ని లేక మనోవిశ్లేషణను తన కథలో ప్రవేశ పెట్టిన రచయిత అంపశయ్య నవీన్. అంపశయ్య నవలను పూర్తిగా చైతన్య స్రవంతి శిల్పంలో రచించిన నవీన్ మరికొన్ని చైతన్య స్రవంతి కథానికలను సైతం రచించాడు. శ్రీ నవీన్ లైఫ్ ఇన్ ఎ కాలేజ్ అన్న కథ సంపుటిలో హత్య, అథోలోకం, తీరిన కోరిక, టెక్నికల ఇత్యాది చైతన్య స్రవంతి కథలు ఉన్నాయి. (రామకృష్ణ రావు. వై 1987, పుట 158)

నవలా సాహిత్యంలో చైతన్య స్రవంతి కథానాన్ని సమర్థంగా ఉపయోగించిన నవీన్ కథల్లో కూడా ఆ శిల్పాన్ని ఉపయోగించాడు. యువతరం యొక్క అంతశ్చేతనలోని భావాలను నవీన్ చాలా సమర్థవంతంగా ఆవిష్కరించగలడు. (వెంకట సుబ్బయ్య వల్లంపాటి. 2008, పుట 70)

1974 లో పి.యస్ శాస్త్రి రచించిన కథానిక జ్వరం అనే కథలో వై. రామాకృష్ణారావు రచించిన నరకంలో 45 నిమిషాలు అన్న కథలోనూ చైతన్య స్రవంతి శిల్ప ధోరణి కన్పిస్తుంది (రామకృష్ణ రావు. వై 1987, పుట 162 - 163).

ఇటీవలనే ఆడేపు లక్ష్మీపతి రచించిన జీవన్మృతుడు అన్న కథ చైతన్య స్రవంతి కథలోనే సాగింది. ఒక ఫ్యాక్టరీలో ఇంజనీర్ గా పనిచేసే ఒక మధ్య తరగతి మానవుడి మస్తిష్కపు లోతుల్ని రచయిత ఈ కథలో ఆవిష్కరించాడు. (శరత్ జ్యోత్స్నరాణి యస్. (సం) 2007, పుట 67).

ఆర్. ఎస్. సుదర్శనం రచించిన చాలా కథల్లో ప్రధానంగా తాత్విక ధోరణి కన్పిస్తుంది అయితే ఆయన రచించిన కొండమెట్లు కథలో చైతన్య స్రవంతి కథలో సాగింది. ఈ కథలో అంతశ్చేతనలో ఏర్పడే అపరాధ భావన (Guilt feeling) ఆ వ్యక్తిని తనకు తానే శిక్షించుకునేలా ఎలా చేస్తుందో రచయిత చిత్రించాడు.

"పాత్రల అంతశ్చేతనలో ఏం జరుగుతున్నదో చెప్పడం, బాహ్య సంఘటనలు, అంతశ్చేతన మీద ఎలాంటి ప్రభావాన్ని కల్గిస్తున్నాయో చూపించటం, ఈ తరహా కథల్లో జరుగుతుంది. ఈ కథలు చదవటం వలన పాఠకులు తమలోకి తాము చూసుకునే ఒక ఆరోగ్యకరమైన అంతర దృష్టి

ఏర్పడుతుంది. తమను తాము అర్థం చేసుకోవటానికి ఈ తరహా కథలు దోహదం చేస్తా యి తనకు తాను అర్థం చేసుకొని, తానేమిటో తెలుసుకున్న వాడే ప్రపంచాన్ని అర్థం చేసుకోగల్గుతాడు. ఇదే తరహా కథల వల్ల కల్గే సాంఘిక ప్రయోజనం" అంటారు అంపశయ్య నవీన్. (శరత్ జ్యోత్స్నారాణి యస్. (సం) 2007, పుట 69)

ఈ విధంగా ఆధునిక కథల్లో మనోవిశ్లేషణాత్మక కథల ఆవిర్భావం జరిగిందని చెప్పవచ్చు. పైన చెప్పిన రచయితలే కాకుండా ఇతర గొప్ప రచయితలు కూడా మనోవిశ్లేషణాత్మక పరమైన కథలు రాశారు. వారిని పరిచయం చేసి వారి కథలను మనస్తత్త్వ సిద్ధాంతాల పరంగా శాస్త్రీయంగా చర్చిస్తా ను

# 4. తెలుగు కథల్లో మనస్తత్వ – ఇతివృత్తం పాత్రచిత్రణాంశాలు

**4.1 ఇతివృత్తం పరిచయం :** ఇతివృత్తం అనగా కథ రచయిత దేని గురించి చెప్పదలుచుకున్నాడో లేదా రాస్తాడో దానిని కథాంశం అని కూడా అనవచ్చు. "కథా వస్తువు రచయిత జీవితంలో నుంచి కానీ లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితంలో నుంచి కానీ, లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితాల్లోంచి కానీ పుట్టవచ్చు." (వెంకట సుబ్బయ్య వల్లంపాటి, 2008. పుట 21).

పై వల్లంపాటి అభిప్రాయాన్ని తీసుకున్నట్లైతే రచయిత చెప్పదలచుకున్న విషయాన్ని ఇతివృత్తం లేదా కథాంశం అని చెప్పవచ్చు. అలాగే తన అనుభవాలే కాకుండా ఇతరుల అనుభావాలు అంటే తాను చూసిన విన్నవి ప్రత్యేక్షంగాను, పరోక్షంగాను కథను కూడా రాయవచ్చు అనే విషయం అవగతం అవుతుంది.

కథ రచయిత ఇతివృత్తాన్ని తీసుకోదలచినప్పుడు తనకు ఏదో ఒక రకమైన వాదం తీసుకోని చెప్పడానికి ప్రయత్నిస్తాడు దానికి తనకు పరిసరాల ప్రభావం అనేది ఉంటుందని కూడా చెప్పవచ్చు. జీవితం నుంచి రచయిత కథా వస్తువును ఎన్నుకోవటంలోనూ, దాన్ని చిత్రించటంలోనూ అతని భావజాల ప్రభావం తప్పకుండా ఉంటుంది. (పైదే పుట 21).

అలా కాకుండా రచయితలు ఒకే మూస పద్ధతిలో ఇతివృత్తాలను తీసుకోని రాస్తే వివిధ రకాల వాదాలు వచ్చి ఉండేవి కావు. సామ్యవాదం, మానవతా వాదం, మార్క్సి వాదం, ఫ్యూడల్ వాదం, దళితవాదం, స్త్రీ వాదం, మైనార్టీ వాదం, గిరిజన వాదాలు వచ్చాయి. వీటితో పాటు మానవ ప్రవర్తనకు సంబంధించిన వాదం కూడా 19 వ శతాబ్దంలో వచ్చిందని చెప్పవచ్చు. ఆ విధంగా తెలుగు కథ సాహిత్యం అనేక వాదాలతో విరాజిల్లుతుంది. రచయితలు రాసిన కథల్లో వివిధ వాదాలు ప్రతిఫలించడం గమనించవచ్చు.

ఉదాహరాణకు రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి ఆరు సారా కథల్ని గమనిస్తే సమాజాన్ని వర్ణించే కథలు రాశారు. కొడవటి గంటి కుటుంబరావు గారి కథల్ని చూస్తే మధ్య తరగతి జీవితాలను తీసుకొని, వారు ఎన్ని రకాలుగా పీడనకు గురైనారు అనే విషయన్ని సుస్పష్టం చేశారు. అలాగే సుదర్శనం గారి కథలన్ని కూడా అద్వైత భావాల వలన మనషిలోని ఏ విధమైన

ప్రవర్తనలుకు గుర్రై ఏ విధంగా ప్రవర్తిస్తాడో గమనించవచ్చు. ఇలా రచయితలు వివిధ రకాలైన ఇతివృత్తాలతో వస్తువును తీసుకోని రాస్తున్నారు

అంతేకాకుండా రచయితల దృక్పథాలు కూడా మారుతున్నాయని చెప్పడానికి కారణం ప్రపంచీకరణ ప్రభావం. ఇది వారి ఆలోచనలకు పదును పెడుతుందని, అది కాస్తా గొప్ప రచనలకు ప్రేరణ యిస్తుందని చెప్పవచ్చు.

**4. 2 మనోవిశ్లేషణ కథలు - ఇతివృత్తం:**

తెలుగు కథల్లో మనోవిశ్లేషణ సిద్ధాంతాల ప్రభావం 1940 తర్వాత ప్రముఖంగా కన్పిస్తుంది అనేక మంది రచయితలు రాసిన కథల్లో ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ ప్రభావం ద్యోతకమౌతుంది.

బుచ్చిబాబు ఆధునికతకు సరితూగు రచయిత. **ఆధునికత** అంటే సమకాలినత అని కాదు. ఆధునికం (Modernisum) అనేది ఒక తాత్త్వీక సిద్ధాంతం. రుజువులు లేని దాన్ని అంగీకరించలేకపోవటం అనగా హేతువాదాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రధాన భూమికలుగా స్వీకరించడం, ఈ విశ్వంలో అన్నింటికీ మూలం మానవుడూ, మానవుడి మస్తిష్కమేనని అంగీకరించడం మనో వైజ్ఞానిక సూత్రాల ఆధారంగా మనిషి మనస్సులో ఏం జరుగుతున్నదో తెలుసుకోవడం, వ్యక్తి స్వేచ్ఛకు అత్యంత ప్రాముఖ్యం యివ్వడం మొదలైనవి ఆధునికత లక్షణాలు

ఆధునిక రచయితలకు అంతర్ దృష్టి ప్రధానమైన జీవితాన్ని స్థూలంగా కాకుండా సూక్ష్మంగా పరిశీలించాలి. ఆనాటి నుండి నేటివరకు మనిషి వివిధ రంగాలలో సాధించిన విజ్ఞానం ద్వారా మానవులనూ, సమాజాన్ని వివిధ దృక్పథాల్లోంచి, కోణాలనుండి పరిశీలించి అర్థం చేసుకోవాలి. ఆధునిక రచయితకు వ్యక్తి బాహ్య జీవితం కంటే అతని అంతరంగ జగత్తు ప్రధానమౌతుంది.

బుచ్చిబాబు రాసిన నవల చివరకి మిగిలేది మనో వైజ్ఞానిక నవలగా విమర్శకులు గుర్తించారు ఆ తర్వాత మనస్తత్వ పరమైన కథలు రాయటం జరిగింది దాదాపు 70 కి పైగా కథలు రాశారు. ఏ ఇతర కథకుడు స్పృశించని నేపథ్యాలను బుచ్చిబాబు తన కథలుగా స్వీకరించాడు. ఆయన కథలన్నింటిలోనూ పాత్రల అంతరంగ ప్రపంచాన్ని స్పృశించేవిగా ఉన్నాయి. పాత్రల అథోలోకాలే చిత్రించ బడినాయి. ఆయన సృష్టించిన పురుష, స్త్రీ పాత్రల్లోనూ ఏదో రకమైన మానసిక సమస్య కన్పిస్తుంది ఆ సమస్య ఏమిటో ఆ పాత్రలకు తెలియదు.

రచయితకు కూడా ఆ సమస్యను గూర్చిన విషయాలు స్పష్టం చేయడు. చెప్పీ చెప్పనట్టుగా చెప్పి ఆ సమస్య ఏమిటో పాఠకులనే అర్థం చేసుకోమంటాడు.

కథ మళ్ళా మళ్ళా చదివించే ఖండ కావ్యంలా ఉండాలనేది బుచ్చిబాబుకు ఉన్న దృఢమైన అభిప్రాయం. అందుచేతనే బుచ్చిబాబు కథల్లో కళ్ళు మిరుమెట్లు గొలిపే ప్రకృతి వర్ణనలుంటాయి. రమణీయ చిత్రాలను నిర్మించటం ఉంటుంది.

బుచ్చిబాబు కథలో క్లుప్తత (Brevity) కన్పించదు. అతను రాసిన కథలను చూస్తే దాదాపు 50 నుడి 60 పేజీల పర్యంతం సాగిపోతూనే ఉంటుంది. అంతే కాకుండా కథల పరిమాణం ఇంతగా పెరగటానికి కారణం కవిత్వాంశ. ఉదాహరణ ఎల్లోరాలో ఏకాంత సేవ, అరకు లోయలో కూలిన శిఖరం ! మొదలైన కథలో కన్పిస్తా యి బుచ్చిబాబు కథలో మరొక లక్షణం కన్పిస్తు ంది మానవ జీవితాన్ని గూర్చిన అనేక వ్యాఖ్యానాల్ని, సూక్తు ల్ని ఆయన పాత్రల ద్వారా చెప్పించటం కన్పిస్తు ంది

నిరంతర త్రయం అనే కథలో కరుణాకరం పాత్ర ద్వారా జీవిత సత్యాలను మాట్లాడించడం కన్పిస్తు ంది "అసలు యీ లోకంలో ఎవ్వరూ, ఎవర్నీ ప్రేమించలేరు. మనుషులకి కావల్సింది ప్రేమకాదు. ప్రేమ శరీరానికి కావాలి. హృదయం కోరేది కాస్తంత దయ, కొంచెం ఆప్యాయత, ఆదరణ అంతే." (బుచ్చిబాబు 1972, పుట 52). బుచ్చిబాబు కథలను చదువుతుంటే పాత్రలు , వాతావరణం మనకు చాలా దగ్గరగా ఉన్నయని పిస్తు ంది

**నన్ను గురించి కథ వ్రాయవూ ? :**

ఈ కథలో నేను అంటూ మనకు రచయిత చెప్పినట్టు కన్పిస్తు ంది అనగా ఉత్తమ పురుషలో కథ చెప్పటం పాశ్చాత్య రచయిత అయిన 'సామర్ సెట్ మామ్' సాహిత్యంలో ప్రవేశపెట్టారు. బుచ్చిబాబు కూడా ఈ ధోరణిలో రాశారని చెప్పవచ్చు.

ఈ కథలోని స్త్రీ పాత్ర పేరు కుముదం. ఒక సామాన్య స్త్రీ. ఆమెలో ఏ ప్రత్యేకత లేదు. పెద్దగా చదువుకో లేదు. అందం కూడా అంతంత మాత్రమే, డబ్బులేదు. అతడు (కథకుడు) కథలు రాస్తా డని

తెలుసుకొని అతడంటే ఇష్టాన్ని ఏర్పరుచుకుంటుంది. మన సమాజంలో రచయితలంటే ముఖ్యంగా కథలు రాసే వాళ్ళంటే యిష్టపడే వాళ్ళు కొద్దిమంది ఉంటారు. కథ రచయితలను కలుసుకోవాలనే కోరిక, కలసిన తరువాత ఏదో ఒక అనుభవాన్ని చెప్పి దీన్ని కథగా రాయకూడాదా? అని అడగడం మనం చూస్తూ నే ఉంటాం

ఇంకా కొంత మందికి ఈ కథలోని కుముదిని పాత్రకు తగిన వాళ్ళు, తనను ఒక కేంద్రంగా చేసుకొని కథకుడు ఒక కథ రాస్తే బావుండెనను కోరిక కల్గుతుంది అదే విధంగా ఈ కథలో కుముదినికి, మనకీ కథ చెబుతున్న కథకుని మధ్య జరిగిన సంభాషణే ఈ కథ. ఇందులో నన్ను గురించి కథ వ్రాయవూ? అని అడుగుతుంది. నీలో ఏ ప్రత్యేకత ఉంది. నువ్వొ సాధారణ స్త్రీవి. నీ గురించి కథ రాయడానికి ఏముంది అంటాడు కథకుడు. ఈ మాటలతో ఆమె కొంచెం నొచ్చుకుంటుది. అయినా అతడంటే ఆమెకిష్టం . అతడికీ ఆమంటే ఇష్టం. కాని ఒకరినొకరు ఆ ఇష్టాన్ని గురించి చెప్పుకోవడం ఈ కథలో విశేషం.

దాదాపుగా 30 పేజీల వరకు సాగిన ఈ కథలో ఏమి జరగదు. అతడు, ఆమెను చాలా సార్లు కలుసు కుంటాడు. ఆమె ఆరంభ యౌవ్వనంలో ఉన్నపుడొకసారి, యౌవ్వనంలో ఉన్నపుడొకసారి, పెళ్ళి చేసుకొని పిల్లలు కల్గినపుడొకసారి, మధ్య వయస్కురాలైనపు డొకసారి. చివరికామెకు జబ్బుచేసి ఆస్పత్రిలో మంచం మీదున్నప్పుడొకసారి, ఇలా అనేక సార్లు కలుసుకొని నన్ను గురించి కథ రాయమని ఆమె అంటుంది. నీ గురించి కథ రాయడానికేముందని అతడు, ఆమె మాట్లాడుకుంటారు. చివరికి ఆమె చనిపోయే ముందు ఒక సంఘటన చెప్పి చనిపోతుంది. ఆ సంఘటనతో అతడికి ఆమెపై ఎంత ప్రేమ ఉందో రచయిత చూపిస్తా డు

**మేడమెట్లు :**

ఈ కథను అద్భుతమైన ప్రతీకాత్మకతతో చిత్రించారు బుచ్చిబాబు. మేడమెట్లు ఎక్కడం, దిగడం ఈ కథలోని అనేక సార్లు జరుగుతుంది. మెట్లు ఎక్కడమంటే విజయానికి, మెట్లు దిగడమంటే ఓటమికి ప్రతీకలని రచయిత సూచిస్తా డు

ఈ కథ ఒక ప్రేమ కథ. ఈ కథలోని కథానాయకుడు దౌర్భాగ్యుడు. కాథానాయిక పేరు ధనం. ఆమె ధనికురాలు. ఒకరినొకరు యిష్టపడతారు. ఆ యిష్టతను వ్యక్తపరచకపోవడం జరుగుతుంది. ఈ కథను ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో చెప్పడంతో కథ ఆంతర్యం కన్పిస్తుంది

దౌర్భాగ్యుడు, ధనం చిన్నతనం నుండి మేడ మెట్లెక్కి ఆడుకోకడం, అతడామె వజ్ర పుటుంగరాన్ని దొంగలించడం - మెడమెట్లు దిగి వస్తే నీకా ఉంగరాన్ని ఇస్తానని చెప్పడం కన్పిస్తుంది అమె నువ్వే పైకి వచ్చి నాకా ఉంగరాన్ని ఇవ్వమనడం తర్వాత వాళ్ళిద్దరు విడిపోవడం జరుగుతుంది. తర్వాత ఆమె అధికారి అనే పెద్ద ఉద్యోగస్తున్ని పెళ్ళి చేసుకొని వెళ్ళిపోతుంది. కొంత కాలం తర్వాత ఆ అధికారికి తన భార్యను ప్రేమించిన దౌర్భాగ్యుడు కపిస్తాడు. వాళ్ళిద్దరు స్నేహితులయిపోవడం, కథలు కథలుగా చెప్పుకోవడం జరుగుతుంది. ఒకనొకరోజు దౌర్భాగ్యుణ్ణి, అధికారి తన ఇంటికి తీసుకెళ్ళతాడు. అక్కడ అధికారి కూతుర్ని మేడమెట్లు మీద చూసినప్పుడు దౌర్భాగ్యనికి అతని ప్రేయసి 'ధనం' గుర్తురావడం - కారణం ఆ అమ్మాయి అచ్చం ధనంలాగే ఉంటుంది. ఆ తత్తరపాటులో దౌర్భాగ్యుడు మెట్లపై నుండి దొర్లి పడిపోయి చనిపోవడం జరుగుతుంది ఇది మేడమెట్ల కథ.

ఈ కథలో దౌర్భాగ్యుడు, అధికారి, ధనం అన్న పేర్లు ప్రతీకాత్మకత కోసం ఉద్దేశించబడినవే.

**అరకు లోయలో కూలిన శిఖరం :**

ఈ కథలో వర్మ అనే ఇంజనీర్ పైకెంతో నాగరిక మనషిగా కనిపించిన అతని అంతశ్చేతనలో ఒకప్పటి ఆటవీక ప్రవృత్తి, విధ్వంస ప్రవృత్తి సజీవంగానే ఉంటాయి. వర్మ అరకు లోయలోనే మాచ్ కండ్ ఆనకట్ట నిర్మాణాన్ని పర్యవేక్షకుడుగా వెళతాడు. ఆ అడవిలో ఒక జలపాతం కింద స్నానం చేస్తున్న గిరిజన స్త్రీ అయినా 'మూనా' ను చూస్తాడు ఆమెను చూసిన వెంటనే లండన్ ఆర్ట్స్ గాలరీలో చూసిన నగ్నంగా వున్న పోత పోసిన విగ్రహాలు గుర్తు కోస్తాయి

"వయసు పాతికేళ్ళ లోపు పరిపూర్ణంగా వికాసం పొందిన యౌవనం నిర్మలమైన చర్మం. ఆ వొంపుల ఒయ్యారం హుందాతనం అతన్ని ముగ్ధుణ్ణి చేశాయి. అదొక రాతి విగ్రహం అవునే ఆ వక్షంపై తల పగలకొట్టుకోవాలనిపిస్తుంది" (బుచ్చిబాబు, 1972, పుట 161). మూనాను చూసినపుడు వర్మను అంతశ్చేతనలో పడివున్న ఆటవిక స్త్రీల మీది ఆకర్షణ, కామోద్రేకం ఒక్కసారిగా బయటికొచ్చి ఆమెతో ఎలాగైనా తన కోరికను తీర్చుకోవాలనుకుంటాడు. కానీ మూనా సచ్చిదానందం అనే మరో చిరుద్యోగితో సంబంధం ఉందని తెలుసుకుంటాడు. వర్మ, సచ్చిదానందం పై అసూయ, ద్వేషాలు పెంచుకోని ఆ ద్వేషాన్ని సచ్చిదానందం నిర్మిస్తున్న వంతెన ఒరిస్సా నుండి అరకు లోయకు అనుసంధానంగా ఉంటుంది. ఆ వంతెన బలహీనమైనదని

ప్రాణనష్టం జరుగుతుందని వర్మ తన నిర్ణయాన్ని చెబుతాడు. మూనా, వర్మ వంతెనను పగులగొట్టే యత్నం చేస్తున్నాడని పసిగడుతుంది. తర్వాత అతనికి తన మీద లైంగిక పరమైన కోరిక ఉందని తెలుసుకుంటుంది.

నీ కోరిక తీరుస్తాను రమ్మని సైగ చేస్తుంది మూనా అతన్ని కౌగిలించుకున్నట్టు నటిస్తూ అతన్నీ వంతెన మీద నుండి కిందనున్న నీళ్ళలోకి తోసేస్తుంది వర్మకు ఈత రాదు. నీళ్లలో మునిగిపోతున్న వర్మని సచ్చిదానందం రక్షిస్తాడు సరిగ్గా అప్పుడే వర్మ భార్య స్నేహలత వచ్చి భర్తను చూసి ఏం జరిగిందని అడుగుతుంది. సచ్చిదానందం తన టెలిస్కోప్ నీళ్ళలో పడిపోతే దాన్ని తీసుకోపోయి నేను నీళ్లలో పడ్డాననీ, వర్మగారే నన్ను కాపాడారని చెబుతాడు. అయితే తన భర్తకు ఈత రాదన్న విషయం స్నేహలతకు తెలుసు. కానీ ఆమె ఆ విషయాన్ని ప్రస్తావించకుండా ఇద్దరు బయలుదేరుతారు. వర్మ, సచ్చిదానందంను చూస్తూ ఆ వంతేనను త్వరగా పూర్తి చేయండని చేబుతు వెళ్ళిపోతాడు కథ ముగుస్తుంది

ఎల్లోరాలో ఏకాంత సేవ :

బుచ్చిబాబు రచించిన మరో గొప్ప కథ 'ఎల్లోరాలో ఏకాంతసేవ'. ఈ కథలో స్త్రీలల్లో ఈర్ష్యాసూయలు వాళ్ళ అంతశ్చేతనలో ఎంత బలంగా ఉంటాయో బుచ్చిబాబు చిత్రించాడు. తన భర్త శిల్పాలు చేక్కే శిల్పి అని ఆ భార్యకు తెలుసు. అయితే భర్త తన అక్కనే మోడల్ గా తీసుకొని ఒక శిల్పాన్ని చెక్కాడని తెలుసుకున్న ఆ భార్య అక్కకూ, తన భర్తకూ సంబంధం ఉందనుకొని అసూయతో రగిలిపోయి భర్త చెక్కిన శిల్పాన్ని ముక్కలు ముక్కలుగా పగుల గొడ్తూ ఒక విచిత్రమైన ఆనందాన్ని పొందుతుంది.

బుచ్చిబాబు రాసిన కథలలో 'అరకులోయలో కులిన శిఖరం' పురుషులలోని అసూయను చిత్రిస్తే 'ఎల్లోరాలో ఏకంత సేవ' స్త్రీలో ఏర్పడే అసూయను చిత్రిస్తుంది ఈ కథ సుదీర్ఘ మైనది. ఇందులో ప్రధాన పాత్ర మధుసూదనం అనే శిల్పి. అతాడామె వదిన జ్ఞానసుందరిని మోడల్ గా చేసుకోని ఒక శిల్పాన్ని చెక్కుతాడు. ఆమెలో మధుసూదనం గొప్ప సౌందర్యాన్ని చూస్తాడు ఆ అందాన్ని శిల్పంగా తీర్చిదిద్దాలనుకుంటాడు.

జ్ఞానసుందరి ఒకనొక సమయంలో విహార యాత్ర కొచ్చిన జ్ఞానసుందరిని ఎల్లోరాలో శిల్పాల మధ్య మధుసూదనం కలుసుకుంటాడు. ఆమెను ఒప్పించి, ఆమెను మోడల్ గా నిల్చోబెట్టి

ఒక గొప్ప శిల్పాన్ని నిర్మిస్తాడు ఆ శిల్పాన్ని పెద్ద పెట్టె ఇంటికి తెస్తాండు అతని భార్య ఆ శిల్పాన్ని చూసి తన అక్కనే ఈ శిల్పంగా మలచాడని తెలుసుకుంటుంది. తన అక్కను మోడల్ గా నిలబెట్టి తన భర్త ఈ శిల్పాన్ని చెక్కడని తెలుసుకున్నపుడు ఆమె హృదయం ఈర్ష్యాతో రగలిపోతుంది.

ఎంతో కాలం రాత్రింబవళ్ళు శ్రమించి మధుసూదనం చెక్కిన ఆ శిల్పాన్ని ఆమె సుత్తెతో ముక్కలు ముక్కలుగా పగలగొడ్తుంది కాని ఒరిజనల్ శిల్పం కాదని ఒరిజనల్ శిల్పాని కలకత్తకు శిల్ప ప్రదర్శన పోటికి పంపిస్తే దానికి బంగారు పతకం లభించిదని తెలియజేస్తూ మధుసూదనానికి ఉత్తరం వచ్చింది భార్య నాగరాజ్యక్ష్మి తన కసిని తీర్చుకోని మధుసూదనంను పట్టుకోని ఏడుస్తుంది అప్పుడు మధుసూదనం నవ్వుతూ "ఇదెల్లానూ భగ్నమౌతుందని తెలిసే. ప్లాస్టర్ శిల్పం పూర్తి చేసి పూనాలో కంచులో పోతపోయించి కలకత్త ప్రదర్శనకి పంపించాను ఇంక ఇద్దరు స్వేచ్ఛగా సాగించండి నవ్వో ఏడుపో? అంతేకాకుండా ఇంకా ఇలా అంటాడు "మీ అక్కయ్య పోలికను శిల్పంలో చిత్రించగల ప్రతిభా శాలినైతే కళా ప్రపంచం బహ్మరథం పట్టును " (బుచ్చిబాబు 1972, పుట 152)

బుచ్చిబాబుకున్న ఇష్టాన్ని కళల రూపంలో ప్రతిబింబించాడు. చిత్ర కళ, శిల్పకళ మీద ఉన్న అభినివేశం, అభిష్టం కొట్టుచ్చిట్టు కన్పిస్తాయి ఈ కథలో వర్ణనలు ఎంతో అద్భుతంగా కన్పించినప్పటికి ఎక్కువ మోతాదులో ఉన్నాయనిపిస్తుంది ప్రకృత్తి వర్ణనలను ప్రారంభించాడంటే కాలాల్ని మరచిపోతారేమోనన్న సందేహం కలుగుతుంది.

**కలలో జారిన కన్నీరు :**

ఈ కథలో ప్రధాన పాత్ర అనసూయ. అనసూయకు కోదండ రామయ్యతో వివాహమౌతుంది. కోదండ రామయ్యకు తత్వశాస్త్రం మీద అభిమానం. హిందూ తాత్విక సిద్ధాంతాలను పాశ్చాత్య సిద్దాంతాలతో పోల్చి సమన్వయ పరిచే రచనలంటే ఏంతో ఇష్టం. భార్య అనసూయంటే అతనికిష్టమే. కానీ అతనికి తత్వశాస్త్రం మీదున్నంత ఆసక్తి అనసూయ మీద ఉండదు. పైకి సంతోషంగానే వున్నట్టు కనిపించినా అనసూయకు, తనకు తెలియకుండా భర్తకు తన మీద పెద్దగా శ్రద్ధ లేదన్న అసంతృప్తి. ఈ అసంతృప్తి ఆమె నిద్ర పోతున్నప్పుడు ఆమె కళ్ళల్లోంచి

జారిన కన్నీళ్ళ ద్వారా వ్యక్తమవుతుంది భార్య నిద్రపోతూ కన్నీరు కార్చే దృశ్యాన్ని కోదండరామయ్య చూస్తాడు

తన భార్య అలా నిద్రలో కన్నీరు కార్చటానికి కారణం ఏమై వుంటుంది అన్న విషయాన్ని గూర్చి ఆలోచించడం కాకుండా తను చదివిన తత్వశాస్త్రంలోని కొన్ని సిద్ధాంతాల జర్మన్ తత్వవేత్త షాప్ నార్ చేప్పిన సిద్ధాంతాలలో కొన్ని నిర్వచనాల దృష్ట్యా ఆ కన్నీరును అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తాడు కోదండరామయ్య

"కష్టలేవి కన్నీటి బొట్టు విలువ చెయ్యవు. ఈ కన్నీరు కార్చేదీ, ఇతరుల చేత కార్పించేది స్త్రీలే. కొందరు పైకేడుస్తారు. మరికొందరు లోలోన ఏడుస్తారు మొత్తం మీద స్త్రీలెప్పుడూ కన్నీటి ధారలే, ఆ కన్నీటి ప్రవాహానికి జన్మస్థానం ఏదో ఎవ్వరికీ తెలియదు. ఆనందం, ఈర్ష్య, విచారం, కోపం, ఉద్రేకం ఏదైనా అది కన్నీటి ద్వారానే వ్యక్తమౌతుంది పిల్ల నదిలా ప్రారంభమై కన్నీటి ప్రవాహం యుగ యుగాలుగా ప్రవహించి వొడ్డును మెల్లగా కోస్తుంది మానవుడు ఎంతో ఆప్యాయంగా చిన్ననాటి నుంచి శ్రమపడి కట్టుకున్న ఆశాభవనాన్ని ముంచివేసేటంతటి వేగంగా ప్రవహించిస్తుంది" (బుచ్చిబాబు 2010, పుట 416)

ఇలా ఆలోచిస్తూ కోదండరామయ్య మరోసారీ భార్య దగ్గరకెళ్ళి చుస్తాడు ఆమె ఇంకా ఏడుస్తూనే వుంది అప్పుడామెను లేపి ఎందుకేడుస్తున్నావని అడుగుతాడు. అసలు ఏడ్చినట్టే మీరు చెప్పేదాకా నాకు తెలీదంటుందామె. 'కలేదైనా వచ్చిందేమో' అని అనసూయ అంటే ఆ కలేమిటో చెప్పమంటాడు. 'జ్ఞాపకం రావటం లేదు' అంటుందామె. 'జ్ఞాపకం తెచ్చుకో చెప్పకపోతే నాకు నిద్ర పట్టదివాళ' అంటాడు. భర్త అన్న ఈ మాటకు ఆమె చెప్పిన సమాధానం గమనించదగింది. ఆమెలోని అసంతృప్తి ఆ సమాధానంలో వ్యక్తమవుతుంది

ఏది ఎమైనప్పటికి ఆమె కలలు కంటూ ఆమె కార్చే కన్నీళ్ళు ఈ కథలో ముఖ్య సన్నివేశాలు. ఆమె అంతేచ్ఛేతనలో గుప్తంగా వున్న ఆమె తీరని కోరికలే ఆమె కలల ద్వారా, కలలు కంటూ ఆమె కార్చే కన్నీళ్ళ ద్వారా వ్యక్తమవుతాయని ఈ కథ రచయిత బుచ్చిబాబు నిరూపించడం కన్పిస్తుంది

**బీ :**

బుచ్చిబాబు రచించిన 'బీ' అనే ఈ కథలో 'బీ' అనే ఒక ముస్లిం స్త్రీ అంతరంగాన్ని బుచ్చిబాబు ఆవిష్కరించాడు. తిరుగుతున్నచక్రాన్ని ఆపాలనే కోరిక ప్రతివ్యక్తి అంతశ్చేతనలో దాగి వుంటుంది. ముఖ్యంగా బాల్యంలో ఈ కోరిక ఎక్కువగా ఉంటుంది. వయస్సు పెరుగుతున్న కొలది ఈ కోరికను అంతశ్చేతనలోకి నెట్టి వేయడం జరుగుతుంది. అయినా ఈ కోరిక ఏదో రూపంలో బయటకొస్తూనే ఉంటుంది.

ఈ కథలో బీ అనే పద్నాలుగుయేళ్ళ అమ్మాయి. మొదట తిరుగుతున్న సైకిల్ చక్రాన్ని ఆపాలని ప్రయత్నం చేస్తుంది తర్వాత తిరుగుతున్న ఫ్యాన్ ను ఆపాలని ప్రయత్నిస్తుంది ఈ లోగా బీ కి పెళ్ళవుతుంది. భర్త విమానాలు నడిపే పైలట్. బీ వేగంగా తిరుగుతున్నచక్రాలను ఆపాలనే కోరిక ఇంకా తీవ్రతరమౌతుంది. విమానం టేకాఫ్, చేసుకోవడానికి ముందు విమానం ముందుండే చక్రాల వేగంగా తిరుగుతుంటాయి. వాటిని ఆపాలని ప్రయత్నించిన బీ అవి తగిలి చనిపోతుంది. ఈ కథలో బుచ్చిబాబు వ్యక్తుల్లో దాగివుండే మరణకాంక్షను కూడా చూపించాడు. ప్రతివ్యక్తిలోనూ జీవితేచ్ఛ, మరణకాంక్ష ఉంటాయని ఫ్రాయిడ్ చెప్పాడు.

**చైతన్య స్రవంతి :** ఈ కథలో సంఘజీవిగా ఉన్న వ్యక్తి యొక్క ఆలోచనలు, వాంఛలు, ఈ విశాల జీవితంలో వృత్తుల ప్రవృత్తులప్రేరణకు ఏ విధంగా ప్రతిస్పందిస్తాడో ఆ ప్రయత్నాన్ని బుచ్చిబాబు గారు చైతన్య స్రవంతి కథలో మనకి చూపిస్తాడు ఈ కథలో ఒక నిరుద్యోగి ఇంటర్వ్యూకని బస్సులో ప్రయాణం చేస్తాడు అప్పుడు తన ఆలోచన స్రవంతి ఏ విధంగా ఉందో తెలుస్తుంది "నన్ను ఇంటర్వ్యూ చేసేటందుకు నీ వెవడంటాను? వాడు - ఆ దొర - దొరలట - నలుగురుంటారట దుష్ట చతుష్టయం, చతురస్రమం గాళ్ళు - నే మనషి నంటే నే మనసిని, కోతినంటే కోతినీనా ! వారు వేసే ప్రశ్నలకి, వాళ్ళతో శ్మశాన దహనము - అబ్బా నాలిక మడత పడింది. వాళ్ళకో సమాధానం తెలిసిడిస్తేగా !

నీ పేరు ? దరఖాస్తులో తగులడిందిగా (బుచ్చిబాబు 2010, పుట 343). ఆ ప్రయాణంలో అతని ఆలోచనల పరంపరలో పత్రికల గురించి, గడియారం గురించి, బస్సులో ప్రయాణిస్తున్న కళాశాల సౌందర్య పిపాసుల గురించి, తెలుగు భాష గురించి, మళ్ళీ టికెట్ టికెట్ కండక్టర్ అరుపులు.. ఆ తర్వత బస్సులో ఎక్కిన మెడికోను చూసి ఆలోచనల్లో పడతాడు కథ నాయకుడు.

అంతే అదే సమయంలో ఒక సైకిల్, బస్సు గుద్దుకోని ప్రమాదం సంభవించిన షాక్ తో జ్ఞాపక శక్తి పోగా, రెండవ సారి జరిగిన ప్రమాదం సంభవిస్తు ంది దానితో జ్ఞాపక శక్తి తిరిగి రావడం, బస్సు ప్రయాణంలో జరిగిన విషయాలు, అతని మనసులో మెదిలే అస్పష్టమైన ఊహలు ఈ రెండూ కలసిపోతాయి.

చివరకు జీవత సత్యాన్ని తెలిపే వాక్యాలతో కథ ముగుస్తు ంది వేగం గురించిన ప్రస్తా వన నదీ వేగేన శుద్యతి. ఓం తత్సత్. ఆ తరవాత పెళ్ళి తంతువు గురించిన విషయాలు, ఇంటర్వ్యూకి వెళ్ళాలని అనుకుంటూ అది కాలినడకన ప్రయాణం సాగించాలని అనుకుంటాడు. చివరికి ఆకలితో మంచివాడుగా వుండటం మెరుగు. అదిగో యిల్లు. అద్దికున్న స్వర్గం. అరవింద దర్శనం సమాప్తం అంటూ కథ ముగుస్తు ంది

ఇందులో కథ నాయకుడు గొప్ప లక్షణాలు కలిగిన వాడు, సంస్కారవంతుడు కూడాను. ఈ కథలో చాల చిత్ర విచిత్రమైన సన్నివేశాలతో కథ చైతన్య స్రవంతిలో సాగుతుంది. అయితే ప్రతి పద బంధానికి సంబంధించిన అధోజ్ఞాపికలు యివ్వడం కూడా కన్పిస్తు ంది ఇది ఒక రకంగా పాండిత్య ప్రకర్షగా ప్రకటించినట్టుగా విమర్శకులు పేర్కొన్నారు.

ఏది ఏమైనప్పటికి చైతన్య స్రవంతి శిల్పంలో ఒక ప్రయోగమని చెప్పకతప్పదు... ఈ ప్రయోగ ప్రభావం తర్వాతి రచయితల పై ఉందని కూడా చేప్పవచ్చు.

చలం రచనల్లో మనకు కన్పించే అంశం స్త్రీకి స్వేచ్ఛ కావాలని? తెలుగు సాహిత్యంలో ఒక ప్రభంజనం సృష్టించిన రచయిత, మేధావి, విమర్శకుడు. ఇతని రచనలో మరోక అంశం మోక్షం గురించి చెప్పడం. మోక్షం అనేది చతుర్విధ పురుషార్థాలలో ఒకటిగా మన భారతీయ ఇతిహాసాలు పేర్కొంటాయి. ధర్మ, అర్థ, కామ, మోక్షం అనగా కామం ద్వారానే మోక్షం పోందవచ్చని వీరి రచనల్లో స్పష్టంగా కన్పిస్తు ంది జీవితం ఎందుకు? స్వేచ్ఛ అంటే ఏమిటి అనే ప్రశ్నలకి చలం సమాధానం ఇలా ఉంటుందని ప్రముఖ విమర్శకుడు రచయిత వ్యాసకర్త సుదర్శనం గారి అభిప్రాయాన్ని చూద్దాం. "ఆనందానికి, సెక్సు ద్వారా కలిగే ఆనందానికి, స్వేచ్ఛలో సెక్సు ద్వారా కలిగే ఆనందానికి అని మూడు అంచెలుగా ఉంటోంది.

ఈ దృష్టితో సమాజంలోని స్త్రీల పరిస్థితుల్ని చలం విమర్శించారు. భావ విప్లవానికి కారకుడయ్యారు. స్వేచ్ఛ ప్రియత్వానికిప్ పెంపొందించారు... స్వేచ్ఛ అంటే స్థూలంగా

1. విశృంఖలత్వము (ఉన్న శృంఖలాల్ని వదిలించుకోవటం) అనీ,

2. నైసర్గిక జీవనం (సమాజానికీ, నీతి, ధనమూ, మర్యాదా వగైరా ప్రధానమైన నాగరకతకూ దూరంగా జీవనం ) అనీ రెండు అర్థాలు మాత్రమే యిచ్చారు. (సుదర్శనం 1982, పుట 203).

చలం గురించి కోడూరి వారి అభిప్రాయాన్ని తెలుసుకుందాం. "చలం రచనల్లో ప్రత్యేకించి అతడి కథల్లో నవలల్లో పాత్రల మనస్తత్వ చిత్రణ గురించి ప్రస్తా వించేటప్పుడు దానిని ప్రధానంగా మూడు తరహాలుగా వర్గీకరించవచ్చు. 'నేను – నాది' అనే Possessive instincts ఫలితంగా వ్యక్తి అంతరంగంలో చెలరేగే అలజడిని ఆవిష్కరించడం మొదటి తరహాకు చెందినదైతే, – వ్యక్తి తనలో ఉన్నాయని భావించుకునే విలువలకూ, వాస్తవ జీవనగతికీ వైరుధ్యం ఏర్పడినప్పుడు వాస్తవాన్ని అంగీకరించలేక, నమ్ముకున్న విలువలను వదులుకోలేక అతడు లోనయ్యే మానసిక ఆవేదనను చిత్రించడం, రెండవ తరహాకు చెందింది. ఇక. – మూడవది సంఘం, సంప్రదాయం నిర్దేశించిన విలువలను వ్యతిరేకించిన వ్యక్తు లు తమ విలువలను తాము అన్వేషించుకుంటూ చేసే జీవనయాత్రలో లోనయ్యే సంఘర్షణలకు అక్షరరూపం కల్పించడంగా పేర్కొనవచ్చు." ( శ్రీ రామ మూర్తి కోడురి 2005, పుట 68 ).

చలం కాల్పనిక వాది అని అనటానికి ఎటువంటి సందేహమక్కరలేదు. అయితే ఏ కాల్పనిక వాదీ యివ్వనంత ప్రాముఖ్యత స్త్రీ పురుష సంయోగానికి ( Sexual act) యిచ్చారు. మనషి మనస్తత్వం ఒక చిక్కు ప్రశ్న వంటిది. దాని ముడి విప్పగల సమర్థత మనస్తత్వ శాస్త్రజ్ఞుడికి మాత్రమే కాదు. నిశిత జీవిత పరిశీలనగల రచయితకు కూడా ఉంటుంది. చలం గారు అందుకు ఒక మంచి ఉదాహరణ. ( శ్రీ రామ మూర్తి కోడురి 2005, పుట 76). ఒక పరిధిలో పాత్రల మనో ప్రవృత్తిని అద్దంలో వలె ప్రతిఫలింపజేసిన కథకుడు చలం.

**హంపికన్యలు :**

హంపి కన్యలు కథలో కథనాయకుడు, పద్మనాభం, అతని భార్య రాజేశ్వరీ ప్రధాన పాత్రలు. వారు పిల్లలతో కలసి హంపి చారిత్రాత్మక ప్రదేశాన్ని చూడడానికి వేళాతారు. ఆ ప్రదేశానికి చూడ్డానికి కుర్రు సుందరి లేదా హంపి కన్య వస్తుంది ఆమెను చూసిన మన కథానాయకుడి అంతరంగ సంఘర్షణ ప్రారంభమవుతుంది. ఆమెతో స్నేహం కుదురుతుంది. ఇలా కథ కొనసాగితే బాగానే వుండును. కాని కథ ఇక్కడే అడ్డం తిరిగింది. అంతలోనే దొంగలు బీభత్సం

సృష్టిస్తుంటారు దానికి భయపడి అందరూ ఏవరికి వారు ఆయా స్థలాల్లో దాక్కుంటారు. కాని మన కథనాయకుడు, హంపి కన్య మాత్రం ఒకే చోట భయభ్రాంతులతో కలసి ఉంటారు.

అంతలో అతని ఆలోచనలు పరంపర కొనసాగుతుంది. హంపి కన్య ఈ రాత్రికి తనతో ఉండిపోతే బాగుండును. "ఆమె వంక తిరిగాను. ఇంకా కల విషయం భయంగానే ఉంది. దేవతలు కొద్ది కాలం కన్న నాపైని అనుగ్రహించడం మామూలుకాదు. అమూల్యమైన నిమిషాలు వ్యర్థ చేస్తున్నాయి ఆమె విద్యావంతురాలు. ఆమె రక్తంలోని ఆకర్షణ కళ్ళలో అనేక కళలలో ప్రకాశిస్తుంది ఆ జాలి, కోపం, ఆ అనుకంప, భయం, ప్రేమ ఎన్ని చంపలనించో తళతళమంటున్నాయి. ఆమె హృదయ మాణిక్యకాంతులు. (చలం 2004, పుట 102) ఎన్ని సార్లో తనని లోబరుచుకుందామని ప్రత్నించాడు. కానీ విఫలమయ్యేడు మన కథనాయకుడు.

చివరికి ఆ హంపి కన్య తన నుండి విడిపోతుంది. "నా చేయి చాచి ఆమె వైపు గుడ్ బై అన్నాను.

ఆమె తన చేతిని చాచకుండానే గుడ్ బై అంది.

మోటారు కారు రాళ్ళ మలుపులో మాయమయింది. ఆమె ఇండిఫరెన్స్ తో నేను కుంగిపోయాను. ఆ ఉదయాన లోకం నిస్సారంగా, అర్థ విహీనంగా కనబడ్డది. వారం రోజుల వరకు నేనా దెబ్బ తట్టుకోలేదు." (చలం 2004, పుట 118) చివరికి తన మనస్సు ఆధ్యాత్మికత వైపు మళ్ళుతుంది. "యే పుణ్య కర్మ వల్లనో యిల్లాంటి అదృష్టాలు తటస్థిస్తాయి అంతకంతేనని తృప్తిపడి దేవతల్ని స్తుతించు అంతేగాని, అదేదో సౌందర్యం వల్ల, ప్రతిభ వల్ల నువ్వు సంపాయించుకున్నావనుకుని, గడచిన అదృష్టాన్ని సాగదియ్యాలని చూచావా, స్త్రీలే కాదుదేవతలు కూడా కళ్లెర్ర చేస్తారు" (చలం 2004, పుట 119).

అనగా మనషికి కావల్సినది దోరకనప్పుడు దానిని అదృష్టంగానో, దురదృష్టంగానో తలచి బాధపడకుండా ఆధ్యాత్మిక చింతన వైపు మనస్సును మళ్ళించాలి అనే విషయం ఈ కథ ద్వారా సందేశాన్ని యిస్తున్నారు రచయిత. చలం నిజ జీవితంలో చివరి దశలో తాను రమణ మహర్షి ఆశ్రమాన్ని ఆశ్రయించడం మనకు తెలిసిన విషయం. ఆ ప్రభావమే కావచ్చు కథ చివరిలో ఆధ్యాత్మిక చింతన వైపు తన దృష్టిని మళ్ళించాడు. ఏది ఏమైనప్పటికి మనషి తాను చేసే పనిలో నీతి ఉంది అని తలచి చేసే ముందు ఆత్మకి, అంతరాత్మకి మధ్య జరిగిన సంఘర్షణగా అభివర్ణించవచ్చు.

**దోషగుణం :**

చలం గారి కథలన్నీ ఉత్తమ పురుషలోనే ఎక్కువగా కొనసాగుతాయని చెప్పవచ్చు ఈ కథలో కనకయ్య అనే కుర్రవాడు హై స్కూల్ విద్యార్థి. తాను బీద కుటుంబీకుడు కావడం చేత ఆ వూరి శారాదాంబ గారింట్లో ఉంటూ జీవనం గడుపుతాడు. కనకయ్యకు, శారాదాంబ దూరపు బంధుత్వం కూడానూ. అతనికి హఠాత్తు గా జ్వరం వస్తుంది మందులిస్తారు అయిననూ ఏ మాత్రం తగ్గదు. "ఆ రాత్రి భయపడి అందరు ఆయుర్వేద వైద్యుడు గోపయ్య గారిని పిలిచారు. ఆయన రోగి నాడి చూడగానే ఆ జ్వరం దోషగుణమన్నాడు. దానికి ఒకటే చికిత్స. ఏ స్త్రీ సంపర్క సమయంలో దోషగుణం తగిలిందో ఆ స్త్రీ తొడలో రక్తం తీసి దాంతో కలికం చేసి రోగి కంట్లో పెట్టాలి" (చలం 2004, పుట 11, 12). అనగానే ఆ వాదనను ఎవరూ అంగీకరించరు. ఆ స్త్రీ ఎవరు అనేది ప్రశ్న? రోగి అయిన కనకయ్యను అడుగుదామన్నా అతనికి మతిలేదు. ఆ వూర్లో ఎవరి మీద అనుమానం లేదు.

చివరికి ఆ వూరి వెలుపలి గుడిశలో కాపురమున్న 'నాగి' మీద అనుమానం కలుగుతుంది. కాని వాస్తవంగా తాను కాదని నిర్ధారణకొస్తారు చివరికి ఆ తల్లిదండ్రులకు శారాదాంబ పై అనుమానం కలుగుతుంది. "కనకయ్య శారాదాంబ గారినే పలవరించడమూ ఎలాగైనా ఆ స్త్రీ ఎవరో తెలుసుకుని కొడుకు ప్రాణాన్ని రక్షించుకోవాలనే ఆదుర్దా?" (చలం 2004, పుట 13, 14). వారిలో కనిపిస్తుంది వారు శారాదాంబను ప్రాధేయపడి వేడుకున్నారు. దానికి శారాదాంబ "నేను మాత్రం ఏం చేయగలనమ్మా, నేనైనా మనిషినే కదా! దేవి పూజ కుంకం పెడతాను తీసుకెళ్ళు" (చలం 2004, పుట 14).అంటుంది.

"కానీ ఎంత పతివ్రతలకైనా, ఏదో నిమిషాన ఏ పొరపాటు బుద్ధి పుడుతుందో చెప్పలేము. నువ్వు నీ రక్తం ఇచ్చి నా కుర్రాణ్ణి రక్షించాలి వాడు నువ్వేనని చెప్పాడు." (చలం 2004, పుట 16). అనగానే శారాదాంబ ఈ విషయం గురించి ససేమిరా అంటుంది.

ఈ విషయం తెలుసుకున్న భర్త కూడా రక్తం యివ్వమని చెబుతాడు అయినా ఆలకించని ఆమెను గొడ్డును పడేసినట్టు ఆమెని పట్టుకుని రక్తం తీసికెళతారు. కలికం చేసి అతని కంట్లో పెడతారు. వారం రోజుల్లో కనకయ్యకు జ్వరం తగ్గుముఖం పడుతుంది. పెరిగి పెద్దవాడవుతాడు.

ఈ కథంతా చెబుతోంది డాక్టర్ కామేశ్వర రావు. అతనే కనకయ్యని కథ చివరలో తెలుస్తు ంది మూఢ నమ్మకాలతో పాటు, భయాందోళన కల్గడం వలన మనిషి ఎటువంటి వ్యాధికి గుర్తై, అతని ప్రవర్తనలో ఏ విధమైన మార్పులు వస్తా యో ఈ కథ తెల్పుతుంది. దోషగుణమనగా తల్లి సమానురాలైన శారాదాంబ గారిపై కనకయ్యకున్న వాంఛ కావచ్చు, లేక కొడుకు సమానుడైన కనకయ్యపై శారాదాంబకు వున్న లైంగిక కోరిక కావచ్చు. అందువలననే ఆ గుణాన్నే దోషగుణమని మూఢ విశ్వాసాసులు నమ్ముతారు. కాని మనస్తత్వ శాస్త్ర పరిభాషలో చెప్పాలంటే అది ఇడిపస్ కాంప్లెక్స్ తో ముడిపడి ఉంది.

**సుశీల :**

ఈ కథలో ప్రధానపాత్రలు మూడు. నారాయణప్ప, సుశీల, పోలీసు సూపర్నెంటు సులేమాన్. సుశీల, నారాయణప్ప ఎంతో అన్యోన్యత గల దంపతులు. నారాయణప్ప తన భార్యకు, ఆమె వ్యక్తిగత మైన విలువలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడు. భర్తకు అనుకూలంగానే భార్య ఆలోంచించాలి అనే నిరంకుశత్వవాది కాదు. ఇది నారాయణప్ప గొప్పతనం. ఇక్కడే అసలైన సంఘర్షణకు తెర లేచింది. సుశీల భర్త తనకిచ్చిన స్వేచ్ఛను పురస్కరించుకొని తన విలువలను తానే అన్వేశించుకోవడంలో ఆమె ఏ దారుల్లో సంచరించినా అంతరంగ సంఘర్షణను తప్పించుకోలేకపోయింది. సంఘర్షణలో చివరలో ఆమె ఉదాత్తీకరణం వైపు పయనించింది నారయణప్ప స్వపీడన భావన (Masochism) తో తనకు తాను శిక్ష విధించుకున్నాడు.

భర్త నారాయణప్ప ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా సుశీల పోలీసు సూపర్నెంటు సులేమాన్ తో సంబంధం పెంచుకున్నది. సుఖించిది. కానీ సుఖం కంటే అపరాధ భావనతో కుమిలిపోతుంది. భర్తతో తనకు గల మానసికమైన బంధాన్ని పోందడానికి సుశీల ఉద్యమంలోకి ప్రవేశిస్తు ంది స్వదేశీ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహిస్తు ంది సులేమాన్ మోజులో, మత్తు లో ఉన్న కాలంలో ఉద్యమంలో ఆమెకు అర్థం లేని పనిలా అనిపించింది. ఆ మత్తు దిగిన తర్వాత తానే స్వాతంత్ర్య సమర యోధురాలయింది. ఈ చర్య ఆమెలోని అపరాధభావనను శుద్ధి చేసుకునేందుకు ఎంచుకున్న ఒక సాధనం. ఇదే ఆమెలో వచ్చిన ఉదాత్తి కరణ పరివర్తనం

నారాయణప్ప సత్యాగ్రహిగా బెయిల్ నిరాకరించి జైలులో క్షయరోగాన్ని కోరి తెచ్చుకుంటాడు. ఎందుకు? సుశీల, సులేమాన్ ల అక్రమ సంబంధం కారణంగా తనలో రగులుతున్న ఆవేదనను మరచిపోవడానికే. ఇది అతనిలోని స్వపీడన భావన.

నారాయణప్ప క్షయ వ్యాధితో బాధపడుతూ జైలు నుండి విడుదలై వచ్చినప్పుడు వ్యాధి బారినపడిన అతనిపై సుశీలకు ప్రేమ, ఆరాధన మరింత పెరిగిపోయాయి. భర్త సేవకు తన చేతుల్ని నిర్మలంగా ఉంచుకోలేక పోయానని ఏడుస్తుంది సులేమాన్ సుశీలను వెదుకుతూ అక్కడికి వచ్చినా అతడిని వెళ్లిపొమ్మంటుంది. భర్త సేవలో జీవితం గడపాలని నిశ్చయించుకుంటుంది. సులేమాన్ ను వెళ్లిపొమ్మని, ఏడుస్తున్న సుశీలతో నారాయణప్ప 'నీకు ఆనందం అక్కర్లేదూ' అని అతడితో వెళ్లమంటాడు. అందుకు సుశీల 'జరిగిందానికి ఏడ్చాను, అంతే!' అంటుంది. కథ ముగుస్తుంది

రావి శాస్త్రి రాసిన ఆరు సారా కథలు చాలా ప్రత్యేకమైనవిగా చెప్పవచ్చు. ఈయన కథల్లో సామాజిక వ్యవస్థకు సంబంధించిన ఇతివృత్తాలను తీసుకొని చెప్పడం కన్పిస్తుంది ఈయన కథలో గొప్ప తాత్త్వికత కన్పిస్తుంది సమాజానికి ఒక సందేశం యిస్తూ పాఠకుడిని ఆలోచింపచేస్తాయి కుడా.

**జరీ అంచు తెల్లచీర :**

ఈ కథలో విశాలక్షికి జరీ అంచు తెల్ల చీర ధరించాలనే బలీయమైన కోరిక ఉంటుంది. కాని తన తల్లీదండ్రులు బీదవాళ్ళు కావడం చేత ఆ కోరిక నేరవేర్చుకోలేక పోతుంది.. విశాలాక్షి అన్నయ్య స్నేహితుడు కనకరావు. అతడు విశాలాక్షి పై కన్నేస్తాడు విశాలక్షి అందాన్ని చూసి అనుభవించాలని చూస్తాడు కాని విశాలాక్షికి అతనంటే ఇష్టముండదు. విశాలక్షి తల్లికి మాత్రం కనకారావు పై సదాభిప్రాయం ఉంటుంది.

ఆమెను అతనికిచ్చి పెళ్ళి చేయలనుకుంటుంది. కనకారావు ఇంట్లో ఏవరు లేనిది చూసి విశాలాక్షి లోబరుచుకుంటాడు. "నాకు పెళ్ళయినా కాలేదు. ఏ ఒక్కడైన సాయపడ్డానికి నాకయిదుగురు భర్తలైన ఉన్నారు కారు. ఆడపిల్ల మీద, తెరచాటున సాహసం, చీకట్లో పరాక్రమం ప్రదర్శించిన కనకారావు" (మూర్తి వివిన (సం), 2007 పుట 271) ఇక్కడ కనకారావు జరీ అంచు తెల్ల

చీర కొనిస్తా నని చెప్పి తనను లోబర్చుకున్నాడని తెలుస్తుంది అందుకే విశాలాక్షి తన తండ్రితో బట్టల షాపుకు వేళ్ళినప్పుడు జరీ అంచు తెల్ల చీర మీద అసహ్యం పెంచుకుంటుంది. చివరికి ఆ కోరికను లోలోనే దహింపచేసుకుంటుంది.. తన కోరిక తీరదు.. తను ఏడుస్తుంది ఇది ఎన్నటికి తీరదు అని కతాంతంలో తెలుస్తుంది

**మెరుపు మెరిసింది :**

రావి శాస్త్రి రాసిన మరో కథ మెరుపు మెరిసింది. ఈ కథలో నీరజ ఓ స్కూల్లో పని చేస్తుంటుంది స్కూల్ కి బయలుదేరే సమయానికి ఏడతెరిపిలేకుండా వర్షం కురుస్తుంది ఆ వర్షంలోనే చింకి గొడుగు వేసుకొని బస్టాటపుకు వెళ్ళుతుంది. కాని బస్సు ఎంతకీ రాదు. అంతలో తన ముందు ఒక కారొచ్చి ఆగుతుంది. అందులో ఉన్న వ్యక్తిని చూస్తుంది మీకభ్యంతరం లేకపోతే కార్లో కూరోచ్చవచ్చూ అంటాడు. నీరజ కారేక్కుతుంది. అంతలో మీమ్మల్నెక్కడో చూసినట్టు జ్ఞాపకమండీ అంటాడు.

అలా ఇద్దరి మధ్య సంభాషణ కోనసాగుతుంది. నీరజకీ అతన్ని చూడగానే తన చిన్ననాటి స్నేహితుడు గుర్తుకోస్తాడు తన గురించిన ఆలోచనలతో సతమతమవుతుంది. ఆ అబ్బాయే కారతనా? అని అనుకుంటుంది. అలా ఆ రోజు ఇంటికి వెళ్ళి తన గురించి ఊహించుకుంటుంది. తనను పెళ్ళి చేసుకున్నట్లు, తనతో సెక్స్ అనుభవించినట్లు, రకరకాలుగా ఆలోచిస్తూంది కాని తన కోరుకున్న కోరికలు అన్ని వ్యర్థం అని తెలుసుకుంటుంది. అది ఒక మెరుపు మెరిసి మయమయుతున్నట్టుగా, తన జీవితం కూడా అలాంటిదేనని భావించుకుంటుంది.

తరవాతి రోజు వచ్చి కార్లో దింపుతాడేమోనని అనుకుంటుంది కాని రాడు..

“మెరుపులు మెరుపులు ఆశల మెరుపు

అదిగో మెరుపు,

ఇదే మాయమయింది.

మళ్ళీ మెరిసింది.

మయమయింది" (మూర్తి వివిన (సం), 2007 పుట 99). ఇక్కడ కార్లో అతడెవరో రావడం. ఆమెను కార్లో ఎక్కించుకొని మీమ్మల్నెక్కడో చూసినట్టుందని అనడం స్కూళ్ళో దింపడం. ఇదంతా ఆమె జీవితంలో మెరిసిన మెరుపు ఇదే. ఆ మెరుపు మెరిసి మాయమైపోయింది.

విమర్శకుడిగా ఆర్.ఎస్. సుదర్శనం సుప్రసిద్ధుడు. విమర్శనా రంగంలోనే కాకుండా ఆయన సృజనాత్మక సాహితీ రంగంలో కూడా కృషి చేశాడు. ఆయన అనుభంధాలు, అసురసంధ్య, మళ్ళీ వసంతం, సంసార వృక్షం అనే నాలుగు నవలల్నీ మధుర మీనాక్షి, కాలం తెచ్చిన మార్పు మొదలైన పద్దెనిమిది కథల్నీ రచించాడు.

సుదర్శనం గారి నవలల్లోను, కథల్లోనూ ప్రధానంగా ఆయన తాత్వి_ దృక్పథం కనిపిస్తుంది సుదర్శనం గార్ని మొదటి నుంచి ఇప్పటి వరకు ప్రభావితం చేసింది తత్త్వశాస్త్రంలోని వివిధ వాదాలు. ఆ వాదాలన్నింటిని సమన్వయం చేసి తనదైన ఒక తాత్త్విక దృక్పథాన్ని ఆయన సాధించాడు. ఆయన కథల్లోని పాత్రల్లో కూడా ఇదే కనిపిస్తుంది వివిధ తాత్త్విక దృక్పథాన్ని సమన్వయం చేసే ప్రయత్నం. ముఖ్యంగా తత్త్వశాస్త్రంలో చాలా కాలంగా భావవాదానికి (Idealism) భౌతిక వాదానికి (Materialism) మధ్య జరుగుతున్న వాదో పవాదాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలనే ప్రయత్నం. ఇవి రెండు వెర్వేరు కావని, రెండూ ఒకటేనని, అద్వైతం అంటే ఈ సమన్వయ భావమేనని ఆర్. ఎస్ సుదర్శనం గారు తన నవల ద్వారా, కథల ద్వారా చెప్పడానికి ప్రయత్నించాడు.

సుదర్శం గారి కథలన్నింటిలోను తానేమిటో తెలుసుకోవాలన్న అన్వేషణ, తనను తాను ఓ బయటి వ్యక్తి విష్లేంచినట్టుగా విశ్లేషించుకోవాలన్న ఆరాటం, వివిధ వాదాల్ని పాఠకుల ముందుంచి వాటిల్లోని ఏకత్వాన్ని వెలికి తీయాలన్న ప్రయత్నం కనిపిస్తుంది ఈ అన్వేషణ, ఈ విశ్లేషణ, ఈ ప్రయత్నం ఒక వ్యక్తిని కేంద్ర బిందువు చేసుకుని జరుగుతుంది. కాబట్టి ఈ కథలన్నీ యించుమించు ఉత్తమ పురుషలో (First persion singular) చెప్పబడ్డాయి.

ఈ కథలు చెబుతున్న ఉత్తమ పురుష 'నేను' లో ఎక్కువగా రచియితే కనిపిస్తాడు కొన్ని కథలు చైతన్యస్రవంతి శిల్పంలోనూ చెప్పబడ్డాయి. అందుకే ఈ కథల్లో స్వగతాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. పాత్రల బాహ్య స్వరూపాలకంటే వారి అంతర్గత స్వరూపాల మీదనే రచయిత తన దృష్టినంత కేంద్రీకరిస్తాడు ఈ కథల్లో తాత్త్విక చింతనకు సంబంధించిన అనేక వాద,

ప్రతి వాదాలను; చదువుతుంటే రచయితకు తాత్త్విక చింతనను గూర్చిన అవగాహన, ఆసక్తి ఎంత మోతాదులో ఉన్నయో అర్థమౌతాయి.

అయితే ఈ కథల్లో దొర్లే తాత్త్విక సంబధమైన చర్చల్లో ఎక్కాడా అస్పష్టతగానీ గందరగోళంగానీ ఉండవు. ఈ చర్చల్ని అతిగా సాగతీయటం గానీ, కథతో వీటికి సంబధంలేకపోవ డంగాని వుండదు. వాస్తవ పరి స్థితులకు, తాత్త్విక సూత్రాలను అన్వయించి ఏదో ఒక ఇదివరకు ఈ పాత్రలకు తెలీని జీవిత సత్యాలనూ, రహస్యాలనూ వాళ్ళు తెలుసుకున్నట్టుగా చిత్రించే ప్రయత్నం కనిపిస్తు ంది ఈ కథల్లోని ప్రతీ వాక్యమూ, ప్రతి సంభాషణా ఎంతో లోతైన బావన, ప్రతీకాత్మకంగా వుంటాయి. పైకి కనిపించే అర్థం ఒకటైతే తరచి చూసిన కొద్దీ కనిపించే అర్థం మరొకటుంటుంది. కథలన్నింటిలోనూ ఆత్మాన్వేషణ ప్రధాన వస్తు వుగా కనిపిస్తు ంది

**మధుర మీనాక్షి :**

ఈకథలో నాయకునికి (పేరు చెప్పబడలేదు. కథ ఉత్తమ పురుషలో చెప్పబడింది) మధుర వెళ్ళాలని పిస్తు ంది అతనికి మధుర అనే పేరన్నా, మధుర దేవాలయంలో ఉండే మీనాక్షి అమ్మవారన్నా చాలా యిష్టం. అతడు మధురకు వెళ్ళాలనుకోవడానికి ఇది పైకి కనిపించే కారణం. నిజానికి అతడు మధుర వెళ్ళాలనుకోవడానికి కారణం తనను తాను తెలుసుకోవాలన్నా అన్వేషణా శీలత్వం.

అతనికి భార్య పోయింది. వ్యాపారంలో నిమగ్నుడైపోయి ఒంటరితనాన్ని జయించడానికి ప్రయత్నిస్తా డు కానీ అతడిలోని ఒంటరితనం అంటే బయటి ప్రపంచంతో సంబంధం లేకపోవడం, ఏదో రూపంలో బయటపడ్తూ నే వుంటుంది పరిసరాన్ని పూర్తిగా మరచిపోవడం అప్పుడప్పుడు స్పృహ కోల్పోవడం, పేకాట ఆడుతూ మద్యలో లేచిపోవడం లాంటి సంఘటనలు అతనిలో పేరుకుపోయిన ఒంటరితనాన్ని సూచిస్తా యి

మధురలో మీనాక్షి దేవాలయానికి వెళ్తా డు మీనాక్షీదేవిని దగ్గరనుంచి చూసే అవకాశం లభించదు. చొక్కా బనీను విడిచి ఒక్క మొలకు మాత్రమే బట్ట కట్టుకొని వెళ్తేనే మీనాక్షి విగ్రహం దగ్గరకు వెళ్ళనిస్తా రట అప్పుడతనికి చొక్క బనీను విప్పెయ్యాలనిపించదు. మీనాక్షీదేవిని స్పృష్టంగా చూడకుండానే దేవాలయంలోంచి బయటికొస్తా డు అప్పుడే అతనికి కొంచెం దూరంలో

ఓ అందమైన యువతి కనిపిస్తుంది ఆమెను కలసుకోవాలని అతని మనసు ఆరాటపడుతుంది. కానీ ఆమెను దూరం నుంచి తప్ప దగ్గర్నుంచి చూడలేకపోతాడు.

ఆ మర్నాడు అతడు చొక్కా బనీను వేసుకోకుండా లుంగీ మాత్రమే కట్టుకొని వచ్చి మీనాక్షి దేవి విగ్రహాన్ని చాలా దగ్గర్నుంచి చూస్తాడు ఆ విగ్రహం అతనికి గొప్ప సౌందర్య మూర్తిగా, శృంగార మూర్తిగా కనిపిస్తుంది ఆ తర్వాత అతనికి నిన్న చూసిన యువతిని కూడా చాల దగ్గర్నుంచి చూసే అవకాశమూ, ఆమెను పరిచయం చేసుకునే అవకాశమూ కల్గుతుంది. ఆమె పేరు మీనాక్షి అనీ, ఆమె అక్కడి కాలేజీలో ఫిలాసఫి లెక్చరర్ గా పని చేస్తున్నదని తెలుసుకుంటాడు మూడోరోజు కూడా అతడు అర్థనగ్నంగా వెళ్ళి గుడిలోవున్న మీనాక్షిదేవి విగ్రహాన్ని దర్శించుకొని 'ఇంతటి సౌందర్యమూర్తి అయిన దేవి విగ్రహాన్ని నేనెక్కడా చూడలేదు' అనుకుంటాడు. అతడికి గుడిలో విగ్రహ రూపంలో వున్న మీనాక్షికి, బయట మనిషి రూపంలో వున్న మీనాక్షికి దగ్గరి పోలిక కనిపిస్తుంది అతడు మీనాక్షి ఇంటికి వెళ్తాడు ఆమె అతనికి అద్వైత సిద్ధంతాన్ని బోధిస్తుంది

" మీనాక్షి దేవి ఎలా వుంది ?

ఏ మీనాక్షి దేవి అని కొంటేగా చేబుతాడు

అప్పుడు ఏదైన ఫరవాలేదు. రెండూ ఒకటే ..అని సమాధానం చేబుతూ.. ఏమిటాలోచిస్తున్నారు? రూపం లేనిది భావమూ, భావం లేనిది రూపమూలేవు. నామం కూడా రూపంతో పాటే ! నామం, రూపం మీలో కలిగించే భావమే ప్రధానం. అయినప్పుడు మీనాక్షి ఒకటే, రెండు కాదు" (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 14 - 15 ) అంటుంది.

మీరు మధురకు ఎందుకు వచ్చారు. ? అని ప్రశ్నించింది.

"నాకు హృదయం విప్పి చెప్పలనిపించింది. చెప్పాను. జీవితం అర్థం కాక, స్వేచ్ఛ కోసం, శాంతి కోసం, ఆనందంకోసం, అనుభూతి కోసం. ఏమిటో తెలియని దానికోసం వచ్చాను. అని చెప్పాను. కాఫి పూర్తి అయింది." (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 19)

తన భార్య గురించిన వివరాలు అడుగుతుంది. 'వ్యక్తి చనిపోవచ్చు ఆ భావం మీలో పోలేదుగా'.. దానికి సమాధనం చెప్పలేను రెండేళ్ళుగా నాలో వాంఛ లేదు. నాలో ఏదో మార్పు వచ్చింది. చనిపోయిన నా భర్యను గూర్చి కూడా వాంఛతో దుఖించలేదు. ఎన్నాళ్ళనుంచో

జీవితం గతానుగతంగానే జరుగుతూ వచ్చింది. మీనాక్షి మీద వున్న గాఢమైన వాంఛను వ్యక్త పరుస్తా డు "ఆమె కాఫీ పట్టుకొచ్చింది. తలనిండా మల్లెలు తురుముకొన్నది. చీర మార్చి తెల్లని చీర కట్టుకున్నది. దేవతలా మనోజ్ఞంగా ఉన్నది." ఆ తర్వాత అతడు ఆమెతో లైంగికంగా ఐక్యమైపోతాడు. గొప్ప సుఖాన్ని అనుభవిస్తా డు

ఆ రాత్రి అతనికి చక్కగా నిద్ర పడ్తుంది నిద్రలో కలలో..తను చనిపోయినట్టుగా, ఆ మర్నాడు అతడు మీనాక్షి యింటికి వెళ్ళగానే ఆమె చనిపోయిందని తెలుస్తుంది రాత్రి అతనికి చనిపోయినట్టుగా కలొచ్చింది. కానీ మర్నాడు మీనాక్షి చనిపోయిందని తెలిసింది. మీనాక్షి చనిపోవడమంటే తనే చనిపోవడమని ధ్వని.

**కొండమెట్లు :**

ఈ కథను ఆర్. ఎస్. సుదర్శనం గారు చైతన్య స్రవంతి శిల్పంలో చెప్పాడు. ఈ కథలో ప్రభుత్వోద్యోగంలోంచి రిటైరైన ఓ ఉద్యోగస్తు డు తిరుపతి దేవస్థానం వారి కాలేజిలో లైబ్రేరియన్ గా ఉద్యోగం సంపాదిస్తా డు కాలేజిలో చదువుకుంటున్న ఆడపిల్లలకొచ్చే ఉత్తరాల్ని చదువుతూ వాటిని వెంటవెంటనే ఆ ఉత్తరాలు ఎవరికైతే వచ్చాయో వాళ్ళకివ్వకుండా కొన్ని రోజులు తన దగ్గరే ఉంచుకుంటాడు. అలా జానకి అనే అమ్మాయి కొచ్చిన ఉత్తరాన్ని వెంటనే ఆమెకివ్వక పోవడం వల్ల, ఆ అమ్మాయి ఆ ఉత్తరం కోసం ఎదురు చూసి చూసీ యిక ఆ ఉత్తరం రాదనుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని తెలుసుకుంటాడు.

ఆ అమ్మాయి తన వల్లే చనిపోయిందని భావిస్తా డు ఈ పాపానికి పరిహారంగా తిరుపతి కొండమీదికి కాలి నడకన వెళ్ళి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలనుకుంటాడు. అలా కొండ మెట్లెక్కుతూ కాలుజారి పడిపోతాడు. కాలు విరిగిపోతుంది. హాస్పిటల్ పాలౌతాడు. బొంబాయిలో ఉన్న అతని కొడుకు తండ్రి దగ్గరకొచ్చి సపరిచర్యలు చేస్తా డు అయినా పాపం చేశానన్న అతనినిలోని పాప భీతి అతన్ని అపరాదభావానికి గురిచేస్తు ంది

పాపం చేశానన్న భీతి పోందుతూ ఆత్మవంచన (Bad faith) కు దారి తీస్తు ంది చివరికి ఈ విధంగా తప్పు చేశానన్న బాధను వెలబుచ్చుతూ దేవుడి పై భారాన్ని మోపుతూ ఈ విధంగా

ఆస్థిత్వ వాదాన్ని బలపరిచే విధంగా మాట్లాడుతూ “వద్దు.... ఈ దేహం పనికిరాదు. స్వామి నన్ను కొండకు రమ్మంటున్నాడు. ఎక్కడానికి ఇంకో దేహం కావాలి. చూడు! నాయనా... ఈ దేహానికి అగ్ని సంస్కారం చెయ్యడాని కొచ్చావ్...చేసిపో ” (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 57) అంటాడతడు.

**కన్నుల వెలుగు :**

సుదర్శనం గారు రాసిన మరో గొప్ప కథ కన్నుల వెలుగు. ఈ కథలో విజయ్, ధర్మవేణి భార్యాభర్తలు ఒకర్నొకరు అర్థం చేసుకోవడంలో వాళ్ళకిబ్బంది లెదురౌతాయి. ఇద్దరిలోను అహం ఎక్కువే. విజయ్ రోజు వారి పనితో నిమగ్నమై క్షణం తీరిక లేకుండా ఏకాంతంగా గడపటం అనేది అలవాటుగా చేసుకుంటాడు.

అతని విషయంలో ఏకాంతమంటే “ఏకాంతమంటే ఆలోచించటం, ఆలోచిస్తే అసంతృప్తి హృదయంలో బాధా, గుర్తు కు తెచ్చుకోవటమే. అందువల్ల ఆలోచనకు అవకాశం లేకుండా మనస్సుని ఏదో వ్యాసంగంలో, ఒక పరుగులో ఉంచుతున్నాడు.” (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 85) తను కట్టుకొమ్మన్న చీరె కట్టుకోలేదని అతడు, భర్త అయిన విజయ్ కుమార్ అతని చేతులతో అన్నం తినిపించలేదని ఆమె ఇలా ఒకర్నొకరు సంపూర్ణంగా ప్రేమించుకోలేక పోతారు. అహాన్ని జయిస్తే తప్ప ఒకర్నొకరు ప్రేమించుకోలేరని చెప్పి ఈ కథలో Dr. ప్రేమలత (కళ్ళడాక్టర్) ఆ భార్యాభర్తల కళ్ళు తెరిపిస్తు ంది

**అమృతుడు :**

సుదర్శనం రాసిన మరో కథ అమృతుడు. ఈ కథలో వదిన, మరిది మధ్య యేర్పడే ఒక అసామన్యమైన సంబంధం చిత్రణ కన్పిస్తు ంది సమాజం కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు, వ్యవస్థ, సంప్రదాయం అంతా కూడా వదినను తల్లిగా చూడాలని, మరిదిని వదిన కొడుకులా చూసుకోవలని చెబుతుంది.

ఈ కథలో వదిన, మరిది మధ్య యిందుకు పూర్తిగా వ్యతిరేకమైన సంబంధం యేర్పడుతుంది. ప్రసూనకు పెళ్ళవుతుంది. మంచి హోదాగల ఉద్యోగంలో ఉన్న అనుకూలుడైన భర్త ఆమెకు లభించాడు కోరిన నగలు చీరలు, సొంతకారు కావలసినంత తీరిక. అందరూ ఆమెను

అదృష్టవంతురాలవన్నారు. అయినా ఆమెలో ఏదో అసంతృప్తి పెళ్ళయి నాలుగేళ్ళయిన ఆమెకు పిల్లలు కలగలేదు.

ఆమె భర్త ఎప్పుడో ఉద్యోగానికి సంబంధించిన పనుల్లో బిజీగా వుంటూ ఆమెతో ఎక్కువసేపు గడపలేకపోతాడు. ఈ కారణాలవల్ల ఆమెకేమి తోచని పరిస్థితి యేర్పడుతుంది. సరిగ్గా అప్పుడు ఆమె జీవితంలోకి అమె మరిది వేణు ప్రవేశిస్తాడు వేణు తత్త్వశాస్త్రం బాగా చదువుకున్నాడు చదుకోవడమే కాకుండా అతనిలో తాత్త్వికదృష్టి సహజంగానే ఎక్కువగా వుంటుంది ప్రసూనలో కల్గే అనేక తాత్త్విక పరమైన సందేహాలకు అతడు సమాధానాలు చెబుతాడు అతడు రావడంతో ప్రసూనలో జీవితం మీద ఆసక్తి పెరుగుతుంది వేణులో మార్మికవాదం వైపు (Mysticism) మొగ్గు కనిపిస్తుంది హేతువాదాన్ని అధిగమిస్తేకాని ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోలేమంటాడు ప్రసూన భర్తకివాన్నీ పట్టవు ఏ విషయాన్ని గూర్చైన లోతుగా అలోచించడం, తర్కించడం అతనికి హాస్యాస్పదంగా కనిపిస్తుంది

వేణు అన్నయ్య దగ్గర కొద్దిరోజులుండి ఉద్యోగానికి సంబంధించిన ఇంటర్వ్యూ కోసం ఢిల్లీ వెళ్ళిపోతాడు. అతడు వెళ్ళిపోయాక ప్రసూనకు మళ్ళీ శూన్యమనిపిస్తుంది కొద్దిరోజుల తర్వాత వేణు మళ్ళీ వస్తాడు ఈ సారి అతడు వాళ్ళ వదిన ప్రసూనకు యింకా దగ్గరౌతాడు. పెళ్ళి విషయం వచ్చి 'ఎలాంటి అమ్మాయైతే పెళ్ళి చేసుకుంటా'వని ప్రసూన అడిగితే 'నీవలె ఉండే అమ్మాయైతే చేసుకుంటా' నంటాడు. వేణుతో కలిసి ప్రసూన హంపీ శిల్పాలను చూడటానికెళ్తుంది హంపీలోని శిల్పాలను చూస్తూ వేణు తన వెనుక జన్మను గుర్తు చేసుకున్నాడు ఇద్దరూ కలిసి హంపీలోని భూగర్భ దేవాలయాన్ని చూడబోతారు. అక్కడ వాళ్ళకొక త్రాచుపాము కనిపిస్తుంది భయంతో ప్రసూన వేణును గట్టిగా చుట్టుకొని ముఖం అతని వీపున దాచుకుంటుంది.

ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత వేణు మళ్ళీ ఢిల్లీ వెళ్ళిపోతాడు. అక్కడ్నుంచి హరిద్వార్ వెళ్తున్నానని పదిరోజుల తర్వాత వస్తానని ఉత్తరం రాస్తాడుకానీ అతడు మళ్ళీ రాడు. ఏమైపోయాడో తెలీదు. ప్రసూనకు కొడుకు పుడ్తాడు అతనికి వేణు అని పేరు పెట్టుకుంటుంది. ఇరవయేళ్ళ తర్వాత 'అలా వెళ్ళొస్తానమ్మా' అంటూ బయటకు వెళ్తున్న కొడుకును చూసి ప్రసూన వేణును గుర్తుచేసుకుంటుంది వేణు ఆమె హృదయంలో 'అమృతుడు'. ప్రసూనకు పుట్టిన కొడుకు వేణువల్లనే పుట్టాడా? అన్న విషయాన్ని రచయిత స్పష్టంగా చెప్పలేదు.

భూగర్భ దేవాలయంలో వాళ్ళకు పాము కనిపించడం, ప్రసూన వేణును కౌగిలించుకోవడం -ఆ తర్వాత వేణు మాయమైపోవడం, అంతకాలం సంతానంలేని ప్రసూన గర్భవతి కావడం, ఆమెకు కొడుకు పుట్టడం, అతనికామె 'వేణు' అని పేరుపెట్టుకోవడం, కొడుకు వేణులో ఆమెకు మరిది వేణు కనిపించడం -ఇదంతా ప్రసూన వేణు వల్లనే గర్భవతి అయివుంటుందన్న అనుమానం యింకా బలపడ్తు న్నది ఈ కథలో ప్రసూన, వేణుల మధ్య జరిగిన చర్చల్లో మానవ జీవితాన్ని చాలా లోతుగా పరిశీలించడం కనిపిస్తు ంది

"త్రాచుపామును చూస్తే మనిషికి అంత విపరీతమైన్ భయం ఎందుకో అర్థం కాదు" అని ప్రసూన అంటే 'దానికి కారణం త్రాచుపాములో వున్న విశిష్టత. సౌందర్యం, శక్తి చైతన్యము, మృత్యువు - యివన్నీ త్రాచుపాములో మూర్తీభావం పొందుతాయి వదినా!' అంటాడు వేణు.

మరోచోట ప్రసూన 'అయితే సౌందర్యం మీది కోరికను నిగ్రహించుకొని, సౌందార్యాన్ని పొందటమే కర్తవ్యం అంటావా? ' అంటే 'అది కూడ కాదు! ఆ అనుభూతిలో, నిగ్రహించుకోవటంలోని అసంతృప్తి వుండదు అలా అని కోరిక ఉధృతమూ తగ్గదు. అది భాషలకూ, మామూలు ఊహకు అతీతమైన సత్యం. పొందకుండా పొందడం, పొంది పొందక పోవడం అనాలి' అంటాడు వేణు. మధుర మీనాక్షి తర్వాత సుదర్శనం గారు రాసిన కథల్లో ఈ అమృతుడు గొప్పకథ.

త్రిపురనేని గోపిచంద్ రాసిన రచనలలో నవల (అసమర్థుని జీవ యాత్ర 1946) ప్రక్రియలో ప్రధానంగా మనోవిశ్లేషణ ద్వారా తనకు తానే సాటి అని నిరూపించుకున్న రచయిత గోపిచంద్. అయితే గమ్మత్తైన విషయం ఏమిటంటే నవల కంటే ముందే మనస్తత్వ ప్రధానమైన కథలను రాస్తూ వచ్చారు. గోపిచంద్ రచన సహజత్వానికి పెట్టింది పేరు. ఇతివృత్తంలో, కథనంలో పాత్ర చిత్రణంలో, సంవాదంలో, వర్ణనలో, భాషా శైలిలో సహజత్వం ఉట్టి పడుతుంది.

వాస్తవానికి కథ రచయితల్లో చక్కనైన భాష శైలి ఉపయోగించిన వారు అప్పట్లో అరుదుగా కన్పిస్తా రు అంతేకాదు మన:ప్రవృత్తు ల పరిశీలనలను చిత్రించే సందర్భంలో వారి నైపుణ్యం అత్యంత విలక్షణంగా కన్పిస్తు ందని చెప్పవచ్చు. గురజాడ యిచ్చిన స్ఫూర్తితో కథా సృష్టికి పునాది వేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మలితరం రచయితలలో గోపిచంద్ ఒకరు.

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, మతపరంగా పని చేసే వివిధ శక్తుల అవగహనతో రచనకు పూనుకొని, ప్రతిభ వ్యుత్పత్తులతో శిల్ప కల్పన కావిస్తూ తెలుగు కథ ప్రపంచానికి వ్యాప్తిలోతెచ్చినారు.

గోపిచంద్ గారు తమ కథల గురించి ప్రస్తాయిస్తూ ఒకనోక సందర్భంలో (నేనూ - నా కథలూ) ఇలా చెప్పారు. "ఇక నా కథల గూర్చి చెప్పాలంటే జీవితంలో ఒక ప్రత్యేక పద్ధతి లేనట్టే నా కథ రచనకూ లేనట్టనిపిస్తుంది కొన్నింటికి నేను సంఘటనలకు ప్రధాన్యమిచ్చి వ్రాస్తే మరి కొన్నింటిని సంభాషణలకు ప్రాధాన్య మిచ్చి చిత్రించాను. మరి కొన్నింటిని మనస్తత్వము వాతావరణము ప్రధానంగా రూపొందించాను. అన్నింటి ప్రభావము నాపై కలదు. ఐదారు సంఘటనలతో కథను వ్రాయబూనుకొంటే దానికి నవల లక్షణాలు సంక్రమిస్తాయి ఒక్కొక్క విషయాన్ని చేపట్టి దానికి తగ్గ పద్ధతిని అనుసరించి వ్రాయడం నా పద్ధతి. కథకు క్లయిమాక్స్ పెట్టడం, మనస్తత్వ చిత్రణ ఒక్కొక్కప్పుడు అవసరము కావచ్చు. నా కథలు స్కెచ్ ల వలే, మరికొన్ని వ్యాసాల వలే ఆ ఛాయలు కన్పించినవి లేకపోలేదు.

ప్రతి కథ రచయితది ఏదో ఒక పద్ధతి అవుతుంది. ఏ పద్ధతిలో ఇమడకపోతే అది కొత్త పద్ధతి అవుతుంది. ఒక వ్యక్తిని ఒక దృక్కోణం నుండే పరిశీలించి వ్రాయవచ్చును, లేక వివిధ దృక్కోణాలతో తరచి చూచి చిత్రించవచ్చు."

గోపిచంద్ కథకుడు, నవలాకారుడు, వ్యాస కర్త, నాటిక రచయిత. సాహిత్య ప్రక్రియలన్నింటిలో తన ప్రతిభ కన్పిస్తుంది ఆయన రాసిన నవల అసమర్థుని జీవయాత్ర తెలుగు సాహిత్యంలో అప్పటికి ఇప్పటికి పాఠకాదరణ అందుకుంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆ నవలలో సీతారామారావులాంటి వాళ్ళు సమాజంలో ఎక్కడో అక్కడ ఉండడం కన్పిస్తుంది ఆయన రాసిన మరోక నవల 'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా'. ఈ నవల ప్రధానాంశం ఆధ్యాత్మిక వాదానికి, భౌతిక వాదానికి అనుసంధానం చేస్తూ అందులోంచే పుట్టిన వీలునామా. గోపిచంద్ ప్రతిభకు కొలమానంగా ఈ నవలను చెప్పవచ్చు.

గోపిచంద్ రేడియో నాటికల్లో శ్రోతలను ఆకట్టుకున్నవి ఎన్నో ఉన్నాయి. వీరి కథల్లో ఇతివృత్త వైవిధ్యం ప్రదర్శించే రచనలు ఎక్కువే. ప్రాచీనమైన కావ్య, పురాణాల్లోని ప్రాసాంగిక ఇతివృత్తాలు మొదలుకొని, అమూర్తమైన చిత్త ప్రవృత్తులైన రకరకాలైన ఇతివృత్తాలు సృష్టించబడ్డాయి.

ఈయన రాసిన మొట్టమొదటి కథ శంబుక వధ. ఇదే పేరుతో తన తండ్రి రామస్వామి చౌదరి నాటకం రాసినారు. ఆ తరవాత రాసిన కథ ఒకని గొప్పతనం. ఈ కథలో సమాజం ఒకరిని గొప్పవాడినంటుంది. అనవసరమైన ఆదరాభిమానాలు చూపిస్తుంది అలా గౌరవాలు పొందిన ఒక పెద్దమనషిగా చెలామణి అవుతుంటాడు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకోని వెటకారంగా చిత్రించడానికి రాసిన కథ.

గోపిచంద్ రాసిన కథలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్యాయానికి గురైన పేద ప్రజలను అక్కన చేర్చుకోనే కథలు మనకు కన్పిస్తాయి 'ధర్మవడ్డి,' 'ఉభయకుశలోపరి,' 'బీదవాళ్ళంతా ఒకటి' అన్న కథలను చూస్తే ప్రజాహితాని దృష్టిలోంచుకోని రాశారని చెప్పవచ్చు.

గోపిచంద్ రాసిన కథలో మనోశాస్త్రంలో ఫ్రాయిడ్ చెప్పిన లైంగిక సిద్ధాంతంలో స్వపీడన కామం, ఉపచేతన గురించి పేర్కొన్నారు. దానిని ఆధారంగా చేసుకొని గోపిచంద్ కథను చక్కని కథా కథన శిల్పంతో రాశారు

**పతివ్రత ఆంతతంగికం :**

ఈ కథలో ఒక పతివ్రత యొక్క అంతరంగాన్ని చిత్రించారు గోపిచంద్. ఒక భర్త చాటు భార్యని పతివ్రతగా పరిగణించడంలో, అదరించడంలో ఏటువంటి అశ్చర్యం ఏమి లేదు. ఆ ప్రాతివ్రత్యానికి భంగపాటు ఆమె చేసినట్లు సమాజానికి దాఖలాలు కూడా లేవు. అటువంటి స్త్రీ బ్రతుకు హఠాత్తుగా బద్ధలైంది. భర్త ప్రమాదంలో మరణించాడన్న విషయం తెలుసుకున్న భార్య స్పృహ తప్పి పడిపోతుంది. అయితే, ఆదే సమయంలో ఆమె ఉపచేతనలో ఉన్న అణచబడిన లైంగిక పరమైన కోరికలు ఒక్కసారిగా బయటికి బుసలు కోడుతుంది. దీన్ని చిత్రిస్తూ గోపిచంద్ రాసిన కథ గోప్పది.

అయితే ఇలాంటి అంతరంగికం గల వ్యక్తి పతివ్రత అవునా, కాదా అన్న ప్రశ్న కూడా ఉద్భవిస్తు ంది ప్రతి పతివ్రత అంతరంగికం అంతే అని చెప్పడమూ కాదు. ప్రతి వ్యక్తిలో శైశవ దశ నుండే లైంగిక పరమైన భావాలుంటాయని ఫ్రాయిడ్ చెప్పారు. ఆ కోరికలు తీరనప్పుడు సుప్త చేతనలో దాగి ఉంటాయని కూడా చెప్పాడు. అంతే కాకుండా నిజానికి ఈ ప్రవృత్తిలో ప్రతి మనషిలో సహజాతం Instint ఉంటాయి.

**దారిద్ర్యం :**

ఈ కథలో నిరుపేద యిల్లాలు, ఆఫిసు నుండి అలసి సోలసి ఇంటికి చేరే భర్తను వచ్చీ రాగానే ఎదిగొచ్చిన బిడ్డకు పెళ్ళి చేయాలని గొడవకు దిగేది. దీంటో అసహనానికి గురైన భర్త కర్రతో భార్యను కొట్టేవాడు. ఆమె భోరున ఏడ్చేది. ఇది ప్రతి రోజు జరిగే ఒక తంతువుగా మారింది. అతడు వచ్చీ రాగానే అడగరాదని, అడిగితే కొడతారని తెలిసి కూడా మరీ అడిగేది . అనగా అమె తన నుండి దెబ్బలు కొరుకుంటుందని తెలుస్తు ంది దీనిని మనస్తత్వ శాస్త్రవేత్తలు స్వపీడన కామంగా పేర్కొన్నారు.

**జెలసీ :**

గోపిచంద్ రాసిన 'జెలసీ' అనే మరో కథను చూద్దాం. ఈ కథలో కాంతమతికి శ్యామలరావు పట్ల లైంగిక పరమైన ఆకర్షణ ఏర్పడింది. మరో అమ్మాయి అతనితో తరుచు మాట్లడుతుండంతో ఆమె తనకు పోటిగా తయరయిందన్న కుంతనానికి లోనవుతుంది. ఇది అసూయగా వ్యక్తమవుతుంది ఈ అసూయ వెనుక వున్న ఆంతర్యాన్ని పసిగట్టిన శ్యామలరావు కాంతమంతికి తన ప్రేమ హస్తా న్ని అందిస్తా డు దీంతో పోటిలో గెలిచనన్న భావనతో పాటు గుర్తింపు లభించిందన్న తృప్తి ఆమెలో కల్గుతాయి. లైంగిక ఆకర్షణ సూటిగా కాక అసూయ మాధ్యమంగా వ్యక్తమవ్వడం ఈ కథలో ప్రధాన అంశం.

**ధర్మవడ్డీ :** ఈ కథలో సూరయ్య తండ్రి అందరికి న్యాయబద్ధమైన రీతిలో అందరి అవసరాలకు అనుగుణంగా నేలకు నూటికి రూపాయిన్నార చోప్పున్న యిస్తాడు సూరయ్య తండ్రి మెత్తనివాడు సహృదయుడు అదే అదనుచూసుకోని తనకు అప్పు చెల్లించలేదు. ఆస్తి అంతా పోయి దీవాల దీశాడు. అది తట్టుకోలేక చనిపోతాడు. ఈ సంఘటనను చూసిన సూరయ్య తండ్రి మరణానికి కారణం ఈ సంఘమేనని భావించి కఠిన హృదయుడుగా మారి తనకీ మిగిలిన మనషులకి ఒకటే సంబంధం అదే ధర్మ వడ్డీ వ్యాపారం.

ఇలా కొంతకాలంగా రైతులను పీల్చి పిప్పి చేసి అచిరకాలంలోనే ఆ ఊళ్ళో పెద్ద షావుకారు అయ్యాడు. అతని మీద ఉళ్ళో అసూయ, అసహ్యం కూడా పెరిగింది. అతన్ని చూస్తే భయమేసేది కాని యిష్టం పుట్టేది కాదు. అదే ఉళ్ళో రైతు చంద్రయ్య, సూరయ్య దగ్గర రెండోదల రూపాయాలు అప్పు తీసుకున్నాడు. కాని సూరయ్య పెట్టిన గడువులో అతను డబ్బు చెల్లించలేదు. పైగా సూరయ్యను చంద్రయ్య మూఠ పది మంది కలసి చితకబాదారు.. అప్పటి నుండి అతనిలో ఒక భయం పెరుకుపోయింది. ఆ ఊళ్ళో అందరూ సూరయ్య పని అయిపోయిందని భావించారు. ఏ డబ్బు కోసం జనాలు భయపడ్డారో ఆ డబ్బు సమయానికి సూరయ్యను ఆదుకోలేకపోయింది.

చివరకు మానసిక సంఘర్షణ ఎక్కువై అతను పిచ్చివాడై పోయాడు. రాళ్ళనే డబ్బులు భావించి ఆ ఊళ్ళో తిరుగుతుండేవాడు. చివరికి రాళ్ళ మూటతో సహా ఊరికి దగ్గరగా ఉన్న బావిలో పడి తుది శ్వాస విడుస్తాడు మనషికి డబ్బే ప్రధానం అనుకుంటే పోరపాటే అదోక అవసరానికి ఉపయోగించుకోవాలి తప్ప దానిపై వ్యామోహం పెంచుకోవద్దు. పెంచుకుంటే ప్రాణానికే ముప్పు అనే సందేశాన్ని రచయిత చూపించారు.

నవీన్ అనగానే అంపశయ్య అను పేరు స్ఫురణకి వస్తుంది ఈ పేరు తెలియని వాడు లేడంటే అతిశయోక్తి కాదు. తెలుగు రచయితల్లో నవీన్ పై అత్యంత గాఢంగా ప్రభావితం వేసిన రచయితలు చలం, శ్రీ.శ్రీ బుచ్చిబాబు మొదలైనవారు. అదేవిధంగా పాశ్చాత్య రచయితలను చూస్తే సిగ్మండ్ ఫ్రాయిడ్, వర్జీనియా వుల్ఫ్ వారు అనేక సందర్భల్లో స్వయంగా ప్రకటించుకున్నారు. అంతేకాదు దీని స్పష్టతను తెలుసుకోవడానికి ఆయన రచనలే తార్కాణంగా కన్పిస్తున్నాయి కూడా.

నవలా చక్రవర్తిగా ఈ ప్రక్రియతోనే సుస్థిర స్థానం, శాశ్వతమైన పదవీ అలంకరించిన వీరు కాలరేఖలు అనే మరో నవలతో సాహితీ ప్రపంచంలోనే మరో మెట్టుకు ఎదిగారు నవీన్. కాలరేఖలకు

లభించిన కేంద్ర సాహిత్య అకాడమి అవార్డును అందుకుని తన కంటే గొప్పవారైన తెలంగాణ రచయితలైన దాశరథి రంగాచార్యులు, కాళోజీల సరసన నిలిచాడని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదని చెప్పవచ్చు. నవీన్ ఏదైన ఒక వాస్తవమైన సంఘటనను, దృఢ సంకల్పంతో చెప్పడంలో నిర్భయంగా రచనలు చేశారు. అతని అధ్యాపక, విద్యార్థి, స్నేహితులు వీరితో పంచుకున్న అనుభవాలు తీసుకోని రచనల్లో చెప్పడంలో కూడా వీరు దృష్టి సారించారు.

నవీన్ సాహితీ జీవితంలో మరుపురాని ఘట్టాలను, అనుభవించిన అనుభవాలను, అనుభూతులను, సందేశాలను, తన రచనల ద్వారా అందించారు.. ఆయన రాసిన 25 నవలను, దాదాపుగా మూడు కథల సంపుటాలను చూస్తే అవగతమవుతుంది.

నవీన్ రచనా జీవితం మొదట కథా ప్రక్రియతోనే ప్రారంభించబడింది. వీరు తను చదువుకునే రోజుల్లోనే కథలు రాయడానికి పూనుకున్నారు. నవలా పక్రియలోనే కాదు, కథా పక్రియలో కూడా తనకు ఒక ఉన్నతమైన స్థానం కల్పించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆయన కథా సాహిత్యంలో తిరిగి అడుగు పెట్టి కథా ప్రక్రియను ఆరంభించారు.

తెలుగు కథా సాహిత్యం ఆధునిక దశలో మరిన్ని కొత్త మార్గాలను అనుసరించింది. కల్పనా, వాస్తవికత అనే దశను దాటిన తర్వాత పాత్రల అంతరంగ మధనం చేసే ప్రక్రియ మొదలైంది. ఈ క్రమంలో అచేతన, లైంగికత, అహం, సహజాతం మొదలైన శాస్త్రియాంశాల ఆధారంగా నవీన్ కథా నిర్మాణం రూపుదిద్దుకుంది. అక్కడి నుండి చైతన్యస్రవంతి శిల్పంతో సాగే పెద్ద కథలను రాసే పద్ధతి నుండి జీవితంలోని పార్శ్వాలను చిత్రించే చిన్న కథలు రచించే పద్ధతికి వచ్చారు. అందులో ఈ రెండు పద్ధతులను అనుసరించి రచించిన వారు నవీన్.

నవీన్ రచించిన అనేక కథల్లో ముఖ్యంగా రెండో పెళ్ళి నిప్పు రవ్వలు, టెక్నికల, కసి మొదలైన కథల మీద ఫ్రాయిడ్ ప్రభావం కన్పిస్తుంది రెండోపెళ్ళి కథలో పురుషుల్ల అంతశ్చేతనలో ఒకరి కంటే ఎక్కువ మంది స్త్రీలతో సెక్స్ సుఖం అనుభవెంచాలనే కోరికను నవీన్ చిత్రించాడు.

**హత్య :**

ఈ కథలో గురవయ్య కథనాయకుడు. ఇతను పుట్టగానే అమ్మ చనిపోతుంది. పుట్టగానే తల్లిని మింగేశాడు అనే అపవాదు ఉండి అందరూ అతన్ని అసహ్యించుకుంటారు. అప్పుడి నుండి తనకు తాను ఒంటరిగా ఆలోచిస్తూ, ఒంటరితనానికి అలవాటు పడతాడు. తండ్రి దగ్గరుండి అన్ని

పనులు చేసిపెడతాడు. చదుకొమ్మని పంపిస్తే చదువుకోడు. తండ్రి చనిపోవాలని కొరుకుంటాడు. దీన్ని బట్టి చూస్తే అతనికి ఎవరైనా నచ్చకపోతే వాళ్ళు చనిపోతే బాగుండును అనే ఒక విపరీతధోరణికి, ఆలోచనకి అలవాటుపడతాడు. చిన్నప్పుడే ఏర్పడిన ఈ మానసిక ప్రవృత్తి క్రమంగా అతనికి ఎవరైనా నచ్చకపోయినా, పని చెప్పినా వాళ్ళు చనిపోవాలనే స్థితి నుండి వాళ్ళను తానే చంపాలనే స్థితికి దిగజారుస్తుంది చంపాలనే మనస్సులో అనుకోవడమే తప్ప దాన్ని కార్యాచరణలో తీసుకోని అసమర్థుడు గురవయ్య. ఇటువంటి ఆలోచనలు అతని సుప్తచేతన (un counciousness) లో దాగి ఉంటాయి.

ఆ తర్వాత గురవయ్యకు వివాహం అవుతుంది. తన మామాగారు గుమస్తా ఉద్యోగం యిప్పిస్తాడు ఉద్యోగంలో చేరిననాటి నుండి సక్రమంగా పని చేయడు. ఎల్లప్పుడు బల్ల మీద తల అనించి నిద్రపోతుంటాడు. ఆ ఆఫీసులో వాళ్ళు తనని పట్టించుకోరు. చివరికి ఒక కొత్త ఆఫీసర్ వచ్చి గురవయ్యని డిస్పాచ్ సెక్షన్ కి మార్చుతాడు. ఆ బాధను భరించలేని గురవయ్య, ఆఫీసర్ కృష్ణమూర్తిని మానసికంగా ద్వేషిస్తూ, క్రమంగా చంపేయాలని పథకాలు రచిస్తావుంటాడు ఒక రోజు కృష్ణమూర్తికి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోతాడు. ఆయన చావుకు తానే కారణమని, ఊహిస్తూ, అపరాధ భావనకు గురై చివరికి పోలిస్ స్టేషన్ లో తనే హత్య చేసానని చెప్పుకుంటాడు. ఆ మరునాడే ఉరివేసుకోని చనిపోతాడు.

**అధోలోకం :**

నవీన్ రచనల్లో కళాశాల జీవితానికి సంబంధించిన వస్తువును తీసుకొని రాయడం కన్పిస్తుంది పల్లేటూరి నుండి పట్టణంలోకి ప్రవేశించి, చదువు కొనసాగించే యువతీ యువకుల మానసిక సంఘర్షణను చాల ప్రతిభావంతంగా చిత్రించారు. కళాశాల జీవనాన్ని, వాతావరణాన్ని ఆవిష్కరించే కథ అధోలోకం.

అధోలోకం కథలో వస్తువుకన్న చైతన్య స్రవంతి టెక్నిక్ కే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం కన్పిస్తుంది ఒక సాయంకాలం వేళ ఓ కాలేజీ స్టూడెంట్, సిటీలో రోడ్డు వెంట వెళ్ళుతున్నప్పుడు మనస్సులో అవిచ్ఛిన్నంగా వచ్చే భావధారను అధోలోకం కథలో చూస్తాము బుద్ధి వారిస్తుంటే మనసు వాంఛించే ఘర్షణలో, మనస్సే జయించి ఆధిపత్యం పోరు చేస్తే మనషి అధోలోకంలో జారిపోవడమనేది సహజం.

ఈ కథలో కథకుడిగా తన మనస్సును, విప్పి చెప్పే విద్యార్థి చూస్తున్న దృశ్యాల్లో తన క్లాస్ మేట్ కుముదిని కన్పిస్తుంది ఆమెతోపాటు లెక్చరర్ కమాలకర్ కన్పిస్తాడు వీరి జంట గురించి ఆలోచిస్తూ క్రమంగా వీరికి అక్రమ సంబంధమున్నట్లు ఊహించి కుముదిని జీవితంలో నిప్పులు పోయాలి అని మనస్సు చేసే ఒత్తిడికి తట్టుకోలేక రూమర్స్ ప్రచారం చేసే తోటి విద్యార్థి ఎదురుగానే దుష్ప్రచారానికి ఉపక్రమిస్తాడు కుముదిని జీవితాన్ని నాశనం చేయాలన్న ఆలోచనకు కారణమంటూ ఏమీలేదు. ఆ విద్యార్థి సంస్కారవంతుడే. రోడ్డంతా తిరుగుతూ, ఆలోచిస్తూ హిందూ నేషన్ పత్రిక కనపడగానే వాడి సంస్కారాన్ని sub consciousness లో ఉన్న కామం అణచివేస్తుంది వున్నతమైన ఆలోచనలున్నప్పటికి మనషి అంతరంగంలో అధోలోకంలో ఇలాంటి భావాలు ఉంటాయని చేప్పే సైకోఎనాలిసిస్ కథ ఇది.

**రెండో పెళ్ళి :**

అమాయకత్వం తొణికిసలాడే పేదింటి పిల్లను కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటాడు శ్రీనివాస రావు. ఇతను గొప్ప సహృదయం కలవాడు. ఇతని సహాయంతో చదువుకున్న శంకరరావు అందాలభరణి లాంటి అందగత్తేన్న గొప్పింటి అమ్మాయిని ప్రేమించి వివాహం చేసుకుంటాడు. అర్థం పర్థం లేని ఆదర్శాలకు పోయి జీవితంలో ఎంతో కోల్పోయాననే భావనకు గురవుతాడు శ్రీనివాసరావు.

అటువంటి శ్రీనివాసరావు తన భార్య సుశీల ఈ కాన్పులో చనిపోతే మళ్ళి పెళ్ళి చేసుకోవచ్చునని ఆశిస్తాడు అదే సలహా సుశీల ఇచ్చినప్పుడు ఆశ్యర్యచకితుడౌతాడు. కాని ప్రసవ సమయంలో తనకు కల్గిన దుర్మార్గపు ఆలోచనకు తనకు తానుగా తిట్టుకొని పశ్చాత్తాప పడతాడు. సుశీలకు ప్రసవమౌతుంది. తల్లీ శిశువు క్షేమంగా ఉన్నారని చివరికి తెలుస్తుంది డబ్బు కంటే మనస్సు గొప్పదని, మనషి విలువలు గొప్పదని ఈ కథ ద్వారా రచయిత సూచించారు.

**నిప్పురవ్వలు :**

ఈ కథలో పెళ్ళికాకముందే శారీరకంగా సుఖాన్ని పొందే వృత్తాంతాన్ని తెలుపుతుంది. రంగారెడ్డి కూతురు సరోజ. రంగారెడ్డి దగ్గర జీతగాడు పిచ్చిగాడు. సరోజ పట్నంలో చదువుకున్న పిల్ల. యుక్తవయస్సు వచ్చిన సరోజకు తండ్రి పెళ్ళి చేయకపోవడం వలన పిచ్చిగాడి శరీరం పట్ల

ఆకర్షితురాలైతుంది. సమవయస్సులో వున్న పిచ్చిగాడిని ఆమె రెచ్చగోట్టి అభిసారిక అవుతుంది. దానితో వారిద్దరూ వివాహ ప్రసక్తిలేకుండానే శారీరకంగా ఒక్కటవుతారు. తరవాత సరోజ చేసిన పని తన తండ్రి దృష్టికి వెళుతుంది. ఇద్దరు విడిపోతారు.

**చేజారిన స్వర్గం :**

ఈ కథ మగాడి సుఖం కంటే ఆడది అందం కోసమే ఉందనే నినాదంతో సాగుతుంది. సుకుమార్ తన భార్య అయినా అనన్యను కలుసుకోవాలనే కోరికతో ఆఫిసు పని మీద వేళ్ళి వస్తుంటాడు అతని మనస్సులో అనన్య గురించి ఎంతగానో ఊహించికుంటాడు. కాని అనన్య మాత్రం బ్యూటి పార్లర్ కి వెళ్ళిపోతుంది.

భర్త అనందాన్ని కాదని అందం కోసం ప్రాకులాడే ఈ నాటి వ్యవస్థలో ఎంతో మంది స్త్రీలు కన్పిస్తారు దాని వలన జీవితాన్ని, సంసారాన్ని పాడు చేసుకున్న అనన్య పాత్రతో రచయిత నేటి స్త్రీల స్థితిగతుల్ని చెప్పడంలో ఎంతో వస్తవికత సునిశిత దృష్టి ఉందని చెప్పవచ్చు. ఈ కథలో సుకుమార్ యొక్క అలోచనల పరంపర స్వగాతలలో కోనసాగుతుంది. అంటే చైతన్య స్రవంతి విధానంలో ఈ కథ చెప్పబడింది.

**తీరిన కోరిక :**

ఈ కథలో వంటకోసం బొగ్గులు తెమ్మన్న భార్య సావిత్రిని తన చేతగాని తనంతో పరిపరివిధాలుగా ఆలోచిస్తూ చివరకు శీలంపై అనుమానం కలిగిన భార్యను చావగొట్టి ఆఖరికి తెలుసుకున్న సత్యంతో నిర్ఘాంతపోయే సామన్య మానవునికి ప్రతినిధిగా మనం ఈ కథలోని రాజరావుని చూస్తాము

**టెక్నికల :**

ఈ కథలోని రమేషనే పి.జి విద్యార్థికి సికింద్రాబాదుకు రైల్లో ప్రయాణం చేసే ఒక అందమైన యువతి కన్పిస్తుంది ఆ యువతి గూర్చిన ఆలోచన పరంపర కొనసాగుతుంది. ఆమెనెలాగైనా సొంతం చేసుకోవాలని ఆరాటిపడి, మాటలు కలపి స్నేహం పెంచుకుంటాడు. నిజామబాదు వెళ్ళే ఆమెను సికింద్రాబాద్ లో ఆపాలని, విహరించాలని శతవిధాల ప్రయత్నం చేసి ఉవ్విళ్ళురాడు. కాని

అది ఫలించలేదు. ఆమె బండి మారి మరో బండిలో వెళ్ళిపోతుంటే వెర్రివాడిలా వెంట పరిగెత్తు తూ ఉన్నాడు. ఆమె వెళ్ళిపోయింది. కల చెదిరిపోయింది. ఈ పరిచయం తాత్కాలికమని తెలుసు. ఆమె ఆ పూట తనతో రాదనీ తెలుసు అయినప్పటికి ఆమె క్రైస్తవ యువతి తన పేరు మిస్ మేరి అని తెలిసి తీవ్ర నిరాశకు లోనవుతాడు. దానితో రమేష్ టెక్నికల కరిగిపోతుంది. మేరి బదులు ఆశాలత అనిపించిన కథ ఇది. ఈ కథ రైలు ఎంత వేగంగా పోతుందో రమేష్ ఆలోచనలు అంతే వేగంగా పరిగెడుతాయి.

**ఫ్రమ్ అనురాధ విత్ లవ్ :**

అనే కథలో ప్రధాన పాత్రకి భార్యంటే అమితమైన ప్రేమ. ఆఫీసు పనికని మరో ఊరు వెళ్ళినప్పుడు, సాధారణమైన ప్రలోభంతో ఒక మధ్యవర్తి బలవంతం చేత అనురాధ అనే కాల్ గర్ల్ ని హోటల్ కి రప్పిస్తా డు కాని ఆమె ఎంత బలవంతం చేసిన లొంగడు. చివరకి అనురాధ అతని భార్య లావణ్య గూర్చి, ఆమెపై ప్రేమను గూర్చి తెలుసుకొని ఆరాధనతో ప్రశంసించి అతను తనకిచ్చిన రెండు వందల రూపాయల్ని అతని భార్య లావణ్యకి ప్రజెంట్ గా యిస్తూ ఫ్రమ్ అనురాధ విత్ లవ్ అని చెప్పి వెళ్ళిపోతుంది.

**కసి :**

ఈ కథను చాల సమర్థవంతంగా రాశారు నవీన్. తండ్రి పై కొడుకికి ఏవిధమైన ద్వేషాన్ని పెంచుకుంటాడో తెలుపుతుంది. తాగుబోతు, పెకాటకు బానిసైన, సిగ్గు శరం లేని వాడు తండ్రి, సంసారన్ని పూర్తిగా నాశనం చేసిన ఆ తండ్రిని ఎండ్రిన్ పెట్టి చంపాలనుకుంటాడు కొడుకు. అదే సమమయంలో భార్య తల పగలగొట్టి డబ్బు కాజేసి, పేకాటాడి డబ్బులు పోగొట్టుకొని, చావు దెబ్బలు తిని పశ్చాత్తాపడై అతనే (తండ్రి) ఎండ్రిన్ తెచ్చుకొని తాగినపుడు కొడుకు మనసులో పరిపరి విధాలుగా కృంగిపోయి బాధను తట్టుకోలేకపోతాడు. అంతేకాకుండా గుండెలు బాదుకుంటు నాన్నను నేనే చంపాను అనుకుంటూ తండ్రి మృతదేహంపై పడి ఏడుస్తా డు తండ్రి హింస కొనసాగుతున్నపుడు అందుకు కారణమైన తండ్రీని చంపాలనే కోరిక మనస్సులో మాత్రమే ఉంటుంది. కాని నిజంగా ఆ తండ్రి చనిపోయినప్పుడు పడే బాధ వర్ణానాతీతం.

తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని కలిగిన కవి, నవలా కారుడు, వ్యాసకర్త గొప్ప కథకుడు **ఆలూరి బైరాగి.** చాలా వరకు బైరాగిని కవిగానే గుర్తించారు కారణం కేవలం కవిత్యం

మీదనే విమర్శలు రావడం. అదే సాహిత్య విమర్శగా భావించడం. అంతేకాకుండా ఆధునిక వచన రచనలో ప్రక్రియలో ఎంత గొప్ప రచనలు వచ్చిన ఆ సాహిత్యం విమర్శకు పనికిరాదనే భావన కల్గిందని చెప్పవచ్చు. అది కాస్త శ్రీ. శ్రీ నుండి శీలా వీర్రాజు వరకు కవిత్య పరంగానే చూసిన దాఖలాలు ఉన్నాయి.

మనం మొదటి నుండి చూస్తే ఏ విమర్శకుడైన కవిత్వాన్ని పట్టించుకున్నట్లుగా సాహిత్య ప్రక్రియలైన నవల, కథలను పట్టించుకోలేదని ...చివరకు సాహిత్య చరిత్ర కూడా అంతే. నన్నయ నుండి నేటి కవుల వరకు కవుల చరిత్రనే సాహిత్య చరిత్రగా చలామణి అవుతుంది. అందుకే బైరాగి కవిగానే ప్రసిద్ధుడు. అయినా తన కథలకు ఎక్కడ కూడా అన్యాయం చేయకుండా భాష, శిల్పం, వస్తు వు శైలి విషయాలలో గొప్ప లక్షణాలను పాటించి కథలు రాశారు. అందులో చైతన్య స్రవంతి శిల్పంలో మధురమైన కథ ఒక గంట జీవితం.

**ఒక గంట జీవితం :**

ఒక గంట సేపు హోటల్లో కూర్చున్న వ్యక్తి తన ఆలోచనల పరంపర, జ్ఞాపకాలు, భూత భవిష్యత్, వర్తమానాల ప్రవాహాల స్రవంతి. ఒక గంట జీవితం అనే కథ.

ఈ కథలో అతను అంటూ ప్రథమ పురుషలో కథ సాగుతుంది. ఎక్కడ కథ నాయకుడి పేరుని ప్రస్తా యించలేదు ఒంటరిగా హోటల్ కి వచ్చిన కథ నాయకుడు అక్కడి పరిసరాలను, వ్యక్తు లను గమనించడం ఆ వ్యక్తు ల్లో బిచ్చగాళ్ళ గురించి, వేశ్యల జీవితాల గురించి అందులో పాండ్య అనే ముసలి వేశ్య గురించిన ఆలోచనల పరంపర కొనసాగుతుంది. కాలం, కాలక్షేపం గురించి తన మస్తిష్కంలో మెదులుతుంది. కాలం అంటే "ఇద్దరు మహిళమణులు వస్తు న్నారు హోటల్లోకే ! ఆశతో అతని గుండె దడదడలాడింది. కాలక్షేపం. అనంతకాలావధిలో అరక్షణం A thing of beauty is…కాలమనే ఖాళీ పాత్ర నింపటానికేదో ఒకటి....." (ఆలూరి బైరాగి. 2006, పుట 19 )

ఇలా ఆలోచిస్తూ హోటల్ లోని రేడియోలోంచి వచ్చే వాయొలిన్ సంగీతంలో మైమరచిపోయి ఉహాలోకంలో విహారిస్తా డు వాయొలిన్ లో వచ్చే సంగీతాన్ని జీవితానికి ప్రతీకగా చేసుకోని కథ నాయకుడు తన భాధను వర్ణిస్తా డు. "వాయోలిన్ మూల్గుతుంది. బాధగా, జాలిగా, ప్రేమగా, ఆనందం భరించలేక దు:ఖం పట్టలేక చిన్నగా మెల్లగా ఉయ్యాల ఊపులాగా

వాయుతరంగంలాగా. అందుకే వాయులీనం అన్నారు. సంగీతం ఆగింది. కాలం ఆగి ఊపిరి పీల్చుకోసాగింది. ప్రపంచం చమట తుడుచుకుంటుంది. ప్రేయసి ప్రియులు అలసి సోలసి నిద్రించారు. అంత ఇదివరకు మాదిరిగానే వుంది లేదు ..." (ఆలూరి బైరాగి. 2006, పుట 22, 24) అలా అలోచనలతో సతమతమౌతూ .. అక్కడి నుండి బిల్లు చెల్లించడానికి బయటకు వస్తా డు

అప్పుడు రచయిత జీవిత గురించిన వాస్తవిక దృక్కోణాన్ని జీవిత సత్యాన్ని చెబుతాడు. బయట నక్షత్ర కాంతిలో, నిశాసౌరభ, శ్వాసలు చెంపల్ని తాకుతుండగా అతడొక నిట్టూర్పు విడిచాడు. దుమ్ము నిండిన గదిలో సిగరెట్ పీకలు. O sleep, prepare for life. Each morning new horror brings. అయితే నెం ? మిగిలిన రోజులన్ని ఎడారులైతేనేం ? రేపుదయమే. ఈ క్షణమే నేను చస్తే నేం ? నేనోక గంట జీవించాను. చాల వాస్తవంగా జీవించాను. (ఆలూరి బైరాగి. 2006, పుట 24 ). అని కథ ముగుస్తు ంది

**ఆడేపు లక్ష్మీపతి** రచయిత, వ్యాసకర్తగా మంచి పేరు ప్రఖ్యాతలు గడించిన వ్యక్తి. తెలుగు కథ సాహిత్యం ఒక మూస ధోరణిలో కొనసాగుతున్న దశలో మనకు లభించిన కథ రచయిత అణిముత్యం లక్ష్మీపతి. వీరి వస్తు వులోను, శిల్పలోనూ ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయన కథలో చాలా మటుకు వాస్తవికత సహజ చిత్రణ కన్పిస్తు ంది వీరు రాసిన కథలు తక్కువైన మనల్ని పదికాలాల పాటు ఆలోచింపజేస్తా యి లక్ష్మీపతి కథలు చదువుతుంటే తన స్వీయ అనుభనంలో నుండి వచ్చిన సామాజిక పరిస్థితుల్ని ప్రతిబించే విధంగా అనిపిస్తా యి లక్ష్మీపతి కథల్లో స్త్రీవాదం, దళితవాదం కన్పిస్తు ంది అంతకు మించి మానవతా వాదం ప్రధానంగా కన్పిస్తు ంది

అంతేకాకుండా మరో ముఖ్యమైన అంశం శిల్ప పరంగా కొత్త ప్రయోగం చేయాలన్న తపన కూడా కన్పిస్తు ంది. ఆ దిశలో ప్రయత్నించి చైతన్య స్రవంతి పద్ధతిలో ఆయన కథలు రాశారు. అంతవరకు అంపశయ్య నవీన్ గారు ఈ శిల్పంలో, పద్ధతిలో నవలలను, కథలను రాశారు. నవీన్ తోనే చైతన్య స్రవంతి కథలకు తెరపడిందనే అనుకునే దశలో లక్ష్మీపతి తెర మీదకోచ్చారు. ఆయన రాసిన జీవన్మృతుడు, తిర్యగ్రేఖ కొత్త మార్పులతో చైతన్య స్రవంతి విధానంలో రాశారు. అందుకే అతనిని విలక్షణ కథ శిల్పిగా చెప్పవచ్చు.

**జీవన్మృతుడు :**

కూలి కొడుకు నుంచి అత్యున్నత స్థాయికి చేరిన వ్యక్తి జీవితంలోని అన్ని కోణాల్నుంచి పరాయీకరణకు ఎలా గురవుతున్నాడో జీవన్మృతుడు అనే కథ చైతన్య స్రవంతి విధానంలో ఈ కథను రచయిత అద్భుతంగా చిత్రించారు. ఖాయిలా పడ్డ పరిశ్రమలో ఇంజనీరుగా పని చేస్తు న్న ఒక మధ్య తరగతి మానవుడి ఆలోచన పరంపరలను రచయిత ఆవిష్కరించాడు.

ఒక పేద కుటుంబంలోంచి వచ్చిన ఈ ఇంజనీర్ చిరుద్యోగి నుండి అంచలంచెలుగా పదోన్నతి పొందుతూ పెద్ద ఉద్యోగిగా మారాడో పదోన్నతి పొందుతున్న కొద్దీ అతని భార్య రుక్మిణీ ఉన్నత వర్గంలో చేరిపోయి భర్త గతాన్ని తన తల్లిదండ్రుల, తమ్ముడి పేద స్థితిని గుర్చిన ఎద్దేవా చేస్తు ంది ఆ ఇంజనీర్ అటు తల్లిని, ఇటు భార్యను అదుపు చేయలేక మానసిక సంఘర్షనకు లోనవుతాడు. తనకు తానుగా ఏదో తప్పు చేస్తు న్నా అనే మానసిక క్షోభకు గుర్రై తను ఒక జీవన్మృతుడిగా భావించుకొనే స్థితికి ఏలా అధమ స్థాయి చేరతాడో ఈ కథ చిత్రిస్తు ంది

కథనాయకుడు అయిన ఇంజనీర్ పనిచేస్తు న్న ఫ్యాక్టరిలోయంత్రాల పనితీరు, ప్రభుత్వరంగ సంస్థలో అదీ ఎలా నష్టలకు గుర్రైంది, అది ఒక ఖాయిలా పడ్డ పరిశ్రమగా గుర్తించబడి అందుకు ఆ ఫ్యాక్టరిలో పని చేస్తు న్న ఉద్యోగస్తు లకు అభద్రత భావాన్ని కల్గి ఉండడం. డబ్బు సంపాదన కోసమై రీయాద్ వెళ్ళడం జరుగుతుంది. చావు బతుకుల మధ్య ఉన్న తల్లి గురించి తమ్మడు ఉత్తరం రాస్తే ఆ ఉత్తరాన్ని భర్తకు చూపించకుండా భార్య రుక్మిణి దాచెయ్యడం. ఆ ఉత్తరాన్ని చూశాక కూడా సౌది అరేబియా వేళ్ళిపోయే తొందరలో ఉన్న ఇంజనీర్ తల్లిని చూడకపోవడం తాను అనుకున్నవి ఏమి చేయలేకపోవడం, తనకు ఇష్టంలేని పనులు తాను చెయలసి రావడం ఈ కథ సారంశం.

ఈ కథలో ప్రధాన పాత్ర మస్తిష్కంలో చెలరేగిన ఆలోచనల, జ్ఞాపకాల భావాల రూపంలో పాఠకుల దగ్గర ఉంచుతాడు. తన మూలం మర్చిపోతున్నానని తల్లిని, తమ్ముడిని అన్యాయం చేస్తు న్నానీ భార్య ఆజమాయిషి తనం బలహీనుడిగా భాధపడే విధానం పాఠకులకు శోకాన్ని తెప్పిస్తు ంది ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు

**తిర్యగ్రేఖ :**

చైతన్య స్రవంతి పద్ధతిలో రాయబడిన మరో కథ తిర్యగ్రేఖ. ఈ కథలో కాలేజిలో చదువుకుంటున్న రేఖ అనే యువతి ఒక దుండగుని చేతిలో అత్యాచారానికి గురవ్వడం చిత్రించబడింది.

నేటి సమాజంలో మానభంగం పట్ల ఒక స్థిరమైన అభిప్రాయాల్ని, పురుషాధిక్య భావజాలాన్ని, నమ్మకాల్ని ఖండించి మానభంగమనే దాన్ని పిచ్చి కుక్క కాటుగానో, ఏదో ప్రమాదం జరిగిందనో, భావించి తగిన వైద్యం చేయించుకోని బాధ పడడం కంటే కరచిన కుక్కను శిక్షించాలనే ఒక ఉద్బోధ తో యువతరానికి ఒక సందేశం రచయిత యివ్వడం కన్పిస్తుంది అత్యచారానికి గురైన స్త్రిలు సంఘ సానుభూతిని కోల్పోయి ఆత్మహత్యకులకు పాల్పడటం అనేది లేదా మానభంగం చేసినవాడికే ఆమెనిచ్చి పెళ్ళి చేయడం అంటే అతడు చేసిన పనికి చట్టబద్ధత కల్పించడమే అలాకాకుండా జరిగిన అన్యాయాన్ని ఎదుర్కోవాలనీ, ఆ నేరస్థుడిని శిక్షించాలని చెప్పడం.

ఈ కథలో కొత్త సందేశం ఒక మలుపు కూడాను కన్పిస్తుంది మానభంగం అనేది ఒక పీడకల భావించి దానిని మరచిపోవడానికి సన్నధం కావాలని అది ఒక పిచ్చి కుక్క కరిచిందని దానికి తగిన వైద్యం చేయించుకోవాలని కూడా గరిమదేవి రూపంలో రచయిత చేప్పిస్తాడు. ఈ కథ సూచిస్తుంది

ఈ కథలో రేఖకు ధైర్యాన్ని కల్పిస్తూ ప్రినిపాల్ గరిమా దేవి ప్రతి మనషి ఏప్పుడో ఒకప్పుడు కొన్ని బలహీన క్షణాలలో తప్పు జరగడం సహజం దానిని తలుచుకొని ఆత్మన్యూనతకు గురి కాకుడదని ఇలా చేబుతుంది.

“దాని వల్ల జీవితం కళంకమై పోతుందనే భావమే  కళంకం. మాన భంగాన్ని  కన్యత్వానికి, పవిత్రతకూ ముడి పెట్టడం అవివేకం. జరిగింది ఒక పీడకల మర్చిపో. నీకేమీ భయం లేదు. సంఘం తాను సృష్టించుకున్న భయాలు భేషజాల నడుమ కృత్రిమ దర్పం వొలకబోస్తూ బతుకుతున్నది. దీన్ని మార్చడం ఈ యువతరానికే సాధ్యమవుతుంది. నువు ముందు నడువు. ఆడపిల్లల్ని కరిచే కుక్కల్ని శిక్షించకుండా వదిలిపెట్టకుడదు. నీ వెనుక నారీ జగత్తంతా నిలబడితుంది. ఐ ఎంపథైజ్ విత్ యూ. నీకు అన్ని రకాల సహాయం చెయ్యడానికి మేమంతా సిద్ధం. నీవు ఒంటరి దానివి కావు.

ఉద్యమ శక్తివి' (లక్ష్మీపతి ఆడేపు 1997 పుట 97) ఈ విధంగా యువతరానికి ఒక చక్కటి సందేశాన్ని యివ్వడం కన్పిస్తు ంది

**పాలగుమ్మి పద్మరాజు** శైలి, శిల్పం పై ప్రత్యేకమైన అభిరుచితో పాటు పాత్ర చిత్రణ ప్రధానంగా పాత్ర అంతరంగ చిత్రణ చేసుకొని రాసిన కథగా తెలుగు కథా సాహిత్యంలో తనకొక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్నాడు. అంతేకాకుండా పాలగుమ్మి పద్మరాజు అనగానే మనకు స్ఫురించేది అతని 'గాలివాన' కథ పేరు. 1952 లో 'హెరాల్డ్ ట్రిబ్యూన్' పత్రికవారు నిర్వహించిన అంతర్జాతీయ కథల పోటీలో ఈ కథకు ద్వితీయ బహుమతి లభించింది.

**గాలివాన :**

కథలోని రావుగారు ఒక వేదాంతి. న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు సంపా దించి, ఆ వృత్తిని కొడుకుకు అప్పచెప్పి అధ్యాత్మిక విషయాల గురించి ఆయన అనర్గళంగా సభలలో ఉపన్యసిస్తు ంటాడు కథ ప్రారంభంలో అంటే గాలివాన రావడానికి ముందు ఒక సభలో ఉపన్యసించడానికి రైలులో బయలుదేరి వెడుతున్నాడు. "ఆస్తిక మహా సమాజము అని పేరు పేట్టుకున్న ఒక సంస్థ ఆహ్వానం మీద ఆయన వెడుతున్నారు. ఉపన్యాసం, సామ్యవాదంలో రమ్య రసామోదము అనే విశయం గురించి. (పద్మరాజు 2008, పుట 119).

రావుగారు క్రమశిక్షణకు మారు పేరు. రోజుకు ఓవల్టీన్ ఎన్నిసార్లు త్రాగాలనే విషయం దగ్గర నుంచి ప్రతిదాన్ని ఆయన ఒక నియమం ప్రకారం చేయాలనుకుంటాడు. అంతేకాదు ఆయన పిల్లల్ని కూడా క్రమశిక్షణతోనే పెంచారు. అతను నిర్దేశించిన నియమాల ప్రకారమే నడుచుకున్నారు. ఆర్థిక పరిస్థితులు ఇచ్చిన అవకాశం వల్ల అంతవరకూ ఆయన జీవితం ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోతుంటుంది. ఇంతలోనే గాలివాన ప్రారంభమైంది.

ఇక, ఈ కథలోని ముష్టిది మరోక భిన్నమైన పాత్ర, ఆమెకు రావుగారిలా నియమాలు, నీతి క్రమశిక్షణ ఇలాంటివి ఏవీ లేవు. వాటిని గురించి ఆలోంచించడానికి అవకాశం కూడా ఆమెకు లేదు. రావుగారు అనుకొన్నట్టు "ఆమెకు మనస్సులో అంత లోతుగా యిష్టాలు అయిష్టాలు లేనట్టు ఆయనకు అనిపించింది. జరుగుతున్న ఆ క్షణంతోనే ఆమేకు సజీవమైన అనుబంధం, గడచిన కాలపు స్మృతుల బరువుగానీ, రాబోయే రోజుల గూర్చిన ఆశలు గానీ ఆమేకు లేవు. ఆమె నడవడిని నిర్ణయించే సూత్రాలు లేవు. ఆ సూత్రాలలో నిషేధాలు అసలు లేవు. నిత్యము ధర్మచింతనతో బాధపడే

అంతరాత్మగానీ, నాగరికులకు సహజమైన సంకీర్ణ మనస్తత్వంగానీ ఆమెకు లేవు (పద్మరాజు 2008, పుట 126).

కథ మొదటిలో అనేక ఆధ్యాత్మిక విషయాల గురించి చాల స్పష్టంగా ఆలోచించగల రావుగారు, ముష్టిదాన్ని తనకు భిన్నమైన, హీనవ్యక్తిగా మాత్రమే చూడగల్గుతాడు. తనకూ, ఆమెకూ వున్న అద్వైతభావనను గ్రహించలేకపోతాడు. అందుచేత ముష్టిదాన్ని ఈసడించుకున్నారు. కాని ఆ తర్వాత తనలో, ఆ ముష్టిదానిలో ఉన్న భావాలు ఒక్కటే అని గ్రహించినట్టుగానే కథ చివరికి వచ్చేసరికి రావుగారు బిచ్చగత్తెను తనలోని ఒక భాగంగా ఆమె సాన్నిధ్యం తాను ఏనాడూ మరిచిపోలేని అనుభూతిగా గ్రహించగలిగారు.

కథ చివరిలో బిచ్చగత్తె చనిపోవడం రావుగారిలోని ద్వైత భావానికి చావు అని అన్వయం చేసుకోవడం సబబని చేప్పుకోవచ్చు. అయితే బిచ్చగత్తె రావుగారి జేబులోంచి దొంగిలించిన పర్సును ఆయన ఆమె నుండి విడదీయలేకపోతాడు. "తనకు సంబంధించిందేదో ఒక చిహ్నంగా ఆమె శరీరంతో ఉండిపోవాలనుకోవడం (పద్మరాజు 2008, పుట 126). "

హృదయానుభూతిని డబ్బుతో కొలవడానికి రావు గారు చేసిన ఒక వ్యర్థప్రయాత్నానికి ఉదాహరణ మాత్రమే! బిచ్చగత్తె బ్రతికివుండగా ఆమెకు పైసా దానం చెయ్యడానికి మనసురాని రావుగారికి ఆమె చనిపోయిన తర్వాత పర్సులోని డబ్బంతా ఇవ్వాలనిపించడం ఇది సాధరణ మనషి చేసే పని కాదని ధనాహంకార ధోరణి కల్గిన వ్యక్తు లు చేసే పనిగా అభివర్ణించవచ్చు..

మండపాక జమీందారు వంశీయుడుగా **దేవరకొండ బాలగంగధర్ తిలక్** పశ్చిమ గోదావరి జిల్లాలో 1921 ఆగష్టు 1 న జన్మించారు. ఇతను చదువు మధ్యంతరంగా ముగించి కథలూ, కవితలూ, నాటకాలూ, నాటికలూ రాశారు. 1969 ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డూ, 1971 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. అగ్నిజల్లిన, అమృతం కురిసినా రాత్రి అందం ఆనందం వంటి రచనలకు మంచి ఆదరణ లభిస్తు న్న సమయంలో అకస్మికంగా అతి చిన్న వయసులో జూన్ 30, 1966 లోతుది శ్వాస విడిచారు.

బాలగంగాధర్ తిలక్ అనగానే అతని అమృతం కురిసిన రాత్రి గుర్తించని తెలుగు వాడు లేడంటే అతిశయోక్తి కాదు. తిలక్ కథలు కూడా రాస్తా డా? అని ఆశ్చర్యపోయే వాళ్ళు లేకపోలేదు.

రాసిలో తక్కువైన వాసిలో గొప్ప కథలు ఉన్నాయని తిలక్ కథలే నిరుపిస్తా యని చెప్పవచ్చు. తిలక్ పుంఖానుపుంఖంగ కథలు రాసినవాడు కాదు. యాభై ఏళ్ళు కూడా రాకుండానే 45 ఏళ్ళ చిన్నవయస్సులో కన్ను మూసిన తిలక్ యాభై కథలు కూడా రాశాడనిపించదు. రాశి తక్కువ అయినా, వాసిగల కథలు రాసిన కథకుడాతడు. కొంత మంది కథకుల్లా తిలక్ ను ఏదో ఒక తరహాకు చెందిన కథకుడుగా వర్గీకరించేదుకు వీలు లేదు.

నా కవిత్వం కాదొక తత్వం

మరికాదు మీరనే మనస్తత్వం

కాదు ధనికవాదం. సామ్యవాదం

కాదయ్యో అయోమయం జరామరం (నా కవిత్వం కవితలో)

ఈ విధంగా కోడూరి శ్రీ రామ మూర్తి గారి అభిప్రాయాన్ని తెల్పడం కన్పిస్తు ంది (శ్రీ రామ మూర్తి కోడూరి 2005, పుట 91)

తన కథలో ప్రధాన ఇతివృత్తా లను గమనిస్తే మధ్య తరగతి జీవితాలు, కింది తరగతి చిందులాస్యాలూ, ఉన్నత వర్గాల విలాసవంతమైన జీవితాలు వెరసి సమాజంలో ఒడిగట్టుకున్న మానవత్వం అనే దీపం చుట్టూ మోగుతున్న దురాశా, స్వార్థం, పేరాశా, మోసం, కుట్రలు, కుతంత్రాలు మరణ మృదంగాలన్ని కూడా తన కథల ద్వారా పేర్చిన విశిష్ట కథకుడు తిలక్.

కథ వస్తు సేకరణలో ఆంగ్ల రచయితల ప్రభావం వీరి రచనలపై ఉందని స్పష్టంగా తెలుస్తు ంది ప్రధానంగా గోర్కి చూపు, కథా నిర్మించడంలో మొపాసా నేర్పూ, తాత్త్విక విస్తరణలో ఒక వెన్నెముకలంటి రసెల్ సిద్ధాంతంలోని భావాలను మేళవించిన కథలు సమాజం నుండి ఉద్భవించి సమాజ బలహీనతలపై ఒక టార్చిలైట్ వేసి చూపిస్తా యి ప్రతి జీవితం ప్రత్యేక జీవితం ఒకరికీ మరొకరికి సంబంధం లేదు అని తన కథలలో పేర్కొనడం కన్పిస్తు ంది

తిలక్ ప్రత్యేకమైన దృష్టితో మనస్తత్వ పరమైన కథలు రాసిన కథకులు కారు. కాని మనషి అంతరంగంలో జరిగే సంఘర్షణను, complexities, విరుద్ధ భావాల గూర్చిన చిత్రణ కన్పిస్తు ంది అటువంటి భావాలలో స్వార్థం , ద్వేషం, అసూయ, inferiority, superiority complex, కలల గురించిన కథలను రాశారు.

**ఊరి చివరి ఇల్లు :**

ఈ కథలో రమా అనే కథనాయిక నవయవ్వన దశలో వున్న యువతి. తనకు తోడుగా ఒక ముసల్ది కలసి ఒక పాడు బడ్డ ఊరి చివరి ఇంట్లో నివసిస్తుంటారు ఒకనోక రోజు జగన్నాథం అనే ప్రయాణికుడు తన మిత్రుడి ఆరోగ్య పరిస్థితి విశమించిందనే వార్త విని ఆ ఊరికి వస్తాడు ఆ రోజున బోరున వర్షం కురుస్తుంటుంది అతను నడుచుకుంటూ వస్తున్న సందర్భంలో తనకు దారి కన్పించదు. గాలివాన, మబ్బుపట్టి ఉంటుంది. అదే సమయంలో ఆ ఊరి చివరన ఒక ఇల్లు కన్పిస్తుంది ఆ ఇంట్లో ఒక యువతి కీటికిలోంచి ఎవరి కోసమో అన్నట్టుగా ఏదురు చూస్తుంటుంది అంతలోనే సూటుకేసు, గోడుగు వేసుకొని వస్తున్న వ్యక్తి కన్పిస్తాడు అతను ఆ ఇల్లు దాటి వేళ్ళిపోతాడు. అది గమనించిన ఆ యువతి పరుగు పరుగున వేళ్ళి అతన్ని అగమన్నట్టుగా సైగా చేసి ఇంట్లోకి అహ్వానిస్తుంది తనతో ముచ్చటిస్తుంది ఆథిత్యం కల్పిస్తుంది

ఒకరి భావాలు ఒకరు చెప్పుకుంటారు. ఆ యువతి యుద్దానికి వెళ్ళి తిరిగి రాని విజయుడనే తన బాల్య మిత్రుడి గురించిన గాథా చెబుతుంది. ఒకనొక సందర్భంలో జగన్నాధాన్నే విజయుడుగా భావిస్తుంది ఆ విషయాల్ని జగన్నాధారావు ఆమెను ప్రేమించి, పెండ్లి చేసుకోవాలనుకుంటాడు.

ఈ సంభాషణ విన్న ముసల్ది రమా, జగన్నాధరావులను విడదీయాలనుకుంటుంది. రమా నిద్రలో జారుకున్న తర్వతా జగన్నాధరావుని పిలిచి ఆమెను గురించి చెబుతుంది. దానికి కారణం ముసల్ది పన్నిన పన్నాగం తన నుండి రమాను దూరం చేస్తున్నాడే భావనతో, స్వార్థంతో ఈ విధంగా చెబుతుంది.

"నువ్వే కాదు బాబూ ఏ అయ్య చూసిన నచ్చిందన్న వాడే కాని వేరు మాట పలికిన వాడు లేడు. ఒక రాత్రికి రెండొందలు, మూడందలు యిచ్చిన మా రాజులే అందరూ. మరేం లేదు బాబూ, నీకెన్నాళ్ళు మనసైతే అన్నాళ్ళూ అనుభవించు. నువ్వు ఏ లోటు చేస్తావా బాబూ మా రాజు బిడ్డవి. ఒక రాత్రికి రెండొందలు తక్కువ కాకుండా యిస్తావు నాకు తెలుసు. నీ ఠీవి నీ మాట చాలు బాబూ." (బాల గంగాధర తిలక్ దేవరకొండ 2009, పుట 157, 158).

ఈ మాటలు విన్న జగన్నాధారావుక అసహనానిగుర్తై కోపంతో రగిలిపోతాడు. ఆ మాటలను జీర్ణించుకోలేక రమా నిద్రిస్తున్న మంచంపై, తన పర్సును గిరాటేసి స్టేషనుకు

బయలుదేరతాడు. అంతలోనే రమాకు మెలుకువ వచ్చి చూసేసరికి జగన్నాధం ఉండడు. ఆ ముసల్దానిని అడుగుతుంది. దానికి సమాధానం ఏయేయోచెబుతుంది. ఆ ముసల్దే ఈ పని చెసిందని భావించిన రమా ఒక్క ఉదుటున స్టేషనుకు బయలుదేరుతుంది. రైలు భోగిలన్ని వేతుకుతుంది. ఏక్కడా కన్పించడు. చివరి భోగిలో కన్పిస్తా డు. బాబూ గారు యిదుగో పర్సు అంటూ రమా విసిరివేస్తు ంది. జగన్నాధం పర్సును చూశాడు డబ్బు అలానే ఉంది ఫోటో మాత్రం లేదు. కథ అంతమైపోతుంది.

**సీతాపతి :**

దేవరకొండ బాలగంగాధర్ రాసిన కథ సీతాపతి. ఈ కథలో సీతాపతి, పద్మ భార్యభర్తలు భార్య పద్మ, భర్త అయినా సీతాపతిని గౌరవిస్తూ ఏంతో ప్రేమగా చూసుకుంటుంది. ఏ పని చేయనియ్యదు. ఏ ఉద్యోగం చేయని భర్తని కంటికి రెప్పలగా చూసుకుంటుంది. కాని సీతాపతి మాత్రం నేను ఏ పని చేయలేను ఒక వేళ చెద్దామని అనుకున్న ఏ పని చేయనివ్వడం లేదని భార్యపై ఒక రకమైన ద్వేషాన్ని పెంచుకుంటాడు. తన ఆలోచన పరంపర ఇలా కొనసాగితుంది. “ఆలోచన ఉత్తినే మనస్సులో వుంటే పాదరసంలా పరిగెడుతుంది. కంగారు పెడుతుంది. రూపమూ, గుణమూ ఉండవు ఆలోచనకి. ఇప్పుడు కాగితం మీద అక్షర రూపం దాల్చేటప్పటికి ఆలోచనకి ఒక మూర్తీ ఒక ప్రాణామూ ఒక వ్యక్తిత్వమూ వచ్చినట్టు అనిపించింది.” (బాల గంగాధర తిలక్ దేవరకొండ 2009, పుట 107).

పద్మకు భర్త ఆరోగ్యం పట్ల చింతన ఎక్కువగా ఉంటుంది. సమయానికి టానిక్ తాగమని, తినే తిండి నుండి సపరి చర్యలు చేస్తు ంది కాని సీతాపతికి విటికి భిన్నంగా ఉండాలనిపిస్తు ంది అతనికి మంచి డిటెక్టివ్ నవల చదవాలని ఉంటుంది. పద్మ మాత్రం లైఫ్ పత్రిక చదవమని చెబుతుంది. దీని ద్వారా సీతాపతి తనలో తను కుమిలి పోతాడు. ఇంట్లో ఒక బానిస బతుకుతున్న అన్న భావన కల్గుతుంది.

ఒకనొక సమయంలో సీతాపతి పోలం వెళ్ళి మక్తా లు వసూలు చేసుకురానా అంటాడు. తానేమిటో నిరూపించుకోవడానికి. కాని అక్కడ కూడా భార్య అడ్డు చెబుతుంది. అంతేకాకుండా రవి అనే పక్కింటి పిల్లవాడు కూడా అవహేళన చేస్తు ంటాడు రవి అమ్మ తిట్టిందని చెబుతాడు.

ఎందుకని సీతాపతి అడుగుతాడు. దానికి రవి సమాధానం పనీ పాట లేకుండా పద్మమ్మ మొగుడిలా తయా రవుతున్నావు వెధవా అంది. అలా రవి దృష్టిలో కూడా ఏ పని చేయని సోమరి వాడినన్న భావనను కల్గి ఉంటాడు. ఇలాగే పోస్టుమాన్ ఉత్తరాలు తీసుకోని వస్తా డు సీతాపతిని చూసి నవ్వి మీకేమి రాలేదండి అంటాడు. తన భార్య పేరు మీదనే వస్తు ంటాయి అతనికి ఏవరు ఉత్తరాలు రాయరెందుకో తనకు అంతుపట్టని చిక్కు ప్రశ్నగా మిగిలిపోతుంది.

ఈ పరిస్థితుల నుండి బయటపడలనే ఉద్దేశ్యంతో తన బాల్య మిత్రుడి రామకోటి దగ్గరికి వెళ్ళి స్వయంగా ట్యూషన్ లు చెప్పుకుంటూ సంపాయించి తనేంటో నిరూపించుకునేందుకు బయలుదేరు తాడు. ఆ ఊరికి చేరే సరికి రామకోటి లేడని తెలుసుకుంటాడు. సీతాపతి నెత్తిన పిడుగు పడ్డట్టయింది. అతను ఏ ఆశతో వచ్చాడో ఆ ఆశ ఆవిరైపోయింది. ఆ ఊరిలో ఒక పూజారి కలసి సీతాపతితో ముచ్చటించి ఆశ్రయం కల్పిస్తా డు అంతలో బోరున వర్షం కురుస్తు ంది ఆ వర్షానికి జ్వరం వచ్చేస్తు ంది పూజారి అతని భార్య సపరి చర్యలు చేపడతారు. వారిద్దరు అతనిని చూసి దిక్కులేని వాడిగా భావించి పూజారి పెంపుడు కూతురైన సుబ్బలక్ష్మిని యిచ్చి పెళ్ళి చేయాలని ఇరువురు మట్లాడుకుంటారు. ఈ విషయాన్ని సీతాపతి దగ్గర ప్రస్తా విస్తా రు తాను ఏదో ఆలోచిస్తూ ఊ అని చెప్పేస్తా డు

చివరికి అతనొక ఉన్నత కుంటుంబానికి చెందినవాడని సీతాపతి డైరిని చూసి పూజరి ఆశ్చర్యపడిపోయి కాకినాడలో వున్న పద్మకు కబురు పంపిస్తా డు ఆమె, తమ ఫ్యామిలి డాక్టరు వచ్చి తీసుకెళ్ళతారు. తీసుకేళ్ళే ముందు పద్మావతి "పూజారికి, పూజారి భార్యకి నమస్కరించి సుబ్బలక్ష్మి బుగ్గలు పట్టుకొని.. నీకు మంచి మొగుడు రావాలని ఆశీర్వదిస్తు న్నాను నా భర్తలాంటి వాడిని కట్టుకున్న సుఖపడేది ఏమి ఉండదు. రాత్రీ పగలు ఎంతో సేవ చేశావు. లక్ష్మి ! నీ మంచితనం నీకు సౌభాగ్యాన్ని చేకురుస్తు ంది నీ పెళ్ళికి రాగలనో లేదో ఇప్పుడే నీకు నా కానుక ఇచ్చేస్తా ను నీ అక్కని, ఆమె ప్రేమని మరచిపోకమ్మా అంటూ మెడలోంచి రెండు పేటల గొలుసు తీసి సుబ్బలక్ష్మి మెడలో వేసింది (బాల గంగాధర తిలక్ దేవరకొండ 2009, పుట 126). కథ అంతమైపోతుంది.

'**త్రిపుర**' అనే కలం పేరుతో వ్రాసిన రాయసం వేంకట త్రిపురాంత కేశ్వరరావు గారు 1928 సం సెప్టెంబరు 2 తేదిన జన్మించారు. కాశీ కేశవ విద్యాలయంలో ఉన్నత విద్యను పూర్తిచేసుకొని త్రిపుర రాజధాని అగర్తలలో చాలా కాలం ఆంగ్లోపవ్యాసకులుగా పనిచేశారు 'త్రిపుర' అనే పేరుతో

1963 - 73 సం మధ్య కాలంలో రాసిన కొద్ది  కథల్లో 13 కథలు. యిన్ని తక్కువ కథలు రాసి, యింత పెద్ద పేరు సంపాదించుకున్న్న కథకులు తెలుగులో అరుదు.

కాలయాపన కోసమని  కుర్చీలో హాయిగా  పడుకుని, కాలక్షేపానికి కథలు చదివే పాఠకులకు త్రిపుర కథలు అర్థం కావు. చాలా కథల్లో కథ అనేది కనబడకపోవడమూ, ఒక వేళ కనబడినా  ఆ కథలోని పాత్రలు హేతువాదానికి చొటివ్వని రీతిలో విచిత్రమైన రీతిలో ప్రవర్తిస్తూ వుండడమూ, గమనించినప్పుడు పాఠకులు పలు సందర్భాలలో ఈ కథలను చిక్కు ప్రశ్నలా భావిస్తా రు

అయితే ఆ కథల ఇతివృత్తం పాత్రల ప్రవర్తన వెనుకగల మనస్తత్వ పరమైన కారణాలు, అర్థం చేసుకొని కొంచెం ఓపికగా చదవగలిగితే మనస్సును హత్తు కునే విధంగా ఆత్మీయతను తట్టే గొప్పనైనా  భావం అనుభవంలోకి వస్తు ంది ఓ గొప్ప అనుభూతి కలుగుతుంది. త్రిపుర రచించిన అనేక  కథల్లో ఉండే ఇతివృత్తం వారణాసి  వీధులు మనకు ఎంతో పరిచయమవుతాయి కూడా.

"పొగమంచులో చిక్కుకున్న మనిషి తన దారిని వెత్తు కుంటూ ప్రయాణం చేస్తు న్నప్పుడు అతడిలో వ్యక్తిగత విలువలకు సామాజిక విలువలకు మధ్య జరిగే ఘర్షణ - మనిషి గుండెల్లో వెలుగు చీకట్ల మధ్య  (Christ vs Judas ప్రవృత్తు లు) జరిగే సంఘర్షణ, అపరాధాభావం (Guilty Consciousness), ఆత్మన్యూనతభావం (Inferiority complex), అంతరంగ సంక్షోభాల ఫలితంగా వ్యక్తిలో కలిగే  masochic sabotage మొదలయినవన్నీ త్రిపుర కథల్లో అద్భుతంగా కనబడుతాయి. మనిషిలోని చీకటి నదుల కథను ఆవిష్కరిస్తూ మానవ  జీవితంలోని అసంబద్ధతను వేలేత్తి చూపించే కథలు యివి. అందుచేత, త్రిపుర కథలను ఆస్వాదించాలంతే, కథాంశాల వెనుకగల తాత్వికదృక్పథం, పాత్రల ప్రవర్తన వెనుకగల మనస్తత్వపరమైన కారణాలు, అవగతం చేసుకొనడం అవసరం." (శ్రీరామ మూర్తి కోడూరి 2005, పుట 79).

త్రిపుర కథలో మనకు కన్పించే మరోక వాదం అసంగతవాదం (Absurditisum). ఈ వాదం ప్రధానంగా ఏం చెబుతుందంటే మానవుడు తనకు తెలియకుండానే దేని కోసమని వెదకడం. అనగా లేనిదాని కోసం వెదకడం, మనకు తెలియకుండానే దేని కోసమో అన్వేషణ చేస్తు ంటాము ఇది ఒక ముఢనమ్మకంగాను, తెలితక్కువతనంగాను మనం పేర్కొనవచ్చు.

ఉదాహారణకు ప్రముఖ ఆంగ్ల రచయిత శ్యాముల్ బెకేట్ రాసిన 'waiting for godot' అనే నాటకంలో ఇద్దరు వ్యక్తులు ఒక దగ్గర కూర్చుంటారు. వారిద్దరి మధ్య గొప్ప సంభాషణ జరుగుతుంది. వారీరువురు ఒక వ్యక్తి కోసం ఎదురుచుస్తుంటారు ఆ వ్యక్తి ఎవరో కాదు godot. అతను ఎంతకి రాడు. Godot అనగా భగవంతుడు. చివరిగా మనకు అర్థం కావల్సిన విషయం ఏమిటంటే జీవితానికి అర్థం లేదు. అన్వేషణకు అర్థం లేదు అనే భావన కల్గుతుంది.

అంతేకాకుండా నేను ఏవరిని, ఏందుకు కోసం వచ్చాను. దేనికోసం అన్వేషించాలి. మనం ఏవరం అనే ప్రశ్నలకు అవకాశం ఉంది. దీనంతటికి కారణం మనల్ని నడిపిస్తున్నది ఒక మానవాతీత శక్తి (super power) ఉందని ఊహించడం. ఇటువంటి ఆలోచన గల వ్యక్తుల ప్రవర్తన మామూల వ్యక్తుల ప్రవర్తన కంటే భిన్నంగా వుంటుందని చేప్పవచ్చు. అనగా తనకు తానుగా ఒంటరితనం, పరాయికరణ (Alienation) అనే పరిధిలో ఉంటాడు. దీని గురించిన భావనలు త్రిపుర కథల్లో కన్పిస్తాయి

ఈ విధానం గురించి కోడూరి అభిప్రాయం తెలుసుందాం. "ఈ తరహా Alienation గల పాత్రలు త్రిపుర కథల్లొ చాలా కనబడతాయి Alienation ఫలితంగా మనిషిలో ఆత్మహత్యా ప్రవృత్తి రగిలే అవకాఅశం వుంటుంది. Alienation కు, అసంబద్ధతకు, ఆత్మహత్యా ప్రవృత్తికి మధ్యగల సంబంధాన్ని చెబుతూ Albert Camus "The divorce between man his life, the actor and the setting - is properly the feeling of absurdity. All healthy men having thought of their suicide, it can be sun, without fuerther explanation, that there is a direct connection between this feeling and the longing for death" అని అన్నాడు. అంతేకాదు. -"There is but one truly serious philosophical problem - and that is suicide" అని కూడా అన్నాడు." (శ్రీ రామ మూర్తి కోడూరి 2005, పుట 79, 80).

కొన్ని కథల్లో పాత్రలు తమకు తాముగా పరాయికరణకు గురై ఆత్మహత్య చేసుకోవాలన్న విధానం కూడా కన్పిస్తుంది అటువంటి విషయాన్ని 'ప్రయాణికులు' అనే కథలో కథ నాయకుడికి శేషు అన్న మాతల ద్వారా మనకు అవగతమవుతుంది. " నువ్వే మేనా అను. అన్నింటికంటె ముఖ్యమైన ఫిలసాఫికల్ ప్రాబ్లమ్ ఆత్మహత్య. కాలం, ఖర్మ ఏర్పరచిన జీవిత పరిమితుల్ని ఒక్క దుముకులో దాటెయ్యాలి. తలచుకున్నప్పుడు చావు. ఎవరో, ఏ జబ్బో, ఏ కేములో, చంపెయ్యకముందే - దర్జాగా మనల్ని మనం చంపుకోవాలి. బాత్ టబ్ లో వేన్నిళ్ల నింపి, అందులో

పడుకొని రిస్ట్ దగ్గర బ్లేడుతో కోసుకుంటే గంటలో తియగా చావు. కాని, నాకలా యిష్టం లేదు. స్కైస్క్రేపర్ పదమూడో అంతస్థు మేడ మీద నుంచి పెవ్ మేంట్ మీదకి ఆర్కులాగా దుమికి రక్తం కక్కుకుని చావాలి." (త్రిపుర 1991, పుట 65 )

ఈ విచిత్ర ప్రవృత్తి వెనక బలీయమైన మానసిక సంఘర్షణ ఉంటుందని చెప్పవచ్చు. అటువంటి కథలను కొన్నింటిని పరిశీలిద్దాం.

**జర్కన్ :**

త్రిపుర రాసిన ఈ కథలో నేను అంటూ మనకు కథ చెప్పే వ్యక్తి తత్వశాస్త్రంలో మేధావి. ఇతనికి రంగూన్ లో వీరస్వామి అనే కోటీశ్వరుడు జర్కన్ రాయిని యిస్తా డు ఆ రాయిని వర్ణిస్తూ యిలా అంటాడు. "ఇది పసుపూ కాదు, ఆకు పచ్చ కాదు. మిరుమిట్లు గొలపదు. అంగుళం పొడవూ నాలుగు ముఖాల అందం దీనివి." (త్రిపుర 1991, పుట 81) ఇలా చెబుతూ వీరస్వామి గూర్చిన విషయాలను స్మరించుకుంటాడు.

వీరస్వామి రంగూన్ లో వ్యాపారం చేస్తు ంటాడు ఒకరకంగా జర్కన్ రాయిలాంటివాడు. జర్కన్ రాయిలో అపురూపమైన అందాలు ఉన్నట్టుగానే వీరస్వామిలో కొన్ని మనషుల్లో కన్పించే లక్షణాలున్నాయి. "కార్గో బోట్ల సామ్రాజ్యాధిపతి. తన తాత ముత్తా తల ఆస్థిని పొంది దేశంగాని దేశంలో ఎదిగాడు. ప్రతి రివర్ పోర్ట్ లోనూ తన బోట్లు ఉన్నాయి. తన నాన్న స్నేహితుల్ని రూపుమాపు లేకుండా చెయ్యగలిగాడు. అడ్డుగా నిలబడ్డవాళ్ళు, పోటికి వచ్చినవాళ్ళు అడుక్కుతింటున్నారు. కట్టుబట్టల్తో తిరిగి వెళ్ళారు. నేను చేయ్యని అన్యాయం లేదు. ఉపయోగించని అస్త్రం లేదు. హతం చేశాను. కొంతమందిని నా కింద జీతగాళ్ళుగా పడేసి ఉంచాను. (త్రిపుర 1991, పుట 86).

ఈ విధమైన కౄర మనస్తత్వం గల వీరస్వామిలో కూడా మానవత్వపు ఛాయలు కన్పిస్తా యి బర్మ ప్రభుత్వం తనను ఒక మెడల్ తో సత్కరించింది కూడాను. ఇంట్లో రేగుతున్న మంట ల్లో ప్రాణానికి తెగించి ఒక మూడేళ్ళ అబ్బాయిని కాపడినందుకు యివ్వడం కన్పిస్తు ంది అంతేకాకుండా తన ఆస్థిని వదిలేసి భారతదేశానికి వచ్చేసి పూరిపాకలో ఏ గౌరవం, గుర్తింపు లేకుండా జీవిస్తు ంటాడు

వీరస్వామి మొదట్లో సంపద వలననే ఆనందం వస్తుందని భావించాడు. ఆనందం కోసమని భారత దేశానికి వచ్చి బీదవాళ్ళ మధ్య జీవిస్తాడు అనగా అతనిలో అంతటి మార్పుకు కారణం దుఃఖాన్ని అనుభవించడం. ఆనందం కోసం వెదకడం. అలా వచ్చిన వీరస్వామి తన ప్రాణాలను పోగొట్టుకుంటాడు. "ఆ పేటని కాల్చిన దావానలంలో వీరస్వామి ఏడుమందిని రక్షించినా, రక్షిస్తూ వొళ్ళంతా కాలి మసి అయిపోయినాడు... బతికున్నపుడు గీరగాడని ఒగ్గేసినాం. సచ్చి బస్మం అయ్యాక అణ్ణి తలుచుకోని రోజు నేదు. పట్టుమని ముప్పయి యేళ్ళునేవు" (త్రిపుర 1991, పుట 92) అంటాడు. ఆ వాడలో నివసిస్తున్న శ్రామికుడు మనకు కథ చెప్పె వ్యక్తితో కథ అంతమౌతుంది.

ఈ కథ ద్వారా మనకు తెలిసే విషయమేమిటంటే వీరస్వామి తనను తాను తెలుసుకోగలిగాడు. ఆనందం ఎక్కడో లేదు. బీదవాళ్ళతో వుండి కష్టసుఖాలు పంచుకోవడంలోనే వుందని సందేశం.

**భగవంతం కోసం:**

త్రిపుర 'భగవంతం కోసం' అనే కథలోని 'నేను' అనే వాడు భగవంతం కోసం వెతకడం, భగవంతుని కోసం ఎదురుచుస్తుంటాడు భగవంతం రాడని తెలిసినప్పటికి అతనికోసం అన్వేషణ ఈ కథలో వస్తువు ప్రతి వ్యక్తిలోను అభద్రతభావం (Insecurity complex) ఉంటుందని, దానిని అధికమించడానికి భగవంతుడనే వాడిని మానవుడు సృష్టించుకున్నాడని ఫ్రాయిడ్ తన మనోవిశ్లేషణ సిద్ధాంతాల్లో చెప్పడం జరిగింది.

ఈ కథలో భగవంతం అనేవాడో నాలుగు నలభై ఆరు నిమిషాలకు ఫలనా చోటొకి వస్తానని చెప్పాట్ట. అతని కోసం ఆ నిర్దేశిత ప్రదేశం ఈ కథ చెపుతున్న నేను వాడు ఎదురుచూడటం మొదలేడుతాడు. "నాలుగు నలభయి ఆరు. ఇక్కడే ఉండమన్నాడు. నలభయి ఆరు నిమిశాలయిపోయింది. నియమిత కాలం దాటిపోయింది. భగవంతం ఇంకా రాలేదు. వస్తాడా ఈ రోజు? అసలు ఎప్పుడైన వస్తాడా? (త్రిపుర 1991, పుట 53). ఇలా ఆలోచిస్తూ బస్సులో భగవంతం వస్తున్నాడేమోనని భావించి బస్సెక్కుతాడు. కాని రాడు "భగవంతం చేప్పకుండ వస్తాడు ముందు చెప్పినా, ఎట్నుంచి వస్తాడో తెలీదు. ఎట్నుంచి వస్తాడో తేలిసినా, అనుకున్నటెమి రాడు... వచ్చినా అతనితో ఎమిటి మాట్లాడ్డం ?" (పైదె పుట).

ఇలా అనుకుంటూ ఒక హోటల్ కెళ్ళి నిరీక్షిస్తాడు "భగవంతం పేరులోనే ఉంది. సనాతనత్వం. పాత ఫక్కి, పిలకలు, కిర్రు చేప్పులు, చేవుకి కుండలాలు, ఆరవేసిన అంగ వస్త్రాలు కనిపిస్తాయి యి పేర్లో నేను అతని కోసం ఈ హోటల్లో కూర్చుని నిరీక్షించడం (త్రిపుర 1991, పుట 54) ఇలా ఆలోచిస్తూ కాఫి తెమ్మన్నాడు వెయిటర్ ఉన్నిథన్ న్ని. ఆ తరువాత భగవంతం రాలేదు. "బస్సులో రాలేదు. రిక్షా మీద రాడు. నడవడు (త్రిపుర 1991, పుట 55). మళ్లీ కాఫి తేమ్మన్నాడు.... ఉన్నిథన్ ను కథానాయకుడు చూస్తూ "నవ్వు లేవు. నువ్వు ఉత్తమాయ నీకు ఉనికి లేదు. హ్యూమ్ చదివేవా ! లాక్ ఏమన్నాడో తెలుసా? కాంట్? కర్క్ గార్ట్? నువ్వు ఉన్నావని నేననుకుంటూ, నీతో మాట్లాడుతున్నానని నువ్వు అనుకుంటుంటె, అలా అనుకుంటున్నవని నేననుకోం" (త్రిపుర 1991, పుట 56 ). ఇలా వ్యర్థ నిరీక్షణ చేస్తుంటాడు

చివరికి రాడు "ఆకాశంలో నక్షత్రపు జల్లు. భగవంతం రాడు. అట్నుంచి ఏడో నంబర్లోను రాడు, ఇట్నుంచి పదమూడొ నంబర్లోను రాడు. నా పిచ్చి గాని. (త్రిపుర 1991, పుట 58).

ఇలా కథ అంతమవుతుంది. దొరకని దాని కోసం అన్వేషించడం ద్వారా మనషి మానసిక సంఘర్షణకు లోనై ఆత్మహత్య చేసుకోవడానికి దారితీయవచ్చు. ఏది ఏమైనప్పటికి ఈ కథ ద్వారా మనకు తేలిసే అంశమేమిటంటే పరమాత్ముడు పొందు కోసం జీవాత్ముడు చేసే నిరీక్షణ. భగవంతం అనగా భగవంతుడిని ప్రతీకగా భావిస్తాడు కథలోని నాయకుడు.

**కనిపించని ద్వారం :**

త్రిపుర రాసిన మరో కథ ఈ కథలో కథనాయకుడు నారయణ. ఇతనికి ఏవరికి లేని అవకాశాలు, సౌకర్యాలు కల్పించాడు తన తండ్రి. అపారమైన సంపద కూడ ఉంది. తండ్రి, కొడుకు కోసం, తన ఆనందం కోసం డబ్బుని నీళ్ళలా ఖర్చు చేసే వ్యక్తిత్వం కలవాడు. అటువంటి తండ్రి, తల్లిని హత్య చేయడంతో, నారయణ దానికి తట్టుకొలేక ఇంట్లో నుంచి పారిపొతాడు. తిరిగి కొద్ది సంవత్సరాల తర్వాత వస్తాడు ఇంటి పరిసరాలు గమనించి వాటన్నిటిని నెమరువేసుకుంటాడు. జ్ఞాపకాలు, అనుభూతులు, అనుభవాలు అన్నింటిని గూర్చి ఆలోచిస్తాడు కాని తనకు మాత్రం అశాంతి ఉందని తన చేష్టల ద్వారా, మాటల ద్వారా మనకు తెలుస్తుంది బాల్య జీవితంలో జరిగిన సంఘటనలు తనకు తాను గా హింసించుకునే ప్రవృత్తిని కల్గి ఉంటాడు.

“ద్వేషం, దేనికి? అమ్మని చంపినందుకా! పొరకింద పొరకింద పొర మెల్లగా విప్పుతుంటే, కారణం అది కాదని తెలుస్తుంది నాకు ఈ పన్నెండేళ్ళ నుంచి నన్ను వెంటాడుతూ, నాకు తెలిపింప జేస్తూనే వుంది. పదకొండేళ్ల నాలుగు నేలల పథ్నాలుగోనాడు యీ యిల్లు మూడవ సారిగా వదిలి పేట్టి వెళ్ళిపోయను ద్వేషంతో”. (త్రిపుర 1991, పుట 102). ఆ విధంగా నారయణ జీవితంలో శాంతి లేదని చేప్పవచ్చు.

అంతేకాకుండా తన తండ్రిపై ద్వేషాన్ని కూడా పెంచుకుంటాడు. అదే సమయంలో భయాన్ని కూడా కల్గి ఉంటాడు. దాని పర్యవసానంగా తండ్రి ఆస్తిని కాపాడుకోలేక, సమాజంలో తన విలువలను పొందలేక కృంగిపోయి చివరికి అది ఎక్కువై సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంటాడు.

“కుడికాలు

గట్టిగా, రాయిమీద, అడ్డుగా

తిప్పి,

అడ్డం తిరిగి,

బలంగా

వూపిరి బెగబట్టి

ఆకళపు నీతిలో ఆకస్మత్తు గా గీసిన చాపంలాగ

ఎగిరి, వెనక్కి తిరిగి ఎగిరి

గెంతెడు, నవ్వే, కెరటపు హోరులోకి....

అంటారు కథ అంతమవుతోంది.

ఒక వ్యక్తి అంతరంగంలో ఎందుకు? అనే ప్రశ్నతో పాటూ నేను ఎవరు? అనే ప్రశ్నతో సతమతమవూతు తన ప్రాణాన్ని తీసుకున్న ఉదాంత కన్పిస్తు ంది

తుమ్మల రామకృష్ణ కథకుడు. వీరి కథల్లో సమాజంలోని అన్ని వర్గాల జీవిత చిత్రణ కన్పిస్తుంది ఈయన రాసిన ఓ సాయంత్రం కథలో ఒక మధ్య తరగతి విద్యావంతుడి ఆవేదన, ఆలోచనల పరంపర ఏవిధంగా ఉంటాయో రచయిత స్పష్టం చేశారు.

**ఓ సాయంత్రం :**

ఈ కథ ఉత్తమ పురుషలో సాగుతుంది కథకుడు, తన మిత్రుడైన సత్యం కోసం నిరీక్షిస్తాడు వాస్తవానికి సత్యం అనే వాడు ఉండడు ఈ కథ మొత్తం చదివిన తర్వాత మనకు త్రిపుర రాసిన 'భగవంతం కోసం' అనే కథ గుర్తుకోస్తుంది బహుశా ఈ రచయిత పై త్రిపుర ప్రభావం కన్పిస్తుంది ఈ కథలో అంతరంగ సంఘర్షణ ఉంది. మానసిక పరిభాషలో చెప్పలంటే stream of conciouness. చైతన్య స్రవంతి విధానంలో రాసిన కథగా చెప్పవచ్చు.

ఈ కథలో కథానాయకుడు తన మిత్రుడు సత్యం గురించి హోటల్ లో ఉంటాడు. అక్కడ పరిసరాలపై తన ఆలోచనలను మళ్ళీసాడు. అంతలో మరో మిత్రుడు త్రివేది వస్తాడు "త్రివేది కాలంతో వ్యాపారం చేయగల నేర్పరి. క్షణాల్లో రూపాయల్ని ఏరుకుంటున్న మనిషి. జబ్బు మనిషి.. గుండె పోటు వచ్చినా ఆశ్చర్యపోనక్కరలేదు" (రామకృష్ణ తుమ్మల. 2004, పుట 3) ఇలా చెబుతూ దేశంలోని పేదల, అడుక్కు తినేవాళ్ళ, దేశం గురించి మరియు కలోనియలిజం, ఇంపీరియలిజం వలసవాద సామ్రాజ్యవాదాలు.. ఆ విధంగా ఆలోచిస్తూ.. ప్రతి మనిషి మరో మనిషి దోచుకునేవాడే. తన స్వార్థం, తన సౌఖ్యం కోసం ఎవరినైనా నాశనం చేస్తాడు

మళ్ళీ హోటల్ సర్వర్ ని పిలిచి సిగరెట్లు తెప్పించుకోవడం, అంతలో కుంభకోణాలు, అందమైన దోపిడీని, మ్యూజిక్ గురించి, మూఖేష్.. సైగల్ రఫీ, లత, ఆషా ఇలా అంతరంలో అనేక ఆలోచనల అలజడి రేగుతుంటుంది. కాని సత్యం రాడు. చివరకి "సత్యం కోసం ఎదురు చూడడంలో విసుగూ వుంది. థ్రిల్ కూడా ఉంది." ( రామకృష్ణ తుమ్మల. 2004, పుట 7) అంటూ కథ ముగుస్తుంది

సత్యం అనేది ఒక గుర్తు. ఇది కథ చివరలో తెలుస్తుంది. ఆ చిహ్నంలో వాస్తవిక జీవితాన్ని పట్టి చూపే మధ్య తరగతి విద్యావంతుడి ఆవేదన కన్పిస్తుంది సత్యాసత్యాలను తెలుసుకొని వాటిని ఖండించడం అనేది కథకుడు సామాజిక నేపథ్యం నుండి గ్రహించాడు.

తెలుగు సాహితీ రంగంలో అసహనంతో ఉవ్వేత్తు న లేచిన బడబాగ్ని శీభట్ల వేణు గోపాల్. గత దశాబ్ద కాలంలో 'నేనూ - చీకటి' అనే నవల తెలుగు సాహిత్యంలో ఒక ప్రభంజనమని చెప్పవచ్చు. అతని మరో రచన 'తపన' ఒక జ్వాలగా పేర్కొనవచ్చు. 'రాళ్ళెత్తిన కూలీ కథ' కథా సాహిత్యంలో ఒక మచ్చు తునక.

వీరి రచనల్లో కవిత్వపు వాసనలు గుబాలిస్తు ంటాయి రాగాలు, రంగులూ, అక్షరాలూ ఆయన స్నేహితులు గా కన్పిస్తా యి మురళి, వీణ వాయించే వాడు. యాంత్రిక ప్రపంచం మీద అలిగి వాటిని తాకడం మానేసి ఆరేళ్ళయింది. ఆయన కథలన్నింటినిలోనూ అంతశ్చేతన చిత్రణ కన్పిస్తు ంది.

**ఘోష :**

ఈ కథ ఉత్తమ పురుషలో కోనసాగుతుంది. కథా నాయకుడే రచయిత. ఇతను కన్యాకుమారికి వెళ్ళి అక్కడ 'సన్ రైజ్ గెస్టౌస్' లో దిగుతాడు. అక్కడి వాతావరణాన్ని అస్వాదిస్తూ ఉండగా అదే గెస్టౌస్ కి ఒక కారోచ్చి ఆగుతుంది. ఆ కారు నుండి ఓ అమ్మాయి, వారి తల్లీదండ్రులు దిగుతారు. వాళ్ళు తెలుగు వాళ్ళని వారిని చూస్తే తనకు అర్థమవుతుంది. కన్యాకుమారిలో సూర్యోదయం ఒక గొప్ప చిత్రం. వరండాలో కూర్చొని సిగరెట్టు వెలిగించుకొని ఒక్క సారి తలపైకెత్తి చూస్తా డు ఆ అమ్మాయికి తండ్రికి మధ్య కథానాయకుడి ప్రియురాలు సుభద్ర కన్పిస్తు ంది ఒకరినొకరు చూసుకోని అశ్చర్యపోతారు. వారిని పరిచయం చేస్తు ంది "మా వారు భార్గవ.. పాప ప్రియ..అని చెబుతుంది. హీ యీజ్ మై కాలేజ్ మేట్ సీనియర్.. ఇప్పుడో రచయిత ..ప్రియా నువ్వు చదివిన ఈ రెండు నావెల్స్.. యితనే..." (వేణు గోపల్ కాశీభట్ల 2007, పుట 75) అని తనని కూడా పరిచయం చేస్తు ంది.

సుభద్ర, రచయిత యిద్దరూ కాలేజి జీవితం గురించి చర్చిస్తూ ఫ్లాష్ బ్యాక్ లోకి వెళతారు. కాలేజిలో ఉన్నప్పుడు వారిద్దరు ప్రేమించుకున్నారు. కాని కొన్ని విషయాలలో సమన్వయ లోపం వల్ల విడిపోతారు. "దాదాపు మా పెళ్ళి గురించిన మాటలు కూడా మాట్లాడేసుకున్నాం మేమిద్దరం. నేను నా పాత పరిచయాల్ని రహస్యంగానే కొనసాగించా. కొన్నాళ్ళ తర్వాత తను ఎమ్మెస్సీలో వున్నపుడు నా తాగుడు గురించి తెలిసింది. కొద్దిగా వాదించుకున్న తర్వాత తనే వూరుకుండి

పోయింది. కారణం వాళ్ళ నాన్న కూడా అప్పుడప్పుడూ పుచ్చుకోడమే. ప్రీ మారిటల్ సెక్స్ గురించి తనకు వ్యతిరేకతున్నా నామీది ప్రేమతో అంగీకరించింది." (వేణు గోపల్ కాశీభట్ల 2007, పుట 76)

అంతేకాకుండా ఝూన్సీ అనే అమ్మాయితో సుఖిస్తా డు అది గమనించిన సుభద్ర భరించలేక పోతుంది. "అర్థ రహితంగా జీవితాన్ని వ్యసనాల పాలు చేసి తిరగడం తప్పు అన్చెప్పను. నీతో శారీరకంగా కలసి నేను తప్పు చేసానని అనుకోను." (పై దే పుట) సుభద్ర తనను విడిచి వెళ్ళిపోయింది. మళ్ళీ యిక్కడ కలిసింది. అని నెమరువేసుకుంటూ ఉండగా ప్రియ హల్లో అంకుల్ అనుకుంటూ వచ్చింది..

ప్రియ ఇరవైరెండేళ్లమ్మాయి. ఇద్దరు కలసి అలా షికారుకెళ్ళి ఎన్నో విషయాలు మాట్లడుకుంటారు. ఆమెపై లైంగిక వాంఛ కల్గుతుంది. ఈ విషయం గమనించిన సుభద్ర అతనితో "ఈ రోజు లాంచిలో ప్రియ నిన్ను కౌగిలించుకున్నపుడు నిన్ను చూసాను. అప్పుడు నీ మొహంలో కలిగిన భావావేశాన్ని చూశాను. నీలో కమోద్రేకం కన్పించింది. నిజానికి నువ్వు ప్రియని కావలించుకోవల్సిందే కాని, ఆ భావనతో కాదు. కావలించుకోవల్సిందే అని ఎందుకన్నానో తెలుసా. ప్రతీ తండ్రీ తన కన్న కూతుర్ని జీవితంలో ఒక్కసారైన నిండైనా ఆప్యాయతతో కౌగిలించుకోవాలి కాబట్టి." అంటూ సుభద్ర కన్నీళ్ళ పర్యంతమవుతుంది. ప్రియ తన కూతురే అని తెలుసుకొని షాక్ తిన్నట్టుగా ఖిన్నుడౌతాడు. చివరికి కథా నాయకుడు ఇలా అంటాడు నా లోపల, బైట ఘోష... కథ అంతమవుతుంది

**పెద్దిబొట్ల రామయ్య** చాలా కథలు రచించాడు. ఇంచుమించు ఆయన కథలన్ని విషాదాంతాలే. ఆయన కథల్లో పాత్రలు పేద బ్రహ్మణులు. వీరి కథల్లో మనోవిశ్లేషణ సూత్రాలతో విశ్లేషిస్తే వాళ్ళల్లో ఆత్మన్యూనత భావం ప్రధానంగా కన్పిస్తు ంది ఆత్మన్యూనతా భావం వాళ్ళళ్ళో తమ మీద తాము జాలిపడే మనస్తత్వం అనగా సెల్ఫ్ పిటీ ఎక్కువగా కన్పిస్తు ంది ప్రతి వ్యక్తిలోనూ సాడిజం (ఒకర్ని హింసించి ఆనందం పొందంటం). మెసోకిజం (తనను తాను హింసించుకొని ఆనందాన్ని పొందటం) అన్న రెండు పార్శ్వాలు ఉంటాయంటాడు ఫ్రాయిడ్.

పెద్దిబొట్ల సుబ్బరామయ్య కథల్లో కనిపించే పాత్రల్లో కూడా ఫ్రాయిడ్ చెప్పిన మెసోకిజమ్ కన్పిస్తు ంది తనను తాను హింసించుకొని ఆనందించే ప్రవృత్తి ప్రముఖంగా కన్పిస్తు ంది ఆయన కథలన్నింటిలోనూ ప్రధాన పాత్రలు చనిపోతుంటారు. ఆత్మన్యూనత భావం, సెల్ఫ్ పిటీ,

మరణకాంక్ష ఇవన్నీ కలిసే ఉంటాయి. వీటన్నింటికినీ మనం సుబ్బరామయ్య కథల్లో చూడొచ్చు. ఆయన రాసిన కథల్లో ముసురు, నీళ్ళు. అన్న కథలు చాలా ప్రఖ్యాతి పొందాయి.

**ముసురు :**

ఈ కథలోని ప్రధాన పాత్ర సింహాచలం. సుబ్బరామయ్య కథల్లోని ప్రధాన పాత్రల అందరిలాగే మంచివాడు. అతను ఆ మంచితనంతో కష్టాలను కొనితెచ్చుకుంటాడు.

సింహా చలం చిరువ్యాపారి. తన మంచితనం తాను చేసే పనుల్లో కన్పిస్తుంది తమిళనాడు నుండి వచ్చిన ప్రేమికుల జంట పెరినాయకి, సింగారవేలు లకు తనింట్లో అశ్రయాన్ని కల్పిస్తాడు సింగారవేలుకు ఆ ఊరి ఎరువుల ఫ్యాక్టరిలో ఉద్యోగం దొరుకుతుంది. కొద్ది రోజులకే ఆ ఉద్యోగం పోతుంది. ఆ తర్వాత అతనికి ఎక్కడా ఉద్యోగం దొరకదు. పెరినాయకి, సింగారవేలు పస్తు లుంటూ కాలం గడుపుతుంటారు. ఈ క్రమంలో సింగారవేలు పాతిక రూపాయల కోసం సీసాడు కిరసనాయిలు తాగుతానని ఒకరితో పందెం కట్టి, ఆ పందెంలో గెలుపొంది, పాతిక రూపాయలు కైవసం చేసుకుంటాడు. కాని అతను కొద్ది సేపటికి చనిపోతాడు. పెరినాయకి విధవరాలవుతుంది. ఆమెను చూసిన సింహాచలానికి జాలి కల్గుతుంది.

అంతేకాకుండా తమిళనాడు నుండి ఆమె తండ్రి వచ్చేంత వరకు తన ఇంట్లోనే ఉంచుకుంటాడు. అంతలో పెరినాయకిని ఉంచుకున్నాడని ఒక దుష్ప్రచారం మొదలవుతుంది. ఆ ఊళ్ళో వాళ్ళంతా కలసి తిట్ల వర్షం కురిపిస్తారు ఆ సమయంలో ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా ముసురు పట్టి వర్షం కురుస్తుంది కట్టుకున్న భార్యను వదిలేసి సింహాచలం పెరినాయకిని ఉంచుకున్నాడని సింహాచలాన్ని ఆ ఊరి వాళ్ళు తిడుతున్న తిట్లకు సాన్నిహిత్యం కల్పించాడు రచయిత.

పెరినాయకి తండ్రి రావడంతో ఆమె అతనితో తమిళనాడు వెళ్ళిపోతుంది. దాంతో సింహాచలాన్ని తిట్టిన వాళ్ళ నోళ్ళన్ని మూతపడ్డాయి.

**నీళ్ళు :**

సుబ్బ రామయ్య రచించిన మరో కథ. ఈ కథలోని జోగినాథంలో కూడా మరణ కాంక్ష, సెల్ఫ్ పిటీ కన్పిస్తా యి జోగినాథం మంచినీళ్ళు దొరకని ప్రాంతంలోని మంచి నీళ్ళు పుష్కలంగా దొరికే కృష్ణా నది పక్కనే ఉన్న విజయవాడకొస్తా డు అతనికి నీళ్ళను చూస్తే ప్రాణం పైపైకి లేచొస్తు ంది విజయవాడలో ఏదో ఆఫీసులో పని చేస్తు న్న జోగినాథం ప్రతి అరగంట కొకసారి ఆ ఆఫీసులో ఉన్న కూజా దగ్గర కెళ్ళి గ్లాసులో మంచి నీళ్ళు పోసుకొని తాగుతుంటాడు.

ఇదే అలవాటుగా విజయవాడ పక్కన ఉన్న కృష్ణానదిలో నీళ్ళను చూస్తూ సంతోషపడతాడు. అతని ఆఫీసులో పని చేసే వాళ్ళు తనోక వెర్రిబాగులోడని జమకడ్తా రు అదే ఆఫీసులో పని చేస్తు న్న లేడి క్లర్క్ తో పరిచయం ఏర్పడ్తు ంది ఆమె దగ్గర తన చెల్లి పెళ్ళి సంబంధం గూర్చి మాట్లాడుతాడు. ఆ లేడి క్లర్క్ కు అతనిపై జాలేస్తు ంది ఇక్కడ ఆత్మన్యూనత భావానికి గురైన విధానం కన్పిస్తు ంది

జోగినాథం ఒకనోక రోజు కృష్ణానదిలో స్నానం చేస్తా డు నీళ్ళను చుస్తే పరవసించి పోయే ఇతను చాలా లోతుగా వున్న చోటికి వేళ్ళి తన ప్రాణాన్నే కోల్పోతాడు. ఇక్కడ నీళ్ళు చూస్తే ఒకనోక రకమైన ఆనందాన్ని పొందుతూ అదే మరణకాంక్షకు దారి తీసినదిగా చెప్పవచ్చు.

తెలుగులో ఆధునిక సాహిత్యం తొలి దశలో స్త్రీని బహురూపిణిగా, హృదయవతిగా చిత్రించిన కథకులు మనకు కన్పించే వారిలో చలం. ఆ తర్వాతి స్థానాన్ని ఆక్రమించుకున్నవారు **మల్లాది రామకృష్ణ శాస్త్రి** ఇతని కథల్లో కేంద్ర బిందువు స్త్రీ తెలుగు భాషకు అందాన్ని, తెలుగు కథకు యవ్వనాన్ని అందించిన ఘనత మల్లాది. వీరి కథల్లో కొంటెతనం, రసికత, పారవశ్యం మాట విరుపులో వ్యంగ్యం పాఠకులకు అహో ఓహో అన్పిస్తా యి సామాజిక సమస్యల కథా వస్తు వుగా తీసుకొని చెప్పడంలో ఒక నూత్నత్వం కన్పిస్తు ంది మనసున్న మారాజు గా, దర్శనికత ఉన్న రచయితగా మల్లాది ని చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో అన్ని ప్రక్రియలూ వీరి చేతిలో తెలుగు తనాన్ని నింపుకున్నాయి. వీరి అక్షరాలకు శ్వాసించే లక్షణం ఉంది. వీరి వాక్యాలకు పరిగెత్తే వాళ్ళను పట్టి, లాగి, ఆలోచించమనే సాహసం ఉంది. వీరి వచనానికి చురుక్కుమనిపించే తెలుగు వాడి తనముంది. జీవితమంత సహజత్వం ఉంది. అందుకే అంటారు. వచన రచనకు మేస్త్రి రామకృష్ణ శాస్త్రి

మల్లాది రామకృష్ణ శాస్త్రి రచించిన కొన్ని కథలకు ఎన్నుకున్న శిల్పంలో చాలా కొత్తదనం అంతేకాకుండా ఆయన రాసిన కథలో ఆయన స్వంత ముద్ర కన్పిస్తుంది ఆయన రాసిన కథలకు పెట్టే పేర్లలోనే రామకృష్ణ శాస్త్రి 'తనం' కన్పిస్తుంది కొన్ని సార్లు ఈ పేర్లు పాఠకుల్ని ఇబ్బంది పెడతాయి కూడా. శివరంజని, సామగానం, అసావేరి, కన్నడ, సోహం, హంసధ్వని, మత్తకోకిల నేతి నేతి, ఖుదానంద్ ఛాందోగ్యం, సహన లాంటి పేర్లు వీరు తప్ప ఎవరు పెట్టగలరు. .

ఛాందోగ్యం అనే కథను ఆయన చైతన్య స్రవంతి శిల్పంలో చెప్పాడు. ఈనాడు అందరూ ఎంతో వినుత్నమైన శిల్పంగా భావిస్తున్న చైతన్య స్రవంతి శిల్పాన్ని ఆయన ఆ రోజుల్లోనే సమర్థవంతంగా పోషించటం చూస్తే ప్రపంచ సాహిత్యాన్ని ఆయన ఎంతగా అధ్యయనం చేశారో మనకర్థమౌతుంది.

**చాందోగ్యం :**

ఈ కథలో ఒక వ్యక్తి తన సెక్స్ అనుభవాలను గుర్తు చేసుకుంటాడు అతనికి చాలా మంది స్త్రిలతో సంబంధాలున్నాయి. తను చచ్చిపోతే తన ప్రియురాండ్రందరూ ఎలా స్పందిస్తారోనని అనుకుంటాడు. "రాళ్ళకూ, రప్పలకూ, మొక్కుకుంటారంటావా? ఒక్కతె ముక్కూ మొగమైనా జ్ఞాపకం లేదు. ఇప్పుడు. నిజం చెప్పొద్దూ" ( రామ కృష్ణ శాస్త్రి మల్లాది 2005, పుట 1)

అప్పన్న మేనకోడలొకామె అతన్ని ముప్పుతిప్పలు పెట్టిందని, ఆమె అతని మగసిరినే సవాల్ చేసిందని, ఒకసారి అతని డొక్కలో తన్నిందని, ఇలా ఒకరి తర్వాత ఒకర్ని తన ప్రియురాళ్ళ గురించి అతడు గుర్తు చేసుకుంటూ వాళ్ళతో గడిపిన క్షణాలన్ని మననం చేసుకున్న పైనాన్ని ఈ కథలో మల్లాది రామ కృష్ణ శాస్త్రి చైతన్య స్రవంతి శిల్ప ధోరణిలో చిత్రించాడు.

ఒక పురుషుడిలో సెక్స్ కోరికలు ఎలా చెలరేగుతాయో.. ఎంతమంది స్త్రీలతో సుఖించాలని ఉంటుందో ఈ కథలో రచయిత చిత్రించాడు.

**శహన :**

మల్లాది రామకృష్ణ శాస్త్రి రాసిన మరో గొప్ప కథ శహన. ఈ కథలో హరిదాసు ఒక విచిత్రమైన మనస్తత్వాన్ని కల్గి ఉంటాడు. ఇతనికి జంతువులతో రమించాలనే కోరిక ఉంటుంది. ఒకనొక రోజు మేకపిల్లతో రమించాలనే ప్రయత్నంలో ఉంటాడు. అంతలో తన మామయ్య ఆ

దృశ్యాన్ని గమనించి మేనల్లుడి ప్రవృత్తిని ఆలోచిస్తా డు అలా అని హరిదాసు నిరక్ష్యరాస్యుడు కాదు. ఆస్తిపాస్తు లు లేని వాడు కాదు. అయినను ఈ అవలక్షణం రావడమే తనకు అశ్చర్యాన్ని కల్గించింది.

హరిదాసు మామయ్య, హరిదాసును ఈ ప్రవృత్తి నుండి కాపాడలని పథకాన్ని రచించాడు. అతనిని, తన సొంత ఊరికి తీసుకెళ్ళి తన కూతురైన కామాక్షికిచ్చి వివాహం చేస్తే తనలో మార్పు రావచ్చని భావిస్తా డు "ఇంట్లో ఎదిగి ఈడేరినపిల్ల సిద్ధంగా ఉంది. ఎలాగూ వచ్చే వైశాఖమాసంలో ఇద్దరికి ముడిపెట్టాలనే అనుకుంటున్నారాయెను. ఏనాడో శుభం అనుకున్నారాయెను. అది కంటి ఎదుట మెలగుతే మేనత్త కొడుకే కనుక సిగ్గు విడిచి యోగక్షేమం కనుక్కుంటే. ఆ రంధిలో పడి అయినా యీ గొడవ మానుతాడేమోనని అదో ఆశ." ( రామ కృష్ణ శాస్త్రి మల్లాది 2005, పుట 86)

అలా భావించిన మేనమామ, తన కూతురు, హరిదాసులను ఏకాంతంగా కల్సుకోవాలనే ఉద్దేశ్యంతో వేరే ఊరికి భార్యతో కలసి వెళ్ళిపోతాడు.

తిరిగి వచ్చి విషయం తెలుసుకున్న తాను అనుకున్న దానికి వ్యతిరేకంగా జరిగింది. తన కూతురే కాముడుగా మారి హరిదాసుని తన ప్రవృత్తి నుండి కాపాడడానికి ఒక నాటకం వేసి తనకున్న మానసిక వ్యాధి నుండి కాపాడుతుంది. మామూలు మనషిగా మారతాడు. కామాక్షి, హరిదాసుల వివాహ సన్నహాలు చేపడతారు.

బాల్యదశలో తాము విన్నవి, చూసినవి పెరిగి పెద్దవారైనప్పుడు కూడా ఆ ముద్రలు చెరగవు. కాని కొంతమందిలో ఈ భావన కొన్ని చూసి, చేయడం ద్వారా తన ప్రవృత్తి మారడానికి అవకాశముంటుంది. ఈ కథలో కూడా హరిదాసు తన మరదలు వలన తనలో మానసిక ప్రవృత్తి అనేది మారిందని చెప్పవచ్చు.

**పెంజీకటి కవ్వల :**

**వసుంధరా దేవి** రచించిన పెంజీకటి కవ్వల కథలో ప్రధాన పాత్ర జయలక్ష్మి. ఎప్పుడు మృత్యువుని గురించే ఆలోచిస్తు యుంది. ఆమెను అనుక్షణం పరస్పరం విరుద్ధమైనటువంటి భావాలు వెంటాడుతుంటాయి అంతే కాకుండా ఆమె నిరంతరం మరణం గురించి ఆలోచిస్తు ంటుంది ఎక్కడ చూసినా దు:ఖం.. బాధ.. రోగం.... మరణం... ఆమెకు దర్శనం యిస్తు ంటాయి

జయలక్ష్మి తన ఇల్లును శ్మశానం పక్కకు మార్పిస్తుంది భర్త ఎంత వారించిన వినకుండా తనలో ఉన్న బలీయమైన కోరిక ఆమెను లాక్కెళ్ళిపోతుంది. ఒకనొక రోజు తన భర్త బాబాయి వ్యాధి బారినపడతాడు. తనను హాస్పిటల్లో చెర్పిస్తారు అక్కడ డాక్టర్లు క్యాన్సర్ వ్యాధని నిర్ధారిస్తారు దాంతో ఆమెకు ఎక్కడ చూసిన క్యాన్సర్ రోగులే కన్పిస్తారు అయితే భర్త చిన్నాయన చనిపోతాడు. తను కూడా చనిపోతానేమోని అనుకుంటుంది. ఇలా పరిపరి విధాలుగా ఆలోచిస్తూ పెను చీకటికి అవతల ఉన్నది మృత్యువేనని ఈ కథ ద్వారా వసుంధరా దేవి చేప్పడంలో ఆంతర్యం ఇదే.

**పెళ్ళానికి ప్రేమలేఖ :**

**రంగనాయకమ్మ** రచించిన కథల్లో ఒక కథ పెళ్లానికి ప్రేమలేఖలో పురుషద్వేషం అంతర్లినంగా కనిపిస్తుంది ఈ కథలో బుచ్చిబాబు, విమల భార్యభర్తలు వీరినే ప్రధాన పాత్రలుగా చెప్పవచ్చు. రంగనాయకమ్మ రచించిన ఇతర కథల్లోనూ, స్వీట్ హోమ్ నవలలోనూ వీరే ప్రధాన పాత్రలుగా కనిపిస్తారు ఈ కథలో భర్త బుచ్చిబాబు తన భార్య విమలకు ప్రేమలేఖ రాయడమే ఇందులో కథాంశం.

**కర్త కర్మ క్రియ :**

**అబ్బూరి ఛాయదేవి** రచించిన కర్మ, కర్త క్రియ అనే కథలో పురుషద్వేషం కనిపిస్తుంది ఈమె 1960 నుండి కథలు రాస్తున్నారు ఆమె రాసిన ప్రతి కథలోనూ సమస్యల చిత్రమే ఉంటుంది ఈమె కథల్లో స్త్రీవాదం అనేది కొట్టొచ్చినట్టుగా కన్పించకుండా కథలో అంతర్లీనంగా సూచనప్రాయంగా మాత్రమే కనిపిస్తుంది 1975 ఛాయదేవి రచించిన 'కర్త, కర్మ, క్రియ' అనే కథలో ఆఫీసులో పురుష లతో బాటు పనిచేసే స్త్రీలు ఎదుర్కొనే సమస్యని ఎంతో వాస్తవికంగా చిత్రించింది

వనజ ఆఫీసులో పని చేస్తుంటుంది అక్కడ తన పై ఆఫీసర్ తనను వేధిస్తుంటాడు అంతేకాకుండా తన అందాన్ని, తనను పొగుడుతుంటాడు. వనజకు మాత్రం గౌరీశంకర్ అంటే అసలు యిష్టం ఉండదు. కాని పై ఆఫీసర్ అవ్వడం వల్ల తనను ఎన్ని విధాలుగ హింసించిన భరిస్తుంది చివరకు తన పదోన్నతికి అడ్డుపడతాడు. అయినను దానిని అధిగమించి ఆ పదవిని చేజిక్కించుకుంటుంది.

ఆ తర్వాత గౌరీశంకర్ వనజను పిలిచి మళ్ళీ హింసిస్తాడు దానికి బాధ పడుతూ ఈ పురుష ప్రపంచంలో స్త్రీ స్థానం ఇంతే అనుకుంటూ నిట్టూర్చుతుంది.

**లెనిన్ ప్లేస్ :**

**డా. వి. చంద్ర శేఖర రావు** రాసిన కథలో మనస్తత్త్వపరమైన కథలు ఎక్కువగా ఉన్నాయి. దానికి కారణం తను వైద్యుడు కావడమే. వీరి కథల్లో ఆకలి, ఉద్యోగం, పెనుగులాట, ప్రపంచ ఉద్యమాలు ఇవే ప్రధాన ఇతివృత్తాలుగా తీసుకొని రాశారు. చంద్రశేఖర రావు రాసిన లెనిన్ ప్లేస్ అనే కథను చూద్దాం.

కవులు, మేధావులు, విప్లవ భావాలు కల్గిన వాళ్ళు ఒక చోట కలుసుకొని అనేక సాహిత్య, రాజకీయ అంశాలను గురించి చర్చిస్తుంటారు హిస్టరీ లెక్చరర్ రాఘవరావు తను పనిచేస్తున్న యూనివర్శిటీలో జరిగిన ఓ సంఘటనను గూర్చి చెబుతాడు. లెనిన్ ను గురించిన ఓ నాటకం. సోవియట్ యూనియన్ పతనమైపోవడంతో ఆ నాటకం అయిపోతుంది. సంధ్య, ఆమె భర్త విడిపోయారట.

సంధ్య, స్టీఫెన్ లు కమ్యూనిజం మీదున్న అభిమానం కారణంగా కలిశారు. ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకున్నారు. ఇప్పుడు విడిపోయారు. సోవియట్ యూనియన్ లో కమ్యూనిజం పతనమైపోయాక విడిపోయారు. స్టీఫెన్ కు లెనిన్ మీదున్న అభిమానం పోయింది. బిల్ గేట్స్ మీద అభిమానం ఏర్పడింది. సంధ్యను కన్స్యూమర్ ఆర్టికల్ గా మారమంటాడు. అమెరికా వెళ్దామన్నాడు. సంధ్య ఒప్పుకోలేదు. ఫలితం ...విడాకులు. తర్వాత హాస్టళ్ళో ఎస్.సి లు నాల్గు వర్గాలుగా విడిపోయి కొట్టుకున్నారు.

కమ్యూనిజం పతనమైపోయింది. ఎస్.సిలు అనేక వర్గాలుగా విడిపోయి తమలో తాము కలహించుకుంటున్నారన్న బాధ... ఈ విషయాన్ని లెనిన్ ప్లేస్ అనే చోట శవం కుళ్ళిపోయిన దుర్వాసన వస్తున్నదన్న సూచనతో ప్రతీకాత్మకంగా రచయిత చెప్పాడు

### 4.3. మనోవిశ్లేషణ కథలలో - పాత్ర చిత్రణాంశాలు

**4.3.1 పాత్ర చిత్రణ పరిచయం :** కథకు ప్రాణం పాత్రలు. పాత్రల ద్వారానే కథను నడిపించడం జరుగుతుంది. "కథను నడిపించేవారూ, కథా వస్తువును భరించేవారూ, కథాంశాన్ని

సూచించేవారూ పాత్రలు". (వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008. పుట 24). కథలో ఇన్ని పాత్రలే ఉండాలి అనే నియమం లేదు.

ఒక కథలో ఎన్ని పాత్రలైన ఉండవచ్చు. ఆ పాత్రల్లో కొన్ని ముఖ్య పాత్రలు, కొన్ని అముఖ్య పాత్రలు. ఒక పాత్రకి సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి ఆ పాత్ర స్వభావాన్ని, నిర్వహణ తీరును చర్చించి దాని ప్రత్యేకతను స్థాపించడాన్నే పాత్ర చిత్రణ అంటారు. "తెలివి, చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్విక, రాజస, తామస గుణాలు, హృదయ సౌకుమార్యం, తిరుగులేని తెగువ మొదలైన లక్షణాలు ఆయా పాత్రల్లో తీరుతీరులుగా వ్యక్తమవుతూ ఉంటాయి. చైతన్యంతో జీవిస్తూ ఉంటాయి. ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రీకరించడంలో ఆయా రచయితల కల్పనా శిల్ప సామర్థ్యం వెల్లడవుతూ ఉంటుంది." (దక్షిణామూర్తి పోరంకి 1988, పుట 404)

పాత్ర చిత్రణ అనేది శిల్పంలో ఒక భాగంగా చెప్పవచ్చు. పాత్రలను ఎలా రూపొందించాలి. ఎలా నిర్వహించాలి అనే విషయంలో రచయిత తీవ్రమైన కృషి చేయవలసి ఉంటుంది. ఈ విషయంలో రచయిత అసమర్థుడైతే కథా శిల్పమే దెబ్బతింటుంది. కథలో ఇతివృత్తాన్ని అనుభవించే, ప్రవర్తించే మానవులే పాత్రలు. మానవ మనస్తత్త్వంలోని మంచీ-చెడూ, బలం-బలహీనతలూ కలబోసిన, కలనేసిన చిత్రణ ఆధునిక కథలో కనిపించే విశేష అంశం. సామాజిక, చారిత్రక, కుటుంబిక నేపథ్యాల నుంచి మానసిక విశ్లేషణ గల పాత్రల వరకు పాత్రల వికాసం, ప్రవర్తనా వాస్తవికతను ప్రతిబింబిస్తుంది కథలో ఒకటి రెండు సన్నివేశాల్లో రచయిత పాత్రలను ఆవిష్కరిస్తాడు

కథను నడిపించే పాత్రలను విభజించవచ్చు. తెలుగు కథ సాహిత్యంలో పాత్రలను సమాజంలో సామాజిక స్థాయిని బట్టి విభజించారనే వాదన వుంది. దానికి సంబంధించిన వివరణను వల్లంపాటి వారు ఈ విధంగా చెప్పారు. "కథలోని పాత్రకూ, కథ బయట ఉన్న వాస్తవిక జీవితానికీ మధ్య ఉన్న సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని పాత్రలను ప్రాతినిధ్య పాత్రలు (టైప్స్), వ్యక్తిగత పాత్రలు (ఇండివిజువల్స్), ప్రతీకలు (సింబల్స్)" అని మూడు రకాలుగా విభజించారు.

**4.3.1.1. నమూనా పాత్రలు లేదా ప్రాతినిధ్య పాత్రలు (Types characters)**

కథ మొదటి నుండి చివరి వరకు ఒకే విధానాన్ని కల్గి ఉండే లేదా పాటించే పాత్రలను నమూనా పాత్రలని అనవచ్చు. అంతేకాకుండా ఈ పాత్రలు ప్రధానంగా ఒక ప్రత్యేక గుణమే ఒక పాత్రని పూర్తిగా ఆక్రమించుకోవడమనేది నమూనా పాత్ర లక్షణంగా పేర్కొనవచ్చు. నమూనా పాత్రలో ఒక ఉదాహరణను తీసికోని చెబుతే కథా ఆరంభంలో పిసినారిగా వున్న పాత్ర చివరి వరకు పిసినారి గానే ఉంటుంది. అనగా మార్పు చెందని పాత్రలుగా చెప్పవచ్చు.

వల్లంపాటి గారు తన కథ శిల్పంలో పాత్రల విభజనను ఒక ఆంగ్ల రచయిత ఇలా పేర్కొన్నాడని తెలియజెప్పారు. "నవలా రచయితా, విమర్శకుడూ అయిన ఇ.ఎం. ఫార్ స్టర్ పాత్రల్ని 'ఫ్లాట్ కారెక్టర్స్(Flat characters), రౌండ్ కారెక్టర్స్ (Round charactres)' అని విభజించడం కన్పిస్తు ంది వెంకట సుబ్బయ్య గారు మారని పాత్రలని, మారే పాత్రలని విభజించారు.

**4. 3.1.2. సంక్లిష్ట పాత్రలు :** (Round characters)

సంక్లిష్ట పాత్రలు ఈ విభజనలో పాత్రలను గమనించినట్లైతే కథ ఆరంభంలో ఒక వ్యక్తిత్వాన్ని కల్గి ఉండి కథ అంతమయ్యే దశలో మరోక వ్యక్తిత్వాన్ని కల్గి ఉండే పాత్రలుగా చెప్పవచ్చు. అనగా పలు రకాల గుణాలను కల్గి ఉండే పాత్రలు. వీరిలో కథా ఆరంభంలో ఒక గుణంతో మొదలై అంతంలో మాత్రం మరొక గుణాన్ని కల్గి ఉంటాయి. ఈ రకమైన పాత్రలనేవి మనోవిశ్లేషణ కథల్లో మనకు ఎక్కువగా కన్పిస్తా యి

కొన్ని ఉదాహరణలను గమనించినిస్తే బుచ్చిబాబు కథలను పరిశీలిస్తే అరుకులోయలో కూలిన శిఖరం అనే కథలో ఇంజనీర్ వర్మ పాత్ర కథ ఆరంభలో ఒక నాగరికుడు గాను, తర్వాత అరకు లోయకు వెళ్ళి, అక్కడ గిరిజన యువతిని చూసి తనలో ఉన్న అనాగరిక భావాలు ఒక్కసారిగా బయటికి వస్తా యి దానితో తన భావాలు, ఆలోచనలు అన్ని మారిపోతాయి. అలా మారిపోవడాన్నే మొదట ఒక గుణంతో ప్రారంభమై తర్వాత మరోక గుణాన్ని కల్గి ఉన్న పాత్రగా చూడవచ్చు.

అలాగే నవీన్ అనేక కథల్లో సంక్లిష్ట పాత్రలు కన్పిస్తా యి ఆయన రాసిన రెండో పెళ్ళి కథలో కథానాయకుడు మొదటి భార్య చనిపోతే బాగుండును నేను రెండో పెళ్ళి చేసుకునే వాడిని అనే భావన కల్గినప్పుడు ఆమె హాస్పిటల్ లో చేరుతుంది. అప్పుడు తన ఆలోచనల పరంపర

మారుతుంటుంది. చివరికి తనకు తానుగా పశ్చాత్తా పానికి గురై తన తప్పు తాను తెలుసుకుంటాడు. అలాగే గోపిచంద్, రా.వి శాస్త్రీ ఆర్. యస్ సుదర్శనం, చలం, త్రిపుర మొదలైన వారి కథలలో మనకు ఈ రకమైన పాత్రలు కన్పిస్తా యి.

అంతేకాకుండా సుప్రసిద్ధ మనోవిశ్లేషకుడు కారల్ గుస్టావ్ యూంగ్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో కూడా పాత్రల విభజన కనబడుతుందని చెప్పవచ్చు. మనషుల మనస్తత్వాలను బట్టి రెండు రకాలుగా విభజించాడు.

1. అంతర్ముఖుడు (Introvert): అనగా సాధారణంగా తన మనోభావాలను బయటకు వ్యక్తపరచనివాడు బాహ్య విషయాలకు ఎక్కువ విలువ ఇవ్వడు. ఎక్కువగా ఊహాలోకాల్లో ఉంటాడు. తన దృష్టి సొంత ఆలోచనల మీద నిలిపి ఎప్పుడూ తనలో తాను ఏదో ఆలోచించుకుంటూ, పదిమందితో తిరగకుండా ఎక్కువ శాతం ఒంటరిగా ఏకాకిగా ఉంటాడు.

2. బహిర్ముఖుడు (Extrovert): వీరు బాహ్య విషయాలకు ప్రాముఖ్యం ఇస్తా రు వీరి అంతరంగం బాహ్య ప్రపంచం వైపుకు తిరిగి ఉంటుంది. ఏ విషయాన్ని మనసులో దాచుకోలేని వాడు. పదిమందితో కలసిమెలసి, హడవిడిగా తిరుగుతూ, అందరితో తనకై తాను పరిచయం చేసుకుంటూ, తళుకుబెళుకు లేకుండా కలుపుగోలుగా ఉంటాడు.

ఈ విభజనను గమనిస్తే అంతర్ముఖుడు అనే విభజనను సంక్లిష్ట పాత్రలుగాను, బహిర్ముఖుడు అనే విభజనను నమూన పాత్రలుగా చెప్పవచ్చు. ఈ విభజనే కాకుండా యూంగ్ సిద్ధాంతంలో ఒక ప్రత్యేకమైన కోణాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. అచేతన అనేది కేవలం అవినీతిపరమైన, పశుప్రవృత్తి పరమైన భావాలే కాదు, నైతిక మత సంబంధమైన భావలై కూడా ఉంటాయని చెప్పవచ్చు. ఈ భావాలను రెండు రకాలుగా విడదీశాడు.

1. వైయుక్తిక అచేతన (Individual unconcious)

2. సామూహిక అచేతన (Collective unconcious)

పై విభజనలో రెండవ విభజన అనేది పురాణ పాత్రలకు వర్తిస్తా యని చెప్పవచ్చు. మన లాక్షణికులు చెప్పిన పాత్రల విభజన చూస్తే కథానాయకుడు అనే వాడు ధీరదాత్తు డు ధీరలలితుడు, ధీర శాంతుడు అనే లక్షణాలు కల్గి ఉండాలని పేర్కొన్నారు. అంటువంటి పాత్రలను పురాణ

పాత్రలుగా భావించవచ్చు. సామూహిక అచేతన అనేది ఒక వ్యక్తికి సంబంధించినది కాదు జాతికంతటికి సంబంధించినది. అనగా ఒక తరం నుండి మరొక తరానికి వారసత్వంగా లభిస్తు న్న మతపరమైన, ఇతిహాసపరమైన సంప్రదాయపరమైన భావాలన్ని ఇందులో ఉంటాయి.

### 4.3.1.3 ప్రతీకగల పాత్రలు :

ఈ విభజనలో ఒక వస్తు వు గాని ఒక భావజాలనికి గాని చెప్పేటప్పుడు వాటికి బదులుగా వస్తు వునో లేదా భావాన్నో ఉపయోగించడాన్ని ప్రతీక పాత్రలు అని చెప్పవచ్చు. ప్రతి జాతికి ఒక తరం నుండి మరొక తరానికి సాంప్రదాయిక ప్రతీకలు వారసత్వంగా వస్తు న్నాయి ఉదాహరణకు ఏకపత్నీవ్రతుడు అనగానే రాముడిని ప్రతీకగా, బలవంతుడు అనగానే భీముడిగాను ప్రాతివ్రత్యానికి ప్రతీకగా సీతగాను, కుటిలత్వానికి ప్రతీకగా శకునిని, దాన గుణానికి, వీరత్వానికి ప్రతీకగా కర్ణున్ని ఇలా ఏందరో ఉన్నారు. అయితే ఇక్కడ ఒక విషయం గమనించాలి నేటి రచయితలు మాత్రం ఈ ప్రతీకలను తీసుకోరని చెప్పవచ్చు. రచయిత ఆధునిక జీవితానికి సంబంధించిన కొత్త ప్రతీకలను తీసుకుంటాడు. అయితే ఈ ప్రతీకలను తీసుకునేటప్పుడు రచయిత దృక్పథాన్ని బట్టి ఉంటుందని చెప్పవచ్చు.

కథా సాహిత్యంలో ప్రతీకలను తీసుకోవడం పలు రకాలుగా ఉంటుంది. ఒక భావానికి మానవ పాత్రను ఉపయోగించడం రా.వి. శాస్త్రీ రాసిన 'వర్షం' కథలో కన్పిస్తు ంది ఈ కథలో ప్రళయం లాంటి వర్షంలో బొగ్గుల కోసమై పోతురాజు వెళ్ళడం. అనగా మానవుడికి సాహసం అనేది ఉండాలి అది లేనివాడు జీవితంలో దేన్నీ ఆనందించలేడు.

కొందరు రచయితలు మానవ జీవితంలో ఒక అంశానికో లేదా ఒక భావానికో మానవేతర వస్తు వులను తీసుకొని ప్రతీకలగా వాడడం జరుగుతుంది. స్త్రీకి ప్రతీకగా ఇక్కడ భావాన్ని ఆపాదించడానికి ఒక మొక్కను తీసుకొని రాశారు రచయిత అబ్బురి ఛాయదేవి గారు 'బోన్ సాయ్ బతుకు' అనే కథ.

కొంతమంది రచయితలు ప్రతీకలను జంట ప్రతీకలుగా వాడడం కన్పిస్తు ంది ఉదాహరణకు మధురాంతకం రాజారాం రాసిన కథ 'నోరులేని జీవుడు'. మానవ పాత్రలే కాకుండా మానవ జీవితంపై ప్రతీక రూపంలో వ్యాఖ్యానం చేసిన గొప్ప రచయిత చలం 'ఓ పువ్వు పూసింది'. ఈ కథలో పువ్వు స్త్రీకి ప్రతీక. ఇలా అనేక రకాలైన పాత్రలను మనం గమనించవచ్చు. అయితే నా

పరిశోధన అంశం దృష్ట్యా సంక్లిష్ట పాత్రలను తీసుకొని మాత్రమే పాత్రల ప్రవర్తనను తెలియజెప్పడానికి ప్రయత్నిస్తాను

## 4.4 మనోవిశ్లేషణ కథల్లో - పాత్రల వైచిత్రి

మనషిలో అర్థం కాని చీకటి కోణాలు ఎన్నో వున్నాయి. అవి విచిత్రమైన ప్రవృత్తులు మనషి ఏ మాత్రం సమాధానం చెప్పుకోలేని కోరికలు, లైంగిక ప్రవృత్తి, వివిధ కాంప్లెక్సులు, ద్వంద్వప్రవృత్తులు మొదలైనవి మనషిని ఒక విచిత్ర వ్యక్తిగా చూపెడుతుంటే, తనకు తానుగా అంతుచిక్కకుండా మిగిలిపోతాడు. అటువంటి ప్రవర్తన కల్గిన పాత్రలను తీసుకొని కథలు రాశారు. కథా సాహిత్యంలో పాత్ర చిత్రణ ప్రధానమైనది. పాత్రల ప్రవర్తనను అనుసరించి మనోవిశ్లేషణ కథల్లో పాత్రల ప్రవర్తన ద్వారా ఆ పాత్ర ఎందుకు అలా ప్రవర్తిస్తుంది ఏ మానసిక రూగ్మతతో బాధపడుతుందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మానసిక శాస్త్రజ్ఞులు ప్రతిపాదించిన సిద్ధాంతాలను పాత్రలకు అన్వయించి చూపడం ద్వారా ఆ పాత్ర మానసిక సంఘర్షణను తెలుసుకోవచ్చు.

### 4.4.1. పాత్రలు - అచేతన

తెలుగు కథా ప్రపంచం మీద ఫ్రాయిడ్ ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. వీరి శిష్యులైన ఆడ్లర్ ప్రభావం కొంత కన్పిస్తుంది అంతేకాకుండా యూంగ్ ప్రభావం చూడవచ్చు.

**కుముదం :** 'నన్ను గురించి కథ వ్రాయవూ !' అన్న కథలో కుమిదిని, కథకుడు మధ్య ఆసక్తికర సంభాషణ జరుగుతుంది. ఒకరినొకరు ఇష్టపడతారు కాని వ్యక్తపరుచుకోరు. చివరికి ఆమె ఆస్పత్రిలో ఉందని తెలుసుకొని తన దగ్గరకి వెళ్ళి మాట్లాడుతాడు. ఆమె చనిపోయే ముందు 'నా చెయ్యి ఆమె చేతి పైన ఆనించబోయాను... అది వేలు ఉంగరం ఉన్న చెయ్యి. వెంటనే చేతిని లాగేసుకుని తెల్లటి దుప్పటిలో దాచేసుకుంది.

నువ్వెందుకు పెండ్లి చేసుకోలేదో నాకు తెలుసు - నాకోసం' (బుచ్చిబాబు 2010, పుట 332). అలా అని ఆమె శాశ్వతంగా కన్ను మూస్తుంది

ఈ చిన్న సంఘటనతో ఈ కథలో కథకుడికి ఆమె అంటే ఎంత ప్రేముందో తెలుస్తుంది అంతే కాకుండా 'ఉంగరం ఉన్న చేతిని' అని చెప్పడంలో ఎంతో అర్థం ఉంది. ఉంగరం ప్రేమకూ, అనురాగానికీ, అనుబంధానికి అర్థం.

కథకుడు తనలో దాగివున్న(un consciousness) కోరికను ఈ విధంగా బహిర్గతపరుస్తాడు 'కుముదం నా వివాహాన్ని గురించి చెప్పిన కడసారి మాటలు నాలో అథోలోకాన్ని తవ్వి దాని దాపరికాన్ని నా కళ్ళ ముందు ప్రదర్శించింది.' (బుచ్చిబాబు 2010, పుట 333).

ఇక్కడ అథోలోకం అనే మాట చాలా ప్రధానమైనది. అథోలోకం అనగా అతనిలో అతనికి తెలియకుండా ఉన్న మరో ప్రపంచం. దీన్నే ఫ్రాయిడ్ సుప్త చేతన (unconsciousness) అంటాడు. మనకు తెలియని ఎన్నో ప్రవృత్తులు మన సుప్త చేతనలో లేదా అథోలోకంలోకి దాగి ఉంటాయి అవి ఎప్పుడో ఒకసారి కలల రూపంగానో, మనం అనాలోచితంగా మాట్లాడే కొన్ని మాటల రూపంలోనో, లేదా మనం చేసే కొన్ని చేష్టల రూపంలోనో బయటపడుతుంటాయి. మనల్ని గురించి మరొకరన్న మాటలు కూడా మనలోకి అనగానే మన అథోలోకంలోకి చూసుకొని మనల్ని మనం చూసుకునేలా చేస్తాయి

ఈ విధంగా కుముదం చెప్పిన మాటల కారణంగానే కథకుడికి అతని అథోలోకాన్ని చూపించింది. 'నన్ను నువ్వు ప్రేమించడం వల్లనే నువ్వు పెళ్ళి చేసుకోకుండా ఉండిపోయావ్' వన్న మాట, కథకుడు తనకు తెలియకుండానే ఆమెను ప్రేమిస్తున్నానని అర్థం చేసుకున్నాడు. ఇలా పాత్రల అంతరంగంలో వున్న విషయాలను బహిర్గతం చేసి పాఠకులకు అర్థమయ్యే రీతిలో ప్రబోధించాడు బుచ్చిబాబు.

**వర్మ :** ఒక వ్యక్తి అంతశ్చేతనలో దాగివున్న పరస్త్రీతో లైంగికంగా కలవాలనే కోరికను బుచ్చిబాబు 'అరకులోయలో కూలిన శిఖరం' అన్న కథలో చిత్రించాడు. ఈ పాత్ర అరకులోయలో కూలిన శిఖరం అనే కథలో మనిషి ఎంత నాగరికుడైనప్పటికీ అతని అథోలోకంలో కొన్ని లక్షల సంవత్సరాల క్రితం అతడెలా ఆటవికుడిగా, వేటగాడిగా జీవించాడో అప్పటి అటవిక ప్రవృత్తి స్థిరపడిపోతుంది. అది లక్షల సంవత్సరాల నుండి ఒక తరం నుండి మరో తరానికి సంక్రమిస్తూనే ఉంటుంది. దీన్ని సామూహిక అంతశ్చేతన లేదా ఉమ్మడి అచేతనం (Collective unconscious) అంటారు కారల్ గుస్టావ్ యూంగ్ అన్న మానసిక శాస్త్రవేత్త.

ఈ కథలోని వర్మ అన్న ఇంజనీర్ పైకెంతో నాగరికుడిగా కన్పించినా అతనిలో మూల రూపమైన (Archi Types) ఆదిమ జాతి అటవిక ప్రవృత్తి సజీవంగానే ఉంటాయని చెప్పటానికి అరకులోయ అడవిలోని ఒక వాగులో స్నానం చేస్తు న్న ఒక కొండ జాతి స్త్రీని చూస్తా డు అతనికి ఆ స్త్రీ అడవికి సంకేతంగా కన్పిస్తు ంది ఇంచుమించు నగ్నంగా స్నానం చేస్తు న్న ఆ స్త్రీ వైపు అదేపనిగా చూస్తూ తీవ్రమైన కామోద్రేకానికి గురవుతాడు. ఆ కోరిక అతనిలో ఉన్నట్టు అతనికి తెలీదు. నదిలో నగ్నంగా స్నానం చేస్తు న్న ఆటవిక జాతికి చెందిన స్త్రీని చూచినప్పుడు అతనిలోని ఆ కోరిక గుప్పుమని బయటకొస్తు ంది

తర్వాత వర్మ అడవిలో తిరుగుతూ వుండగా "నీళ్లలో ఒక స్త్రీ స్నానం చేస్తున్న దృశ్యం చూశాడు బైనాక్యులర్ లోంచి చూశాడు తాను మధ్యాహ్నం చూసిన స్త్రీయే. దగ్గరగా వుండడం మూలాన బాగా స్పష్టంగా కన్పిస్తు ంది  నడుంలోతు నీళ్లు - కాసేపు ఈది మళ్ళీ రాతి బండ మీద కూర్చుంది. చేతులకు ఎర్ర గాజులు తప్ప శరీరం మీద ఏ వస్తు వూ లేదు. కిందికి మెల్లగా దిగాడు. ఒడ్డుకు చేరుకున్నాడు. ఆమె వెనుక భాగం కన్పిస్తు ంది నడుంకి ఎర్ర లంగా బిగించి వుంది. ఇంకేమిలేదు. లండన్ ఆర్ట్ గేలరీలో చూసిన పోత విగ్రహాలు గుర్తు కొచ్చాయి వయస్సు పాతికేళ్ళలోపు పరిపూర్ణంగా వికాసం పొందిన యౌవనం, నిర్మలమైన చర్మం, ఆ వొంపులు, వొయ్యారం, హుాందాతనం అతన్ని ముగ్ధుణ్ణి చేశాయి. అదొక రాతి విగ్రహం అయితే, ఆ వక్షంపై తల పగలకొట్టుకోవాలనిపిస్తు ంది" (బుచ్చిబాబు 1972, పుట 161)

ఇక్కడ 'తల పగలకొట్టుకోవాలనిపిస్తు ంది' అనడానికి గల కారణం అతని బాల్యంలో జరిగిన ఒక సంఘటన. అతనికి నల్లగా, మొరటగా, పోతపోసిన రాతివిగ్రహాల్లా కన్పించే కొండజాతి యువతులంటే బుచ్చిబాబుకు చాలా ఇష్టం. ఈ విషయాన్ని గూర్చి అతడి 'అంతరంగ కథనంలో' చెప్పారు.

బుచ్చిబాబు మూడు సంవత్సరాల వయస్సులో వున్న పుడు 30 సంవత్సరాల ఒక ఉప్పర స్త్రీని నియమించారు. ఆమె ఎత్తు గా, లావుగా, కండలు తిరిగి, నల్లగా ఉండేదట. అనాగరికులైన స్త్రీల పట్ల సానుభూతి, ఇష్టం ప్రబలంగా ఉన్నాయనుకోవాలి. బుచ్చిబాబుకు పాలిచ్చిన ఉప్పర స్త్రీ వక్షోజాలు చాలా బలంగా, పెద్దగా ఉండి ఉంటాయి. పురుషుడిలో లైంగికత శిశువుగా ఉన్న పుడే తల్లి రొమ్ములతో ఆడుకుంటూ పాలను గ్రోలుతున్న ప్పుడే జాగృతమౌతుందని ఫ్రాయిడ్ 'శైశవ లైంగికత' (Infantile sexuality) అను సిద్ధాంతంతో చెప్పాడు.

బుచ్చిబాబు స్త్రీలను వర్ణిస్తున్నప్పుడల్లా వాళ్ళ స్తనాలను గురించి ప్రత్యేకంగా వర్ణిస్తాడు నగ్నంగా వున్న మూనాను చూసినప్పుడు అతడికామె వక్షంపై తల పగుల గొట్టుకోవాలన్న భావం బుచ్చిబాబు కథల్లోని పురుష పాత్రలకు కల్గుతుంది. ఆ ఉప్పర స్త్రీ పాలు తాగటం వల్లనే నేను మూను, కుముదం, అమృతం, కౌమలి లాంటి పాత్రల్ని సృష్టించానని చెప్పడం అతిశయోక్తి కాదని బుచ్చిబాబు తన అంతరంగం కథనంలో రాసుకున్నారు. వర్మకు మూనాతో ఎలాగైనా తన కోరికను తీర్చుకోవాలనుకుంటాడు. కానీ మూనా సచ్చిదానందం అనే మరొక చిరుద్యోగితో కలసి ఉంటుందని తెలుసుకొని అసూయ ద్వేషాలతో రాసుకుంటాడు. తాను ప్రేమిస్తున్న వస్తువును ఇంకొకరు ప్రేమిస్తున్నారని తెలిస్తే దానిని అసూయగా(Jealousy) పేర్కొన్నవచ్చు.

ఆ అసూయను ఇలా తీర్చుకున్నాడు. తనకి సర్వే నిమిత్తం కొన్ని పరికరాల్సు పనిముట్లు కావాలి కాబట్టి అతను వెంటనే మంచ్ కండ్ వెళ్ళి వాటిని తీసుకోరావాలని ఆజ్ఞాపిస్తూ వ్రాసిన ఉత్తరానికి సచ్చిదానందం జవాబు మధ్యాహ్నం రెండింటికి పంపించడం. అందులో ఆ పని చెయ్యలేనని తిరిగి ఉత్తరం రాశాడు సచ్చిదానందం. దానికి వర్మకి కోపం దిగిమించినకొద్దీ తీవ్రమైపోతుంది. అతని విషయం మంచ్ కండ్ అధికారులతో చెప్పెయ్యడానికి నిశ్చయించుకున్నాడు 'ఆ వొంతెన పూర్తి కావడానికి వీలులేదు. అది గట్టి వొంతెన కాదు పది మంది నడిస్తే కూలిపోతుంది దాని వల్ల ప్రాణ నష్టం కల్గుతుంది.' (బుచ్చిబాబు 1972, పుట 168-169 )

వర్మ ఆ వంతెనను కూలగొట్టాలని నిర్ణయించుకున్నాడు. కాని నిజానికి కారణం అదికాదు సచ్చిదానందం మీద అతనిలో ఏర్పడిన అసూయ ద్వేషాలే. తనకి దక్కని మూనా అతనికి దక్కిందని అతడా వంతెనను కూలగొట్టాలని నిర్ణయించుకోవడానికి గల కారణం. మూనా, సచ్చిదానందం ఆ అడవిలో తిరుగుతూ గొప్ప ఆనందాన్ని అనుభవిస్తున్నారని తనకూ ఆ ఆనందం కావాలనుకుంటాడు.

ఎంతో నాగరికుడిగా కన్పించే వర్మ అథోలోకంలోని విధ్వంస ప్రవృత్తిని ఈ కథలో బుచ్చిబాబు గొప్ప కవితావేశంతో ఆవిష్కరించాడు. తనకు లభించని సుఖం ఇంకొకరికి లభిస్తున్నపుడు ఒక వ్యక్తిలో ఈర్ష్యా ద్వేషాలు ఎలా జడలు విప్పి నర్తిస్తాయో రచయిత గొప్ప సంయమనంతో చిత్రించాడు. ఈ కథలో వర్మలో సంఘర్షణలు ఒక్కసారి ఆవిరైపోయి తనకు తానుగా తెలుసుకోవడంతో పాటు, తన భార్య స్నేహలతతో కలసి బయలు దేరుతాడు. అయితే వర్మలో ఏర్పడిన మానసిక ప్రవృత్తి వలన వర్మ అరకులోయలో కూలిన శిఖరం అని చెప్పవచ్చు

**నాగరాజ్యలక్ష్మి :** ఎల్లోరాలో ఏకాంతసేవ అనే కథలో నాగరాజ్యలక్ష్మి పాత్ర యొక్క అహం దెబ్బతిని అందులో నుండి పుట్టిన ఈర్ష్య (Envy) ను ఏ విధంగా తీర్చుకుందో బుచ్చిబాబు చక్కగా వివరించాడు. నాగరాజ్యలక్ష్మి అక్కయ్య జ్ఞాన సుందరి. ఈ జ్ఞాన సుందరి విహార యాత్రకై ఎల్లోరకు వెళ్ళుతుంది. అక్కడ నాగరాజ్యలక్ష్మి భర్త మధుసూదనం ఆమెను చూసి మోడల్ గా పెట్టి శిల్పం చెక్కాలనుకోని ఆ పనిని రాత్రింబవళ్ళు కష్టబడి పూర్తి చేస్తా డు

ఆ తర్వాత జ్ఞాన సుందరి తన చెల్లెలి దగ్గరకి వస్తుంది అక్కడ జరిగిన విషయాలను స్పష్టంగా వివరిస్తుంది దానికి నాగరాజ్యలక్ష్మిలో ఒక రకమైన భావన ఏర్పడుతుంది. తన అక్కనే శిల్పంగా చెక్కాడని తెలుసుకోని ఈర్ష్యతో రగులుతుంది. 'చరచర దొడ్లోకెళ్ళింది నాగులు మళ్లా వచ్చింది. చీర కొంగులోంచి చెయ్యి బైటికి లాగింది. చేతులో సుత్తితో గబగబ శిల్పం మీద కొడుతోంది చెల్లెలు తనడ్డపడింది వారించింది. సుత్తి రెండు చేతిలో తీసుకొంది మళ్ళా స్త్రీ ప్రతిమ మీద కొడుతుంది. గట్టిగా రెండు చేతులు పట్టుకుంది ఆమె వదిలించుకుంది వెనక్కి తిరిగి మరో దెబ్బకొట్టింది....... వొద్దు వొద్దు నన్ను కొట్టు - నా నెత్తి పగలకొట్టు దాన్నొద్దు - నాగు నాగు.....' మరో బలమైన వేటుతో మొత్తంగా బొమ్మ క్రింద కూలింది. (బుచ్చిబాబు, 1972. పుట 150 )

ఇక్కడ నాగరాజ్యలక్ష్మిలో అహం ఒక్క సారిగా ఈర్ష్యగా మారి తన అక్క స్థానంలో నన్నెందుకు శిల్పంగా చెక్కలేదనే కసిలో తన అక్క మీద ఉన్న కోపాన్ని ఆ శిల్పాన్ని సుత్తితో పగులకొడుతూ తీర్చుకుంటుంది. ఈర్ష్య అనగా ఇతరుల అదృష్టాన్ని చూసి అసూయపడటం. కావున తన అక్క అదృష్టాన్ని చూసి ఓర్వలేకపోయింది. చివరికి ఆ ఓర్వలేనితనంతో ఆ శిల్పాన్ని ముక్కలు ముక్కలు చేసిన తర్వాతే తన మనస్సుకు శాంతి లభించింది. సమాజంలో మనిషికి, మనిషికి మధ్య నిరంతర సంఘర్షణ ఉంటుంది. ఆ సంఘర్షణ అనేది వివిధ రూపాలలో వుండవచ్చు. అందులో ఈర్ష్య ద్వారా మనిషి ఏ విధంగా మారతాడు బుచ్చిబాబు పై కథలో పేర్కొన్నాడు.

**బీ:** బుచ్చిబాబు రాసిన 'బీ' అనే కథలో ఒక ముస్లిం యువతి అయిన హాషిమాబీ అంతరంగంలో చేలరేగిన సంఘర్షణను ఆవిష్కరించాడు. బీ అనే పాత్ర ఒక విలక్షణమైన రీతిలో వ్యవహరిస్తుంది ఈమెకు చక్రాలలో చేయి పెట్టి ఆనందాన్ని పొందాలనే కోరిక బలీయంగా ఉంటుంది. కాని ఈ కోరికను అణచి పెట్టుకుంటుంది. అనగా అచేతనలో నెట్టివేస్తుంది ఇటువంటి కోరిక ప్రతి మనిషిలో ఉంటుంది. అది కూడా బాల్యంలో ఎక్కువగా కన్పిస్తుంది అయితే ఒకానొక దశలో ఈ మార్పు

జరుగుతుంది. కాని బీ విషయంలో ఈ మార్పు జరగకుండా అలాగే ఉండిపోతుంది. దీనిని మానసిక పరిభాషలో స్థిరీకరణ (Fixation) అంటారు.

ఏ దశలోను మార్పు పొందకుండా స్థిరపడిపోయిన ప్రవర్తన లక్షణాలు బీ లో కన్పిస్తా యి బీ వయసు 11 సంవత్సరాలు. కుటుంబరావు ఇంట్లో పని చేస్తు న్ననపుడు ఫ్యాన్ వైపు చూస్తూ దానిని ఆపాలని ప్రయత్నించింది... అప్పుడు సాధ్యం కాలేదు కొద్ది సేపటికి, తిరుగుతున్న ఫ్యాన్ లో చేయి పెట్టింది. అప్పటికి ఈ దృశ్యాన్ని చూసిన నేను అంటూ కథ చెబుతున్న వ్యక్తి ఇలా అంటున్నాడు 'పిల్లలందరికీ ఫ్యాన్ లో వేళ్లు పెట్టడం మామూలే. పిల్లలకి కదలికంటే ఇష్టం. ఫ్యాన్ని నిలిపి, మళ్ళా కదిలేటట్లు చెయ్యడంలో వారి శక్తి ప్రకటితమవుతుంది. ఆ ప్రకటనలో వారికానందం వుంది...ఇంకా ఇలా చెబుతూ మగ పిల్లలకి కదిలే ఆట వొస్తు లంటే యిష్టం. ఆడ పిల్లలకి కదలని బొమ్మలంటే ఎక్కువ యిష్టం.' (బుచ్చిబాబు 1967, పుట 49).

అలా అనుకుంటూ ఉండగానే ఆ తర్వాత రోజు ఒక సైకిల్ కు స్టాండ్ వేసి వుంది దానికేసి చూసిన హాషిమాబీ 'పెడల్ తిప్పి, వెనక చక్రం కదిపింది. పెడల్ వేగంగా తిప్పింది. చక్రం మరింత వేగంగా తిరుగుతోంది. బీ తన చేతిని ఆ చక్రం కడ్డీల మధ్య పోనిచ్చి, నిలపబోయింది. దెబ్బ తగిలినట్లుంది. అందులో చేయి పెట్టితే దెబ్బ తగులుతుందని తెలిసి కూడా అలా చేస్తూ ఆనందాన్ని పొందింది. కొంత కాలం తర్వాత బీకి వివాహమవుతుంది. బీ భర్త విమాన పైలెట్ గా పనిచేస్తా డు ఒకానొక రోజు విమానాశ్రయం దగ్గరికి పరిగెత్తు కుంటూ వెళ్లుతుంది. విమానం బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో చాలా వేగంగా ఫ్యాన్ రెక్కలు తిరుగుతున్నాయి. నిలపమని కేకేసింది. ఆ చప్పుడులో ఎవరి మాట వినపడదు. విమానం కదలబోయింది. ఆ రెక్కలను పట్టుకొని నిలిపివెయ్యాలి. తనకు తెలిసింది అలవాటైంది అదొక్కటే సాధనం. చేయి పెట్టి పట్టుకొబోయింది. ఆ చక్రంలో శక్తి ఆమెని గిర గిర తిప్పి, తుక్కు చేసింది.' (బుచ్చిబాబు 1967, పుట 7). అమె మరణించింది..

ఇక్కడ ఫ్రాయిడ్ ప్రకారం బాల్యంలో ఏర్పడ్డ సహజాత స్థిరీకరణం భావాలు పెద్ద పెరిగిన కూడా స్థిరీకరణం చెందటం వలన మరణ కాంక్షకు దారి తీసింది. ఇలా బాల్యంలో స్థిరీభావనలు ఏర్పడి అవి పెద్ద వారైన తరువాత కూడా ఉండిపోతే ఆ కాంక్ష తీవ్రమై మరణానికి కూడా దారితీస్తు ంది అదే బీ విషయంలో జరిగింది.

**హంపీకన్య, కథానాయకుడు :** హంపికన్యలు అనే కథలో చలంలోని అహాని (Ego) కి, అంతరాత్మ (Super Ego) కు మధ్య జరిగిన సంఘర్షణగా చెప్పవచ్చు. ఈ కథలో కథానాయకుడు Ego కు ప్రతినిధిగాను, హంపీకన్య అయిన కుర్గు సుందరి Super Ego కు ప్రతినిధిగా చెప్పవచ్చు.

చలం రచించిన హంపీ కన్యలు కథలో ఫ్రాయిడ్ సిద్ధాంతాలలో చెప్పబడే లిబిడోలోని కామ భావనలు చేసే అలజడిని వాటిని కప్పిపుచ్చుకునేందుకు వ్యక్తు లు చేసే వ్యర్థ ప్రయత్నాలను చిత్రించే ప్రయత్నం జరిగింది.

ఈ కథలో మనకు కథ చెప్పే వ్యక్తికి హంపీ యాత్రలో కన్పించిన కూర్గు సుందరి-హంపీకన్య -అంటే ఎడతెగని వ్యామోహం, ప్రేమ. అతడి మీద హంపీకన్యకి ప్రారంభంలో మంచి అభిప్రాయం లేదు. నాతో మాట్లాడకు అని బొద్దింకను దులిపినట్టు దులిపింది. ఆ మాటకు కథానాయకుడి Ego దెబ్బతింటుంది. 'ఆ మాటతో ఆగ్రహం కలిగింది నాకు.. ఎట్లా యీామెకి మళ్ళీ తృణీకారాన్ని వప్పచెప్పడం? నన్ను చూసింది మొదలు నన్నిట్లా గొంగళిపురుగులాగ, పరమాన్నంలో యీాగ కింద లెక్కకట్టి ప్రవర్తిస్తు ంది ఏమి గర్వమిది? చీరలా, చదువా, అధికారమా?' (చలం 2004 పుట 90)

అతడిని మొదట్లో ఆమె చూస్తు ంది అంతలోనే Super Ego ప్రవేశించి తాను చేస్తు ంది తప్పు అనే సంకేతాన్ని యిస్తు ంది. 'ఈ స్త్రీల జోలి వద్దని ఎన్నోసార్లు నేను దూరంగా పోయినా, చివరికి కొండల్లోనూ, అడవుల్లోనూ వీళ్లని కంటిముందు నిలిపి, ఊరించి, తప్పించి నన్ను బాధిస్తో ంది విధి.' కథ యిలాగే సాగుతే బాగుండును కాని, హంపీ శిథిలాలను చూడడానికి వచ్చినవారిని దోచుకోడానికి దొంగలు రావడంతో - అక్కడ గందరగోళమైన వాతావరణం సృష్టించబడి కథ మరో మలుపు తిరిగింది.

భయంతో వణికిపోతున్న హంపీకన్యకు మన కథానాయకుడు ఒక రాజపుత్రవీరుడిలా శరణుయిచ్చాడు. 'నేను లేనా? నీ కోసం యీ చిన్న పిల్లల కోసం, యీ గడ్డ కోసం నా ప్రాణాన్ని అర్పించనా?... అనాదిగా స్త్రీ సంరక్షణకై ప్రాణాలర్పించిన వీరుల ఆత్మలు నా చూట్టూ తాండవమాడాయి. నా ఉద్యోగం, కుటుంబం, పిరికిదనం అన్నీ మరిచాను. ఆ నిమిషాన, ప్రంపంచానికి అతీతుణ్ణి అయిన స్వేచ్ఛా మానవుణ్ణి నేను...' (చలం 2004, పుట 96) ఇలా తనకు తానుగా మరచి శరణుజొచ్చిన ఆ కన్యను ఒక వీరుడిలా గుండెలకు హత్తు కున్నాడు ఒక తల్లిలా

గోరుముద్దలు పెట్టి అన్నం తినిపించాడు. దొంగలకు, యాత్రికులకు జరుగుతున్న పోరాటానికి దూరంగా ఆ అందాల రాశిని తన పక్కన పడుకోబెట్టుకున్నాడు. ఇద్దరి మధ్యా చీకటి - గుండెల్ని దొలిచే ఏకాంతం...

మనకు కథ చెప్పే వ్యక్తిలో Libido ఒక్కసారిగా ప్రవేశించి తన కోరికలని వెల్లడించమని ఉసిగొల్పుతుంది. 'రొమ్ము చుట్టూ చెయ్యి వేసి, దగ్గరికి లాక్కుని ఒళ్ళో పడుకోపెట్టుకున్నాను. నా తొడ మీద మొహం పెట్టుకొని గారాబం చేస్తు ంది.. ఈమే, యీ సన్నని గుండ్రని బుజాలూ, యీామె నాకు, నాదిగా, జీవితంలో దొరికితే. నన్ను పెళ్ళి చేసుకుంటావా?' అనే మాట నాలుగుసార్లు చెప్పడానికి ప్రయత్నించాడు.

అంతలోనే సమాజం, కట్టుబాట్ల గురించి Super Ego హెచ్చరిస్తూ... నిర్భాగ్యుడా! -ఈ అదృష్టమంతా నాలుగు ఘడియలే. తెల్లారితే మళ్లీ నీ స్కూలు, వాసనగొట్టే పుస్తకాలు హెడ్మాష్టరు మొహం, సిరా మరకల బల్ల సిద్ధం. నువ్వేమీ యోధుడివి కావు. రసికుడివీ కావు, స్కూల్ మాష్టరువి. అంతేకాకుండా ఇంకా మనసు హెచ్చరికలు చేస్తు ంది

'ఈ ముగ్ధని, ఈ అమాయకురాలిని - ఈ అస్పృశ్యను - ఎవరి భార్య కాబోతున్నదో - ఎవర్ని హృదయమంతటితోనూ ప్రేమించబోతోందో ఆ భయస్థితిని పురస్కరించుకొని ఆమెను ఆక్రాంతం చెయ్యడం ఎంత అన్యాయం ! ఆనాడు తన భర్తతో మొదటి రాత్రి ఈ రాత్రిని తలుచుకొని ఎంత సిగ్గుపడుతుందో -నన్నెంత శపిస్తు ందో అతనితో చెబుతుందా, దాస్తు ందా ? జీవితమంతా నా పేరుని తలుచుకుని భయపడదా, ద్వేషించదా? నన్ను సంహరించదా? ఏమైతేనేం ఈ పని ధర్మం.' (చలం 2004 పుట 108, 109) ఇలా Super ego ద్వారా libido కు అణచివేయ ప్రయత్నం సాగుతుంది...

ఒకానొక దశలో ఈ కోరిక అణచలేక భరించలేక libido కోరికను తీర్చుకోమని 'పాపపుణ్యాల మాట దేముడెరుగును అని ఉసిగొల్పుతుంది. నేను వెనక్కి ఒరిగాను. ఆమె తోపు వల్ల నా నడుం మీద నుంచి చెయ్యి పోనిచ్చి, నా పొట్ట మీద తల పెట్టుకొని గట్టిగా భయంతో ఒత్తు కొని పడుకుంది. ఆమె రొమ్ము నా తొడలకు తగలడంతో, ఆ చీకటి గుడి అంతా భగ్గుమని వెయ్యిదీపాలతో వెలిగినట్టయింది. ఆమె పైకి ఒంగి ఆమె పెదిమల్ని పక్కగా నా పెదవులతో తడిపాను.' (చలం 2004, పుట 110)

మళ్ళీ Super Ego తనను వెనక్కు లాగుతుంది. 'నేను చేసిన పాపాన్ని మాత్రమే చూశావా? నేనుపడ్డ వేదన, నన్ను లోబరుచుకున్న రక్తతీవ్రతను కూడా గమనించావా?' (చలం 2004, పుట 111) అని పైలోకంలో వున్న దేవుడ్ని వేడుకుంటూ... 'నపుంసక విమర్శకులు వీళ్లకేం తెలుసు ఆ నరకం? స్వర్గ ద్వారం దగ్గిర సంకోచిస్తూ నిలబడే ఆ నరకం' (చలం 2004, పుట 112) అని ఈ లోకంలో ఉన్న పుణ్యపురుషుల్ని నిలదీద్దామనుకున్నాడు.

కాని, చివరకు Super ego, Libidoలోని భావాలను బలంగా అణగదొక్కగల్గింది. ఆ స్థితిలో తనను తాను అభినందించుకుంటూ 'నేను ఆ సమయాన నా అరచేతిలోని కన్యని పాపమని వదిలి వచ్చినందుకు ఈశ్వరుడే వుంటే నన్ను అభినందించకపోతే అతడు ఈశ్వరుడే కాదు... బండ రాక్షసి మా కాలేజి ప్రిన్సిపాలు కన్న అధముడు' (చలం 2004, పుట 112) అని భావించుకున్నాడు.

ఆ రాత్రి హంపీకన్యను లోబర్చుకోవడానికి, ఆమెతో తన వాంఛ తీర్చుకోవడానికి అతడికి అవకాశం ఉంది. మన కథానాయకుడు రసికత కల్గిన వాడే అయినప్పటికీ - నాకు తెలుసు ఆమె మనస్సు. ఆమెకి తెలీదని. క్లోరోఫారం కింద స్త్రీని తెనాలి డాక్టర్ చెరిచినట్టనిపించింది. (చలం 2004, పుట 115) ఈ విధంగా కథానాయకుడు తన పరిధిని దాటి ప్రవర్తించలేదని చెప్పవచ్చు. అయితే తనకు తానుగా స్వపీడనానికి గురైనట్టు కన్పిస్తుంది మానవతా విలువలను దక్కించుకోగలిగారు. ఒక మంచి పని చేస్తున్నపుడు ఆ పనిలో నిమగ్నమై తనకు, అంతరాత్మకు మధ్య జరిగిన సంఘర్షణ ఒక యువకుడి అంతరంగాన్ని చిత్రించారు చలం గారు.

**సుశీల:** చలం రచించిన మరో కథ సుశీలలో సుశీల ప్రవర్తనలో వచ్చిన మార్పును గమనించినట్లయితే మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు చెప్పే sublimation activityకి ఉదాహరణ దీన్నే ఉన్నతీకరణగా పేర్కొనవచ్చు.

ఈ కథలోని నారాయణప్ప, సుశీల ఎంతో అన్యోన్యత కలిగిన దంపతులు. నారాయణప్పగారు తన భార్యకు పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చారు "నారయణప్ప గారు భార్యని చంపి, తన వశం చేసుకుని, తనకు నీడను చేసుకొని, తన వూహలే ఆమె తల్లో పెట్టి ఆమె నోట రప్పించి, మేమిద్దరం ఒకటయిపోయినామనే రకం మనషి కాడు. ఆమె వూహలకీ, పనులకీ పూర్ణ స్వాతంత్రమున్నది. ఎన్నడూవొకరి మీద వొకరికి అనుమానం లేదు" ( చలం 2007, పుట 48)

సుశీల కథలో ముఖ్యపాత్రలు, సుశీల, నారయణప్ప, సులేమాన్. సుశీల - నారయణప్ప భార్య భర్తలు ఎంతో అన్యోన్యంగా జీవిస్తూ ఉంటారు ఒకరిపై మరొకరికి అమితమైన ప్రేమను కలిగి ఉంటారు. అలా జీవిస్తు న్న సమయంలో సుశీల సులేమాన్ అనే పోలీస్ ఆఫీసర్‌తో ప్రేమలో పడుతుంది. వాళ్ళిద్దరు కొంతకాలం కలిసుంటారు. ఈలోగ సుశీల భర్త నారాయణప్ప స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకి వెళ్తా డు బ్రిటీష్ వాళ్లు అతనికి చాలా రకాలుగా హింసిస్తా రు దాంతో సుశీలకు అతని మీద గొప్ప అనుభూతి కల్గుతుంది. సులేమాన్ ను వదిలేసి సుశీల భర్త దగ్గరకు వస్తు ంది సుశీల భర్త త్యాగాన్ని చూసి తనలోని కాముకత్వాన్ని ఉన్నతీకరించుకొని ప్రియుడిని వదిలి భర్త దగ్గరికి రావడం కనిపిస్తు ంది ఇది ఫ్రాయిడ్ చెప్పిన ఉన్నతీకరణకు గొప్ప ఉదాహరణ.

అపరాధభావం నుండి బయటపడి, నారాయణప్ప గారితో తనకు గల మానసిక తాదాత్మ్యతను తిరిగి పునరుద్ధరించుకొనడం కోసమే సుశీల స్వాతంత్ర్యోద్యమంలోకి దూకి సహాయనిరాకరణోద్యమం లోను, స్వదేశీ ఉద్యమంలోను, ముఖ్యమైన పాత్ర నిర్వహించింది. ఒకనాటి ఆమె ఆలోచనలకు ఇది పూర్తివిరుద్ధమైన విషయం సులేమాన్ మత్తు లో ఉండే రోజుల్లో ఆమెకు స్వాతంత్రోద్యమం అర్ధరహిత మైన విషయంగా కనబడేది. తెల్లదొరల పరిపాలన గొప్ప విషయంగా తోచేది. పరిస్థితులలో వచ్చిన మార్పు కారణంగా ఆమె స్వాతంత్ర్యోద్యమంలోనికి దూకడంతో మనసులోని కల్మషాన్ని వదిలించుకునేందుకు అది ఒక ఆలంబన అయింది. మనస్తత్త్వ శాస్త్రజ్ఞులు చెప్పే Sublimation కి ఇదొక ఉదాహరణగా భావించవచ్చు.

దీని ఫలితంగానే ఆమె ఒకప్పుడు తన కళ్లకు పొరలు కప్పిన సులేమాన్ పోలీసు ఠీవీని, అధికార దర్పాన్ని ఆరాధనా స్థానం నుండి తొలగించుకోగలిగింది. ఆమెలో Super Ego ప్రవేశించి “ఈ ఉద్యమం, ఈ త్యాగం, అంతా వృధా కావచ్చు. దేశంలో ఏమీ ఉపయోగం లేకపోవచ్చు. కానీ  ఒక జీవితానికన్నా గొప్ప ఉపకారం చేసింది. కొత్త ఆదర్శాన్నీ, ఆనందాన్నీ, ఆసక్తినీ ఇచ్చింది. నిజం చెబుతున్నా ఏమనుకోకేం. నీ మీద ఎన్నటికీ పోని ప్రేమ వుంది నాకు. నన్ను మింగేస్తు న్న ప్రేమ. నా దేహాన్ని, ప్రాణాన్ని, నీవి చేసిన ప్రేమ. అంతేకాని యిదివరకు వలే నీ హోదా, నీ ఉద్యోగం చూస్తే నాకేమీ గౌరవం లేదు ఇప్పుడు నా అభిప్రాయం, అదంతా తిండికోసం బానిసత్వమని. ఆ యూనిఫారం చూస్తే నాకు పంజాబు వధలు నిరాయుధుల్ని కాల్చిచంపడం జ్ఞాపకానికి వస్తా యి’ ( చలం 2007, పుట 63)

అనగల సామర్థ్యాన్ని కల్గివుంది. ఒకనొక సమయంలో తన గుండెల నిండా ఆక్రమించిన సులేమాన్ ని తలుచుకుంటూ 'నా శక్తికి మించిపోయింధి అందుకే లోబడ్డాను' అని ఆక్రోశించే అగత్యం ఆమెకు తప్పిపోయింది.

ఇక నారాయణప్పగారి విషయానికి వస్తే స్వపీడన భావన గుర్తై నట్టు కన్పిస్తా డు సుశీల, సులేమాన్ ల వ్యవహారం ఫలితంగా తన గుండెల్లో రగులుతున్న ఆవేదనను మరిచిపోయేందుకు ఆయన సత్యాగ్రహిగా బెయిల్ నిరాకరించాడనీ, వైద్యులు హెచ్చరించినా వినకుండ జైలు పాలై క్షయరోగాన్ని కోరి తెచ్చుకున్నాడనీ అనిపిస్తుంది అతడిలోని Masochic Sabotageని సూచిస్తా యవి

నారాయణప్పగారు తీవ్రమైన క్షయవ్యాధితో జైలు నుండి బయటకు వచ్చినప్పుడు అపరాధభావంతో కుమిలిపోతున్న సుశీలకు అతడిపై ప్రేమ మరింత పెరిగిపొయింది. సులేమాన్ ఎంత బ్రతిమాలినా వినకుండా అతడితో తెగతెంపులు చేసుకుంది. అతని జబ్బు నయం కావడానికి మదనపల్లి తీసుకెళ్ళి సేవలు చేస్తుంది ఆ సేవతో తను తప్పు చేశానన్న భావన తొలిగి "ఆయన సేవకు ఈ చేతులు నిర్మలంగా ఉంచలేకపోతినే నాకెంత బాధగా వుందో ఏం చెప్పను" ( చలం 2007, పుట 69) అని ఏడుస్తుంది

సుశీల మౌనంగా ఏడుస్తూ ఉంటే సులేమాన్ పై వున్న ప్రేమ కన్నీళ్ళ రూపంలో కార్చుతుంటుంది. అది గమనించిన నారాయణప్ప "వెనకాల ఆమె వీపు మీద నారయణప్ప గారు చెయ్యేశారు.

'సుశీల ! చూస్తేనే ఉన్న, యెట్లా వుంటావు ? వెళ్ళు నీకానందం అక్కర్లేదూ? అంటూ అతడితో ఆమెను వెళ్లవలసిందిగా కోరతాడు. అప్పుడు మీ దగ్గిరుండడం, మీ సేవ చెయ్యడం, నాకు స్వర్గతుల్యంగా ఉంది. ఎవరికి లభిస్తుంది ఇట్లాంటి అదృష్టం ? నా వంటి దాన్ని మీ సేవకి అంగీకరించినందుకు నాకు ఎంతో'

నిజం

నిజం, జరిగిందానికి ఏడ్చాను అంతే" ( చలం 2007, పుట 69, 70) అంటుంది. కథలోని ఆఖరివాక్యం ఇది. సుశీల అపరాధన భావన (Gulit feeling) నుండి మామూలు స్థితిలోకి వస్తుంది

మీనాక్షి. ఈ కథలో వ్యక్తిలోని అంతశ్చేతన అతని బాహ్య ప్రపంచంలోని ప్రవర్తనను ఎలా ప్రభావితం చేస్తుందో ఆర్. ఎస్ సుదర్శనం చిత్రించాడు.

మధుర మీనాక్షిలోని కథానాయకుడు (అతని పేరు కథలో రచయిత చెప్పలేదు. ఈ కథ నేను అంటూ ఉత్తమ పురుషలో సాగుతుంది.) మధ్య వయస్కుడు, వ్యాపారస్తుడు భార్య చనిపోతుంది. అతనికి ఉన్నట్టుండి దక్షిణాదికి వెళ్ళాలనిపిస్తుంది భార్య చనిపోతుంది. కాని ఆమె రూపం ఆమెతో అతనికున్న అనుబంధం అతని అంతశ్చేతనలోకి నెట్టివేయబడింది. అతడు ఒకసారి మధురకు వెళతాడు. అక్కడున్న మధురలో మీనాక్షి అమ్మవారి దేవాలయానికి వెళతాడు. మీనాక్షి మొహం అతన్ని విపరీతంగా ఆకర్షిస్తుంది కారణం అతని అంతశ్చేతనలో స్థిరీకరణం(fixation) చెందిన అతని భార్య రూపానికి ఆ మొహం చక్కగా సరిపొతుంది.

తర్వాత అతనికి దేవాలయం బయట మీనాక్షి అనే ఓ లెక్చరర్ పరిచయమౌతుంది. ఇక్కడ అధ్వైత భావాలు చెబుతూ... ఫ్రాయిడ్ చెప్పిన అచేతనలో మీనాక్షి పై ఏర్పడిన, అణచబడిన కోరికే లైంగిక భావాలకు దారితీసింది. అది బహిర్గతమౌతుంది... 'కాని సౌందర్యం మీలో వున్న సౌందర్యం దాన్ని ఆరాధించకుండా వుండలేను......మీనాక్షికి తనకు ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. తర్వాత తనపై ప్రేమ, ప్రేమతో కూడిన కోరిక అనే విధంగా మీనాక్షి మాట్లడుతుంది....దానికి సమాధనమిస్తూ...మీనాక్షి కోసం... అంటూ

నిజంగా?

నిజంగా?

అదేనా సత్యం

ఆహా

అయితే రండి....' (సుదర్శనం ఆర్. యస్. 1981. పుట 19 - 20)

ఆమే, ఇతడు శారీరకంగా ఏకమౌతారు. తర్వాత ఆ లెక్చరర్ మీనాక్షి చనిపోతుంది. లెక్చరర్ మీనాక్షి చనిపోవటానికి ముందు రోజు రాత్రి అతనికి ఆమె చనిపోయినట్టు కలొచ్చింది.

మీనాక్షికి అతడు లైంగికంగా కలిశాక అతనిలో తానెదో తప్పు చేశానన్న అపరాధభావం కలిగింది. అందువల్లనే తనను తాను రక్షించుకోవడానికి అతనికి తాను చనిపోయినట్లు కలొచ్చింది. హోటలుకు తిరిగి వచ్చిన తనకి మీనాక్షితో గడిపిన సుఖానుభూతులను స్మరిస్తూ...ఆమెను వివాహం చేసుకోవాలని...ఆలోచిస్తూ వుండగా తనకు ఒక కల వస్తుంది..'అందులో నేను చనిపోయాను...అంటే నా శవం నాకు కన్పిస్తూ వుంది ఎవరెవరో నా శవం చుట్టూ మూగివున్నారు....' (మధుర మీనాక్షి పుట 22)

ఆ విధంగా కలగంటూ వుండగా మెలుకువ వచ్చింది. అలాగే ఎంతో పవిత్రురాలుగా భావించబడుతున్న దేవత మధుర మీనాక్షి విగ్రహాన్ని చూసినపుడు అతనిలో కామ వాంఛ కల్గటం కూడా అతనిలో అపరాధ భావన ఏర్పడడానికి కారణమైంది.

ఇలా మధుర మీనాక్షి కథలో ఒక సంక్లిష్టమైన మానవ ప్రవృత్తికి చిత్రిక పట్టడానికి ఆర్.ఎస్ సుదర్శనం ప్రయత్నించాడు. ద్వందాలు లేవు, ఉన్నది ఒక్కటేనన్న అద్వైత సిద్ధాంతం జీన్ పాల్ సార్త్ర ఆస్తిత్వ వాద సిద్ధాంతం, ఫ్రాయిడ్ అంతశ్చేతన సిద్ధాంతం ఈ మూడు సిద్ధాంతాల సమన్వయం మనకు 'మధుర మీనాక్షి' కథలో కన్పిస్తుంది మనిషిలోని తనను తాను చూసుకోవాలనుకునే మనస్తత్వం. దీనిని మనస్తత్వ శాస్త్రంలో నార్సిజమ్ (Narcissism) అంటారు.

'ఇప్పటికీ వైయుక్తికంగా మనిషి తన వంటి విగ్రహాన్నే ప్రిఫర్ చేస్తాడు గాంధీ, నెహ్రూకి ఊరూరా ఇన్ని విగ్రహాలెందుకూ? ఆ డబ్బుతో ప్రాజెక్టులు కట్టరేం? చెబుతుంది మీనాక్షి. అంతేకాకుండా మీరు మధుర వచ్చింది ఎందుకు? అని ఆమె అడిగితే నేను మధుర వచ్చింది మిమ్మల్ని కలుసుకోవడానికే' (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 16 - 17) అని అతని సమాధానం.

అయితే అతడు కావాలని రొమాంటిక్ గా చెప్పానని అనుకుంటాడు. మీనాక్షీ అమ్మవారి లాంటి స్త్రీ మధురలో యాధృచ్చికంగా కన్పించవచ్చని అతనికి తెలియకుండా అతడిలో ఏర్పడిన ఆశాభావమే అతడిని మధురకు రప్పించింది.

లైబ్రరీయన్.. కొండమెట్లు అనే కథలో లైబ్రరీయన్ అనే పాత్రలో ఫ్రాయిడ్ సిద్ధాంతాల్లో ఒకటైన అపరాధ భావం (Guilt) కన్పిస్తుంది ఈ కథలో లైబ్రరీయన్ ఓ స్త్రీల కళాశాలలో పని చేస్తుంటాడు. ఆ కళాశాలకు వచ్చే ఉత్తరాలను చూస్తాడు చూసిన ఉత్తరాల్లో జానకి అనే అమ్మాయికి వచ్చిన ఉత్తరాన్ని చూసి అనేకనేకా హావభావాలను ప్రకటిస్తాడు ఆ ఉత్తరాన్ని తనే దాచుకుంటాడు.

జానకి ఉత్తరం రాలేదని భావించి ఆత్మహత్య చేసుకుంటుంది. అది తెలుసున్న లైబ్రరీయన్ జానకి ఆత్మహత్య చేసుకోవడానికి కారణం తనే అని తనకు తానుగా అపరాధ భావాన్ని(Guilt అనగా సామాజిక, నైతిక నియమాలను ఉల్లంఘించాననే ఉద్వేగ సంబంధ అనుభూతి సంబంధమైన మేధస్సు. మనోవిశ్లేషణ సిద్ధాంతం ప్రకారం అపరాధ భావన సూపర్ ఈగోకు శైశవ లైంగిక దౌర్జన్య వాంఛలకూ మధ్య జరిగే సంఘర్షణ)కి గురౌతాడు. 'స్త్రీ హత్యాపాతకం ! ఒక్కసారి చూడు. నీ నీడ సోకిన చోట ఎక్కడైనా, పచ్చదనం నిలిచిందేమో ! భార్యను మింగావు కొడుకుని తరిమేశావు, కూతురుని పెళ్ళి చెయ్యకుండా పొట్టను పెట్టుకున్నావు. నీ పాడు కళ్ళు పడ్డాయో లేదో, పారిజాతంలాంటి చిన్నది, వా డి, వగ్గి, నేలమట్టమైపోయింది..ఇక సంతోషించు !...' (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 51) అని సూపర్ ఈగోకు ఇడ్ కు మధ్య ఘర్షణ జరుగుతుంది.

ఈ విధంగా మధనపడుతూ పాపం చేశాననే భీతితో ఆధ్యాత్మికం వైపు తన ఆలోచనలను మళ్ళిస్తా డు. అనగా సూపర్ ఇగో తనకు మా ర్గం నిర్దేశిస్తు ంది..

'వేంకటేశా స్వామి! ఈ బాధ్యత, ఈ పాపం, నాది కాదు !

మరెవరిది...' (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 51)

అపరాధభావం నుండి విముక్తి పొందటానికి కొండమెట్లు ఎక్కడానికి ప్రణాళిక వేసుకుంటాడు... ' ఈ శనివారం సాయంకాలం వెళ్దాం...మరచిపోవద్దు...

వికలాంగులు...కుష్టువాళ్ళు...

గ్రుడ్డి వాళ్ళు... అనాథలు..

బిక్షాటనమే వృత్తి చేసుకున్న సంసారాలు...

ఎగుడు దిగుడు...

రాళ్ళు... చెట్లు... చేమలు... ఆకాశం...

అబ్బ ! ఆయాసం

అబ్బ ! నిరసం......

అబ్బ ! అయ్యో

పడ్డాను... అయ్యో ! పడ్డాను... కుడికాలు విరిగింది కాబోలు... (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 54 -55)

నొప్పి... అబ్బ... అంటూ ఆస్పత్రిలో చేరతాడు...

అపరాధభావం తీవ్రమైన కారణంగానే అతడు మెట్లమీంచి జారి కిందపడ్డట్లు మనకు తెలుస్తు ంది.. ఈ విషయాన్ని ఈ కథలో రచయిత మనోవిశ్లేషణ సిద్ధాంతాన్ని తీసుకోని మనకు చెప్పడం కన్పిస్తు ంది

**విజయ్, ధర్మవేణి :** సుదర్శనం రాసిన కన్నుల వెలుగు కథలో విజయ్, ధర్మవేణి భార్యభర్తలు.. వీరిద్దరిలో అహంభావం కన్పిస్తు ంది.. సంప్రదాయ కుటుంబంలో పెరిగిన ధర్మవేణి బి. ఏ వరకు చదివింది. గారాభంగా పెరిగిన పిల్లగా గులాబీ సౌందర్యంతో పాటు గులాబీ ముళ్ళు గుచ్చుకునే స్వభావం కలగిన చిన్నది... విజయ్ కు పెళ్ళి చేసుకోవడం ససేమిరా ఇష్టం లేదు. కాని తల్లి మాటను కాదనలేక వివాహానికి ఒప్పుకుంటాడు... దానికి మరోక కారణం విజయ్ ప్రేమించి పెళ్ళాడుతానంటాడు. దానికి తన అన్నలు, తండ్రి అడ్డుపడతారు.

చివరికి హఠాత్తు గా తండ్రి మరణం వలన విజయ్, ధర్మవేణితో పెళ్ళికి ఒప్పుకోవాల్సి వస్తు ంది పెళ్ళి జరుగుతుంది. కొంతకాలం తర్వాత ఒకానొకరోజు దీపావళి పండుగకని చీరకొంటుంది... కాని ఆ చీరను పండుగనాడు కట్టుకోదు... అది చూసిన విజయ్ ఇలా చెబుతాడు.. "సరె దీపావళికోసం కొన్న చీర దీపావళి నాడు కట్టుకో, బాగుంటుంది... దానికి సమాధానంగా ధర్మవేణి తన అహంభావాన్ని ప్రకటిస్తూ 'దీనిక్కుడా మీ ఆర్డరేమిటి? నాకది బాగలేదు....' అలా అనే సరికి విజయ్ తన అసంతృప్తి వ్యక్త పరుస్తూ... విజయ్ పుస్తకం మీదనుంచి తల త్రిప్పకుండానే ఓరగా ఆమెని చూస్తూ పోనీ నన్ను తృ ప్తి పరచటానికి కనీసం ఒక్కసారైనా నేను చెప్పినట్లు ఎందుకు చెయ్యకూడదు? అన్నాడు... "

ఎందుకు వినలేదు, వింటూనే వున్నా... కాఫీ త్రాగేయ్యండి. (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 86-87) అని ధర్మవేణి విసవిసా నడచి వెళ్ళిపోయింది. ధర్మవేణి, విజయ్ ని ఏ మాత్రం పట్టించుకోకుండా తన మాటలకు విలువ నివ్వకుండా ఉండే మనస్తత్వాన్ని కల్గి ఉంటుంది. అంతే కాకుండా నంది అంటే పంది అనే ధోరణితో ఉంటుంది. విజయ్ ధర్మవేణిచేసే పనులు, మాట్లాడే

మాటలను చూసి ఆశ్చర్యపోతాడు… 'ధర్మ సిల్లి గర్లయితే కావచ్చు కాని భార్యగా వేగటం ఎలా ? నాకు మత్రం సుతరామూ పనికిరాదు, నాట్ మై ఐడియా ఆఫ్ ఎ వైఫ్' (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 90) అనుకున్నాడు.

చివరికి ధర్మవేణి చిచ్చుబుడ్లు కాలుస్తూ ఉండగా ముఖం కాలుతుంది… కళ్ళల్లో నిప్పురవ్వలు పడుతాయి… విషయం తెలుసుకున్న విజయ్ క్లబ్బు నుండి వచ్చేసరికి తన తల్లి ఉపచారలు చేస్తుంది ఇంటికి చేరుకున్న విజయ్ హుటాహుటిన హాస్పిటల్ కు తీసుకెళతాడు. అక్కడ ప్రేమలత అనే డాక్టర్ ని కలసి ఏమి ప్రమాదం లేదు అని అభయమిస్తుంది ఇంటికి తీసుకొస్తాడు ధర్మవేణిని. అప్పుడు ధర్మవేణి చాల ప్రేమతో విజయ్ ని పిలుస్తుంది..

ఏం కావాలి?

అన్నం స్పూన్ తో మీరు పెట్టరా నాకు?

అమ్మ ఏమనుకుంటుంది? తను పెట్టటం నీకిష్టం లేనట్లు అర్థం చేసుకుని మనస్సులో కష్టపడదూ! (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 95) ఇక్కడ విజయ్ Ego గుర్తించవచ్చు.. అహాన్ని వదిలి ఒకరినొకరు అర్థం చేసుకోవాలని హితవు పలుకుతుంది డాక్టర్, స్నేహితురాలు ప్రేమలత.

ధర్మవేణి, విజయ్ ని ఏకాంతంగా ఉన్నపుడు పిలిచి 'ఏమండి ఒకవేళ నాకు చూపు రాకపోతే ఏమౌతుంది… అని పలుకుతూ ఇంకా ఇలా చెబుతుంది… నాలోని ప్రత్యేకతని చూపుకోవటానికి మీరు అవునన్నది కాదని ఎన్నిసార్లో మీకు కోపం తెప్పించాను. కాని మీరు లేకపోతే జీవితం లేదని చెప్పటానికే భగవంతుడు నాకీ శిక్షవేశాడనిపిస్తోంది…' (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 102) చివరిగా ఇరువురు అహాన్ని వదిలి పరిపూర్ణమైన పరివర్తనను కల్గి ఉన్నారు. డాక్టర్ ప్రేమలత కట్టు విప్పింది. 'ధర్మవేణికి ప్రపంచం మళ్ళీ క్రొత్తగా దృశ్యం అయింది. క్రొత్త చూపుతో ప్రేమను గుర్తించింది ధర్మ.' (సుదర్శనం ఆర్.యస్. 1981, పుట 102)

**ముసల్ది :** ఊరి చివర ఇల్లు అనే కథలో ముసల్ది పాత్ర స్వార్థానికి, ద్వేషానికి, అసూయ (jealousy), ఈర్ష్య (envy) లకు ప్రతీకగా చెప్పవచ్చు. తన అవసరాల కొరకు రమాను బలిపశువును చేసిన ఉదాంతం కన్పిస్తుంది రమా తనను విడిచి పోతే తన జీవితం దుర్భరం అవుతుందనే భావనతో

రమాను, జగన్నాథ రావులను విడదీస్తుంది తన అసూయ గుర్చిన వివరాలు రమాతో ఇలా పేర్కొంటుంది.' వెర్రి బాగులవాడు. నువ్వు ప్రేమించావనీ, నిన్ను పెళ్ళి చేసుకుంటాననీ అన్నాడు. మరి నా గతేం కాను పిల్లా. నాకు మాత్రం ఎవరున్నారు పిల్లా నువ్వు తప్ప. వాణ్ణి తగులుకొని చల్లగా పోదామని చూస్తున్నావా? నీ ఆటలు సాగనీస్తా నటే పిల్లా ముసలి దాన్ని దిక్కులేక చస్తే నీకేం? ఇన్నాళ్ళు చేసిందీ మరచిపోయి మాయ చేస్తావా? (బాల గంగాధర తిలక్ దేవరకొండ 2009, పుట 160). ఈ విధమైన అసూయను వెలుబుచ్చుతుంది ముసల్ది.

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో అసూయ ఒకటి. అసూయ (jealousy) అనగా తాను, తాను ప్రేమిస్తున్న వస్తువు ఆ వస్తువు ప్రేమను చెదరగొట్టవచ్చు అనే పక్షం. ఇందులో ముసల్ది నేనెలా జీవించాలనే అసూయతో రమా ప్రేమను చెడగొట్టిందని చెప్పవచ్చు. తన స్వార్థం కొరకు ఇతరుల జీవితాలకు అన్యాయం ఏవిధంగా చేస్తారో ఈ కథ నిరూపించింది. ప్రతి వ్యక్తిలో ఫ్రాయిడ్ స్వార్థ శక్తులు బలంగా ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా ఈ కథలో రమాకు ఎంత అన్యాయం జరిగిందో కథకుడు తిలక్ చెప్పారు.

**రావుగారు:** పద్మరాజు గారు రాసిన 'గాలివాన' కథలో రావుగారు ఒక వేదాంతి. ఇతను ఉపన్యాసాలు యివ్వడం కొరకై రైలులో ప్రయాణిస్తాడు కొంత దూరం ప్రయాణిస్తుండగా రావు గారు ప్రయాణిస్తున్న పెట్టెలో ఒక ముష్టిది ప్రవేశించి ముష్టడుగుతుంది. అంతలోనే పెద్ద గాలివాన. ముష్టిదానిని చూసిన రావుగారు మొదట్లో చీదరించుకుంటారు, అసహ్యించుకుంటారు. .

అదే సమయంలో రావుగారికి Ego కూడా ఎక్కువగా ఉంటుంది. తన కుటుంబంలో ఎవరు ఎలా ఉండాలనేది తనే నిర్ణయిస్తాడు క్రమశిక్షణకు మారు పేరుగా చెప్పవచ్చు. 'తన కుమార్తెలు తలదువ్వుకునే పద్ధతిని రావు గారే నిర్ణయించేవారు... ఆయన పిల్లలను నెలకొకసారి సినిమాలకు వెళ్ళనిస్తారు అంతకంటే తరచుగా మాత్రం ఎన్నడూ వెళ్ళనివ్వలేదు. (పద్మరాజు పాలగుమ్మి, 2008, పుట 120). ఇలా ఒక క్రమ పద్ధతిన బతికినటువంటి రావుగారు. గలి బిభత్సానికి గురై తన unconsciousness లో దాగి వున్న కోరికతో పాటు జాలి, దయ కూడా ఆ ముష్టి దానిపై కల్గుతాయి. కారణం అప్పుడు వరకు పద్ధతి పాడు అని పరిధిని గీసుకోని కుర్చున్న వ్యక్తి ఒక్క సారిగా గాలివానకు భయపడి ప్రధానంగా ప్రాణభయం ఎక్కువై ఆ ముష్టిదానిని కౌగిలించుకుంటాడు.

అనగా ఇక్కడ ప్రతి వ్యక్తికి సహజాత లైంగిక వాంఛ ఉంటుంది. అది అతనిలో దాగి ఉంటుంది. ఆ కోరికను గూర్చిన ఆలోచన వచ్చినప్పుడు తలుచుకొని Super Ego ద్వారా ఛీ ఛీ ఇదేమని భావిస్తా డు Super Ego ప్రతీకగా ముష్టిదాన్ని చెప్పవచ్చు. ముష్టిదానిపై రావుగారికి దయ, జాలి కల్గుతుంది. అంతరాత్మ తనకు హితబోధ చేస్తు ంది

రావుగారి అంతరాత్మ ఆమెను గురించి ఇలా ఆలోచిస్తు ంది ఆమెకు మనస్సులో అంత లోతుగా యిష్టాలు అయిష్టాలు లేనట్టు ఆయనకు అనిపించింది. జరుగుతున్న ఆ క్షణంతోనే ఆమెకు సజీవమైన అనుభంధం, గడచిన కాలపు స్మృతుల బరువుగానీ, రాబోయే రోజుల గూర్చిన ఆశలు గానీ ఆమెకు లేవు. ఆమె నడవడిని నిర్ణయించే సూత్రాలు లేవు. ఆ సూత్రాలలో నిషేధాలసలే లేవు. నిత్యమూ ధర్మచింతతో బాధపడే అంతరాత్మగానీ, నాగరికులకు సహజమైన సంకీర్ణ మనస్తత్వం గానీ ఆమెకు లేవు. (పద్మరాజు పాలగుమ్మి, 2008. పుట 126) ఈ విధంగా ఫ్రాయిడ్ చెప్పిన అంతరాత్మలోని జాలి, దయ గుణాలను కల్గి ఉండడానికి కారణంలో దాగి ఉన్న భావాలు బయటికి రావటం కన్పిస్తు ంది పద్మరాజు గారు unconsciousness, super ego లకు మధ్య జరిగిన సంఘర్షణను చక్కగా చూపించారు.

**వీరస్వామి** : త్రిపుర రాసిన జర్కన్ కథలోని వీరస్వామి ప్రవర్తనలో మనస్తత్వపరమైన రుగ్మతలు కన్పిస్తా యి మనస్తత్వ శాస్త్రజ్ఞుడైన ఫ్రాయిడ్ ప్రతిపాదించిన ద్వైదీభావన Multe personolity కన్పిస్తు ంది అనగా వ్యక్తి తనకు, తనలోని మరో వ్యక్తికీ మధ్య సంఘర్షణకు గురి అవ్వడం. వీరస్వామి దుర్మార్గుడిగా ఒకసారి కన్పించి అదే సమయంలో ఉత్తముడిగా కన్పించడం కన్పిస్తు ంది 'వీరస్వామి ముఖంలో బాల్యం బాగా కన్పిస్తు ంది గొంగళి పురుగుల్ని సునాయాసంగా చేత్తో నలపి చంపే బాల్యం. గ్లాసులోని పాలు తాగకుండా పిల్లి పిల్లలకు పోసే బాల్యం అది. కోపం కొద్ది ఖరీదైన గడియారాన్ని నేలకేసి కొట్టడం, అడవి తనం' (త్రిపుర 1999, పుట 84)

అంతేకాకుండా 'బర్మా ప్రభుత్వం నాకు చిన్నప్పుడు ఒక మెడల్ ఇచ్చింది. ఎందుకనుకున్నారు? కాలుతున్న ఇంట్లోకి జొరబడి మూడేళ్ళ అబ్బాయిని పైకి తీసుకోచ్చాను.' మచ్చలు ఇంకా వున్నాయి... అటువంటి వీరస్వామికి అదే బర్మా ప్రభుత్వం మరోక సంధర్భంలో అతన్ని ఒక రెప్ కేసులో విచారణ చేసింది. అతని కృరత్వం భరించలేకే అతని భార్య అత్మహత్య

చేసుకుందని అక్కడ అందరికీక తెలిసిన విషయం. అతని కింద పని చేసే వాళ్ళు అతని మూడ్స్ ని గ్రహించలేక, భరించలేక మసి అయిపోయారు. (త్రిపుర 1999, పుట 83).

ఈ విధంగా వీరస్వామిలో విరుద్ధమైన ప్రవృత్తు లు చెలరేగాయని చెప్పవచ్చు. ఇందులో ఏది తన సహజ ప్రవృత్తి అని తెలుసుకోవడానికి చాలా కాలం పట్టింది. ఈ అన్వేషణలో వీరస్వామి దుర్మార్గమైన భావాల నుండి మామూలు మనిషిగా మారి గొప్ప మానవ విలువలు కల్గిన వ్యక్తిగా మారాడు. చివరికి ఆనందం కోసమే భారత దేశానికి వచ్చి బీదవాళ్ళతో వుంటూ మానవ విలువల్ని గూర్చి చెప్పడం కన్పిస్తు ంది 'తన్ను తాను తెలుసుకోవాలి. తనకేది కావాలో తెలుసుకోవాలి. తనలోంచి తను వేరుబడి తనను వేరు చేసుకోవడం నేర్చుకోవాలి...' (త్రిపుర 1999, పుట 84).

చివరికి ఆ బీదవాళ్ళను కాపాడడంకోసమని మంటల్లో మాడి మసి అయ్యి మరణిస్తా డు ఇక్కడ దుర్మార్గుడు ఉన్న వ్యక్తిలోని భావాలు ఉదాత్తుడుగా మారడం అనేది జరిగింది. ఆ ఉత్తమ స్వభాన్ని కల్గి ఉండి తన ప్రాణాలకే ముప్పు తెచ్చుకున్నాడు చివరికి... మనిషిలో ఏ మార్పు రావాలన్న ప్రేరణనే చేయిస్తు ంది అంటాడు ఫ్రాయిడ్. అది మన వీరస్వామిలో కన్పించింది.

**కథానాయకుడు (భగవంతం కోసం) :** భగవంతం చెప్పకుండా వస్తా డు ముందు చెప్పినా ఎట్నించి వస్తా డో తెలియదు అనుకున్న టైమ్ కి రాడు వచ్చినా అతనితో ఏమిటి మాట్లాడటం ? జీవితంలో అనిశ్చితత్వం ఉంటుంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలీదు. ఏదీ హేతుబద్ధంగా జరుగదు. జరుగుతున్న సంఘటనలకు ఒక అర్థం గానీ, హేతువుగానీ ఉండవు. కాబట్టి ఏదో ఒక హేతువును, అర్థాన్ని మానవుడు సృష్టించుకుంటాడు. అలా భగవంతుడు అనే వారిని సృషించుకున్నాడు. లేని భగవంతుడి కోసం వెతుకుతునే ఉంటాడు. ఇది ఈ కథ ద్వారా త్రిపుర చెప్పదల్చుకున్న విషయం.

దీన్ని అసంగత వాదం (Absurdisum) అని అంటారు. సామ్యూల్ బెకెట్ అనే రచయిత 'Waiting for godot' అనే నాటకం రాశాడు. అసంగత వాదానికి, ఈ నాటకాన్నీ గొప్ప ఉదాహరణగా చెపుతారు.

ఈ నాటకంలో ఇద్దరు వ్యక్తు లు ఓ రోడ్డు ప్రక్కన నిల్చుని గోడో అనే వాడు వస్తా డని ఎదురు చూస్తు ఉటారు. అలా ఎదురు చూస్తూ ఆ ఇద్దరు ఏయేవో అర్థం పర్థం లేని విషయాలను గూర్చి చర్చించుకుంటూ కాలం గడుపుతుంటారు. చివరకు ఆ గోడో అనే వాడు రానే రాడు.

సామ్యూల్ బెకెట్ రచించిన నాటకం యొక్క ప్రభావం త్రిపుర రచించిన ఈ భగవంతం కోసం అన్న కథ మీద స్పష్టంగా కనిపిస్తు ంది

భగవంతం కోసం త్రిపుర కథను ఇలా ముగిస్తా డు 'ఆకాశంలో నక్షత్రపు జల్లులు భగవంతం రాడు, అటు నుంచి ఏడో నెంబర్ లోనూ రాడు, ఇటు నుంచి పదమూడో నెంబర్ లోనూ రాడు, నా పిచ్చి గాని' ఇక్కడ ఏడు గానీ పదమూడు సంఖ్యలు అశుభాన్ని, శూన్యతను తెలియజేస్తా యి అంటే భగవంతం అనే వాడు రాడని సూచించడం.

మానవ ప్రవృత్తిలో ఈ ఎదురుచూడటం.. దేనికోసమో అనిశ్చితి (Uncertainity) కారణంగా భగవంతుడనే వాడి సృష్టి జరిగిందని ఫ్రాయిడ్ చెప్పిన సిద్ధాంతం ఆధారంగా అసంగతవాదం అన్న తాత్విక సిద్ధాంతం ఉత్పన్నమైంది. అసంగత వాదానికి త్రిపుర కథల్ని గొప్ప ఉదాహరణగా చెప్పవచ్చు.

**కథానాయకుడు (రచయిత) :** కాశీభట్ల వేణుగోపాల్ రాసిన 'ఘోష' కథలో కథనాయకుడు అంతశ్చేతన (Unconciousness) లో దాగి వున్న Incest అనే భావనను కల్గి ఉంటాడు. ఫ్రాయిడ్ ప్రకారం వ్యక్తి చిన్నతనంలో Libidoలో ఏర్పడిన భావం తల్లి విషయంలో స్థిరంగా Mother Fixation ఉండిపోతుంది. ఈ తరహా Fixation వలన వ్యక్తి దారుణమైన మానసిక ఆవేదనకు లోనవుతాడు. తనలో శైశవ దశ నుండి ఉన్న మాతృ సంగమ వాంఛ నుండి బయటపడలేకపోతాడు. బయటపడదామన్న తాపత్రయాన్ని వదులుకోలేక తనలో చిగురించిన అసభ్యమైన కోరికను తలుచుకుని సిగ్గుపడుతూ వ్యక్తి న్యూరోసిస్ కు గురవుతాడు.

మనషి అచేతనలో ఉండే ఈ విధమైన అసభ్య వాంఛలను Incest (అగమ్యాగమన) feelings అంటాం. ఈ విధమైన Incest feelings కూతురు అక్కాచెల్లెళ్ళపై ఉంటుంది. ఒకప్పటి ప్రియురాలు సుభద్రను ఈ కథలోని కథానాయకుడు కలుసుకుంటాడు. ఆ ప్రియురాలితో పాటు ఆమె కూతురు ప్రియ కూడా కన్పిస్తు ంది ఆ అమ్మాయి అందాన్ని ముగ్ధుడైన కథానాయకుడు అమెతో కూడ సెక్స్ సంబంధం పెట్టుకోవాలనుకుంటాడు. ప్రియ తాను ఇద్దరు కలిసి బీచ్ లో షికారు కెళ్ళాతారు... ఒక షాప్ నుండి బయటికి వెళ్ళే సమయంలో తనను Libido ఒక్కసారిగా ఉసిగొల్పుతుంది. ప్రియ నన్ను నా కాళ్లను ఒరుసుకుంటూ వెళ్ళినప్పుడు నా కాళ్ళను తాకుతూ ఆ అమ్మాయి పిరుదు.. దొ

హ్యేస్ట్ బార్న్ అబీస్ట్ దౌ విల్డ్ డై అబీస్ట్ పునరపి జననం పునరపి మరణం....కాటన్ టీ షర్టులోంచి పొడుచుకొచ్చి సవాల్ విసురుతున్న స్త్రైణం... (వేణు గోపాల్ కాశీభట్ల, 2007, పుట 79).

అందరు కలసి వివేకానంద మెమోరియల్ కి వెళ్ళారు. లాంచి ఎక్కారు. లాంచిలో ప్రియ, రచయిత ఇద్దరు నిల్చున్నారు. 'సముద్రం పోటు మీదుంది. ఒక్కసారిగా లాంచిని కుదిపి వూపిందో పెద్ద అల. ప్రియ ఒక్క కేరింతతో నన్ను నిలువెల్లా కౌగిలించుకుంది పడిపోతానేమోనని... ల్యావెండర్ మొలకెత్తి.. పైపైకి పాకి విడిగి విప్పారి గుబురుగా పెరిగి నిలువెల్లా పూచింది...' (వేణు గోపాల్ కాశీభట్ల, 2007, పుట) ఇది గమనించిన సుభద్ర కథానాయకునితో ప్రియ ఎవరనుకుంటున్నావు? నీ వల్ల నాకు పుట్టిన అమ్మాయి. ఆ అమ్మాయి నీ కూతురే అని చెప్పడంతో అతడు షాక్ అవుతాడు .

ఈ విధంగా అప్పటి వరకు ఒక వ్యామోహంలో ఉండిన తాను ఒక్కసారిగా నిజం తెలిసేసరికి ఖిన్నుడైపోతాడు. దీనికి కారణం అతడి Un conciousness లో ఉన్న లైంగిక వాంఛలే .

**కాంతమతి:** గోపిచంద్ రాసిన జెలసి కథలో కాంతామతి. ఈ పాత్ర అసూయ (jealousy) తో కూడిన పాత్రగా పేర్కొనవచ్చు. ఈమె బ్రహ్మానందం గారి ఇంటి పక్కనే ఉంటుంది. బ్రహ్మానందం స్నేహితుడు శ్యామలారావు. ఏదో పని మీద వచ్చి ఉండుంటాడు..

ఒకానొక రోజు కాంతామతి వచ్చి శ్యామలారావు ప్రవర్తన గురించి ప్రశ్నిస్తుంది తాను అనుభవించనిది ఇతరులు అనుభవిస్తున్నారనే వాదన మనకు కాంతమతిలో కన్పిస్తుంది దీనిని కుఠనం (Frustration అర్థంతర నిరోధం, ఓటమి లేదా నిరాశలతో కూడిన స్థితి. సాధారణంగా ఒక ఉత్సుకత సంతృప్తం కానప్పుడు కలిగే స్థితి) అంటారు. 'రోజుకొక అమ్మాయిని తీసుకువొస్తున్నాడు పోనీ తీసుకువస్తే తీసుకువొచ్చాడు తలుపు వేసుకోకూడదుటండీ ! తలుపులు బార్ల తీసి... అయ్యయ్యో, ఇంత విడ్డూరమైతే ఎట్లా చెప్పండి? పోనీ, మొగవాడు ఆయనకు లేకపోతే, ఆడది గదా తనకైనా వుండకూడదూ ? ఎవరైతే మాత్రం అంత విడిచేసుకు తిరిగితే ఎట్లా ? అందులో పదిమంది కాపురాలున్న చోటు, పెళ్ళి కావలసిన పిల్లలున్నారు...' (గోపిచంద్ త్రిపురనేని 1985, పుట 244). ఇలా చెప్పడం ద్వారా శ్యామలరావు పై ఇష్టతను, ఆ అమ్మాయిపై అసూయ (jealousy) అనగా తాను ఇష్టపడే వస్తువు ఆ వస్తువుపై ఇతరులు ఇష్టపడితే చూసి అసూయ పడే తీరును కనబరుస్తుందనే విషయం మనకు అవగతమవుతుంది.

అందుచేత తన కోరిక తీర్చుకోవాలంటే శ్యామలరావుకి దగ్గర కావాలి అనే ఒక బలీయమైన కోరిక. చివరికి తన స్నేహితుడు బ్రహ్మానందానికి ఈ విషయం తెలిసి శ్యామలరావుని నిలదిస్తాడు దానికి సమాధానంగా తన ఊరి అమ్మాయేనని, తాను ఇక్కడే చదుకుంటుందని చెప్పేసరికి కొంత కుదుటపడతాడు... అయితే చివరిగా చాలా అనూహ్యంగా కాంతామతీ, శ్యామలారావులు కలసి బజార్లో నవ్వుకుంటూ తిరుగుతుంటారు. బ్రహ్మానందం, శ్యామలారావుని అడుగుతాడు అప్పుడు నా కోసం వస్తు న్న అమ్మాయికీ నాకూ ఏమి సంబంధం లేదని తెలిసి కూడా నీతో కాంతామతి అన్ని అబద్ధాలు చెప్పిందంటే అర్థం ఏమిటి ?

ఏమిటో నువ్వే చెప్పు అన్నాడు బ్రహ్మానందం

జెలసీ... నా మీద అభిప్రాయం తనకి ఉన్నదని చెప్పటం.

'ఊ తరవాత' అని అడిగాడు అతను

తరువాత ఇంకేముంది, నువ్వు చెప్పిన మాటను బట్టి ఆమె మనస్సు గ్రహించి ఏర్పాటు చేశాను. (గోపిచంద్ త్రిపురనేని 1985, పుట 246). ఈ విధంగా కాంతామతి తన లైంగిక కోరికను తీర్చుకుందని చెప్పవచ్చు.

**పేద ఇల్లాలు :** గోపిచంద్ రాసిన దారిద్ర్యం అనే కథలో పేద ఇల్లాలుపై పీడన కామం (Algolagnia) అనగా బాధను పొందడం లేదా కలిగించడం ద్వారా పొందే లైంగిక తృప్తిని పీడన కామం అంటారు. లైంగిక వాంఛ కొందరిలో ఒక్కొక్కప్పుడు పీడించడంలో సంతృప్తమవుతుంది

ఈ కథలో కూడా చిరు ఉద్యోగి అయిన భర్త ఆఫీసు నుండి రాగానే భార్య తనతో గొడవకు దిగేది... కారణం పెళ్లీడుకొచ్చిన అమ్మాయికి వివాహం చేయమని భర్తను వేధిస్తుంది దానికి భర్త తన పేదరికాన్ని గూర్చి చెబుతాడు.

"భర్త ఇంటికి రాగానే 'దానికి పెళ్ళి చేస్తా వా? చెయ్యవా' అని భార్య అడిగేది.

'ఆ అందరూ చేసినట్టే' అనేది భార్య

'చేతిలో దమ్మిడీ లేదు' అనేవాడు భర్త.

'దానికి నన్నేం చెయ్యమంటావు' అనేది భార్య.

' ఎట్లా చెయ్యమంటావు' అనే వాడు భర్త.

ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగి చివరికి... భర్త 'అయితే చేస్తా నుండు' కర్రతీసుకుని కొట్టేవాడామెను భర్త. ఆమె గోలగా ఏడ్చేది." (గోపిచంద్ త్రిపురనేని 1985 పుట 216). ఈ తంతువు రోజు జరుగుతుండేది... ఆ భార్యకు ఇది ఒక రకమైన అలవాటుగా మారిపోయింది. భర్త ఆఫీసు నుండి రావడం రావడంతోనే అమ్మాయి పెళ్ళి విషయం ఎత్తడం.. ఆ భర్త ఆమెను కొట్టడం ఇటువంటి మనస్తత్వం కల్గిన వారిని మానసిక పరిభాషలో పీడన కామాన్ని కల్గి ఉండునట్లు చెప్పవచ్చు. ఆమెను రోజు కర్రతో కొట్టడం ద్వారా లైంగిక తృప్తిని పొంది గోలగా ఏడ్వటంలో ఆనందాన్ని పొందుతున్నట్లుగా చెప్పవచ్చు.

**విశాలాక్షి:** రా.వి శాస్త్రి రాసిన జరీ అంచు తెల్ల చీర అనే కథలో విశాలాక్షి ప్రధాన పాత్ర. ప్రతి వ్యక్తిలోను కొన్ని తీరని కోరికలుంటాయి. ఈ కథలో 'విశాలాక్షి' అనే ఓ యువతికి జరీ అంచు తెల్లచీర కట్టుకోవాలని ఉంటుంది. ఆమె తల్లిదండ్రులు డబ్బున్నవాళ్ళు కారు. అందువల్ల ఆమె కోరిక తీరే అవకాశం లేదు. దాన్నామె తన అంతరంగంలో Un counciousness అణచివేసుకోవటానికి ప్రయత్నిస్తు ంది అయినా జరీ అంచు తెల్ల చీరను గూర్చి కలలు కనకుండా ఉండలేదు.

ఒకరోజామె అలా కలల్లో తేలిపోతుండగా వాళ్ళింటికి కనకారావనే వాడు విశాలాక్షి వాళ్ళ అన్నయ్య స్నేహితుడొస్తా డు. అప్పుడు ఇంట్లో ఎవరూ లేరు. ఈ కనకారావుకు విశాలాక్షి మీద కోరికుంది. విశాలాక్షి అమ్మకేమో ఈ కనకారావుకు విశాలాక్షి నిచ్చి పెళ్ళి చేస్తే బావుండునని ఉంది. ఇంట్లో ఎవరూ లేనప్పుడొచ్చిన కనకారావు విశాలాక్షిపై తన కోరికను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తా డు (జరీ అంచుతెల్ల చీర కొనిస్తా నని కూడా కనకారావు ఆమెకు చెప్పి ఉంటాడు కానీ ఈ విషయాన్ని రచయిత చెప్పలేదు) విశాలాక్షి అతనికి లొంగిపోయిందని రచయిత సూచిస్తా డు కనకారావు అనే వాడు ఆమెలోని 'జరీ అంచు తెల్లచీర' అన్న కోరికను ఎలా తన కోరికను తీర్చుకోవడానికి ఉపయోగించుకున్నాడో అర్థమైనప్పుడు విశాలాక్షికి 'జరీ అంచు తెల్లచీర' అసహ్యంగా మారుతుంది.

ఇది జరిగిన తర్వాత విశాలాక్షి వాళ్ళ నాన్న ''జరీ అంచు తెల్లచీర' కొనిస్తా నని బట్టల షాపుకు తీసికెళ్తా డు నాకా చీర వద్దని విశాలాక్షి ఎంతచెప్పినా వాళ్ళ నాన్న ఒప్పుకోడు. అయితే

చాలా ఎక్కువ ధర ఉండడం వల్ల (రూపాయలు) వాళ్ళ నాన్న ఆ చీరను కొనడు. ఇక్కడ మరో సూచన కూడా రచయిత చేస్తాడు తెల్లచీరలు సాధారణంగా వితంతువులు ధరిస్తారు తెల్లచీర అనగానే ఆ షాపువాళ్ళు విశాలాక్షిని వితంతువు అన్నట్టుగా చూస్తారు తీరని కోరికి అనేది ఎంత ప్రమాదానికి దారి తీస్తుందో ఈ కథలో రా॥వి. శాస్త్రి చెప్పారు

ఈ కథను రా.వి. శాస్త్రి ఇలా ముగించాడు. "కుక్కి మంచంలో కూలబడి కూర్చున్న ఈ పదహారేళ్ళ ఈ విశాలాక్షి ఏకధారగా వరద వరదగా ఏడుస్తుంది ఇది మెరుపులేని మబ్బు. ఇది తెరిపలేని ముసురు. ఇది ఎంతకీ తగ్గని ఎండ. ఇది ఎప్పటికీ తెల్లవారని చీకటిరాత్రి. ఇది గ్రీష్మం. ఇది దగ్ధంచేసే దావానలం. ఇది రెక్కల్ని రాల్చేసే నైరాశ్యం. ఒక్కటి ! ఒక్కటే సుమండీ ! "( మూర్తి వివిన 2007, పుట 273)

విశాలాక్షి జీవితాన్ని ఒక్క జరీ అంచు తెల్ల చీరె ఎంత విషాదంలోకి నెట్టిందో ఈ కథలో రా.వి. శాస్త్రి అద్భుతంగా చిత్రించాడు. తీరని కోరికను తీర్చుకోవటానికే ఆమె కనకారావుతో అలా ప్రవర్తించి తర్వాత పశ్చాత్తా పపడింది

**జయలక్ష్మి** : ఆర్. వసుంధర దేవి రాసిన చాలా కథలో ఈ జీవితానికి అర్థం ఏమిటి ? అన్న తాత్త్వినే అన్వేషణ కనిపిస్తుంది ఆమె రాసిన కథకన్నింటికీ పెంజీకటి కవ్వల అన్నకథను ప్రాధన ప్రాతినిధ్య కథగా చెప్పవచ్చు. సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రతి వ్యక్తిలోను రెండు బలమైన శక్తులు ఉంటాయి అంటాడు.

1) జీవితేచ్ఛ (Life wish)

2) మరణకాంక్ష (Death wish)

శృంగార భావనలు అంటే సెక్స్ కోరికలు తీర్చుకోవటం ద్వారా పొందే తృప్తిని జీవితేచ్ఛ అనవచ్చునని మృత్యువు ఎప్పుడు బాధ పడుతూ దు:ఖిస్తూ బ్రతికే మనస్తత్వాన్ని మరణకాంక్ష అనవచ్చునని ఫ్రాయిడ్ చెప్పాడు.

జీవితేచ్ఛ బలంగా ఉన్నవాళ్లు ఎప్పుడూ సుఖాన్ని అన్వేషిస్తూ ఆశవాదులుగా ఉంటారని మరణకాంక్ష బలంగా ఉన్నవాళ్లు నిరాశా వాదులుగా ఉంటారని ఫ్రాయిడ్ చెప్పాడు.

జయలక్ష్మి నివసిస్తున్న ఇల్లు శ్మశానానికి ఆనుకొని ఉంటుంది. అక్కడికి వెళ్లోద్దని భర్త అడ్డుపడతాడు. కాని ఆమె అక్కడికే వెళ్దామని తన కుటుంబాన్ని శ్మశానం పక్కకు తీసుకెళ్ళుతుంది. రోజూ శ్మశానానికి తీసుకోచ్చే శవాలను చూస్తూ మరణంను గురించి ఆలోచిస్తూ వుంటుంది ఆమెలో జీవితేచ్ఛ, మరణకాంక్ష రెండూ ఉన్నాయి. ఒకసారి ఆమె ఆనందంగా వుంటుంది. మరోసారి జీవితం దుఃఖంతో కుడుకున్నదని బాధ పడుతుంది. "ఒక్కోసారి జీవితం నిస్సారంగా, నిరర్థకంగా కన్పిస్తుంది భర్త, బిడ్డలు లోకంలోని ప్రతి భంధమూ అవసరాలకు పరిమితమైనదిగ, స్వార్థ పూరితంగా తోస్తుంది మంచితనం, దయ, ప్రేమ అన్ని మోసం అనుకుంటుంది. మనస్సులో నిస్పృహ నిండిపోతుంది. ఈ అర్థం లేని తనం ఆమెను కృంగదీస్తుంది' (వసుంధర దేవి. ఆర్ 2004. పుట 71)

ఆమె అనేక సార్లు జీవితేచ్ఛ మరణకాంక్షల మధ్య నలిగిపోతూ జీవితానికి అర్థం ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువవుతుంది. "దాన్ని పట్టుకోవాలి. ఏమిటిది ? నన్ను బ్రతకనివ్వకుండా, ఊపిరాడకుండా లాక్కుపోతున్నది ఏమిటది? మృత్యువా?" (వసుంధర దేవి. ఆర్ 2004. పుట 71) మరొకసారి ఆలోచన అబద్ధం, బ్రతుకు అబద్ధం, ప్రపంచం అబద్ధం అనుకుంటుంది.

జయలక్ష్మికి అవిటితనం కలిగిన చిన్న కూతురు చంద్రిక ఉంటుంది. ఆమె భర్త సీతరామరావు డాక్టరు. అతను తన కూతురిని పట్టించుకోవటం లేదని బాధపడుతుంది. ఆమె భర్త బాబాయికి క్యాన్సర్ వ్యాధి వస్తే హాస్పటల్ చేర్పిస్తాడు. దాంతో ఆమెకు ఎటుచూసిన క్యాన్సర్ రోగులే కనిపిస్తాయి చివరికి వాళ్ల బాబాయి క్యాన్సర్ వ్యాధితోనే మరణిస్తాడు

అది గమనించిన జయలక్ష్మి చనిపోతానేమో అనుకుంటుంది ఆమె అలా అనుకోగానే ఆమెకు గుండెపోటు వస్తుంది మరణం తనను సమీపిస్తుందని భావిస్తుంది ఆమె మనస్సు ఆలోచిస్తోంది నేను గుండె నొప్పితో చచ్చిపోతాను. కాన్సర్ తో కాదు. చావు దగ్గరకొచ్చింది. రేపో, నెలకో, సంవత్సరానికో ఎప్పుడో దగ్గరకు వచ్చేసింది - నవ్వు .. పెద్ద అర్థం లేని నవ్వు. ఏడుపు.. సర్వం పోగొట్టుకున్న మహాభారాన్ని గుండెల్లో పొదుపుకున్న ఏడుపు. రెండు ఒక్కసారిగా ముందుకొచ్చాయి. 'ఇంతవరకు నన్ను సరిగ్గా కళ్లయినా తెరవలేదే? అప్పుడే చనిపోతానా?" (వసుంధర దేవి. ఆర్ 2004. పుట 85) అనుకుంటుంది. జీవితంలో ఉండే సత్యం మార్పు, ఆ మార్పు యొక్క పరాకాష్ట చావు. అవసరాలు, దుఃఖం, బాధ, మరణం ఇవే మనషులందరి మధ్య ఉండే బంధాన్ని సూచిస్తుంది వాటిని జయించాలన్నది మానవుని నిరంతర ప్రయత్నం..." (వసుంధర దేవి.

ఆర్ 2004. పుట 91) ఇలా ఆమె రకరకాలుగా ఆలోచనల పరంపర కొనసాగిస్తుంది తను మరణించినప్పటికి ఈ సృష్టి కొనసాగుతూనే ఉంటుంది. నేను లేకపోయినా ఇదంతా వుంటుంది. "ఈ మనుష్యులు, చెట్లు, గోరింకలు, సూర్యుడు, ఆకాశం.. అన్నీ ఎప్పటికీ వుంటాయి." (వసుంధర దేవి. ఆర్ 2004. పుట 94) ఆమెలో ఈ భావన కలగటంతో శాంతి లభిస్తుంది జయలక్ష్మిలో ఆనందం వెల్లివిరుస్తుంది ఆ విధంగా ఆమె మృత్యువును ఎదుర్కొనడానికి సిద్ధపడుతుంది.

పెను చీకటికి అవతల వున్నది మరణమేనని, తన మరణంతో ఈ సృష్టి ఆగిపోవడం లేదని తెలుసుకోవడమే ఆమె సాధించిన గొప్ప విజయం. ఈ కథ గురించి నవీన్ అభిప్రాయం తెలుసుకొన్నట్లయితే "ప్రతి వ్యక్తి ఎదురుకోనే తాత్త్విక సమస్యలకు రూపమే ఈ పెంజీకటి కవ్వల్ రచయిత్రి ఆ సమస్యకు పరిష్కారం కనుగొన్నదని కాదు. ఆ ప్రశ్నల్ని ఒక స్త్రీ హృదయంలోంచి పాఠకుల హృదయంలో ఆవిష్కరించగలగడమే ఈ కథ ద్వారా వసుంధర దేవి సాధించిన విజయం అని చెప్పాలి." (లలితాదేవి మాడభూషి, 2009. తెలుగు కథనిక 1925 - 1980 పరిశీలన, పుట 99)

**రాఘవరావు:** వి. చంద్రశేఖర రావు రాసిన లెనిన్ ప్లేస్ అనే కథలో రాఘవరావు ఆదర్శాలకోసం ప్రాకులాడుతున్నప్పుడు అతనిలో చెలరేగే అంతరంగ సంఘర్షణను గమనించవచ్చు. ఒక వయస్సులో ఒక గొప్ప ఆదర్శం మీద ఇక్కడ కమ్యూనిజం (రష్యా) మోజును పెంచుకోవడం తర్వాత ఆ ఆదర్శానికి పూర్తిగా వ్యతిరేకమైన ఆదర్శానికి మారటం (ఇక్కడ కాపిటలిజమ్ - అమెరికా) మానవ మనస్తత్త్వంలో సాధారణంగా జరిగేది. కొందరు వ్యక్తులు కొన్ని 'మిత్స్'ని నమ్మి అవే సర్వస్వమని వాటిని పూజించటం, త్వరలోనే వాటి మీద యేర్పడిన మోజును వదిలేయటం జరుగుతుంటుంది వ్యక్తుల్లోని ఈ మనస్తత్త్వాన్నే ఈ కథ చిత్రించింది.

### 4.4.2. పాత్రలు - లైంగిక సంబంధాలు :

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనో విశ్లేషణ సూత్రాలలో ముఖ్యమైంది మనషి జీవితాన్ని సెక్స్ ప్రభావితం చేసినంతగా మరేది చెయ్యదు అనే సూత్రం. సెక్సు చాల సహజమైనది. కానీ దాన్ని సభ్యసమాజం బూతు అనో, అసభ్యమనో అవాంఛమైనదనో అవినీతితో కూడి ఉన్నదనో చెబుతుంటుంది.

అందుచేత సెక్సును చాలా మంది యువతీ యువకులు అణచివేసే ప్రయత్నం చేస్తారు దాంతో ఆ సెక్సు కోరిక అసహజ, అసాధరణ రూపాల్ని సంతరించుకొని మానసిక వ్యాధిగా మారుతుంది. జీవితంలో కనబడే ఇలాంటి అసాధారణమైన, అసహజమైన లైంగికతను కథల్లో చిత్రించాలంటే సాహసంతో పాటు నైపుణ్యం కూడా కావాలి. అసహజమైన సెక్స్ ధోరణులు జుగుప్సను కల్గింపజేస్తాయి ఆలాంటి రచయితలు సాహసం చేసి రాసిన కథలను చూద్దాం.

**ప్రసూన:** అమృతుడు అనే కథలో ప్రసూనకు, మరిది వేణు పై గల లైంగిక పరమైన వాంఛను కొంత కాలంగా అణచివేయబడినది. కోరికలు అనేవి తీరనప్పుడు అవి అంతశ్చేతనలో ఉండి పోయి అవి తీర్చుకునే సమయం కోసం వేచి చూస్తు ంటుంది మనసు. అందునా ఆ కోరిక లైంగిక కోరికైతే ఇంకా మనషిని పరిపరి విధాలుగా పరిగెత్తిస్తుంది తన మనస్సుకు నచ్చిన వారితో ఆ కోరికలను తీర్చుకోవాలనే వాంఛ రెట్టింపవుతుంది. ఇటు వంటి సన్నివేశాన్ని మనస్తత్వాన్ని చిత్రించారు రచయిత సుదర్శనం.

ఈ కథలో వదిన, మరిది మధ్య ఏర్పడిన ఒక అసాధారణ సంబంధం చిత్రించబడింది. "ఈ కథలోని ప్రసూనకు పెళ్ళయింది. మంచి భర్త దొరికాడు. కానీ అతడామె అంతరంగాన్ని తృప్తి పరచలేకపోతాడు. ఎప్పుడూ ఏదో పనిలో నిమగ్నమవుతూ వుండే ఆమె భర్త ఆమె ఆత్మలో పలకలేకపోతాడు. ఆ పనిని ఎక్కడో చదువుకుంటూ అన్ననూ, వదిననూ చూడటానికొచ్చిన ప్రసూన మరిది వేణు చెయ్యగల్గుతాడు. వేణు అనేక విషయాలను గూర్చి అనర్గళంగా మాట్లాడుతాడు.

వదిన ప్రసూనకు వేణు అనేక విషయాలు చెబుతాడు. వేణు వాళ్ళ అన్న, ప్రసూనకు లభించని సాహచర్యాన్ని వేణు ఆమెకు అందించగల్గుతాడు. దాంతో వేణు ప్రసూనకు చాలా దగ్గరౌతాడు ప్రసూన అంతశ్చేతనలో వేణుతో లైంగికంగా కలవాలనే కోరిక స్థిరపడ్తుంది "ఇందుకు సభ్య సమాజం అంగీకరించదని ఆమెకు తెలుసు. అందుకే వేణుతో కలవాలనే కోరికను ఆమె తన సుప్త చేతనంలో అణచి వేసుకున్నది. చివరకు వేణు ద్వారానే ప్రసూన ఓ కొడుకును కంటుంది. మార్మిక వాద అభిప్రాయాలున్న వేణు హిమాలయాలకు వెళ్ళిపోయి తిరిగిరాడు. ప్రసూన తన కొడుకులో వేణును చూసుకుంటూ కాలం గడుపుతుంది." ( నవీన్ అంపశయ్య, 2001, పుట 298)

**పతివ్రత :** పతివ్రత అంతరంగికం అను కథలో కథ రచయిత నాయిక పేరు ప్రస్తావించలేదు. కథంతా ప్రథమ పురుషలో కొనసాగుతుంది. ఈ కథలో ఎంతో ప్రాతివ్రత్యాన్ని అవలంభిస్తూ నాలుగో కంటికి కనపడకుండా నాలుగు గోడల మధ్య జీవిస్తు ంది ఒక స్త్రీ. ఆ స్త్రీ తనను తాను పతీవ్రతగానే భావించుకున్నప్పటికీ ఆమె అంతశ్చేతనలో పర పురుషుల మీద ఎంత వ్యామోహం ఉందో కన్పిస్తు ంది

ప్రతి వ్యక్తిలో అతనికి లేక ఆమెకు తెలియని ప్రపంచం ఒకటి ఉంటుందని, దాన్నే అంతశ్చేతన అంటారని సభ్య ప్రపంచం అంగీకరించని కోరికలన్నీ ఈ అంతశ్చేతనలో ఉంటాయన్నది ఫ్రాయిడ్ సిద్ధాంతాల్లో చాలా ముఖ్యమైనది. అప్పుడే తన Sub consciousness అనగా తాత్కాలికంగా గోచరం కాని చేతనావస్థ లో ఉన్న దాగి ఉన్న లైంగిక పరమైన కోరిక బుసలు కొడుతూ ఉప్పొంగి బయటకు వస్తు ంది ఫ్రాయిడ్ ప్రకారం లైంగికత అనేది ప్రతి మనషిలో శైశవ దశ నుండే ప్రారంభమౌతుంది.

ఈ కథ ప్రారంభంలోనే పతీవ్రతగా ముద్ర పడిన ఈ స్త్రీ భర్త చనిపోతాడు. పెద్ద షాక్ కు గురైన ఆ స్త్రీ స్పృహ తప్పి పడిపోతుంది. 'ఆమెకు స్పృహ తప్పిందే గాని మెదడు ఆట్టం మానెయ్యలేదు' అంటాడు రచయిత. అప్పుడు అంతరంగంలో అనేక దృశ్యాలు మెదలుతాయి. "కండలు తిరిగిన మొగాళ్ళు మీద మీదకు వొస్తు న్నారు... నిన్న రాత్రి కలలో వొచ్చి, చెంత జేరీ ముద్దులాడి."

ఇదొక దృశ్యం... ఇలా తన మస్తిష్కంలో ఆలోచనల పరంపర కొనసాగుతుంది. కథానాయికకు యుక్త వయస్సులో అనుభవించిన జ్ఞాపకాలు అన్ని కూడా స్మృతి పథంలోకి తెచ్చుకుంటుంది. మరొక దృశ్యాన్ని చూద్దాం... 'ఎవరో ఆమె రెండు స్తనాల్ని తీసుకున్నట్టుగా.... తన యిష్టం లేకుండానే తీసుకున్నాడు. రెండు చేతుల్తో రెండూ తీసుకున్నాడు. పంచెస్తు న్నాడు? ఇంత హాయిగా ఉందే ! అమ్మ..ఉష్..

బొమ్మల పెళ్ళిళ్ళు చేసుకుందాం? అని అడిగాడు వొక పిల్లవాడు.

ఛీ ఎక్కడైనా మొగాళ్ళతో బొమ్మల పెళ్ళిళ్ళు చేసుకుంటారా ఏమిటి? అంతేకాకుండా తాను లైంగిక వాంఛలు తీర్చుకోవాలని అనుకుంటూ పురుషాంగాన్ని గూర్చి, వృషణాల గూర్చి ప్రతీకాత్మకంగా తలుచుకుంటుంది. కాయలు...నిమ్మకాయలు...పాములు ఫ్రాయిడ్ ప్రకారం

ప్రతీకాత్మకంగా పాములు పురుషాంగాన్ని సూచిస్తా యి.. లైంగికవాంఛను కూడా తీర్చుకుంటుంది.

ఇంకో దృశ్యం "ఒక పుట్ట పుట్టింది. పెరిగింది బ్రహ్మాండమంత పెరిగింది బద్దలైంది. పుట్టలోంచి పాములు బిలబిలా లటలటా బయల్దేరినై. ఎన్ని పాములు ! అన్నీ పాములే ! ఆ పాములు జర్రు జర్రున కలుగులలోకి పోతుంటే? అమ్మో, పాములే ! " (గోపిచంద్ 1985 పుట 419) ఇక్కడ పుట్ట పెరిగింది అనగా అమె యుక్త వయస్సును కల్గి ఉండడం... ఇక్కడ పాములు పురుషాంగానికి సంకేతాలు. అవి కలుగులోకి పోవడం అంటే యోనిలోకి పోవడం.

మరొక దృశ్యం 'వారాల అబ్బాయికి తలంటి పోస్తా వుంది. హిందీ..పాడు హిందీ. ఎవ్వరున్నారు? పాపం ఎన్నాళ్ళయిందో తలంటి పోసుకొని. వెనుక నుంచిని ఛాతీ అంచును తోముతుంది. స్తనాలు అతని వీపుకు తగిలినై. అతడు వెనక్కి తిరిగి చూశాడు. అదేమిటి అట్లా చూస్తా డు? ఇదేమిటి...వొళ్ళంతా నఖశిఖ పర్యంతం.'

ఇంకోదృశ్యం 'ఎవ్వరిది? పెట్రోమాక్స్ లైటులో గాలి కొడుతున్నారు. లైటుకి గాలి కొడుతుంటే తనగుండె దడదడా కొట్టుకుంటుందే? పొత్తి కడుపులో ఏదో తిప్పినట్టుంటుందే.....ఇక్కడ గాలి కొట్టడం అంటే sex act ను గుర్తు చేసిందామెకు.

అంతేకాకుండా వాళ్ళింట్లో పని చేసే పాలేరు గుర్తుకొస్తా డు కోడిపుంజు కోడి పెట్ట పైకి ఎక్కుతున్న దృశ్యం ఆమె అంతరంగంలో మెదిలింది. చివరికి ఒక పాలేరు వెంకటితో లైంగిక వాంఛ తీర్చుకుంటుంది. అంతలో ఆమెకు మెలుకువ వస్తు ంది..ఆ తర్వాత మరణిస్తు ంది ప్రతి మనషిలో అంతరికంగా వాంఛలు వుంటాయి. అవి బాహ్యా ప్రపంచంలో తీర్చుకోవడానికి వీలుకాదని తెలుసుకొని వాటిని అణచి పెట్టుకోవడం ద్వారా మానసికంగా కృంగిపోయి చివరికి చనిపోవడం కూడా కన్పిస్తు ంది.. అదే విషయం ఈ కథ ద్వారా తెలుస్తు ంది తన భర్త చనిపోవడంతో తాను లైంగిక వాంఛకు దూరం కావల్సి వచ్చింది. ఊళ్ళో మంచి పేరు సంపాదించుకోవడంతో అటూ సమాజానికి భయపడి కోరికను చంపుకోలేక తానే చనిపోయిందని చెప్పవచ్చు.

పైకి పతీవ్రతలా కనిపించిన ఒక గృహిణి అంతశ్చేతనలో ఆమెలో అణచివేయబడిన సెక్స్ కోరికలు ఎంత విస్తృతంగా ఉన్నాయో ఈ కథలో గోపిచంద్ చిత్రించారు. ఒక స్త్రీ అంతశ్చేతనను ఇంత విస్తృతంగా చిత్రించిన కథలు తెలుగులో చాల అరుదుగా కన్పిస్తా యి

**సరోజ :** నిప్పురవ్వలు కథలో సరోజలోని అంతశ్చేతన Id లో అణచివేయబడిన సెక్స్ కోరికలు ఎలా బయట పడతాయో నవీన్ చిత్రించాడు. ఇడ్ అనగా మనోవిశ్లేషణ సిద్ధాంతంలో అచేతనానికి సంబంధంచిన ఆదిమ పక్షం. ఇది సహజాత పరమైన కోరికలను కల్గివుంటుంది. దీనికి జీవిత సత్యాలతో గాని, ఫలితాలతోగాని నిమిత్తం లేకుండా అపరిమిత సుఖాన్వేషణ, అవ్యవహిత తృప్తిని కోరడం దీని ముఖ్య లక్షణం. ఇది సుఖ సూత్రానికి మాత్రమే లోబడి సహజాత వాంఛలను తృప్తి పరుస్తు ంది

సరోజ యుక్త వయస్సు అమ్మాయి. సహజంగా యుక్త వయస్సులో వున్న యువతీ యువకులకు శరీర నిర్మాణంలో అనేక మార్పులు చేర్పులు జరగడం సాధారణం. అయితే ఇటువంటి సందర్భంలో లైంగికత Sexuality పై ఆసక్తి కల్గడం కన్పిస్తు ంది ఫ్రాయిడ్ ప్రకారం శైశవ దశ నుండి లైంగిక పరమైన కోరికలు ఉంటాయని పేర్కొన్నాడు. సరోజలో కూడా అతిగా లైంగిక విషయాలలో మునిగి ఉండే ప్రవృత్తి ఉంటుంది. అనగా ఇక్కడ సరోజను Id ప్రేరేపించడం కన్పిస్తు ంది దానికి సంబంధించిన ప్రతీకలను పిచ్చిగాడి ముందు ప్రదర్శిస్తు ంది "ఆమె స్నానానికి నీళ్ళు పెట్టడం, స్నానం చేశాక టవల్, లంగా, చీరె, బాడి, జాకెట్టు మొదలైనవి అందించటం, ఆమె తలకు నూనే రాయడం... ఇలాంటి పనులు... అప్పుడప్పుడు నాముందే చీర విప్పేయడం జాకేట్ మార్చుకోవడం చేస్తు ండేది రాత్రిళ్ళు నిద్ర పట్టడం లేదని పక్క మీద దొర్లుతూ నన్ను పిలిచి విసనకర్రతో విసరమనేది. ఆమె పక్కనే ఏవేవో ఇంగ్లీషు పుస్తకాలు గుడ్డలేని మగవాళ్ళ, ఆడవాళ్ళ బొమ్మలున్న పుస్తకాలు పడివుండేవి. ఉక్కగా ఉందని నా ముందే జాకెట్ విప్పేస్తు ండేది" (నవీన్ అంపశయ్య 2003, పుట 160)

ఈ విధంగా తన అంతశ్చేతనలో దాగి వున్న లైంగిక వాంఛ బయటికి వచ్చింది. అంతలోనే తిరిగి సరోజలో మార్పును కూడా చూడవచ్చు. దాని కారణం సూపర్ ఈగో ( Super ego) ప్రవేశించడం. సభ్య సమాజంలో వున్న నీతినియమాల గూర్చి ఇది ప్రధానంగా చెబుతుంది...సరోజ పిచ్చిగాడితో ఇలా అంటుంది. 'ఒక రోజు సరోజ జాకెట్ మార్చుకుంటుంది. ఆమె కోసం కాఫీ తీసికెళ్ళిన నేను కళ్ళప్పగించి చూస్తూ నిల్చున్నాను. అలా చూడటం నాకు గాని ఆమెకు గాని కొత్తేమి కాదు. ఈ సారి ఎందుకో అకస్మాత్తు గా సరోజ నాకేసి చూసింది. నా చూపులో ఆమెకు

ఏం కన్పించిందోగాని మండిపోయింది.' (పైదే పుట). సరోజలో కామ వాంఛ ఎక్కువైంది Id మళ్ళీ ఉసిగొల్పింది.

ఒకానొక రోజు పిచ్చిగాడిని రమ్మంది 'నన్ను దగ్గరగా రమ్మంది. వెళ్ళాను. ఇంకా దగ్గరగా రమ్మంది. భయం భయంగా వెళ్ళాను. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని నా గుండెలు విపరీతంగా కొట్టుకున్నాయి. మరు క్షణంలో మెరుపులా... సరోజ నన్ను తన మీదికి లాక్కొంది. నా ఎముకులు విరిగిపోయేలా ఆమె తన హృదయానికి హత్తుకుంది. రక్తం కారేలా నా చెంపల్ని కొరికింది. ఊపిరి తీసుకోవటానికి కూడా అవకాశం యివ్వకుండ ఉక్కిరిబిక్కిరి చేసింది. un consciousness లో ఉన్న కామవాంఛ ప్రభలింది. సరోజకు ఆ బలీయమైన కోరికను తట్టుకోలేక బంగళా బయట పడుకున్న పిచ్చిగాడిని లేపింది...పెరట్లో ఒక పాడుబడ్డ గదిలోకి తీసుకెళ్ళింది.

ఇద్దరు ఆ గదిలోకి నడిచారు. ఆ గదిలో ఆ రాత్రి సరోజ తన నిజస్వరూపం చూపించింది. ఎన్నాళ్ళ నుంచో సరోజకు ఆకలవుతుంది. ఆ రోజు నాతో ఆమె ఆకలిని తీర్చుకుంది. నన్ను తినేసింది. ఆ క్షణంలో సరోజ ఒక మనషిలా కన్పించలేదు. కోరికల అగ్నిలో భయంకరంగా మండుతున్న జ్వాల సరోజ. అంతే! ఆ రోజు నుండి ప్రతి అర్ధరాత్రి సరోజా, నేను ఆ గదికి వెళ్ళడం మాములై పోయింది.' (నవీన్ అంపశయ్య 2003, పుట 162)

ఈ విధంగా మనషి అంతశ్చేతనలో ఉండే కామ వాంఛ ఎంతకు దారితీసిందో మనకు అవగతమవుతుంది. ఈ కథలో చివరగా సరోజ తండ్రికి ఈ విషయం తెలిసిపోతుంది. సరోజను చితకబాదుతాడు. పిచ్చిగాడిని కొట్టి ఇంట్లో నుంచి పంపించివేస్తాడు సరోజ కావాలని తప్పుచేసిందిగా కాక, అమె వయస్సు రీత్యా రేగిన కోరికను తీర్చుకున్నట్లుగా భావించాలి. ఈ కథలో యుక్తవయస్సులో సరోజలోను, పిచ్చిగాడిలో ఆలోచనలో భేదం రావడం అనేది కన్పిస్తుంది పిచ్చిగాడికి 19 సంవత్సరాల వయసు రావడంతో కోరిక కల్గడం. అది కూడా సరోజ రెచ్చగొట్టడం వలన లైంగిక సంబంధం ఏర్పడడం అనేది కన్పిస్తుంది వీరిద్దరి పాత్రలు వయస్సు రీత్యా లైంగికంగా చెలరేగిన కోర్కెల వలన తప్పు చేశారని ఈ కథ ద్వారా తెలుస్తుంది

**హరిదాసు :** మల్లాది రామకృష్ణ రాసిన శహన అనే కథలో హరి దాసు పాత్ర ఒక విలక్షణమైన ప్రవృత్తిని కల్గి ఉంటుంది. హరిదాసుకు జంతువులతో రమించాలనే కోరిక ఉంటుంది. దీనికి కారణం

బాల్య దశలో విన్న వినాయక చవితి కథ. అనగా బాల్య దశలో అసహజమైన, అసాధారణమైన లైంగిక కోరిక పుట్టింది. ఈ ప్రవృత్తి గురించి ఫ్రాయిడ్ తన మనోవిశ్లేషణ సిద్ధాంతంలో తెల్పినాడు.

ఈ కథలోని హరిదాసు జంతువులతో రమించాలన్న అసహజమైన కోరికను కల్గి ఉంటాడు. ఇది వాస్తవానికి అతని మానసిక వ్యాధి. ఈ వ్యాధి బారి నుండి తన మరదలు కామాక్షి ఒక చిన్న నాటకమాడుతుంది. ఈ నాటకంలో కాముడుగా వేషం ధరించి జంతువులతో సెక్స్ కోరికలు తీర్చుకోవాలని చూస్తే అవి తంతాయని అతని మరదలు అతనికి అర్థమయ్యేలా చెవుతుంది. జంతువుల ద్వారా కాకుండా స్త్రీల ద్వారా సెక్స్ కోరికలు తీర్చుకోవాలని తన మరదలు సూచిస్తు ంది. ఇలాంటి అసాధారణ సెక్స్ వాంఛల్ని చిత్రించే చాలా కథల్ని రామకృష్ణ శాస్త్రి 1940 లోనే రాశారంటే ఆయనని ఫ్రాయిడ్ ఎంతగా ప్రభావితం చేశాడో అర్థం అవుతుంది.

### 4.4.3 పాత్రలు - అంగవిచ్ఛేదన భ్రాంతి (castration complex) :

తెలుగులో స్త్రీ వాదం పేరుతో చాలా కథలు వెలుగులోకి వచ్చాయి స్త్రీవాదం. అనేది యూరఫ్ లో 19 వ శతాబ్దం నుండే ఒక బలమైన ఉద్యమంగా మారింది. స్త్రీలను పురుషులు అనేక విధాలుగా అణచివేస్తున్నారని స్త్రీలను కేవలం ఒక భోగ వస్తు వుగా పరిగణిస్తున్నారని, తమ సెక్స్ కోరికల్ని తీర్చే సాధనంగా, పిల్లల్ని కనే యంత్రంగా, వంటలు చేసే ఒక వంట మనిషిగా మార్చేశారని స్త్రీ వాదులు ధ్వజమెత్తడం కన్పిస్తు ంది స్త్రీలకు కూడా అన్ని రంగాలల్లోనూ, అన్ని విషయాల్లోనూ, పురుషులతో సమానమైన అవకాశాలుండాలని, పురుషాధిపత్యం నుండి స్త్రీలకు విముక్తి కావాలని స్త్రీ వాదులు ఉద్యమించారు

కొందరు స్త్రీవాదంలో కన్పించే పురుషద్వేషానికి కారణం వాళ్ల పుట్టినప్పటి నుండి ఏర్పడే castration complex కారణమని సిగ్మండ్ ఫ్రాయిడ్ అభిప్రాయపడ్డాడు Castration complex అనగా అంగవిచ్ఛేదన భ్రాంతి. పురుషులకు పురుషాంగం కొట్టొచ్చినట్టుగా కన్పిస్తు ంది అదే స్త్రీలకుండే యోని అలా కన్పించదు. చిన్నప్పుడు స్త్రీ పురుషులు ఒకరినొకరు నగ్నంగా చూసుకుంటారు. అలా చూసుకున్నప్పుడు ఆడపిల్లలకు, మగపిల్లలకున్న పురుషాంగం అంటే శిశ్నం తమకు ఎందుకు లేదన్న సందేహం కల్గుతుంది. తమకు అలాంటి శిశ్నం ఉండే ఉంటుంది. కాని దాన్ని పురుషులే తమకు లేకుండా చేశారు అనగా తమకున్న శిశ్నాన్ని పురుషులే ఖండించి ఉంటారనే స్త్రీలలో ద్వేషం ఏర్పడుతుంది. ఈ భ్రాంతిని ఫ్రాయిడ్ 'castration complex' అన్నాడు.

ఈ భ్రాంతి కారణంగానే స్త్రీలకు పురుషుల మీద వాళ్ళ బాల్యంలోనే ద్వేషం ఏర్పడుతుందంటాడు ఫ్రాయిడ్. ఈ castration complex స్త్రీలలో వుండే పురుష ద్వేషానికి ప్రధాన కారణం అంటాడు ఫ్రాయిడ్. స్త్రీ వాదానికి కారణాలు కూడా ఈ castration complex కారణం అని కొందరు వాదిస్తారు 'ఫ్రాయిడ్ అభిప్రాయం ప్రకారం స్త్రీలకు తాము పురుషుల కన్న తక్కువవారమనే ఆత్మన్యూనతా భావం కలడానికి castration complex కారణం. స్త్రీ వాదాన్ని తమ రచనల్లో బలంగా వినిపించిన వారిలో రంగనాయకమ్మ గారిని ప్రత్యేకంగా చెప్పాలి ఆమె రచనల్లో ముఖ్యంగా ఆమె రచించిన నవల్లోనూ, కథల్లోనూ పురుషుల్లో అనగా భర్తలు దుర్మారంగా అనుక్షణం భార్యాల్ని హింసించే క్రురులుగా కనిపిస్తారు ఇందుకు ఎన్నో కారణాలు వున్నప్పటికి స్త్రీలలో సహజంగా ఏర్పడే castration complex కూడా ఒక ఒకటని ఫ్రాయిడ్ సిద్ధాంతంను నమ్మినవారంటారు.

**విమల :** పెళ్ళానికి ప్రేమ లేఖ అనే కథలో విమల పాత్ర ప్రధానమైంది ఈ పాత్రలో పురుషద్వేషం అంతర్లీనంగా కనిపిస్తుంది భర్త బుచ్చిబాబు తన భార్య తనకు కొన్ని అవసరాలు తీర్చితే చాలు అనుకుంటాడే తప్ప, ఆమెను హృదయ పూర్వకంగా ప్రేమించటం లేదని విమల తెలుసుకుంటుంది. బుచ్చిబాబుకు భార్యపై ప్రేమను కనబరుస్తాడు ఎప్పుడూ తన పక్కనే ఉండాలని భావిస్తాడు విమల స్వేచ్ఛ, స్వాతంత్ర్య వ్యక్తిత్వం వున్న స్త్రీ ఆమెకు ఆత్మాభిమానం ఎక్కువ. భార్యభర్తల మధ్య ఎలాంటి సంబంధం వుండాలో విమలకు తెలుసు. ఒకానొక రోజు విమల పుట్టింటికి వెలుతుంది. ఆమెను త్వరగా రమ్మని భర్త ఉత్తరాల మీద ఉత్తరాలు రాస్తూంటాడు అయితే బుచ్చిబాబు ఏ కారణం చేత భార్యను రప్పించాలి అని ఆలోచిస్తూ ఇంట్లోకి దొంగపిల్లి వచ్చి పాలన్ని త్రాగిపోతుందని హోటల్ తిండి పడటం లేదని ఇలాంటి కారణాలను ప్రస్తావిస్తూ ఉత్తరాలు రాస్తాడు

ఆ ఉత్తరాన్ని చదివిన భార్య విమలకు చిరాకేస్తుంది బుచ్చిబాబును పెళ్ళానికి ప్రేమలేఖ రాయడం చేతకాని దద్దమ్మ అనుకుంటుంది.

అందుచేత విమల, బుచ్చిబాబు దగ్గరకు వెళ్ళదు. ఇలాంటి చవట భర్తతో కాపురం చేయటం కంటే విడాకులు శరణ్యం అనుకుంటుంది ఇంత చిన్న విషయానికే విడాకులు అని ప్లీడర్ గారు తెగ ఆశ్చర్యపడిపోతాడు. కొద్ది రోజుల్లోనే బుచ్చిబాబుకు పెళ్ళామంటే ఇంట్లో చాకిలి చేసే పనిమనిషి కాదని పక్కలో పడుకోనే శారీరక సుఖమిచ్చే సెక్స్ ఆబ్జెక్ట్ కాదనీ అర్థమవుతుంది. ఈ జ్ఞానోదయం

కల్గటంతో అతడు భార్యకు నాలోని ఒక్కొక్క అణువు హృదయమై నిన్ను ప్రేమిస్తోంది నీ మనో మందిరం ముందు నిలబడి ప్రతిదినమూ ప్రతియుగము ప్రార్థిస్తాను అంటూ ఉత్తరం రాశాడు ఈ ఉత్తరం చదవగానే విమల బుచ్చిబాబు దగ్గరకు పరిగెత్తుకుని వస్తుంది

**వనజ :** అబ్బూరి ఛాయదేవి రాసిన 'కర్త కర్మ క్రియ' అనే కథలో వనజకు పురుష ద్వేషం ఉంటుంది. వనజ ఓ ఆఫీసులో పనిచేస్తున్నది ఆ ఆఫీసులో డైరెక్టర్ జనరల్ గా పని చేస్తున్న గౌరీశంకర్ ఆమెను పలు రకాలుగా చిత్ర హింసలకు గురి చేస్తాడు ఆమె ఈ విషయాన్నే గురించి పై ఆఫీసు వాళ్ళకు ఫిర్యాదు చేస్తుంది అయినా అతని మీద ఎలాంటి చర్య తీసుకోరు. గౌరీశంకర్ దగ్గర ఆఫీసు పని మీద వనజ వెళ్ళినప్పుడల్లా ఆమెను వర్ణిస్తుంటాడు చీర బాగుంది ఈ రంగులో మెరిసిపోతున్నావు అంటాడు. తర్వాత ఫైళ్ళు అందిస్తున్నప్పుడు యేదో నెపంతో ఆమె వేళ్ళను తాకడం మొదలెట్టాడు. తర్వాత ఆ గౌరీశంకర్ తనను కాదన్న వనజ మీద పగ పడతాడు. ఆమెకు రావల్సిన ప్రమోషన్ను రాకుండ చేసి ఇంకొకరికిప్పిస్తాడు

ఇలా అనేక విధాలుగా తనను హింసించిన గౌరీశంకర్ ను భరించిన వనజకు ప్రమోషన్ వస్తుంది ఆ విషయం విని వనజను తన గదికి పిలిపించిన గౌరీశంకర్ ఆమెకు కంగ్రాచ్చులేషన్స్ చెప్పినట్టే చెప్పి సారథి అనే మరో ఆఫీసర్ ను తృప్తిపరచి నువ్వీ ప్రమోషన్ తెచ్చుకున్నావు అతనికి బదులుగా నన్ను తృప్తి పరచినా నీకు ప్రమోషన్ ఇచ్చేవాడిని కదా ! అన్నట్టుగా మాట్లడుతాడు. అలా మరోసారి వనజను అవమానించనని గౌరీశంకర్ తృప్తిపడతాడు. కేవలం తను స్త్రీ కావడం వల్లనే ఇన్ని అవమానాలను భరించవలసి వచ్చిందని వనజ బాధపడుతుంది. స్త్రీ విషయంలో కర్త, కర్మ, క్రియ పురుషుడే అనే ధ్వనితో ఈ కథ ముగుస్తుంది

### 4.4.4. పాత్రలు - ఈడిపస్ కాంప్లెక్స్

**కొడుకు:** నవీన్ రచించిన 'కసి' కథలో ఒక యువకిడికి తండ్రి మీద ఏర్పడే కసి చిత్రితమైంది. ఆ యువకుడికి తల్లంటే గొప్ప ప్రేమ, తండ్రంటే గొప్ప ద్వేషం ఏర్పడ్తాయి తన తండ్రి కుటుంబాన్ని నాశనం చేస్తున్నాడని తల్లిని కొడుతున్నాడని, తల్లిపైన ప్రేమతో తండ్రి పై కసి పెంచుకుంటాడు కొడుకు. ఇక్కడ తల్లికొడుకుల బంధం గాఢమైనదిగా చెప్పవచ్చు దీనిని మానసిక పరిభాషలో ఈడిపస్ కాంప్లెక్స్ కు గురైనాడని చెప్పవచ్చు. మన పురాణాలలో చూసినట్లైతే మనకు తండ్రి

మాటను అనుసరించి తల్లిని చంపుతాడు పరశురాముడు. ఈ కథలో మాత్రం తండ్రి, తల్లిని హింసించే ధోరణి సహించలేక తండ్రిని చంపాలనుకుంటాడు కొడుకు. "నా చిన్నప్పుడు చాలా సార్లు అమ్మ నన్ను దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకుంటూ గంటలు గంటలు యేడ్చేది. అమ్మ అలా యేడుస్తున్నప్పుడు నేనూ యేడ్చేవాడిని. ఆంత చిన్నప్పుడు కూడా అమ్మ యేడ్పుకి కారణం ఎవరో నాకు తెలిసింది. అమ్మ ఏడ్పుకు కారణం నాన్న అని నా చిన్న వయసులోనే గుర్తించాను ఎందుకో నాన్న దుష్టుడు, కౄరుడు. నాకు, అమ్మకు శత్రువనే అభిప్రాయం నాలో అప్పుడే స్థిరపడింది. ఆనాడే నిర్ణయించుకున్నాను, నాన్న బారి నుండి అమ్మను రక్షించి, అమ్మను సంతోషపరచాలని." (నవీన్ అంపశయ్య, 2003, పుట 57)

బాల్యంలో అనుభవించిన ద్వేషం, అసూయల వల్లే తండ్రిని చంపాలనే కోరిక కల్గింది. తల్లిని రక్షించాలనే అభిమానం రెట్టింపయ్యింది. అబ్బాయిలు తల్లిని ప్రేమించి, తండ్రిని ద్వేషించడం. అమ్మాయిల విషయంలో తండ్రిని ప్రేమించి తల్లిని ద్వేషించడం బాల్యంలో సహజ పరిణామమే అని ప్రతిపాదించాడు ఫ్రాయిడ్. చివరకతడు తండ్రిని చంపెయ్యాలని నిర్ణయించుకుంటాడు. ఈ కసి కథలో నవీన్ ఫ్రాయిడ్ ముఖ్యసిద్ధాంతాల్లో ఈడిపస్ భ్రాంతి ని చిత్రించాడు.

**కథానాయకుడు రచయిత (ఘోష) :** కాశీభట్ల వేణుగోపాల్ ఇటీవలనే రచించిన కథ 'ఘోష'లో పురుషుల అంతశ్చేతన ఉండే ఇన్ సెస్ట్ అనే ప్రవృత్తిని చిత్రించాడు. ఇన్ సెస్ట్ అంటే ఒకే కుటుంబంలోని వ్యక్తులతో - అంటే అక్కా చెల్లెళ్ళు, కూతుళ్ళు మొదలైన వాళ్ళతో సెక్స్ సంబంధాలు పెట్టుకోవాలనే కోరిక. మనిషి అనాగరికుడుగా, ఆటవికుడుగా అడవుల్లో తిరుగుతున్న రోజుల్లో సెక్స్ సంబంధాలు పెట్టుకోవడానికి వావివరసల ప్రసక్తి ఉండేది కాదు. -మనిషి నాగరికుడిగా మారటం కుటుంబాలు ఏర్పడడం, వివాహాలు చేసుకోవడం, మొదలైనవి ఏర్పడటంతో సెక్స్ సంబంధాలకు వావివరసల్ని సమాజం ఏర్పరిచింది. స్వంత అక్కా చెల్లెళ్ళతో, కూతుళ్ళతో, తల్లులతో సెక్స్ సంబంధాలను సమాజం నిషేధిస్తుంది అలాంటి సంబంధాలు అనైతికం అని ప్రకటించింది. అయినా ఒకప్పటి వావివరసలు లేని సెక్స్ సంబంధాలు మనషుల సామూహిక అంతశ్చేతనలో ఇంకా అణచబడి వున్నాయి. అవి అప్పుడప్పుడు బయటపడుతుంటాయి. ఇలాంటి సంబంధాలనే 'ఇన్ సిస్ట్' అనే, ఈడిపస్ కాంప్లెక్స్ అనీ ఫ్రాయిడ్ విశ్లేషించాడు.

ఈ కథలో కథానయకుడు ఫ్రీ మారిటల్ సెక్స్ కు గురైనవాడు. తన చదువుకుంటున్నరోజులలో ఏంతో మంది అమ్మాయితలతో సెక్స్ సుఖాన్ని అనుభవిస్తాడు అయితే అదే కాలిఎజిలో చదివే

సుభద్రతో నేహం ఏర్పడుతుంది. పెళ్ళి కూడా చేసుకోవాలనుకుంటారు. కాని ఇరువురి మధ్య సఖ్యత కుదరకపోవడంతో విడిపోతారు. విడిపోయే ముందు రోజు సుభద్రతో లైంగిక సుఖాన్ని పొందుతాడు.

కొద్ది కాలం తర్వాత కన్యకుమారిలో తన ప్రియురాలు సుభద్ర అకస్మత్తు గా కన్పిస్తు ంది ఆమెతో పాటు తన భర్త కూతురు ప్రియ కూడా.. వారిని చూసి ఆశ్చర్యపోతాడు. అంతలో తెరుకొని సుభద్రతో తన జ్ఞాపకాలను నెమరువెసుకుంటాడు. ప్రియ యుక్తవయస్సమ్మాయి హలో అంకుల్ అంటు ప్రియ తన దగ్గరికి రాగానే తనలో ఏ మూలనో దాగి వున్న లైంగిక భావాలు ఒక్కసారిగా బుసలు కొడతాయి. అనగా libido తననుప్రేరెపిస్తు ందన్న మాట.

"వద్దు వద్దు వద్దూ మృగాన్ని రేకిత్తించవద్దూ.

హాహ్హాహా..నిజంగా ఏమైనా చేసేసాననుకో..

దబీస్ట్ టుక్ ద చాలెంజ్..

కమాంకుల్ అక్కడ హాయిగా మాట్లాడుకుందాం.

కాటన్ టీషర్టులోంచి పొడుచుకొచ్చి సవాల్ విసురుతున్న స్త్రైణం.." (వేణు గోపాల్ కాశీభట్ల 2007, పుట 79) అంతలో సుభద్ర వచ్చి ప్రియను తీసుకెళ్ళుతుంది. ఒకసారి అందరు కలసి బోటు షికారుకని వెళ్ళారు.. లాంచి ఎక్కిన తర్వాత ప్రియ తను నించున్నారు. "సముద్రం పోటు మీదుంది. ఒక్కసారిగా లాంచిని కుదిపి వూపిందో పెద్ద అల. ప్రియ ఒక్కకేరింతతో నన్ను నిలెవెల్లా కావలించుకుంది పడిపోతానేమోనని" సుభద్ర ఈ దృశ్యాన్ని గమనించింది. ఒకనొక రాత్రి మన కథానాయకుడి వద్దకు వెళ్ళి అనేక విషయాలపై చర్చ చేస్తా రు ప్రియ విషయం కూడా చెబుతుంది. "ఈ రోజు లాంచిలో ప్రియ నిన్ను కౌగిలించుకున్నప్పుడు నిన్ను చూశాను.. అప్పుడు నీ మొహంలో కలగిన భావవేశాన్ని చూశాను.నీలో కామోద్రేకం కల్గింది. నిజానికి నువ్వు ప్రియని కావలించుకోవల్సిందే కాని ఆ భావనతో కాదు... ప్రతి తండ్రీ తన కన్న కూతుర్ని జీవితంలో ఒక్కసారైనా నిండైన ఆప్యాయతతో కౌగిలించుకోవాలి." (వేణు గోపాల్ కాశీభట్ల 2007, పుట 83) సుభద్ర కన్నీళ్ళ పర్యంతమవుతుంది.. ప్రియ ..ప్రియ ..యూమీన్ షియిజ్ మై... చివరికి తన కూతురే అని తెలుసుకుంటాడు కథానాయకుడు. తెలుసుకోని తన అంతర బాహ్యా ప్రపంచంలో ఘోష విలపిస్తు నే వుంటుంది.

**కనకయ్య, శారదాంబ** : చలం రాసిన 'దోషగుణం' అనే కథలో ప్రధానపాత్రలు శారదాంబ, కనకయ్య. శారదాంబకూ, తన కొడుకుతో సమానమైన కనకయ్యకూ మధ్య గల సంబంధాన్ని గూర్చి ఈ కథలో చర్చించడమైనది. శారదాంబ ఆ ఊరికి దేవత. అందం, హోదా తన సొంతం. కనకయ్య దూరపు చుట్టం. శారదాంబ ఇంట్లో ఉంటూ చదువుకుంటుండేవాడు. హఠాత్తుగా కనకయ్యకు జ్వరం వచ్చేస్తుంది అతను అదే పనిగా శారాదాంబగారు అని పలవరిస్తుంటాడు దీనిని బట్టి మనస్తత్వ శాస్త్రంలో ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సిద్దాంతం 'ఈడిపస్ కాంప్లెక్సు' (oedipus complex) గా చెప్పవచ్చు. ఇతని సిద్ధాంతం ప్రకారం అబ్బాయికి మొదటి ప్రేయసి తల్లే.

ఒకరిపై ఒకరికి ఉన్న వాత్సల్యం, గాఢమైన సంబంధం వలన కనకయ్యకు హఠాత్తుగా జ్వరం వచ్చి ఉంటుందని చెప్పవచ్చు. అంతేకాకుండా లైంగిక వాంఛ(sexual feeling) అనేది ఉండటం, అది తీరకపోవడంతోనే కనకయ్య వ్యాధిగ్రాస్తుడైనట్టుగా కూడా అవగతమవుతుంది కనకయ్య ఇలా కలవరిస్తుంటాడు. 'శారాదాంబగారూ, నాకు తెలీదండీ, నన్నొదక్కండీ. నాది అట్లాంటి బుద్ధి కాదండీ...ఎంత పతివ్రతకైనా ఏదో నిమిషాన ఏ పొరపాటు బుద్ధి పుడుతుందో చెప్పలేము.(చలం 2004,పుట 15,14). ఈ వాక్యాల ద్వారా కనకయ్య శారాదాంబపై ఎంతో గాఢమైన కోరికను కల్గి ఉన్నాడని అర్థమవుతుంది.

అంతేకాకుండా ఈ కథలో కార్ల్ గుస్టావ్ యూంగ్ ప్రతిపాదించిన సిద్ధాంతం (collective unconciousness) సాముహిక అచేతనం, ఇందులో ఒక భాగం ఆర్చిటైపులు. ఈ సిద్ధాంతం ప్రధానంగా జాతికి సంబంధించిన అనుభవాలు, మూఢనమ్మకాలు, విశ్వాసాల గూర్చి పేర్కొంటుంది. అనగా ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా సంక్రమించే భావాలు. అటువంటి భావాలతో కూడిన సన్నివేశం ఈ కథలో కన్పిస్తుంది

కనకయ్యకు హఠాత్తుగా జ్వరం రావడంతో ఇంగ్లిషు వైద్యుడు సాయబు వద్దకు తీసుకెళతారు. మందులిప్పిస్తారు కానీ ఏ మాత్రం తగ్గదు. తర్వాత రోజు మతి తప్పుతుంది. అంతలో 'ఆ రాత్రి భయపడి అందరూ ఆయుర్వేద వైద్యుడు గోపయ్యగారిని పిలిచారు. ఆయన రోగి నాడి చూడగానే ఆ జ్వరం దోషగుణమన్నాడు. దానికి ఒకటే చికిత్స. ఏ స్త్రీ సంపర్కం సమయంలో దోష గుణం తగిలిందో ఆ స్త్రీ తొడలో రక్తం తీసి దాంతో కలికంచేసి రోగి కంట్లో పెట్టాలి'(చలం 2004

,పుట 11,12)....ఇలా చెప్పడం అనేది మూఢవిశ్వాసాన్ని తెలుపుతుంది. కాని చివరికి ఆ స్త్రీ అయిన శారదాంబ రక్తాన్ని తెచ్చి కలికం చేస్తారు వారం రోజుల తర్వాత కనకయ్య చక్కగా తయారవుతాడు.

ఇక్కడ దోషగుణం అనగా తల్లీ, కోడుకుల మధ్య సంబంధమే దోషగుణంగా ఈ కథలో అంతర్గతంగా చెప్పే విషయం. 'శారదాంబగారు రెండు సార్లు వోచ్చి కనకయ్యని చూసి, ఏడ్చి వెళ్ళారు. వాళ్ళ ఇంట్లో నవరాత్రి ఉత్సవాలూ, ఎడతెగని బ్రాహ్మణ సంతర్పణలూ విధిగా జరిపి తీరనక్కర్లేకపోతే ఆమె కనకయ్య దగ్గరే కూచుని వుండేదేమో అస్తమానము అనిపించింది. ఆమె విచారాన్ని చూసి ఆమె హృదయం ఎంత కరుణాపూరితమా అని ఆశ్చర్యపడ్డారు.' (చలం 2004, పుట 13) ఈ విధంగా శారదాంబకు కూడా కనకయ్య పై ప్రగాఢమైన వాంఛ వుందనే విషయం తెలుస్తుంది

### 4.4.5. పాత్రలు - ఆత్మన్యూనత భావం (Inferiority complex)

ఆత్మన్యూనత భావం అనగా అవాస్తవిక లేదా ఊహాజనిత లోపం వల్ల ఇతరుల కంటే తక్కువగా అంచనా వేసుకోని తన్ను తానే కించపరుచుకోవడం. ఆధిక్యత భావం అనగా ఆడ్లర్ ప్రకారం వ్యక్తి చేసే ముఖ్యమైన పెనుగులాట. ఆధిక్యాన్ని సాధించడంలో అపజయం పొందితే అది న్యూనతా భావాన్ని కలిగించవచ్చు. పై వాటి గురించిన వివరాలను చాలా విపులంగా సిద్ధాంత పరిచయంలో చర్చించాను. ఆత్మన్యూనత నుండి ఆధిక్యత కోసం, ఆధిక్యత నుండి ఆత్మన్యూనతకు మనషి ఏ విధంగా ప్రాకులాడి చివరకు ఏమయ్యారో కొన్ని కథలలో మనం యిప్పుడు గమనిద్దాం.

**గురవయ్య :** ఫ్రాయిడ్ ప్రభావం నవీన్ రచించిన మరో కథ 'హత్య'లో కూడా కన్పిస్తుంది గురవయ్య అనే ఓ అసమర్థుడైన గుమస్తా తనతో పని చేయించాలని ప్రయత్నించిన అతని ఆఫీసర్ మీద విపరీతమైన ద్వేషాన్ని పెంచుకుంటాడు. ఈ గురవయ్యలో తీవ్రమైన ఆత్మన్యూనతా భ్రాంతి(inferiority complex) కూడా ఉంది. గురవయ్య తన ఆఫీసర్ మీద పగతీర్చుకోవాలనుకుంటాడు. మామూలు పద్ధతుల్లో అతడా పని చెయ్యలేదడు. అప్పుడతడు మరో

పద్ధతిని అనుసరిస్తా డు గురవయ్య తన ఆఫీసర్ బొమ్మనొక దాన్ని తయారు చేసి దానికి సూదులను గుచ్చుతూ తన ఆఫిసర్నే సూదులతో గుచ్చి శిక్షిస్తు న్నట్టుగా ఆనందపడిపోతాడు. ఆ బొమ్మ అతని దృష్టిలో వాళ్ళ ఆఫీసర్ -చనిపోయాడని భావించి ఆ బొమ్మకు అతడు అంత్యక్రియలు జరుపుతాడు. ఆఫీసర్ నిజంగానే చనిపోయాడని తన పగ తీరిందని అతడారాత్రి హాయిగా నిద్రపోతాడు. మర్నాడతడు ఆఫీసుకు వెళ్ళగానే వాళ్ళ ఆఫీసర్ నిజంగానే చనిపోయాడని తెలుస్తు ంది ఆఫిసర్ ని తనే హత్య చేశానని ఫీలవుతాడు. అతనిలో తీవ్రమైన అపరాధ భావం చెలరేగుతుంది. ఆ అపరాధ భావన తో అతడు ఆత్మహత్య చేసుకొని చనిపోతాడు.

మనిషిలో ఏర్పడే అపరాధ భావనకు అద్భుతమైన కథా రూపమే నవీన్ రచించిన ఈ 'హత్య' అనే కథ. ఫ్రాయిడ్ మనో విశ్లేషణలో ఒక వ్యక్తి అంతరంగంలో స్థిరపడే 'అపరాద భావన' ఆ వ్యక్తిని ఎలా కృంగదీస్తు ందో విశ్లేషించాడు. మనిషిలోని అపరాధ భావనను గొప్పగా చిత్రించిన నవల 'డోస్టరిస్కీ' అన్న రష్యన్ రచయిత రచించిన 'క్రైమ్ అండ్ పనిష్మెంట్' అని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు.

**సూరయ్య :** 1939 - 1943 లో రాసిన 'ధర్మ వడ్డీ' గొప్ప కథగా చెప్పవచ్చు. ఈ కథలో ఆడ్లర్ సిద్ధాంతం ప్రకారం ప్రతి వ్యక్తి ఆధిక్యత కోసం ప్రాకులాడతాడు. అది నెరవేరనప్పుడు ఆత్మ న్యూనతకు దారి తీస్తు ంది దాని వల్ల మనషి న్యూనత నుండి ఆధిక్యత వైపు అన్వేషిస్తా డు అది వీలు కానప్పుడు వ్యాధిగ్రస్తు డవుతాడు అటువంటి మానసిక అపసవ్యత సూరయ్యలో ఏర్పడుతుంది.

మంచి పేరుకు మారు పేరు సహృదయుడు గల సూరయ్య తండ్రి దాన ధర్మాలు చేసి ఔదార్యం ప్రకటించి తన కళ్ళముందే దివాలా తీసి చనిపోవటం కొడుకు సూరయ్య మీద వ్యతిరేక ప్రభావం పడింది. ఈ దారుణంలో తన మూర్తిమత్వంలో కనపడని గాయాల పాలు చేస్తు ంది వాటిలో తండ్రి నుండి వంచనకు గురి కావడం కూడా ప్రధానం. ఏ ఆదర్శాల వలన తాను తండ్రి నుండి తీరస్కారానికి గురయ్యాడో వాటిని తాను వ్యతిరేకంగా వుండాలన్న నిర్ణయానికి వచ్చాడు.

ఫ్రాయిడ్ చెప్పిన అచేతన (Unconsiouness) యిప్పుడు పురి విప్పింది. తన తండ్రి నుండి ఏర్పడిన అణచివేత అచేతనలో దాగి వుంది. ఏ ప్రజలకైతే దాన ధర్మాలు చేసి దివాలా తీసి మరణించాడో ఆ సంఘంపై తన ద్వేషాన్ని పెంచుకుంటాడు. తనకు ఆవూరి సంఘానికి మధ్యన ఘర్షన ఏర్పడినట్లుగా భావించి వడ్డీవ్యాపారం ద్వారా ఆ సంఘర్షనలో పై చేయి

సాధించాలనుకుంటాడు సూరయ్య. ఇది ఒకరకంగా ఆధిక్యత వైపు మార్గాన్ని వేతుకుతున్నట్టుగా అవగతమౌతుంది.

అంతేకాకుండా బాకీదార్ల నుండి అష్టకష్టాలు పెట్టి డబ్బు వసూలు చేసి కసి తీర్చుకొని సంతృప్తిని పొందేవాడు..కాని అనుకోకుండా ఈ జీవన శైలి (Life style)కి విఘాతం ఏర్పడుతుంది. చంద్రయ్య అనే బాకీదారు సూరయ్యను ఎదిరించి దమ్మిడివ్వను అని తెగేసి చెప్పడం, తన మనుషులతో బాగా కొట్టించడం, అప్పు ఎగ్గొట్టేస్తా డేమోనని ఒకరకమైన భయం వలన సూరయ్య అహం దెబ్బ తిని ఆత్మన్యూనత (Inferiority complex)కు దారి తీస్తుంది అది కాస్త పిచ్చి ముదిరి పిచ్చివాడిగా మారి రాళ్ళను డబ్బులుగా భావించి, వాటితోనే వడ్డీ వ్యాపారం చేస్తూ తన అహాన్ని సంతృప్తి పరుస్తూ ఉంటాడు. డబ్బు మీద వున్న కోరిక లేదా ప్రేమ పిచ్చివాడిగా చేసింది. సమగ్ర వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని అందుకే న్యూనత అనేది సమపాళ్ళలో వున్నప్పుడే మనషి చక్కగా జీవించగల్గుతాడు అనే సందేశాన్ని యిచ్చారు రచయిత గోపిచంద్.

**తండ్రి** : తండ్రి కథలో తండ్రి పాత్ర గురించి చూద్దాం. గోపిచంద్ రాసిన మరో కథ తండ్రి. ఈ కథలో ఆడ్లర్ ప్రకారం ప్రతి మనషి ఆధిక్యత (Superiority)ను సాధించాలనుకుంటాడు. అలా కాని పక్షంలో మనషి ఆత్మహత్య చేసుకుంటాడు. మొదటగా ఆత్మన్యూనత (inferiority complex) కు లోనై తర్వాత ఆధిక్యత (Superiority comlex) భావాన్ని సాధించిన అహాన్ని తృప్తి పరుచుకుంటాడు తండ్రి. ఎరుకుల స్త్రి కూతురును తన బిడ్డ కొట్టిందన్న ఫిర్యాదు ఆధారంగా వాస్తవాస్తవాలను తెలుసుకోకుండా తండ్రి బిడ్డను ఎరుక స్త్రి సమక్షంలో కొడుతాడు. తన తప్పులేకున్న ఈ విధంగా దంచాడని భయభ్రాంతులకు గురై జ్వరపీడితురాలవుతుంది. తనకన్న తక్కువ స్థాయికి చెందిన ఎరుకుల స్త్రీ ముందు దండించడంతో వల్ల తండ్రి ఆధిక్యతా భావం (Superiority Comlex) వ్యక్తమయ్యి ఇగో (Ego)ను సంతృప్తి పరుచుకుంటాడు.

**నారాయణ** : త్రిపుర రాసిన 'కనిపించని ద్వారం' అనే కథలో నారాయణ ఆత్మాన్యూనత భ్రాంతి (Infeorioty complex) గురౌతాడు. ఈ ఆత్మన్యూనత భ్రాంతి ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ ప్రతిపాదించాడు. ఈ భ్రాంతి అనేది బాల్య దశలోనే ఏర్పడుతుందని, వయసు వచ్చిన తరువాత అదే అసాధరణ ప్రవర్తనకు కారణమవుతుందని ఈ సిద్ధాంతం చెబుతుంది.

మానవ ప్రవర్తన తీర్చిదిద్దడంలో పరిసరాల ప్రభావం, ముఖ్యంగా బాల్య దశలో కుటుంబ వాతవరణ ప్రభావం చాలా బలియమైందని ఆడ్లర్ సిద్ధాంతికరిచాడు. అయితే, అనంతర జీవితంలో ఏదైన తీవ్రమైన సంఘటన సంభవించి బాల్య దశలోని పరిస్థితిని గుర్తు కుతెచ్చి దాని స్వరూపాన్ని స్పష్టంగా గ్రహించడం వల్ల ఆత్మ న్యూనత భ్రాంతిలోంచి వెలువడవచ్చునని కూడా సూచించారు. ఈ కథలో నారాయణ ఈ సిద్ధాంతం ప్రతిపాదిక మీదనే సృజించిన పాత్రగా చెప్పవచ్చు.

నారయణకు బాల్యంలో కుటుంబ ప్రభావం ఉందని చెప్పవచ్చు. దానితో తనకు తాను హింసించుకునే ప్రవృత్తికి లోనయ్యాడని చెప్పవచ్చు. దీనినే మనస్తత్త్వ పరిభాషలో స్వపీడనం (Masochinisum) అంటారు. అదే సమయంలో తన తల్లి మరణానికి కారకుడైన తండ్రిపై ద్వేషం 'అమ్మని అలా దేవుడి పూజ మందిరంలో చూపినందుకు, ఆ ద్వేషం తెలుస్తు నే ఉంది నాకు.' (త్రిపుర 1999, పుట 102).

అంతేకాకుండ ఈ అశాంతిలోనే తాను ఇంటి నుంచి పారిపోయి అనేక రకాల బాధలకు, గాధలకు గురి అయ్యాడు. అలా నారయణ దేశదిమ్మరిగా తిరిగినాడు ఇంటికి చేరి 37 సంవత్సరాల తండ్రి ఆస్తి కాపాడలేనెమో నన్న భావనకు గురై తనకు తానుగా తక్కువగా భావించుకుని ఆత్మన్యూనత భ్రాంతికి లోనవుతాడు. అనంతరం జీవితంలో తీవ్రమైన సంఘటనలు సంభవించడం అది బాల్య దశలో జరిగిన సంఘటనకు స్మరించుకోవడం.

తండ్రిలా సమాజంలో Adujust కాలేకపోవడం, సుఖ భోగాలు అనుభవించగల శక్తి లేకపోయింది. "గదిలో దీపాల్ని ఒకటీ ఒకటీ ఆర్పడం మొదలు పెట్టాను. బెడ్ సైడ్ స్టూల్ ప్రక్కన మాత్రం దీపం ఉంది. దాని మీద పుస్తకం ఉంది. బరువుగా, చాల రోజుల నుంచి మెల్ల మెల్లగా తెలివిగా చదవబడుతూ ఉన్నట్లు. ఆ స్టూల్ పక్కన యింగో చిన్న స్టూల్ దాని మీద ఒక బాక్స్ ఆఫ్ సిగార్స్ చేతిలోకి తీసుకున్నాను. హవనా మేజర్స్ తేలివిగా ఉంది. పెట్టె మెల్లగా తెలివిగా తేలికగా ఉంది. పెట్టె మెల్లగా మూత పైకెత్తా న్ను పలచటి నీలి కాగితం కింద రెండు సెగార్స్ మాత్రం ఉన్నాయి. ఒకటి దాని జాగాలో రెండోది అడ్డంగా, అడ్డుగా ఉన్నదానికి సెల్లో ఫెన్ కవర్ లేదు. అప్పుడూ తివాసీ మీద నిలబడి, నేను వెక్కి, వెక్కి ఏడ్చాను" (త్రిపుర 1999. పుట 103) ఒక చుట్ట నారాయణతండ్రి ప్రవృత్తికి అనగా తన తండ్రి సంపాదించిన ఆస్తిని సుఖాలను అనుభవించారు. మరొక చుట్ట నారయణ ప్రవృత్తి, అనగా తండ్రీ సంపాదించిన ఆస్తిని సుఖాలను అనుభవించలేకపోయారు.

మానవ విలువలను సాధించుకోగల సత్తా లేక పోవడమే ఆత్మన్యూనత భ్రాంతి దారి తీసి చివరికి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. చనిపోయే ముందు "ఇది దృఢ నిశ్చయమా నారయణ? అద్దంలోకి నారాయణ జుత్తు..ఊగింది అవునూ అంటూ నారాయణ నవ్వేడు.

అద్దంలో

పద పద పద అన్నాడు. నారాయణ.

జోళ్ళు తొడుక్కో అన్నారు.

స్టుపిడ్ జోళ్ళు తొడుక్కునే ఉన్నాను.

పాలిష్..

నారాయణ నవ్వి యివాళ జోళ్ళకి పాలిష్ ఏమిటోయ్ అన్నాడు.

కాదు. చెయ్యాలి పాలిష్.... అంటూ చైతన్య స్రవంతి విధానంలో తన ఆలోచనల పరంపర కొనసాగుతుంది. ఇలా మనషి తనకు తానుగా భ్రాంతికి గురైతే అది ఏ విధంగా మార్చలేననే భావనకు గురైతే ఆ ప్రవృత్తి ఎక్కువై ప్రేరణ కు లోనై అది తట్టుకోలేక ఆత్మహత్యచేసుకోవడం కన్పిస్తు ంది నారాయణ విషయంలో కూడా జరిగిందదే...

**సీతాపతి :** దేవరకొండ బాల గంగధర్ తిలక్ రాసిన ఈ కథలో సీతాపతి కథానాయకుడు. ఇతను జరగని విషయాలను జరుగుతున్నాయనే భావనకు లోనవుతాడు. ఇదే ప్రేరణకు దారి తీసి ఆత్మన్యూనత భ్రాంతి (Infiority complex) కి లోనవుతాడు.

ఈ కథలో సీతాపతి ఆత్మన్యూనత భ్రాంతికి గురవ్వటానికి కారణం బాల్య దశలోని సంఘటనలు వయసులో వచ్చిన తరువాత అదే సాధరణ ప్రవర్తనకు దారి తీసిందని చెప్పవచ్చు. అదేమిటో చూద్దాం. "పట్ట భద్రుడై ఆస్తిలేక ఉద్యోగం లేక నా అన్నవాళ్ళు లేక (పెంచిన మేనమామ తప్పించి) వున్న తనని చూసి వరించి వలచి పెళ్ళి చేసుకుంది పద్మ. పాతిక ఎకరాల ఆస్తితో పెద్ద మేడతో వచ్చింది. ఇదిగాక యింకో ముప్పై వేలు ఆమె పేర బ్యాంకులో వున్నాయి. తను అనుభవించే డబ్బూ తిండీ పద్మవి ఎప్పుడైనా తనని నీచంగా, లోకువగా చూస్తు ందేమో తన

నిరుద్యోగాన్ని హేళన చెస్తుందేమో !" (బాల గంగాధర్ తిలక్ దేవరకొండ 2009, పుట 109) ఇలా తనను తానుగా భావించుకుంటాడు.

నిజానికి పద్మ, సీతాపతిని ఆరాధ్య దైవంగాను, భర్తయే సర్వస్వంగా అనుకుంటుంది. అయితే పద్మ భర్తను ఏ పని చేయనివ్వదు. తన యిష్టాయిష్టాలను గౌరవించదు. చివరికి ఈ ఇంట్లో బొచ్చు కుక్కకున్న స్థానం కూడా లేదని మదనపడతాడు. ఈ సంఘర్షణతో తన మనసులోని అలజడిని ఈ విధంగా ప్రకటిస్తా డు 'పెళ్ళాన్ని చంపెయ్యాలి.

బొచ్చు కుక్కని చంపెయ్యాలి.

పోస్టుమాన్ ని చంపెయ్యాలి.

డాక్టర్ని చంపెయ్యాలి.

పక్కింట్లో వాళ్ళబ్బాయిని చంపెయ్యాలి.' (బాల గంగాధర్ తిలక్ దేవరకొండ 2009, పుట 107) ఇక్కడ పెళ్ళాన్ని చంపెయ్యాలి అన్నదాంట్లో తన కసిని ప్రకటిస్తు న్నా డు.తన యిష్టాయిష్టాలకు స్థానం యివ్వడం లేదని తన కసి కుక్కకున్న స్థానం తనకు లేదని ఎప్పుడు కూడా. తన పేర ఉత్తరం రాలేదని హేళన చేసి మాట్లాడే పోస్టుమాన్, రవి అనే పక్కింటి అబ్బాయి కూడా వెటకారంగా మాట్లడటం, డాక్టర్ తనను ఒక చట్రంలో బిగించి స్వేచ్ఛను హరింప చేస్తు న్నారని కసిని పెంచుకోని ఏమి చేయలేని నిస్సహాయతతో వాళ్ళందరిని చంపెయ్యాలనుకుంటాడు.

ఆడ్లర్ ప్రకారం ప్రతి మనషి ఆత్మన్యూనత నుండి ఆధిక్యత కోసం ప్రాకులాడుతాడు. సీతాపతి విషయంలో కూడా ఇదే జరిగింది. 'ఒక రోజున దెబ్బలాడి తన ఉనికి స్థిరపరచుకోవాలనుకున్నాడు. క్లబ్బు నుండి ఆలస్యంగా రావాలనే వచ్చి, వక్కపొడి నముల్తూ మంచం మీద పత్రికను తిరగేస్తూ కులాసాగా కనపడిన భార్యని చూశాడు... నేను రాకుండా అన్నం తినేసి కూర్చున్నావు. నేనంటే కొంచెమైనా విలువ వుందా నీకు? ఈ యిల్లు నీది. భూమి నీది... నేనెవణ్ణి వుత్తి బానిసని వెధవని. నాకొక గౌరవమూ గొప్పా యీ యింట్లో...' అంటూ కస్సు బుస్సు లాడుతాడు. అంతలో పద్మ ఈ విధంగా 'ఎవరు చెప్పారండీ మీకు. ఈ వేళ శనివారం నేం భోం చెయ్యనని మీకు తెలుసుగా?' అతని ప్లానంత వృధా అయిపోయింది. ఇలా ఆధిక్యత కోసం

పరితపిస్తా డు కాని తనను న్యూనత వెంటాడుతుంది. అంతటితో ఆగకుండ ఆధిక్యత కోసం మళ్ళీ ప్రయత్నిస్తా డు

తన స్వశక్తితో జీవించాలని తన బాల్య మిత్రుడైన రామకోటి వద్దకు వెళ్ళడానికి నిర్ణయించు కుంటాడు. ఆ వూర్లో ట్యూషన్ లు చెప్పుకోని బతుకుదామని భావించి పద్మతో క్లబ్బుకు వెళ్తొస్తా నంటూ అట్నుంచి అటుగా ఆ వూరికి వెళ్ళిపోతాడు. ఆ వూరికి చేరుకోగానే రామకోటి ఆ వూళ్ళో నుండి వెళ్ళిపోయాడని తెలిసే సరికి నెత్తిమీద పిడుగు పడ్డట్టయింది. ఇదే క్రమంలో తనకు మరోసారి భంగపాటు తప్పనది కాదు... ఈ మానసిక సంఘర్షణతో జ్వరం వస్తు ంది చివరికి భార్య పద్మ సహాయంతో బతకగలుగుతాడు. ఇలా సీతాపతి ఒక మానసిక సంఘర్షణ నుండి తప్పించుకోలేకపోయాడని తెలుస్తు ంది

**సింహాచలం :** పెద్దిభొట్ల రామయ్య రాసిన ముసురు అనే కథలో సింహాచలం అనే పాత్ర ఆత్మన్యూనత భావంలో ఒకటైన సెల్ఫ్ పిటీ అనగా తమ మీద తాము జాలిపడే మనస్తత్త్వం కలవాడు.

సింహాచలం మంచితనానికి మారు పేరు. ఇతని భార్య ఇతన్ని వదిలేసి వెళ్ళిపోయింది. అప్పటి నుండి తాను అందరికి సహాయం చేసేవాడు. తమిళనాడు నుండి వచ్చిన ఒక ప్రేమ జంటను చేరదీస్తా డు వారికి ఉద్యోగవకాశం కల్పిస్తా డు ప్రేమ జంట పెరినాయకి, సింగారవేలు చక్కనైన జీవనం గడుపుతుంటారు. అయితే సింగారవేలు ఉద్యోగం పోతుంది. అనేక రాత్రులు పస్తు లుంటారు చివరికి సింగారవేలు పందెం కాసి విజయం సాధిస్తా డు పందెంలో తాగిన కిరసనాయిలు వికటించి మరణిస్తా డు తన భార్య పెరినాయకి విధవరాలవుతుంది. ఆమెను సింహాచలం ఆదుకుంటాడు. కాని ఆ వూరి వాళ్ళు ఆమెను లొంగదీసుకున్నాడని ప్రచారం చేస్తా రు దీనితో సింహాచలం సెల్ప్ పిటీకి గురవుతాడు.

చివరికి ఆ వూళ్ళో వాళ్ళు వాస్తవాన్ని తెలుసుకొని తన మీద ఒక ముసురు తొలిగిపోయిందని సింహాచలం భావిస్తా డు

**జోగినాథం :** పెద్దిభొట్ల రామయ్య మరొక గొప్ప కథ నీళ్ళు. జోగినాథ్ లో మరొక అంశం కన్పిస్తు ంది అది ఆత్మన్యూనత భ్రాంతి. తన ఆఫీసులో పని చేస్తు న్న వాళ్ళంతా తననో వెర్రివాడి కింద జమ కడుతున్నారేమోనని అనుకుంటాడు. ఎప్పుడు నీళ్ళ దగ్గరకెళ్ళుతున్న తనను చూసి

నవ్వుకుంటున్నారేమోనని భావించుకుంటాడు. అతనికి ఆ ఆఫీసులో పని చేస్తున్న లేడి క్లర్క్ తో స్నేహ సంబంధం ఏర్పడుతుంది. భయంభయంగానే ఒకానొక రోజు ఆమె ఇంటికి వెళతాడు. అంతేకాకుండా అతనికో చెల్లి ఉంటుంది ఎలాగైనా ఆమెకు ఓ సంబంధం కుదిర్చి పెళ్ళి చెయ్యాలనుకుంటాడు. మీ దృష్టిలో ఏదైనా సంబంధం ఉంటే చెప్పండని ఆ లేడి క్లర్కునడుగుతాడు. అతన్ని చూస్తే ఆ లేడి క్లర్కు కు చాలా జాలేస్తుంది

జోగినాథం రోజు కృష్ణా నదికెళ్ళి స్నానం చేస్తుంటాడు కృష్ణా నదిలో నీళ్ళను చూసి పరవశించిపోతాడు. ఒకానొక రోజు కృష్ణా నదిలో స్నానం చేస్తూ, కృష్ణా నదిలోని నీళ్ళను చూస్తూ గొప్ప పారవశ్యానికి లోనై నదిలో చాలా దూరం వెళ్ళిపోతాడు. అలా వెళ్ళిపోయి నదిలో మునిగి జోగినాథం చనిపోతాడు.

ఈ కథను సుబ్బరామయ్య రాసిన కథలన్నింటికీ ప్రాతినిధ్య కథ అని చెప్పొచ్చు. జోగినాథంలో సెల్ఫ్ పిటీ, ఆత్మన్యూనత భావం, మరణకాంక్ష లేక మెసోకిజమ్ ఉన్నాయి.

### 4. 4.6 పాత్రలు - కలలు

దుష్టులు నిజంగా చేసే దానిని మంచి వారు కలలతోనే సరిపెట్టుకొంటారు -ప్లేటో

ఫ్రాయిడ్ 1900 వ సంవత్సరంలో 'స్వప్నార్థ వివరణం' అనే గ్రంథంతో రంగ ప్రవేశం చేయడంతో స్వప్న చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైనది. కలలను శాస్త్రీయ ప్రాతిపదికపై పరిశీలించడం కన్పిస్తుంది అచేతనాన్ని, అచేతనంలో ఉండే అణిచిపెట్టబడిన విషయాలను, 'స్వప్నానికి అచేతన విషయానికి ఉన్న సంబంధాన్ని మొదట కనుగొన్నవాడు' అని అంటారు ఫ్రాయిడ్ శిష్యులు. ఏది ఏమైనప్పటికీ ఫ్రాయిడ్ తో నూతన అంకం ప్రారంభమైనదని చెప్పవచ్చు. "ఆధునిక యుగంలో స్వప్నానికి సంబంధించిన దృక్కోణాలు మారినా కలల గురించినా నిర్వచనం మాత్రం కలుపుగోలుగా ఉందని చెప్పవచ్చు. ఆక్స్ ఫర్డ్ నిఘంటువు ప్రకారం 'నిద్రలో వ్యక్తి దర్శించే బొమ్మల వరుసలే లేదా సంఘటనల శ్రేణులే స్వప్నం' అని వివరిస్తుంది ఫ్రాయిడ్ అభిప్రాయం ప్రకారం 'నిద్రించే మనస్సు బాహ్య లేదా అంతరంగిక ఉద్దీపనలకు చేసే ప్రతిస్పందన స్వప్నం" అంటాడు. (వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి, 1995 పుట 23)

జాగ్రదావస్థలో ఉన్నప్పుడు మనిషి బాహ్య ప్రపంచంలో తీర్చుకోలేని అణిచివేసిన కోరికలు నిద్రావస్థలో ఉన్నప్పుడు అవి తీర్చుకోవడానికి కలలు రూపం దాలుస్తాయి అంతేకాకుండా నిద్రిస్తున్న సమయంలో మనిషి అచేతనంలో ఉండటం చేత అతనిలో అంతర్లీనంగా ఉన్న కోర్కెలు సంతృప్తి చెందడం సాధ్యం కాదు. అందుచేత అభూత కల్పనల రూపంలో కలలలోకి వచ్చి వాటిని తీర్చుకోవడం జరుగుతుంది.

దైనందిత జీవితంలో ఎదుర్కొనే సమస్యలను సూచిస్తాయి పగలు ఎదుర్కొనే సమస్యలను వివిధ పరిష్కారాలే మనం రాత్రిళ్ళు కనే కలలు అనగా కలలు గత అనుభవాలను, సంఘటలను, స్మృతులను ప్రతిబింబాలు నిజస్వరూపాన్ని బయట పెడుతుంది.

మానవుడు జాగ్రద్దశలో దర్శించిన బయటి కంటే కలలో చూచిన వాటినే ఎక్కువగా నమ్ముతాడు. వాస్తవానికి కలలకు అర్థం చెప్పడమనేది పురాతనం నుంచి ఉంది ప్రాచీన నాగరికతలలో మనకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. కల దేవునికి మానవునికి మధ్య వంతెన అని భావించాయి కొన్ని జాతులు. వారే బాబిలోనియన్లు, ఈజిప్టియన్లు, చైనీయులుగా పేర్కొనవచ్చు. ఈ జాతులు ప్రస్తావించిన భావాలు భూత ప్రేతల భాషగా, శకునాలు చెప్పేవిగా ఉన్నాయని తెలిపినాయి. కలలు ఒక్కొక్కసారి ఒకే ఇతివృత్తాన్ని ఆధారం చేసుకొని వస్తాయి అదే విషయాన్ని మరల మరల చెప్పడానికి ప్రయత్నిస్తాయి ప్రతి కొత్త కల అదే ఇతి వృత్తాన్ని మరొక కొత్త భావనను కలుపుతుంది కొన్ని సార్లు ఈ కలలన్ని ఒకే ఇతి వృత్తాన్ని వివిధ కోణాల నుంచి ప్రదర్శిస్తాయి అంటే స్వాపి ఒకే విషయాన్ని మార్చి మార్చి తనకు తానే చెప్పుకున్నడన్న మాట. కొందరి విషయంలో ఒక కలకు మరొక కలకు సంబంధం లేకపోవచ్చు. రెండు కలలు రెండు విషయాల గురించి చెప్పవచ్చు. అని పేర్కొన్నారు ఫ్రాయిడ్. ఇటువంటి అంశాలు శ్రీ శ్రీ కథల్లో కన్పిస్తాయి

దైనందిన జీవితంలో అవసరాలు వెంటబడి తరుముతూ ఉండే తన ఆశలను కలలోనే చూసుకుంటాడు. అలాంటి సగటు మనిషి శ్రీ శ్రీ సృష్టించిన పాత్ర కోనేటిరావు. ఇతను ఎంతటి మధ్య తరగతి జీవియో రచయిత మాటల్లోనే "పగటి కోనేటిరావు పేరు స్థూల కాయుడు జీవిత మధ్యాహ్నం గడిచిపోయిన వాడు హెడ్డు గుమస్తా బండెడు కుటుంబం జటావల్లభుల **కోనేటి రావు** పంతులు పేరు పేపర్ల లో కనబడదు. రేడియోలో వినబడదు. అతని పగళ్ళన్నీటికి ఆకారం ఒక్కటే" (శ్రీ శ్రీ ఆగష్టు 2008, పుట 32) అని తెలియజేస్తూ రచయిత రాత్రి నిద్రపోతున్న కోనేటి కళ్ళ వెనుక

నుంచి అతని అపస్మారక మనస్సులోని స్వప్న విన్యాసాలు (పుట 32) చూడండని పిలుస్తున్నాడు మొదటి కలలో సినిమా హీరో కోనేటిరావు, అందగాడు, నటనా నైపుణ్యం గలవాడు. హీరోయిన్ను రక్షించి పాట పాడుతుండగా చంటిపిల్లవాడు నిద్రలో కెవ్వుమని ఏడిస్తే కోనేటి రావు నిద్రభంగమై కల చెదిరిపోయింది

రెండవసారి కలలో ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం సాగుతుంటుంది. జర్మన్ సబ్ మెరీన్ కమాండర్ జటావల్ కోనేటి బ్రిటీష్ యుద్ధనౌకని టార్పీడో (ధ్వంసం) చేయమని తన సైనికులను ధారళమైన జర్మన్ భాషలో 'వెల్టాన్ షాంగ్ డెర్, అంటర్ డెన్ లిండన్! గిస్టాల్ట్ డెర్ దాయిష్లాండ్ ఊబర్ ఆల్స్' (శ్రీ, శ్రీ 2008 పుట 32) ఆజ్ఞలు జారీ చేస్తాడు బ్రిటీష్ నావికులు తప్పించుకుపోతున్న వారిపై కాల్పులు జరమపని సంకేతమిస్తుండగా పిల్లి పాలగిన్నె పడదోసిన చప్పుడుతో కోనేటిరావుకు మెలుకువ వచ్చి కల చెదిరిపోతుంది.

తర్వాత కలలో కథానాయకుడు గంగానది మొదలు కావేరి నది వరకు భారతదేశంలోని అన్ని నదులను కలిపి ఆనకట్టలు కట్టిన అసాధారణ ఇంజనీర్ జీనియస్. అమెరికా ప్రభుత్వం స్వాగతం ఇస్తోంది మాటెన్నిస్సీ లోయ తమరు పరిశీలించాలి. అమూల్యమైన మీ సలహాలు శిరసావహిస్తాను సిఫారసులు తక్షణమే అమలుజేస్తాము (శ్రీ, శ్రీ 2008. పుట 33) అని కోరగా కోనేటి రావు నేను అంతటి గొప్పవాడ్ని కాదని వినమ్రతతో తెలియజేస్తుండగా పిల్లాడి ఏడుపుతో కల కరిగిపోయింది.

మళ్ళీ కల మొదలైంది. సత్యాగ్రహోద్యమం సాగుతూ ఉంటుంది. కోనేటిరావు పంతులు బ్రిటీష్ వారిపై కసితో అహింసనే పాటిస్తు కూచుంటే ఇంగ్లీషు వారు వెళ్ళరు హింసకు పూనుకోవాలి అంటూ 'ఆఫీసు బీరువాలు విరక్కొట్టేస్తున్నాడు కుర్చీలూ, బల్లలూ గుండపిండి చేసేస్తున్నాడు. కాగితాలు తగలబెట్టేస్తున్నాడు సిరాబుడ్లు గోడలకివేసి కొట్టేస్తున్నాడు ఎదురుగుండా దొరగారు వస్తే గూబ గింయిమనేటట్టు వాడికొక లెంపకాయ యిచ్చుకున్నాడు ఒక పెద్ద పేపర్ వెయిట్ తీసి ఆఫీసు గోడగడియారాన్ని చూసి విసిరాడు' (పైదే పుట 33) అంతలో తెల్లారి పోతుంది నాన్న అని కేక విన్పిస్తుంది కల చెదిరి పోయింది

ఈ కల కోనేటి దైనందిన జీవితంలోని అశాంతికి అద్దం పడుతోంది. సమయ పాలన లేకుండా పనిచేయడానికి నిరసనగా గోడ గడియారాన్ని ధ్వంసం చేసిన విధానం తన అణచుకున్న

ఆవేశాన్ని తెలియజేస్తుంది నిజానికి కవి కలల రూపంలో చిత్రించిన పగటి కలలే. మనిషి ఉపచేతన (sub consiciousness) లో ఉండే ఏ కోరికలైన ఇంత స్పష్టంగా రావు, కాని కోనేటి రావు కలలు ఒక పద్ధతితో గాకా రచయిత కోరుకున్న రీతిలో కథను నడిపిస్తాడు అంతే కాకుండా కథానాయకుడు జీవితంలోని ఆశల్ని, అసంతృప్తులను కాంక్షలను తెలియజేస్తాయి వాస్తవాలకు, కల్పనలకూ మధ్య వైవిధ్యం ఆవిష్కరించడానికి రచయిత కావాలని ఎన్నుకున్న శైలి ఇది.

నవీన్ రచించిన '**తీరిన కోరిక**' కథలో ఓ భర్త భార్య మీద పెంచుకున్న ద్వేషం చిత్రితమైంది. భర్త రాజారావు భార్య సావిత్రి కొత్తగా పెళ్ళి చేసుకున్నారు. భర్తలో రొమాంటిక్ భావాలు - అతడు సాహిత్యం బాగా చదివాడు. అతని అంతరంగంలో భార్యంటే ఓ ఊర్వశిలాగానో, ఓ శకుంతలలాగానో ఉండాలని కలలు కంటుంటాడు. -కవిత్వం చదివి కవిత్వాన్ని తన అంతరంగంలో ప్రతిష్టించుకున్న రాజారావు తన భార్యను ఓ కవితా కన్యగా ఊహించుకుంటాడు. కానీ అతని భార్య సావిత్రి ఒక మామూలు గృహిణి. ఎక్కువగా చదువుకోలేదు. ఇంటికోసం కావలిసిన కూరగాయలు కిరణా వస్తువులు, వంటచెరుకు మొదలైనవి తెమ్మని భర్తను పురమాయిస్తుంది ఎప్పుడూ ఒక స్వప్నిక ప్రపంచంలో ఉండే ఆ భర్తకు అనుక్షణం భార్య చెప్పే సామాన్లు తెమ్మనే పని చాలా చిరాకును కల్గిస్తుంది అలా అతడు ఆమె మీద ద్వేషాన్ని పెంచుకొని ఆమెను శిక్షించాలని అనుకుంటాడు. అతనిలో పురుషాధిక్య భావం కూడా ఉంది. ఈ కారణాల వల్ల భార్యనొకసారి తీవ్రంగా శిక్షించాలన్న అతని కోరికను ఆమెను కొట్టడం ద్వారా తీర్చుకుంటాడు. అతని రొమాంటిక్ ఫాంటిసిస్(స్వైర కల్పనలు) కారణంగా ఎంత అనర్థం జరిగిందో ఈ 'తీరిన కోరిక' కథలో నవీన్ చిత్రించాడు.

'**టెక్నికల**' కథలో ఓ యూనివర్సిటి విద్యార్థికి ఓ ట్రెయిన్ ప్రయాణంలో ఓ అందమైన యువతి పరిచయమౌతుంది. కాసేపట్లోనే విడిపోతామని తెలుసుండి కూడా ఆ యువకుడు ఆమెను గురించిన ఎన్నో ఫాంటిసిస్ కు లోనవడాన్నే నవీన్ చిత్రించాడు.

**అనసూయ** : ఈ కథలో అనసూయ ప్రధాన పాత్ర, కొదండ రామయ్య గొప్ప మేధావి. తత్వశాస్త్రాన్ని అభ్యసించి ఉద్యమ బాటలో పయనించాలని భావనతో వుంటాడు. భార్య అనసూయ గురించి పెద్దగా పట్టించుకోడు. ఆ బాధను తట్టుకోలేక, బయటకు చెప్పలేక సతమతమవుతుంది. అది కాస్త అణచివేతకు గురవుతుంది. ఆమెను తన భర్త ఎప్పుడు తన అందం గురించి చెప్పలేదని మెచ్చుకోలేదని ఒక గాఢమైన అసంతృప్తి తనలో ప్రవేశిస్తుంది 'తను చక్కనిదని తెలుసు

అనసూయకు. చాల మంది స్త్రీలలా అనుకోవటం దగాపడడం మాత్రమే కాకుండా, చక్కనిదన్న భావంపై గురికుదరడంతో వొచ్చే స్థైర్యం వుంది ఆమెలో, ఆమెలో కొత్తగా వచ్చిన మనో ధైర్యానికి పట్టుదలకీ ఈ నమ్మిక కొంత కారణం' అంటాడు రచయిత. ఒక రకంగా చెప్పాలంటే అనసూయ తన అందాన్ని చూసి తాను మూరిసిపోతుంది. దీనిని ఫ్రాయిడ్ స్వానురాగులు ( Naracissists) గా ప్రకటించాడు.

అయితే అనసూయలాంటి స్త్రీకి ఇదొక్కటే సరిపోదు. తన అందాన్ని తనచుట్టూ వున్న వాళ్ళు ముఖ్యంగా తన భర్త గుర్తించినప్పుడు కల్గే తృప్తి ఆమెకు కావాలి కానీ ఆమె భర్తా ఆమెకున్న ఈ చిన్న కోరికను తీర్చలేకపోయాడు. పైగా ఆమె అందానికి వంకలు కుడా పెట్టాడు. 'నీ కళ్ళు కొంచెం చిన్నవేమో అనుకుంటా'అన్నాడొకసారి. వాళ్ళ పాత స్నేహితుడు ఒకడు వాళ్ళింటి కొచ్చి 'ఏరా కోదండం! నీ భార్యనెప్పుడూ చూపావు కాదు' అంటే 'చూడదగ్గ విశేషం ఏమీ లేదులే' అన్నాడు. ఆమెలో ఇలా ఏర్పడిన అసంతృప్తిని పోగొట్టుకోవడానికి అక్కయ్య రాసిన ఉత్తరంలో ఆనందరావును గూర్చిన జ్ఞాపకాలు ఆమెకు తోడ్పడతాయి. ఎలగైనా ఒకసారి ఆనందరావును తన దగ్గరకు రప్పించుకోవాలన్న కోరికను ఆమెను పూర్తిగా ఆక్రమించుకుంటుంది. ఇలా తను ఎన్నడూ చూడని ఆనందరావును భర్తకు తెలియకుండా తనహృదయంలో ప్రతిష్ఠించుకొని తనలోని అసంతృప్తిని పోగొట్టులోగల్గుతుంది అనసూయ.

దానికితోడు పిల్లలు కలగలేదన్న బాధకూడా ఆమెలో వుంది 'ఇవాళ నువ్వు వింతగా మాట్లాడుతున్నావు. నీకేదో నన్ను గురించి వింత కలొచ్చివుంటుంది. అది చెప్పవూ?' అని భర్త అడిగినపుడు అనసూయ తనకొచ్చిన కలను చెబుతుంది.

'ఏమో - ఏది స్పష్టంగా లేదు. అద్దంలో మొహం చూసుకుంటానట - అద్దం పగిలి వుంటుందట. బాబోయ్ అని కేకేస్తా ను -ఎక్కడో పెద్ద మంట -నిప్పు -గుడ్డలు తగులడుతున్నట్టు - నిప్పుచుట్టూ తెల్లపొగ -మంట కనబడకుండా మళ్ళా కేకేస్తా ను-తర్వాత....... తర్వాత.......'

'తరువాత - ఎవరికో పిల్ల పుట్టడం......అమ్మో! భయమేస్తు ంది చుట్టూ మాయ ఎర్రగా, రక్తం అదీను - ఆ మాయ మధ్య శిశువు కడ్డకట్టి వున్నట్టు - ఆకారం కనబడదు' (బుచ్చిబాబు 2010, పుట 418) ఇదీ అనసూయ కన్న కల. అద్దంలో మొహం చూసుకోవటం, అద్దం పగిలివుండటం - ఇదంతా తన అందాన్ని భర్త గుర్తించటం లేదన్న బాధకు సంకేతం. ప్రాణం లేని బిడ్డ పుట్టడం ....తనకు గర్భస్రావం అవుతుందేమోనని....తను తల్లిని కానేమోనన్న భయంలోంచి

ఉత్పన్నమయినటువంటిది. ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకారం కలలో ప్రతీకలుగా శిశువు పుట్టడం అనేది అనసూయ (సంతాన హీనులకు)కు పిల్లలు కనాలనే ఇచ్ఛ. గర్భధారణ భయానికి ప్రతీక.

ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకారం తీరని కోరికలే కలల రూపంలో వస్తాయి అనసూయ ఈ కల కనటానికి, ఆ కలలోనే కన్నీళ్ళు కార్చటానికి మూలం అంతకు ముందురోజే బెనారస్ నుంచి వాళ్ళ అక్కయ్య రాసిన ఉత్తరం వాళ్ళ అక్కయ్య రాసిన ఉత్తరంలో వాళ్ళబంధువులబ్బాయి ఆనందరావు ప్రసక్తి వుంటుంది అక్కయ్య ఉత్తరంలోని ఈ క్రింది వాక్యాలను అనసూయ పదే పదే చదువుకుంటుంది.

'ఇది వరకు అతని పెళ్ళిని గురించి వ్రాశాను. ఇప్పుడా సంగతంతా మారిపోయింది. ఆ సంబంధం నచ్చలేదని తిరగొట్టేశాడు. ఇంచుమించు నీలాంటిది దొరికేదాకా వివాహం చేసుకోనని భీష్మించుకుని కూర్చున్నాడు' తనలాంటిది దొరికేదాకా పెళ్ళి చేసుకోనంటున్న ఆ ఆనందరావును అనసూయ ఆరాదించటం మొదలెడుతుంది. ఆ ఆనందరావు తన అందంతో ముగ్ధుడై వుంటాడని ఆమె అనుకుంటుంది. అదే తనను చేసుకున్న కోదండ రామయ్యకు తన అందాన్ని గూర్చి చైతన్యమే లేదు. ఎలాగైనా ఒక్కసారి ఆ ఆనంద రావును చూడాలన్న ఒక గాఢమైన కాంక్ష అనసూయలో జనిస్తుంది ఆనందరావు వాళ్ళబంధువులబ్బాయే అయినా అనసూయ అతన్నెప్పుడూ చూడలేదు.

కోదండరామయ్య స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొనడం చేత అతనికి జైల్ కి తీసుకెళతారు. తనను గూర్చి, తన అందం గూర్చి పొగిడే ఆనందరావు అంటే ఎంతో యిష్టం...అతను కూడా ఖద్దరు బట్టలు వేసుకుంటున్నాడని, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్నాడని అనసూయ అక్క ఉత్తరం రాస్తుంది....ఆమెక్కూడా ఆ ఖద్దరు ధరించాలనే కోరిక ఉత్పన్నమవుతుంది.

ఆ ఉత్తరం అందిన తర్వతా "కోదండ రామయ్య గారి ఇల్లు ఇదేనా? అంటూ ఓ నల్లగా, వికారంగా వున్న వ్యక్తి వాళ్ళింటికొస్తాడు అనసూయ అతడే ఆనందం అనుకుంటుంది.

'నువ్వేనా ఆనందం?' అని అడుగుతుందతన్ని.

'క్షమించండి' (పైదే పుట 424) అంటూ వెంటనే ఆ వచ్చిన వ్యక్తి వెళ్ళిపోతాడు సిగ్గు వల్ల లేదా తన భర్త ఇంట్లో లేడని తెలియటం వల్ల అతడలా వెళ్ళిపోయి వుంటాడని అనసూయ అనుకుంటుంది. ఇంత వికారంగా వున్న వ్యక్తి కోసమా తను ఇంతగా ఎదురుచూస్తోంది ఈ కురూపి కోసమా తను

కలలో కన్నీరు కార్చింది. ఇతని కోసమా తను -తనను కట్టుకొని తన మీద ఎన్నో ఆశలు పెంచుకుంటున్న భర్తకు అన్యాయం చేస్తోంది అనుకుంటుందామె. తన హృదయంలో ఎంతో జాగ్రత్తగా ప్రతిష్ఠించుకున్న ఆనందరావును అక్కడ్నించి తొలగించేస్తుంది అనసూయ. దాంతో ఆమె భర్తకు నిజంగా దగ్గరౌతుంది కొద్ది రోజుల్లోనే ఆమె గర్భవతి కూడా అవుతుంది.

ఆరు నెలలు గడిచాక వాళ్ళక్కయ్య మరో ఉత్తరం రాస్తుంది - 'ఇది వరకు ఆనందం మీ ఊరు వస్తాడని రాశాను. కానీ ఎందుకు రాలేదో రాలేదట...రాలేకపోయినందుకు నీకు క్షమాపణ తెల్పమన్నాడు. సరే ఎలాగూ వస్తానన్నాను కదా అని మొన్ననే ఇక్కడ్నించి బైలుదేరాడు ఈ వుత్తరం అందే టైముకు అతడు మీ ఇంటికి వచ్చే వుంటాడు. చాలా జాగ్రత్తగా చూడాలి సుమా ! సిగ్గుపడతాడు. నిన్ను చూడాలని మరీ మరీ........'

ఇది వరకు వచ్చిన వ్యక్తి ఆనందం కాదని అర్థం కావడంతో అనసూయ చాలా బాధపడ్తుంది ఇది వరకొచ్చిన నల్లటి వ్యక్తి ఆనందరావు అనుకొని అతని మీద ఆమెకున్న పూర్వ గౌరవ భావం చంపుకొని అతన్ని గురించి భర్తతో చెడుగా చెప్పినందుకు ఎంతో విచారిస్తుంది కానీ ఆనందరావును కలుసుకోవటానికి మరో అవకాశం దొరికినందుకు సంతోషిస్తుంది ఆ వుత్తరం రావటానికి ముందే ఆమె తన భర్తతో వాళ్ళ నాన్నను చూడటానికి వాళ్ళ ఊరు రావటానికంగీకరించింది. భర్తతో ఊళెళ్ళకుండా ఇంట్లోనే వుండిపోయి ఆనందరావును కలుసు కోవాలనుకుంటుంది.- 'అయాసంగా వుంది. నేను ప్రయాణం చెయ్యలేనని చెప్పి భర్తను పంపించి- వేస్తుంది - గర్భంతో వుంది కాబట్టి ఆమె చెప్పింది నిజమేననుకొని కోదండరామయ్య వెళ్ళిపోయాడు.

భర్త వెళ్ళిపోయినప్పట్నించి అనసూయ ఆనందరావు కోసం ఎదురు చూడడం మొదలెడ్తుంది రెండు గంటలు గడిచాక చిన్న సుట్ కేస్ చేతిలో పట్టుకొని ఓ వ్యక్తి ప్రవేశిస్తాడు

"ఆనందా?" అంది చిరునవ్వుతో

'ఆ' అన్నాడు (పైదే చూడుము పుట 424) దానితో ఆమె అతడే ఆనందరావని నిర్ధారించుకుంటుంది. ఎంతో కాలంగా చూడాలనుకుంటున్న ఆనంద రావును చూడడంతో ఆమెను ఒక రకమైన పారవశ్యం అవహిస్తుంది తానేం చేస్తున్నానో తనకు తెలీని పరిస్థితికి లోనవుతుంది. వచ్చిన ఆందరావు తన గూర్చి తన అందం గూర్చి మాట్లాడుతాడేమోనని భావిస్తుంది కాని ఏమి చెప్పకపోయేసరికి ఆమె నిరాశకు గురవుతుంది. అంతలోగా భర్త వస్తాడు ఈ విషయం గురించి తెలుస్తే నా బండారం బయట పడుతుందని భావిస్తుంది అనసూయ...చివరికి ఆనందరావు. వెళ్ళిపోతాడు...కాని కొదండరామయ్య 'వేళ్ళేటప్పుడు నీతో చెప్పలేదు ఆనందరావని వొకాయన్ని డబ్బు తీసుకురమ్మన్నాను. ఈ ప్రయాణానికి, డాక్టర్లకీ అవసరం వుంటుందని. వచ్చాడా?' అని భర్త అడగడంతో ఆ వచ్చింది తను ఎదురు చూస్తున్న ఆందరావు కాదని, భర్త పంపించిన వేరే ఆనందరావని ఆమె కర్థమవుతుంది. - ఆతర్వాత అతడు 'మీ బంధువట ఆనందరావు. మనం అక్కడుంటా మని అక్కడికి వెళ్ళాడట ఇప్పుడు బయట కార్లోవున్నాడు' అని చెప్పడంతో ఆమె తానెంత ఘోరంగా మోసపోయిందో గ్రహిస్తుంది అంతే! ఆమెచీర కాళ్ళల్లో మడతపడినట్టు ముందుకు తూళ్ళిపడి మెట్లమీద నుంచి దొర్లి నేలమీద పడిపోతుంది.

నెలలు నిండకుండానే ఆమె ఆడ శిశువును కంటుంది...కాని అది ఒక రక్తపు ముద్ద. ఇంత జరిగినా భర్త కోదండ రామయ్యకు మాత్రం తన భార్య కలలో ఎందుకు కన్నీరు కార్చిందో అర్థం కాలేదు. గీతలోని ఒక శ్లోకాన్ని గుర్తు చేసుకొని కన్నీరు కూడా ఒక మాయేనని వ్యాఖ్యానించుకుంటాడు. పురుషుడు స్త్రీ అనే మాయ చేత కప్పబడి వున్నాడని కూడా ఆయన గీతలోని శ్లోకానికి అర్థం చెప్పుకుంటాడు.

అనసూయ అంతశ్చేతన (Unconciousness) లో దాగి ఉన్న కోరికలే కలల (Dreams) ద్వారా, ఆ కలలను కంటూ కన్నీళ్ళు కార్చిన వైనం దీనికి కారణం అణచబడిన (Repression అవాంఛనీయ సంఘటనలను, జ్ఞాపకాలను చేతనావస్థలో నుంచి అచేతనావస్థకు నెట్టి, అహం భంగపడకుండా కాపాడుకునే రక్షణ తంత్రం), ప్రేరణ వలన కల్గిన కోరికలు తీరనప్పుడు కలల ద్వార తీరుతాయని ఫ్రాయిడ్ తన సిద్ధాంతాలలో పేర్కొన్నాడు....

### 4.4.7. పాత్రలు - ప్రతీకలు :

దౌర్భాగ్యుడు : మేడమెట్లు అనే కథలో 'దౌర్భాగ్యుడు' అనే పాత్ర మేడమెట్లు ఎక్కడం దిగడం అనేది మనోవిశ్లేషణలో ప్రతీకాత్మకంగా చూస్తే దౌర్భాగ్యుడు మేడ ఎక్కాలని ప్రయత్నించడం, అనగా కామ ప్రకోపానికి ప్రతీక. దౌర్భాగ్యుడు తన ప్రేయసి ధనంను మేడ మెట్లు దిగమని చెప్పడం అనగా దిగడమనేది ఆ కోరికల్ని తీర్చుకోలేక పోవడానికి ప్రతీకగా చెప్పవచ్చు.

దౌర్భాగ్యుడు చిన్ననాటి నుండి ధనంతో ఆడుతుండే వాడు కొంతకాలం తర్వాత ధనం వాళ్ళు ఇల్లు మారడం. దౌర్భాగ్యుడు ఉంగరం తీసుకోవడం, ఆ ఉంగరం కోసం ధనం రావడం. అలా మేడ మెట్లుపై నుండి దిగమనడం 'ఆమె భాగ్యవంతుల పిల్లని, నేను బీదవాణ్ణనీ, మా ఇద్దరికి మధ్య ఇరవై మూడు మెట్లున్నాయనీ, అప్పుడనిపించింది నాకు. ఆ మెట్లు ఆమె దిగదు. నేను ఎక్కలేను' (బుచ్చిబాబు, 1972. పుట 72) ఆమె మెట్లు ఆమె దిగదు, నేను ఎక్కలేను అనే మాటలోనే దౌర్భాగ్యుడి మనస్థితి కన్పిస్తుంది మెట్లు ఎక్కడం అనగా లైంగిక కోర్కెను తీర్చుకోవడమే అనగా ఇడ్ ప్రేరేపిస్తుంది కాని అంతలో Ego తనకు కట్టడి చేసి ఆమె దిగదు అని చెబుతూ కాలం వృథా చేయిస్తుంది ఇలా కోరిక అణచబడిపోతుంది. ధనం కి పెళ్ళవుతుంది. దౌర్భాగ్యుడు ఒంటరిగా జీవిస్తూ చివరికి ధనం భర్త అధికారితో పరిచయం తన ప్రేమ గాథను తెల్పుతాడు. దౌర్భగ్యుడి లైంగిక కోరిక తీరదు. ఆ కోరికను ప్రేమ గాథల రూపంలో చెబుతూ తీర్చుకుంటాడు. చివరికి దౌర్భాగ్యుడి ధనంతో లైంగిక పరమైన కోరిక తీర్చుకోకుండానే మరణిస్తాడు

పేదవాడైన దౌర్భాగ్యుడికి ధనవంతురాలైన ధనంపై అణచబడిన లైంగికా పరమైన కోరికను తీర్చుకోవాలనుకుంటాడు. కాని అహం అనేది అడ్డుపడడం వల్ల దౌర్భాగ్యుడు ఒంటరి వాడై తిరుగుతుంటాడు. అదే అహం అడ్డుపడకపోతే తను ఒంటరి వాడై ఆ బాధను ప్రేమరూపంలో చెబుతూ మరణించే వాడు కాదు.

పై విధంగా పాత్రల ప్రవర్తనను వివిధ మానసిక శాస్త్రజ్ఞులు ప్రతిపాదించిన సిద్ధాంతాలనుగుణంగా పాత్రలను వర్గీకరించి చెప్పడం జరిగింది.

# 5. తెలుగు కథల్లో చైతన్య స్రవంతి

## 5.1. చైతన్య స్రవంతి - పరిచయం :

తెలుగు కథా సాహిత్యంలో మనస్తత్వ చిత్రణ గురించి ప్రస్తావించేటపుడు తెలుగు కథలో కన్పించే విధానం, పద్ధతి చైతన్య స్రవంతి గురించి కూడా ప్రస్తావించుకోవాలి తెలుగు సాహిత్యంలో ఆధునికతలో భాగంగా వచ్చిన అంశాలలో చైతన్యస్రవంతి ఒకటి. stream of consciousness అనే పదానికి సమానార్థంగా తెలుగులో చైతన్యస్రవంతి అనే పదం ప్రయుక్తం అవుతుంది చైతన్య స్రవంతి గురించి విశ్లేషించే ముందు ఒక విషయాన్ని స్పష్టం చేయడం అవసరమని భావిస్తున్నాను చైతన్యస్రవంతి అనే కథన పద్ధతుల్లో ఒకటిగా శిల్ప విభాగంలోనే చేరుతుంది. కాని నిజానికి పరిశీలించి చూస్తే చైతన్య స్రవంతిని శిల్పంగా మాత్రమే గ్రహించటం సరియైనది కాదు ఈ సందర్భంలో నవీన్ మాటలను ప్రస్తావించుకోవడం అవసరం

"చైతన్యస్రవంతి అన్నది కేవలం ఒక నూతన శిల్పం మాత్రమే కాదు. అంటే ఒక విషయాన్ని చెప్పే పద్ధతులో కనుగోన్న మార్పు మాత్రమే కాదు. ఈ ధోరణి మనకొక కొత్త వస్తువును కూడా ప్రవేశపెట్టింది. అదే మానవుడి చేతన. చేతనను, కథాకేంద్రంగా తీసుకోవడం అనేక పద్ధతుల ద్వారా ఈ చేతన పొందే వివిధ గతుల్ని చిత్రించడం చైతన్యస్రవంతి సాహిత్యంలో జరుగుతుంది ఈ తరహా సాహిత్యంలో వస్తువు, శిల్పం కూడా కొత్తవే. వస్తువు నుండి శిల్పం ఉద్భవిస్తుంది ఇక్కడ కూడా జరిగిందిదే చైతన్యస్రవంతి అన్నది కేవలం ఒక శిల్పరూపం మాత్రమే అనుకోవడం చాలా పోరపాటు." (నవీన్ అంపశయ్య, 2001, పుట. 60)

దీన్ని బట్టి చైతన్యస్రవంతి అనేది శిల్ప విభాగంలో ఒకటే గాని కేవలం శిల్పం మాత్రమే కాదు. ఇది సాహిత్యానికి చేతన, ఆలోచనల పరంపర ఇత్యాదిగా ఇది కొత్త వస్తువును కూడా అందించింది. చైతన్యస్రవంతి అటూ వస్తువు పరంగాను ఇటు శిల్ప పరంగాను కొత్త అంశామే అందుకే ఆధునిక తెలుగు కథ మనోవిశ్లేషణ సంబంధించిన ఈ సిద్ధాంత గ్రంథంలో చైతన్యస్రవంతి అంశాన్ని నమన్వయ దృష్టితో ప్రత్యేక విభాగంగా పరిశీలించడం అవసరం. అంతేకాక ఈ సందర్భంలో మనోవిశ్లేషణకి, చైతన్య స్రవంతికి ఉన్న అనుబంధం కూడా గమనించదగినదే. అందుకే మనోవిశ్లేషణ కథలను పరిశీలించే ఈ సిద్ధాంత గ్రంథంలో మనోవిశ్లేషణ కథల్లో ఉన్న చైతన్యస్రవంతితో పాటు,

మనోవిశ్లేషణకి చైతన్యస్రవంతికి ఉన్న సంబంధాన్ని పరిగణలోనికి తీసుకొని దీన్ని ఒక ప్రత్యేక అధ్యాయంగా పరిశీలించడం సమంజసంగా ఉంటుంది.

చైతన్యస్రవంతి అనే శీర్షిక రెండు పదాల చేరికతో ఏర్పడిందనేది సుస్పష్టం. అవి చైతన్యం, స్రవంతి. ఈ రెండు పాదలుగా విడివిడిగా ఉన్నప్పుడు వాటికి ఉన్న అర్థాలు ఇలా ఉన్నాయి. 'చైతన్యం' అనే దానికి జాగృతి, మేలుకొలువు, జ్ఞానం, తెలివి, ప్రాణం, జీవం, ప్రకృతి అనే అర్థాలు నిఘంటువులో కన్పిస్తాయి. స్రవంతి అనే పదానికి నది, ఝురి, కులంకష అనే అర్థాలు కనిపిస్తాయి స్థూలంగా చెప్పాలంటే చైతన్యం అంటే జాగృతి, వికాసం, స్రవంతి అంటే ప్రవాహం అని అర్థాలు చెప్పుకోవచ్చు. అయితే అంశానికి వస్తే చైతన్యం, స్రవంతి విడివిడిగా కాక సమస్త పదంగా గ్రహించాలి. సాధారణ అర్థంలో చైతన్యం అంటే మనిషి జీవితానికి శారీర కంగాను, మానసికంగాను ఉపయోగపడేది ప్రస్తుత అంశంలో చైతన్యం అనే పదం పూర్తిగా మనస్సుకు సంబంధించిన అన్వయంలోనే కన్పిసుందని చెప్పవచ్చు. ఇంకా స్రవంతి అంటే ఆ మనస్సుకు సంబంధించిన ఆలోచన పరంపర అని చెప్పాలి. ఏది ఏమైన చైతన్యస్రవంతికి అర్థ వివేచన ఏలా ఉన్నా ఈ విధానం వల్ల సాహిత్యంలో కలిగిన పరిణామం విలక్షణమైంది. చైతన్య స్రవంతి నిర్వచనాలు ప్రముఖంగా కనిపిస్తు న్నాయి

**1.** "A type of fiction in which strong empasis placed on Exploration of the Prespeech Levels of Consciouness for the Purposes, Primarily of Revealing the Psyc being Characters". Robert Hamphery,(శివ కె. కుమార్, పుట 3)

**2.** క్షణికమైన ఒక అనుభవాన్ని మొత్తం జీవితానుభవంతో ముడెట్టి ఈ రెంటి తారతమ్యాల్ని విభజన లేకుండా ఉన్నది ఉన్నట్లుగా చిత్రించడమే చైతన్యస్రవంతి (బుచ్చిబాబు చైతన్య స్రవంటి కథల సంపుటి )"

**3.** ఇకపోతే బుచ్చిబాబు నిర్వచనంలో క్షణికమైన అనుభవాన్ని మొత్తం జీవితానుభవంతో ముడిపెట్టడం అంటే ఏమిటో వై.రామకృష్ణారావు చక్కగా వివరించారు. "క్షణకాలంలోనే మనస్సులో భూత భవిష్యద్వర్త మానాలకు సంబంధించిన అనేకనేక భావాలను స్ఫురించడం జరుగుతుంది మాటల ద్వారా ఆ భావాలను వెల్లడించేందుకు ఎంతో సమయం పట్టచ్చు. కాని స్ఫురణకి

తృటికాలం చాలు. క్షణికానుభవాన్ని మొత్తం జీవితానుభవంతో ముడిపెట్టడమని బుచ్చిబాబు చెప్పడంలో అంతర్యం ఇదే." (వై. రామకృష్ణారావు, 1987, పుట. 34)

**4.** నవీన్ కథల సంపుటి 'లైఫ్ ఇన్ ఎ కాలేజ్' కి ముందు మాట రాస్తూ శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి ఫ్రాయిడ్ వాడిన Free Association అనే మాటను తెలుగులో "ముక్తానుషంగం" అని అనువాదం చేస్తూ చైతన్యస్రవంతిని ఇలా నిర్వచించాడు.

బాహిర్ జగత్ సంపర్కం వల్ల మనసులో ఏర్పడే ముక్తానుషంగాల ప్రవాహాన్నే సాహిత్య రూపకంగా నమోదు చేసే పద్ధతినే ఇప్పుడు చైతన్యస్రవంతి అని పిలుస్తున్నారు (లైఫ్ ఇన్ ఎ కాలేజ్ కథల సంపుటికి రాంభట్ల కృష్ణమూర్తి 'ముక్తానుషంగం' పేరుతో రాసిన పీఠిక).

**5.** "ఆద్యంతాలు అన్న క్రమం లేకుండా భూత, భవిష్యత్, వర్తమాన కాలల్లోకి యథేచ్ఛగా ప్రవహించే పాత్రల చైతన్యాన్ని చిత్రించే సాహిత్యాన్నే చైతన్య స్రవంతి" అంటారు నవీన్. ( నవీన్ అంపశయ్య, 2001, పుట. 61)

**6.** "బాహ్య ప్రపంచం తాకిడికి అంతరంగ ప్రపంచం పొందే వివిధ ప్రకంపనలను, ప్రేరణలను, అందులోనే అంతర్భాగమైన జ్ఞాపకాలను, ఊహలను, ఆలోచనలను, అనుభవాలను చిత్రించే విధానమె చైతన్య స్రవంతి (ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణలు పేజి నేం XVI )

**7.** "మనషి చేతనపై ఉన్న పొరను తొలగించి, అచేతన అగధాలలో దాగి ఉన్న నమ్మలేని నిజాలను వెలకితిసి, మనషిలోని మరో మనషిని మనముందు ఉంచేందుకు, అతడి మనస్తత్వాన్ని సమగ్రంగా పరిచయం చేసే విధానమే చైతన్య స్రవంతి." (శ్రీ రామమూర్తి కోడూరి 2001, పుట 112).

పై నిర్వచనాలన్నింటిలోను చైతన్యస్రవంతి అంటే మనసులోని ఆలోచన పరంపర అనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి నవీన్ నిర్వచనంలో మనసులోని భావాలు, విరుద్ధమైనవి, విభిన్నమైనది అంటే ఇంతకుముందు మనసుకు పరిచయం లేనివి, సంస్కృతిలో కాని, సాహిత్యంలో కాని, జీవితంలో కాని, కొత్తగా వింటే అవి విరుద్ధమైనవి విభిన్నమైనవిగా కనిపిస్తా యి కాని నిజానికి విభిన్నమైనవి, విరుద్ధమైనవి పూర్తి అర్థంలో మాత్రమే రావు సాధారణంగా మనసులో అనిపించే ఆలోచనలు, జ్ఞాపకాలే తప్ప మరొకటి కాదు. కాకపోతే వీటి స్థాయి ఎక్కువ అయినప్పుడు వాటిని

బహిరంగంగా వినిపించడం, అలవాటు లేకపోవడం వలన అవి కొత్తగా అనిపించే విరుద్ధమైనవి విభిన్నమైనవి అవితాయి. అప్పుడు ప్రత్యేక గుర్తింపును పొందుతాయి

తెలుగులో ఈ శిల్పానికి చైతన్య స్రవంతి అని పేరు పెట్టింది శ్రీ శ్రీ యే. 1941 లో జేమ్స్ జాయిస్ చనిపోయినపుడు ఆయనను గురించి శ్రీ శ్రీ ఒక రేడియో ప్రసంగం చేశాడు. ఈ ప్రసంగం 1947 september-oct 'ఆంధ్రశిల్పి' సంచికలో ప్రచురింపబడింది. ఈ ప్రసంగంలో శ్రీ శ్రీ stream of consciousness అన్న మాటకు 'చైతన్యస్రవంతి' అని పేరు పెట్టడంలో ఈ మాట ప్రచారంలో కొచ్చింది. ( నవీన్ అంపశయ్య, 2001, పుట. 60 )

పాత్రల బాహ్యా ప్రవర్తన మనస్తత్వ చిత్రణతో పాటు అంతరంగ తరంగాలను యధాతథంగా అభివ్యక్తం చేసే చైతన్య స్రవంతి సాహితీ ప్రపంచంలో సంచలనాన్ని సృష్టించింది చైతన్య స్రవంతి అనే ఈ నూతన ప్రక్రియ ఆంగ్ల సాహిత్యంలో ప్రవేశించడానికి యేవో కొన్ని చారిత్రక పరిస్థితులు ప్రభావితం చేశాయని, దీని వెనుక యేదో ఒక ఇజమ్ ఉందని కొందరి విమర్శకుల వాదన. కాని కొంతవరకు ఆలోచిస్తే కొందరు రచయితలు తాము సృష్టిస్తు న్న సాహిత్యాన్ని మానవ జీవితానికి ముఖ్యంగా మానవుని అంతరంగ జీవితానికి దగ్గరగా తీసుకెళ్ళాలన్న తపనే ఈ నూతన ప్రక్రియకు దారి తీసింది.

చైతన్య స్రవంతి ధోరణిలో రచనలు చేసిన రచయితలకు, ముందు రచనలు చేసిన రచయితలకు లోపలి ప్రపంచం ఒకటి ఉంటుందని, వాళ్ళ బాహ్యా చేష్టలను, ప్రవర్తనలను ఈ లోపలి ప్రపంచం ప్రభావితం చేస్తు oదని చెప్పడానికి వీలులేదు. సాహిత్యం పుట్టినప్పటినుంచి ఈ విషయం రచయితలకు తెలుసు. సిగ్మండ్ ఫ్రాయిడ్ ఒక విషయాన్ని పదే పదే చెప్తూ ఉండేవాడు. సుప్త చేతన గురించి తన కంటే ముందే రచయితలకు తెలుసునని, కాని రచయితలకు తెలిసిన ఈ విషయాన్ని తాను శాస్త్రీయంగా నిరూపించానని పేర్కొంటాడు. అంతకు ముందు రచనలు చేసిన రచయితలకు, చైతన్య స్రవంతి పద్ధతిలో రచనలు చేసిన రచయితలకు ఉన్న తారతమ్యం కూడా ఇదే. పాత్రలకు అంతరంగ ప్రపంచం ఒకటి ఉంటుందని దాన్ని నాటకాలలో స్వగతాల ద్వారా, నవలల్లో ఒక పాత్రల లోపల యేమనుకుంటున్నాడో రచయిత చెప్పటం ద్వారా చూపించే ప్రయత్నం రచయితలు చేసేవారు. "అంతరంగ ప్రపంచాన్ని కేంద్రంగా, బాహ్యా ప్రపంచం తాకిడికి ఆ ప్రపంచం పొందే వివిధ ప్రకంపనల్ని, వివిధ ప్రేరణల్ని ఆ ప్రపంచంలోనే అంతర్భాగమైన జ్ఞాపకాల్ని, ఊహల్ని,

ఆలోచనల్ని, అనుభవాన్ని చిత్రించే మార్గాన్ని అన్వేషించాలన్న ఆరాటం ఆనాటి రచయితలకు లేదు.'' ( నవీన్ అంపశయ్య, 2001, పుట. 56 ).

ఇది వరకటి రచయితలు ఎవ్వరూ స్వీకరించని విధంగా పాత్రల అంతరంగ ప్రపంచాన్ని సాహిత్య వస్తువుగా స్వీకరించవచ్చునని, ఈ ప్రపంచాన్ని కేంద్రంగా చేసుకుని పాత్రలని సృష్టించవచ్చునని నిరూపించారు.

19 వ శతాబ్దంలో సాహితీవేత్తలు మనోవైజ్ఞానిక దృష్టితో రచనా శిల్పంలో చేసిన సంచలనాత్మక మైన, అపూర్వమైన ప్రయోగమే చైతన్య స్రవంతి వ్యక్తి బాహ్యజీవితాన్ని, ఆంతరంగిక ప్రపంచాన్ని యథాతథంగా చిత్రించి అతని నిజస్వరూపాన్ని పాఠకులకు దర్శింపచేయాలనే తపన నుండి రూపొందింది చైతన్య స్రవంతి శిల్పం. ఈ శిల్ప విధానంతో రచనలు వచ్చిన తొలిరోజుల్లో పాశ్చాత్య దేశాలలో వాదోపవాదాలు చెలరేగాయి, విమర్శలు ప్రతి విమర్శలు వచ్చాయి, ప్రభుత్వం నిషేదాజ్ఞలను జారీచేసింది. కానీ తర్వాత విద్యావేత్తలు చైతన్య స్రవంతి శిల్ప తత్వాన్ని, ప్రాశస్త్యాన్ని గుర్తించి ఆమోదించారు ఈనాడు ప్రపంచంలోని వివిధ భాషల్లో రచయితలు చైతన్య స్రవంతి శిల్పాన్ని ప్రయోగించి తమ రచనా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు అంతరంగాలను చిత్రిస్తున్నారు మనస్తత్వాలను విశ్లేషిస్తున్నారు

మనిషి సుప్తచేతనలో సభ్యసమాజం అంగీకరించని అనుభవాలు ఊహలు, స్మృతులు, కోరికలు, అణచబడి ఉన్నాయి. వాటికి ప్రేరణ లభించగానే చైతన్య స్థాయిని పొంది ముక్కుమ్మడిగా ప్రవాహం లాగా సాగుతుంటాయి. ప్రవాహం అనేక పదార్థాలతో కలిసి ఈ ప్రవాహమైన ఆంతరంగిక భావ చిత్రణనే చైతన్య స్రవంతి అంటారు. ప్రవాహం అనేక పదార్థాలతో కలిసి ప్రవహించినట్లుగా మనిషి అంతరంగంలోని భావ స్రవంతి కూడా అనేక జ్ఞాపకాలతో, ఒక దానితో మరొకదానికి సంబంధంలేని విషయాలతో, ఔచిత్యం, అనౌచిత్యం అనే తేడా లేకుండా, భూతభవిష్యత్తు, వర్తమానకాలల్లోని క్రమపద్ధతి లేకుండా సాగుతుంటుంది ఈ అంత స్రవంతిని ఉన్నదున్నట్లు రచయితలు చిత్రించడమే చైతన్య స్రవంతి

**5.2. చైతన్య స్రవంతి లక్షణాలు :** ఒక వస్తు వును సమగ్రంగా పరిశీలించి ఆ వస్తు వు ఆకార స్వభావ, ప్రయోజన ఇత్యాది దాని లక్షణాలని చెప్పచ్చు. కాని ఇక్కడ లక్షణాలు చెప్పేది వస్తు వుకు కాదు సాహిత్యంలో నిలబడిన ఒక అంశాన్ని అందునా అది మనస్సును కేంద్రీకృతం చేసుకున్న అంశానికి సంబంధించినది. అందుకే మనస్సు చంచలమైంది. ఒక ఆలోచనకి పరిమితమైనది కాదు. "గాలి వేగం కన్నా మనోవేగం" ఎక్కువ అని వర్ణిస్తు ంటారు కొందరు కవులు. మరి అలాంటి మనస్సును పట్టుకోవడం, దాని లక్షణాలను గుర్తించడం కష్టసాధ్యమైన పని కాబట్టి మనస్సును పట్టుకోవడం కాకుండా అర్థం చేసుకోవడం అనే పద్ధతిని ఉపయోగించి, దీనికి లక్షణాలు చెప్పడం అవసరం. ఇంత వరకు చైతన్య స్రవంతి గూర్చి కృషి చేసిన పండితులు, పరిశోధకుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని వాటి ఆధారంగానే దీనికి లక్షణాలను చెప్పే ప్రయత్నం జరుగుతుంది.

ఈ లక్షణాలు ప్రధాన లక్షణాలే కాని, సంపూర్ణ లక్షణాలు అవే అని చెప్పలేము. మనస్సుకు సంబంధించిన ఎన్నోలక్షణాలు చైతన్య స్రవంతి విభిన్నదశలుగా ఆవిష్కరింప చేస్తు ంది

**1. ఆలోచన పరంపర :** చైతన్య స్రవంతి విధానంలో కథకి ప్రాధాన్యం ఉండదు పాత్రల ఆలోచనలే ప్రాధాన్యత వహిస్తా యి ఈ ఆలోచనలు ఒకదాని తరువాత ఒకటి, ఒక ప్రవాహంలా కొనసాగుతాయి. ఈ ఆలోచనల ప్రవాహాన్ని విశ్లేషించడం, వ్యాఖ్యానించడం, స్పందించడం అనేది ఉంటుంది.

**2. ఆంతరిక స్వగతాలు :** ఆంతరిక స్వగతాలు అనగా తనలో తాను మాట్లాడుకోవటం. ఆంతరంగంలోని భావాలు ఉన్నది ఉన్నట్టుగా చిత్రింపబడటం అనేది చైతన్య స్రవంతి పద్ధతిలో ప్రాధాన్యాన్ని వహిస్తు ంది మనస్సులో అనిపించిన ఆలోచనలని బయటికి చెప్పాలనుకున్నప్పుడు. సభ్య సమాజం, ఆచారాలు, సంప్రదాయాలు, అనుమతులు, పరిమితులు అన్నింటిని దృష్టిలో పెట్టుకుంటాం. వీటి వలన మనసులో కలిగిన ఆలోచనలు బయటికి చెప్పబడేసరికి ముందున్న స్థాయి నుంచి కొంత మార్పుచెంది, సంస్కారవంతంగా బయటికి వస్తా యి ఇవే సాంప్రదాయ సాహిత్యంలో జరుగుతుంది. కాని చైతన్య స్రవంతి పద్ధతిలో మాత్రం సభ్య సమాజం పరిధులను, పరిమితులను అధిగమించి మనసులో తోచిన భావాల స్థాయి మార్చకుండా ఉన్నది ఉన్నట్టుగా చెప్పేయడం. తనలో తాను మాట్లాడడ మనేది కూడా బయటికి చెప్పడం అనేది ప్రాధాన్యాన్ని వహిస్తా యి

నవీన్ రాసిన అంపశయ్య నవలలో అంతరంగిక స్వగతాలు చూసినట్లయితే “లావెటరీ గోడల మీద రాతలు కక్కూసుల్లో కొక్కోకపు పాఠాలు - ఐ ఫక్ యూ ప్లీజ్ ఫక్ మీ. వచ్చినప్పుడల్లా వాటి మీదికి తన దృష్టి పోకుండా వుండదు. ఈ రోజు యింకో వాక్యమేదో ఉంది. డియర్ మధు ! ప్లీజ్ ఫక్ మీ ! సరళా ఎవడో గాని ఎంత నీట్‌గా అందంగా రాశాడు. బొమ్మ కూడా వేశాడే ! లావెటరీ గోడల మీద బూతు బొమ్మలెందుకు ? ఒక పుస్తకం రాసి పారేస్తే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఒక ఎవార్డు పారేస్తుందేమో? ఔను. ఎంత వండర్ ఫుల్ టైటిల్ లావెటరీ గోడల మీద బూతు బొమ్మలెందుకు? ఓ లక్ష కాపిలు అమ్ముడుపోతుంది. ఎమ్మెస్కో వాళ్ళు పాకెట్ బుక్ గా వేస్తే... బయటకొచ్చాడు. పోతూ పోతూ స్విచ్ అన్ చేశాడు. బాత్ రూమ్ లో గమ్మత్తు వాసన. వాష్ బేషిన్ లో కాస్త మొహం కడుక్కొని వెడితే నిద్ర మబ్బు వదులుతుందేమో ! అబ్బ ! అంత ఓపికే ! నిద్ర ముంచుకువస్తుంది రూం కెడదాం. మళ్లా పడుకోవడమా? అసహ్యంగా వుంటుంది. ట్యూబ్‌లైట్ స్విచ్ ఆన్ చేశాడు. ఏమిటో పిచ్చి. స్విచ్ చూసినప్పుడల్లా ఆన్ చేయడం ఆఫ్ చేయడం. ఆఫ్ చేయ్యడం - ఆన్ చేయ్యడం తనకి బావుంటుంది.” (నవీన్ అంపశయ్య, 2005 పుట. : 6 )

**3. ఏక కేంద్రీకృత ధోరణి** : నాటకంలో ఉత్తమ, మధ్యమ, అధమ పాత్రలు అని భేదం ఉంటుంది. నవలా, కథలు మొదలగు సాహిత్య రూపాలలో ముఖ్య, అముఖ్య పాత్రలనే విభజన ఉంటుంది. అయితే నాటకం, నవలా, కథలలో ఎందులో నైనా వివిధ పాత్రలున్నప్పుడు అన్ని పాత్రలకు సంబంధించిన ప్రవేశం, వాటి పరిచయం, ప్రయోజనం మొదలైనవి అన్ని పాత్రలకి దాదాపు సమానంగా ప్రాధన్యతను సంతరించుకొని ఉంటాయి. అంటే పత్రాలన్నింటి మీద దృష్టి కేంద్రీకరిస్తుందన్న మాట ఒకే సన్నివేశంలో ఎన్ని పాత్రల ఎదురైతే అన్ని పాత్రల నిర్వహణ ఏ పాత్రకదే సమాన ధోరణిలో కొనసాగుతాయి. అంటే అన్ని పాత్రల మీద దృష్టి సారించడమనేది జరుగుతుందన్న మాట. కాని చైతన్య స్రవంతిలో ఇలా అన్ని పాత్రల మీద సమాన దృష్టి సారించడమనేది ఉండదు.

ఈ పద్ధతిలో ఒక పాత్ర ప్రాధాన్యాన్ని వహిస్తుంది ఆ పాత్ర మనస్సు ఆ పాత్ర ఆలోచనలని ప్రసాదించే క్రమంలోనే ఇతర పాత్రల పరిచయం, స్వభావం ఆవిష్కృతమౌతుంది. అయితే ఆయా పాత్రల మనస్తత్వం, స్వభావం ఈ ప్రధాన పాత్ర తెల్పిన తీరుగానే ఉంటుందని దానికి వీలులేదు. ఎందుకంటే రచయిత అన్నీ పాత్రలను పరిచయం చేస్తే ఆ పాత్ర స్వభావం అదే అని చెప్పడానికి వీలుంటుంది. కాని చైతన్య స్రవంతిలో ప్రధాన పాత్ర మనస్తత్వం అనే అద్దం నుంచి మిగిలిన పాత్రలని

చూస్తాం కనుక మిగిలిన పాత్రల ఆవిష్కరణ ఆ పాత్రలకు సంబంధించి ప్రధాన పాత్ర సంబంధిస్తున్న తీరు మరీ చెప్పాలంటే ఆయా పాత్రల మీద ప్రధాన పాత్రకున్న అభిప్రాయం కనుక చైతన్య స్రవంతి ధోరణిలో ఒక పాత్ర ప్రాధాన్యత వహిస్తుంది ఆ పాత్రనే మిగిలిన పాత్రలను పరిచయం చేస్తుంది ఆ పాత్రలను వ్యాఖ్యానిస్తుంది ఆ పాత్రల చిత్రీకరణే ప్రధాన పాత్రే పాఠకుల దృష్టిలో నిలుపుతుంది.

అంతేగాక ఈ చైతన్య స్రవంతిలో ప్రధాన పాత్రే వివిధ దృశ్య అన్నివేశాలను మనముందుకు తీసుకొస్తుంది వాటిని వ్యాఖ్యానిస్తుంది అంటే ఈ పద్ధతిలో ఏకపాత్ర కేంద్రంగా ఆ రచనా ఆవిష్కరించబడుతుంది. దీన్ని ఏకపాత్ర కేంద్రీకృత ధోరణి అనవచ్చు.

**4. ఒకే వస్తువుపై వివిధ అభిప్రాయలు** : చైతన్య స్రవంతి పద్ధతిలో ఒకే వస్తువు వివిధ సన్నివేశాల్లో వివిధ రకాలుగా వ్యాఖ్యానించబడుతుంది. ఒక వస్తువు గురించి ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చిన తర్వాత, మరో సందర్భంలో అదే వస్తువు ప్రస్తావనతటస్థించినపుడు ఆ వస్తువుపై అభిప్రాయం వేరే విధంగా చెప్పడం జరుగుతుంది. ఈ సందర్భంలో విలియం జేమ్స్ అభిప్రాయాన్ని గమనించాలి. "ఒకే వస్తువును మనం రెండు సార్లో, మూడు సార్లో చూడడం తటస్థిస్తే దానిని చూసినపుడు వచ్చే ఆలోచన అన్ని సార్లు ఒకే విధంగా వుండవు. దీనికి కారణం ఏమిటంటే - మనం చూసే వస్తువు ఒక్కటే అయినా ఆ వస్తువు చూచేటప్పుడు మనలో ఉన్న మానసికస్థితి మాత్రం అన్ని సార్లు ఒకే విధంగా వుండదు." ( శ్రీరామమూర్తి కోడూరి 2001, పుట 35 ).

**5. జ్ఞాపకాల ప్రస్థావన** : జ్ఞాపకం అంటే గతానికి సంబంధించిన ఒక అనుభవం యొక్క పునఃస్మరణ అని చెప్పొచ్చు. గతంలో ఎప్పుడో జరిగిన అనుభవాలు మళ్ళీ గుర్తొస్తే వాటిని జ్ఞాపకాలు అంటాం. చైతన్య స్రవంతి పద్ధతిలో ఈ జ్ఞాపకాలు ప్రాధాన్యత వహిస్తాయి వర్తమానంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని గత జ్ఞాపకాలతో సమన్వయం చేసుకొవడం. ఈ పద్ధతిలో వుంటుంది. ఆ జ్ఞాపకాన్ని నెమరువేసుకోవడ ద్వారా అవసరమైనప్పుడు స్ఫురణకి వస్తాయి వాటి ప్రస్థావన అనివార్యమవుతుంది

**6. క్రమ రాహిత్య ప్రస్తావిత అంశాలు** : ఏ సాహిత్య రూపాల్లో అయినా వివిధ అంశలు ప్రస్తావితం కావడం సర్వ సాధారణం. అయితే ఈ అంశాల ప్రస్తావన ఒక అంశం మిగిసిన తరువాత ఇంకొక అంశం అంటూ ఒక క్రమం ఉంటుంది. ప్రస్తావిస్తున్న అంశాలు ఇవి అని స్పష్టమైన విభజన

కన్పిస్తుంది కాని చైతన్య స్రవంతి పద్ధతిలో మాత్రం ప్రస్తావించబడుతున్న అంశాలు ఒక క్రమంలో ఉండవు. ఒక అంశానికి, మరోక అంశానికి సంబంధం లేకున్నా ఆయా అంశాలను ఒకదని తర్వాత ఒకటి అన్వయ రహితంగా చెప్పటం జరుగుతుంది. దీని పై మనస్సంచారం ప్రభావం చూపిస్తుంది

**7. కాల వ్యవధి :** చైతన్య స్రవంతి విధానంలో కాలానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది కథలో కాల వ్యవధి కొద్ది గంటలు , కొద్ది రోజులు మాత్రమే ఉంటుంది. కాని ఆ కొద్ది సమయంలోనే జ్ఞాపకాలు, ఆలోచనల ఆధారంగా ఎన్ని సంవత్సరాల కథ అయినా యిమిడిపోతుంది. అంతేకాక కాలం ప్రతిసారి వర్తమానం నుంచి భూతానికి భవిష్యత్తు కి తిరిగి వర్తమానానికి ప్రసరిస్తూ ంటుంది అంటే భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాల్లోకీ యథేచ్చగా ప్రవహించడం అనేది ఈ పద్ధతిలో కనిపిస్తుంది

**8. రచయిత జోక్యం ఎక్కువగా లేకపోవడం :** చైతన్య స్రవంతి పద్ధతిలో రాయబడిన రచనలో రచయిత జోక్యం ఎక్కువగా కనిపించదు. మిగిలిన రచనల్లో పాత్రల్నీ, సన్నివేశాన్ని పరిచయం చేస్తాడు వాటిని గురించి వ్యాఖ్యానాలు చేస్తాడు చైతన్య స్రవంతి మాత్రం ఇలా కాక ఆయా పాత్రలకు సంబంధించిన వివరాలు, ఇతివృత్తం మొదలైనవన్ని పాఠకులే తెలుసుకోవాలి. ఆయా పాత్రల మాటల్లో, ఆయా సన్నివేశాలను పాఠకులే అర్థం చేసుకోవాలి. వాటికి గల కారణాలను కూడా పాఠకులే విశ్లేషించుకోవాలి

ఈ సందర్భంలో కోడూరి వారి మాటలు గమనించదహినవి. "ఈ తరహా విధానంలో పాత్రలకు, పాఠకులకు మధ్య రచయిత అడ్డంగా నిలబడి పాత్రలన్నింటి గురించి నాకు పూర్తిగా తెలుసు..... చెప్పేది ' వినమని ' ఆదేశించడు. వాటి గురించి మీరే తెలుసుకోండి అంటాడు." (శ్రీ రామమూర్తి కోడూరి 2001, పుట 37).

ఇంకా ఇదే విషయాన్ని నవీన్ మరోక రకంగా ఇలా తెల్పారు. "చైతన్య స్రవంతి పద్ధతిలో రచయిత ఇంతగా సహాయ పడటం ఉండదు. పాఠకులు తమంట తాముగా తెలుసుకోవలసిన విషయాలు ఇలా ఉంటాయి. పాత్ర పేరేమిటి? అతడెలా ఉంటాడు? ఎక్కడ పుట్టాడు? ఎక్కడ పెరిగాడు? మొదలైన అంశాలన్ని అతని ముక్తానుషంగంలో దోర్లుతున్న అంశాలను బట్టి పాఠకుడే తెలుసుకోవాలి. పాత్రకు, పాఠకుడికి మధ్య ప్రత్యక్ష సంబంధం కల్పించబడుతుంది. రచయిత పక్కకు తప్పుకుంటాడు. ఈ లోకాన్ని సృష్టిస్తున్నాడు భగవంతుడను కుంటే మనకు అతని సృష్టే

కన్పిస్తుంది కాని అతడెక్కడా కనిపించడు. అలాగే రచయిత కూడా అతడు సృష్టిస్తున్నా సాహిత్యమే కనిపిస్తుంది కాని అక్కడ కనిపించడు." (నవీన్ అంపశయ్య, 2001, పుట. 63).

**9. కటింగ్ :** చైతన్య స్రవంతి పద్ధతిలో ఒక దృశ్యం వర్ణించబడుతుంది అయితే అది పూర్తివకుండానే 'కట్' చేయబడి మరోక దృశ్యం మొదలౌతుంది. ఇలా వివిధ అంశాలు ప్రస్తావించబడినప్పటికినీ ఆ అంశం పూర్తిగా ఆవిష్కరించ బడక ముందే మరోక అంశం ప్రస్తావన దాన్ని ఛేదిస్తుంది

## 5.3. చైతన్య స్రవంతి పాశ్చాత్య విద్వాంసుల కృషి :

అతిక్లిష్టమైన మనస్సంచారాన్ని Streem of consciousness అని విలియంజేమ్స్ తన Princeples of Psychology పుస్తకం (1890) లో పేర్కోన్నాడు. హెన్రీ బెర్గసన్ అనే ఫ్రెంచి విద్యావేత్త నవలా రచయితలకు చైతన్య స్రవంతి రచనాశిల్పంలో నూతన మార్గాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. సాహిత్య రంగంలోనే కాకుండ వైద్య రంగంలో చైతన్య స్రవంతి మానసిక రోగ చికిత్సకు ఉపకరిస్తుందని ఫ్రాయిడ్ నిరూపించాడు సాహిత్యంలో చైతన్య స్రవంతిని ఉపయోగించిన ఫ్రెంచి రచయితలు మార్షెల్ ఫ్రూస్ట్ బ్రిటిష్ దేశస్థులు జేమ్స్ జాయిస్, వర్జీనియా ఉల్ఫ్, డరోతి రిచర్డ్ సన్, వారసులు విలియం ఫాక్నర్, డాస్పాసోస్ మొదలైన వారు. తొలిసారిగా చైతన్య స్రవంతి విధానాన్ని నవలా సాహిత్యంలో ప్రయోగించిన ఖ్యాతి ఇంగ్లీషు రచయిత్రి డరోతి రిచర్డ్ సన్ కు దక్కుతుంది.

ఆమె క్రీ.శ 1915 Pointed Roofs లో నవలలో చైతన్య స్రవంతి విధానాన్ని ప్రవేశపెట్టింది చైతన్య స్రవంతి ధోరణి ముందు పాశ్చాత్య సాహిత్యంలో మొదటి ప్రపంచ యుద్ధం తరువాత చైతన్య స్రవంతి ప్రారంభమైంది ఈ ధోరణిని సాహిత్యానికి ప్రారంభించిన వారు మార్సెన్ ప్రోస్టు, డరోతి మొల్లర్ రిచర్డ్ సన్, జేమ్స్ జాయిస్ ఈ ముగ్గురిలో డరొతి మిల్లర్ రిచర్డ్ సన్ ఆధ్యురాలిగా ఎక్కువ మంది చేత గుర్తించబడుతుంది ఈమె రచన 'ప్లాంటెడ్ రూఫ్' అనే నవల. తర్వాత ఈ ధోరణిలో , సాహిత్యంలో అధిక గుర్తింపును పొందిన వారు జేమ్స్ జాయిన్ "జేమ్స్ జాయిస్ ఈ శిల్పాన్ని సాహిత్యంలో పోషించడంలోనొక యజ్ఞంగా, ఒక తపస్సులా భావించాడు. జాయిస్ తన జీవితకాలాన్నంత శోధించి ఈ శిల్పం ఆఖరి అంచుల్ని అందుకోవడానికి ఖర్చుచేశాడు." ( నవీన్ అంపశయ్య, 2001, పుట. 54 )

చైతన్య స్రవంతిలో జేమ్స్ జాయిస్ రచన ‘యులిసెస్’  నవల గురించి తెలుసుకోవడం మంచిదని భావిస్తాను ఇందులో ఒక రోజులో “డబ్లింగ్ నగరంలో నివసించే ముగ్గురు వ్యక్తుల జీవితాలలో జరిగిన అతి సాధారణమనే సంఘటనలు చిత్రించబడ్డాయి. కాని ఈ నవలలో ప్రతీఘట్టంలోను కొత్త దనాన్ని పోశించాడు జాయిస్ ఇతనే ఇరవై సంవత్సరాలతరువాత ఇదే మార్గంలో శ్రమించి ‘పెన్నిగన్స్ వేక్’  అనే మరో రచన చేసాడు. ( నవీన్ అంపశయ్య, 2001, పుట. 54 )

జేమ్స్ జాయిస్ తరువాత వర్జీనియ వుల్ఫ్ చైతన్య స్రవంతి గురించి చాలా కృషి చేశారు. ఈమె 'మిసెస్ డేలోవే 'రచనను గూర్చి కోడురి వారి మాటలు ఈ సందర్భంగా గమనిస్తే "వర్జీనియా వుల్ఫ్ రచించిన 'మిసెస్ డేలోవే నవలలో డేలోవే అనేబడే నడివయస్సురాలైన మధ్య తరగతి గృహిణి జీవితంలో పన్నేండు గంటల కాలాన్ని చెబుతుంది.యాభైఏళ్ళ వయస్సుగల డేలోవే నిండు భోజనానికి చేసే ఏర్పాట్లు ఈ సందర్భంగా, ఆమె కలుసుకునే వ్యక్తులు,ఆమె వెళ్ళిన దుకాణాలు యింతే ఇందులోవున్నా కథా! అయితే వర్జీనియా వుల్ఫ్ తన కథానాయకురాలు బజార్ కు  వెళ్ళి వచ్చేలోగా వున్నపాత్రగా అంతరంగ కథలను, జ్ఞాపకాల పుట్టల్లో వివరిస్తుంది శ్రీమతి డేలోవే ఆలోచనా స్రవంతుల్లోనే మనం సెప్టెమస్, హ్యూ, పీటర్, రిచర్డ్ డేలోవే లుక్రేజియా మొదలైన పాత్రలన్నింటిని కలుసుకుంటాం. ఎన్నో అనుభూతులనందుతాం. ఆమెతో బాటే లండన్ విధుల్లో తిరుగుతాం. (కోడూరి శ్రీ రామమూర్తి 2001, పుట. 40) .

చైతన్య స్రవంతి శిల్పాన్ని వారివారి రచనల్లో ఉపయోగించారు. అయినా ముఖ్యంగా మనకు క(వి)నిపించే పేర్లు మాత్రం.

డరోతి మిల్లర్ రిచర్డ్ (Dorothy miller Richard son) : Planted Roofs, Pilgrimage, Back Water, Honey

comb. వర్జీనీయా వుల్ఫ్ (Virginia Woolf) : ఆంగ్ల సాహిత్యంలో చైతన్య స్రవంతి రచనా ప్రక్రియకు పరిపూర్ణత కలిగించిన వారిలో ఎన్నుకోదగిన మరోక రచయిత్రి వర్జీనీయా వుల్ఫ్.ఈమె రచనలు, Mrs Dalloway, To the light House, The waves. ఇంకా రచయితలు తమ రచనల్లో సందర్భాన్ని, అవకాశాన్ని, అవసరాన్ని పురస్కరించుకొని ఈ రచనా శిల్పాన్ని ఉపయోగించారు.

* కాన్రాద్ అఎకెన్ ( Conrad aiken) : Blue voyage

* థామస్ వుల్ఫ్ (Thomas Wolfe) : Look homeward

* నాథన్ ఆష్ (Nathan Asch) : Pay Day

* విలియం ఫాక్నర్ (William Faulkner) : The sound and the fury, As I lay dying

* షార్ వుడ్అండర్సన్ ( Sherwood Anderson) : Dark laughter. వీరందరి కృషి ఫలితంగా చైతన్య స్రవంతి విధానం పరాకాష్ట పొందింది. అందరిలోకి జేమ్స్ జాయిస్, వర్జీనీయా వుల్ఫ్ పాత్ర ప్రశంసనీయమైంది.

అయితే చైతన్య స్రవంతి శిల్పంలో సాహిత్య ప్రపంచంలో సంచలనాన్ని రేకెత్తించాడు మహావిజ్ఞాని, శబ్దబ్రహ్మ, బహుభాషావేత్త, మనస్తత్వవేత్త జేమ్స్ జాయిస్ ఇతడు తన జీవితాన్నంతా చైతన్య స్రవంతి తత్త్వాన్ని అర్థం చేసుకోవడానికీ ప్రయెగించడానికీ వెచ్చించాడు. జేమ్స్ జాయిస్ 'యులిసెస్' నవలను చైతన్య స్రవంతి ధోరణిలో 900 పుటలలో రచించాడు. ఈ నవలలో 'లియో పాల్డ్ బ్లూమ్' అనే ఒక సామన్య వ్యక్తి డబ్లిన్ నగరంలో 1914 సంవత్సరం జూన్ నెలలో ఒక రోజు తెల్లవారు జాము నుండి రాత్రి వరకు 18 గంటల సమయంలో గడిపిన జీవితాన్ని గురుంచి, జరిగిన సంఘటనల గురించి, అతని అంతరంగంలోని ఆలోచనలు గురించి, ప్రవర్తించిన రీతి గురించి ప్రవర్తనలకు మూలమైనా సాంఘీక పరిస్థితుల గురించి వివరించాడు హోమర్ 'యులిసెస్' నౌకయానం గురించిన తన కావ్యంలో 18 పర్వాల్లో వివరిస్తే, జేమ్స్ జాయిస్ 18 గంటల్లో 'లియో పాల్డ్ బ్లూమ్' మనసిక నౌకయనాన్ని 'యులిసెస్' నవలలో చైతన్య స్రవంతి విధానంలో రచించాడు. బ్లూమ్ మానసిక సంచారన్నే కాకుండా అతనికి సంబందించిన వ్యక్తుల మానసిక ప్రపంచాన్ని, మనసత్వాన్నీ, ప్రవర్తనను కూడ చైతన్య స్రవంతి శిల్పంలో కథనం చేసాడు

'యులిసెస్' నవలలో జేమ్స్ సభ్య సమాజం ఆమోదించని వారి భావాలనూ, భాషనూ, ప్రవర్తననూ యధాతథంగా వ్యక్తీకరించాడు. ఆనాటి సంప్రదాయవాదులను 'యులిసెస్' నవలా రచన కలవరపెట్టింది. యూరప్, అమెరిక ప్రభుత్వాలు జేమ్స్ జాయిస్ నవలను నిషేధించాయి. కాని కొంతమంది విద్యావేత్తలు నిషేధాన్ని ఎత్తివేయాలని ఆందోళనలను జరిపారు ఈ సందర్భంలో అమెరికాలో ని న్యాయమూర్తి ఉల్సీ, యులిసెస్ నవల అసభ్య గ్రంథం కాదు, జెమ్స్ జాయిస్ సాహిత్య రచనలో విశిష్ట మార్గాన్ని ఎంచుకున్నాడు. ఒక పాత్ర స్థూల రూపాన్ని వర్ణిం చడమే కాక అతని మానసిక భావాల క్షణ క్షణ ప్రవర్తనలనూ అవి త్రవ్వి పోసే పూర్వ స్మృతులనూ,

వాటివల్ల ప్రవర్తనలో కలిగే మార్పులను వివరించాడు సినిమా తెరమీద ఒక మనిషిని Focus లో చూపించి, దాని వెనుకనే అంతకన్న తక్కువ Focus లో స్మృతి పరంపరలను చూపడంవంటిది. ఒకేసారి ఇన్ని Focus లో photo తీయగల cameras లేవు. రచనా శిల్పం ధ్వార జాయిస్ సాధించాడు ! అని జాయిస్ చైతన్య స్రవంతి శిల్ప వైశిష్ట్యాన్ని కొనియాడి నిషేధాన్ని తొలగిస్తూ తీర్పునిచ్చాడు.

న్యాయమూర్తి ఉల్సీ, ఇచ్చిన తీర్పు జూయిస్ రచన ప్రతిభనే కాకుండా చైతన్య స్రవంతి శిల్ప లక్షణాలను, ప్రత్యేకతలను కూడ విదితం చేస్తు ంది జూయిస్ ప్రయేగించిన చైతన్య స్రవంతి ప్రత్యేక విధానాలను తర్వాత రచయితలు అనుసరించి మానవ బాహ్య, మానసిక జీవిత చిత్రణను తమ రచనల్లో ప్రతిబింబించారు. జూయిస్ 'యులిసెస్' నవల తర్వాత ఇరవై సంవత్సరాల శ్రమ ఫలితంగా 'ఫిన్నెగన్స్ వేక్' అనే మరో నవలను రచించాడు. 'యులిసెస్' నవలలో డబ్లిన్ నగరపు పగటి జీవితం వర్ణితమైతే 'ఫిన్నెగన్స్ వేక్' లో రాత్రి జీవితం చిత్రతమయ్యింది మానవ జీవిత చరిత్రలో ఇందులో కనిపిస్తు ంది జేమ్స్ జాయిస్ అంటే విప్లవ రచయిత శ్రీశ్రీ గౌరవాభిమానులు అధికం. జేమ్స్ జాయిస్ శాస్త్రీయ విజ్ఞాన రంగంలో ప్రఖ్యాతిచేందిన ఐన్ స్టీన్ తో, సమానునిగా ప్రశంసించాడు. దేశస్వాతంత్ర్యం కొరకు గాంధీ మహత్ముడు పోరడితే వాక్స్వాతంత్ర్యం కొరకు జాయిస్ పోరాడాడని సుత్తించారు

**5.4 చైతన్య స్రవంతి ప్రయోజనాలు :**

1. మానసిక చిత్రణ గల సాహిత్యం వలన మానవ ప్రవర్తనను గురించిన అవగహనతో పాటు తనను తాను ఆత్మపరిశీలన చేసుకోగలుగుతాడు.

2. వ్యక్తిలోని బలహీనతలను బయటిపెట్టి శుద్ధి చేస్తు ంది

3. ఈ రకమైన రచనల ద్వారా బుద్ధి వికాసం కలుగుతుంది.

4. సాంఘిక ప్రయోగ కళ ప్రయోజనంగా దీనిని చెప్పవచ్చు.

### 5.5. తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి :

పాశ్చాత్య సాహిత్యంలో చైతన్య స్రవంతి నవలా ప్రక్రియ స్థానం కల్పిస్తే తెలుగు సాహిత్యంలో మాత్రం కథా ప్రక్రియతో ఈ ధోరణి ప్రారంభమైంది. తెలుగులో చైతన్య స్రవంతి విధానానికి ప్రారంభం రచయిత శ్రీ శ్రీ. ఇతను జాయిస్ గురించిన చేసిన రేడియో ప్రసంగంలో (1941) Stream of consciousness కు సమానార్థకంగా చైతన్య స్రవంతి అనే మాటను వాడాడు. నాటి నుండి Stream of consciousness కు అనువాద పదంగా చైతన్య స్రవంతి తెలుగు సాహిత్యంలో స్థిరపడి పోయింది.

1940 సంవత్సరంలో శ్రీ శ్రీ రాసిన చరమరాత్రి అనే కథల సంపుటిలో రెండు కథలు ఈ పద్ధతిలో రాయబడ్డాయి. అవి ఒసేయ్ తువ్వాలందుకో, కోనేటిరాత్రి ఇవే చైతన్యస్రవంతి రచనలు. వీటిలో చైతన్య స్రవంతి ప్రారంభించినదే తప్ప పరిపూర్ణ స్థాయి చేకురలేదు. శ్రీ శ్రీ తరువాత బుచ్చిబాబు చైతన్య స్రవంతి పేరుతో ఈ ధోరణిలో ఒక కథ రాశారు. మల్లాది రామకృష్ణశాస్త్రి చాందొగ్యం అనే కథలోనూ, ఆర్.యస్. సుదర్శనం కొండమెట్లు అనే కథలోనూ ఈ రచనా విధానాన్ని అనుసరించారు. ఆ తరువాత నవీన్ రచించిన అంధలోకం, టెక్నికల, రెండో పెళ్ళి లాంటి కథల్లో ఈ రచనా విధానం కనిపిస్తుంది ఇటీవల కాలంలో ఆడెపు లక్ష్మీపతి రచించిన జీవనస్మృతుడు అన్న కథను, కాశీభట్ల వేణుగోపాల్ రచించిన ఘోష మొదలైనవి ఈ పద్ధతికి ఉదాహరణ గా చెప్పవచ్చు. ఈ కథల తో చైతన్య స్రవంతి ధోరణి ఉత్తమ స్థాయిని అందుకుందని చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి కథా ప్రక్రియతో ప్రారంభమైనప్పటికినీ నవలా ప్రక్రియతో అది గుర్తింపు పొందిదని చెప్పటానికి అవకాశం ఉంది. దీనికి కారణం ఈ ధోరణిని పోషించడానికి నవలా ప్రక్రయ పరిధి అనుకూలంగా ఉంటుంది. అంతేకాదు నవలా ప్రక్రియకి ఇతర సాహిత్య ప్రక్రియకు లేని కొన్ని ప్రత్యేకమైన సౌలభ్యాలు ఉన్నాయి.

ఈ విషయాన్ని నవీన్ తన ఇంటర్వ్యూలోనూ, చైతన్య స్రవంతి అనే వ్యాసంలోనూ ఇలా పేర్కొన్నారు. “కవిత్వం, నాటకం, కథ, నవల మొదలైన వివిధ సాహిత్య ప్రక్రియల్లో చైతన్య స్రవంతి ధోరణిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నప్పటికి, ఈ ధోరణి ఎక్కువగా నవలలకే పరిమితమైంది. అందుకు ముఖ్యమైన కారణం యే ఇతర సాహిత్య ప్రక్రియలకు లేని కొన్ని ప్రత్యేకమైన సౌలభ్యాలు

నవలా ప్రక్రియకుండుటయే. నవలా పరిధి చాలా విశాలమైంది. మానసిక శాస్త్రం, సాంఘీక శాస్త్రం మొదలైన వైజ్ఞానిక రంగాల్లో మానవుడు కనుకున్న అనేక నూతన విషయాలకు కళారూపం ఇవ్వటంలో నవల విజయవంతమైనట్లుగా, మరే సాహితీ ప్రక్రియ కాలేదు." (నవీన్ అంపశయ్య, 2001 పుట .60).

చైతన్య స్రవంతి నవలా ఇందొక ముఖ్యమైన ఉదాహరణ. చైతన్య స్రవంతి ధోరణిని పరిపూర్ణ స్థాయిలో అనుసరిస్తూ రాయబడిన మొదటి నవల నవీన్ అంపశయ్య. దీని కన్నా ముందు రా. వి శాస్త్రి అల్పజీవిలో అక్కడక్కడా ఈ ధోరణి కనిపించిన అది ప్రధాన పాత్రల స్వభావాన్ని చిత్రించడానికి మాత్రమే పరిమితమైంది కాని అంపశయ్యలో నవల అద్యంతం అన్ని సందర్భాల్లోనూ, సన్నివేశాల్లోనూ ఈ ధోరణి నిర్వహించబడింది. యూనివర్శిటి విద్యార్థి జీవితంలో ఒక రోజులో ఎదురైన అనుభవాలు, సంఘటనలతో ఈ నవల రాయబడింది.

ఈ నవలలో ఈ చైతన్య స్రవంతి విధానం పాశ్చాత్య రచన అయినా యులిసెస్ లో ఉన్నంతటి సంక్లిష్ట రూపం కాదు. సులభ పద్ధతిలో చాలా సరళంగా, సగటు పాఠకుడికి అర్థమయ్యేలా అంపశయ్య రాయబడింది. అయినా చైతన్య స్రవంతి రచనగా తెలుగు సాహిత్యంలో అంపశయ్య పొందిన గుర్తింపు విశిష్టమైంది

"ఈ నవలలో చైతన్య స్రవంతి శిల్పానికి, అభ్యుదయ భావాలకు సమన్వయం కుదిర్చే ప్రయత్నం కూడా జరిగింది. ఈ నవలల్లోని ప్రధాన పాత్ర రవి. రవిని కేవలం తన సుప్త చైతన్యంలోని యేవో అదృశ్య శక్తులతో పోరాడుతూ, తన భావాలు సమాజంతో సంబంధంలేని వ్యక్తిగా రచయిత సృష్టించలేదు. రవి ఒక సమాజంలోని వ్యక్తి. రవి తన చుట్టూ ఉన్న సామాజిక శక్తుల ప్రభావం అతని చైతన్యంలో ఒక భాగం. అతని చేష్టలకు, అతని ఆలోచనలకు సామాజిక శక్తుల ప్రేరణ చాలా ఉంది. రవికి సమాజంతో ఘర్షణ తప్పలేదు. రవి ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవాడు. తాను పేదవాడినన్న చైతన్యం నిరంతరం అతనిలో మొదలుతూనే ఉంది. పేదవాడికి, ధనికునికి వర్గపోరాటం తప్పదన్న వాస్తవాన్ని కూడా అంపశయ్య చిత్రించింది.

అలాగే వ్యక్తిగా తాను బలహీనుడని, తనేదైనా సాధించగలిగితే అది తన చుట్టూ ఉన్న తన భావాలతో ఏకీభవించిన వాళ్ళందరితో, తాను ఐక్యమైపోయినప్పుడే నని తెలుసుకుంటాడు రవి. Well organized సమూహంలో ఐక్యమైపోతేనే తనేమైన సాధించగలనని సత్యాన్ని నవల చివర్లో రవి

అనుభవ పూర్వకంగా తెలుసుకుంటాడు." (తెలుగులో చైతన్య స్రవంతి నవల నవీన్. వేకువ సాహిత్య త్రైమాసిక ఏప్రిల్ - జూన్ 1972, పుట. 45 )

తెలుగు రచయితలు చైతన్య స్రవంతి విధానాన్ని రెండు రకాలుగా ఉపయోగించుకున్నారు. మెదటి రకం జేమ్స్ జాయిస్ రచనా శిల్పాన్ని అనుసరిస్తూ కథకెక్కువ ప్రాముఖ్యాన్ని ఇవ్వకుండా కొన్ని గంటల పరిమిత సమయంలో జరిగిన సంఘటనలను, పాత్రల మనస్సులో చెలరేగిన సంఘర్షణలను, స్పందనలను, స్మృతులను వివరించడం.

రెండవరకం -పాత్రల అంతరంగాల్లోని భావ స్రవంతిని తెలపడానికి కథానుగుణంగా, అక్కడక్కడ, అవసరమైనప్పుడు చైతన్య స్రవంతి విధానాన్ని జేమ్స్ జాయిస్ రచనాశిల్పాన్ని అనుసరిస్తూ, కొద్ది గంటల కథా కాలాన్ని నవలలో చిత్రించినవారు నవీన్, వినుకొండ నాగరాజు, పరిమళాసోమేశ్వర్. ఆద్యంతం చైతన్య స్రవంతి కథనంలో సాగిన మొట్టమొదటి నవల నవీన్ అంపశయ్య. ఈ నవలలోని ఇతివృత్తం రవి అనే విద్యార్థి దినచర్యలో 18 గంటల కాలానికి చెందింది. పరిమళాసోమేశ్వర్ అంతరంగ తరంగాలు అనే నవలలో ఒక గుమస్తా గడిపిన 15 గంటల కాలానికి సంబంధించిన వివరణ ఉంది. వినుకొండ నాగరాజు విశ్వవిద్యాలయ విద్యార్థి దినచర్యలోని 3 గంటల కాలాన్ని ఎంత దూరం అనే నవలలో, నాలుగు గంటల కథా కాలాన్ని ప్రేమికుడు, ఊబిలో దున్న, తాగు బోతు నవలల్లో చిత్రించాడు.

నవలల్లో, సందర్భానుసారంగా పాత్రల అంతరంగంలోని సంఘర్షణను వ్యక్తం చేయడానికి చైతన్య స్రవంతిని అక్కడక్కడ ఉపయెగించిన నవలా రచయితలు రా. వి శాస్త్రి అల్ప జీవి, బుచ్చిబాబు చివరకు మిగిలేది. వడ్డెర చండీదాసు హిమజ్వాల, అనుక్షణికం. డా.వి చంద్రశేఖర్ ఐదు హంసలు. కాశీ భట్ల వేణుగోపల్ నేను - చీకటి, తపన.

చైతన్య స్రవంతి శిల్పానికి కొన్ని ప్రత్యేకమైన విధానాలున్నాయి మనిషి మనస్సులోని భావాలను, ఊహలకు, అనుభూతులకు, జ్ఞాపకాలను ప్రాధాన్యం ఉంటుంది. కానీ కథకు ఎక్కువ ప్రాముఖ్యముండదు. అంతరంగంలోని ఆలోచనలు కూడ ఒక పద్ధతి ప్రకారం కాకుండా అలలు అలలుగా తేలిపోతుంటాయి. ఒక విషయంలో నుండి మరొక విషయంలోకి వర్తమానంలో నుండి గతంలోకి, గతంలో నుండి భవిష్యత్తు లోకి ఆలోచనలు సాగిపోతుంటాయి ప్రవాహశీలమైన అంతరంగంలోని భావ స్రవంతి అందరిలోను ఉండడం వల్ల పాఠకులు పాత్రలతో తాదాత్మ్యం

చెందుతారు. చైతన్య స్రవంతి విధానంలో ఆలోచన ప్రవాహం ఏ విధాంగా సాగుతుందో కొన్ని నవలల్ని పరిశీలిద్దాం....

నవీన్ అంపశయ్య నవలలో నిద్ర నుండి లేచిన రవి అంతరంగ ఆలోచన స్రవంతి "అద్దంలోని తన ప్రతిబింబం మీద దృష్టి పడింది. కళ్ళు ఎర్రగా జ్యోతుల్లాగ నెత్తంతా రేగి దేవదాసురూపం. రాత్రంతా నిద్రలేదు. ఎప్పుడో ఒంటిగంటకు నిద్రపోయాడు. కళ్ళకింద నల్లగీతలు. నెత్తిలో అక్కడక్కడ తెల్లవెంట్రుకలు కూడ ఉన్నట్టున్నాయి. అదేమిటి? తనకింకా ఇరవైయేళ్ళు కూడ నిండలేదు. ముసలాడై పోయాడా? రామయ్య తాత అనేవాడు. ఇప్పటి వాళ్ళు 15 ఏళ్ళకే ముసలివాళ్ళయి పోతున్నారని, పక్కశాల్తీ తప్పుకుంది

మొదట వాష్ బేసిన్ దగ్గర కెళ్ళాడు. బ్రష్ చేసుకోవడం పూర్తి చేసి మొహం కడుక్కోవటం మెదలెట్టాడు. నీళ్ళు, నీళ్ళు, నీళ్ళంటే తనకిష్టం. చిన్నతనంలో బావుల్లోకి వెళ్ళి గంటలు ఈతకొడ్తూ గడిపేవాడు. తెల్లగా శుభ్రంగా జలజలా పారిపోయే నీళ్ళంటే తన ప్రాణం. నీళ్ళు రాత్రి కలలో నీళ్ళలో కొట్టుకపోతున్నాడు. ఔను... అమ్మ... తనలో మాట్లాడలేదేమిటి? చిత్రం అమ్మ తనలో మాట్లాడకుండా ఉంటుందా? ఇంపాజిబుల్..... ఔను ఎలా మాట్లాడుతుంది? తను అమ్మకు నాన్నకు చేస్తున్న అన్యాయానికి తనని వాళ్ళు క్షమిస్తారా? వాళ్ళ జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. మొహం కడగటం పూర్తి చేశాడు. పంపు తిప్పేసి రూమ్ కి నడుస్తున్నాడు పోతూ పోతూ మళ్ళీ ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్ చేసి ఆఫ్ చేశాడు" ( నవీన్ అంపశయ్య, 2005 పుట 17 )

రవి ఆలోచన ప్రవాహం ఒక విషయంలో నుండి మరొక విషయంలో అకస్మాత్తుగా దూకడాన్ని, ఒక దృశ్యం నుండి మరొక దృశ్యంలోనికి, గతంలో నుండి వర్తమానానికి వర్తమానం నుండి గతంలోకి యథేచ్ఛగా ప్రవేశించడాన్ని గమనించవచ్చు. తన బాధ్యాతారాహిత్య ప్రవర్తన వల్ల తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నానని రవి ఆవేదన చెందడం ఆత్మ విమర్శ చేసుకోవడం కూడ గుర్తించవచ్చు

సామాన్యంగా కథలో, నవలల్లో రచయిత పాత్రల స్వరూప స్వభావాదులను ప్రవర్తలను వివరిస్తుంటాడు పాత్రల జీవిత విధానాల గురించి వాఖ్యానాలు కూడ చేస్తుంటాయి చైతన్య స్రవంతి విధానంలో మాత్రం రచయిత పాత్రల గురించి పాఠకులకు ప్రత్యక్షంగా వివరించాడు

పాత్రల జీవిత విధానాలనూ, గుణ గణాలనూ, వాటిని ప్రభావితం చేస్తు న్న సామాజిక పరిస్థులను రచయిత చైతన్య స్రవంతి శిల్పంలో ప్రతిబింబిస్తా డు

వినుకొండ నాగరాజు రచించిన తాగుబోతు నవలలో కథానాయకుడు మాదిగ లింగడు పొలం నుండి ఇంటికి పోతున్నప్పుడు అతని మనస్సులో అనేక ఆలోచనలు, స్మృతులు, అనుభవాలు మెదలవుతాయి. అటువంటి సన్నివేశాన్ని మనం ఈ నవలలో చూడవచ్చు.

"నాయంగా కూడెట్టరా అంటే యెవ్వడూ పెట్టడు అందితే జుట్టు, లేకపోతే కాళ్ళు పిల్లోళ్ళను బడికి పంపమంటరే ఈళ్ళంతా లేకపోతే ఆర్నెళ్ళంటా మళ్ళీ ఒక సారి సూసొత్తా మా బాబెవడు గడించి నాకిచ్చెల్ల లేదు ఆ బ్బాయికి పదేళ్ళనించి నౌకరియే లేదంట యేంటిశ జోరీగ యెంటిది? కాల్లో యేదో దిగిందల్లా వుందే? బాగా దిగిందా యేమిటి? ఒక్క పాత సెప్పుల జోడు బాగు సేయించుకున్న పాపాన పోలేదు గందా గోడారోడికి సెప్పుల కరువు అయినా మనువు కట్టుకున్న లంజను ఎవరునమ్మమన్నాడు? ముగ్గురు పిల్లల్ని కందా.... ఇప్పుడెందుకు పోయినట్టు ?".

లింగని మనస్సులోని ఆలోచనా తరంగాలను రచయిత చైతన్య స్రవంతి శిల్పం ద్వార వివరిస్తూ, అతని బతుకులోని వెతలను, దయనీయమైన స్థితిని కూడ సూచిస్తా డు సమాజంలోని అన్యాయాలను, నిరుద్యోగ సమస్యనూ కన్న పిల్లలను చదివించుకోలేని లింగని దౌర్భాగ్య స్థితిని పాత చెప్పులను కుట్టించుకోలేని దీన స్థితిని కూడ వ్యక్తం చేసాడు కుల రక్కసి పాదాల కిందా నలిగిపోయి సాంఘికంగా, ఆర్థికంగా కృంగిపోయిన లింగని స్థితిగతులను అతని భావ స్రవంతిలో రచయిత ధ్వనింప చేసాడు. లింగని తాగుబోతు తనాన్ని, దారిద్ర్యాన్ని భరించలేక అతని భార్య పిల్లలనూ, భర్తనూ వదిలిపోయిన విషయాన్ని కూడ చైతన్య స్రవంతి పద్ధతిలోనే తెలిపాడు

చైతన్య స్రవంతిలో పాత్రల అంతరిక స్వాగతం లేదా అంతరిక భాషణం ముఖ్యమైన అంశం. నాటకాల్లోని స్వాగతాలు ప్రేక్షకుల కొరకుద్దేశింపబడుతాయి. ఇవి క్రమ పద్ధతిలో ఉంటాయి. చైతన్య స్రవంతిలోని స్వాగతాలు మాత్రం క్రమ రాహిత్యంగా ఉంటాయి వ్యక్తి మనస్సులోపలి పొర్లోని ఆలోచనలు గందరగోళంగా, గజిబిజిగా, అస్తవ్యస్తంగా అసభ్యంగా కూడ ఉంటాయి వాటిని సంస్కరించినా, వడబోసినా వాస్తవికత నశిస్తుంది అందుకే ఉన్నదున్నట్లుగా మొత్తం

అంతస్స్రవంతిని చిత్రించాలనే తపనతోనే అంతరిక స్వాగతాలను యధాతథంగా చైతన్య స్రవంతి ధోరణిలో పేర్కోవడం జరుగుతుంది. అంతరిక స్వాగతంలో రెండు విధాలున్నాయి.

1. ప్రత్యక్ష అంతరిక స్వగతం 2. పరోక్ష అంతరిక స్వగతం.

ప్రత్యక్ష అంతరిక స్వగతంలో రచయిత జోక్యం కన్పించదు. అంతరంగంలోని ఆలోచనల వాస్తవ చిత్రీకరణకే ఎక్కువ ప్రాధాన్యముంటుంది

రా.వి. శాస్త్రి అల్పజీవి నవలలో సుబ్బయ్య అంతరంగం ప్రత్యక్ష అంతరిక స్వగతానికి ఒక ఉదాహరణ. దీనిలో రచయిత జోక్యం ఎక్కడా కన్పించదు.

ఛా, ఛా, వెధవ లోకం వెధవ మనుష్యులు

ప్రళయం వచ్చి అంతా అంతమైతే బావుంటుంది

మనషన్న ప్రతి వాడూ నాశనం కావాలి.

అందరికన్న ముందు గవరయ్య చావాలి.

మిగతా అంతా ఉన్న పరవాలేదు.

గవరయ్య చచ్చిపోవాలి.

హబ్బ?

ఈ రాత్రే గవరయ్య చచ్చిపోతే ఎంతహాయిగా ఉంటుంది...( రా.వి శాస్త్రి 2001, పుట. 98)

"గవరయ్యొస్తే ఏం చేస్తా డు?

అయిదు వందలు ఇమ్మని అడుగుతాడు.

అడగనీ పదిసార్లు, వందసార్లు, వెయ్యిసార్లు, లక్షసార్లు

అడగనీ

నిల్చున్న పాట్న అయిదువందలివ్వగలనా?

నేనేం జమిందార్నా ?  కాంట్రాక్టర్నా ?

అంత సొమ్ము ఇచ్చుకోగల్నా

ఇవ్వలేనె! ఇవ్వలేను” (రా.వి శాస్త్రి 2001, పుట 118 )

పరోక్ష అంతరిక స్వగతంలో పాత్రల ఆలోచనా తరంగాలను పాఠకులకు తెలపడానికి రచయిత జోక్యం అక్కడక్కడ కన్పిస్తు ంటుంది

వందేమాతరం పాటని ఫిలింలలో పాడనివ్వరట......ఇరవై ఏళ్ళకిందటి నాన్ కో ఆపరేషను పాటలు జ్ఞాపకం తెచ్చుకుంటున్నాడు.

‘నిరాకరణమును మిఠాయి ఇదిగో......’

‘కన్వర్ట్ కన్వర్ట్ హాల్లో కష్టమర్సు అంటూ నాన్కోపారేషనను నవీనమతమునా’

ఈ అంతరిక స్వగతం శ్రీశ్రీ ఒసే తువ్వాలందుకో  కథలోని పాత్రది. స్వగతం మధ్యలో రచయిత జోక్యం చేసుకొని ఇరవై ఏళ్ళకిందటి నాన్ కో ఆపరేషను పాటలు జ్ఞాపకం తెచ్చుకుంటున్నాడు అని పాత్ర మానసిక ప్రవర్తనను వెల్లడించాడు

### 5. 6. చైతన్య స్రవంతి - కథలు

ఆధునిక సాహిత్య ప్రక్రియలైన నవల, కథా విస్తృతంగా సమాజాన్ని మానవ జీవితాన్ని, అనుభూతులను, అనుభవాలను అనేక కోణాల నుంచి స్పృశించే అవకాశం ఎక్కువ ఉంది. అయితే ఈ ప్రక్రియలో కొంత కాలం నుండి మూస ధోరణిలో ఎక్కువ కథలు వచ్చాయి. అంటే రచయితలు బాహ్య జగత్తుకే ఎక్కువ అవకాశం కల్పించారు. తదనంతర కాలంలో ప్రత్యేకంగా 19 వ శతాబ్ధంలో మనస్తత్వ సిద్ధాంతాలు వెలువడడం సాహిత్యానికి ఎంతో ప్రభావితం చేశాయి ఆయా సిద్ధాంతాల అవగహన వల్ల కథనాకథనం, శిల్పం, పాత్ర చిత్రణలోను రచయితల ధోరణి మారింది. కథ, నవలలో వ్యక్తి అంతరంగ ప్రపంచాన్ని ప్రదర్శించే ప్రయత్నం మొదలైంది ఈ ప్రయత్నంలో మొదటి అడుగు వేసినవారు శ్రీ శ్రీ అది చైతన్యస్రవంతి శిల్పంతోనే కావడం గమనార్హం. ఆ తరువాత బుచ్చిబాబు, రా.వి శాస్త్రి నవీన్ మొదలైన రచయితలు, రచయిత్రులు ఈ శిల్పంతో రచనలు చేశారు.

తెలుగు సాహిత్యంలో వెలువడిన చైతన్య స్రవంతి రచనలు తక్కువ మోతాదులో మాత్రమే వచ్చాయి. కేవలం వేళ్ళ మీద లెక్కించదగినన్ని మాత్రమే ఉన్నాయి. తెలుగులో వచ్చిన ఈ శిల్ప రచనలు సంఖ్యలో తక్కువయినా ప్రయోజనం దృష్ట్యా ఈ రచనా ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నదని నిరూపించగలవు.

పాశ్చాత్య రచయిత చైతన్యస్రవంతి రచనా శిల్పానికి ఆద్యులైన వారు జెమ్స్ జాయిస్. ఇతని ప్రభావం వలనే శ్రీ శ్రీ తెలుగు సాహిత్యానికి చైతన్య స్రవంతి శిల్పాన్ని పరిచయం చేశాడు ఈ పద్ధతిలో తెలుగులో మొట్టమొదలు ప్రయోగాలు చేసిన రచయిత శ్రీ శ్రీ యే అని చెప్పాలి. పాశ్చాత్య సాహిత్యంలో ఏ కొత్త ప్రయోగం ప్రారంభమైనా దానిని వెంటనే తెలుగులో తీసుకురావాలని ప్రయత్నించిన వాళ్ళల్లో శ్రీ శ్రీ ముఖ్యుడు. ఆయన చరమరాత్రి పేరుతో వెలువరించిన కథాసంకనంలో ఒసేయ్ తువ్వాలందుకో, కోనేటిరావు అనే రెండు కథల్లో ఈ చైతన్యస్రవంతి శిల్పధోరణులు కన్పిస్తా యి ఈ కథల్ని శ్రీ శ్రీ 1946 లో రచించాడు. కోనేటిరావు అనే ఓ గుమస్తా మస్తిష్కంలో మెదిలే ఆలోచనల్ని కోనేటిదినం, కోనేటిరాత్రి, కోనేటి జన్మ అన్న మూడు భాగాలుగా శ్రీ శ్రీ రచించాడు.

ఒసే తువ్వాలందుకో కథా కాలం పది నిముషాల నుండి ముప్ఫయి నిముషాల వరకు ఉండవచ్చును. ఇందులో శర్మ స్నానం చేయడానికి బాతు రూంలోకి వచ్చి స్నానం ముగించే వరకు జరిపిన ఆలోచనా స్రవంతి ఈ కథ. ఈ కథలో ఇద్దరి చైతన్యస్రవంతి కన్పిస్తుంది కథానాయకుడు శర్మ అతని భార్య ఏక కాలంలో అనగా స్నానం చేస్తున్న శర్మ వంట చేస్తూ అతని భార్య ఆలోచనా ధోరణులను ఈ కథ తెలియజేస్తుంది గతాన్ని అందులోని ఆనందాన్ని అనుభూతులను, స్మృతిలోకి వెళ్ళుతూ చేజారిన భవిష్యత్ సుఖాలను ఆలోచిస్తూ, వర్తమానంలోని ఇబ్బందులను వాటికి కారణమైన వారిని అసహ్యించుకుంటూ రాజీపడి జీవించే సగటు దంపతుల కథ ఇది.

చైతన్య స్రవంతిలో పాత్ర ప్రవర్తన ద్వారానే అతని మానసిక స్థితిగతులను చెప్పడం జరుగుతుంది. ఈ కథలో ఆఫీసుకెళ్ళడానికి తయారవుతున్న ఓ భర్త బాత్ రూంలో స్నానం చేస్తూ భార్యతో ఒసేయ్ తువ్వాలందుకో అన్న మాటను కథాంశంగా తీసుకొని శ్రీ శ్రీ రచించాడు. బాత్ రూంలో స్నానం చేస్తూన్నప్పుడు ఒక వ్యక్తి మనస్సులో చెలరేగె ఎన్నో ఆలోచనల్ని ఆంతరంగిక స్వగతాల రూపంలో శ్రీ శ్రీ ఈ కథను రచించాడు.

"తలుపు తీశాడు తోశాడు. తడుసుకుంటూ వెళ్ళాడు. అలాగే... సబ్బు తెచ్చుకున్నాడు, గదిలోకి వెళ్ళాడు. మళ్ళీ తలుపు తేశాడు. మరో నాలుగు చెంబులు పోసుకున్నాడు. ఈలతో పాడుతున్నాడు. భాగ్యంపాటు ప్రా ప్రా....షీ షీ...ప్రా..... ప్రా ష ష......

ఏమిటో వెధవ బతుకు....స్నానం......భోజనం....తాంబూలం.... బట్టలు.....బొళ్ళూ వెయ్యాలి. ఆఫీసుకు టైమయిపోతుంది. వంటయిందో లేదో రోజూ ఇదే యేడుపు. వారానికి రెండు ఆదివారాలూ, నెలకు డజను ఫస్టు తారీఖులూ ఉండకూడదు? దొరల దేశాల్లో ప్రతి ఆదివారం జీతాలిస్తారు కాని ఏం లాభం? తాగేస్తారు దొరలకి చలివెయ్యదూ? స్నానం చెయ్యరూ? ఉన్న దుస్తులు వేసుకుంటారు. మాసిపోయిన గడ్డం చేసుకుంటే పూలు కోటు విప్పినట్టుంటుంది" ( శ్రీ, శ్రీ 2008 పుట. 41 )

అంతేకాకుండా ఈ కథలో శర్మ స్నానం గదిలో స్నానం చేస్తూ, చన్నీళ్ళు మీద పోసుకుని చలికి వణుకుతూ వేడినీళ్ళు పెట్టమంటే కట్టెలు లేవన్నదని భార్యను విసుక్కుంటాడు. దీన్ని బట్టి

చూస్తే వాళ్ళు మధ్య తరగతి కుటుంబీకులని మనకు తెలుస్తుంది ఇది వర్తమాన విషయాన్ని సూచిస్తుంది

చైతన్య స్రవంతి ధోరణికి చక్కని ఉదాహరణ గర్భిణిగా ఉన్న భార్య గురించి ఆలోచించిన విధానం. ఇది భూత కాలమును సూచించే అంశంగా ఉంది. "అయినా పాపం ఒక్కత్తె ఇంటి పనులు అంతా చేసుకోవాలి. ఒక్కొక్క మారు చూస్తే జాలేస్తుంది కడుపుతో ఉంది కూడాను....కడుపు తోముకుంటున్నాడు. చిన్నప్పుడు మా అమ్మ ఒళ్ళంతా తోమి కడుపు మాత్రం తోమేది కాదు. ప్రేమ ఉండదట. కడుపు ప్రేమ, కడుపు వల్ల ప్రేమ, ప్రేమవల్ల కడుపు. To make love అంటాం." ( శ్రీ శ్రీ, 2008, పుట 38) ఇలా కొనసాగుతుంది. ఈ కథ రెండు పాత్రల చైతన్య స్రవంతి విధానంగా వున్న శర్మ పాత్రకే ఎక్కువ అవకాశం యివ్వడం, తన భార్య ఆలోచనా స్రవంతి మరుగున పరిచి, శర్మ పాత్రే ఆధిక్యత చూపడం కన్పిస్తుంది

ఈ కథలో మరొక్క అంశం ఏమిటనగా చైతన్య స్రవంతి ధోరణిలో స్త్రీ పాత్రను ప్రవేశపెట్టడం రచయిత్రులు సైతం స్త్రీ పాత్ర ద్వార చెప్పించలేని అంశాలను శ్రీ శ్రీ, తన కథలో తెలియ జేసిన విధానం ప్రశంసించదగినదిగా ఉంది. భార్య తన అంతశ్చేతనలోని భావాలను ఎలా తెల్పుతుందో గమనిస్తే "ఎందుకో ఈ జైళ్ళకి వెళ్ళడం? ఎవరి స్వాతంత్ర్యం కోసం? ఆడదానికి అడుగుతీసి అడుగువేసే అధికారం లేదుకదా. నేనసలు పెళ్ళి చేసుకొననే అన్నాను. స్వతంత్రంగా బతుకుదామనుకున్నాను. నాలుగేళ్ళలోనే నా బతుకెంత నాశనమయి పోయిందో, రెండుమార్లు ఆసుపత్రిలో పడ్డాను. ఈ మారాయినా నిలుస్తుందో నిలువదో, వీడికేవో జబ్బులున్నాయి. ఏవో దురలవాట్లున్నాయి. ప్రతి రాత్రి ఆలస్యంగా ఇంటికి రావడమే." ( శ్రీ శ్రీ 2008 పుట 37 ) ఇలా భార్య, భర్తను అనుమానించడం ఉపచేతనలో భర్త, భార్య చావు, రెండో పెళ్ళిని కోరుకోవడం లాంటివి మనసులో దాచకుండా చక్కగా తెలియజేశారు.

ఈ కథలో చైతన్య స్రవంతి ధోరణిని బట్టి అతను విద్యావంతుడని తెలుస్తుంది కాని నిజానికి శర్మ ఎలాంటివారో శర్మ భార్యతో చైతన్య స్రవంతితో తెలియజేయడం చక్కగా ఉంది. ప్రధానంగా ఈ కథకు ముగింపు చాలా బాగుంది. శర్మ స్నానం ముగించుకొని మొగాడు అథార్టీ చేస్తూ ఉంటేనే ఆడది అణిగి మణిగి ఉంటుంది. లేకపోతే ఈ ఆడవాళ్ళకి పట్టుపగ్గాలుంటాయా. శ్రీ శ్రీ ఆనాటి సమాజంలో పురుషాధిక్యతను చాటడం కన్పిస్తుంది

ఈ కథ ముగింపు వాక్యం చూస్తే చైతన్య స్రవంతి కథకు భిన్నంగా సహజ రీతిలో కథ అనిపించడం కూడా విశేషం. జీవితాన్ని తెలియజేయడానికి నవల రాయనవసరంలేదు. నవలలో చిత్రించదలచుకున్న విషయాన్ని కేవలం రెండు ఘటనలతో, నాలుగు పేజీలలో చిత్రించడం ప్రతిభాశాలి అయిన రచయిత చేయగలడు. దీనికి చైతన్య స్రవంతి ధోరణి ఎంతగానో సహకరిస్తు ంది అనడానికి శ్రీ శ్రీ కథ మచ్చుతునక.

చైతన్య స్రవంతి ధోరణి కథల్లో ప్రథమ పురుషలో కొనసాగాలి రచయిత నేరుగా ప్రవేశించగూడదు. అయితే శ్రీ శ్రీ ప్రవేశించిన తీరును గమనిస్తే "ఏమిటో నానా చెత్త రాసేస్తు న్నారు ఇది రాయవచ్చు ఇది రాయగూడదు అనే వివక్షత పోయింది. ఏమైనా అంటే ఫ్రాయిడ్ అంటారు. ఇమాజినేషన్ కు జబ్బు చేస్తేనే ఇలాంటి పేలాపనలు. నేను కన్సర్వేటిని. ఉన్న దాన్ని నిలబెట్టుకోవాలనుకుంటాను." ( శ్రీ, శ్రీ, 2008 పుట 37) ఇలా కలజేసుకోవడం చైతన్య వంటి శిల్పానికి ఆటంకం కల్గేవిగా ఉన్నాయి. అయితే శ్రీ శ్రీ కథన శైలిలో ఉన్న వేగంవల్ల సూక్ష్మంగా పరిశీలిస్తూ నే తెలుస్తు ంది మామూలుగా గుర్తు పట్టలేము. ఏది ఏమైనా మధ్య తరగతి కుటుంబ జీవితాన్ని వారి సంస్కారాన్ని ఎంత సజావుగా సాగిపోతుందో కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలో తెలియజేశారు శ్రీ శ్రీ.

చైతన్యస్రవంతి శిల్పంలో నడిచిన మరో కథ కోనేటి దినం. ఈ కథ పూర్తి పేరు మ రా రా శ్రీ జ టావల్లభుల కోనేటి రావు. పంతులుగారి దినచర్యగా చర్చగా గడిపే సమాయాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోని కోనేటిరావు దినచర్య ఎంత యాంత్రికంగా సాగుతుందో ఈ కథ ద్వారా తెలుస్తు ంది ఓ ఉద్యోగి ఆఫిసుకు వెళ్ళి పనిచేయడం ఎంత రోటిన్ గా అలవాటాయిందో ఈ కథలో అద్భుతంగా చిత్రీకరించారు శ్రీ శ్రీ కోనేటి రావు ఆఫీసుకు ఆలస్యమవుతుందని హడవుడి పడుతున్న మన:స్థితిని చిత్రించాడానికి విరామ చిహ్నాలు లేని కలగాపులంగా ఉండే భావాలతో కూడిన శైలిని శ్రీ శ్రీ వాడటం జరిగింది. ఆఫీస్ వెళ్ళాలని తయారవుతూ "ఆఫీస్ కాగితాలు అరుపులు వినబడతున్నాయి అనడం ద్వారా ఆఫిసులో పేరుకు పోయిన పైళ్ళ గురించి అంతేకాకుండా కోనేటి కాగితాలు దొరనిండ కోపం జోళ్ళలో కాళ్ళు జోర బడ్డాయి. కాళ్ళు శరీరాన్ని మూటవట్టి మోస్తున్నాయి. ( శ్రీ, శ్రీ, 2008 పుట 30) అనడం ద్వారా ఆఫీస్ లో పేరుకుపోయిన పని గురించి పై అధికారులు అసంతృప్తిని వ్యక్తపరచడం, అది వేధింపులను కూడా తెలియపరుస్తు ంది

ఈ ప్రభుత్వ యంత్రాంగంలో ఏ పని అయిన పద్ధతి, రూల్స్ ప్రకారం నడువాల్సిందే తప్ప బుర్ర ఉపయోగించే అవసరము ఉండదు. ఈ అంశాన్ని శ్రీ శ్రీ ఇలా ప్రకటిస్తా డు "కోనేటి రావు సీట్లో కూర్చుంటు పాగా తీసి బల్లమీద పెట్టి వెదురుగుండా గోడ గడియారము కుశల ప్రశ్న వేస్తే కోనేటి కళ్ళు కృతజ్ఞత తెలియజేశాయి కాబోలు. పాగా పక్కనే తలకాయ కూడ తీసి పదిలంగా పెట్టి పనిలో మునిగి పోయింది. యంత్రంలో యంత్రం. యిలా అనుకుంటూ సాయంత్రం ఆఫీసు పని ముగించుకొన్న తరువాత కోనేటి రావు మళ్ళీ మనిషి రూపం ధరించి ఇంటికి బయలుదేరుతాడు.

శ్రీ శ్రీ తన రచనలలో వివిధ పాశ్చాత్య ధోరణులను ప్రవేశపెట్టడం జరిగింది. శైలి పరంగ చూస్తె శ్రీ శ్రీ అంతర్లీనంగా దృశ్యాన్ని చూపెచే కథనా పద్ధతి స్పష్టంగా తెలుస్తు ంది కోనేటి రావు టిఫిన్ కని వెళ్ళి, కాఫీ తాగి వచ్చి కూర్చోని సాయంత్రం ఎప్పుడవుతుందా అని ఎదురుచూసి అలసిపోయిన మోహం చూస్తే "కోనేటి చేతులు కోటు బొత్తా యి తీస్తె లాల్చీ బొత్తా యిలు బనియన్ చినిగిపోయిన చోట్లు సరిగా కడుపు దగ్గర మీరు తలుపు తెరిచినట్టుగా చర్మం తొలగించి కడుపు పైకి తీసి పట్టుకున్నాడు. రెండు పొంగరాలు తినాలనికోని డబ్బు ఖర్చవుతోందని ఒకటే అడగబోయి అజీర్ణం చేస్తు ందని అదీ మనేస్తా డు కోనేరు కడుపుకు ఒక గళ్ళా తగిలించి కప్పున్నర కాఫీ మాత్రం అందులో పోసి గళ్ళా పారేసి కడుపుని దాచేసి చర్మ తలుపు మామూలుగ మూసేసి లాల్చి బొత్తా లూ అఖర్న కోటు బొత్తా యిలు కోనేరు వెళ్ళి మళ్ళీ కుర్చీలో కూలబడతాడు.

అంతే కాకుండా సాయంత్రం ఎప్పుడవుతుందా అని ఎదురు చూస్తూ పనిలో అలసి పోయిన విధానాన్ని వర్ణించిన తీరు ఏంతో అమోఘం. అదేదో చూద్దాం "సాయంత్రం కోసం కూర్చీ వీపున కోటు మళ్ళీ ఆఫీసు వెళ్ళు మళ్ళీ మామూలు ప్రకారం తిరిగే మర క్రమక్రమంగా కరిగిపోయే కాలం క్రమంగా తనకు తెలియకుండానే ఆలసి ఎడమ చెయ్యి ఊడిపోయి కింద పడిపోయింది. కుడిచెయ్యి మాత్రం రాజపుత్ర వీరుని కరం యుద్ధ రంగంలో కత్తిని వదలనట్లు కలాన్ని వదలకుండా గట్టిగా కాళ్ళ స్ర్కూల్లు సరిగ్గా లేవు. కీళ్లు పట్టుతప్పి పోతున్నాయి. సంధ్యావేళ సాక్షాత్కరిస్తే బాగుండును నా ఎడంకాలు ఎక్కడికో వెళ్ళిపోయింది. సాయంత్రం దాకా సెలవిచ్చేశాను. ఈ మరలో భాగాలు ఎక్కడివక్కడ ఊడిపోతున్నాయి. వీటికి నా సెలవు కూడానా, వీటికి నా లక్ష్యం లేదు". ( శ్రీ, శ్రీ, 2008 పుట 31 )

ఈ విధంగా శ్రీ శ్రీ కథల్లో చైతన్య స్రవంతి విధానం ఉందని చెప్పవచ్చు. అంతేకాకుండా జెమ్స్ జాయిస్ లాంటి రచయితలు చేసిన పని శ్రీ శ్రీ చేయడం కన్పిస్తు ంది

శ్రీ శ్రీ చైతన్య స్రవంతి శిల్పంలో విచిత్రమైన పదాలతో; ధ్వన్యనుకరణ శబ్దాలు, ఇతర పదాలు వాడి రక్తి కట్టించిన మహకవి అతను ఏ విధంగా వాక్ప్రివాహాన్ని వాడాడో చూద్దాం. "ఆఫీసు అరమైలు దూరం కోనేటి కాళ్ళు కొలుస్తు న్నాయి దూరాన్ని కరుస్తు న్నాయి గడ్డి, ఇంతే నాబతుకు. పగలంతా బతుకును ఆఫీసులో పచ్చకర్పూరంలా వెలిగించ వలసిందే వెచ్చించవలసిందే వెధవ బతుకు. వెధవ ఉద్యోగం. వెధవ సంసారం తస్మాత్ జాగ్రత్త! రయిలుబళ్ళలో ఉమ్మి వేయరాదు. లోగళబారదు గుడ్సు బళ్ళలో ఉమ్మివేయచ్చు కాబోలు. గుడ్సు బండిలాగ రొప్పుతూ రోజుతూ నడుస్తు న్నాడు వెధవ నడక రోజు రోజూ వెధవ రొప్పు ( శ్రీ, శ్రీ, 2008 పుట 30 )

మరొక్క భాషా విశేషమును చూద్దాం "బైట దుకాణంలో వేడి వేడి పొంగరాలు పొంగ రంగరంగరంగరాలు చిల్లర డబ్బులు లోపలి జేబులోంచి వెలుపలి జేబులోకి బదిలి". ( శ్రీ, శ్రీ, 2008 పుట 31 )

ఇలా చైతన్య స్రవంతి పద్ధతితో రూపొందించుకునే రచనలో భాషా భేషజాలు, వ్యాకరణ నియమాలు, విరామచిహ్నాలు. నిండుదనాన్నిస్తా యి మహాకవి మొదటి ప్రయోగవాది అని నిరూపించుకున్నాడు. ఈ ప్రయోగం ద్వారా, అంతేకాకుండా మిగితా రచయితలకు భిన్నంగా కన్పిస్తా డు ఈ విధంగా శ్రీ శ్రీ ప్రవేశపెట్టిన చైతన్య స్రవంతి పద్ధతి అతనితో ఆగకండా తదనంతరం వచ్చిన రచయితలకు సులవైన మార్గాన్ని ప్రవేశం చూపించిన ఘనత శ్రీ శ్రీకీ దక్కుతుంది.

ఇలా స్వగతాలు బాత్ రూంలో స్నానం చేస్తు న్న ఓ గుమస్తా ఆలోచనలు "1940 లలోనే కథలు రాసిన మల్లది రామకృష్ణ శాస్త్రి చాందోగ్యం అనే కథను చైతన్య స్రవంతి శిల్పంలో రచించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తు ంది బహుశ శ్రీశ్రీ కంటే ముందే చైతన్య స్రవంతి శిల్పంలో కథ రాసింది మల్లాది రామకృష్ణ శాస్త్రి గారే కావచ్చు. ( నవీన్ అంపశయ్య 2001, పుట 363 ).

శ్రీ శ్రీ తర్వాత ఈ శిల్పంతో కథ రాసిన రచయిత బుచ్చిబాబు. బుచ్చిబాబు **చైతన్య స్రవంతి** అనే పేరుతోటే ఓ కథను రచించాడు.

'క్షణికమైన ఒక అనుభవాన్ని మొత్తం జీవితానుభవంతో ముడెట్టి ఈ రెంటి తారతమ్యాలు విభజన లేకుండా వున్నదివున్నట్టె ప్రదర్శించే యత్నమే చైతన్య స్రవంతి.'

గందరగోళంగా కనిపించే ప్రకృతిలోని కొన్ని మినుగురులను ఏరటం అరాచకంగా కన్పించే లోకం పోకడ నుండి కొన్ని సూత్రాలు విడదీసి కళానుగుణమైన దృక్పథంతో ఒక ఆకృతిలో కేంద్రీకరించి దీక్షమైన శైలిలో ప్రదర్శించడం సంప్రదాయ బద్ధమైన సారస్వత కళా లక్ష్యం. విభజనలో వడబోతలో సత్యం దెబ్బతింటుంది. కాబట్టి ఉన్నది ఉన్నట్టు మొత్తం అనుభవాన్ని చిత్రించాలి అన్న ఆదర్శం ఈ ధోరణికి మూలం. ఈ లక్ష్యం ఎవ్వరికే సాధ్యం కాదేమో. ఆదర్శంగానే ఉండిపోతుందేమో. ఐనా వర్జీనియా వుల్ఫ్, గెర్ ట్రూడ్ స్టైమిన్. రిచర్డ్సన్ మొదలైన వారు చాలా మంది ఈ పద్ధతిలో రచనలు చేశారు. కొంతవరకు ఉత్తీర్ణులైన వారిలో ముఖ్యుడు జేమ్స్ జాయిస్ అంటాడు. చైతన్యస్రవంతి కథ చివర్లో బుచ్చిబాబు రాసిన చివరి మాటలు. (బుచ్చిబాబు 1972, పుట 32).

శ్రీ శ్రీ తరువాత చైతన్య స్రవంతి శిల్పంలో రాసిన కథకుడు బుచ్చిబాబు. అతడు "చైతన్య స్రవంతి అన్న పేరుతో ఒక కథను కూడా రాశాడు. కానీ బుచ్చిబాబు చేతిలో చైతన్య స్రవంతి అనవసర పాండిత్య ప్రకర్శగా మారిపోయింది. ఈ కథలో ప్రధాన పాత్ర అయిన నిరుద్యోగి యువకుని చైతన్య స్థాయికీ, వయస్సుకూ అతీతమైన ఆలోచనలు మనకు పుష్కలంగా కన్పిస్తా యి అతని ఆలోచనల్లోకి వచ్చే రచయితలూ, తత్వవేత్తలూ, కళాకారులూ, గ్రంథలూ, సాధారణ పాఠకునికి స్ఫురించటం కూడా కష్టం. అందుకే బుచ్చిబాబు ఈ కథకు 169 అధోజ్ఞాపికలు ఇవ్వవలసి వచ్చింది. దాదాపుగా కథ ఎంత ఉందో అధోజ్ఞాపికలు అంత ఉన్నాయి. ( వెంకట సుబ్బయ్య వల్లంపాటి 2008 పుట 70) అంటూ వెంకట సుబ్బయ్య అభిప్రాయాన్ని తెలిపాడు.

ఈ చైతన్య స్రవంతి అన్న కథలో ఇంటర్వ్యూకు వెళ్తు న్న ఒక విద్యార్థి మనో సంచారాన్ని ఏ విధంగా ఉందో చూడవచ్చు. నన్ను ఇంటర్వ్యూ చేసేటందుకు నీ వెవడంటాను? వాడు - ఆ దొర - దొరలట - నలుగురుంటారట దుష్ట చతుష్టయం చతురస్రమం గాళ్ళు - నే మనషి నంటేనే మనసిని, కోతినంటే కోతినీనా ! వారు వేసే ప్రశ్నలకి. వాళ్ళతో శ్మశాన దహనము - అబ్బా. నాలిక మడత పడింది. వాళ్ళకో సమాధానం తెలిసిడిస్తేగా !

నీ పేరు? దరఖాస్తు లో తగులడిందిగా (బుచ్చిబాబు 2010, పుట 343). అంతేకాకుండా కథనాయకుడి మనస్సంచరం చూసినట్లైతే ఎంత వేగంగా పరిగేడుతుందో తెలుసుకోవచ్చు. "ఓహో కొత్త పిట్ట చక్కా వస్తో యి. ఈ ఆలోచనలు మహాపాపం. కానీ పాపికాని వడెవడు. నకర్త గుణే దర్జ : కీస్థుబెగో అంకుస్ కే గుణా నకుర్దు చేంద్ జీస్థు బెగో ఎక్కడి కేడుతుందో మీ పేరు? మీ వయసు? 1857 మే 10. శక జేష్ట చిత్ర విశాఖ ఈ పది చపాతీలు పట్టుకెళ్ళు కర్మన్ సింగు తాంతియా తోపేకి తెల్ల చపాతీలిష్టం. ఆమెలో ఎపిలిక్ లీ తాలుకు యవ్వనం ప్లస్ మెరిలిక్ మన్రో మాజిక్ అది గుల్లారం షాప్ లో జార్జెట్ పల్చగా, నల్లగా శరీరంలో గీతలు, గంతలు, వంకరలు, మెలికలు, యిప్సీ్ల్క నోగ్న సత్యంలా హెన్రీమాన్ వృద్ధ కన్యలా అన్ని కన్పిస్తా యి" (బుచ్చిబాబు 2010, పుట 353).

ఈ విద్యార్థి మనస్సులోకి ఎందరో మేధావులు చెప్పిన మాటలు ప్రవేశిస్తు ంటాయి మధ్యలో ఈ విద్యార్థి ఒక యాక్సిడెంట్ కు గురవుతాడు. అంతా మరచిపోతాడు. మరో యాక్సిడెన్ట్ జరిగి మళ్ళీ అన్ని గుర్తో్స్తా యి అతని ఆలోచనలన్ని గందరగోళంగా ఉంటాయి. కేవలం ప్రయోగం కోసమే బుచ్చిబాబు ఈ కథను రాశడనిపిస్తు ంది ఈ కథలోని చైతన్య స్రవంతి విధానం గూర్చి చెబుతూ, వస్తు వు గూర్చి కూడా పేర్కోవడం విశేషం. "ఈ గ్రంథంలో దాపకరికాలు లేవు. బాహ్య జగత్తు లో వస్తు వుల తాకిడికి జనించిన ఉద్రేకాలు, ఊహలు, వాంఛలు అన్నీ సమయం, స్థలం కలసి నాలుగో పరిణామంగా మారినట్లు కలగాపులం అవుతాయి. ఆ వ్యక్తు ల కుటుంబ జీవితంలో అనుకునే ఛలోక్తు లు మాట్లాడుకునే బూతులు, అశ్లీలం నుడికారాలు, కళ్ళు, చరిత్ర పునాదులు, సౌందర్యం, ఆధ్యాత్మిక చింతన అన్నీ అస్పష్టమైన సంఘర్షణ క్రింద గమయ స్థానం లేని ప్రవాహం లాగా విచిత్రమైన భాషలో కదలిపోతాయి. గ్రంథం అంతా అందరికి అర్థం కాదు. దీని కొకటీకా తాత్పర్యం కూడా వ్రాయవలసి వచ్చింది." (బుచ్చిబాబు 2010, పుట 363).

బుచ్చిబాబు రాసిన కథ ఆంగ్ల సాహిత్యంలో వచ్చిన కథ శిల్పానికి దగ్గరగా ఉందనే అభిప్రాయాన్ని కె. పి అశోక్ కుమార్ గారు అభిప్రాయపడ్డారు. "తెలుగులో వచ్చిన చైతన్య స్రవంతి కథలలో కెల్లా శిల్ప పరంగా ఆంగ్ల కథలతో దీటుగా నిలబడింది ఒక్క బుచ్చిబాబు గారి కథే. చైతన్య స్రవంతి కథలు సామాన్య పాఠకుడి కోసం కాదు. అవి మేధావులు, ఆలోచనా జీవులైన పాఠకుల కోసం. ఇలాంటి కథలను అందరూ రాయలేరు. కేవలం మేధావులైన రచయితలు మాత్రమే

చేయగలరు. అందుకే అవి పాండిత్య ప్రకర్షగా కనిపించి మామూలు రచయితలు, పాఠకులు వాటి జోలికి రారు. (అశోక్ కుమార్ కె. పి 2008 పుట 78).

తర్వాత ఫ్రాయిడ్ మనోవిశ్లేషణం సూత్రాల ప్రభావంతో కథలు రాసినా రచయితలు చాలమందే ఉన్నారు. రా. వి. శాస్త్రీ ఆర్. ఎస్. సుదర్శనం, నవీన్, కాశీభట్ల వేణుగోపాల్ మొదలైన కథకులు రచించిన కథల్లో ఈ ధోరణి కన్పిస్తుంది

ఆర్. ఎస్. సుదర్శనం రచించిన మరో కథ **కొండమెట్లు** కూడా మనో విశ్లేషణా సిద్ధాంతాల ప్రభావం కన్పిస్తుంది. ఈ కథను రచయిత చైతన్య స్రవంతి శిల్పంలో మలచాడు. ఈ కథలో ఓ స్త్రీల కళాశాలలో పని చేస్తున్న లైబ్రేరియన్ అంతరంగం చిత్రించబడింది. ఈ కథలో నాయకుడు లైబ్రరీలో ఉద్యోగం చేస్తుంటాడు. కథ ఆసాంతం చైతన్య స్రవంతిలో సాగుతుంది.

లైబ్రరీకెళ్ళిన అతడిలో బుర్రలో అనేకనేక అలోచనల పరంపర కొనసాగుతుంది. తన కొడుకు అమెరికాలో వున్న విషయాలను, లైబ్రరీలో ఉత్తరాల ప్రస్తావనలను భూత, వర్తమాన విషయాలను ఆ ఉద్యోగి నేమరువేసుకోవడం కన్పిస్తుంది. తన కొడుకు గురించిన ప్రస్తావన "కిచ్చూ ఫస్ట్ క్లాస్ లో పాసయ్యాడు. కిచ్చూ అమెరికా వెళ్ళు _ న్నాడుటాటాస్ వాళ్ళు ఎనిమిది వందలిస్తామన్నారు. బొంబాయిలో దిగి ఉద్యోగంలో చేరాడుట రెపు వస్తాడుట. అంతలోనే గుమాస్తా గరుడయ్యాను పిలుస్తాడు వర్తమానంలోకి వచ్చి...

గరుడయ్యా ! గరుడయ్యా

ఏం సామీ?

ఇంతసెపూ ఎక్కడవున్నావ్ ?

ఇక్కడే ...నిన్నటి పుస్తకాలు సద్దుతున్నా...

నేనొచ్చింది చూళ్ళేదూ ?

లేదు... ?

దొంగముండావాడు !

పేపర్లొచ్చాయా ?

ఆ టేబిల్ మీద పెట్టినా సామీ

హిందూ యిలా తీసుకురా... ?

కొలంబో ప్రతిపాదనలు... అంగీకరించినట్లు నెహ్రూ ప్రకటన..

ఎందుకీతాపత్రయం నెహ్రూకి! దెబ్బలు తినడమూ మనమే, సంధికి ప్రాకులాడటమూ మనమేనా.....అంతలో మళ్ళీ జ్ఞాపకాలు మొదలైనవి..

జాన్సన్స్ బేబీ పౌడర్..

కిచ్చూకి పిల్లలు ఉంటారు. యీపాటికి..ఆంగ్లోయిండియన్ పిల్లలు..

రామ రామ...ఇలా ఆ లైబ్రరీయన్ చైతన్య స్రవంతి కొనసాగుతుంది (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 40 - 41 )

ఈ లైబ్రేరియన్ ఆ కాలేజీలో జానకి అమ్మాయికొచ్చిన ఉత్తరాన్ని ఆ అమ్మాయికి ఇవ్వకుండా తన దగ్గరే పెట్టుకుంటాడు. ఆ ఉత్తరాన్ని చదవాలనే బలీయమైన కాంక్ష ఏర్పడుతుంది. అది అతనికి వ్యాకులత (Anxiety అనగా అచేతనంలో అణచబడిన శక్తు ల కదలిక వల్లగాని, వాటి ప్రభావం వల్ల గాని, ఏదో తెలియని కారణం వల్ల గాని వచ్చిన ప్రతిస్పందన) కు దారి తీస్తు ంది అణచబడిన కోరిక ఒకటి లైబ్రరీయన్ బాల్య దశలో ఉన్నప్పుడు తీర్చుకోలేక పోయాడు.

ఆ సంఘటనను గూర్చి తెలుసుకుందాం. "నాకు పసితనం యిదమిత్థమని ఊహ తెలీని వయసు అమాయకత్వం.. అందుకేనా నాన్న మందలింపు.. తక్కువ జాతి వాళ్ళతో ఏమిట్రా ? సుబ్బులు పారిజాతాలు తెచ్చేది, పూజకోసం... అది వయసులో నాకంటే రెండుమూడేళ్ళు.. పెద్దది. అవును, దాన్ని పట్టుకుని పేళ్ళాడాలనీ ముద్దెట్టుకోవాలనీ అనిపించేది కాదూ.. దానితో దాగుడుమూతలు ఆడేవాణ్ణి ..కుర్రతనం...

... నాన్నకు భయపడేనా సుబ్బుల్ని ఏమీ చేయ్యలేదు..?" కోనసాగుతుంది (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 52 )

ఆ విధమైన కోరిక అచేతనంలో అణచబడి అది జానకి ఉత్తరం ద్వారా ఆ కోరికను తీర్చుకుంటాడు. ఒక దృశ్యం నుండి మరొక దృశ్యంలోనికి, గతంలో నుండి వర్తమానానికి వర్తమానం నుండి గతంలోకి యధేచ్చగా ప్రవేశించడాన్ని గమనించవచ్చు ఆ ఉత్తరాన్ని చూసిన లైబ్రరీయన్ యొక్క వ్యాకులతను గమనించవచ్చు. అదేమిటో చూద్దాం..

జానకి ! పారిజాతప్పువు. ఎర్ర రంగు చీరలో స్వచ్ఛంగా, పవిత్రంగా, విప్పారిన తెల్లని సౌందర్యరాశి. మహా గంభీరంగా ఉంటుంది. ఇలా ఆమె అందాన్ని, ఆమె లక్షణాలను మెచ్చుకుంటూ ...జానకికి వచ్చిన ఉత్తరాన్ని చూసి దానిని తెరచి చూడాలనే కూతుహలం ఎక్కువవుతుంది.

'అబ్బ

ఎవరూ లేరు...

కవరు ఉంది...

అవును..

వెస్యకూతురిలా సువాసనలు గుబాళిస్తోంది

నిస్సహాయంగా ఉంది. దీనంగా ఉంది. జానకీ ! జా. న. కి... అని ఆమెను గూర్చిన వర్ణనను వర్ణిస్తున్నాడు. ఆఉత్తరాన్ని తీసి చదువుతున్నాడు..

" డార్లింగ్ జానీ !

ఏమిటా పిలుపు ? పెంపుడు కుక్కని పిలిచినట్లు..

ఛీ ఛీ...

డార్లింగ్ జానీ

రామం ఉత్తరం రాస్తాడు జానకికి.... నువ్వింత బేలవు. పిరికి దానివి అనుకోలేదు. నిన్నేలా మరచిపోతాననుకున్నావు ? నేను ఉత్తరం వ్రాయకపోవడాఅనికి కారణం - ఆ మాత్రం ఊహించలేవూ ! ఆ నాడు వక్షాన్ని వక్షంతో అదుముతూ ఈ రెండు హృదయాల స్పందనమూ , రహస్యమూ, ఒక్కటేనని నాకు బుద్ధి చేప్పిన దానివి...ఇలా చదువుకుంటూ పోతాడు... ఆ ఉత్తరంలో తనకు నచ్చిన వాక్యాలను ఇలా తన చైతన్య స్రవంతిలో మొదలవుతుంది.. వక్షాన్ని వక్షంతో అదుముతూ బుద్ధులు చెప్పిందట ! ఔరా తెంపిరి తనం ! మళ్ళీ చూడటానికి నంగనాచిలా ఉంటుంది... ఎంత బూటకపు సిగ్గో ! ఎవరి కళ్ళకక్కనిపిస్తే ఏమైపోతానో అనేంత పతివ్రత వేషాలు పైకి చూస్తే (ఆర్.యస్. సుదర్శనం 1981, పుట 45,46,47 ) అంటూ జానకి పై ఉన్న అసూయను.. అంత వెళ్ళగక్కుతాడు... ఆ ఉత్తరాన్ని తన దగ్గరే దాచుకుంటాడు...

ఆ ఉత్తరం అందకపోవడం వల్ల ఆ ఉత్తరాన్ని అందుకోవలసి ఉన్న ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. ఆ అమ్మాయి ఆత్మహత్యకు తనే కారణమని భావించిన ఆ లైబ్రేరియన్లో తీవ్రమైన అపరాధ భావం ఏర్పడుతుంది. (ఫ్రాయిడ్ సిద్ధాంతాల్లో ఈ అపరాధ భావం కూడా ఒక ముఖ్యమైన సూత్రం) ఈ అపరాధ భావం నుండి విముక్తుడు కావడానికి ఆ లైబ్రేరియన్ తిరుపతి కొండకు మెట్లమీదుగ నడిచివచ్చి నీదర్శనం చేసుకుంటానని వెంకటేశ్వర స్వామికి మొక్కుకుంటాడు. ఆ మొక్కు తీర్చుకోవడానికతడు తిరుపతి కొండమెట్లెక్కుతూ జారి పడ్తాడు కాలు విరుగుతుంది. హస్పిటల్లో చేర్పిస్తారు హస్పిటల్లోనే అతడు చనిపోతాడు. అపరాధభావం తీవ్రమైన కారణంగానే అతడు మెట్లమీంచి జారిపడ్డాడని ఈ కొండమెట్లు కథలో రచయిత మనకు చెబుతాడు.

నవీన్ కథకుడుగా ప్రారంభమైన కొత్తలోనే ఆయన **ఆథోలోకం** అనే కథను రచించాడు. ఈ కథను ఆయన చైతన్య స్రవంతి శిల్పంలో రాశాడు. ఈ కథను నవీన్ తర్వాత రచించిన 'అంపశయ్య' రిహార్సల్ లాంటిదని చెప్పవచ్చు.

ఇడ్, ఇగో, సూపర్ ఇగోల పరస్పర ప్రభావం కల్గిన కథలను రచయితల రాయడం కన్పిస్తు౦ది దీనినే మనోవిశ్లేషకులు చైతన్య స్రవంతి అని కూడా పేర్కొంటారు...అందులో అంతరిక స్వగతాలు ప్రధానంగా చేసుకోని రాయడం కన్పిస్తా వుంది. ఈ తరహా రచనల్లో అంతరంగంలో ఉండే కోరికల్ని రచయిత ఎక్స్ రే కళ్ళతో చూసి వాటిని పచ్చిగా యథాతథంగా ఒక కుప్పలా పోస్తాడు డబ్బు, సెక్సు యిలాంటి వాటి విషయంలో కోరిక ఉండడం అనేది సార్వజనీక విషయమే

అయినా ఆయా పాత్రలకు మానసిక సంస్కారాలను బట్టి అంతరంగంలో యివి వేసుకునే అలజడిని రచయితలు పద భావాలు సందర్భోచితంగా మారుతుంటాయి.

ఈ కథలోని కథ నాయకుడు కాలేజీలో బి.ఏ చదువు తున్న యువకుడు. అంతోయింతో సాహిత్యాభిమాని కూడా అటువంటి యువకుడు ఓ సాయంత్రం పూట సరదాగా హైదరాబాద్ ఆబిడ్స్ బాజారుల్లో తిరుగుతూ తను లోనైన ఆలోచనలు అతడిలో సంస్కారానికి, చెడ్డ ప్రవృత్తికీ మధ్య జరిగిన సంఘర్షణ చివరకు నెగ్గిన దగల్బాజీ తనమూ ఇదీ యిందులో ఉన్న కథగాని కథ.

అధోలోకం కథలో నవీన్ కాలేజిలో చదువుతున్న ఓ విధ్యార్థి మనస్తత్వాన్ని చిత్రించాడు ఒకరోజు హైదరబాద్ నగరంలో అబిడ్స్ రోడ్డు పై నడుస్తుంటాడు కారు హారన్ చప్పుడు అసహ్యించుకోవడంతో అతని చైతన్య ప్రవహం ప్రకటితమవుతుంది మన కథనాయకుడి అందమైన కార్లన్నా, పాలరాతి బొమ్మ లాంటి అమ్మాయిలన్నా మహా ముచ్చట కానీ రోడ్డు పక్కన హారన్ మోగిస్తూ వేగంగా వేళ్ళే కార్లను చూస్తే జలసీతో కూడిన చికాకు వళ్ళు మంట ! ఎలిజిబత్ టేలర్ క్లియోపాట్ర సినిమాలో ఒక దృశ్యంలో నగ్నంగా నటించిందని విని అది చూడలని కూతుహలం. ఇండియాలోని దిక్కుమాలిన సెన్సార్ వారు అలాంటి దృశ్యాలను చూడనివ్వకుండా చేస్తు న్నారని చికాకు. అంతలోనే సినిమాలను పేసివ్ ఎంటర్ టెయిన్ మెంట్ గా విమర్శించిన రసెల్ వంటి మెధావుల మీద గౌరవం. హిందూనేషన్ పత్రికలో (60 లో ఇది సెన్సేషనల్ పత్రిక) ఎందరో అబ్బాయిలకీ, అమ్మాయిలకీ, లింకు పెడుతూ రాసే బూతు రాతలు చదవడం అంటే చాలా ఇష్టం. కానీ అదోక కుసంస్కారం అని సంస్కారం చేసే హెచ్చరికను బొత్తిగా కాదనలేడు.

నవీన్ రాసిన ఈ కథలో కథ రచయిత మనకు ఎక్స్ రే కళ్ళద్దాల పెట్టుకుని చూసినప్పుడు కనిపించే కథనాయకుడి అంతరంగం. “అబ్బబ్బ ..ఎంత అసహ్యకర మైన చప్పుడు …నీకే వుందా కారు…..అంత భయంకరమైన హారన్ పెట్టుకోవడనికి …క్యాంటు ఎనౌన్స్ యువర్ కమీంగ్ లైకే జంటిల్మన్ అన్నాడు ఎ.జి గార్డనర్ …” (నవీన్ అంపశయ్య, 1975 పుట 23) ఈ విధంగా ప్రారంభమైన తన స్రవంతి జ్ఞాపక శక్తి మీదికి మాలతి చందుర్ పైకి, కథలపైకి, సైక్రియాట్రిస్ట్ పైకి, హోటల్లో వచ్చే పాటల పైకి, సినిమాల మీదికీ ఇలా ఎన్నో విషయాలను స్పృశిస్తూ..సాగుతుంది.

చివరికి అది తన కాలేజ్ మెంట్ కుముదిని, లేక్చరర్ కమలాకర్ రావుల సంబంధాన్ని కేంద్రంగా చేసుకోని కథ సాగుతుంది. కుముదిని అంటే అతడికి వల్లమాలిన యిష్టం. వ్యామోహం ఆకర్షణ . ఆమెను తెరిపారి చూస్తూ ఉండగా వాళ్ళు లెక్చరర్ కమలాకర్ అక్కడే కనబడతాడు. కమాలకర్ కూడా అందగాడే అతడికీ, కుముదినికీ మధ్య వ్యవహారం ఉందని కాలేజీ లో పుకారు ఉంది. కొంతమంది ఈ విషయాన్ని గోడలకు కూడా ఎక్కించి సరదాఅ తీర్చుకున్నారు. ఇక కథనాయకుడి దగుల్బాజి బుర్ర కసిగా గంతులేసింది. వాళ్ళిద్దరూ పట్టపగలు నడిరోడ్డు మీద రోమాన్స్ చేసినట్టు గా కల్పించి కాలేజిలో చేప్పేస్తే భలే మజాగా ఉంటుందనిపించింది.

ఈ కథలో క్లియోపాట్రా, ఎలిజబత్ టెలర్ మనసులో కదలిన తరువాత సెన్సార్ బోర్డ్ కారణంగా ఎలిజిబెత్ టెలర్ నేకెడ్ నటించిన సీన్ చూడలేక పోయానే తపన అతని లైంగిక వాంఛని బహిర్గతం చేస్తు ంది ఈ వాంఛ తనకి కుముదిని కనిపించగానే ఆమ్ అందాన్ని వర్ణించడానికి ఉద్దీపనగా నిలుస్తు ంది "ఎంత అందంగా వుంది? ఆ విశాలమైన కాటుక కళ్ళు, స్వచ్ఛమైన నీటిలో తలతల మెరుస్తు న్న చంద్ర బింబం లంటి ముఖానికి ఎంత ప్రకాశిస్తు న్నాయి పోతపోసిన విగ్రహంలా వున్న ఆమె అవయవాల పొందిన యవ్వనం. ప్రతి అంగంలోనూ వెల్లివిరుస్తు ంది కీట్స్ అనుకున్న ఎథింగ్ ఆఫ్ బ్యూటి యీామేనేమో?" (నవీన్ అంపశయ్య, 1975 పుట 25) ఆమె ఆందానికి గురించిన ఆలోచనల పరంపర కోనసాగుతున్న సమయంలో లెక్చరర్ కమలాకర్ కన్పించగానే అతని క్లాస్ మెట్ కుముదిని, ఆమె వెంటే వస్తు న్న వాళ్ళ ఇంగ్లీష్ లెక్చరర్ కన్పిస్తా రు వాళ్ళిద్దర్నీ ఒకరి వెంట ఒకరు రావటాన్ని చూసిన ఆ విధ్యార్థి బుర్ర వేగంగా..... అతివేగంగా పని చెయ్యడం మొదలెట్టు ంది

కాలేజిలో ఈ కుముదినికి ఆ ఇంగ్లీష్ లెక్చరర్ కు సంబధం ఉందనే పుకారు ఉంది. ఇంతకాలం ఆపుకారును వట్టి పుకారే అనుకున్న ఈ విద్యార్థికి వాళ్ళిద్దర్నీ అలా చూడటంతో ఆపుకారుని నిజమేనన్న నమ్మకం కల్గుతుంది. వాళ్ళిద్దరూ పాటలు పాడుకుంటారా? ఒకరి కౌగిలిలో ఇంకొకరు, ఒకరి పెదలతో ఇంకొకరి పెదవులు, రేపు కాలేజి వెళ్ళడంతోటే అందరికి చేప్పాలి. అని అతడి దుష్టబుద్ధి ఉహాల్లో పరిగులేత్తి ంది

అంతలోనే తనకు తానుగా చేతన పరమైన ఆలోచనను చేస్తూ "ఆమె నాకేం అపకారం చేసింది? నాకెందుకు ఆమె మీద కసి? ఆమె ఏదో షాపింగుకు రావచ్చు. అతడు ఏదో హోటల్ కి కాఫి తాగడానికి రావచ్చు. అలా ఆక్సిడెంటల్ గా కలిశారని ఎందుకనుకొకూడదు. అయినా

వాళ్ళిద్దరూ ప్రేమించుకుంటే ప్రేమించుకుంటారు. నీకెందుకంత ఏడుపు? అనే హితబోధ ఒకటి వినబడుతూ వున్నా అంతలోనే నిప్పులేనిదే పొగరాదు. అనే సమర్థన కూడా కన్పిస్తు ంది రేపు కాలేజికి వెళ్ళగానే నేను కుముదినినీ, మన ఇంగ్లీషు లెక్చరర్నీ పార్క్ లో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుండగా చూసినా నోఫ్! అని చెప్పాలన్న కోరిక కల్గుతుంది. కానీ వెంటనే ఒకరి వెంట ఒకరు రావటం చూసినంత మత్రాన వాళ్ళు చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారని చెప్పడం చాలా అన్యాయమని అతనికే అనిపిస్తు ంది

అతనిలో తీవ్రమైన సంఘర్షణ. అలా చెప్పాలని ఒకవైపు.... చెప్పి ఆ అమ్మయికి అన్యాయం చెయ్యొద్దని మరోవైపు... చివరకతడు కాలేజికెళ్ళి అందరితో కుముదిని, ఇంగ్లీషు లెక్చరర్ ను పార్క్ లో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుండగా చూశానని చెప్పేస్తాడు. అతడెందుకలా చేశాడు? కుముదితో లైంగికంగా కలవాలనే కోరిక అతని అంతరంగంలోఉంది. ఆమె తనతో కాకుండా ఇంగ్లీషు లెక్చరర్ తో తిరుగుతున్నదని అతడు ఆమె మీద ద్వేషాన్ని, ఇంగ్లీషు లెక్చరర్ మీద ఈర్ష్యనూ పెంచుకున్నాడు. అతని అథోలోకంలో అంటే అతని సుప్త చైతన్యంలో దాగిన ఈర్ష్య, ద్వేషాలే (అసూయ ఈర్ష్య కంటే భిన్నమైంది. అసూయలో మూడు పక్షాలుంటాయి. 1. తాను. 2. తాను ప్రేమిస్తు న్న వస్తు వు 3. ఆ వస్తు వుప్రేమను చెదరగొట్ట వచ్చుననుకునే పక్షం. ఈర్ష్యలో అయితే 1. తాను 2. ఇతరుల అదృష్టాన్ని చూసి అసూయపడే ఆ ఇతరుడు.(మనోవిజ్ఞాన శాస్త్ర నిఘంటువు 2008 పుట 26) అతన్ని ఇలా ప్రవర్తించేలా చేశాయని రచయిత ఈ అథోలోకం కథలో చెప్పాడు.

ఇంతలో పుకార్లలో మొనగాడు తన క్లాస్ మెంట్ మురళి కనబడ్డాడు. "హలో వొద్దు వొద్దు, చెప్పొద్దు. ఏమయిందో తెలుసా? ఏమయిందేమయింది. కుముదినీ కమలాకరం. ఒకరి భూజాల మీద ఒకరు చేతులు వేసుకొని మైగాడ్ నీ హృదయంలో యింత విషం వుందా ? చివరికి తనకు తానుగా పాశ్చాత్తప పడి అనగా సూపర్ ఇగో ద్వారా ఇగోను సంతృప్తి పరచడంతో" ఎంత పాడు పని చేశాను. ఎంత దుర్భలుణ్ణి, నేను ఎప్పుడు యింతే ఔను నువ్వు ఎప్పుడూ యింతే అనే ఆత్మ విమర్శ మాత్రమిగిలింది! ఇంకొకరి గురించి చెడు ప్రచారం చేసే వారిలో చాలా మంది తామూ కళ్ళారా చూసినదాని కంటే ఏలా చూస్తే బాగుంటుంది. అని భావిస్తా రో తన గుండెల్లో వున్న కుళ్ళు ఎలాంటి రూపాన్ని పొందితే బావుంటుందని భావిస్తా రో అలా చేప్పి సంతృప్తి పొందుతారు. తమలోని చెడ్డ వాంఛలను తీర్చుకుంటుంటారు. అది కుముదినీ, కమలాకరం వ్యవహారం అయినా సుబ్బరావు, సుబ్బలక్ష్మి వ్యవహారం అయినా చాలా చోట్ల జరుగుతుంది. చివరకు నువ్విప్పుడూ యింతే

అనుకోవడం మాత్రమే మిగులుతుంది. (అన్నట్లు వీటిని ఆసక్తిగా వినే వారి మనస్తత్వం యింతే) అదీ అథోలోకం లోని కథ.

నవీన్ రచించిన ఈ కథను, మరికొన్ని కథల్ని గూర్చి వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఇలా అంటాడు. "నవలా సాహిత్యంలో చైతన్య స్రవంతి కథనాన్ని సమర్థవంతంగా ఉపయోగించిన నవీన్ కొన్ని కథల్లో ఆ శిల్పాన్ని ఉపయోగించాడు. లైఫ్ ఇన్ ఎ కాలేజ్ అన్న కథా సంపుటంలోని అధోలోకం, తీరిన కోరిక, టెక్నికల, అన్న కథలో కథనం చైతన్య స్రవంతిలో సాగింది. యువతరం అంతశ్చేతనలోని భావాలను నవీన్ చాలా సమర్థంగా ఆవిష్కరించగల్గినాడు. (వెంకట సుబ్బయ్య వల్లంపాటి. 2008, పుట 70)

చైతన్య స్రవంతి విధానాన్ని నవలలో ప్రయోగించిన పేరు ప్రఖ్యాతి గడించిన నవీన్, ఆ విధానాన్ని కథలలో కూడా ప్రవేశపెట్టాడు. ఈయన చైతన్య స్రవంతి విధానంలో రాసిన కథలు, శ్రీ శ్రీ బుచ్చిబాబు చైతన్య స్రవంతిల కన్నా ఉత్తమ స్థాయిలో రాశారనేది సుస్పష్టం. నవీన్ చైతన్య స్రవంతిలో రాసిన కథలు తక్కువ సంఖ్యలోనే ఉన్నాయి. కాని తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి శిల్పంలో రాసిన కథల పేరిట వీటికున్న ప్రాధన్యత ఎవరూ కదనలేనిది. నవీన్ చైతన్య స్రవంతి విధానంలో రాసిన కథలు అథోలోకం, టెక్నికల, తీరిన కోరిక, రెండోపెళ్ళి, ఫ్రమ్ అనురాధ విత్ లవ్, చేజారిన స్వర్గం లలో కన్పిస్తా యి

చైతన్య స్రవంతి విధానంలో సాగే మరో కథ **టెక్నికల.** మనిషి చేతనలో జీర్ణించుకున్న తరతరాల అసమర్థత వున్న అహంకారిచే పురుషుని తత్వా _ న్ని హృదయ**ానవి**న్నిహితునికి చిత్రించిన కథ ఇది. ఈ కథ మొత్తం రైల్వు రైల్వే స్టేషన్ రెండు సన్నివేశాలలో సాగుతుంది. ఇందులో పాత్ర పేరు రమేష్. రమేష్ పుస్తకాల షాపుకి వెళ్ళండం, అక్కడ షాపువాడు ఎంత కావాలి సార్? అని అడిగిందానికి లేని అర్థాలను కల్పించుకోవడంతో ఇతని చేతన్య ప్రకటన ప్రారంభమవుతుంది. తన స్థితిని ఆలోచించకుండా కేవలం షాపువాడు తన సత్తా చూయించు కోవాలని నిర్లక్ష్యంతో ఎన్ కౌంటర్ పత్రికను కొంటాడు. దీని వలన తనలో జీర్ణించుకున్న అహంకార ధోరణి అర్థమౌతుంది.

తర్వాత ఇతని చైతన్యం సిగరేట్ల పైకి, యూనివర్సిటి ఎక్జామ్స్ మీదికి వెళ్ళుతుంది. అతని ఆలోచనలు ప్రతి సారి అతని క్లాస్ మెట్ రవి గురోస్తా డు తర్వాత నలుగురు అమ్మాయిలు

కనిపించిన సంధర్భంలో, అందాన్ని వర్ణించే క్రమంలోని ఆడదంటే పురుషునిలోని రక్త మాంసాల్లో వాంఛ రేపేలా ఉండాలి. అనే మాటలతో అతనిలో ఉన్న కామవాంఛ తెలుస్తు ంది కామాన్ని తీర్చుకోవడానికి అతడు పడే తపన, ఇతని ఆలోచనలో తెలుస్తు ంది కాని అతని స్థితి వలన దాన్ని అనుభవించని తనం నిరాశ నిస్పృ హలకు గురి చేస్తు ంది "రోజు రోజుకు ఈ సెక్స్ బాధ దుర్భరమవుతోంది. ఎడారి లాంటి బ్రతుకు బ్రతుకుతున్నా ను. కనీస యే అమ్మాయితో ఒక్కరాత్రి గడిపే చాన్స్.....యేప్పుడస్తు ందో..? యే.. అమెరికాలోనో అయితే డేటింగ్ సిస్టం ఉండేది. ఆడవాళ్ళ దాహం ఇంత తీవ్రంగా ఆ ఉండేది కాదు. ఎన్ని రాత్రుళ్ళూ నిద్రలేని రాత్రుళ్ళు యేవో ఆలోచనలతో సెక్స్ బాధని మరింత ఉదృతం చేసుకొని ఆ ఆలోచనలతోనే తృప్తి పడబోయి విసిగి, వేసాగి నిరాశ నిస్పృహలతో ప్రక్క మీద దొర్లి నిద్రపోయిన రాత్రులెన్నో." (లైఫ్ ఇన్ ఎ కాలేజ్, పుట.54).

ఈ కోరిక వలన ఏ సంబంధం లేని అమ్మాయి ట్రేయిన్ లో అతనికి పరిచయం అవుతే ఆమె పట్ల ఆకర్షితుడౌతాడు. తన కోరిక ఆ క్షణం తీరదని తెలిసిన ట్రేయిన్లో ఎవరూ లేకుంటే బాగుండూ, ఆమె హైదరాబాదులో ఆగిపోతే బాగుండునూ, తనని తోడుగా రమ్మంటే బాగుండునని ఆలోచనలతో సతమతమౌతాడు.

ట్రేయిన్ లో కనిపించిన అమ్మాయితో మాట్లాడాలా ? వద్దా ? ఎలా మాట్లాడాలి ? అనే చిన్న అంశాన్ని కూడా దాదాపు రెండు గంటలు ఆలోచిస్తా డు ఆమెతో మాటలు కలిపాక జరిగే సంభాషణలో రమేష్ ఒక పక్క ఆమెననుభవిస్తే బాగుండునని కోరికను పెంచుకుంటూనే, మరో వైపు హర్డర్డ్ యూనివర్సిటిలో రిసెర్చి చేయాలన్న యాస్పిరేషన్స్ ఉన్నాయని చెప్పుకున్న, తన స్థాయి కాపాడుకోవాలని తాపత్రయ పడుతాడు. మరో రెండు గంటల్లో ఆమె, తను వీడి పోక తప్పదు అనే వాస్తవాన్ని జీర్ణించుకోలేక పోతాడు అలా అని ఆమెను పెళ్ళి చేసుకోవడానికి సాహసించడు.

దీని వల్ల అతని దుర్భరత్వం తెలుస్తు ంది కాని ట్రేయిన్ మాత్రం నిరంతరంగా అలాగే ఉంటే బాగుండునని ఆశ పడతాడు. అంటే సాధ్యమయ్యే విషయాన్ని అసమర్థత పక్కన పెట్టి, సాధ్యం కాని విషయాలను గూర్చి ఆలోచించడం. ఇతని సుప్తచేతన ఆవస్థని బహిర్గతం చేస్తు ంది చివరికి అతడు ఆలోచించిన ట్టుగా ఏమీ జరగక ఆమె వెళ్ళిపోతుంది. వెళ్ళిపోయే సమయంలో ఆమె పేరు 'మేరీ' అని ఆమె క్రిస్టియన్ అని తెలుసుకొని మదన పడతాడు. అయినా తన

కోరికను అణుచుకోలేక పోతాడు. ఈ విషయం రైలు తనని దాటిపో తున్నా కూడా అతడు పరిగెత్తడంతో స్పష్టమౌతుంది

**తీరని కోరిక** కథలో లెక్చరర్ రాజరావు ఆలోచనల పరంపర ఉంటుంది. రాజారావు చదువుకున్న వాడు మాత్రమే కాదు చదువు చెప్పేవాడు కూడా. కాని ఈ కథలో అతనికి గల మానసిక చేతన్యం ఎంత బలహీనమో తెలుస్తు ంది సావిత్రిని తన కోసం భూవికి దిగివచ్చిన ఊర్వశి, మేనక అని భావించిన అతనే పెళ్ళై నతరువాత తన భావాలకి ఆమె సహకరించడం లేదని భావిస్తా డు ఇందులో రాజారావు పాత్ర తను అనుకున్నది నెరవేరాల అనే మనస్తత్వం కలవాడు కాని ఏ రోజు అనుకున్నట్టు చేయలేక పోతాడు. ఇతడి భార్య సావిత్రి పాత్ర సభ్యసమాజానికి అనుగుణంగా ఉండే పాత్ర, భర్త వెన్నెల రాత్రి బయట పడుకుందామని చెప్పినపుడు సమాజాన్ని గూర్చి ఆలోచిస్తు ంది వద్దని అడ్డు చెప్తు ంది కాని " ప్లీజ్ సావిత్రి ..... ప్లీజ్ ఈ రోజు నా మాట కాదనకు. ఆ వెన్నలని చూస్తో యే నిజంగా నా మనస్సు పరవశించి పోతుంది. ..... నీతో అలా నిండు వెన్నెల్లో పడుకుని .... నిన్నూ, వెన్నెల్ని తనివితీరా.... తర్వాత చెప్పలేకపోయాడు." అని భర్త బ్రతిమాలే సరికి ఒప్పుకుంటుంది

ఈ ఒక్క సన్నివేశం చాలు ఆమెకి భర్త పట్ల గౌరవం ప్రేమా ఉన్నాయో తెలుసుకోవడానికి ముందు ఆమె అలా పడుకోవడానికి సమాజానికి భయపడి కాదని చెప్పినా మళ్ళీ ఒప్పుకోవడానికి బట్టి భర్త మాటకి విలువ ఇచ్చిన భారతీయ స్త్రీ కనిపిస్తు ంది కాని ఎప్పుడూ భార్య తన భావాలకి అర్థం చేసుకోదని, అందుకు అనుగుణంగా ప్రవర్తించదని మనస్సులో స్థిరంగా నిలచిన రాజారావు. ఇలాంటి నన్నివేశాల్నీ కాక ఆమె నెగిటివ్ గా ప్రవర్తించిన సన్నివేశాలను గుర్తు చేసుకుంటాడు దీని వల్ల అతని వ్యక్తిత్వంలో అల్పత్వం కనిపిస్తు ంది అంతేకాదు. పేరుకు మాత్రం చలం, శరత్ సాహిత్యం చదివినప్పటికి తన మనస్సులో నిలుపుకున్న ఆదర్శభావలని అమలు పరచలేకపోతాడు.

ఒకసారి సావిత్రి మాట వరుసకి రిక్షావాడంటే ఇష్టమని చెప్పడంతో మనస్సులో ఆమెపై అనుమానాన్ని ఎర్పరచుకుంటాడు. "అదిగో.... అలా పోతున్నాడే ఆ రిక్షావాడంటే నాకు చాలా యిష్టం. అంది సావిత్రి చిలిపిగా నవ్వుతూ...... తనకారిక్షావాడు కనిపించలేదు. కేవలం తనని ఉడికించడానికి సావిత్రి అలా రిక్షవాడని చూపించిందని, తనని తాను సమాధాన పరుచుకోబోయాడు. తేలికగా నవ్వడానికి ప్రయత్నించాడు. కాని తనకు తెలియకుండానే తనలో

సావిత్రి పట్ల ఏదో అనుమానం లాంటిది. స్థావరా మేర్పరుచుకోబోయింది....కాని వెంటనే కొట్టివేశాడు, త్రుంచివేశాడు..... మరిచిపోవటానికి ప్రయత్నించాడు. ఐనా ఎందుకో మరిచిపోలేక పోయాడు.... ఆ రిక్షా వాడేలాగుంటాడోనని వారి రూపాన్ని రకరకాలుగా ఊహించుకున్నాడు".

దీని వల్ల సుప్త చేతన (unconsiousness) లో అతని వ్యక్తిత్వ దౌర్బల్యం ఎటువంటిదో తెలుస్తుంది అయితే ఎన్నో సార్లు సావిత్రిని కొట్టాలనుకున్న ఆమెలోని అహంకారాన్ని పోగొట్టి చిత్రవధ చేయాలనిపించిన ఆ ఆలోచనలని అణచుకుంటాడు. సుప్త చేతనలో అణిచిపెట్టుకున్న ఇలాంటి. కోరికలు రిక్షావాడితో సావిత్రి మాట్లాడిన సన్నివేశంలో బయటకు వస్తాయి ఆ క్షణంలో ఆలోచన మరిచిపోయి కేవలం తన మనస్సులో అణచి పెట్టుకున్న కోరికల దిశలోనే ప్రవర్తిస్తాడు అంతే సావిత్రిని కొడతాడు. ఆ క్షణంలో ఒక పశువులాగా ప్రవర్తిస్తాడు తన కోరికను తీర్చుకుంటాడు.

"సావిత్రిలో ఎప్పుడూ తనని కనిపించే ఆ తేలిక తనం, అహంకారం,నిర్లక్ష్యం లేవిప్పుడు. జాలిగా, దీనంగా, హీనంగా, నిస్సహంగా, వేటగాడి రైఫిల్ గుండుకి గురైన లేడిలా ఉంది. సరిగ్గా సావిత్రిని అలా చూడాలనుకుంటాడు. ఆ కోరిక తీరింది. గుండేల వరువు తీరింది. సావిత్రి అలా హింసించిన రాజారావుకి సావిత్రి తన వల్ల అవుతుందో కాదో అని అనుమానించి భర్త పైన ప్రేమతో, భర్తకి అప్పజెప్పిన భాద్యతని (బొగ్గులు తేవడం) తను నేరవేర్చిందని, రిక్షావాడితో బొగ్గులు తెప్పించిందని, రిక్షావాడికి తనకి ఎటువంటి సంబంధంలేదని ఆలస్యంగా తెలుస్తుంది

అయితే అథోలోకం కథలో మనస్సులో రేగే ఆలోచన పరంపరతో కమలాకర్, కుముదిని విషయంలో తను ఊహించినదాని కంటే ఎక్కువగా చెప్పిన కాలేజి విద్యార్థి అంతరంగం కన్న రాజారావు అంతరంగం బలీయమైనది. టేక్నికల్ కథలో రమేష్ రైలుకు ఎదైనా ప్రమాదం జరిగితే మేరీ తనతో ఉండిపోవాలని అనుకుంటాడు. ఎలాగైనా ఆమెను అనుభవించాలనుకుంటాడు. కాని చివరకి అది తీరక పోతే నిరాశ పడతాడు. అంతేగాని ఆమెని బలత్కరించడు. తనలో గడపాలని ఆదేశించడు. కానీ వీరిలా కాకుండా రాజారావు మాత్రం తను అనుకున్నది జరగపోయే సరికి మనస్సులో కసిని పెంచుకుంటాడు. చివరికలా పెంచుకున్న కసి,కోపం అతని వ్యక్తిత్వాన్ని అధిగమించి భార్య అమానుషంగా ప్రవరించే స్థితి తీసుకువస్తాయి

**ఫ్రమ్ అనురాధ విత్ లవ్** లో, తీరిన కోరికలో ఉన్నట్లు సంక్లిష్ట చైతన్య స్రవంతి కాక చాలా సరళమైన స్రవంతి కనిపిస్తుంది ఇందులో విశాల్ భార్య జ్ఞాపకాలని తట్టుకోలేక కాల్ గర్ల్ అనూరాధను పిలిపించు కుంటాడు. నిజానికి కాల్ గర్ల్ తెప్పించుకోకుడదు. అని నిశ్చయించు కుంటూనే ఆ నిర్ణయంలో బలహీనుడవుతాడు. అంతే కాదు ఈ పని చేసిందుకు తన భార్య క్షమించదని బాధ పడతాడు. "లావణ్య తనని క్షమిస్తుందా? కాదు....కాదు.... తనని తాను క్షమించుకోగలుగు తాడా? చాలా పెద్ద ప్రమాదంలో ఇరుక్కోబోతున్నాడు."( నవీన్ అంపశయ్య. 2000, పుట 76)

కాల్ గర్ల్ ని చూసిన తర్వాత ఆమెని అనుభ వించడానికి తయారవుతున్నప్పుడు కూడా తన భార్య జ్ఞాపకాలే అతనికి వస్తాయి చివరికి ఆమెను అనుభవించకుండానే వదిలేస్తాడు ఇందులో విశాల్ మనస్సులోని నిజమైన కోరిక భార్యయే. ఆమెని మరచిపోయే ఉద్దేశంతో వాస్తవ జీవితంలో మరో అమ్మయిని ఆహ్వానించినప్పటికి ఆమె శరీరంతో ఆనందాన్ని పొందలేకపోతాడు

**చేజారిన స్వర్గం** కథలో సుకుమార్ చాలా రోజులుగా భార్యతో వియోగాన్ని అనుభవించి ఆమెను ఎప్పుడెప్పుడు తన మనస్సుతీర అనుభవిద్దామా ? అన్న కోరికతో స్టేషన్ కి చేరుకుంటాడు. ప్రయాణంలో భార్యని తలుచుకుంటాడు. "ఇంటికెళ్ళగానే అనన్యను తన కౌగిలిలో బంధించాలి గట్టిగా, తన శక్తినంతా కూడదీసుకొని హృదయానికి హత్తుకోవాలి.... ఎంత సేపటికి ఆమెను తన కౌగిలిలోంచి బయట పడనీయొద్దు. స్టేషన్ కోచ్చి నన్ను రిసీవ్ చేసుకోవందుకు నీకిదే శిక్ష అని చెప్పాలి. ఈ వారంరోజుల దాహాన్ని, ఆకలిని, ఒంటరితనాన్ని, వేదనను ఆమే శరీరంతో ఐక్యమైపోతే గాని తీరదు."

ఇలా ఇంటికి చేరిన సుకుమార్ కి ఊహాలకి భిన్నాంగా అనన్య ఇంట్లో కనిపించదు. తాను అనుకున్నవి ఏమీ జరగవు అనన్య గుండెలకు హత్తుకుని పడుకోవాలన్న కోరికలు ఆమె ఒడిలో సేద తీరుద్దమనుకున్న కోరికలు ఏమీ తీరవు. అంతటికి ఎవరో తనకు అన్యాయం చేసినట్టుగా ఫీలవుతాడు. ఆ ఫీలింగ్ లో అనన్యతో గొడవ పడతాడు. అనన్య ఆరాత్రి అతనితో గడపడానికి అడ్డుగా ఉన్న సమస్యని చెప్పినా వినిపించుకోడు. చివరికి ఇలా సాగిన చైతన్యం ఆమెని వదిలి వెళ్ళిపోయేలా చేస్తుంది "మీరు వెళ్ళిపోవద్దు ప్లీజ్..... నామీదొట్టు... మీకొరిక తీరుస్తాను.. మనస్పూరిగా అంగీకరిస్తునాను.. ఆగిపోండి ప్లీజ్. (నవీన్ అంపశయ్య. 1999, పుట, 23) అంటూ అనన్య ఎంత ప్రాధేయపడిన వినిపించుకోకుండా తన నిర్ణయాన్ని మార్చుకోకుండా వెళ్ళిపోతాడు.

ఆడేపులక్ష్మీపతి రచించిన **జీవన్మృతుడు** కథలో కూడా చైతన్యస్రవంతి శిల్ప ప్రయోగం కన్పిస్తుంది పొద్దున అయిదు గంటలకు అలారం మోతకు లేచి కాలకృత్యాలు తీర్చుకోని వాకింగ్ కు వెళ్ళే స్థితిలో చైతన్య స్రవంతి ఇలా ఉంటుంది. " గణ... గణ... గణ...

నిరంతర స్రవంతియైన కాలం.

రోజులు గంటలు, నిమిషాలు, సెకండ్లుగా మానవ సౌలభ్యం కొరకు విభజింపబడ్డ కాలం. గడియారం మీది అయిదు గంటల రెండు నిమిషాల పదిహేను సెకండ్ల దగ్గర నిర్ణిత పౌన : పున్యంతో శబ్ద తరంగాలను ఫిరంగు గుండ్లలా శ్రవణేంద్రియం గుండా పంపి సుషుప్తావస్థా కంచుకోటను బ్రద్దలు కొట్టింది." (లక్ష్మీపతి ఆడెపు 1997, పుట 148) తన బాల్య స్మృతులు, బాల్యంలో ఎదురుకున్న కష్టాలు "ఈ సుదీర్ఘానుభవంలో నీ చేతుల మీదుగా గానీ, నీ సమక్షంలో గానీ సంభవించిన అసంఖ్యాకమైన స్టార్టప్పులు, బ్రేకుడవున్లకు సంబంధించిన ఘటనౌ, చర్యలు, అయిదేళ్ళు అహోరాత్రులు శ్రమించి పట్టా పుచ్చుకున్న ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియన్ ఇంజనీర్స్ సంస్థ వారి కెమికల్ టెక్నాలజీ సబ్జక్టులు, ఉత్పదన ప్రక్రియా నియంత్రణా విధానాలు, రసాయన చర్యల మౌలిక సూత్రలు, స్థితి మార్పిడి సమతౌల్య సిద్ధాంతాలు, ఉష్ణగతిక శాస్త్ర గణిత సమీకరణాలు... ఇవే పడుగు పేకల్లా అల్లుకుపోయిన నీ మస్తిష్కంలో ఇంకా అవే అలాపనలు, అసంకల్పితాలోచనలు(లక్ష్మీపతి ఆడెపు 1997, పుట 149)

ఇలా తన అనుభవాలను చెప్పుకుంటు తను పడ్డ కష్టాలను గురించి అలోచిస్తూ కుటుంబం ఎంత ప్రేమగా పెంచిందో పెళ్ళయిన తరవాత అంతగా దూరమవ్వడం..అపరేటర్ స్థాయి నుండి ఆఫిసర్ స్థాయికి ఎదిగిన వైనం అందులో ఏన్నో ఆటుపోట్లు ప్రధానంగా రుక్మిణి సూటిపోటి మాటలనడం చూసి తనలో తాను కుమిలిపోతాడు... "ఈ కింది స్థాయి ఉద్యోగులుండే లేబర్ కాలనిలో ఉండలేకపోతున్నాను. త్వరగా బి టైపు క్వార్టర్ కు మకాం మార్చే ఏర్పాట్లు చేయండి. లేకపోతే మా పుట్టింటికెళ్ళిపోతను...బతుకంటే ఆఫిసర్లదే ...ఇదేమి వర్కర్ ఉద్యోగమండీ! అయిలు, గ్రీజు మరకల దుస్తులతో అని మరో విడత ఎద్దేవా చేసింది. కొంతకాలనికి ఆఫిసర్ హోదను పొందిన భర్తను రుక్మిణి హేళన చేస్తుంది. 'ఆఫిసర్ అయినంత మాత్రన ఏం ప్రయోజనం ? తగ్గట్టుగా హోదా అవలంభించకపోతే నలుగురూ నవ్విపోరూ ?' అంటూ మూతి ముడిచింది." (లక్ష్మీపతి ఆడెపు 1997, పుట 149)

పరిశ్రమలో పై అధికారుల నిర్లక్ష్యం వలన పరిశ్రమ ఖాయిలా పడడం, అసమర్థ యజమాన్యాన్ని ఎదుర్కోనలేకపోవడం ..దానికి పర్యసనంగా డబ్బు కోసమని రియాద్ సౌది అరేబియాకు బ్యలు దెరడానికి సిద్ధమవ్వడం...అదే సమయంలో తల్లి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టడుతూ ఉందని తమ్ముడి నుండి ఉత్తరం ... ఏమి తెల్చుకోలేని పరిస్థితులలో తన అంతరంగం ఏ విధంగా ఉందో చెప్పవచ్చు. "డైరిలో బోబాయి నుండి నియామక ప్రతినిధి పంపిన రిజిస్టర్డ్ పోస్టు ఉత్తరం అందులో నీవు వెళ్ళాసిన తేది, గంటలు వీసా, ఫ్లైట్ వివరాలు..

చేతుల్లో ఇంటికి రమ్మంటూ తమ్ముడి లేఖ..తనకు ఎం చేయాలో అర్థం కాక...ఉత్తరం గురించి రుక్మిణి ప్రస్తా యించాలనుంటాడు." నువు మనిషివా రాక్షసివా? ఈ ఉత్తరం నిన్ననే ఎందుకు చూపించలేదు.. అప్పుడు రుక్మిణి ఏ ఉత్తరం..? ఎక్కణ్ణించి ? నాకేం తెల్సండీ పోస్టుమాన్ రెండు ఉత్తరాలే వేశాడనుకున్నాను. అది పిల్లలు తీసి పడేశారేమో..

అబద్ధం ఉత్తరాన్ని చింపి చదివినట్టుగా తెలుస్తు ంది కావాలని దాచివుంచింది. స్వార్థం కోసం ఎవరు బలయి పోతేనేమి ? డబ్బు దాహం ఎవర్ని అహుతి చేస్తేనేం ? నువ్వు కళ్ళకు గంతలు కట్టిన గానుగెద్దువి.

అటు తల్లికి, ఇటు భార్యకు మధ్య నలగిపోయిన ఒక సున్నిత హృదయుడి అంతరంగాన్ని జీవన్మృతుడు కథ అద్భుతంగా ఆవిష్కరించింది. తల్లంటే ఎంతో ప్రేమ. భార్యంటే ఒక భౌతిక అవసరాన్ని అంటే సెక్స్ కోరికను తీర్చే జీవి. వీళ్ళిద్దరిలో ఎవరినీ వదులుకోలేడు. కానీ సెక్స్ కోరికే చాలా బలమైంది కాబట్టి అతడు తల్లినే వదులుకుంటాడు. తల్లికి తీరని ద్రోహం చేస్తు న్నాననే అపరాధ భావనకు లోనై తనను తాను శిక్షించుకుంటూ తనను తాను జీవన్మృతుడు గా భావించుకునే మనస్తత్వాన్ని ఈ కథలో లక్ష్మీపతి ఆవిష్కరించారు.

**తిర్యగ్రేఖ** కథలో మనకు రెండు ఫ్లాస్ బ్యాగ్ లు కనిపిస్తు ంది అది కూడా చైతన్య స్రవంతి విధానంలో కథంతా సాగుతుంది. మొదటి ఫ్లాస్ బ్యాక్ లో కథ నాయిక అయిన రేఖ కుటుంబ నేపథ్యాన్ని, తమ్ముడి, అన్నయ్య, నానమ్మ గురించి, వాళ్ళ స్నేహితులైన మధులిక, రెబక్కా, సికిందర్ ల గురించి కాలేజి రోజుల గురించి రేఖ అంతరం గంలో అలోచనల పరంపర కొనసాగుతుంది.

రెండవ ఫ్లాస్ బ్యాక్ లో తన జీవితంలో జరిగిన మరపురాని ఘటనను గురంచిన విషయాలు తన మస్తిష్కంలోమొదలవుతాయి. రేఖ తనను బలవంతంగా ఒక అపరిచితుడు లోబరుచుకుంటున్న విధానం స్మృతి పథంలో కొచ్చి ఈ విధంగా అంటుంది. "అదే పాట నిను చూడక నేనుండలేను .. ఆగు. వెనక్కి తిరిగి.. ఊహు..వాడే. ఒక చేతిని నోటి మీద అదిమి పెట్టి, వెనక నున్డి బలంగా హత్తు కున్నాడు అరవకు అరచినా ఎవరికి వినపడదు. ఎన్నాళ్ళనుండో ఈ మంచి అవకాశం.... స్కౌండ్రల్, ఇడియట్, రోగ్, లం..కొడుకు..ఎన్ని తిట్లు తిట్టినా ఏం ప్రయోజనం ? నిన్ను పూల చెండులా లేవనెత్తి రోడ్డు దిగుతున్నాడు. చీకట్లో యూకలిప్టస్ చెట్ల మధ్య ...గడ్డి గాదం, ఎండుటాకుల మీద విసిరి, వాడు పై కొచ్చేశాడు. ఒక చేత్తో నోరునొక్కి, మరో చేయి కిందికి పోనిస్తూ దుస్తుల్లో..అలా గతాన్ని తలుచుకుంటూ.... దుండగుడు చురకత్తితో చీల్చాడు. బాధకరమైన గాయం గుండేలో చేశాడు....

అబ్ సాల్యూట్ జీరో వద్ద సమయం ఆగిపోయింది. ఉష్ణోగ్రత సున్న. ఘన పరిమాణం సున్న. పీడనం సున్న. అణువులు, అనుభూతి అంతా సున్న. సున్నా..నానమ్మ భాషలో జీవితమే సున్నా అయిపోయింది.

క్షణాలు, నిమిషాలు ఏన్ని దొర్లాయో తెలియదు., నీలో ఏమీ లేదు. చుట్టూ చెట్లు, పైన చుక్కలు ఉన్నాయి. అస్తవ్యస్తమైన దుస్తులు సరి చేసుకో. పద ఇంటికి. లోకంలో ప్రళయం సంభవించనుంది." (లక్ష్మీపతి ఆడెపు 1997, పుట 96)

ఇలా చైతన్య స్రవంతిలో తన శరీరం ఒక దుండగుని చేతిలో ఎలా హూనం అయిందో చెబుతూ అదే సమయంలో ఈ విషయం తెలుసున్న స్నేహితులు, తన కాలేజి ప్రిన్సిపాల్ గరిమాదేవి గోప్పనైన సందేశాన్ని నిస్తూ తన ఆత్మ విశ్వాసాన్ని నింపుతారు . ఈ కథంతా చైతన్య స్రవంతి విధానంలో కొనసాగుతుంది. ఈ కథ ఉత్తమ పురుష పద్ధతిలో చెప్పడం కన్పిస్తు ంది మనకు తెలిసిన ఇప్పటికి వరకు అనేక చైతన్య స్రవంతి కథలు వచ్చాయి. అవి కూడా పూరిగా పురుషల అంతరంగాన్ని చిత్రించినవే ఉన్నాయి...కాని వాటికి భిన్నంగా, వైవిధ్యభరితంగా చక్కనైన భాష శైలిలో ఒక స్త్రీ పాత్రను తీసుకోని స్త్రీ అంతరంగాన్ని చిర్తించిన ఆధునిక రచయిత ఆడెపు లక్ష్మీపతి. ఒక పురుష రచయిత స్త్రీ అంతరంగాన్ని ఆవిష్కరించడం గొప్ప విషయంగా భావించవచ్చు.

ఆలూరి బైరాగి రాసిన **ఒక గంట జీవితం** అనే కథలో ఒంటరిగా ఒక హోటల్ లోకి ప్రవేసించిన కథనాయకు డి అంతరంగంలో చెలరేగిన స్రవంతి..అతను హోటలో ఉన్న పరిసరలను ఆ చూట్టు ఉన్న మనష్యుల ప్రవర్తనను కాలం విలువను తెలుసుకోకుండా కాలక్షేపం చేయడానికి వచ్చిన స్త్రీల గురించిన ఆలోచనలు...తన ను తాను అద్దంలో చూసుకోని విచారాన్ని ప్రకటించుకోవడం...అంతలో బయటికి తోంగి చూసి జీవితం గురించి తన కున్న అవగాహనను కసిని వెలిబుచ్చుతాడు...

"ఏది నిజం ? సిగరెట్టు పోగలోంచి, కాఫి చిరుచేదు నిషాలోనుంచి, సుందరీ వక్షవీక్షణ సౌభాగ్య నందకందళిత హృదయారవిందుడనై అడుగుతున్నాను నేను ? ఏది నిజం ? సిల్కు చీరలా ? చింకి గుడ్డలా ? మాడిన కడుపులా ? బలసిన రొమ్ములా ? వృద్ధ వేశ్య ప్రలాపాలా ? జవ్వనుల పకపకలా ? చీకటిలో ఒంటరి తనం ? వెలుగులో జంటలు ? ఏది నిజం ? చావు బ్రతుకుల సంజమసక. కల్తీలేని వెన్న కాచిన నిజం ఏది ? ఎలా గుర్తు పట్టడ్డం దాన్ని.? (బైరాగి. ఆలూరి 2006, పుట 20 )

ఈ వాక్యలను గమనిస్తే శ్రీ శ్రీ పదబంధాలు గుర్తు కోస్తా యిఏది నిజం ఏది నిజం నీ వన్నది నిజం నిజం ...ఔను నిజం ఔను నిజం.... బ్రతుకు వృథా, చదువు వృథా, అనే విధానం కన్పిస్తు ంది.అనగా బైరాగి కవి గానే పేరు ప్రఖ్యాతలు గావించారు కావునా ఆ ప్రభావం ఆయన కథల్లో కూడా కన్పిస్తు యి..

చైతన్య స్రవంతిలో ఒక లక్షణం...జ్ఞాపకాలను నేమరు వేసుకోవడం అనగా భూత కాలంలోకి విహారించడం కన్పిస్తు ంది కథ నాయకుడు...చచ్చిపోయిన మనషి. The drowned Phoenician sailor. టి.బి ఆసుపత్రిలో చచ్చిపోయిన అమ్మాయి జ్ఞాపకం వస్తో ంది నెత్తు రు లెమితో పాలిపోయిన ముఖం. మూతపడిన కళ్ళు. తెల్లగా చలువరాతి విగ్రహంలా మృతక సౌందర్యం. మృత్యువు ప్రేమించింది ఆమెను. .........ఆమె పెదిమిల చుట్టూ దివ్యమైన చిరు నవ్వు ఆడుతున్నది. ఏమిటా నవ్వు ? ఏవరిని చూఉచి ? మళ్ళా ఎప్పుడూ మేలుకోదు ఆమె ! Cardelia Cardelia ! stay a while, she was ever so geatle and meek An excellent quality in women. (బైరాగి. ఆలూరి 2006, పుట 20 )

తర్వాత సంగీతం మీద దృష్టి మళ్ళుతుంది. వాయొలిన్ మ్రోగుతుంది. లోపలి నుంచి, బయట నుంచి, ఇటు నుంచి అటు నుంచి, అన్ని వైపుల నుంచి From every where and from now here.

ఆత్మనీ దేహాన్ని కబళించి సౌందర్యపు అదృశ్య జ్వాలాకీలల్లో బ్రహ్మాండాన్ని చుట్టు ముట్టిన మహోత్తుంగ స్వరతరంగాలు. ఎక్కడున్నావ్ ప్రేయసీ ! నీవు తుపానులో చిక్కుబడిపోయావ్. నీకంటే మహత్తర భీకర సుందరమైనదేదో నిన్నావరిం చేస్తుంది నీవిప్పుడు నాలో ఉన్నావు. నేను తుఫానులో ఉన్నాను. తుఫాను మన అందరిలో ఉంది. అందరం ఎక్కడా లేము. దేశ కాలావధులు దాటి నిరాధారంగా, విచారంగా, దూరంగా పోతున్నాం. We are lost. We are the first of the fist of the latest and last edition of the lost generations. ఎక్కడికో ? ఎక్కడికి వెళ్తున్నాం మనం ప్రేయసీ ! మహీయసి !. ఇలా తనకున్న కసిని తెలియజెప్పుతాడు.

అంతేకాకుండా ఆలోచనలు పరంపరను కూడా చూడవచ్చు...నెత్తురు పాట. ఆఫ్రికాలో అర్ధరాత్రి. కోపగించిన విసూవియస్. జలపాతం. ఝుం ఝూ వాతం. అణు శక్తి విస్ఫోటం బ్రద్దలైన సింహకవాటం. తెర ఎత్తిన అవ్యక్తంలో కన్నెపడుచు రక్తం నయాగరా. హరాకిరీ. హిరోషిమా. నునువెచ్చని కౌగలింత. Horizon tally wakeful amidst the universal widths. సిగరెట్టు మొదటి దమ్ము, నిద్ర జాగరణాలు. హాసరుదనాలు. జీవితపు శంఖధ్వని. రాట్నం వడుకుతున్న చలం, కుటుంబ రావు సకుటుంబ సమేతుడు. శ్రీ శ్రీ శివతాండవం. అసమర్థుని జీవయాత్ర, బైరాగి కొక రాగి కానీ, హిమాలయ ప్రభాత కాంతి. ప్రశాంత సాగరంలో జల సమాధి. అగ్నికుండపు ఆవేదన. Icecrram T.S. Eliot and Romeo Zuliet. ఎవరు నేర్పారు నీకీవిద్య ? ఇలా ప్రవాహ వేగంతో కథ నాయకుడి చైతన్య స్రంతి సాగుతుంది.

చివరికి హోటల్ బిల్లు చెల్లించి అక్కడి నుండి బయటికి వచ్చి జీవిత ఖండం ఒక నిమిషం మేల్కొని నిద్రించింది. అంటూ జీవితంలో వాస్తవికంగా జీవించాలి అంటూ కథ ముగుస్తుంది ఇలా అణచబడిన కోరికలను జ్ఞాపకాలను తనకు తానుగా నెమరు వేసుకుంటూ తీర్చుకుంటాడు. ఇలా రచయిత జీవితంలో సంభవించిన సంఘటనలను కథ గా మలిచిన విధానం కన్పిస్తుంది. అనగా మనషి లో వివిధ రకలైన ప్రవృత్తులు ఎలా ఉంటాయో తన అక్కసును ఎలా తీర్చుకుంటాడో రచయిత కళ్ళకు కట్టినట్లుగా కథను మలచి మనషి తన ప్రతిబింబాన్ని తను తెలుసుకోవాలి అనే సందేశాన్ని యివ్వడం కన్పిస్తుంది పై కథ గురించిన విషయాలను పరిశీలించినట్లయితే ఒక విషయం అవగతమౌతుంది. మనషి కోరుకునే ఒంటరితనం, భావుకత, నిర్లిప్తత అవన్నీ రచయిత బైరాగి కన్పిస్తారు బై రాగి కథలలో ఉద్వేగాలు ఉద్రేకాలు రెండు ఉన్నాయని అనిపిస్తుంది బైరాగి చేప్పే తీరు ఏదైతే ఉందో అది చలం గారి శైలికి దగ్గరిగా కన్పిస్తుంది

రామ కృష్ణ శాస్త్రి రాసిన చాందోగ్యం అనే కథ చైతన్య స్రవంతి శిల్ప ధోరణిలో రాయడం కన్పిస్తుంది చాందోగ్యం అనే పేరుతో ఒక ఉపనిషత్తు కన్పిస్తుంది దాంట్లో శృంగారాన్ని గూరించిన చరచ కన్పిస్తుంది ఈ ఉపనిషత్తులో సృష్టిని గూర్చి చెప్పబడిన కొన్ని వాదములు కూడా కన్పిస్తాయి. "ఇది అంతయు ఆదిలో లేదాయెను. మృత్యువుచే, ఆశానాయా (ఆకలి) చే ఇది అంతయు కప్పబడియుండేను. తానాత్మనంతయు కావలెనని అది అర్పించెను. (కోరెను). అప్పుడు క్రమక్రముగా జలాది భూతములు పుట్టెను.

ఆత్మ ఒక్కటే ఆదిలో ఉండేను. తనకు భిన్నమైనదెననియు కానరాదాయెను. తానున్నానని గ్రహించి మొదటగా నుడుపుటచే దాని పేరు అహం. ఆమెను ఒంటరితనంతో అది భయపడి ద్వితీయం నిచ్చగించెను. కాన తన ఆత్మనే రెండుగా జేసికొనెను. దాని నుండి పతిపత్నులు కలిగిరి."(డా. సచ్చిదానంతమూర్తి 1962, పుట 61).

ఈ పతిపత్నులు జనించటంతోనే సెక్స్ ను నియంత్రించటం జరిగింది. ఆ నియంత్రణ నుండి బయటపడటాని కి ప్రయత్నించిన ఒక వ్యక్తి అంతరంగ చిత్రణే ఈ కథ. చాందోగ్యం అంటే ఛందస్సు తెలిసినవాడు అని అర్థం. కాని ఈ కథలో మాత్రం సెక్స్ బాగా తెలిసిన వాడని అర్థం. అనుభవించిన వాడు అనే అర్థంలో చెప్పుకోవచ్చు. చాంద్యోగుడనే రుషి చెప్పటం వల్ల ఈ ఉపనిషత్తు కు చాందోగ్యం అనే పేరు వచ్చింది.

ఈ కథలో కథానాయకుడు అంతరంగంలో మెదిలే భావాలు జ్ఞాపకాలు, తాను అనుభావించిన సుఖాలు, ప్రియురాళ్ళతో గడిపిన క్షణాలు అన్ని కూడాఅ బూత భవిష్యత్తు వర్తమానంలోకి వస్తు వెళ్తు ఉండటం జరుగుతుంది ..తాను అనుభవించిన సెక్స్ అనుభావాలు, స్త్రీలతో సంబంధాలు అన్నింటిని గుర్తు చెసుకుంటాడు.. "అక్కడా అక్కడా అడ్రస్ తెలియని ప్రియురాళ్ళందరూ .. రాళ్ళకూ రప్పలకూ, మొక్కుకుంటా రంటావా ? ఒక్కతె ముక్కూ మొగమైనా జ్ఞాపకం లేదు. ఇప్పుడు ..నిజం చెప్పొద్దూ..

ఉహూ..

ఒప్పుకోను ..

అబ్బ ! ఒప్పుకోనంటే, ఒప్పుకోనోహో అని, నన్ను, ముప్పుతిప్పలు పెట్టలా, అవాళ ..అప్పన్న మేనకోడలు ?

అదేనయ్యా..దీం..తస్సాదియ్యా.

అప్పటికీ.. ఇప్పటికీ...

మన మగసరి మీద, ఈటెపోటు

అబ్బ పో...టు...

మెత్తహా ఉండేవి కావూ దాని చెంపలు?

కెంపులు చుట్టూతా, మధ్య మాంచి రవ్వ.. ఆదుద్దుల్లో తళుక్...

హ..బ్బా..ఎడం డొక్కలో క...ళుక్..మంది." (రామ కృష్ణ శాస్త్రి మల్లాది 2005, పుట 1)

ఇలా జ్ఞాపకాలను నెమరు వేస్తూ మరోక స్త్రీ గురించి ఆలోచిస్తా డు. "ఏపూట కాపూట, పంకజమ్మ చెల్లిలి చూపులు.. యుష్మత్ సూదికి.. తాతగా ముత్తా తగా గుచ్చుకునేనోయ్.

అచ్చాయిగాడి మేనత్తను. కొంచెం కదలేసి, సంగతేమిటో తేల్చవే అని, హెచ్చరించడానికే, మనకు ముచ్చెమటలూ పోసినాయ్.." (రామ కృష్ణ శాస్త్రి మల్లాది 2005, పుట 2). ఒక పురుషుడిలో సెక్స్ కోరికలు ఎలా చెలరేగుతాయో ఎంత మంది స్త్రీలతో సుఖించాలని ఉంటుందో ఈ కథలో రచయిత చిత్రించాడు.

తుమ్మల రామకృష్ణ రాసిన కథ **ఓ సాయంత్రం** ఈ కథ చైతన్య స్రవంతి విధానంలో రాసి గొప్ప రచయితల సరసన నిలిచాడని చెప్పవచ్చు. ఈయన రాసిన చాలా కథలు సామజిక నేపథ్యాన్ని కల్గి ఉంటాయి.. అయితే ప్రతిభవంతులైన రచయితలు ఒకే మూస పద్ధతిలో కథలు రాయరు. నూతన పద్ధతులను వెలుగులోకి తీసుకొస్తా రు అలాంటి ప్రతిభ గల రచయిత తుమ్మల రామకృష్ణ.

ఓ సాయంత్రం కథలో ఆది నుంచి అంతం వరకు అంతరంగ సంఘర్షణ అనేది జరిగిందని చెప్పవచ్చు. ఫ్రాయిడ్ సిద్ధాంతాలలో చెప్పబడే Id, Ego, super Ego ల మధ్య సంఘర్షణను

యధాతథంగా, పచ్చిగా, పాత్రల అంతరంగ స్వగతాలలో చెప్పదల్చుకున్నప్పుడు చైతన్యస్రవంతి విధానం ఉపయోగపడుతున్న విషయం సాహితీకారులకు తెలిసిందే. ఈ కథ కూడా ప్రత్యక్ష పద్ధతి స్వగతాలలో చెప్పినట్టుగా తెలుస్తు ంది చైతన్యస్రవంతి విధానంలో కథ మొదలవుతుంది.

"ఆరు గంటలు కానస్తో ంది ... సత్యం ఐదున్నరికి వస్తా నన్నడు" అంటూ హోటల్ లో కూర్చొని తన ఆలోచనల పరంపర సాగుతుంది. Id లో ఉన్న భావాలు బయటికొస్తా యి "నవ్వులు అతికించునున్న ముఖాలు ... భూజాలు రాపాడుకుంటూ ... జంటలు... జంటలుగా... విడి... విడిగా... ప్రవాహంలా.. ఇలా ఆలోచస్తూ నే Id ను Ego అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ సత్యం గూర్చి ఆలోచిస్తా డు తనతో మాట్లడడం ఎడ్యుకేషన్ ... అందుకోసం వచ్చిన తిప్పలే ఇవన్నీ ఎంతసేపు నిరీక్షించాలో.. ఏమయ్యాడో... బయలు దేరే సమయానికి ఏ శనిగాడైన తగిలాడేమో .... సత్యం నడిచే వొస్తా డో రిక్షా ఎక్కడు. స్కూటర్ మీద వచ్చే అవకాశం లేదు." (రామకృష్ణ తుమ్మల. 2004, పుట 1) ఇలా తన మనసులో ఉన్నది ఉన్నట్టుగా చెబుతూ...

అంతలో చేతనలో conciouness లో వచ్చి అప్పుడే వచ్చిన త్రివేణి అనే మిత్రుడితో మాట్లాడుతాడు. మళ్ళీ Unconciouness లో వెళ్ళిపోయి "కళింగ మరో మధురవాణి ... వెన్నెల తాగిన రాజేశ్వరి... చివరకు మిగిలిన అమృతం పద్యం చెబుతూ... ఒక్కసారిగా సమాజం మొత్తం అసత్యమయం అని ఆవేదనకు గురౌతాడు. అంతంలో హోటల్ సర్వర్ ను పిలిచి కాఫీ తిప్పించుకుంటారు.

తిరిగి దేశంలో "కుంభకోణాలు... ఎవడికుంది నీతి... ఎదుటివాడికి లేదనడానికి రంగుల వల అందమైన దోపిడి పైరవీలు... అధికారం... అంగబలం...."(రామకృష్ణ తుమ్మల. 2004, పుట 4, 5) ఇలా సమాజంలో వున్న దోపిడిదారుల గూర్చి వేదన చెందుతాడు. అంతలో సంగీతం గూర్చి "విషాదం నిండిన గోంతుల్లోంచి తియ్యని బాధ... ముఖేష్.. సైగల్... రఫీ... లతా.. ఆషా... ఏ పెద్ద మ్యూజిక్ లవర్ లాగున్నాడు. చెరకురసం... ఫ్రూట్ జ్యూస్'(రామకృష్ణ తుమ్మల. 2004, పుట 7) ఇలా ఆలోచిస్తూ నే సత్యం ఇకరాడు అని నిర్థారించుకుంటాడు 'జీవితం పొరల క్రింద సన్నటి కదలిక... గొప్ప సత్యం తెలిసొచ్చింది. కథ అంతమవుతుంది కథ చెప్పె వ్యక్తిలో కలగాపులంగా ఉండే ఆలోచనలు.

ఈ విధంగా చైతన్య స్రవంతి విధానంలో సాగిన కథలో గందరగోళ పరమైన ఆలోచనతో సమాజంలో ఉన్న వ్యక్తుల గురించిన విషయాలను చాలా ఆవేశంతో ఆవేదనతో రచయిత పేర్కొన్నాడు.

రావి శాస్త్రి రాసిన '**మెరుపు మెరిసింది**' అనే కథ చైతన్య స్రవంతి విధానంలో సాగిందని చెప్పవచ్చు. ఈ కథలో నీరజ తన అంతరంగంలో చెలరేగుతున్న సంఘర్షణ Id, Ego మధ్య జరుగుతుంది.

నీరజ అనే స్కూలు టీచర్ స్కూలుకెళ్ళటానికి బయల్దేరుతుంది. పెద్ద వర్షం - వర్షంలో బస్సు కోసం వెయిట్ చేస్తున్నప్పుడు ఆమె అంతరంగంలో చెలరేగుతున్న అనేక ఆలోచనలు జ్ఞాపకాలు, కోరికలు, ఆశలు....ఆమెకు అనేక కోరికలున్నాయి. ఆశలున్నాయి. కాని యేవీ నెరవేరలేదు.... వయస్సు మీరుతోంది. యౌవనం నడిచిపోతోంది. ఆమెకు ముప్ఫై ఐదేల్లు. ముసల్దాయి పోతున్నానన్న ఫీలింగ్... ఆమెకు పెళ్ళి కాలేదు. పెళ్ళి చూపులు జరిగాయి...కానీ పెళ్ళి కుదరలేదు. ఒంటరిదాన్నన్న ఫీలింగ్. బస్సులొస్తున్నాయి.కానీ ఆగవు. ఈలోగా ఆమె ముందొక కారొచ్చి ఆగుతుంది. ఆమెను అతడు తన కార్లో ఎక్కించుకున్నాడు. అతడు చాలా డబ్బున్నవాడిలా కనిపిస్తాడు మిమ్మల్ని ఎక్కడో చూశానంటాడు.

అతన్ని గురించి కలలు కంటుంది. అతడామెను స్కూళ్ళో దింపేసి వెళ్ళిపోతాడు. ఆమె ఇంటికెళ్ళి అతన్ని గూర్చి కలలుగనడం....అతడితో ఆమెకు పెళ్ళయినట్టుగా....అతనితో సెక్స్ సుఖం అనుభవిస్తున్నట్లుగా ఊహించుకోంటోంది "వర్షంలో తడుస్తుంది తను. బట్టలు ముద్దయ్యాయి. కారు, రెక్కల కారు వచ్చి వాలింది. వర్షం ఎక్కడికి పోయింది. పరుపు ఎక్కణ్నుంచి వచ్చింది? పరుపు మెత్తటి పరుపు. శాలువాలు, వెచ్చటి శాలువాలు. పువ్వులు, కమ్మని మల్లెపూలు.

వంటి మీద సాఫ్టు సారీ, చెంపల మీద వేడి చేతులు, పెదవుల మీద వేడి పెదవులు. నున్నగా కమ్మగా వేడిగా ..హెడ్ మిస్ట్రెస్ ఏడుస్తుంది ఈర్ష్యతో ఏడవనీ.. వెచ్చటి పెదవులు ...చుట్టూ పిల్లలు..పాల బుగ్గల పసి పిల్లలు...కేరుతూ ఆడుతూ... రెక్కల కారు.. బ్యూటిఫుల్ టూసీటర్..మెరుపులు ..ముద్దులు.. సిగరెట్లు.. సువాసన్లు.." ( మూర్తి వివిన 2007, పుట 98).

ఆమె మర్నాడు బస్సు స్టాపులో బస్సుకోసం ఎదురుచూస్తూ, అతడు కార్లో మళ్ళీ వస్తాడేమో తనను కార్లో కూర్చోపెట్టుకుంటాడేమో అనుకుంటుంది. ఈ రోజు కూడా వర్షం వస్తే బావుండును అనికూడా అనుకుంటుంది. కానీ వర్షం రాదు. ఆమే మామూలుగా బస్సులో స్కూలుకు వెళ్తుంది ఈ కథను రా.వి. శాస్త్రి ఇలా ముగించాడు.

"ఆఖరికిదే నిజం. ఈ చీకటే ఇదే ఈ చీకటేనిజం. ఇలా ఉండవలసిందే తను. ఏకాకిగా, నిరాశతో. నీరజ స్కూలుకి వెళ్తుంది నీరజ స్కూలు నుంచి వస్తుంది వయస్సు వెళ్తుంది చావు వస్తుంది అదిగో మెరుపు మెరిసింది. అప్పుడే మాయమయింది. అఖరికింతే.

ఈ అంధకారంలో ఇలా వంటరిగా, నిరాశతో, దారిద్ర్యంతో, బాధతో, వర్షంలో, చలితో, తడితో, చింకి గొడుగుతో, వంటరిగా, వంటరిగా.... వంట.. రిగా.. వం.. ట.. రి.. గా.. మెరుపు మెరిసింది. మాయమయింది."( మూర్తి వివిన 2007, పుట 99). కార్లో అతడెవరో రావడం..ఆమెను కార్లో ఎక్కించుకుని " మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుంది" అనడం.. స్కూళ్ళో దింపడం - ఆమె జీవితంలో మెరిసిన మెరుపు ఇదే. ఆ మెరుపు మెరిసి మాయమైపోయింది.

ఈ కథలో అక్కడక్కడ చైతన్య స్రవంతి ధోరణి కనిపిస్తుంది తీవ్రమైన నిరాశానిస్పృహలకు గురైన ఒక స్త్రీ అంతరంగంలో చెలరేగుతున్న అనేక ఆలోచనల్ని, కోరికల్ని, ఊహల్ని చిత్రించటం చైతన్యస్రవంతి శిల్ప ధోరణితోనే సాధ్యమౌతుంది. చేతనకు, ఉపచేతనకు మధ్య జరిగిన సంఘర్షణను ఈ కథ అత్యంత వాస్తవికంగా చిత్రించింది

## ముగింపు

సృజనాత్మక సాహిత్య ప్రక్రియలలో ఒకటైన కథా సాహిత్యం 20 శతాబ్దంలో నూతన పోకడలకు దారితీసింది. అందులో మనస్తత్వ కథల ఆవిర్భావం ఒకటి. అయితే యిది కేవలం యిటీవలి పరిణామమే ననీ, అంతకు ముందు కథలకు మనషి మనస్తత్వంతో సంబంధం లేదని కాదు. ఏ కథలోనైనా రేఖ మాత్రంగా మనస్తత్వ విశ్లేషణ కన్పిస్తుంది

మనషి తనను తాను తెలుసుకోవడం కన్నా గొప్ప విషయం మరోకటి ఉండదు. అతను సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాలలో ఎంత ప్రగతి సాధించినా, మనషి తనకు తాను ఒక సమస్యగానే మిగిలిపోతున్నాడు. మనవూడి విజ్ఞానానికి ఇదొక పరీక్ష. అందుచేత మనస్తత్వ శాస్త్రాన్ని ఆలంబనం చేసుకొని ఆ శాస్త్రాన్ని రచయితలు సాహిత్యంలో ప్రవేశ పెట్టారు. దీని ద్వారా మనషి తనకు తాను చూసుకోని తన లోపాలను సరిదిద్దుకొని సమాజంలో గొప్ప వ్యక్తులుగా వ్యవరించాడానికి అవకాశం ఉంటుంది.

అంతేకాకుండా ప్రపంచంలోని చెడుకి కారణం సమాజమో, దేవుడో, పరిసరాలో కాదనీ, చెడుకి స్థానం మనిషి అంతరంగమేనని, మనిషి అంతరంగంలోని అనేక శక్తులను అర్థం చేసుకొని వాటిని బహిర్గతం చేసినపుడే మనిషిని సంస్కరించవచ్చునన్న అభిప్రాయం చాలా మంది మేధావుల్లో మరి ముఖ్యంగా రచయితల్లో కల్గింది.

మనషి తానెవరో తనకు అంతుచిక్కకుండా చేస్తున్నది మనస్సు. మానవ స్వభావంలో ఈ వైచిత్రి సహజంగానే రచయితలకు ముడి పదార్థమవుతుంది. ఈ ముడి పదార్థాన్ని తీసుకొని ఎన్ని రకాల వస్తు ఉత్పత్తులయినా చేసుకొవచ్చు. తెలుగు మనోవైజ్ఞానిక కథ సాహిత్యంపై ఎక్కువగా సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రభావం, కొంతవరకూ ఆడ్లర్, అక్కడడక్కడ యూంగ్ ప్రభావం కన్పిస్తుంది లౌకిక, లౌకికాతీతమైన భావాలకు మధ్య జరిగే సంఘర్షణను చూపించడం, ముఖ్యంగా చేతన, అచేతన, ఇడ్, ఇగో, సుపర్ ఇగోల మధ్య జరిగే సంఘర్షణను చిత్రించడం, తెలుగు కథా సాహిత్యంలో ఆపాదించడంతో ఈ మనోవిశ్లేషణ సిద్ధాంతం వ్యాప్తిలోకి వచ్చింది.

మొదటి అధ్యాయంలో **మనోవిశ్లేషణ సిద్ధాంతం – పరిచయం.** ఏ సాహిత్య ప్రక్రియనైన మనో విశ్లేషణ దృక్పథంతో చూసినపుడు మనో విశ్లేషణ సిద్ధాంత పరిచయం అవసరం. మనో విశ్లేషణాత్మక సాహిత్యంలో కథను విశ్లేషించాలంటే మనస్తత్వ శాస్త్రంలోని మనోవిశ్లేషణ చరిత్ర,

పుట్టుపూర్వోత్తా రాలను మరియు వివిధ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. అందుకని ఈ అధ్యాయంలో మనోవిశ్లేషణ సిద్ధాంతం గురించి దాని పూర్వాపరాలను గురించి సవివరంగా పేర్కొనడం జరిగింది.

ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో చేతన, అచేతన, ఉపచేతన గురించి చర్చించడం జరిగింది. అంతే కాకుండా తాను చెప్పిన చేతన, అచేతన, ఉపచేతనతో సంతృప్తి చెందక Id, Ego, Super Ego లను ప్రవేశపెట్టాడు. వీటిని గురించి నిర్వచించడం జరిగింది. వీటితో పాటు ఫ్రాయిడ్ ప్రపంచానికి ఆశ్చర్యకరమైన అంశాలను తెల్పారు. అందులో లైంగిక సిద్ధాంతం, స్ఖాలిత్య సిద్ధాంతం, కాస్ట్రేషన్ కాంప్లెక్స్ (అంగ విచ్ఛేదన భ్రాంతి), ఈడిపస్ కాంప్లెక్స్, ఇలెక్ట్రా కాంప్లెక్స్, కలల పై పరిశోధన చేసి 'కలలు అర్థవివరణ' అనే అంశాన్ని ప్రపంచానికి అందించాడు. దీనికి సంబంధించిన వివరాలను పొందుపరచడం జరిగింది. కలల ప్రతీకల గురించిన వివరాలను కూడా పేర్కొనడం జరిగింది. వాటి గురించి ఉదాహరణ పూర్వకంగా తెలియపరచడం జరిగింది.

మనస్తత్త్వ శాస్త్రంలో మరి కొన్ని సిద్ధాంతాలు వచ్చాయి. ఈ సిద్ధాంతాలకు ఆద్యులు కొన్నాళ్ళు ఫ్రాయిడ్ కు అనుచరులుగానో, సహచరులుగానో వున్నవారే. వారిలో ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ ప్రముఖుడు. ఇతను ప్రతిపాదించిన అనేక సిద్ధాంతాంశాలలో ఇన్ఫిరియారిటి, సుపీరియారిటి కాంప్లెక్స్ లు చాలా ముఖ్యమైనవి. ఆడ్లర్ కూడా కలల గూర్చి అభిప్రాయాన్ని వివరించటం జరిగింది.

మనోవిశ్లేషణ సిద్ధాంతానికి సంబంధించిన మరోక ముఖ్య మనస్తత్త్వ శాస్త్రవేత్త కార్ల్ గుస్టావ్ యూంగ్. ఇతను ప్రతిపాదించిన సిద్ధాంతాలలో ముఖ్యమైనది 'సామూహిక అచేతనం.' దీని గురించి సోదాహరణంగా వివరించడం జరిగింది.

రెండవ అధ్యాయం **సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం.** ఈ అధ్యాయంలో ప్రపంచ సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం గురించి తెలుపుతూ, దాని స్థానాన్ని శాస్త్రీయ దృష్టిలో వివరించడం జరిగింది. అంతేకాకుండా తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ పై ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ లు ప్రతిపాదించిన సిద్ధాంతాల ప్రభావం ఎంత వరకు ఉందో తీసుకొని చెప్పడం జరిగింది. తెలుగు సాహిత్య ప్రక్రియలో ఒకటైన నవలలో మానసిక విశ్లేషణ కన్పిస్తుంది ఆ తర్వాత కథా

సాహిత్యంలో ఉంది. అందుచేత నా పరిధి దృష్ట్యా కొన్ని నవలల్ని తీసుకుని మనోవిశ్లేషణ విధానాన్ని విశ్లేషించడం జరిగింది.

మూడవ అధ్యాయం **తెలుగు కథలలో మనోవిశ్లేషణ ఆవిర్భావం .** ఈ అధ్యాయంలో తెలుగు కథ పరిచయం చెప్పడం జరిగింది. ఆ తర్వాత తెలుగు కథ వికాసం ఎలా చెందిందో తెలిపి రచయితలు చేసిన కృషిని కూడా పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా ఆధునిక కథల్లో మనోవిశ్లేషణ ఆవిర్భావం ఏ విధంగా జరిగిందో, దానికి రచయితలు ఎంత వరకు దోహదపడ్డారో కూలంకషంగా చర్చించడం జరిగింది.

నాల్గవ అధ్యాయం **తెలుగు మనస్తత్త్వ కథల్లో - ఇతివృత్తం పాత్ర చిత్రణాంశాలు .** ఈ అధ్యాయంలో తెలుగు కథా రచయితలు రాసిన మనోవిశ్లేషణ కథల ఇతివృత్తాలను వివరించడం జరిగింది. ఆ తర్వాత మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతాలను తీసుకొని కథలకు ఆపాదించి, ఆ కథల్లో పాత్రల ప్రవర్తనను గూర్చి చెప్పడం జరిగింది. పాత్రలు - అచేతన, పాత్రలు - లైంగిక సంబంధాలు, పాత్రలు - ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, పాత్రలు - కాస్ట్రేషన్ కాంప్లెక్స్, పాత్రలు - కలలు, పాత్రలు - కలల ప్రతీకల గూర్చి స్పష్టంగా విశ్లేషించడం జరిగింది. నా పరిశోధన అంశానికి లోబడి (Apply in stories) కథల ఇతివృత్తాలతో పాటు పాత్ర చిత్రణ వైచిత్రిల గురించి విశ్లేషించడం జరిగింది

అయిదవ అధ్యాయం **తెలుగు కథల్లో చైతన్య స్రవంతి.** ఈ అధ్యాయంలో చైతన్య స్రవంతి ఒక ప్రత్యేక అధ్యాయంగా తీసుకొని పరిశీలించడం జరిగింది. ఇది మనస్తత్త్వ శాస్త్రంలో ఒక విధానంగా వచ్చిందని చెప్పవచ్చు. తెలుగు కథా సాహిత్యంలో మనస్తత్వ చిత్రణ గురించి ప్రస్తావించేటపుడు తెలుగు కథలో కన్పించే విధానం, పద్ధతి చైతన్య స్రవంతి గురించి కూడా ప్రస్తావించుకోవాలి తెలుగు సాహిత్యంలో ఆధునికతలో భాగంగా వచ్చిన అంశాలలో చైతన్యస్రవంతి ఒకటి. stream of consciousness అనే పదానికి సమానార్థంగా తెలుగులో చైతన్యస్రవంతి అనే పదం ప్రయుక్తం అవుతుంది. ఈ అధ్యాయంలో ప్రధాన భాగాలుగా చైతన్య స్రవంతి నిర్వచనాలు లక్షణాలు, సాహిత్యంలో దాని పుట్టుపుర్వోత్తరాలు చైతన్య స్రవంతి ప్రయోజనాలు కథలో చైతన్య స్రవంతి అనే విధంగా పరిశీలించ డం జరిగింది.

మనషి తనలో తాను చూసుకోవడానికి మనస్తత్వ విశ్లేషణ జరగడం అవసరంగా భావిస్తున్నాను ఆ అవసరం సాహిత్య ప్రక్రియలైన నవలలు, కథల ద్వార జరగడం అదొక సామజిక ప్రయోజనం. **సమాజంలో నేడు మనషులు యాంత్రిక జీవనానికి అలవాటు పడి మకనసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంతో పరుగులు తీస్తున్నారు ఈ సందర్భంలో మానసిక, శారీరక సమస్యలకు గురై సతమతమవుతున్నారు. వీరి ఉపశమనానికి ఈ మనస్తత్వ కథలు సత్ప్రవర్తనకు మార్గం చూపుతాయి. తనకు తాను అర్థం చేసుకొని జీవిత సమస్యల నుండి బయట పడడానికి దోహదం చేస్తాయి. ఈ మానసిక విశ్లేషణ ద్వారా పాఠకులు తమ దోషాలని సంస్కరించుకోగల్గుతారు. ఇదే సమాజాని గొప్ప ప్రయోజనం చేకురుతుందని నా సిద్ధాంత గ్రంథం ద్వారా తెలియపరిచాను.**

వాస్తవానికి తెలుగులో మనోవైజ్ఞానిక పరమైన కథలు వెలువడడమనేది తక్కువే. అయితే, పాత్రల అంతరంగ జగత్తును విశ్లేషించడం తెలుగు కథలలో ఎప్పటినుంచో ఉంది. నా పరిశోధనలో ఆధునిక కథలలో మనోవిశ్లేషణ చేయడం అనేది ఒక ప్రయత్నంగానే భావిస్తున్నాను ఇదే సమగ్రమైనదని చెప్పటానికి అవకాశం లేదు. కథా సాహిత్యంలో మనస్తత్వ శాస్త్రాన్ని ఉపయోగించి పరిశోధనలు చేయడానికి అవకాశం ఉంది. ఆధునిక కథ చైతన్యస్రవంతి, మనస్తత్వ కథలు - ఒక పరిశీలన, స్త్రీ వాద కథలు - మనో విశ్లేషణ అనే అంశాలను నూతన పరిశోధకులు పరిశీలన చేయడానికి అవకాశం ఉందని నా పరిశీలన అవగాహన ద్వారా తెలుసుకున్నాను.

# ఉపకరించిన గ్రంథాలు

1. అత్తలూరి నరసింహారావు. 1999, సంకలనం త్రిపుర కథల సంపుటి, పల్లవి పబ్లికేషన్స్ విజయవాడ-2

2. అశోక్ కుమార్. కె. పి, 2008, కథావలోకనం పాలపిట్ట బుక్స్, మలక్ పేట్ హైదరాబాద్.

3. కొండల రావు, వి. (ఎడిటర్) 2011. బుచ్చి బాబు కథా ప్రవచనం. జయంతి త్రైమాసిన పత్రిక (April, May, June) విశ్వనాథ సత్య నారయణ సాహిత్య పీఠం. హైదరాబాద్.

4. కొత్త సచ్చిదానంత మూర్తి డా. 1962, విజ్ఞాన సర్వస్వము. ఏడవ సంపుటం దర్శనములు మతములు.

5. గోపిచంద్ త్రిపురనేని. 1985, పతితులు కథల సంపుటి. పల్లవి పబ్లికేషన్స్ విజయవాడ.

6. గోపిచంద్ త్రిపురనేని. 1985, ధర్మ వడ్డి కథల సంపుటి. పబ్లికేషన్స్ విజయవాడ.

7. గోపీచంద్ త్రిపురనేని. అసమర్థుని జీవయాత్ర

8. చంద్రశేఖర రావు. వి 1998, చంద్రశేఖర రావు కథలు లెనిన్ ప్లేస్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

9. ఛాయాదేవి అబ్బూరి. 2006. 'తనమార్గం' అబ్బూరి ఛాయాదేవి కథలు. లిఖిత ప్రెస్, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్

10. దక్షిణామూర్తి పోరంకి 2009, కథానిక స్వరూప స్వభావాలు. నవోదయ బుక్ హౌస్ కాచిగూడా హైదరాబాద్.

11. నవీన్ అంపశయ్య. 1975. లైఫ్ ఇన్ ఎ కాలేజ్ కథల సంపుటి. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

హైదరాబాద్.

12. నవీన్ అంపశయ్య. 1999, ఎనిమిదో అడుగు కథల సంపుటి. ప్రత్యూష ప్రచురణలు, వరంగల్.

13. నవీన్ అంపశయ్య. 2000, ఫ్రమ్ అనురాధ విత్ లవ్ కథల సంపుటి. ప్రత్యూష ప్రచురణలు, వరంగల్.

14. నవీన్ అంపశయ్య, 2001, నవీన్ సాహిత్య వ్యాసాలు. ప్రత్యూష ప్రచురణలు, వరంగల్

15. పద్మ రాజు పాలగుమ్మి 2008, పాలగుమ్మి పద్మ రాజు రచనలు మొ. సం కథలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

16. బాల గంగాధర తిలక్ దేవరకొండ. తిలక్ కథలు 2009, విశాలంధ్ర పబ్లికేషన్ హైదరాబాద్.

17. బుచ్చిబాబు. 1967. మూడు కోతులు కథలు ఆదర్శ ప్రచురణ విజయవాడ 2.

18. బుచ్చిబాబు. 1972. చైతన్య స్రవంతి కథల సంపుటి. ఎమ్మెస్కో బుక్స్. ఎం శేషాచలం & కో, సికింద్రాబాద్.

19. బుచ్చిబాబు. 2009. చివరకు మిగిలేది. విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్.

20. బుచ్చిబాబు. 2010. బుచ్చిబాబు కథలు రెండవ సంపుటి. విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్.

21. బైరాగి. ఆలూరి, 2006. దివ్య భవనం (ద్వి. ముద్రణ) మిలింది ప్రకాశన్, కందస్వామి బాగ్ హనుమాన్ వ్యాయామ శాల లైన్, సుల్తా న్ బజార్, హైదరాబాద్.

22. మధుసూధన్ రెడ్డి ఎన్ . మనో విజ్ఞాన పరిచయము, తెలుగు అకాడమి హైదరాబాద్.

23. మూర్తి వివిన. (సంకలన కర్త), 2007. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనాసాగరం. మనసు ఫౌండేషన్ కనకపుర రోడ్డు, బెంగళూర్ 062.

24. రంగనాథాచార్యులు. కె.కె (సం) 1982, ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణలు,

ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరబాద్.

25. రంగనాయకమ్మ. 2008. అమ్మకి ఆదివారం లేదా? స్వీట్ హోమ్ పబ్లికేషన్స్ జూబ్లీహిల్స్ పోస్టు హైదరాబాద్.

26. రామరావు, కాళీపట్నం. తెలుగు కథ ఏడు అభిప్రాయాలు, కాళీపట్నం రామరావు కథానిలయం, శ్రీకాకుళం.

27. రామకృష్ణ తుమ్మల. 2004, మట్టిపొయ్యి కథలు, చంద్రకళ పబ్లికేషన్ కర్నూలు.

28. రామకృష్ణ రావు. పై 1987, ఆధునికాంధ్ర సాహిత్యంలో చైతన్య స్రవంతి, వేదిక సాహితీ సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్.

29. రామ కృష్ణ శాస్త్రి మల్లాది, 2005, మల్లాది రామ కృష్ణ శాస్త్రి కథలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

30. లలితాదేవి మాడభూషి, 2009. తెలుగు కథనిక 1925-1980 పరిశీలన. డా. మాడభూషి రంగాచార్య స్మారక సంఘం, హైదరబాద్.

31. లక్ష్మీ పతి ఆడెపు. 1997. నాలుగు దృశ్యాలు – కథలు. ఆదిత్య పబ్లికేషన్స్, విద్యానగర్, గోదావరిఖని, కరీంనగర్ జిల్లా.

32. వసుంధర దేవి. ఆర్ 2004. ఆర్. వసుంధర దేవి కథలు, వసుంధర పబ్లికేషన్స్ విద్యానగర్, హైదరాబాద్.

33. విశ్వనాథ శాస్త్రి రాచకొండ 2001 అల్పజీవి . నవోదయ బుక్ హౌస్, కాచిగూడ హైదరాబాద్.

34. విద్వేశ్వరి. డి 1980. తెలుగు నవలలు మనోవిశ్లేషణ. నితిన్ ఎంటర్ ప్రైజేస్, విద్యానగర్, హైదరాబాద్. 044.

35. విజయ్ కుమార్. బి. 2006. నవీన్ కథలు వస్తు శిల్ప వివేచన యమ్.ఫిల్ సిద్ధాంత వ్యాసం

(అముద్రితం) హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారికి సమర్పించినది.

36. వెంకట చలం గుడిపాటి 2004, శేషమ్మ అరుణా పబ్లిషింగ్ హౌస్, ఏలూర్, విజయవాడ 2

37. వెంకట చలం గుడిపాటి. 2007, కళ్యాణి. అరుణా పబ్లిషింగ్ హౌస్, ఏలూర్, విజయవాడ 2

38. వెంకట సుబ్బయ్య వల్లంపాటి. 2008, కథా శిల్పం, విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్

39. వెంకటేశ్వర రెడ్డి అన్నపరెడ్డి, 1995 స్వప్నసందేశం. పల్లవి పబ్లికేషన్స్, దుర్గయ్య వీధి, ఏలూరు రోడ్ విజయవాడ – 2

40. వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి, (సంకలన కర్త), 2008. మనో విజ్ఞాన శాస్త్ర నిఘంటువు, తెలుగు అకాడమి హైదరాబాద్.

41. వెంకటేశ్వర రెడ్డి అన్నపు రెడ్డి, 2008. సిగ్మండ్ ఫ్రాయిడ్ తెలుగు అకాడమీ, హైదరాబాద్.

42. వేణు గోపాల్ కాశీభట్ల 2007, 'ఘోష' కాశీభట్ల వేణు గోపాల్ కథలు వాహిని బుక్ ట్రస్ట్, విద్యానగర్. హైదరాబాద్

43. వేణు గోపాల్. అమ్మంగి డా. 2010. త్రిపురనేని గోపిచంద్ (శత జయంతి 1910 - 2010). విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్

44. వేకువ సాహిత్య త్రైమాసిక ఏప్రిల్ - జూన్ 1972

45. శరత్ జ్యోత్స్నారాణి యస్. (సం) 2007, తెలుగు కథా సాహిత్యం ఆధునిక దృక్పథాలు. జ్యోత్స్న కళా పీఠ ప్రచురణలు విద్యానగర్, హైదరాబాద్.

46. శార్వరి ఎడిటర్, 1992. కథలేలా రాస్తా రు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

47. శ్రీ రామమూర్తి కోడూరి. 2001, తెలుగు నవలా సాహిత్యంలో మనోవిశ్లేషణ, విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

48. శ్రీ రామమూర్తి కోడూరి. 2005 తెలుగు కథ నాడూ, నేడూ కథా సాహిత్య వ్యాసాలు.

విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్

49. శ్రీ. శ్రీ ఆగష్టు 2008, శ్రీ శ్రీ కథలు - అనువాద కథలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్.

50. శ్రీ. శ్రీ సాహిత్యం - 2 వ సంపుటి - వచన విభాగం

51. శ్రీ. శ్రీ చరమరాత్రి - కథలు

52. సుదర్శనం. ఆర్. యస్. 1982, సాహిత్యంలో ధృక్పథాలు. నవోదయా పబ్లిషర్స్, ఏలూరు రోడ్, విజయవాడ - 2

53. సుదర్శనం ఆర్. యస్. కాలం తెచ్చిన మార్పు - కథలు

54. సుదర్శనం ఆర్. యస్. 1981. మధుర మీనాక్షి (ప్ర. ము) కథల సంపుటి...ప్రచురణ శ్రీమతి ఆర్. వసుంధర దేవి, 8 - 241, సువిశేష పురం, రాజమండ్రి.

55. సుబ్బరామయ్య పెద్దిబోట్ల 2010. పెద్దిబోట్ల సుబ్బరామయ్య కథలు మొ. సంపుటి. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

## ఇంగ్లీషు పుస్తకాలు


1. Twentieth century literary Criticism A Reader Edited by David Lodge

2. Bill A. A. Basic principle of psycho Analysis

3. Collected Papers of Sigmund Freud vol. v.

4. The psychology of C.G Jung - Dr. jonalde Jacobi

5. The novel and the modern world – By David Daicheo

6. The libido theory Collected Papers of Sigmund freud vol. v.

7. Modern fiction by Virginia Woolf, Taken from 20 th centaury literacy criticism

8. Bergson and the stream of consciousness novel -Shiv.K.Kumar.

9. Mrs. Dalloway-Virginia Woolf.

10. Ulysses-James Joyes.

11. A general Introduction to Psycho Analysis-Sigmund Freud.

12. Intripitation of Dreams -Sigmund Freud.

13. What life should mean to you -Adler, Alfred.

14. Basic Teaching of the great psychologists'- S.Stansdfeld Sergeant.

15. An introduction to Psychology- Gerndner Murphy.

16. The stream of consciousness and Unconsciousness in the English novel – D.K.Lal

17. Psychology of sex-Havelock Ellis.

# గ్రంథ సారాత్మక పత్రం

## ఆధునిక కథ మనోవిశ్లేషణ

**ప్రస్తా వన:**

పాశ్చాత్య ప్రభావం వలన కొత్త ఒరవడితో, నూతన పోకడలతో వచ్చిన ప్రక్రియలలో కథా ప్రక్రియ ఒకటి. ఈ కథా ప్రక్రియ అనేది అనేకాంశాలను స్పృశిస్తూ, భిన్న కోణాలను కలిగి ఉంది. వీటన్నిటినీ చెబుతూ కథకులు కథలు రాశారు. కథా రచయితలు తమ కథల్లో మనస్తత్వ విశ్లేషణకు సంబంధించిన అంశాలను ప్రస్తా విస్తూ కూడా రాశారు. అయితే ఇది కూడా పాశ్చాత్య సాహిత్య ప్రభావం వలన ఏర్పడిందని చెప్పవచ్చు. మనసుతో పాటు మేధస్సు పొందే వివిధ గతులను చిత్రిస్తు ంది మనోవిశ్లేషణ కథల్లో పాత్రల అంతర, బాహ్య రంగ ప్రవర్తనలను అర్థం చేసుకోవాలంటే ఈ ప్రయత్నం జరగాల్సిందే. ఏది ఏమైనా మనిషి అంతరంగపు, బాహ్య విశ్లేషణ రంగపు లోతులను తరిచి చూసేందుకు కథా సాహిత్యంలో ఒక మైలు రాయి అని చెప్పడానికి ఎంత మాత్రమూ సందేహించనవసరం లేదు. అందుకే తెలుగు సాహిత్యంలో 'ఆధునిక తెలుగు కథ – మనోవిశ్లేషణ' పరిశీలించడం నేటి పరిశోధనా ప్రపంచానికి ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చగలుగుతుంది.

**పరిశోధన శీర్షిక :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియకు ప్రముఖస్థానం ఉంది. ఇందులో మనస్తత్వ పరిశీలన చేయడం ఎంతో అవసరం. అందుకే 'ఆధునిక తెలుగు కథ – మనోవిశ్లేషణ' అనే శీర్షికను ఈ పరిశోధనకు నిర్ణయించాను.

**పరిశోధనావశ్యకత :**

తెలుగు సాహిత్యంలో మనస్తత్వ విశ్లేషణ అనేక ప్రక్రియలలో వెలువడింది నవల, కథల ఆధారంగా ఇది ఎక్కువగా వ్యాప్తిలోకి వచ్చింది ఇప్పటికే నవలల్లో మనస్తత్వ విశ్లేషణపై 'కోడూరి శ్రీరామూర్తి' గారు మరియు తెలుగు నవలలు - మనోవిశ్లేషణ అనే అంశం పై డి. విద్వేశ్వరి గారు పరిశోధనా గ్రంథాలను వేలువరించారు. ఈ కృషి ప్రశంసనీయం, మెచ్చుకోదగినది. కథలలోని మనస్తత్వ విశ్లేషణ మాత్రం ఇంతవరకు జరగలేదు. నవల, కథ ప్రక్రియలకు భేదం ఉంది మనస్తత్వ విశ్లేషణతో రచనలను గమనిస్తే నవలల కంటే కథలే ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. కనుక కథలోని మనస్తత్వ విశ్లేషణను పరిశీలించినప్పుడు

మనస్తత్వ విశ్లేషణ ప్రయోగానికి సరైన న్యాయం చేకూరుతుంది దీని వలన మనస్తత్వ విశ్లేషణకు సంబంధించిన ఎన్నో విషయాలు తెలిసే అవకాశముంటుంది. కనుక కథల్లోనే మనస్తత్వ విశ్లేషణను పరిశీలించడం నేటి పరిశోధన ప్రపంచానికి అవసరమని భావించి దానికి పూనుకున్నాను.

**పరిశోధన పరిధి :**

సృజనాత్మక రచనమైన కథా ప్రక్రియలో ఎన్నో అంశాలతో కూడిన కథలు చోటు చేసుకుంటాయి. వాటిలో మనోవిశ్లేషణతో కూడిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకొని పరిశోధనను కొనసాగిస్తున్నాను

**పరిశోధనా లక్ష్యం :**

సాహిత్యంలో ఏ ప్రక్రియలోనైనా భిన్నమైన అంశాలను క్రోడికరిస్తూ రాస్తున్నారు అయితే ప్రత్యేకంగా శిల్పాన్ని కాని, వస్తువును కాని తీసుకొని రాయడం అరుదుగా కనిపిస్తుంది కాని నేటి రచయితలు మనిషి యొక్క ఆలోచనా సరళిని గమనిస్తూ, వారి జీవితానుభవాలన్ని జోడిస్తూ కథలు రాస్తున్నారు అదే విధంగా నవలా ప్రక్రియలో మనిషి యొక్క అంతర బాహ్య ప్రవర్తనలు ఏవిధంగా ఉంటాయో చూశాం. అయితే కథా ప్రక్రియలో అలాంటి ప్రయత్నం జరగలేదు. అందుకే కథలలో ఉన్నా మనోవిశ్లేషణని పరిశీలించడమే పరిశోధన లక్ష్యంగా చెప్పవచ్చు.

**పరిశోధనా ప్రణాళిక :**

నేను సిద్ధాంత గ్రంథం స్వరూప దృష్టిలో ఉంచుకొని పరిశోధనాంశాన్ని అయిదు అధ్యయాలుగా విభజించి పరిశోధన కొనసాగిస్తున్నాను

పరిశోధనాంశాన్ని క్రింది అధ్యాయాలుగా విభజించి వీటి ఆధారంతో పరిశోధనను కొనసాగిస్తున్నాను

1. మనోవిశ్లేషణ సిద్ధాంతం - పరిచయం
2. సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం
3. తెలుగు కథల్లో మనోవిశ్లేషణ ఆవిర్భావం

4. తెలుగు మనస్తత్వ కథలో ఇతివృత్తం పాత్ర చిత్రణాంశాలు

5. తెలుగు కథల్లో చైతన్య స్రవంతి

పై అయిదు అధ్యాయాలలో మొదటి అధ్యయం గురించి...

గాలికన్నా వేగంగా పెరిగెత్తేది, సముద్రంకన్నా లోతైనది, ఆకాశంలా అంతు తెలియనిది మనస్సు. ఏ స్కానింగ్ కు అందనిది మనస్సు. ఇది ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో ఎందుకలా ప్రవర్తిసుందో కూడా తెలియని పరిస్థితి. దీని స్వభావం, ఆకారం ఇది అని చెప్పడానికి అవకాశం లేనిది. దీన్ని గురించి ఆలోచించటం ఎప్పట్నించి మొదలైందో చెప్పలేము. కానీ ఈ మనస్సు గురించి ఎవరెవరు ఏమేం చెప్పారో తెలిపే ప్రయత్నం జరిగింది.

ఆధునిక విజ్ఞాన శాస్త్ర పరిశోధన ఒక వైపు జరుగుతుండగా మరో వైపు అంతర్ముఖంగా మనో వైజ్ఞానిక దిశలో కూడా పరిశోధనలు జరగడం వలన మనషి బాహ్య, అంతస్సీమలలో జరిగే సంఘర్షణ నుంచి బయట పడటానికి వివిధ పద్ధతుల్లో ప్రయత్నం చేయటం జరిగింది. ఇది దేశ కాల పరిస్థితులను బట్టీ పరిశోధన శాస్త్రీయ, ఆధ్యాత్మిక మార్గంలో విస్తరించింది అలా విస్తరిస్తున్న మనస్తత్త్వ శాస్త్రానికి ఉపశాఖయే మనో విశ్లేషణ.

మనోవిశ్లేషణ దృక్పథం అనేది ఫ్రాయిడ్ తోనే అవతరించలేదు. ఇది షేక్స్పియర్ నాటకాలలో, గ్రీకు విషాదగాథల్లో కొన్ని పాత్రల్లో నిగూఢంగా ఉంది. అయితే ఫ్రాయిడ్, ఆడ్లర్, యాంగ్ లాంటి మనస్తత్త్వ పరిశోధకులు ఆ దృక్పథాన్ని విశ్లేషించి చూపారు. దాని మూలాలను, అది పొందే రూపాలను, ఆ రూపాల ఫలితంగా శాస్త్రీయంగా, సహేతుకంగా వివరించారు, విమర్శించారు. అంతేకాకుండా వాటికి తగ్గ లక్ష్యాలను నిరూపించారు.

మనస్సు అనేది తనలో దాగుని తనకే అర్థం కాకుండా తికమక పెట్టేది. దాని స్థితిగతులను గురించి శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తుంటే ఆ వివరాలను, ఫలితాలను తెలుసుకున్న వ్యక్తి అశ్చర్యానుభుతికి గురైనాడు. మామూలు మనష్యులను ఉత్సహానికి లోను చేస్తున్న ఈ శాస్త్రం రచయితలను ఆశ్చర్యపరుచుటలో వింతేమీ లేదు. అప్పుటి వరకు బాహ్య ప్రపంచాన్ని గుర్చి రచనలు చేస్తున్న రచయితలకు అంతరంగ ప్రపంచానికి ప్రాధ్యాన్యతనిచ్చే రచనలు సాహిత్యంలో ప్రవేసించి సాహిత్య సంపదను విస్తరింప చేశాయి.

మనకు తెలియకుండానే మనలో ఎన్నో విషయాలున్నాయి. అవి మనో విశ్లేషణ ద్వారా కాక మరో విధంగా బయటికి రావని ఫ్రాయిడ్ రుజువు చేశాడు.

'మనిషి' ని అర్థం చేసుకోవాలనే పట్టుదల పెరిగింది. దాంతో మనో విశ్లేషణ పరమైన విధానాలు అమల్లోకి వచ్చాయి. వ్యక్తిగత విషయాలకు సంబంధించిన ఇతివృత్తాలు సాహిత్య ప్రక్రియలు మనోవిశ్లేషణకు పరిశోధన విషయాలు అయ్యాయి. ఏదిఏమైనప్పటికి పాశ్చాత్య సాహిత్య ప్రభావం, విమర్శలచేత ప్రభావితమైన సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన కథలలో మనోవిశ్లేషణ గల ప్రాముఖ్యాన్ని గురించి చెప్పాలనే ఈ ప్రయత్నం.

**ఆధునిక తెలుగు కథ - మనో విశ్లేషణ** ఈ సిద్ధాంత గ్రంథములో అయిదు అధ్యాయాలను విభజించి ఈ పరిశోధనను కొనసాగించడం జరిగింది.

మొదటి అధ్యాయంలో **మనోవిశ్లేషణ సిద్ధాంతం - పరిచయం.** ఏ సాహిత్య ప్రక్రియనైన మనో విశ్లేషణ దృక్పథంతో చూసినపుడు మనో విశ్లేషణ సిద్ధాంత పరిచయం అవసరం. ఒక వస్తు వు మార్కెటులో లభిస్తు ందంటే దాని యొక్క ముడి పదార్థం తెలుసుకోవాలి. అదే విధంగా సృజనాత్మక సాహిత్యంపై విశ్లేషణ జరగాలంటే ముందుగా మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాల పైన అవగాహన అవసరం. మనో విశ్లేషణాత్మక సాహిత్యంలో కథను విశ్లేషించాలంటే మనస్తత్వశాస్త్రంలోని మనోవిశ్లేషణ చరిత్ర, పుట్టుపూర్వోత్తా రాలను మరియు వివిధ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. అందుకని ఈ అధ్యాయంలో మనోవిశ్లేషణ సిద్ధాంతం గురించి దాని పూర్వ చరిత్రను గురించి సవివరంగా పేర్కొనడం జరిగింది.

మనం చెప్పుకునే మనస్తత్వశాస్త్రానికి మూల విరాట్టులు ప్రతిపాదించిన అంశాలను స్థూలంగా వివరించడం జరిగింది. 19 వ శతాబ్ధంలో సాహితీ ప్రపంచానికి నూతన కోణాన్ని అందించిన వారు ఫ్రాయిడ్. ఇతని రాకతో వైద్య, సాంకేతిక, కళల, సాహిత్య రంగాలలో ఒక మైలు రాయి అని చెప్పవచ్చు. ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనస్తత్త్వ పరమైన అంశాల వలన మనిషి తానేమిటో? తన స్థానం సమాజంలో ఏమిటి? తనకు తానుగా తెలుసుకోవాలన్న ధృక్పథం ఏర్పడింది.

ఫ్రాయిడ్ చెప్పిన అంశాలు చేతన, అచేతన, ఉపచేతన గురించి విపులంగా చర్చించడం జరిగింది. అంతే కాకుండా తాను చెప్పిన చేతన, అచేతన, ఉపచేతనతో సంతృప్తి చెందక Id, Ego, Super Ego లను ప్రవేశపెట్టాడు. వీటిని గురించి నిర్వచించడం జరిగింది. వీటితో పాటు ఫ్రాయిడ్ ప్రపంచానికి ఆశ్చర్యకరమైన అంశాలను తెల్పారు. అందులో లైంగిక సిద్ధాంతం, స్ఖాలిత్య సిద్ధాంతం, కాస్ట్రేషన్

కాంప్లెక్స్ (అంగ విచ్చేదన భ్రాంతి), ఈడిపస్ కాంప్లెక్స్, ఇలెక్ట్రా కాంప్లెక్స్ మొదలైన వాటి గురించి ఉదాహరణ పూర్వకంగా తెలియజేయడం జరిగింది.

మనిషి తనకు తానుగా ప్రేమించే మనస్తత్వం కల్గి ఉంటాడని ఫ్రాయిడ్ పేర్కొన్నారు. వీరినే స్వానురాగులు (Narcissism) అంటారు.

ఫ్రాయిడ్ తన జీవితంలో సాధించిన విజయం కలల పై పరిశోధన చేసి 'కలలు అర్థవివరణ ' అనే అంశాన్ని ప్రపంచానికి అందించాడు. దీనికి సంబంధించిన వివరాలను పొందుపరచడం జరిగింది. మరియు కలల ప్రతీకల గురించిన వివరాలను కూడా పొందుపరచడం జరిగింది.

మనస్తత్త్వశాస్త్రంలో మరి కొన్ని సిద్ధాంతాలు కదం తొక్కడం ప్రారంభించాయి. ఈ సిద్ధాంతాలకు ఆద్యులు కొన్నాళ్ళు ఫ్రాయిడ్ కు అనుచరులుగానో, సహచరులుగానో వున్నవారే. వారిలో ఆల్ ఫ్రెడ్ ఆడ్లర్ ప్రముఖుడు. మనస్తత్త్వశాస్త్ర చరిత్రలో ఆడ్లర్ సిద్ధాంతాలకు కూడా ముఖ్యమైన స్థానం ఉంది. ఇతని సింద్ధాంతాలను గూర్చి వివరాలు ఇవ్వడం జరిగింది. ఇతను ప్రతిపాదించిన అనేక సిద్ధాంతాంశాలలో ఇన్ఫిరియారిటి, సుపీరియారిటి కాంప్లెక్స్ లు చాలా ముఖ్యమైనవి. ఈ రెండు పదాలు ఉపయోగించని, వినని విద్యావంతుడు లేడంటే అతిశయోక్తి కాదు. ఈ పదాలకు ఇంత విస్తృతార్థాన్ని కల్పించి, ప్రచారం పొందటానికి కారణం ఇతడే. మరియు ఆడ్లర్ కూడా కలల గూర్చి అభిప్రాయాన్ని వివరించటం జరిగింది.

మనోవిశ్లేషణ సిద్ధాంతానికి సంబంధించిన మరోక ముఖ్య మనస్తత్త్వ శాస్త్రవేత్త కార్ల్ గుస్టావ్ యూంగ్. ఫ్రాయిడ్ తో పని చేసిన వారిలో అత్యంత ప్రముఖుడు, మేధావి యూంగ్. మనో విశ్లేషణ భావనలకు కొత్త అర్థాలను కల్పించాడు. అయితే ఈ నూతన అర్థాలను ఫ్రాయిడ్ ఒప్పుకోలేదు. పర్యవసానంగా ఇతడు ఫ్రాయిడ్ నుంచి విడిపోవలసి వచ్చింది. ఈ వేర్పాటు ఫ్రాయిడ్ కు మానసికంగా ఎంతో బాధ అనిపించింది. యూంగ్, ఫ్రాయిడ్ విశ్లేషించిన సిద్ధాంతంలోని లోపాలను గ్రహించడం మొదలెట్టాడు. 1912 లో యూంగ్ అచేతన మనోవిజ్ఞానం (The psychology of unconscious) అనే గ్రంథాన్ని రాశాడు. ఇతను ప్రతిపాదించిన సిద్ధాంతాలలో ముఖ్యమైనది 'సామూహిక అచేతనం.' దీని గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది.

పై విధంగా మానసిక శాస్త్రజ్ఞుల సిద్ధాంతాలను పరిచయం చేయడం జరిగింది.

రెండవ అధ్యాయం **సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం.** ఇరవయ్యో శతాబ్దంలో సృజనాత్మక సాహిత్యం కొత్త పుంతలు తొక్కింది. వీటిలో మనస్తత్త్వ శాస్త్రానికి సంబంధించిన అంశాల ఆవిర్భావం ఒకటి. అయితే ఇది కేవలం యిటీవలి కాలంలో సంభవించిన మార్పేనని, అంతకు ముందు వెలువడిన సాహిత్య ప్రక్రియలకు మనిషి మనస్తత్త్వంతోసంబంధం లేదని కాదు.

అంతేకాకుండా మనస్తత్త్వశాస్త్రంలోవున్న సిద్ధాంతాలు ఇటివల కాలంలోనే వెలుగులోకి వచ్చాయి. కాబట్టి పూర్వకాలపు రచయితలు మనిషి అంతరంగాన్ని యింతగా అవగాహన చేసుకునేందుకు కూడా అవకాశం లేదని కూడా అనుకోకూడదు. మనస్తత్త్వశాస్త్రసిద్ధాంతాలు ఎలా వున్నప్పటికి వాటిని ఎవరు రూపొందించినప్పటికి మానవ ప్రవర్తనను ఎవరు మార్చలేరు. ఆ ప్రవర్తనలోని వైచిత్రి రచయితలకు అన్ని వేళల ఆకర్షిస్తూ నేఉంటుంది. దీనికీ సిద్ధాంతాలకు సంబంధం లేదని చెప్పవచ్చు.

ఇంతకు ముందు రచయితలు మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాలు ఇవి అని తెలియకపోయిన రేఖా మాత్రంగా వాటి ప్రభావం కన్పిస్తు ంది

ఈ అధ్యాయంలో ప్రపంచ సాహిత్యంలో మనోవిశ్లేషణ ప్రభావం గురించి తెలుపుతూ, దాని స్థానాన్ని శాస్త్రీయ దృష్టిలో వివరించడం జరిగింది. అంతేకాకుండా తెలుగు సాహిత్యంలో మనోవిశ్లేషణ పై ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ లు ప్రతిపాదించిన సిద్ధాంతాల ప్రభావం ఎంత వరకు ఉందో తీసుకొని చెప్పడం జరిగింది. తెలుగు సాహిత్య ప్రక్రియలో ఒకటైన నవలలో మానసిక విశ్లేషణ కన్పిస్తు ంది ఆ తర్వాత కథా సాహిత్యంలో ఉంది. అందుచేత కొన్ని నవలల్ని తీసుకుని మనోవిశ్లేషణ విధానాన్ని విశ్లేషించడం జరిగింది.

మూడవ అధ్యాయం **తెలుగు కథలలో మనోవిశ్లేషణ ఆవిర్భావం.** ఈ భూమ్మీద మానవుడి సృష్టి జరిగినప్పటి నుండి కథలు చెప్పుకోవడం ప్రారంభమై ఉంటుంది. కొంత మంది వ్యక్తు లు ఒక చోటికి చేరి ఏయేవో కబుర్లూ, ముచ్చట్లూ చెప్పుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఏదో ఒక ఆసక్తికరమైన సంఘటనను గూర్చి ఎవరో ఒకరు చెపుతుంటే మిగతావాళ్లు వింటుంటారు. నిజంగా జరిగిన ఒక సంఘటనను గూర్చి చెపుతున్నపుడు ఆ చెప్పేవారు ఆ సంఘటనకు తన కల్పనను కూడా కొంత జోడిస్తా రు అలా ఒక నిజమైన సంఘటనకు కొంత కల్పనను జోడించడం వలననే కథలు ఆవిర్భవించాయని అర్థమవుతుంది. అంతే కాకుండా నాగరిక సమాజం అభివృద్ధి చెందిన కాలంలో కూడా ఆదిమ మానవులు కథలు చెప్పుకునే ఉంటారు. ఆ తర్వాత కథ ప్రాచీన కథగా పరిణమించిందని, ఆ

పరిణామ దశ ఆధునిక కథగా పరిణమించిందని చెప్పవచ్చు. ప్రాచీన కథకు, ఆధునిక కథకు మధ్య లక్షణాల భేధం అనేది కన్పిస్తు ంది

ముద్రణా యంత్రం ఉపయోగం 19 వ శతాబ్ధం ప్రారంభం నుండే బాగా విస్తరించిందని చెప్పవచ్చు. పత్రికల సంఖ్య కూడా బాగా పెరిగింది. పారిశ్రామికీకరణ కారణంగా ప్రజలు పల్లెటూరి నుండి పట్టణాలకు చేరుకోవడం జరుగుతుంది. సంవత్సరాల కొద్దీ కొనసాగే ధారవాహిక నవలలు మాత్రమే కాకుండా ఒకే సంచికలో పూర్తయ్యే కథల్ని కూడా పత్రికలు ప్రచురించాల్సిన అవసరం ఏర్పడింది. కథా ప్రచారానికి ఈ పరిణామం చాలా దోహదం చేసిందని గుర్తు ంచుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ అధ్యాయంలో తెలుగు కథ పరిచయం చెప్పడం జరిగింది. ఆ తర్వాత తెలుగు కథ వికాసం ఎలా చెందిందో తెలిపి రచయితలు చేసిన కృషిని కూడా పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా ఆధునిక కథల్లో మనోవిశ్లేషణ ఆవిర్భావం ఏ విధంగా జరిగిందో, దానికి రచయితలు ఎంత వరకు దోహదపడ్డారో కూలంకషంగా చర్చించడం జరిగింది.

నాల్గవ అధ్యాయం **తెలుగు మనస్తత్త్వ కథల్లో - ఇతివృత్తం పాత్ర చిత్రణాంశాలు** ప్రస్తుత విషయాన్ని అనుసరించి పాత్రల అంతరంగ చిత్రణ కథలలో మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాలు పరిశోధనకు అనుగుణంగా, విభిన్నంగా లేదా ఏ విధంగా రూపుదిద్దుకున్నది పరిశీలనాంశం. మనస్తత్త్వ శాస్త్ర పరిశోధనలను అనుసరించి కథలను పరిశీలించవలసినపుడు తెలుగులో 1940 తరువాతనే వెలువడినట్లుగా స్పష్టమవుతుంది. అనగా శాస్త్రీయ దృక్పథం గల కథలు తెలుగులో గత 60 సంవత్సరాలుగా వెలువడుతున్నాయని చెప్పవలసి ఉంటుంది. అయితే, అంతకుముందున్న కథలు బాహ్య జీవితానికి సంబంధించిన ఇతివృత్త ప్రధానమైనవో, సంఘటన చిత్రణ ప్రధానమైనవో లేదా సంఘ సంస్కరణకు సంబంధించినవో కన్పిస్తా యి

అంతేకాకుండా, ఇక్కడ మరొక విషయం గమనించవలసి ఉంటుంది. ఏ రచయిత లేదా రచయిత్రి ఒక సాంకేతిక లేదా వైజ్ఞానిక సిద్ధాంతాన్ని ముందుంచుకుని దాని ఆధారంగా కథనుగానీ నవలను గానీ లేదా సాహిత్య ప్రక్రియలను రాయరు. ఆయా శాస్త్రీయ అంశాల మీద రచయితకు అవగాహన, పరిశీలన

దృష్టి ఉంటే ఆ రచనలో ఇవి అంతర్లీనంగా చోటు చేసుకుంటాయి. కథా సన్నివేశ కల్పన, పాత్ర చిత్రణలలో రచయిత ప్రతిభాపాటవాలను గురించి ఆయా శాస్త్రీయ సిద్ధాంతాలు దోహదపడుతుంటాయి. ఇందుకు ఉదాహరణగా ఒకే రచయిత రాసిన అనేక కథలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది

అందుచేత తెలుగు సాహిత్యంలో అనేక మంది రచయితలు ప్రధానంగా నవల సాహిత్యంలో మానసిక ప్రపంచాన్ని ఆవిష్కరించారు. ఆ రచయితలే కథ సాహిత్యంలో కూడా మనస్తత్త్వ శాస్త్ర సిద్ధాంతాల ధోరణులను అనుసరించి కథలు రాశారు.

ఈ అధ్యాయంలో తెలుగు కథా రచయితలు రాసిన మనోవిశ్లేషణ కథల ఇతివృత్తాలను వివరించడం జరిగింది. ఆ తర్వాత మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతాలను తీసుకొని కథలకు ఆపాదించి, ఆ కథల్లో పాత్రల ప్రవర్తనను గూర్చి చెప్పడం జరిగింది. పాత్రలు -అచేతన, పాత్రలు - లైంగిక సంబంధాలు, పాత్రలు - ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్, పాత్రలు - కాస్ట్రేషన్ కాంప్లెక్స్, పాత్రలు - కలలు, పాత్రలు - కలల ప్రతీకల గూర్చి స్పష్టంగా విశ్లేషించడం జరిగింది. దాదాపు 50 - 60 కథల ఇతివృత్తాలతో పాటు, పాత్ర చిత్రణను శాస్త్రీయ నిరూపణ చేయటం జరిగింది.

అయిదవ అధ్యాయం **తెలుగు కథల్లో చైతన్య స్రవంతి.** ఈ అధ్యాయంలో చైతన్య స్రవంతి ఒక ప్రత్యేక అధ్యాయంగా తీసుకొని పరిశీలించడం జరిగింది. ఇది మనస్తత్త్వ శాస్త్రంలో ఒక విధానంగా వచ్చిందని చెప్పవచ్చు. తెలుగు కథా సాహిత్యంలో మనస్తత్వ చిత్రణ గురించి ప్రస్తావించేటపుడు తెలుగు కథలో కన్పించే విధానం, పద్ధతి చైతన్య స్రవంతి గురించి కూడా ప్రస్తావించుకోవాలి తెలుగు సాహిత్యంలో ఆధునికతలో భాగంగా వచ్చిన అంశాలలో చైతన్యస్రవంతి ఒకటి. stream of consciousness అనే పదానికి సమానార్థంగా తెలుగులో చైతన్యస్రవంతి అనే పదం ప్రయుక్తం అవుతుంది

నిజానికి చైతన్య స్రవంతి అనేది కథన పద్ధతుల్లో ఒకటిగా శిల్ప విభాగంలోనే చేరుతుంది. అంతేకాక చైతన్య స్రవంతిని శిల్పానికి సంబంధించిన అంశంగా మాత్రమే గ్రహించడం సమంజసం కాదు. చైతన్య స్రవంతి అటూ శిల్పంగా మాత్రమే కాక సాహిత్యంలో ఒక కొత్త వస్తువును కూడా అందించినదని గుర్తించాలి అదేమంటే మనస్సులో చెలరేగే సంఘర్షణ, అంతర్మథనం అంతకు ముందు సాహిత్య వస్తువే అని తెలుస్తుంది

ఈ అధ్యాయంలో ప్రధాన భాగాలుగా చైతన్య స్రవంతి నిర్వచనాలు లక్షణాలు, సాహిత్యంలో దాని పుట్టుపుర్వోత్తరాలు చైతన్య స్రవంతి ప్రయోజనాలు కథలో చైతన్య స్రవంతి అనే విధంగా

పరిశీలించబడుతుంది.

**ముగింపు :** పై అధ్యాయాలలోనూ పరిశీలించిన అంశాలను సూత్ర ప్రాయంగా పేర్కొనడం జరిగింది. ఇంకా ఈ మార్గంలో జరగవలసిన అంశాలను సూచించి ఈ సిద్ధాంత గ్రంథాన్ని ముగించడం జరిగింది.

***పరిశోధకుడు***